# సుమతి


అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

01-01-2024 | సంపుటి -1 సంక్రాంతి (జనవరి ) సంచిక -11 | రూ.25/-





ఎడిటర్
**శ్రీమతి ఎ. శ్రీవిద్య**





అసోసియేట్ ఎడిటర్
**శ్రీమతి కె. వీణ**

# సుమతి

## (సమగ్ర సకుటుంబ మాసపత్రిక)

**తెలుగు సాహితీ జగత్తులో**
**అనతి కాలంలోనే ధ్రువతారగా సుమతి ని నిలిపినందుకు**
**ధన్యవాదాలు తెలుపుతూ**

- ఎడిటోరియల్ బోర్డ్


## సుమతిలో ప్రకటనలు ఇవ్వండి

అనతి కాలంలోనే అశేష పాఠకలోకానికి చేరువైన
సుమతి సకుటంబ మాసపత్రికలో ప్రకటనలు ఇవ్వండి
కవర్ పేజి కలర్ :రూ.5000/-
కవర్ పేజి బ్లాక్ అండ్ వైట్ :రూ. 3000/-
లోపలి పేజీల్లో కలర్ :రూ2000 /-
లోపలి పేజీల్లో బ్లాక్ అండ్ వైట్ :రూ.1000 /-


ఆరోగ్యకరమైన సాహిత్యాన్ని కుటుంబం మొత్తానికి అందించాలని తెలుగు భాషకు
మరింత ఉన్నత స్థానాన్ని కల్పించాలని మీ ముందుకు ప్రతి నెల ఒకటవ తారికునే వస్తుంది.
ఇప్పుడు సుమతి పత్రికను ఆన్లైన్లో కూడా చదవ వచ్చు

https://sumathimasapathrika.com






# సుమతి

మాసపత్రిక

సంపుటి :1 సంచిక:11

జనవరి 2024



## సంపాదకురాలు

అవుతు శ్రీవిద్య

సహ సంపాదకురాలు

కె .వీణ


## ముఖచిత్రం

సంక్రాంతి


## చందా వివరాలు

సంవత్సర చందా రూ 250

ఐదేళ్ళ చందా రూ 1200

ప్రకటనలు , చందాలకు మరియు

రచనలు ,అభిప్రాయాలు

పంపవలసిన చిరునామా

SUMATHI.POTILU@GMAIL.COM

## ప్రచురణ

సుమతి పబ్లికేషన్స్

(RC NO.:538/2006)

హౌస్ నం :26 -46 -79

వేణుగోపాల నగర్ ,గుంటూరు



# సుమతి

అంతర్జాల సకుటుంబ మాస పత్రిక


## సంపాదకీయం

స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరనుండి మన దేశంలో వస్తువులను అమ్మటానికి వాటిపై మహిళల చిత్రాలనే వినియోగించేవాళ్ళు . కోతి మార్కు పళ్ళపొడి దగ్గర నుండి కరీం బీడిలవరకు సినీ తారామణుల ముఖ చిత్రాలను వాడటం అలవాటుగా మారింది. అసలు ఆ వస్తువుకు మహిళలకు సంబంధం ఏమిటో ఎంత బుర్ర చించుకున్నా అర్థం కాదు. ఈ విషయం లో పత్రికలు కుడా ఏమి తక్కువ తినలేదు .ప్రతి సంచిక పైన సినీ తారల ముఖ చిత్రాలను , అందమైన ఆడవాళ్ళ ముఖ చిత్రాలను ప్రచురించి పాఠకులను అకట్టుకోవటం జరిగేది .కొన్ని పత్రికలు సినీ తారల ఫుల్ పేజి చిత్రాలను కుడా సెంటర్ స్ప్రెడలో ప్రచురించేవి . భారతీయ సమాజంలో స్త్రీ యొక్క ఔన్నత్యాన్ని కొనియాడే పత్రికలే ఇలా చెయ్యటం దురదృష్టకరం . సుమతి మాత్రం ఇందుకు మినహాయింపు . సుమతి పత్రిక ముఖ చిత్రంగా ఏ మహిళ చిత్రాన్ని వాడకూడదని నిర్ణయం తీసుకుంది .

సుమతి

## సుమతి –సుభాషితం

ఎవరికంటెనో గొప్పగా బతకాలని అనుకోకు
నీ గతంలో కంటే బాగుంటే చాలనుకో ఎందుకంటే
ఆశ పుట్టినంత త్వరగా అవకాశం పుట్టదు

లోపలి పేజీలలో....

# ఈ నెల 64కుసుమాలు...

ఇదీ వరస

## 35 ఫీచర్స్ అందరి కోసం


5 ముఖచిత్ర కథ
6 స్పందన
7 ఈ నెల కవిత
8 నడుస్తున్న చరిత్ర
13 అంతర్నేత్రం
20 వైరల్
61 వార్తల్లో వ్యక్తి
68 నాలుగో కోతి
71 సెటైర్
74 కార్టూన్స్ పేజి
75 యాత్ర
87 చూడాల్సిన ప్రదేశం
89 భవిష్యవాణి
109 నమ్మకాలూ –నిజాలు
112 కరెంట్ అఫైర్స్
115 మన భాష
117 ఫోటోగ్రఫి పాఠాలు
120 యువతా తెలుసుకో
122 భేతాళ భారతం
125 మన కథానాయకులు
127 టెక్నాలజీ
128 కార్టూన్స్ పేజి
129 జీవన చిత్రాలు
135 మిస్టరీ
144 వినాల్సిన పాట
147 చదవాల్సిన పుస్తకం
150 చూడాల్సిన సినిమా
153 క్రాస్ రోడ్స్ కబుర్లు
163 కార్టూన్స్ పేజి
196 మన పురాణాలు
223 ధర్మసందేహాలు
224 పిల్లల కథ
225 పిల్లలు పిడుగులు
226 సాహితీ పద సుమతి
227 రాశి ఫలాలు


## 9 సీరియల్స్


15 పంచవటి( కామెడి సీరియల్ )
40 మమతల తరంగాలు (ఫ్యామిలీ సీరియల్ )
45 నా మొగుడు నాకే సొంతం
49 బాంధవ్యం (ఫ్యామిలీ సీరియల్ )
54 రాణ ప్రతాప్ (చరిత్రాత్మక సీరియల్ )
64 గర్భ శ్లోకం (క్రైం సీరియల్)
137 డెత్ మెసేజ్ (క్రైం సీరియల్ )
156 పరుగులు తీసే నీ వయసునకు (సీరియల్)
202 విధి విన్యాసం ( సీరియల్ )


## 12 కథలు


22 మమకారం
33 పుస్తకానికి వందనం
35 ఓ వకుళకథ
91 పెళ్లి నాటి ప్రమాణాలు
99 ఫాల్ట్ నెంబర్ 505
131 కిరణ్మయి
164 పాఠకురాలు దొరికింది
170 ట్రాప్
179 పాపం అవతారం
185 అబ్బ నీ తియ్యని దెబ్బ
208 మా ఆవిడ టి వి యంకర్
216 కండిషన్స్అప్లై


## 8 కవితలు


19 అమానవీయం
29 క్యాలెండరు కొత్తదే
34 వాడు నేను వాన
39 నిజస్వరూపాలు
60 అంతరంగం
70 ఆశల దుప్పటి
178 కార్పొరేట్ కొడుకు
200 ఆమె




# సంక్రాంతి





## సంక్రాంతి పండుగ నిజమైన అర్థం ఏమిటి?

మకర సంక్రాంతి అనేది భారతదేశంలో చాలా ముఖ్యమైన పండుగ. సంక్రాంతికి మూలపదమైన 'శంకర' అనే పదం యొక్క అర్థం "కదలిక". ప్రాణం అంటే కదలికే. గ్రహం కదులుతుంది కనుకే ఇది ప్రాణాన్ని పుట్టిస్తుంది. గ్రహచలనం లేకుండా ఉంటే దానికి ప్రాణాన్ని ఇచ్చే సామర్థ్యం ఉండదు. అందువల్ల ఈ కదలికలో అన్ని జీవులకూ పాత్ర ఉంది. మరి ఈ కదలిక అనేది ఒకటి ఉంటే, అది ఏదో ఒక నిశ్చలత్వం ఒడిలోనే జరుగగలదు. తమ జీవితంలోని నిశ్చలత్వాన్ని తాకలేని వారు– అంటే బాహ్యంగా, అంతర్గతంగా నిశ్చలత్వం తెలియని, చవిచూడని వారు – ఈ కదలికలో ఎక్కడో పడిపోతారు.

ఈ కదలికను గుర్తుచేసుకుంటూ, కదలికే ఉత్సవం, కదలికే జీవితం, కదలికే జీవన ప్రక్రియ, కదలికే జీవితపు ఆద్యంతం అని తెలుసుకునే పండుగే మకర సంక్రాంతి. అదే సమయంలో, 'శంకర' అనే పదం వెనుక ఉన్నవాడు, శివుడు. ఆయన నిశ్చలుడు. నిశ్చలతత్వమే ఈ కదలికకు మూలం. అన్ని గ్రహాలు తిరుగుతున్నా, వాటి పరంగా చూస్తే అతి ముఖ్యుడైన సూర్యుడు తిరగటం లేదు. సూర్యుడు కూడా అలా కదిలితే మనము ఇబ్బందుల్లో పడతాము. అతడు అక్కడే కదలకుండా ఉంటాడు. అందువల్లనే మిగిలిన వాటి గమనం జరుగుతుంది. కానీ అతని నిశ్చలతత్వం కూడా సాపేక్షమైనది. ఎందుకంటే ఈ మొత్తం సౌరమండలం కదులుతూ ఉంది, మొత్తం పాలపుంత కదులుతూ ఉంది. కాని వీట్టనిటినీ పట్టి ఉంచే ఆకాశము సంపూర్ణ నిశ్చలమైనది.

ఒక మనిషి తనలోని ఈ నిశ్చలత్వాన్ని తాకటానికి తగినంత ప్రయత్నం చేసినప్పుడు మాత్రమే, ఈ కదలిక యొక్క ఆనందాన్ని తెలుసుకోగలడు. లేకపోతే అందరూ ఈ జీవితంలోని కదలికను చూసి భయపడేవారే. వారి జీవితంలో వచ్చే ప్రతి చిన్న మార్పుకు, అంటే కదలికకు వారు బాధపడతారు. ఈ రోజుల్లో, మన అనుకునే ఈ ఆధునిక జీవితంలో పరిస్థితి ఇలానే ఉంది — ఏ మార్పు వచ్చినా, మనం బాధపడడమే జరుగుతుంది. బాల్యమంతా ఆందోళన, యవ్వనమంతా పెద్ద అవస్థ, నడివయస్సు భరించలేనిది, వృద్ధాప్యం అంటే భయం, మరి మరణమంటే ఒక పండుగా?— కానే కాదు! అదొక భీతి. జీవితంలోని ప్రతీ దశ ఒక ఇబ్బందే. ఈ జీవితపు స్వభావమే కదలికని అర్థం చేసుకోలేని వారికే కదలికతో, అంటే మార్పుతో ఇబ్బంది. మీరు ఈ కదలికని ఆనందించగలిగేది మీరు నిశ్చలంగా ఉన్నప్పుడే. మీకు నిశ్చలత్వం అంటే ఏమిటో తెలిస్తే, అప్పుడు కదలిక అనేది ఆహ్లాదభరితం అవుతుంది. మీకు నిశ్చలత్వం అంటే ఏమిటో తెలియకపోతే, కదలిక అనేది నిశ్చేష్టతకు కారణమవుతుంది. మార్పును, అంటే కదలికను పండుగగా జరుపుకోవటం మీరు మీ నిశ్చలతత్వాన్ని చవిచూసినప్పుడు మాత్రమే వీలవుతుంది అని గుర్తుచేసుకోవటమే ఈ మకర సంక్రాతి యొక్క ప్రాముఖ్యత. అందుకనే సంక్రాంతి రోజున గాలి పటాలు ఎగుర వెయ్యటం అనే ఆనవాయితి తరతరాలుగా వస్తోంది . గాలిపటం చలనానికి సంకేతం , గాలిపటం మనకి ఎన్నో జీవిత సత్యాలను నేర్పిస్తుంది .




# పాఠకుల అభిప్రాయ మాలికలు

ఇది మీ పేజి



పత్రికలో మీరు తీసుకువస్తున్న మార్పులు విజయం సాధించాలని వెబ్ పత్రికలో మొదటి స్థానంలో ఉండాలని మనసారా కోరుకుంటున్నను.

congrats and all the best

కొండగుంటవెంకటేష్

కొన్ని వేల మంది సిబ్బంది తో నడుపుతున్న ఈనాడు ఆంధ్రజోతి పత్రికలలోనే తప్పులు దొర్లుతున్నాయి.. మన బుడి బుడి అడుగుల సుమతి పత్రిక లో తప్పులు ఉండటం అనేది పెద్ద దోషం ఏమి కాదు అని నా ఉదేశ్యం. దయచేసి సహకరించండి..

బి .శివరామకృష్ణ




పుస్తకం డిజైనింగ్ చాలా బాగుంటుందండి. అక్షర దోషాలు ప్రూఫ్ రీడింగ్ లో జాగ్రత్త పడితే సరిపోతుంది.

బాల సుబ్రహ్మణ్యం

ఈ నెల కవిత

# కొత్త పేజీలు

కవిత



గొర్తి వాణి శ్రీనివాస్

క్యాలెండర్ లో కొత్త పేజీలు  మారగానే
మనసుల్లో సరికొత్త మెరుపులు ఎక్కడుంటాయి?
అందుకే పాత పుస్తకానికి  కొత్త అట్ట తగిలించి
పాత కోటునే కొత్త రంగుతో ముస్తాబు చేసి
అవే ఊహల సీసాలో సమర్ధింపు అత్తరు నింపుకుని
ఎప్పుడూ నడిచే బాటలోనే ప్లాస్టిక్ పువ్వులు అతికించుకుని
లేని వుత్సాహాన్ని గ్రీటింగ్స్ ముసుగులో
చూసుకోవాలని  రాత్రంతా మేలుకున్నాను.

కానీ కొత్త సంవత్సరం అంటే
చేసిన తప్పుల జాబితాను సరి చేసుకుంటూ
నొప్పించిన వారిని మన్నింపు కోరుకుంటూ
మనసుని మంచి ముత్యంలా మార్చుకోమని
పన్నెండు పేజీలు అవకాశం ఇస్తాయని ఆ ఆఖరి పేజీ చెప్పింది.

కొత్త పేజీ అంటేనే క్రొంగొత్త ఆశల పేటిక కోటి వూసుల వాటిక
అని తెలుసుకున్నాక మనసు తెల్ల కాగితంలా  మార్పు చెందాక
అందులో కనిపించేవన్నీ మంచి తిధులే ప్రగతిశీల నక్షత్ర గతులే
విలువైన ఆలోచనా జ్ఞాపికలే!







## ఆర్టికల్ 370




జమ్మూ కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ నాటి భారత ప్రభుత్వం చేసిన ఏర్పాటే ఆర్టికల్ 370. ఈ ఆర్టికల్ వల్ల రాజ్యాంగం ప్రకారం ఇతర రాష్ట్రాలకు వర్తించిన నిబంధనలేవీ జమ్మూ కశ్మీర్‌కు వర్తించవు. దీని ప్రకారమే 1965 వరకూ ఆ రాష్ట్రానికి సీఎం బదులు ప్రధాని, గవర్నర్ స్థానంలో ప్రెసిడెంట్ ఉండేవారు. రక్షణ, విదేశీ వ్యవహారాలు, ఆర్థిక, సమాచార శాఖల వ్యవహారాలు మినహా మిగతా చట్టాల అమలుకు ఆ రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం తప్పనిసరి ఈ ఆర్టికల్‌ను గోపాలస్వామి అయ్యంగార్ రూపొందించారు. ఆయన అంతకు ముందు జమ్మూ కశ్మీర్ రాజు మహారాజా హరి సింగ్ వద్ద దివాన్‌గా పని చేశారు. ఆర్టికల్ 370 పట్ల రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

# నడుస్తున్న చరిత్ర

ఆర్టికల్ 370 ప్రకారం బయటి వ్యక్తులు జమ్మూ కశ్మీర్లో భూమి లేదా ఆస్తులు కొనుగోలు చేయడం కుదరదు. యుద్ధం, విదేశీ దురాక్రమణ సమయంలోనే కేంద్రం ఆ రాష్ట్రంలో ఎమర్జెన్సీ విధించగలదు. అంతర్గత ఘర్షణలు తలెత్తినప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వ సమ్మతి లేనిదే ఎమర్జెన్సీ విధించలేం. ఈ ఆర్టికల్ ప్రకారం జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక రాజ్యాంగం, ప్రత్యేక పీనల్ కోడ్ కలిగి ఉంటుంది . రాష్ట ప్రజలకు ద్వంద్వ పౌరసత్వం ఉంటుంది. జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ కాలపరిమితి ఆరేళ్లు.

1947లో భారత్–పాకిస్తాన్ విభజన జరిగినప్పుడు జమ్ము–కశ్మీర్ రాజు హరి సింగ్ స్వతంత్రంగా ఉండాలనుకున్నారు. కానీ తర్వాత ఆయన కొన్ని షరతులతో భారత్‌లో విలీనం అయ్యేందుకు అంగీకరించారు 1947లో భారత్, పాకిస్తాన్ విభజన జరిగిన

1947 ఆగస్టులో విభజన కారణంగా సాగిన హింస నుండి కశ్మీర్ కూడా తప్పించుకోలేకపోయింది. 1947 అక్టోబర్ 27న వారు బారాముల్లాలో సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ హాస్పిటల్ మీద దాడి చేశారు. సిస్టర్ తెరెసాలినా, బారెటొ, కల్నల్ డైక్స్, ఆయన భార్య, నర్స్ ఫిలోమినాలను కాల్చి చంపారు.



తర్వాత కశ్మీర్ సంస్థానం ఎటు వెళ్ళాలో తేల్చుకోలేని పరిస్థితిలో మిగిలింది. కశ్మీర్ తన స్వతంత్ర ప్రతిపతిని నిలబెటుకోవాలని



బలంగా కోరుకున్నప్పటికీ.. అప్పటి రాజకీయ పరిణామాలు ఎటో ఒకవైపు విలీనం కావాల్సిన పరిస్థితిని కల్పించాయి. హిందూ మహారాజు పరిపాలనలోని జమ్మూకశ్మీర్ జనాభాలో మెజారిటీ ముస్లింలు.మరిన్ని హక్కుల కోసం

ముస్లింల ఆందోళన 1930 నుంచీ పెరుగుతోంది.1947 ఆగస్టులో విభజన కారణంగా సాగిన హింస నుండి కశ్మీర్ కూడా తప్పించుకోలేకపోయింది. 1947 అక్టోబర్ 27న వారు బారాముల్లాలో సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ హాస్పిటల్ మీద దాడి చేశారు. సిస్టర్ తెరెసాలినా, బారెటొ, కల్నల్ డైక్స్, ఆయన భార్య, నర్స్ ఫిలోమినాలను కాల్చి చంపారు.

కశ్మీర్ భారత్‌తో విలీనం అయిన తేదీ, ఎవరు ఈ విలీన ఒప్పందంపై సంతకం చేశారు అనే విషయాలు నేటికీ వివాదాస్పద అంశాలే. మహారాజా హరి సింగ్ శ్రీనగర్ నుంచి పారిపోయాక జమ్మూలో అక్టోబర్ 26న ఈ ఒప్పందంపై

## నడుస్తున్న చరిత్ర

# ఆర్టికల్ 370

> ఆర్టికల్ 370ని తొలగించడానికి సంబంధించి 2015 డిసెంబర్‌లో సుప్రీంకోర్ట్‌లో ఒక పిటిషన్‌పై విచారణ జరిగింది. అప్పుడు "దీనిని రాజ్యాంగం నుంచి తొలగించే నిర్ణయం పార్లమెంటు మాత్రమే తీసుకోగలదని" కోర్టు స్పష్టం చేసింది

సంతకం చేశారని భారత్ చెబుతుంది. జమ్మూ కశ్మీర్ వదిలి వెళ్లిన మహారాజు తిరిగి రాలేదు. షేక్ అబ్దుల్లా జమ్మూ కాశ్మీర్ తొలి ప్రధాన మంత్రిగా భాద్యతలు చేపట్టారు.

1947లో షేక్ అబ్దుల్లాచే రూపొందించబడిన తాత్కాలిక నిబంధన, జమ్మూ మరియు కాశ్మీర్‌కు దాని స్వంత రాజ్యాంగం, ప్రత్యేక జెండా మరియు పరిమిత కేంద్ర జోక్యం వంటి ప్రత్యేక అధికారాలను మంజూరు చేసింది. రాష్ట్ర పౌరులు పౌరసత్వం, ఆస్తి యాజమాన్యం మరియు ప్రాథమిక హక్కులకు సంబంధించి ప్రత్యేకమైన చట్టాలను రూపొందించారు. 1949లో, షేక్ అబ్దుల్లా మరియు భారత రాజ్యాంగ సభ మధ్య జరిగిన చర్చల ఫలితంగా ఆర్టికల్ 370 ఏర్పడింది. ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ, షేక్ మహమ్మద్ అబ్దుల్లా ఐదు నెలలు చర్చలు జరిపిన తర్వాత రాజ్యాంగంలో ఆర్టికల్ 370ని రూపొందించారు.



1951లో రాష్ట్రాన్ని, రాజ్యాంగ అసెంబ్లీని ప్రత్యేకంగా పిలవడానికి అనుమతి లభించింది. 1956 నవంబర్‌లో రాష్ట్ర రాజ్యాంగం పని పూర్తైంది. 1957 జనవరి 26న రాష్ట్రంలో ప్రత్యేక రాజ్యాంగం అమలైంది. జమ్ము-కశ్మీర్ రాజ్యాంగంలో సెక్షన్ 35ఎ ఉంది. అది శాశ్వత నివాసి నిబంధనలను ప్రస్తావిస్తుంది. ఇది ఆర్టికల్ 370లో భాగం కూడా. దీని ప్రకారం జమ్ము-కశ్మీర్‌లో భారత్‌కు చెందిన ఇతర రాష్ట్రాల్లో ఉన్నవారెవరూ భూములు, ఎలాంటి ప్రాపర్టీలూ కొనలేరు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 360 ద్వారా దేశంలో ఆర్థిక అత్యవసర స్థితిని అమలు చేసే నిబంధన ఉంది. కానీ అది జమ్ము-కశ్మీర్‌లో పనిచేయదు. దీనితోపాటు 370 కింద దేశ రాష్ట్రపతి జమ్ము-కశ్మీర్‌లో ఆర్థిక అత్యవసర స్థితి అమలు చేయలేరు. ఇతర దేశాలతో యుద్ధం వచ్చిన పరిస్థితుల్లో మాత్రమే ఈ రాష్ట్రంలో అత్యవసర స్థితిని అమలు చేయవచ్చు. అందుకే రాష్ట్రంలో అశాంతి, హింస లాంటివి జరిగినప్పుడు రాష్ట్రపతి స్వయంగా అక్కడ అత్యవసర స్థితి విధించలేరు. రాష్ట్రం నుంచి దానికి సిఫారసు చేసినప్పుడు మాత్రమే ఆయన అలా చేయాల్సి ఉంటుంది. ఈ ప్రత్యేక ప్రతిపత్తి వల్ల జమ్ము-కశ్మీర్ రాష్ట్రంపై రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 అమలు సాధ్యం కాదు. దాంతో భారత రాష్ట్రపతికి ఆ రాష్ట్ర రాజ్యాంగాన్ని రద్దు చేసే హక్కు కూడా ఉండదు.

ఆర్టికల్ 370ని తొలగించడానికి సంబంధించి 2015 డిసెంబర్‌లో సుప్రీంకోర్ట్‌లో ఒక పిటిషన్‌పై

# నడుస్తున్న చరిత్ర

## ఆర్టికల్ 370

డిసెంబర్ 11 2024, సోమవారం ఒక చారిత్రాత్మక నిర్ణయంలో, ఆర్టికల్ 370 యొక్క వివాదాస్పద అంశంపై సుప్రీంకోర్టు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న తీర్పును వెలువరించింది. ఆర్టికల్ 370 రద్దుపై పార్లమెంటు నిర్ణయాన్ని కొట్టి పారేయలేమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఎట్టకేలకు సంచలన తీర్పును వెలువరించింది.

విచారణ జరిగింది. అప్పుడు “దీనిని రాజ్యాంగం నుంచి తొలగించే నిర్ణయం పార్లమెంటు మాత్రమే తీసుకోగలదని” కోర్టు స్పష్టం చేసింది.అప్పటి చీఫ్ జస్టిస్ హెచ్ఎల్ దత్తు ధర్మాసనం “అది కోర్టు పనా, ఈ ఆర్టికల్ తొలగించడం, లేదా ఉంచడంపై నిర్ణయం తీసుకోవాలని మీరు పార్లమెంటుకు చెప్పగలరా. అది చేయడం ఈ కోర్టు పని కాదు” అని వ్యాఖ్యానించింది.రాజ్యాంగంలోని పార్ట్ 21లో ‘తాత్కాలిక నిబంధన’ అనే శీర్షిక ఉన్నప్పటికీ, ఆర్టికల్ 370 ఒక ‘శాశ్వత నిబంధన’ అని జమ్ము-కశ్మీర్ హైకోర్ట్ 2015లోనే చెప్పింది. ఆర్టికల్ 370 మూడో విభాగం ప్రకారం దానిని ఉపసంహరించడంగానీ, సవరించడంగానీ కుదరదని కోర్టు తెలిపింది.

“రాష్ట్ర చట్టం 35ఎను అది సంరక్షిస్తుంది. జమ్ము-కశ్మీర్ మిగతా రాష్ట్రాల్లా భారత్‌లో కలిసి లేదు. అది భారత్‌తో ఒప్పంద పత్రంపై సంతకం చేసేటప్పుడే, ఒక పరిధి వరకూ తన సార్వభౌమాధికారాన్ని చెక్కుచెదరకుండా ఉంచుకుంది” అని హైకోర్ట్ వివరించింది. భారత రాజ్యాంగం ఉన్నా జమ్ము-కశ్మీర్‌కు తనకంటూ ప్రత్యేక




రాజ్యాంగం ఉంది. అందులోని సెక్షన్ 35ఎ గురించి చాలాసార్లు చర్చ జరిగింది. ఆ చట్టం ప్రకారం ఈ రాష్ట్రంలో బయటి రాష్ట్రాలకు చెందిన ఎవరూ భూములు - ఆస్తులు కొనలేరు.

2019 ఆగస్టు 5 న, భారత రాజ్యాంగంలోని 370 అధికరణం ప్రకారం జమ్మూ కాశ్మీర్‌కు మంజూరు చేసిన ప్రత్యేక హోదా లేదా పరిమిత స్వయంప్రతిపత్తిని భారత ప్రభుత్వం రద్దు చేసింది. దాంతో పాటు, జమ్మూ కాశ్మీరు రాష్ట్ర హోదాను రద్దు చేసింది. రాష్ట్రాన్ని జమ్మూ కాశ్మీరు, లడఖ్ అనే రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. జమ్మూ కాశ్మీరును శాసనసభ కలిగి ఉండే కేంద్రపాలిత ప్రాంతం గాను (డిల్లీ లాగా), లడఖ్ ను సభ లేని కేంద్రపాలిత ప్రాంతం గానూ ఏర్పాటు చేసింది.

ప్రస్తుతం అమల్లో ఉన్న 1954 అధ్యక్ష ఉత్తర్వులను అధిగమిస్తూ, రాజ్యాంగపు 370 వ అధికరణపు అధికారం కింద ఒక ఉత్తర్వు జారీ చేస్తూ, రాష్ట్రానికి మంజూరు చేసిన స్వయంప్రతిపత్తికి సంబంధించిన అన్ని నిబంధనలనూ భారత రాష్ట్రపతి రద్దు చేశారు. రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించాలని కోరుతూ హోంమంత్రి భారత పార్లమెంటులో పునర్వ్యవస్థీకరణ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ రెండు ప్రాంతాలకు విడివిడిగా ఒక లెఫ్టినెంట్ గవర్నరు ఉంటారు. జమ్మూ కశ్మీరుకు ఒకే సభ గల





## ఆర్టికల్ 370

శాసనసభ ఉండగా, లడఖ్‌కు శాసనసభ ఉండదు. 370 అధికరణం కింద ప్రత్యేక హోదాను రద్దు చేయాలనే తీర్మానాన్ని, రాష్ట్ర పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన బిల్లునూ రాజ్యసభ 2019 ఆగస్టు 5 న చర్చించి ఆమోదించింది. ఆగస్టు 6 న, లోక్‌సభ పునర్వ్యవస్థీకరణ బిల్లును, ఉపసంహరణకు సిఫార్సు చేసిన తీర్మానాన్నీ ఆమోదించింది. ఉపసంహరణ చట్టబద్ధంగానే ఉందా అనే దానిపై రాజ్యాంగ నిపుణులలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. 370 అధికరణాన్ని రద్దు చేయడాన్ని, తరువాత జమ్మూ కాశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించడాన్నీ సవాలు చేస్తూ వచ్చిన అనేక పిటిషన్లను విచారించడానికి 2019 ఆగస్టు 28 న సుప్రీంకోర్టు అంగీకరించింది. దీనికి ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది.

డిసెంబర్ 11 2024, సోమవారం ఒక చారిత్రాత్మక నిర్ణయంలో, ఆర్టికల్ 370 యొక్క వివాదాస్పద అంశంపై సుప్రీంకోర్టు సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న తీర్పును వెలువరించింది. ఆర్టికల్ 370 రద్దుపై పార్లమెంటు నిర్ణయాన్ని కొట్టి పారేయలేమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఎట్టకేలకు సంచలన తీర్పును వెలువరించింది. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో తాము జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ తీర్పును సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆర్టికల్ 370 రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ బద్ధమేనని స్పష్టం చేసింది. రెండు ఉద్దేశాల కోసమే ఆర్టికల్ 370 ఏర్పాటైందని గుర్తు చేసింది. ఆరోజు ఉన్న ప్రత్యేక పరిస్థితులు, యుద్ధం కారణంగా ఆర్టికల్ 370 ని తీసుకురావాల్సి వచ్చిందని పేర్కొంది. తాత్కాలిక అవసరాల కోసమే ఆర్టికల్ 370 ని ప్రవేశపెట్టారని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వెల్లడించింది. కేంద్రం తీసుకునే ప్రతీ చర్యను సవాల్ చేయకూడదని ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకించే పక్షాలకు హితవు పలికింది. ఈ సందర్భంగా ఆర్టికల్ 370 ని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైందేనని పేర్కొంది.

ఆర్టికల్ 370 ప్రకారం జమ్మూ మరియు కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేసే నిర్ణయాన్ని సమర్థిస్తూ ఇచ్చిన తీర్పులో, సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం భారత ఎన్నికల సంఘం (ECI) తప్పనిసరిగా J&K శాసనసభకు ఎన్నికలను నిర్వహించాలని స్పష్టంగా ఆదేశించింది,

★★★



# అంతర్నేత్రం



## ముర్ఖునిగానే ఉండు

సాధారణంగా జనసమూహము, సమాజము అనుసరించే మార్గాన్ని విడిచి తనదైన మార్గాన్ని ఎంచుకున్న వ్యక్తిని మూర్ఖుడని అంటాం. జనంలో ఒకరిగా జీవన స్రవంతిలో కొట్టాడుతూ ఉన్నంతకాలం మన గురించి ఎవ్వరూ మాట్లాడరు. ఎప్పుడైతే సమాజానికి, కట్టుబాట్లకు, జన జీవన స్రవంతికి ఎదురీదుదామని ప్రయత్నిస్తామో అప్పుడు మనల్ని మూర్ఖునిగా, బ్రతకడం చేతకాని వానిగా లెక్కకడతారు.అసలు మూర్ఖుడంటే ఎవరు? మూర్ఖుడంటే తను నమ్మిన పనిని స్వేచ్ఛగా, నిర్భయంగా చేసేవాడే మూర్ఖుడు. స్వేచ్ఛ లేనివాడు మూర్ఖంగా ఉండలేడు. నీకు స్వేచ్ఛ లేదంటే, ఈ సమాజపు కట్టుబాట్లకు లొంగినట్లే. సిద్ధాంతాలకు, అహంకారాలకు లొంగితే నీకున్న స్వేచ్ఛ పోయినట్లే.

# పరిణితి

జీవితంలో ఎప్పుడో ఒకసారి, కొంతకాలమైనా మూర్ఖునిగా ఉండకపోతే జీవితంలో ఎంతో ముఖ్యమైన ఆనంద క్షణాలను కోల్పోయినట్లే. జీవితంలో ఎవరికైనా ఎప్పుడోకప్పుడు స్వేచ్ఛగా తాననుకున్న జీవితాన్ని గడపాలనుకుంటాడు. ఆ సమయంలో అతను మూర్ఖునిగా వ్యవహరిస్తాడు.

ఈ సమాజంలో ప్రతి ఒక్కరం ఏదో ఒక అర్థం, పరమార్థం లేనిదే ఏ పనిచెయ్యం. ప్రతి విషయాన్ని విశ్లేషించి అర్థం చేసుకోవా లనుకుంటాము. చివరకు కలలను కూడా విశ్లేషించి వాటికి అర్థాలు వెతుకుతాము. ఒక పనిచేసి దానిద్వారా ఏదో ఒకటి పొందాలని చూస్తాము. ఏది పొందని వాడిని మూర్ఖునిగా పరిగణిస్తాము. కాని జీవితాన్ని అర్థంలేని ఆటగానే ఆడాలి. జీవితాన్ని తేలికగా తీసుకోవాలి. అదే జీవితాన్ని ఉత్సాహంగా జరుపుకోవడం. నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ఎవ్వరికి భయపడక తాను ఎన్నుకొన్న దారిలో నడిచేవాడు మూర్ఖునిలానే కనపడతాడు. జీవితం ఎప్పుడూ ఒకేలాగా ఉంటే విసుగ్గా ఉంటుంది. అప్పుడప్పుడు బాధాకరమైన సమస్యల్ని జీవితాన్ని మరింత తేజోవంతం చేస్తాయి. ఇటువంటి సంఘటనలను భయపడకుండా స్వేచ్ఛగా స్వీకరించాలి.

మనచుట్టూ ఉన్నవారిని మెళుకువగా గమనిస్తే వారెంత మూర్ఖులో అర్థమౌతుంది. నలుగురు చేరితే ఐదోవాడి గురించే చర్చ, లేదా తెలిసీ తెలియని మిడిమిడి జ్ఞానంతో ప్రసంగాలు చేస్తుంటారు. అటువంటి వారు నిజమైన జ్ఞానులను మూర్ఖులగానే పరిగణిస్తారు.

జీవితాన్ని భారంగా పరిగణించకండి. ఏదో సాధించాలని తపన పడకండి. జీవితాన్ని ఓ ప్రయాణంలా సాగనివ్వండి. ప్రయాణంలో ఎదురయ్యే ప్రతి సంఘటనను ఆస్వాదించండి. నిశ్చింతగా, స్వేచ్ఛగా, సంతోషంగా ఉండటానికి ప్రయత్నించండి. సంస్కృతంలో ఓ శ్లోకం ఉంది – మన అసలు గృహం స్వర్గంలో ఉంది. మనం భూమ్మీదకు కొంచెం సేద తీర్చుకోడానికి వచ్చాం. ఈ భూమి మీద హాయిగా నిశ్చింతగా ఇక్కడ జరిగే విషయాలు, చుట్టూ పరిసరాలను గమనిస్తే ఎంతో ఆనందాన్ని పొందుతాం.

ఈశ్వరచంద్ర విద్యాసాగర్ ఒకసారి కలకత్తా విశ్వవిద్యాలయ స్థాపన కోసం నిధుల సమీకరణ నిమిత్తం అయోధ్య నవాబును కలవటం జరిగింది. నవాబు డబ్బు మదంతో, విద్యాసాగర్ను అవమానించాలని తన కాలి చెప్పులను వారికి విరాళంగా ఇచ్చాడు. ఈ పరిణామం విద్యాసాగర్ మిత్రులందరు కోపోద్రిక్తులయ్యారు. కాని విద్యాసాగర్ మాత్రం ఎటువంటి బాధపడక, వారిని శాంతపరచి అక్కడి నుండి నిష్క్రమించాడు. రాజప్రసాదం నుంచి బయటపడి, నగరంలోని ఒక కూడలిలో నవాబుగారి చెప్పులను వేలానికి పెట్టాడు. నగరంలోని ధనవంతులు, నవాబుగారి మెప్పు పొందటానికి పోటాపోటీగా వేలం పాడటం వల్ల చివరకు రు. 1000కి అవి అమ్ముడుపోయాయి. విద్యాసాగర్ వినయంతో అందరి ముందు విశ్వవిద్యాలయ స్థాపనకు నవాబు గారి విరాళం రూ.1000 అని ప్రకటించాడు.

ఈ విషయం తెలుసుకున్న నవాబు పశ్చాత్తాపంతో విద్యాసాగర్ను పిలిచి మరొక రూ.1000ని విరాళంగా ఇచ్చాడు. అదే విద్యాసాగర్ చెప్పులు దానం ఇచ్చినప్పుడు కోపోద్రేకుడై వుంటే అంత విరాళం సంపాదించేవాడు కాదు. తనకెదురయ్యే ప్రతి సంఘటనను తనకణుగుణంగా మలచుకుంటే జీవితం అంతా ఆనందమే.

★★★

సరికొత్త
సీరియల్

గిలిగింతలు పెట్టె హాస్య వల్లరి
కడుపుబ్బా నవ్వించే
కామెడి సీరియల్

కామెడి
సీరియల్




అలేఖ్య

"అయ్యగారు పాలండి"
ఇంట్లోనుండి ఎవరూ సమాధానం ఇవ్వకపోయే సరికి "అయ్య గారు పాలండి." ఈ సారి గొంతు పెంచి నలుగురికీ వినపడేలా పెద్దగా అరిచాడు పాలవాడు

"ఇదిగో వస్తున్నా.... " నోట్లో ఏదో పెట్టుకుని మాట్లాడతున్నట్టు సమాధానం ఇచ్చాడు శంకరం. "త్వరగా రండి అయ్యగారు, అవతల ఇంకా నేనునాలుగిళ్ళలకు పోయాలి.

" వాడలా అరుస్తుంటే, కదలరేంటి.. " బెడ్రూములో నుండి అరిచింది ఉమ.

## సరికొత్త సీరియల్

"ఇది కదలకుండా సరిగ్గా జడ వేయించుకుంటే కాదా? "

నోట్లో వున్న దువ్వెన తీసి ఒకటో తరగతి చదువుతున్న కూతురి వైపు నవ్వుతూ సమాధానం ఇచ్చాడు శంకరం

" ముందు పాలవాడి సంగతి చూడండి, నేను వచ్చి దానికి జడ వేస్తాను "బెడ్ రూమ్ లో డ్రెస్ మార్చుకుంటున్న ఉమ బదులిచ్చింది

"సరే లాగే ,చూసావా అంతా నీవల్లే " అంటూ కూతురి వంక చూస్తూ అన్నాడు శంకరం .

"ఇంక మీరు కదల్లేదా? " బెడ్ రూమ్ నుండి బయటకు వస్తూ అన్నది ఉమ

"ఇదిగో వెళుతున్న" అంటూ లేచి గుమ్మం దగ్గరకు వెళ్ళాడు శంకరం

శంకరాన్ని చూడగానే. 'ఏంటి సార్ లేటు అవతల ఎండెక్కుతుంది ' అంటూ క్యాన్ లోనుండి పాలు పొయ్యటానికి సమాయుత్త మయ్యాడు

"ఓరేయ్ ఎవరన్నా అమ్మ గారు పాలండి..అని పిలుస్తారు, నువ్వేమిట్రీ అయ్యగారు పాలు అని పిలుస్తావు, పైపెచ్చు నలుగురు వినేలా పెద్దగా అరుస్తావు, నా పరువేమైపోవు.. " చిరు కోపం ప్రదర్శించాడు శంకరం

"ఓరేయ్ ఎవరన్నా అమ్మ గారు పాలండి..అని పిలుస్తారు, నువ్వేమిట్రీ అయ్యగారు పాలు అని పిలుస్తావు, పైపెచ్చు నలుగురు విసేలా పెద్దగా అరుస్తావు, నా పరువేమైపోవు.. " చిరు కోపం ప్రదర్శించాడు శంకరం

దానికి వాడు నవ్వుతూ." అందరిళ్ళలో ఆడవాళ్ళే పాలు పోయించుకుంటారు సార్ ,ఇక్కడ మాత్రం మీరు పోయించుకుంటారు... ఇంతకీగిన్నేదండి – పాలు దేంట్లో పోయ మంటరు "అన్నాడు.



"అయ్యో నామతి మండా, గిన్నె తేలేదు కదూ, పొద్దున్నే అంతా హడావిడీనే, ఉండు ఇప్పుడే వస్తాను అంటు" మళ్ళీ లోపలికెళ్ళాడు శంకరం

"అయ్యో రామా.. అందుకే మిమ్మల చెట్టు కింద ప్లీడరన్నారు "అంటు గొణిగాడు పాలవాడు

శంకరానికి ఆ మాటలు వినపడలేదో,వినపడ్డా అలవాటయిన మాటలే కదా అని పెద్దగా పట్టించుకోలేదో వెనులతిరిగి చూడలేదు

"ఏమిటి ఆ పాలవాడితో ముచ్చట్లు.. ' లోపలికి వస్తున్న భర్తను చూస్తూ అన్నశది కూతురికి జడ వేస్తున్న ఉమ

"ఏం లేదు. పాలగిన్నె మర్చిపోయా". అంటూ వంటగదిలోకి వెళ్ళాడు.

'చూశావా, మీనాన్న ఒక్కపని సరిగా చేయరు' కూతురి ముందు భర్తను చులకన చేస్తూ మాట్లాడింది.

"అవును మమ్మీ మొన్న నా హోం వర్క్ వద్దన్న డాడీ చేసారు , అన్నీ తప్పులే ,మా టీచర్ నన్ను తిట్టారు "

"అలాగే నేర్పించు, రేపు అది కూడా నీలాగే తయారవ్వుతుంది ' అంటూ పాలగిన్నె తో బయటకు నడిచాడు శంకరం

సరికొత్త
సీరియల్

# గిలిగింతలు పెట్టె హాస్య వల్లరి కడుపుబ్బా నవ్వించే కామెడి సీరియల్

కామెడి
సీరియల్

'ఇప్పుడు నాకేం తక్కువైందట ... "లోపలి నుండి ఉమ మాటలు వినపడతున్నాయి.

"ఏంటి అయ్యగారు, అమ్మ గారేదో అంటున్నారు" పాలుపోస్తూ అన్నాడు పాలవాడు

"అవన్నీ నీకెందుకోయ్.. పాలుపోసి వెళ్ళు, ఉళ్ళో వాళ్ల విష యాలంటే అందరికి ఇంట్రెస్ట్" పాలవాడ్ని గదమాయించాడు శంకరం.

మారు మాట్లాడకుండా అక్కడి నుంచి నిష్క) మించాడు పాలవడు

"లోపలి వేస్తున్న శంకరం చేతిలోని పాల గిన్నెను తీసుకుంటూ,"మాట్లాడరే.. ఇప్పుడు నాకేమి తక్కువైందట "

'అన్నీ ఎక్కువే... "అందామనుకుని , ఎందుకొచ్చిన గొడవ పొద్దున్నే అనుకుని , సోఫాలో కూలబడి న్యూస్పేపర్ అందుకున్నాడు. మౌనంగా

★★★

శంకరం హై కోర్టు లో అడ్వోకేటుగాప్రాక్టీసు చేస్తున్నాడు. ప్రాక్టీసు అయితే చేస్తున్నాడు కాని కేసులే పెద్దగా లేవు, కాలనీ లో అందరూ చెట్టు కింద ప్లీడరు అని వెక్కిరిస్తూవుంటారు.

ఉమ,శంకరం భార్య దగ్గర్లోని పోలీస్టేషన్లో ఎస్ ఐగా పని చేస్తోంది. తండ్రి కొన్న ఇల్లు ఉండటంతో ఇంటికి అద్దె కట్టే పనిలేదు, ఉమ కొచ్చే జీతం తో ఏ చీకూ చింతా లేకుండా గడచిపోతోంది శంకరానికి .

అందుకే శంకరం నెలకో , రెండు నెలలకో వెళ్లొస్తుంటాడు కోర్టుకు. మిగతా రోజుల్లో ఇంటి పట్టునే ఉంది ఇంటి పనులు చూసుకుంటూ వుంటాడు.

ఇదేమి పని అని ఎవరన్నా వెక్కిరిస్తే , మహిళా సాధికారతకు మద్దతునిస్తున్నా అనేవాడు నవ్వుతూ. పైపెచ్చు ఎక్కడన్నా , మగవాళ్లె పనిచెయ్యలి. ఆడవాళ్ళు వంట వేయ్యలి అని రాసుందా? కుడి ఎడమైతే పొరపాటు ఏమిటి " అని ఎదురు ప్రశ్నించేవాడు.

నిజమే కదా? శంకరం అన్న మాటల్లో తప్పేముంది. ఇది మగపని, అది అడ పని అని ఎక్కడన్నా రాసుందా? అవసరాన్ని బట్టి ఒకరి పనులు మరొకరు చేసుకోవటంలో తప్పేముంది.

నిజమే కదా? శంకరం అన్న మాటల్లో తప్పేముంది. ఇది మగపని, అది అడ పని అని ఎక్కడన్నా రాసుందా? అవసరాన్ని బట్టి ఒకరి పనులు మరొకరు చేసుకోవటంలో తప్పేముంది.

కాని శంకరం తల్లికి మాత్రం ఇది సుతరాము ఇష్టం లేదు. ఈ విషయం మీదే సంకరాన్ని ఎప్పుడూ సతాయిస్తూ వుండేది. తండ్రి 'వర్లు మాత్రం అధ్యాపకుడిగా పని చేసిన రిటైర్ అయిన అనుభవం వల్ల, అర్ధం చేసుకునే ఆలోచన వుండటం వల్ల శంకరాన్ని ఏమి అనేవాడు కాదు

ఉమ కుడా పెద్దగ ఉళ్ళో వాళ్ళ మాటలు పట్టిచ్చుకునేది కాదు , ఎందుకంటే శంకారానికి ఏ దురలవాటు లేదు .అందుకే వాళ్ళ సంసారం లో ఏ పొరపొచ్చులు లేకుండా హాయిగా సాగి పోతోంది .

★★★

'వర్లు' పూర్తి పేరు, లక్ష్మీ వెంకటేశ్వర్లు. విదేశాల్లో చదువుకోవడటం వల్ల, అక్కడి వారికి నోరు తిరగక ఎల్.వి.

సరికొత్త సీరియల్

# పంచవటి

## ఓ పదిళ్ళ లోగిలి

వర్లు అని పిలిచే వాళ్ళు ఆయన్ని. తరువాత అది వర్లుగా మారింది. వెంకటేశ్వర్లు కూడా తనపూర్తి పేరు మర్చిపోయి వర్లు గానే హైదరాబాద్ ఇల్లు కట్టుకుని స్థిర పరిపోయాడు.

హైరాదబాదులో సెంట్రల్ యూనివర్సిటీ లో ఉద్యోగం రావటం, అక్కడికి దగ్గరలోనే యూనివర్సిటీ ప్రొఫెసర్లు ఓపది మంది కలిసి ఇళ్ళు కట్టుకుంతుంటే తను వాళ్ళతో కలవటం, దగ్గరుండి తనే ఇళ్ళన్నీ కట్టించటం చక చక జరిగిపోయాయి.

అక్కడున్న పదిళ్ళు కలిపి 'పంచవటి' కాలనీ అని పేరు పెట్టుకున్నారు. కాలనీ చుట్టూ పచ్చటి పొలాలతో చూడటానికి ఎంతో నైన మనోహరంగా వుండేది.

కాని అది నిన్నటి మాట, చెట్లు, పొలాలు, చెరువులు ఎక్కడ కనపడితే అక్కడ మింగేస్తూ వస్తున్న ఆ మహానగరం, పంచవటి చుట్ట వున్న పచ్చటి పొలాలను కూడా తనలోకి కలిపేసుకుంది. ఇప్పుడు వాటి స్థానం లో పెద్ద పెద్ద ఆకాశహర్మ్యాలు వెలిసాయి .

'పంచవటి' నగరంలోనే అత్యంత ఖరీదైన ప్రాంతంలో చుట్టూ గేటెడ్ కమ్యూనిటీల మధ్య తన ఉనికిని కాపాడుకోవటానికి అవస్థలు పడుతున్న మధ్య తరగతి మనుషుల కాలని.




★★★

'అమ్మా కాఫీ .. అంటు కాఫీ కప్పుతో ఎదురుగా నిలబడ్డ కొడుకును చూస్తూ " ఆడపనులు చెయ్యటానికి నీకు సిగ్గుగా లేదటూ)" ఈసడించుకుంటు " కాఫీ కప్పు అందుకుంది శంకరం తల్లి పద్మావతమ్మ

" కాఫీ కోడలీ పెట్టిందిలే, వాడు తీసుకొచ్చాడు , అంతే " ముందు త్రాగు" ,వాకింగ్ నుంచి అప్పుడే లోపలి కొస్తూ సర్ది చెప్పాడు వర్లు.

'వచ్చారు, ఇంకా రాలేదేమిటా అనుకుంటున్నా మీరెప్పుడూ కోడలి పక్షమే కదా? దెప్పిపొడి చింది'

"నేను ఎవరిపక్షము కాదు న్యాయం ఎటుంటే అదటే, అయినా వాడిని సతాయించే బదులు, నువ్వు కాస్త కోడలికి సాయ పడచ్చుగా,పాపం ఉద్యోగమే చేస్తుందా ఇంటి పనే చేస్తుందా "

"అలా చెప్పండి నాన్న " అంటూ తల్లి తాగేసిన ఖాళీ కప్పు తీసుకుని గదిలోనుండి బయటకు వచ్చాడు శంకరం.

"ఏమిటి మీ అమ్మగారు ఎదో గొణుగు తున్నారు " బూట్లు వేసుకుంటూ అడిగింది ఉమ భర్త ను

"రోజూ వుండేదేగా, కొత్తగా
చెప్పేదేముంది" జవాబిచ్చాడు
శంకరం

'సరే లెండి , నాకెందుకు
మీఅమ్మకొడుకు చూసుకోండి,
నా జోలికి వచ్చినప్పుడు చెప్తాను "
అంటూ లేచింది
'అంత దాకా రాదులే. నాన్నగారు
ఉన్నారుగా "

ఇంతలో పోలీసు జీప్ వచ్చి
గుమ్మం ముందు ఆగిన శబ్దం
వినపడటంతో

" నేను బయలు తేరుతున్నాను
టిఫిన్ , టేబుల్ మీద హాట్
బాక్సులో వుంది, మీరు తిని
అత్తయ్య వాళ్ళకు పెట్టండి'
అంటూ బయటకు నడిచింది ఉమ

"మరి నీసంగతి.." అంటూ
ఉమను అనుసరించాడు శంకరం

ఆఫీస్ టైం అయ్యింది 'నేను ఏదో
ఒకటి తెప్పించుకుంటాను కాని,
పాపను మాత్రం స్కూల్లో దింపటం
మర్చి పోవద్దు.."అంటూ జీపు ఎక్కి
కూచుంది ఉమ

కను చూపు మేర కనపడే వరకు.
అక్కడే వుండి వెనుతిరిగాడు
శంకరం

ఇంకా ఉంది

దసరా కవితల
పోటిలో
బహుమతి
పొందిన కవిత

బహుమతి
పొందిన
కవిత

# అమానవీయం

## పూజితా చరణ్

కళ్ళల్లో కాఠిన్యాన్ని నింపుకున్న కాపలా కంచె
అవకాశపు ఆయుధాన్ని దొరబుచ్చుకుని
తనువును తనివితీరా తడుముతున్నప్పుడు

చీకటి దుప్పటి కప్పుకున్న కబంధ హస్తమేదో
నిస్సిగ్గుగా కొండచిలువలా చుట్టుకుని
ఊపిరి చెమ్మ కరిగేలా ఉక్కిరిబిక్కిరి చేస్తున్నప్పుడు

కనుల గుమ్మానికి వేలాడే భయాల తోరణాలు
హృదయాంతరాల్లో పేరుకున్న బెరుకు పుప్పొడులు
కనికరపు జాడ కరువైన ఒంటరి పిట్టలా మారి
నిస్సహాయ లోయలోకి బలవంతంగా నెట్టేయబడతాయి

అయినా... సంఘమనే చెట్టుకు చెదలుపట్టినప్పుడ
దేహంపై ఎన్ని సాంత్వన చినుకులు కురిస్తే మాత్రం
గుండె గదిలో భగభగా మండుతున్న
బడబాగ్ని జ్వాలలు చల్లారి నిమ్మలమవుతాయి

జీవన క్షేత్రంలో ఎన్ని వెలుగుపూలు పూస్తే
మనో కుహరంనిండా పరుచుకున్న
అంధకారం చెదిరి కాంతి పరిమళాలు వెదజల్లుతాయి

మానవత్వంతో పచ్చపచ్చగా పరిఢమిల్లాల్సిన
ఈ మోడుబారిన అమానవీయ సభ్య సమాజం
ఉన్నపళంగా వెలయాలనే చులకన ముద్రవేసి
బతుకు వర్ణచిత్రంపై ఎవరూ చెరపలేని
కరుడుగట్టిన చిక్కని ఛీత్కారపు రంగుని గుమ్మరించి
ఆనందంగాసాగే జీవన పయనానికి
అటూ ఇటూ బాధల హోలోగ్రాం తగిలించేసింది

అనుక్షణం ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్న
అంతుచిక్కని ఈ అంతరంగ ఆంతర్యాల్ని
విషాన్నిచిమ్మే సమాజపు పోకడల వైషమ్యాల్ని
ఇంకా కూలంకషంగా బట్టీ పట్టలేదేమో...!?

ఎందుకంటే...నేనిప్పుడు సభ్య సమాజం దూరంగా వెలేసిన కళంకితను!

వైరల్

# బుల్లెట్ బాబా

ఇలా కూడానా..



టైటిల్ ఆశ్చర్యం కలిగిస్తుంది కదా? అవును, మీరు సరిగ్గా చదివారు! ఒక మోటార్ సైకిల్ ఉంది, RNJ7773 నంబర్ గల 350cc రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్, దానిని దేవుడిలా భావించి ప్రజలు పూజిస్తారు.ఓం బన్నా పుణ్యక్షేత్రం అని కూడా ఈ క్షేత్రాన్ని పిలుస్తారు, ఇది రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ సమీపంలోని పాలి జిల్లాలో చోటిలా గ్రామంలోని పాలి–జోధ్‌పూర్ హైవేపై ఉంది.

# వైరల్

ఇలా కూడానా..

భగవంతుడు ఈ విశ్వంలోని ప్రతి మూలలో నివసించే నిరాకార, సర్వవ్యాపి అని కొందరు అంటారు. ఈ నమ్మకాన్ని హృదయపూర్వకంగా తీసుకుంటూ, రాజస్థాన్‌లోని రోపర్ జిల్లా ప్రజలు 350సీసీ బుల్లెట్ మోటార్‌సైకిల్‌కు ప్రార్థనలు చేస్తున్నారు .

జోధ్‌పూర్ నుండి దాదాపు 50కిలోమీటర్ల దూరంలో ఉన్న NH 50కి సమీపంలోని ఉన్న ఈ ఆలయంలో అనేక మంది విశ్వాసులు సురక్షితమైన ప్రయాణం కోసం ప్రార్థిస్తారు, ఎందుకంటే "బుల్లెట్ బాబా" సురక్షితమైన ప్రయాణీకుల కాపలాదారు అని నమ్ముతారు. ప్రార్థనా నైవేద్యంగా ప్రజలు బుల్లెట్ బాబాను మద్యంతో అభిషేకిస్తారు , ఇది కూడా రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలలో ఒకటి కదా అందుకని .

"బుల్లెట్ బాబా" వెనుక ఉన్న పురాణం 1998 సంవత్సరం నాటిది, స్థానిక గ్రామ నాయకుడు ఓం సింగ్ రాథోడ్ కుమారుడు ఘోరమైన ప్రమాదానికి గురయ్యాడు. ద్విచక్రవాహనం కాలువలో పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక పోలీసులు మోటారుసైకిల్‌ను పోలీస్ స్టేషన్‌కు



తరలించారు, కాని మరుసటి రోజు, అది స్టేషన్ నుండి మాయమైపోయి, ప్రమాదం జరిగిన ప్రదేశంలో మళ్లీ కనిపించినట్లు స్థానికులు చెపుతుంటారు .

పోలీసులు మరోసారి మోటార్‌సైకిల్‌ను స్టేషన్‌కు తీసుకెళ్లి, దాని ఇంధన ట్యాంక్‌ను ఖాళీ చేసి, గొలుసుతో బంధించారు, అయితే మరుసటి రోజు మోటార్‌సైకిల్ మళ్లీ ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరింది అది .'అందువలన, ఒక కొత్త విశ్వాసం పుట్టింది. 'టార్జాన్ – ది వండర్ కార్' సినిమా మాదిరిగానే, ఓం బన్నా ఆత్మ మోటార్‌సైకిల్‌లో నివసిస్తుందని నమ్ముతున్నారు అక్కడి వాళ్ళు .


స్థానిక ప్రజలు దీనిని ఒక అద్భుతంగా భావించి "బుల్లెట్ బైక్"ని గౌరవించడం ప్రారంభించారు. ఇరుగుపొరుగు వాళ్ళు అద్భుత మోటార్‌సైకిల్ గురించి తెలుసుకున్నారు ,దాని గౌరవార్థం ఆలయాన్ని నిర్మించారు. "బుల్లెట్ బాబా టెంపుల్" అనేది ఈ మందిరం పేరు. ఓం బన్నా యొక్క ఆత్మ అలసిపోయిన ప్రయాణీకులకు సహాయం చేస్తుంది అని వీళ్ళ నమ్మకం . ప్రతి రోజు, స్థానికులు, పర్యాటకులు నైవేద్యాలు సమర్పించడానికి, కొంతమంది డ్రైవర్లు మద్యం చిన్న బాటిళ్లను కూడా ఇక్కడ వదిలివేస్తారు. భక్తులు తమ నుదుటిపై "తిలకం" గుర్తును పూయించిన తర్వాత మోటారుసైకిల్‌కు ఎర్రటి దారాన్ని బిగించిన తర్వాత వారు తమ తుదుపరి ప్రయాణం కొనసాగిస్తారు

సాహితి సామ్రాట్ కథలు

మొదటి బహుమతి పొందిన ఈ నెల కథ

# మమకారం

ఈ నెల కథ



టి. వి. యెల్. గాయత్రి.

ఉదయం ఆరుగంటలు. పారిజాతపూలు ఏరుకొంటోంది భారతి. గేటు తీసికొని బిల్డర్ దుర్గారావు వచ్చాడు.

"ఇంత పొద్దున్నే వచ్చావేమిటి దుర్గారావూ!"అంది భారతి.

"ఈ రోజు గవర్నమెంట్ ఇంజనీరు వచ్చి బిల్డింగ్ కొలతలు వేసికెళ్తారమ్మా!మీరు ఎక్కడికన్నా వెళ్తారేమోనని ముందుగా చెప్పటానికి వచ్చాను."అన్నాడు దుర్గారావు.

**సాహితి సామ్రాట్ కథలు**

# మమకారం

మొదటి బహుమతి పొందిన ఈ నెల కథ

"ఎక్కడికీ వెళ్లనులే!వాళ్ళను తీసికొనిరా!"అంది భారతి.

దుర్గారావు వెళ్లిపోయాడు. ఉస్సురని నిట్టూరుస్తూ ఇంట్లోకి వచ్చింది భారతి.

విజయవాడ పాయకాపురంలో ఒక ఎనిమిదివందల గజాల ఇల్లు భారతిది. భర్త కేశవరావు ఇరిగేషన్ డిపార్ట్మెంటులో ఉద్యోగం. నలభైఏళ్ల క్రితం 'ఉడా 'వాళ్ళు రెండొందల గజాల ప్లాట్లు అమ్ముతుంటే ఒక నాలుగు ప్లాట్లు కొన్నాడు కేశవరావు. అప్పట్లో పాయకాపురానికి మట్టిరోడ్డు మాత్రమే ఉండేది. డ్రైనేజి లేదు. చుట్టూ పొలాలు. ఊరి చివర విసిరేసినట్లుండేది. పిల్లల కాలేజీ చదువులయ్యాక అక్కడ ఇల్లు కట్టాడు కేశవరావు. ఇల్లు ఒక మూలకు కట్టి ఈశాన్యంలో చోటు బాగా వదిలాడు. చుట్టు పక్కల అప్పుడప్పుడే ఇళ్ళు వస్తున్నాయి. డ్రైనేజి వచ్చినా రోడ్డు అధ్వాన్నంగా ఉండేది. ఏ కొంచెం వాన పడినా అంతా బురదమయం. ఆఫీసునుండి స్కూటర్ మీద వచ్చినా కేశవరావు మట్టికొట్టుకొని వచ్చేవాడు. ఉన్నది పల్లెటూరు లాంటి వాతావరణం.చోటు ఎక్కువ ఉండటంతో రకరకాల చెట్లు వేసుకొన్నారు.

వాళ్లకు ఇద్దరు మగపిల్లలు సతీష్, ప్రకాషులు.పిల్లలు చదువులంటూ వెళ్లిపోవటంతో ఆ చెట్లతోటే కాలక్షేపం చేసేవారు భారతి, కేశవరావులు. క్రింద ఉన్నచోటులో మామిడి, జామ, పనస, బత్తాయి లాంటి పెద్ద పెద్ద చెట్లు వేసి మేడమీద కుండీల్లో కూరగాయలు, ఆకుకూరలు పండించేవాళ్ళు దంపతులిద్దరు. పండిన పళ్ళు, కూరగాయలు చుట్టు పక్కల వాళ్లకు పంచిపెట్టడమే కాకుండా బంధువుల ఇళ్లకు కూడా పంపించేవాళ్ళు. కాలం గడిచింది. ఊరు పెరిగింది. ఇప్పుడు పాయకాపురం జనసమ్మర్దం ఉన్న ప్రదేశం. కొత్తగా అపార్ట్మెంట్లు వెలుస్తున్నాయి. పిల్లల పెళ్లిళ్లయ్యాయి. పెద్దవాడు సతీష్ మహారాష్ట్రలోని పూనాలో, చిన్నవాడు ప్రకాష్ అమెరికాలో స్థిరపడ్డారు.

టైర్ అయ్యి ప్రశాంతంగా గడుపుతుంటే ఐదేళ్ల క్రితం కేశవరావు గుండెపోటుతో హఠాత్తుగా మరణించాడు. అతడు పోయాక అంతపెద్ద ఇల్లు తనకెందుకని అక్కడే కాలేజీలో లెక్చరర్ గా పని చేస్తున్న రాఘవేంద్ర కుటుంబానికి అద్దెకిచ్చింది భారతి. భారతికి ఏం కావాలాన్నా తెచ్చిపెడుతూ, పిన్నిగారూ!పిన్నిగారూ!"అంటూ బాగా కలిసిపోయారు రాఘవేంద్రవాళ్ళు.

రిటైర్ అయ్యి ప్రశాంతంగా గడుపుతుంటే ఐదేళ్ల క్రితం కేశవరావు గుండెపోటుతో హఠాత్తుగా మరణించాడు. అతడు పోయాక అంతపెద్ద ఇల్లు తనకెందుకని అక్కడే కాలేజీలో లెక్చరర్ గా పని చేస్తున్న రాఘవేంద్ర కుటుంబానికి అద్దెకిచ్చింది భారతి. భారతికి ఏం కావాలాన్నా తెచ్చిపెడుతూ, "పిన్నిగారూ!పిన్నిగారూ!"అంటూ బాగా కలిసిపోయారు రాఘవేంద్రవాళ్ళు.

ఈమధ్య భారతికి కొద్దిగా బి. పి. వచ్చింది. పిల్లలకు తల్లిని ఒంటరిగా ఉంచటం ఇష్టంలేదు. పూనాలో వచ్చి ఉండమన్నాడు పెద్దకొడుకు సతీష్. చిన్నవాడు ప్రకాష్ కూడా పూనా వెళ్ళమని తల్లికి గట్టిగా చెప్పాడు. భారతికి కూడా వంటరిగా ఉండటం అధైర్యంగా ఉంది. అయితే అన్నదమ్ములిద్దరూ ఇంటిని డెవలప్మెంటుకు ఇద్దామనుకొన్నారు.

ఆ స్థలంలో అపార్ట్మెంట్ వేస్తే వీళ్లకు చెరో మూడు అపార్ట్మెంట్లు ఇస్తామన్నాడు బిల్డర్ దుర్గారావు. పిల్లలిద్దరు తల్లిని ఒప్పించారు. భారతికి ఇష్టంలేకపోయినా పిల్లలకోసం ఒప్పుకుంది. రాఘవేంద్ర రెండు నెలల్లో మరో ఇల్లు చూసుకుంటానన్నాడు. భారతికి దిగులుగా ఉంది. ఇంటి స్వరూపం మారుతుంది. చెట్లను

**సాహితి సామ్రాట్ కథలు**

# మమకారం

**మొదటి బహుమతి పొందిన ఈ నెల కథ**

"నీకేమన్నా పిచ్చా అమ్మా!విజయవాడ నుంచి పూనాకు చెట్లు తేవటం ఏమిటి? ఇక్కడ ఓ పదో ఇరవైయ్యో కుండీలు పెట్టుకొని నీ ఇష్టమైన మొక్కలు తెచ్చుకొని పెంచుకో!" చికాకు పడ్డాడు కొడుకు. 'వీడికి చెప్పటం నాదే బుద్ధితక్కువ.'అనుకుంది భారతి. మధ్యాహ్నం దుర్గారావు ఇంజనీరును తీసుకొచ్చాడు.

చూస్తే బాధగా ఉంది. దాదాపు రోజంతా ఆకులను, కొమ్మలను పట్టుకొని మాటిమాటికీ నిమురుతూ ఉంటోంది.

రేపోమాపో దుర్గారావు వచ్చి చెట్లను కొట్టేస్తాడు. తను ప్రేమగా పెంచుకున్న చెట్లు... ఎన్నో ఏళ్ల అనుబంధం... గొడ్డలి వేటుతో ఛిద్రమై.. శూన్యమై... ఎవరికీ చెప్పుకోలేని బాధ.. మళ్ళీ మనసుకు వేదాంతం చెప్పుకొంటోంది. ఏది శాశ్వతం? అన్నీ వదిలి వెళ్లవలసిందే... నాది నాది అనుకోవటం వెఱ్ఱి భ్రమ. భర్త వెళ్లిపోయాడు. తను కూడా ఎప్పుడు వెళ్తుందో!ఎందుకీ మమకారం... ఏదో బాధ.. మళ్ళీ వైరాగ్యం.. పరధ్యాన్నంగా పేపర్ తిప్పుతోంది. అందులో ఒక వార్త ఆమె దృష్టికి వచ్చింది.

'సెక్రటేరియట్ ఉన్న పెద్ద చెట్లను తొలిగించి వేరొక చోట పాతి రసాయనాలు వేసి బ్రతికించిన అధికారులు.'
పేపర్ పట్టుకొని రాఘవేంద్ర పోర్షనులోకి వచ్చింది భారతి. టిఫిన్ చేస్తున్నాడు రాఘవేంద్ర.

"ఇది చూడు రఘూ!ఇలా మన చెట్లను మరోచోట పెంచుకోవచ్చా?"

పేపర్ చూశాడు రాఘవేంద్ర.

"అవును పిన్నిగారు!ఈ మధ్య ఇలా చేస్తున్నారు. నేను కూడా చదివాను. కానీ మన చెట్లను మరోచోట పెట్టాలంటే చోటు కావాలి కదా!అసలు ఖర్చు ఎంత అవుతుందో?"

"అదిసరే!నువ్వు దీని గురించి కనుక్కుంటావా?"ఆశగా అడిగింది భారతి.

భారతికి చెట్లంటే ఎంత ప్రాణమో రాఘవేంద్రకు బాగా తెలుసు.

"అన్ని వివరాలు ఉద్యానవన అధికారులను కనుక్కుంటాను. అందులో పనిచేసే ఒకతను మాకు దూరపు బంధువు కూడా!సాయంత్రం వస్తూ వస్తూ అతనితో మాట్లాడి వస్తాను. ఏదో మార్గం ఉంటుందేమో చూద్దాం!"అన్నాడు.

ఉత్సాహం వచ్చింది భారతికి. పూనాలో సతీష్ అపార్ట్మెంట్ ఖరీదైన కాలనీలో ఉంటుంది. స్విమ్మింగ్ పూల్, గార్డెన్, వాకింగ్ ట్రాక్, చుట్టూ చెట్లు... ఆహ్లాదంగా ఉండే కాలనీ అది.
'అక్కడ ఈ చెట్లను వేయటానికి అవకాశం ఉంటుందేమో చూడాలి.'అనుకొంది భారతి. సతీషుకు ఫోన్ చేసి విషయం చెప్పింది.

"నీకేమన్నా పిచ్చా అమ్మా!విజయవాడ నుంచి పూనాకు చెట్లు తేవటం ఏమిటి? ఇక్కడ ఓ పదో ఇరవైయ్యో కుండీలు పెట్టుకొని నీ ఇష్టమైన మొక్కలు తెచ్చుకొని పెంచుకో!"
చికాకు పడ్డాడు కొడుకు.
'వీడికి చెప్పటం నాదే బుద్ధితక్కువ.'అనుకుంది భారతి.
మధ్యాహ్నం దుర్గారావు ఇంజనీరును తీసుకొచ్చాడు.

"దుర్గారావు!నేను చెప్పేదాకా చెట్లు కొట్టే పని చెయ్యొద్దు!రాఘవేంద్ర వాళ్ళు ఖాళీ చెయ్యటానికి ఇంకా రెండునెలలు టైం ఉంది కదా!అప్పుడు చూద్దాం!"అంది.

"సరేనమ్మా!"అన్నాడు దుర్గారావు.

సాయంత్రం రాఘవేంద్ర ఎప్పుడొస్తాడా అని ఎదురుచూస్తూ వరండాలోనే కూర్చుంది.

సాహితి సామ్రాట్ కథలు

# మమకారం

మొదటి బహుమతి పొందిన ఈ నెల కథ

ఎనిమిదింటికి బైక్ చప్పుడు వినంగానే చాటంత ముఖం చేసుకొని గేటు తీసింది భారతి. "పిన్నిగారూ!శుభవార్త!ఉద్యానవనం వాళ్ళతో మాట్లాడి వస్తున్నాను. వాళ్లు వచ్చి చెట్లు తీసి రసాయనాలు వేసి పెడతారట!మనం ఆ చెట్లను ఇంకోచోట పాతితే ఎనభైశాతం బ్రతికే ఛాన్స్ ఉందన్నారు. మనకు చోటు దొరకకపోతే వాళ్ళే తీసికెళ్లి పెడతారట!కానీ మిషన్లతో చెట్లు పెకలించటానికి, జాగ్రత్తగా మందులు వెయ్యటానికి కొంచెం ఖర్చు ఎక్కువే అవుతుంది. అది మనమే పెట్టుకోవాలి!"
రాఘవేంద్ర మాటలకు సంతోషం వేసింది భారతికి.

"చాలా సంతోషం రఘూ!నాకు పూనాకు టికెట్టు బుక్ చెయ్యి!నేను పూనా వెళ్లి చూస్తాను. అక్కడ చోటు లేకపోతే ఇక్కడే ఎక్కడైనా చెట్లకు చోటు దొరుకుతుందేమో చూద్దాం!"అంది భారతి.

రాఘవేంద్ర టికెట్టు బుక్ చేశాడు. కోణార్కలో పూనాకు బయలుదేరింది భారతి.కారు తీసికొని స్టేషనుకు వచ్చాడు సతీష్.

"ఇక్కడ సొసైటీలో మన ఇష్టాలేవీ చెల్లవమ్మా!నీకు చెబితే అర్థం కాదు. ఆ గార్డెన్లో చెట్లు వాళ్ళే పెంచుకొంటారు. అపార్ట్మెంట్స్ నిర్వహించే కమిటీ ఉంది.



వాళ్లంతా మరాఠీలు. మనల్ని 'మద్రాసీలు 'అంటారు.వాళ్ళకు మనమాట వినాలని రూలు ఉండదు కదా!అయినా చెట్లకోసం అంత ఆరాటం అవసరమా!"విసుగ్గా ఉంది సతీషుకు.

రెండో రోజు కాలనీ అంతా తిరిగింది. గార్డెనులో, వాకింగ్ ట్రాక్ చుట్టూ ఒక క్రమపద్ధతిలో చెట్లు పెంచి ఉన్నాయి. గార్డెనులో తోటమాలి 'బండు 'కనిపించాడు. సంభాషణ అంతా హిందీలో జరుగుతోంది.
"ఇక్కడ ఎవరన్నా కొత్త చెట్లు తెచ్చి వేస్తుంటారా?"అడిగింది భారతి.
"ఎవరన్నా అపార్ట్మెంట్ ఖాళీ చేస్తుంటే వాళ్ళ కుండీలు తెచ్చి పెడతారు మాసీ!"అన్నాడు బండు. 'మాసీ 'అంటే 'పిన్ని 'అని అర్థం.

మూడోరోజు మళ్ళీ కాలనీ అంతా కలియతిరిగింది. గార్డెన్ గోడ దగ్గర ఒక చోట చిన్న గేటు ఉంది. దానికి తాళం వేసి ఉంది.గేటు కమ్మీలోంచి చూసింది. లోపల కొన్ని పిచ్చి మొక్కలు పెరిగి ఉన్నాయి. కొన్ని రాళ్లు, ఇటుకలూ, పనికిరాని ఇనుపసామాన్లు ఉన్నాయి. స్థలం త్రికోణం లాగా ఉంది. దాదాపు నూటయాభై గజాలు ఉంటుంది.అప్పుడే అటుగా బండు వచ్చాడు.
"అదేమిటి?"అని అడిగింది భారతి.
"కొంత స్థలం పార్కింగుకు పెట్టారు. అప్పుడు ఈ చోటు క్రాస్ లాగా వచ్చింది.ఎందుకూ పనికి రాని చోటు అది.దాంట్లో సొసైటీ బిల్డింగ్ కట్టగా మిగిలిన సామాన్లు

సాహితి సామ్రాట్ కథలు

# మమకారం

మొదటి బహుమతి పొందిన ఈ నెల కథ

పెట్టారు. పిల్లలెవరూ అటువైపు వెళ్ళకుండా గేటు పెట్టి తాళం వేశారు "వివరించాడు బండు.

సొసైటీ అథారటీస్ ఛైర్మన్ ఫోన్ నంబర్ బండు దగ్గర తీసికొని, అతడికి ఫోన్ చేసింది భారతి. అతడి పేరు రాహుల్ కర్నేకర్.మరాఠీ. తనను తాను పరిచయం చేసుకుంది.

"మీతో మాట్లాడాలి!"అంది భారతి.

"పదకొండింటికి ఆఫీసుకు రండి!"అన్నాడతడు.

అతడు చెప్పిన టైముకు సొసైటీ ఆఫీసుకు వెళ్ళింది.

"మీకు ఏం కావాలి?".

అతడు అరవైఏళ్ళు దాటినవాడు. రిటైర్ అయిన ఆర్మీ ఆఫీసర్. అంతా వివరించింది భారతి. తను ఏం చెయ్యాలనుకుంటుందో కూడా చెప్పింది.

"మీకు వీలయితే నా చెట్లు పాతిపెట్టడానికి గార్డెన్ ప్రక్కన ఆ పనికి రాని ఖాళీ స్థలం ఇస్తారా!" గడ్డం నిమురుకుంటూ ఆలోచించాడు రాహుల్. భారతి చెప్పింది వినంగానే అతడికి భారతికి సహాయం చేయాలనిపించింది. కారణం



పర్యావరణం గురించిన స్పృహ ఈ మధ్య అందరిలో కలుగుతూ ఉండటం. చెట్లు పెంచటం అన్నది కనీస బాధ్యతగా అన్ని మీడియాల్లో ప్రచారం జరుగుతూ ఉండటం.

"వచ్చే బుధవారం సొసైటీ మీటింగ్ ఉంటుంది. మీ ప్రపోజల్ మెంబర్సుతో చెప్తాను. వాళ్ళు ఒప్పుకోవాలి. మీటింగుకు మీరు కూడా రండి!"అన్నాడు సాదరంగా.

"మీరు నాకు సపోర్ట్ ఇస్తే చాలు! సొసైటీకి డబ్బులు కట్టమంటే కడతాను. నా చెట్లు పెంచుకోవటానికి చోటు ఇస్తే చాలు.ఎక్కువ లేవు. ఒక ఇరవై, ముప్పయి దాకా ఉంటాయి. అంతే."ప్రాధేయపడుతున్నట్లుగా అడిగింది భారతి.

రాహుల్ నవ్వాడు. "బెహన్ జీ!మీరు అడిగేది చెట్లకోసమే కదా!ఆక్సిజన్ అందరికి వస్తుంది.సొసైటీ కమిటీ మెంబర్స్ అందరికీ చెప్పి చేద్దాం!మంచి పనికి అడ్డం ఎవరు చెప్తారు?"

భారతి మొహంలో కళ వచ్చింది. బుధవారం సొసైటీ కమిటీ మీటింగుకు వెళ్ళింది.

చాలాసేపు తర్జన భర్జనల తర్వాత అందరూ ఒప్పుకున్నారు. అక్కడ ఉన్న చెత్త తీయించటానికి కొంత డబ్బు సొసైటీకి భారతి కట్టాలని తీర్మానం చేశారు.

"మనం ఇక్కడ ఉన్న ఉద్యానవన అధికారులతో మాట్లాడదాం!వాళ్ళ సలహా తీసికొంటే మంచిదే కదా!"అన్నాడు రాహుల్. అతడు పూనా అధికారులతో

# మమకారం





మాట్లాడాడు.
వాళ్ళు రెండురోజుల తర్వాత ఆఫీసుకు రమ్మన్నారు.

వాళ్ళు చెప్పిన టైంకు రాహుల్ కారులో ఆఫీసుకు వెళ్ళింది.

శివాజి భట్నాగర్.
నలభైఏళ్ళుంటాయి.
"మేడం!చెట్లు పాతేటప్పుడు కెమికల్స్ వెయ్యాలి. మీరు షుమారు ఇరవై ముప్పయి చెట్లు అంటున్నారు. దాదాపు ముప్పై వేలు పైనే అవుతుంది. మా సిబ్బంది వచ్చి పని చేస్తారు."

"చెట్లు బ్రతకటం గ్యారెంటీ కదా!"అడిగింది భారతి.

"అంటే దాదాపుగా బ్రతుకుతాయి. కానీ ఒక్కోసారి బ్రతకక పోవచ్చు. వందశాతం గ్యారెంటీ ఇవ్వలేము. మేము ఒక వంద చెట్లు ఈ పద్ధతిలో నాటితే దాదాపు ఇరవై చనిపోతాయి.అన్నీ బ్రతకటం లేదు. అందుకే ముందే చెప్తున్నాను. ఖర్చు ఎక్కువ అవుతుంది. మీరు ఆలోచించుకోండి!"

"నేను డబ్బు పెడతాను. అక్కడినుండి జాగ్రత్తగా తెచ్చిపెట్టడానికి ప్రయత్నం చేస్తాను. ఇక్కడ మీరు రెడీగా ఉంటారు కదా!"

శివాజి భట్నాగర్ కు చిత్రంగా ఉంది. భారతి పట్టుదల చూస్తే ముచ్చట వేసింది. ఆమెకు చెట్లమీద ఉన్న ప్రేమ అతడిని కదిలించివేసింది.

"మీరు అక్కడి నుండి జాగ్రత్తగా, త్వరగా తీసికొని రండి!ఒక్క రోజులో తేగలరా!టైమ్ ఎక్కువ అయితే బ్రతకటం కష్టం."

"నేను ప్రయత్నిస్తాను!"అంటూ రెండుచేతులు జోడించి నమస్కారం చేసి కదిలింది భారతి.

కొడుకు సతీషుకు, కోడలు తన్మయికి ఈ పనంతా శుద్ధ దండగలాగా అనిపించినా భారతిని బాధపెట్టడం ఇష్టం లేక ఊరుకున్నారు.
మళ్ళీ విజయవాడ వచ్చింది భారతి.

"చెట్లు తీసికెళ్ళటానికి ట్రైన్ వాగన్ అయితే త్వరగా చేరాతాయి "అన్నాడు రాఘవేంద్ర.
భారతి ఒప్పుకోలేదు.ట్రైన్ లో ఎలా ఎక్కిస్తారో ఏమో!ట్రక్కు మాట్లాడమంది.
ట్రక్కువాడు సూర్యం. విజయవాడ నుండి పూనా 850 కిలోమీటర్లు. హైవే మీద ప్రయాణం. దాదాపు ఇరవై గంటలు పడుతుంది. ఎక్కడన్నా ట్రాఫిక్ జామ్ అయితే ఇంకో నాలుగైదు గంటలు.
మొత్తంగా ఒక రోజు.ఖర్చు అరవైవేల పైనే అవుతుంది.
ఇక్కడ చెట్లు తీయటానికి మిషనరీ నలభైవేలు, కెమికల్సుకి మరో ఇరవై, ట్రక్కు అరవై, ఎక్కడో ముప్పయ్ అంతా కలిపి ఇరవై చెట్లకోసం దాదాపు లక్షన్నర.
ఇంత ఖర్చు.. చెట్లకోసం... అవసరమా!...
పెద్దావిడ చెబితే వినే స్థితిలో లేదు.
ఒక వేళ ఇంత చేసినా చెట్లు బ్రతక్కపోతే!....
ఏమీ తోచటం లేదు రాఘవేంద్రకు.
సతీషుకు ఫోన్ చేశాడు.

సాహితి సామ్రాట్ కథలు

# మమకారం

మొదటి బహుమతి పొందిన ఈ నెల కథ

"ఏం చెయ్యను? అమ్మ చాదస్తం. నా మాట వింటుందన్న నమ్మకంలేదు."విసుగ్గా చెప్పాడు సతీష్.

రాత్రి తల్లికి ఫోన్ చేశాడు. కొడుకు చెప్పింది తీరిగ్గా విన్నది భారతి.

"నేను మూడుపేటల గొలుసు చేయించుకోనా!"

చెట్ల గురించి మాట్లాడుతుంటే గొలుసు అంటుందేమిటో అనుకుంటూ
"చేయించుకోమ్మా!రేపు కంసాలి రామాచారిని నీ దగ్గరికి రమ్మని చెప్పనా!"అన్నాడు సతీష్.

"మూడు పేటల గొలుసు నాలుగు తులాలు పెట్టి చెయ్యాలంటే ఎంత అవుతుందో లెక్కవెయ్యి!"
"ఎంత అయితే ఏమిటమ్మా!నీకు నచ్చింది చేయించుకో!"

కాదు!కాదు!షుమారుగా ఎంత అవుతుందో చెప్పు!"

మనసులో లెక్క వేశాడు సతీష్.

"తులం బంగారం ఇప్పుడు యాభైవేలు ఉంది. షుమారు రెండు లక్షల పైన అవుతుంది."ఆలోచిస్తూ చెప్పాడు సతీష్.

"ఇంక మాట్లాడకు!నేను చెట్లు తీసికొని వస్తున్నాను."ఫోన్ పెట్టేసింది భారతి.
సతీషుకు అర్థం అయ్యింది.

విజయవాడలో చకచకా పనులు జరుగుతున్నాయి.

తల్లి చెప్పినట్లు పూనాలో అధికారులతో మాట్లాడి చెయ్యాల్సిన పనులు చేయిస్తున్నాడు సతీష్.
మంచిరోజు చూసి చెట్లకొమ్మలు కత్తిరించారు పనివాళ్ళు.
చెట్లపైన దాదాపు ఇరవై దాకా పక్షి గూళ్ళు ఉన్నాయి. పనివాళ్ళు కొమ్మలు నరుకుతుంటే పక్షులు పెద్ద పెట్టున అరవటం మొదలు పెట్టాయి. పక్షి గూళ్లను జాగ్రత్తగా తీయించి మేడపైన కుండీల దగ్గర మొక్కల దగ్గర పెట్టించింది. అరుస్తూ ఉన్న పక్షులు తమ గూళ్ళు క్షేమంగా ఉండటంతో కాసేపటికి శాంతించాయి.చెట్లను రేపు పెకలిస్తామని చెట్లకోసం గుంతలు త్రవ్వించమని సతీషుకు, రాహుల్ కు ఫోన్ చేసింది భారతి.అంతా రెడీగా ఉంచుతామని రాహుల్ చెప్పటంతో ఊపిరి పీల్చుకొంది.

రెండోరోజు ఉద్యానవన అధికారులు చెట్లను పెకలించటం మొదలు పెట్టారు. భగవంతుడిని ప్రార్థిస్తూ కూర్చుంది భారతి.అన్ని చెట్లను పెకలించేసరికి సాయంత్రం అయ్యింది. పెద్దపెద్ద గోనెపట్టాల్లో రసాయనాలు కలిపిన మట్టిలో చెట్లను వేర్లతో సహా జాగ్రత్తగా చుట్టి చుట్టి పెట్టారు.వాటిని ట్రక్కులోకి ఎక్కించారు. ఎక్కడైనా ట్రాఫిక్ జామ్ అయ్యి ప్రయాణం ఆలస్యమయితే చెట్లను తడపడానికి నీళ్ల డ్రమ్ముకూడా పెట్టారు. తెల్లవారి నాలుగింటికి ట్రక్కు బయలుదేరింది.

రాఘవేంద్ర కూడా పూనా వస్తానన్నాడు. ఒకసారి వెనక్కు తిరిగిచూసింది భారతి.బోసిగా ఉన్న ఇల్లు.....కళ్ళనీళ్లు తుడుచుకొని కారు ఎక్కింది.
హైవేమీద ప్రయాణం. అక్కడక్కడా ట్రక్కు ఆపి చెట్ల ఆకులు' వాడాయేమో 'అని చూస్తూ ఉన్నాడు రాఘవేంద్ర. దాబాల దగ్గర ట్రక్కు ఆగినప్పుడల్లా క్లీనర్ ట్రక్కు ఎక్కి చూసేవాడు. రాహులుకు,శివాజీకి కనీసం పదిసార్లయినా ఫోన్ చేసిఉంటుంది భారతి. ఆవిడ ఆరాటానికి విసుక్కోకుండా జవాబిస్తున్నారు వాళ్లిద్దరు.

ఆరోజు అర్ధరాత్రి రెండింటికి పూనా చేరింది ట్రక్కు.

రెండోరోజు తెల్లవారే సరికి సిబ్బందిని తీసికొని వచ్చాడు శివాజీ.

శివాజీ పర్యవేక్షణలో ఆ సాయంత్రానికి చెట్లను భూమిలో




పాతిపెట్టారు సిబ్బంది.
తర్వాత ఎలాంటి జాగ్రత్తలు తీసికోవాలో భారతికి, బందుకు వివరించాడు శివాజి.

రెండో రోజు నుండి నీళ్లుపోస్తూ, చెట్ల చుట్టూ తిరుగుతూ ఉండేది భారతి. నెలరోజులు గడిచాయి. జామ, సపోటా చెట్లు తప్ప మిగిలిన వన్నీ బ్రతికాయి.చెట్లు చివుర్లు వేస్తున్నాయి. చివుర్లు, ఆకులు లెక్కపెట్టుకుంటూ, శ్రద్ధగా చెట్లను పెంచుకుంటూ ఉంది. సంవత్సరం గడిచింది. మళ్ళీ కార్తీకమాసం వచ్చింది.ఆ చిన్న గార్డెనుకు 'నందనవనం 'అని పేరు పెట్టింది. ఉసిరిక చెట్టుక్రిందదీపం పెట్టి కూర్చుని పురాణం చదువుకుంటోంది భారతి. కాలనీలో ఉన్న అపార్ట్మెంట్సులో కొంతమంది తెలుగువాళ్ళు ఉన్నారు. వాళ్ళుకూడా ఉసిరిక చెట్టుక్రింద దీపాలు పెట్టుకుంటూ భారతిని పలకరించారు. వాళ్లకు నవ్వుతూ జవాబిచ్చే భారతిని చూసి వెన్నెల్లో చెట్లుకూడా నవ్వుతూ, వాటి ఆకులను సుతారంగా కదిలిస్తున్నాయి.

ఆ దృశ్యాన్ని కృత్తికా నక్షత్రానికి చూపిస్తున్నాడు చంద్రుడు. వెన్నెల భువినిండా పరుచుకొంది.ప్రకృతి పరవశించింది.

సమాప్తం.



## క్యాలెండరు కొత్తదే

కొత్త సీసాలో పాతా సార పోసినట్లు
సంవత్సరం మారగానే జీవితం మారుతుందా
అవే కేకులు అవే కోతలు అవే పోతలు
అర్ధరాత్రి దాక అవే కేకలు అవే మోతలు

క్యాలెండరు కొత్తదే కాని గోడ మాత్రం పాతదే
అవే మరకలు అవే లెక్కలు అవే అప్పులు
కాలం కొత్తదే కాని గడియారం మాత్రం పాతదే
అవే జీతాలు అవే బాధ్యతలు అవే భయాలు

పాత పుస్తకానికి కొత్త అట్ట వేసినట్లు
మరుగునపడిన ఆశలకు కొత్త ఉపిరిలు ఉదాలి
పథ చొక్కాకి కొత్త అత్తర్లు అద్దినట్లు
నెరవేరని కోరికలకు కొత్త రెక్కలు తొడగాలి

తెల్లవారితే పెదాలపై అవే ప్లాసిక్ నవ్వులు
రోజుమారితే ముఖానికి అవే ముసుగులు
మళ్ళీ అవే సమస్యలు అవే సర్దుబాట్లు సమర్ధిమ్పులు
అవే అడ్డంకులు అవే ఆలోచనలు అవే అడుగులు

ఏడాదికో ఉగాది సాలుకో సంక్రాంతి అన్నట్టు
ఒక్క రోజన్న సంతోషంగా గడిచిందా అని
క్యాలెండరు లో ఎంత వెతికినా కనిపించలా
అవే జ్ఞాపకాలు అవే కష్టాలు అవే కన్నీళ్ళు

ఈదర శ్రీనివాస రెడ్డి

సాహితి సామ్రాట్ కథలు

మొదటి బహుమతి పొందిన ఈ నెల కథ

# పుస్తకానికి వందనం

ఈ నెల కథ



శింగిరాజు శ్రీనివాసరావు

రమ్యను చూడడానికి వచ్చాడు దశరథ తల్లిదండ్రులతో కలిసి. ఈ రోజులలో పెళ్ళిచూపులు ఎక్కడా జరగడం లేదు. ఎందుకంటే ఎవరూ ఆ అవకాశం పెద్దలకు ఇవ్వటం లేదు. ప్రేమో, ఆకర్షణో ఏదయితేనేం ఎవరి జీవిత భాగస్వామిని వారే ఎంచుకుంటున్నారు. మధ్యతరగతి కుటుంబాలు కావడం, పల్లె వాతావరణంలో పెరిగిన వారు కావడంతో మంచి సంప్రదాయం అలవడింది రమ్య కుటుంబానికి. వీళ్ళ వరస తెలిసిన పెళ్ళిళ్ళ బ్రోకరు, అదే తరహా కుటుంబమైన దశరథ వాళ్ళను తీసుకుని వచ్చాడు పెళ్ళిచూపులకు.

**సాహితి సామ్రాట్ కథలు**

# పుస్తకానికి వందనం

**మొదటి బహుమతి పొందిన ఈ నెల కథ**

"అమ్మాయి బంగారు బొమ్మలా ఉంది. చదువేనా, వంటా వార్పు ఏమైనా వచ్చా" అడిగింది దశరథ తల్లి లావణ్య.

"మా అమ్మాయికి వంట ఒక హాబీ అండీ. ఖాళీ సమయాలలో నా వెంటే తిరుగుతూ వంట నేర్చుకుంది. బాగానే చేస్తుంది" చెప్పింది రమ్య తల్లి వందన.

"అయితే ఇబ్బంది లేదు. మా వాడికి చెయ్యో, కాలో, కాల్చుకునే ప్రమాదం తప్పింది" కిసుక్కున నవ్వాడు దశరథ తండ్రి వామనరావు.

"భలే చెప్తున్నారండి మీరు" అని ఆయన నవ్వుతో శృతి కలిపాడు రమ్య తండ్రి మోహనరావు.
అలా సరదా సరదాగా పెళ్ళిచూపుల కార్యక్రమం సాగుతున్నది. "ఇవి మా అమ్మాయే స్వయంగా చేసింది" అని లడ్లు, చక్రాలు తెచ్చి వారి ముందు పెట్టింది వందన.

లడ్డు తీసుకుని తిని "తిరుపతి లడ్డులా అమోఘంగా ఉన్నాయి. నువ్వు మా ఇంటికి వచ్చాక మొదటి వంటగా నాకు ఇవే చేసి పెట్టాలి" అన్నాడు వామనరావు. భర్త వైపు ఉరిమి చూసింది లావణ్య.
"నాకు అమ్మాయి నచ్చింది. నా అంగీకారం తెలపడం కోసం ఆ మాట అన్నాను. తప్పా" అని సమర్థించుకున్నాడు వామనరావు.
"మేమిద్దరం కాస్త ఏకాంతంగా మాట్లాడుకోవచ్చా. అదీ మీ అందరికీ ఇష్టమైతేనే" అడిగాడు దశరథ.

"దానిదేముంది బాబూ లక్షణంగా మాట్లాడుకోండి. ఒకరి మనసు ఒకరు ముందుగా తెలుసుకుంటే మేలు కదా. రమ్యా.. అబ్బాయిని మేడ మీద గదిలోకి తీసుకు వెళ్ళమ్మా" అని చెప్పాడు మోహనరావు.
మౌనంగా లేచి కదిలింది రమ్య. ఆమెను అనుసరించాడు దశరథ.

★★★★★★★

'లేడీస్ ఫస్ట్' అనుకుంటూ దశరథ, 'ఆడపిల్ల చొరవ తీసుకుంటే చులకన కాదా' అని రమ్య, ఎవరిపాటికి వారు మౌనంగా ఉండిపోయారు. అయిదు నిముషాలు గడిచాక ఆగలేని దశరథ "మీరు ఎవరినైనా ప్రేమించారా?" అని అడిగాడు.

'ఇదేమి అర్థంలేని ప్రశ్న. ఎక్కడో దెబ్బ తిన్నట్టున్నాడు గురుడు' అనుకుని "మీకు ఇలాంటి అనుమానం ఎందుకు వచ్చింది. కొంపదీసి మీరు ఎవరినైనా..." సగం అడిగి వదిలేసింది.

"అబ్బే..అలాంటిదేమీ లేదండి. నాకు చదువు మీద తప్ప దేనిమీద ధ్యాసలేదు"

"మరి నేనేమైనా బలాదూర్ గా తిరిగేదాన్ననా మీ ఉద్దేశ్యం"
"ఛ..ఛ..అలాంటి ఉద్దేశ్యమేమీ లేదండీ. కాకపోతే ఈ మధ్య కాలంలో ఆడపిల్లలు కొందరు వేరే వాళ్ళను ప్రేమించి, పెద్దల మాట కాదనలేక పెళ్ళి చేసుకుని, పెళ్ళయిన వెంటనే చెప్పాపెట్టకుండా ఆ అబ్బాయితో జంపయి, షాకులిస్తున్నారు. అలాంటి ప్రమాదం ఎదురవకూడదనే అడిగాను. తప్పయితే క్షమించండి"

"మీరు పేపరులో ఇలాంటి వార్తలే బాగా చదివేటట్టున్నారు"
"వద్దన్నా కళ్ళు లాగుతాయి కదండీ. ఇంతకూ నా ప్రశ్నకు సమాధానం చెప్పలేదు"

"నా సంగతి తరువాత. ముందు మీ సంగతి చెప్పండి. ఎంత కట్నం కావాలి? ఎంత ఘనంగా పెళ్ళి చేయాలి?"

అనుకోని ప్రశ్నకు ఖంగుతిన్నాడు దశరథ.

"సారీ అండీ. నేను కట్నంకోసం గడ్డి కరిచే మనిషిని కాదు. కట్నం తీసుకుంటే నేను మీకు

సాహితి సామ్రాట్ కథలు

# పుస్తకానికి వందనం

**మొదటి బహుమతి పొందిన ఈ నెల కథ**

అమ్ముడు పోయినట్టే కదా. నేను అమ్మకానికి పెట్టిన వస్తువును కాదలుచు కోలేదు. ఇక పెళ్ళి ఘనంగా చేసే పేరుతో ఆర్భాటాలకు పోయి డబ్బులు తగలేయడం నాకు నచ్చదు. నాకు సంప్రదాయబద్ధంగా వివాహం జరగాలనే కోరిక. అంతే. ఇంతకూ నా ప్రశ్నకు..."

"సారీ అండీ. నేను కట్నంకోసం గడ్డి కరిచే మనిషిని కాదు. కట్నం తీసుకుంటే నేను మీకు అమ్ముడు పోయినట్టే కదా. నేను అమ్మకానికి పెట్టిన వస్తువును కాదలుచు కోలేదు. ఇక పెళ్ళి ఘనంగా చేసే పేరుతో ఆర్భాటాలకు పోయి డబ్బులు తగలేయడం నాకు నచ్చదు. నాకు సంప్రదాయబద్ధంగా వివాహం జరగాలనే కోరిక. అంతే. ఇంతకూ నా ప్రశ్నకు..."

"అంటే కట్నం స్థానంలో లాంఛనాలు కావాలన్న మాట"

"నేనెప్పుడు అడిగానండీ అవి. ఏమండీ నాకు మీ అమ్మ, నాన్నల నుంచి డబ్బులు గుంజాలనే ఆశ లేదండీ. మనిద్దరి అభిప్రాయాలు నచ్చితే, రిజిస్టరు మ్యారెజి అయినా నాకు ఇష్టమే"

"చూడబోతే మంచివారు లాగే ఉన్నారు. నాకు కూడ ఆర్భాటాలంటే ఇష్టం లేదు. అభిప్రాయాలు నచ్చడమంటే?"

"అదేనండి..అత్త, మామలను చెత్తబుట్టలని, వేరే కాపురం పెట్టి ఎంజాయ్ చెయ్యాలనే నేటి యువతరపు విపరీత ధోరణులు ఉంటే ముందే చెప్పండి. తరువాత బాగుండదు బాధ పడవలసి వస్తుంది"

దశరథ మాటలకు లోలోపలే నవ్వుకుంది రమ్య. 'పాపం చాలా మెతకమనిషిలా ఉన్నాడు. సంస్కారవంతుడు కనుకనే అన్ని విషయాలను కూలంకషంగా మొహమాటం లేకుండా అడుగుతున్నాడు. ఇక ఆట పట్టించడం మంచిది కాదు. మనసు విప్పి చెప్పేస్తే సరి' అని అనుకున్నది రమ్య.

రమ్య మాట్లాడకపోవడం చూసి "మీకు అభ్యంతరమైతే చెప్పనక్కర లేదండీ. నేను నచ్చలేదని మొహం మీద చెప్పేస్తే చాలు. గౌరవంగా వచ్చిన దారినే వెళ్ళిపోతాను" అన్నాడు దశరథ.

"అబ్బెబ్బే..అదేంలేదండీ. చెబితే ఎలా ఫీలవుతారోనని..."

"ఫీలవడానికేముందండీ. ప్రేమించడం తప్పు కాదుగా"

"మాది ఈ మధ్య ఉదయించిన ప్రేమ కాదండి. నాకు పది సంవత్సరాల వయసులో మొదలయింది. ఇంకా కొనసాగుతూనే ఉంది. భవిష్యత్తులో కొనసాగుతుంది కూడ"

"అంత ఘాటు ప్రేమైతే, మీ వాళ్ళకు చెప్పకపోయారా. ఈ పెళ్ళిచూపుల గోల తప్పేదికదా"

"కానీ మాది స్నేహం తో కూడిన ప్రేమ. పెళ్ళి చేసుకోవడం కష్టం" అని అర్థమయి కాకుండా చెప్పి దశరథ వైపు ఓరగా చూసింది రమ్య.

'ఈ సస్పెన్స్, థ్రిల్లర్ కథేమిటిరా బాబు' అనుకుంటూ "పర్వాలేదు చెప్పండి. ఆ అదృష్టవంతుడు ఎవరో వినాలని ఉంది" అన్నాడు ఉడుక్కుంటూ.

పకపకా నవ్వింది రమ్య. "మీ మగబుద్ధి పోనిచ్చుకున్నారు కాదు. అతను మనిషి కాదండీ, పుస్తకం. నాకు చిన్నతనం నుంచి పుస్తకాలు చదవడమంటే ఇష్టం. అది నాకు మా నాన్న నుంచి సంక్రమించింది. నాకు ప్రియుడు, స్నేహితుడు, ఆప్తుడు, అన్నీ పుస్తకమే. దాన్ని మరణం వరకు అంటిపెట్టుకునే ఉంటాను" అని గుట్టు విప్పింది రమ్య.

"నిజమా..అయితే మన అభిప్రాయం ఒకటి కలిసింది. నాకు కూడ పుస్తకపఠనమంటే ప్రాణం. ఎంతో కొంత కాగితాలను పాడు కూడ చేస్తుంటాను" ఆనందం పట్టలేక

**సాహితి సామ్రాట్ కథలు**

**మొదటి బహుమతి పొందిన ఈ నెల కథ**

# పుస్తకానికి వందనం

" 'మరణం తలుపు తట్టినపుడు నా శరీరాన్ని పూలమాలలతో కప్పకండి..నా తలగడ వద్ద ఒక పుస్తకాన్ని ఉంచండి.. శరీరం బూడిద అయ్యేలోపుగా నా ఆత్మతో చదువుకుంటాను' అని వ్రాశారండీ. అది చదివి నా కళ్ళు చెమర్చాయి" భావోద్వేగంతో చెప్పాడు దశరథ.

అనేశాడు దశరథ.

"మీరు కవి కూడానా" రమ్యలో కొత్త ఉత్సాహం.

"అవునండీ. నాకున్న మరో కోరిక కూడ ఉంది. నా పెళ్ళిని ఎలాంటి ఆర్భాటం లేకుండా జరుపుకుని, వచ్చిన వారికి రిటన్ గిఫ్టుగా ఒక మంచి పుస్తకాన్ని ఇవ్వాలని కోరిక"
"మంచి నిర్ణయం. ఇలాంటి కొత్త ప్రయోగాలు చేసి ఎలాగైనా పుస్తకాన్ని అందరి చేతిలో ఉండేలా చెయ్యాలి యువతరం. అరచేతిలో మొబైలు తప్ప మరొకటి లేని నేటి సమాజంలో మనలాంటి వారే చైతన్యం కలిగించాలి" ఆవేశంగా చెప్పింది రమ్య.

"అవునండీ. ఉన్నవాళ్ళు సరే.. ఎలాగూ డబ్బు తగలేసి పెళ్ళిళ్ళు చేస్తున్నారు. చివరకు మనలాంటి మధ్య తరగతి వారు కూడ అప్పులు చేసి గొప్పలు పోతున్నారు. వీళ్ళంతా పెళ్ళికి పెట్టే అనవసరపు ఖర్చు తగ్గించుకుని, ఆ డబ్బుతో గ్రంథాలయాలకు పుస్తకాలు అందిస్తే, గ్రంథాలయాలు వెలిగిపోవటండీ"

"అంతేకాదండీ..పుస్తకాల ముద్రణ ఖర్చు దండగ అనుకుని గొప్పగొప్ప రచయితలు కూడ వారి రచనలను పుస్తక రూపంలో తీసుకురావడం లేదు. ఇలా అయితే చాలా మంచి రచనలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది" వంత పాడింది రమ్య.

"మన అభిప్రాయాలు కలిశాయి. మీకు అంగీకారమైతే మీ పల్లెలోనే మన వివాహం ఏర్పాటు చేయండి. తాటాకు పందిరి వేసి పెళ్ళి చేసి, ఇస్తరాకులలో సంప్రదాయ వంటలు వడ్డించి, ఊరంతా ఊరబంతి పెట్టి, అందరికీ పుస్తకాలను బహుమానంగా ఇద్దాము" చెప్పి రమ్య ముఖంలోకి చూశాడు దశరథ.

"తప్పకుండా. మీరు నాకు చాలా చాలా నచ్చారు" ఆనందం తొంగి చూసింది రమ్య మాటలలో.
"పుస్తకం గురించి ఒక కవి తన మాటలలో ఇలా చెప్పారండీ.. అది చదివిన తరువాత నాకు పుస్తకం మీద ప్రేమతో పాటు పుస్తక ప్రియుల మీద గౌరవం పెరిగింది"
"ఏమన్నారండి"

" 'మరణం తలుపు తట్టినపుడు నా శరీరాన్ని పూలమాలలతో కప్పకండి..నా తలగడ వద్ద ఒక పుస్తకాన్ని ఉంచండి.. శరీరం బూడిద అయ్యేలోపుగా నా ఆత్మతో చదువుకుంటాను' అని వ్రాశారండీ. అది చదివి నా కళ్ళు చెమర్చాయి" భావోద్వేగంతో చెప్పాడు దశరథ.

రమ్యలో కూడ కొంత కదలిక వచ్చింది. "మంచి మాట చెప్పారు. అందుకే దశరథ గారు మనం ఈ పుస్తక పఠనాన్ని ఒక ఉద్యమంగా తీసుకువద్దాము. మనతో మరికొందరు యువత కలిస్తే ఇది అసాధ్యమేమి కాదు. రచయితల, కవుల, ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులను చైతన్యపరుద్దాము. మీ వెంట నేనుంటాను. ఏ ఉద్యమానికైనా ఒకటే ముందడుగు. ఆ అడుగును మనిద్దరం కలిసే వేద్దాం. పుస్తకానికి వందనం అంటూ ఉద్యమిద్దాం" అంటూ ముందుకు వచ్చి దశరథ చేతిని తన చేతిలోకి తీసుకుంది రమ్య.


తన అభిప్రాయాలతో ఏకీభవించే స్త్రీమూర్తి దొరకంతో ఉబ్బి తబ్బిబ్బయి పోయాడు దశరథ.

సమాప్తం

సాహితి సామ్రాట్ కవితలు

# వాడు... నేను... వాన

మొదటి బహుమతి పొందిన ఈ నెల కవిత



అవ్వారు శ్రీధర్ బాబు



రెప్పల వెనకాల కురుస్తున్న వడగళ్లవాన జోరు తెలియని వాడు
బయట కురుస్తున్న వానని చూద్దాం రమ్మంటూ మారాం చేశాడు.

నేను చూడని వానంటరా అన్నాను.
వాడు ఎక్కిరిస్తున్నట్లు మోహం పెట్టి...
నీవు చూసి ఉండవులే పిట్టకూతలా పలికాడు.

కాళ్ళ కింద బురదను చూస్తాను నేను
ఆకాశంలో నుంచి వాలే వాన రెక్కల తడి ముత్యాలను
చవిచూస్తున్నాడు వాడు....
తేడా అదే...!
ఇక తప్పదన్నట్టు వాడితో బయటకు వచ్చానా...
నిజమే నేలపై చిట్లిన వాన టపాసులు నుండి గమ్మత్తైన వాసన భుజంపై చేయి వేసి
వాడి లోకానికి తీసుకెళ్ళింది.

ఒకచోట కుదురుగా ఉండని వాడిలా వాన....
పడగానే బంతిలా దొర్లుతోంది.

వాడేమో కళ్లకు చెయ్యి అడ్డుపెట్టి తల పైకెత్తి
ఆకాశంకేదో సందేశం పంపుతున్నాడు.
వాన స్నేహితుడిని ఇచ్చినందుకు
కృతజ్ఞత చెబుతున్నాడేమో....!

వానని చేయి పట్టుకుని లాగుతూ
చొక్కా జేబి హుండీలోకి
నీళ్ల పైసలు నింపుతున్నాడు వాడు.

కళ్ళు చిటచిటలాడుస్తూ
నాలుక బయటపెట్టి వానామృతాన్ని
బొట్టు బొట్టుగా ఆస్వాదిస్తున్న వాణ్ణి చూసి ఇప్పుడప్పుడే తగ్గొద్దని వానని ప్రాధేయపడ్డాను.

సాహితి సామ్రాట్ కథలు

రెండవ బహుమతి పొందిన కథ

# ఓ! వకుళ కథ.

ఈ నెల కథ



పెనుమాక వసంత

హాల్లో! మధుర గారా!'

"ఆ ..నేనే! మీరూ ఎవరూ!"

అన్నోన్ నంబర్ నుండి కాల్ వస్తె అంది మధుర. "మేము వకుళ గారి ఇంట్లో అద్దెకు ఉండేవాళ్ళం! కాల్ చేస్తునామండీ. మీ ఫ్రెండ్  వకుళ గారు రాత్రి నిద్రలోనే! పోయారండి.

అయ్యో ! అవునా నే వస్తున్నానమ్మా! వాళ్ల అబ్బాయి లండన్లో ఉంటారు, కాల్ చేశారా!"ఆ స్టార్ట్ అయ్యారు వాళ్ళ అబ్బాయి. "వాళ్ల పాప, వైజాగ్లో, ఉంటుంది చెప్పారా!" "ఆ చెప్పామండీ."

**సాహితి సామ్రాట్ కథలు**

# ఓ! వకుళ కథ.

**రెండవ బహుమతి పొందిన కథ**

"ఒకే! నేను బయలుదేరుతున్నా! ముందు ఐ బ్యాంక్ కి కాల్ చేయండి అంది మధుర. వకుళ నాకన్నా! ఒక రెండు యేళ్లు పెద్దదేమో! కాని జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదురుకుంది. నేను టీచర్ గా జాబ్ చేసి రిటైర్ అయ్యాను. వకుళ, కూడా ఏదో! పార్ట్ టైం ప్రైవేట్ జాబ్ చేసేది.

అదీ! మేము చదువుకొనే రోజుల్లో నాకు ఎలాంటి? పెద్ద కోరికలు లేవే! నన్ను ప్రేమగా చూసుకునే, భర్త దొరికితే చాలనేది. కానీ దాని కోరిక తీరనే లేదు. దాని భర్త అది ఎంత అనుకూలంగా నడుచుకున్నా! అమ్మా,చెల్లెలు చెప్పినట్లు వినీ దీన్ని! ఇంట్లో నుండి వెళ్లగొట్టటం చేసేవాడు. ఫస్ట్ పాప పుట్టిందని చూడటానికి, కూడా! రాలేదు.

బాబుని కన్నా! వకుళ అమ్మగారు వాళ్ళు మర్యాద చేయలేదని! బాబుని చూడటానికి అత్తగారు వాళ్ళు ఎవరూ! రాలేదు. అయిన భర్త శంకర్ ఏదొక రోజు మార్పు చెందుతాడనే ఆశతో ఎదురు చూసేది. వాళ్ల ,అన్నా,చెల్లి దానికి అండగా ఉన్నా! కూడా, వాళ్ళు ఇంటికి రావటానికి వీలు లేదంటే వాళ్ళు ఇంటికి రాకుండా, బయట నుండి సాయం చేసేవాళ్ళు.

పిల్లలను బాగా చదివించింది. పిల్లలకు దీని మంచి పోలికలు రాలేదు. ఇక భర్త ఎపుడూ! దీన్ని చిన్న చూపు చూడటమే. దీన్ని ఎవరన్నా మంచిదంటే ఇక వాళ్లతో దాన్ని మాట్లాడనిచ్చేవాడు కాదు.

ఇవన్నీ! నేను, అదీ! ఒకే ఊరిలో ఉండటం వల్ల నాతోనే! చెప్పుకునేది. వకుళ కూతురు కొన్నాళ్ల వరకు తల్లి అంటే విపరీతమైన ప్రేమతో ఉండేది. తండ్రినీ! అమ్మను నువ్వు! ఏడిపించకూడదనేది. దానికి శంకరుకు కాలుతూ! ఉండేది వకుళ మీద.

అంతక్రితమే అత్తగారు వాళ్ళు, నీ భార్యకు, పిల్లలకూ! నీ మీద ప్రేమ లేదనీ! చెప్పేవారు శంకరుకు.ఎవరు ఏది! చెపితే వినే అలవాటున్న శంకర్ పిల్లల మీద పెద్దగా ప్రేమ,చూపించేవాడు కాదు. తన ఉద్యోగం తనూ! అంతే.

ఈలోపు పాప గీతిక ఎవర్నో ప్రేమించింది. "అది ఆకర్షణ ఇపుడు బానే ఉంటుంది, తర్వాత ఇబ్బందులు పడాలని చెప్పింది. ముందు చదివి ఉద్యోగం సంపాదించి నీ కాళ్ల మీద నిలబడు, అపుడే నీకు పెళ్లనీ!" చెప్పింది వకుళ.

అపుడు శంకర్ గీతికను, సపోర్ట్ చేసాడు. గీతిక కు ఇపుడు నాన్న ఎంత మంచివాడో! అని నాన్న వైపు మళ్ళింది. అప్పటి నుండి తల్లితో మాట్లాడటం మానేసింది.

ఇంజనీరింగ్ పూర్తవ్వలేదు. ప్రేమించిన హర్ష్ను పెళ్లి చేసుకుంది. అత్తగారు వాళ్ళు మీ వాళ్ళు, "కట్నం ఇవ్వలేదు. మీకు పొలం ఉంది కదా! తీసుకురా" అని పంపారు గీతికను. కానీ! శంకర్ "అది మా అన్నదమ్ములం పంచుకోలేదు మీకు ఎట్లా ఇస్తాం!" అన్నాడు.

గీతికతో పొలం మనకు వచ్చిన తర్వాత ఇస్తాను. ఇపుడే ఇస్తే మీ అత్తగారు వాళ్ళు అమ్మేస్తారు. నీకు నీ పిల్లలకు ఏమి ఉండదని చెప్తే నిజమేననుకుని నాన్న ఏదో! కొంత ఇస్తాడులే అనుకునీ! నాన్నను కాకపట్టేది. ఆస్తి కోసం, అమ్మ మీద చెపుతుంటే ఆనంద పడేవాడు శంకర్. పోనీలే వాళ్ళిద్దరూ! తండ్రి కూతురు ప్రేమగా! ఉంటే చాలనుకునేది వకుళ.

మా అత్తగారు, వాళ్ల కూతురుని బాగా చూసుకుంటుంది. మా అమ్మకు నా మీద ప్రేమ లేదు. తమ్ముడు అంటేనే, ప్రేమా! అని అదొక వెలితి గీతికకు.

ఎపుడన్నా! కూతురుతో కాల్ చేసి మాట్లాడుదాం అనుకునేది వకుళ. గీతిక "అమ్మా! మా అత్తగారు వాళ్ళు ఉంటారు. నేను నీకు కాల్ చేయలేనని" చెప్పేది. "అమ్మకీ కాల్ చేయటానికి అత్తగారు,వాళ్ళు అడ్డా,! అనీ"

**సాహితి సామ్రాట్ కథలు**

# ఓ! వకుళ కథ.

**రెండవ బహుమతి పొందిన కథ**

మనసులో బాధపడేది. పోనీ భర్త తో చెప్తామంటే! నీకు, దాని మీద ప్రేమ లేదులే! మా అమ్మకు ఎలా నా మీద లేదో! నీకు దాని మీద లేదు. వదిలేయి అంటాడనీ! ఆ మాట తట్టుకోలేక, చెప్పేదికాదు.

"పిల్లలు కోసం బతికాను! వాళ్లకి నా మీద ప్రేమ లేదూ!"అని ఏడ్చింది వకుళ! ఒకసారి.

చిన్నప్పుడు మా అత్తగారు మా ఆడపడుచు దగ్గర ఎక్కువ రోజులు, వాళ్ళింట్లో ఉండటం చేసేది. ఆడపడుచును పలకరిస్తేనే అపుడు ఆమె, మాతో మాట్లాడేది. అది చూసీ! వాడు ఆడవాళ్లకి, అమ్మాయిల మీద ప్రేమ! అబ్బాయిల మీద ఉండదూ! అనే భావనలో ఉండేవాడు.

అక్కా! అమ్మ మాట వినకపోయినా, సరే! అక్కను చూడు నాన్నా! అని అక్క మీద ప్రేమ కురిపిస్తుంది, అమ్మనీ! అక్కతో మాట్లాడదు శరత్. గీతికకు నేను వాడితో మాట్లాడటం ఏంటి! వాడి కన్నా! పెద్దదాన్నీ! ఇంటికి,ఆడపడుచును నేననీ! బెట్టుగా ఉండేది.

ఇద్దరు బాగుండాలనీ! ఇద్దరికీ సర్ది చెప్పినా! పిల్లలు వకుళదీ! చాదస్తమనీ! కొట్టి పారేసారు. పిల్లాడికి లండన్లో జాబ్ వస్తె వెళ్ళాడు.

ఇంతలో మొగుడు రిటైరయీ, ఇంట్లో వకుళనీ! నలుచుకు తినటం నా కళ్లారా చూసా! ఒకసారి వకుళ ఇంటికి వెళ్తే కూరలో,ఏదో! తక్కువయిందని "మీ వాళ్ళు నిన్నూ! అలా పెంచారని తిట్టటం. మా వాళ్ళని తిట్టకండనీ! వకుళ అరవటం, నాకు ఎదురు తిరిగావనీ ఆయన ఇంట్లో నుండి వెళ్ళటం"హాల్లో ఉన్న నాకు వినపడుతునే! ఉన్నాయి.

ఎన్నాళ్ళు! పడతావే ఈ బాధలు అంటే? పిల్లాడికి పెళ్లి చేస్తే ఇక ఏ గుళ్లోనైనా! ఇంత వంట చేస్తూ! ప్రశాంతంగా ఉంటానే అనేది. పిల్లాడి పెళ్లి అయింది. లండన్ వెళ్ళిపోయాడు భార్యను తీసుకుని.

శంకరానికి! కాన్సర్ వచ్చి పోయాడు. అప్పటి వరకు వకుళ దగ్గరున్న అత్తా మామ మరిది దగ్గరకు చేరారు. ఒక ఐదు ఏళ్ళు ఏవన్నా!ఆనందముగా గడిపిందేమో! అంతే.

గుడికి వెళ్ళి భగవద్గీత చెప్పటం గుళ్ళో ప్రసాదాలు చేసి ఇవ్వటం లో బిజీ అయింది. ఎపుడనేది, "మా నాన్న లాగా! గుండె నొప్పితో పోతానే! అనేది. ఎవరి! చేత చేయించుకోను! నేను పోతే పిల్లకి కాల్ చేస్తే మా అత్తగారు, వాళ్ళు పోవద్దన్నారు అనేరకం. ఇక పిల్లాడు, ఇండియాలో అక్క ఉందిగా!అంటాడు. వాళ్ళను అనకూడదు! మా ఆయన కూడా నా మీద చెప్పటానికీ తప్ప వాళ్ల అమ్మా,నాన్న మీద ఏమి ప్రేమ చూపలేదు. ఏ అత్తగారికైనా కొడుకు కోడలు మీద చెపితే ఆనందం. ఆవిడ నామీద, ఎక్కేసి చెప్పేదే తప్పా! ఏనాడూ తన, అత్తరికాన్నీ తక్కువ చేసుకోలేదు. పాపం,మా మామగారు మటుకు మా కోడలు దేవత, అదీ అత్తగారు లేనప్పుడు, అంటుండేవాడు.

యధా,తండ్రి తథా పిల్లలు. తల్లి విలువ తెల్సుకోలేని వాళ్ళు ఇంకెవరికి విలువ ఇవ్వరు. ఎవర్నీ అర్థం చేసుకోలేరు. భగవంతుడు నాకు సుఖపడే గీత రాయలేదు నా నుదిటినా! అందువల్ల నేను ఎవరిని నిందించనూ!

కాకపోతే! ఇన్ని కష్టాలు పడ్డాను కాబట్టి! లాస్టులో నీకు బోనసుగా వరం ఇస్తున్నా. నిద్రలోనే పోతావూ, ఎవరి చేత చేయించుకోకుండా అనీ! దేవుడు ఆ ఒక్క హెల్ప్ చేస్తాడనే! నమ్ముతున్నా"అనేది. మధురా! ఒక హెల్ప్ చేయవే, నా కళ్ళు ఐ బ్యాంకు ఇప్పించు. మా పిల్లలకు కాల్ చేయి! వాళ్ళు రాలేమంటే! మీరే చేసేయండి! కర్మా" అనేది.

**సాహితి సామ్రాట్ కథలు**

# ఓ! వకుళ కథ.

**రెండవ బహుమతి పొందిన కథ**

"నోరుముయి ముందు, మొదలెట్టావా! మళ్ళీ" అని తిట్టేదాన్ని. అది అనుకున్నట్లుగా! నిద్రలోనే పోయింది.

మధుర వెళ్ళేసరికి! ఐ బ్యాంక్ వాళ్ళు వచ్చి కళ్లు తీసుకెళ్లారు. జీవితంతో పోరాడి అలసిపోయాను! మధురా! ఇక సెలవు అన్నట్లు ఎంతో ప్రశాంతంగా నిద్రపోతున్నట్లుగా, ఉంది వకుళ మొహం.

పిల్లలు వచ్చారు. గీతిక వకుళ చెప్పినట్లే! "అత్తగారికి బాలేదు, ఎట్లాగో !వచ్చానంది." బాబు శరత్ "లీవ్ లేదు, చాలా కష్టపడి వచ్చాను ఆంటీ!" అన్నాడు. 'ఇక నయం ఆన్లైన్ లో కర్మ చేస్తామనలేదు!' అనుకుంది, మధుర మనసులో.

అక్కా! ,తమ్ముడు,మాట్లాడుకోలేదు. గీతిక తొమ్మిదో రోజుకి వస్తానని వెళ్ళింది. శరత్,పెళ్ళాం పిల్లలు ఇక్కడే ఉన్నారు.

అద్దె డబ్బులు, బ్యాంక్ లో వేసినవి తీసి కర్మకాండ చేశారు. ఈ లోపు నాకు శరత్ అక్క మీద, గీతిక తమ్ముడు మీద, చాడీలు చెప్పారు.

ఇక రేపు ఎవరి ఇళ్లకు వాళ్ళు వెళ్తారనగా పిల్లలిద్దరికీ క్లాస్ తీసింది మధుర. "మీ అమ్మ పోవటమే! మంచి పని. నిజంగా అది మంచంలో ఉంటే మీరు వంతులు వేసుకుని చూసేవాళ్ళు కాదు. మీ అమ్మ మీ కోసం ఎంత చేసిందీ! నాకు తెలుసు ఒక ఫ్రెండ్ గా. గీతికా! నువ్వు మీ నాన్న వైపు తిరిగి మీ అమ్మను ఎంత అవమానపర్చిందీ నాకు తెలుసు. మీ నాన్న పొలం ఇవ్వనంటే తనకు వాళ్ల అమ్మ వాల్లిచ్చిన ఇళ్లస్థలం నీ పేరున మావారు లాయర్ కదా, ఆయన చేత రిజిస్టర్ చేయించింది. రేపు మా ఇంటికి వచ్చి కలెక్ట్ చేసుకో. మీకు రావలసిన పొలం మీ బాబాయి లాక్కున్నాడు తల్లి, తండ్రిని చూసానని. శరత్ నువ్వు మీ అమ్మ వున్న ఇల్లు, అమ్ముకుంటావో! ఏమి చేసుకుంటావో! నీ ఇష్టం.

శరత్ మీ అక్కను మీ అమ్మ ఏదో చూస్తుందని నువ్వు మీ అమ్మ ఫోన్ చేస్తే తీసేవాడివి కావు. మీ అమ్మే! వంతులు వేసుకుంటే, మిమ్మలను చూడటానికి..! మీరు ఎక్కడ ఉండేవారు. శరత్ నిన్ను కన్నప్పుడు మీ అమ్మను నువ్వో మీ అబ్బాయో! ఎవరో!ఒకరే బతుకుతారు అని డాక్టర్లు అంటే మా బాబు బతకాలంది. అదృష్టం బాగుండి ఇద్దరు బతికారు.

ఎపుడు అనేది "నేను ఈ ఇంట్లో పడ్డ బాధలు మా అబ్బాయికి తెలుసు వాడు నన్ను ప్రేమ గా చూసుకుంటాడని కలలు కనేది."

అమ్మతో రోజులో ఒక ఐదు నిముషాలు ఫోన్లో మాట్లాడే తీరికలేకుండా ఉన్నారా! మీరూ! వీడియో గేమ్స్ ఆడటానికి, యూ ట్యూబ్ చూడటానికి టైం ఉందా మరి.!

తర్వాత మీరు తనను చూసే పద్దతి బట్టి వకుళ మనసును మార్చుకొంది. నేను ఎవరి మీద ఆధారపడకుండా! చచ్చే రోజు కూడా అన్నం వండుకుని తిని చస్తాననేది. ఒక వేళ అలాకాకుండా ఏదైన జబ్బున పడ్డే ఆశ్రమంలో చేరతాను, అంతే కానీ పిల్లల దగ్గరికి వెళ్ళను.

మా పిల్లలకు నేను పోయినా తెలియచేయకండి వాళ్ళు బిజీగా ఉంటారు. అయినా వాళ్ళని నేను బాగా చూసుకోలేదేమో! వాళ్ల కోణంలో ఆలోచిస్తే అనుకునేది,మీ అమ్మ. జన్మ నిచ్చిన తల్లికి ప్రేమను పంచలేని మీరు, ఎవరిని మాత్రం ప్రేమిస్తారు."

"పిల్లలకి ప్రేమను క్రియేట్ చేద్దామని చూసానే మధురా! ప్రేమ అనేది పుట్టుకతో స్వతహాగా రావాలి కాని ప్రేమను బలవంతంగా వాళ్ళలో క్రియేట్ చేయలేము, నేను దానిలో విఫలమైనానే!" అనేది ఎపుడు.

"ప్రతి తల్లి తన బర్త్ డే కి పిల్లలు విషెస్ చెప్పాలని, ఎట్లా ఉన్నావమ్మా! అంటే కరిగిపోని తల్లి ఈ భూమి మీద ఉంటుందా.!?

మీకు పిల్లలు పుట్టారు ఇంకా! మీకు ఒక తల్లి ఫీలింగ్స్

తెలియవు అంటే మీ అమ్మ లాగా
నమ్మేంత! పిచ్చిదాన్ని కాను. నేనూ,
ఒక తల్లిని కాబట్టి  అంది మధుర.

అందుకని మీ
అమ్మలాంటి గతి మీకు పట్టకుండా!
అందరిని రియల్గా ఇప్పటినుండి
ప్రేమించండి. ప్రేమలో స్వార్ధానికి
చోటు ఇవ్వకండి. నిజమైన ప్రేమలో
పగకు చోటు ఉండదు. ఇక వెళ్ళండి,
వాళ్ళ మొహాల్లోకి చూడకుండా,
కుర్చీలో నుండి లేచింది.

అక్కడే ఉంటే,వకుళ
గురించి ఇంకేమైనా వాళ్ళు చెపితే,
మధుర భరించలేదు. ఎందుకంటే
మధురే కాదు, తల్లి స్థానంలో ఉన్న
ప్రతి తల్లి వకుళనే సమర్ధిస్తారు.
అందుకే మధుర భారంగా అక్కడి
నుండి కదిలింది.

సమాప్తం

సాహితి సామ్రాట్ కవితలు

రెండవ బహుమతి పొందిన కవిత

# నిజ స్వరూపాలు



సయ్యద్ జహీర్ అహ్మద్

స్వచ్ఛత కోల్పోయిన
మానవ సంబంధాలు
చమురు వేస్తే గాని
వెలుగునివ్వని ప్రమిదలు...

పిసరంత కృత్రిమ ప్రేమ ఒలకబోస్తూ
కొసరంత మనసును పిండుకుని
పిప్పి చేసుకునే స్వభావం!!

మనసులు స్వార్ధపరులు
స్వప్రయోజనాల కోసం
ఎత్తుకు పై ఎత్తులు వేసే జిత్తులమారి బుద్ధులు
మరుల మాతంగి
ఆకుల కదలికలా వశం తప్పించి
పరవశింపజేసే మాయాజాలురు.

తల్లి తండ్రులు సంతతి మీద
పిల్లలు పెద్దల మీద
బంధుజనం సంబంధీకులమీద
యజమాని శ్రామికుల మీద
ఒకరి మీద ఒకరు
మమతల వల వేసుకుంటుంటే
నిస్వార్ధ రహిత ప్రేమ
వట్టి బూటకమే!
స్వార్ధరాహిత్యమైన మమత పురిటి బిడ్డకు
పొత్తిళ్ళలో పొదువుకున్న మాతృహృదయంలోనే!!






# మమతల తరంగాలు

సీరియల్



పాండ్రంకి సుబ్రమణి

మానవమనస్తత్వాలను విశ్లేషిస్తున్నప్పుడు,పక్షులు పలురంగులతో ఉన్నట్టు,కొందరివి పలుకోణాల గాజు పలకల్లా చెదరి వింతైన విచిత్ర కాంతులతో ద్యోతకమవుతుంటాయి. కొందరి మనస్తత్వాలు నమ్మలేనంత అనూహ్యంగా కూడా ఉంటాయి. ఊహించలేనంత ఉక్రోశపూరితంగా ఉంటాయి. కారణం ఉన్నా లేక పోయినా వీళ్ళ దేహభాషలో ప్రస్ఫుటించే పలుకులో కనుబొ మల చెణుకులో అడుగడుగునా ఆధిక్య గాంభీర్యత కొట్టవచ్చినట్టు కనిపిస్తుంటుంది.




# మమతల తరంగాలు

**సీరియల్**

ముఖాన గాని పలుకున గాని అధికార ధ్వని చూపించకుండా మాట్లాడ లేరు.అన్నిటికీ తామే అన్నంత రీతిన అధికార దర్పం కనబరచకుండా ప్రవర్తించ లేరు. దీనికి కారణమేమిటి?అపరిపక్వత కావచ్చు.అనుభవరాహిత్యం కావచ్చు.వీటిని మించి వాళ్ళ వాళ్ళకున్న జీవన నేపథ్యం కూడా చాలా వరకు కారణం కావచ్చు.

ఈ నిర్వచన పరిధిలోకి తీసుకుంటే స్త్రీ పురుషులిద్దరిలో యెవరికీ మినహాయింపు ఉండదేమో! కాకపోతే-మక్కీకి మక్కీగా యిలా అని కరాఖండీగా చెప్పడం కష్టమేమో గాని,శారద అత్తయ్య భద్రమ్మ దాదాపు ఈ కోవకు చెందిన స్త్రీయే--కోడలి మొదటి కాన్పు ఆడపిల్లయినప్పుడు మౌనంగానే ఉండిపోయింది. రెండవ కాన్పు కూడా ఆడపిల్లే ఐనప్పుడు కోడలి ముఖంలోకి ఓ పారి దీర్ఘంగా చూసి పెడ ముఖం పెట్టుకుని వెళ్ళిపోయింది.

ఇక మూడవ నాల్గవ కాన్పుల ప్పుడు కూడా కోడలు ఆడపిల్లల్నే అందించినప్పుడు నిలువెల్లా కంపరం వచ్చినట్టు ఊగిపోయింది.ఊహకందనంతగా మారిపోయింది. ఎప్పుడు యెక్కణ్ణించి అరువు

తలచు కోవాలే గాని,
పంటిబిగువున పెంచుకోవాలే
గాని కక్షలకూ కార్పణ్యాలకూ
కారణ కార్యాల ఆవశ్యకత
ఉండదు కదా!అత్తగారి
చేతినుండి చేజారి కుండ
పగిలిపోతే అది పాత కుండ.
అదే కోడలు పిల్ల చేజారి పడవేస్తే
అది కొత్త కుండ.అదే కదా
అనాది నుండీ పలు తెలుగు
కుటుంబాలలో కానవస్తూన్న
లోకం తీరు!

తెచ్చుకుందో గాని,మాటలో చూపులో అడుగడుగునా కడివెడంత కర్కశత్వం నింపుకోనారంభించింది. శారద తన కొడుకు జీవితానికి యెసరు పెట్టిందని,యింట్లోకి రాశిలేని ముహూర్తాన అడుగు పెట్టి కొడుకు భవిష్యత్తుకి కొరివి పెట్టిందని,అమాంబాపతు కుటుంబాన్ని చింపి చిదిమి నడిరోడ్డున పడేయబోతుందని యింటాబైటా దండోరా మ్రోగించనారంభించింది; అక్కడికి ఆడపిల్లలు అలా వరసగా పుట్టడానికి శారద మాత్రమే కారకురాలయినట్టు,కొడుక్కి యేమాత్రమూ బాధ్యత లేనట్టు

తలచు కోవాలే గాని, పంటిబిగువున పెంచుకోవాలే గాని కక్షలకూ కార్పణ్యాలకూ కారణ కార్యాల ఆవశ్యకత ఉండదు కదా!అత్తగారి చేతినుండి చేజారి కుండ పగిలిపోతే అది పాత కుండ. అదే కోడలు పిల్ల చేజారి పడవేస్తే అది కొత్త కుండ.అదే కదా అనాది నుండీ పలు తెలుగు కుటుంబాలలో కానవస్తూన్న లోకం తీరు!

ఇరుగు పొరుగున ఉన్న కొందరు ప్రౌఢ స్త్రీలు శృతి మించి రాగాన పడుతూన్న భద్రమ్మ వైఖరి గమనించి ఈ విషయమై భద్రమ్మను సమయం చూసి నిరసనతో నిలదీయక పోలేదు.

“అదేంవిటి పిన్నీ ఇంతటి విడ్డూరం! అన్నింటికీ శారద ఒక్కతే కారకురాలైనట్టు!పూర్ణచందర్ కి కంపెనీలో చిక్కులు వచ్చి పడ్డాయంటే యూనియన్ వాళ్ళ పిలుపందుకుని కంపెనీ యాజమాన్యానికి వ్యతిరేకంగా సమ్మెలో దిగాడు

వాళ్ళేమో సానుకూలంగా స్పందించకుడా గుండేలో తడి యేమాత్రమూ లేని క్రషింగ్ యంత్రంలా పే-కట్ చేసారు.అదే అదనుగా రావలసిన ప్రమోషన్ రాకుండా ఆపుచేసారు,తమ సత్తా యేమిటో చూపడానికి సమ్మెలో పాల్గొన్న కార్మిక నాయకులకు ఝలక్ యివ్వడానికి తప్పుడు కేసులు బనాయించి తప్పుడు ఇంక్వయిరీలు పెట్టి సంస్పెండ్ చేసి యింటికి పంపించారు. దానికీ శారదాదేవికీ మధ్య యేమి సంబంధం ఉందట?” ఆ నికార్సయిన ప్రశ్నకు భద్రమ్మ

బహుమతి పొందిన ఫ్యామిలీ సీరియల్

# మమతల తరంగాలు

సీరియల్

ముఖం యెత్తి పెట్టు కోలేదు.కనీసం కనుబొమన ముడి కూడా పెట్టు కోలేదు.అదేమీ పెద్ద అంశమే కాదన్నట్టు అప్పటి ఆడ విలన్ ఋష్యేంద్ర మణిలా పెద్ద పెట్టున నవ్వేసి యెదురు దాడికి దిగేది–"ఇక్కడే నేననేది మీ ఆడంగులకు అనుభవం చాలదని.మొగుడితో మంచం పంచుకుని ఒకరిద్దరు పిల్లల్ని కనేసినంత మాత్రాన మీకన్నీ తెలిసిపోయాయనుకోకండి.పూని దుష్ట కార్యానికి తలపడి స్వయంగా యింటిని తగల బెట్టనవసరం లేదు. దుర్ముహూర్తాన ఇంట అడుగు పెట్టిన ఆడదాని రాశి ఫలం వల్ల కూడా కుటుంబాలకు దౌర్భాగ్యపు పరిస్థితులు దాపురించ వచ్చు.అలా కాకపోతే యెంతటి దుష్ట గ్రహం చుట్టు ముట్టకపోతే,వరసగా నాలుగు ఆడ జన్మల్ని కనేసి ఉంటుంది!" అప్పుడు అంతర్గతంగా శారద పట్ల సానుభూతి గల యిరుగు పొరుగు స్త్రీలు ఊరునేవారు కారు.వాళ్ళ చూపులో శారద పుణ్య స్త్రీ.సహన సద్గుణ సంపన్నురాలు. "మీకు మీరు ఊహించుకోవడమేగాని, మీకేమి ఆధారాలున్నాయని అలా అనడానికి?"

"ఒకటా రెండా!చాలానే ఉంటాయర్రా!మచ్చుకి ఒకటి చెప్తాను.వినండి.పెళ్ళినాడు పురోహితుడు ఆకాశంలోకి చేతిని చూపిస్తూ అరుంధతి నక్షత్రాన్ని

పెళ్ళినాడు పురోహితుడు ఆకాశంలోకి చేతిని చూపిస్తూ అరుంధతి నక్షత్రాన్ని చూడమంటే నా ముద్దుల కోడలు యేమి చేసిందో తెలుసా!"ఆత్రుతగా యిరుగు పొరుగువారు యేమి చేసిందని అడిగారు."ఏం చెప్పేది? చెప్పడానికి నోరు కూడా రావడం లేదు.ఆకాశంలోకి సూటిగా చూడకుండా కళ్ళకు చేతులడ్డం పెట్టి కళ్ళు మిటకరిస్తూ లోపలకు చక్కా వెళ్ళిపోయింది

చూడమంటే నా ముద్దుల కోడలు యేమి చేసిందో తెలుసా!"ఆత్రుతగా యిరుగు పొరుగువారు యేమి చేసిందని అడిగారు."ఏం చెప్పేది? చెప్పడానికి నోరు కూడా రావడం లేదు.ఆకాశంలోకి సూటిగా చూడకుండా కళ్ళకు చేతులడ్డం పెట్టి కళ్ళు మిటకరిస్తూ లోపలకు చక్కా వెళ్ళిపోయింది.అప్పుడే అనుకున్నాను యికపై మా యింటి వాకిట్లో సద్గతి ఉండదు. దుర్గతే ఉంటుందని.ప్రాప్తం ఉండదు,అడుగడుగునా లోపమే ఉంటుందని"

"తెలియక యేమరు పాటున జరిగుంటుంది పిన్నీ!విరుగుడు కోసం శాంతి చెయ్యవచ్చుగా !" "హాఁ అదొక్కటే తక్కువ ఆ పాడు జన్మకు!"అంటూ విసవిసా వెళ్ళిపోయింది భద్రమ్మ.తిరిగే కాలు తిట్టే నోరు ఎప్పుడు ఊరుకు న్నాయి గనుక-–మొత్తానికిదంతా ఆట గదరా–బ్రతుకాటగదరా!శారద జీవితంలో యింకెన్నెన్ని మలుపులు తిరగబోతున్నాయో! ఇంకెన్నెన్ని తుఫాను మెరుపులు తాకబోతున్నాయో!

ఇక శారద భర్త పూర్ణచందర్ విషయానికి వస్తే,అతడికి భార్య అంటే మోహాలు ప్రేమలు లేక కాదు. కాని పరిస్థితుల సుడిగుండంలో పడి కొట్టుమిట్టాడుతూ గాలికి లేచే వట్టి విస్తరిలా తొలగి ఉన్నట్టు దూరంగా నిల్చుని తల్లి నోటి దురుసుతనానికి జడిసి ప్రేక్షక పాత్ర వహిస్తుంటాడు. కౌటుంబిక జీవితంలోనూ ఉద్యోగ పర్వంలోనూ యెదురొచ్చిన చిక్కులకన్నిటికీ భార్య ఉనికి మక్కికిమక్కీగా కారణమని నమ్మే తత్వం కాదు అతనిది.కళ్ళనుండి నిప్పు కణికల్ని కురిపించే తల్లి చూపుల నుండి అప్పటికప్పుడు తప్పుకు పోవాలన్న ధ్యాసతోనే ఒదిగి ఉండటానికి అలవాటు పడ్డాడు. అంతేకాక–తల్లి పదే పదే ప్రస్తావిస్తూ యెత్తిచూపే జాతక నక్షత్రాల గురించి,గ్రహపాటు అశుభ కదలికల గురించి,సర్ప కుజ దోషాల గురించీ వినీ వినీ అతడికి తెలియ కుండానే అంతర్గతంగా వాటి ప్రభావానికి చాప క్రింది నీరులా లోనవసాగాడు.మరయితే యెటువంటి దోషమూ వ్యతిరిక్త గ్రహపాటూ లేకపోతే తనకెందుకు ఫ్లాప్ సినిమా ముందు క్యూకట్టినట్లు వరసగా నలుగురు ఆడకూతుళ్ళు పుట్టాలి?పుట్టారే అనుకో

బహుమతి పొందిన ఫ్యామిలీ సీరియల్

# మమతల తరంగాలు

**సీరియల్**

అయ్యరే-ఒక మగపిల్లాడు కూడా యెందుకు తన కుటుంబాన్ని పావనం చేయలేదు?అంతటితో ఆక్రమించుకున్న విషవలయం ఆగిందా!లేదు కదా!అక్కడ ఉద్యోగం చేస్తున్న ఫ్యాక్టరీలో ఒడి దుడుగులు,ఇక్కడ యింట్లోనేమో శారదకూ పిల్లలకూ యెడతెగని నల్లమల అడవుల్లోని మెరుపు వానల్లా రోగాలూ రొష్టులూను.

బుడబుక్కలోళ్ళు అదెప్పుడో అన్నట్టు తనకు నరదోషం తగిలిందేమో! వాటిని వెన్నంటి వచ్చే మందుల ఖర్చులూనూ. పిల్లలకు పుస్తకాలు కొనుగోళ్లూ,ఫీజులూ అంతకంతకూ ఒంటె మూపురం పైనున్న గడ్డి మోపులా యెక్కువవుతూనే ఉన్నాయి.ఈ రీతిన చూస్తే తల్లి వ్యాఖ్యానాలలో యేదో కొంత వాస్తవం ఉన్నట్లు తోచడం లేదూ!భీతిల్ల చేసే శకునాలు సర్ప రాజాల్లా బుసలు కొట్టుండటం కనిపించడం లేదూ!చెప్పినా చెప్పకపోయినా సంసారం యిలాగే సాగితే కొన్నాళ్ళకు తను ఫ్లాట్ గా బొక్క బోర్లాపడిపో తాడేమో!

ఇంతటి రాద్ధాంతంలోనూ గుడ్డిలో మెల్లగా శారద సహన స్వభావం ఆకాశం అంచున తళుక్కుమనే మెరుపులా అతడి మనసున మెదిలింది.తనకు

> ఆడపిల్లను కన్న తల్లి, వ్యవహారం శృతి మించి రాగాన పడకుండా ఉండాలంటే ఆమె ఆ పాటి సహనం చూపించే తీరాలి కద,అదేగా తెలుగింటి రివాజు, ఇదిలా ఉండగా,అటు శారద కూడా అన్నయ్య చెవిన యేదీ వేయదు;భర్తను యెక్కడైనా యెప్పుడైనా నడిరోడ్డున నిలదీస్తాడేమోనని.

తెలిసి భార్య యెన్నడూ తానుగా తల్లితో వాగ్యుద్ధానికి దిగలేదు.ఏ ఒక్క సందర్భంలోనూ తనవేపు కరకుగా కూడా చూసి పాపాన పోలేదు. ఆకాశమంతటి ఆపదనూ పుక్కిట బట్టినట్టు అవమానాలను యెత్తిపొడుపుల్నీ తనలో తను జీర్ణించుకుంటుంది. గుట్టుగా చప్పుడు లేకుండా సంసారం నెట్టుకొస్తూంది.సంసారాన్ని రచ్చబండకు తీసుకెళ్ళనిస్తే అది కాపురం యెలా ఔతుంది,ఎన్నాళ్ళు నిలుస్తుంది, అలా జరగనిస్తే అది బొక్కపడ్డ తెప్పలా మునిగిపోదూ!

ఏది యేకోణంలో నుంచి చూసినా భద్రమ్మ ఓ విధమైన మానసిక అస్తవ్యస్థతకు లోనవనారంభించింది. ఈ మధ్య ఇంట్లో అడుగు పెట్టిన మరుక్షణమే ఆమెకు నలువైపులా సర్పాల్లా అపసవ్య అశుభ సూచికాలే కనిపిస్తాయి,ఒక్కటంటే ఒక్క శుభసూచిక కూడా గోచరించదాయె,ఇల్లంతా సందడి చేస్తూ కళకళగా ఆడుతూ గెంతుతూ తిరిగే మనవరాళ్ళు కనిపించరు. ఉదయమే మంగళ స్నానమాచరించి పూజా పురస్కారాలు ముగించి యెదురు వచ్చే కోడలు ఆమెకు సర్వమంగళ సర్వ సంపన్నురాలు గా కళ్ళకు యింపుగా కనిపించదు.వీళ్ళ వల్లే కొడుకుకి యింటాబైటా యిటువంటి దుర్గతి దాపురించిందని హైరానా పడిపోతుంటుంది శారద అత్తయ్య. కారణం ఉన్నా లేకపోయినా యెదుటి వారిని హైరానా పడేలా చేస్తుంది.

ఆమె గారి బడిరోజుల్లో సంగీత తరగతిలో పలుమార్లు విని నేర్చుకున్న త్యాగయ్య రమణీయ కీర్తనను పూర్తిగా మరచిపోయిందేమో-
“గ్రహబలమేమి? శ్రీరామానుగ్రహ బలమే బలము. గ్రహబలమేమి?తేజోమయ విగ్రహమును ధ్యానించే వారికి నవ గ్రహబలమేమి?“

శారద తల్లి చంద్రవతి కూతుర్నీ నలుగురు మనవరాళ్ళనూ నెలకు ఒకటి రెండు సార్లు చూసి వెళ్తుంటుంది. వచ్చినప్పుడల్లా పిల్లలకు యిష్టమైన చోగోడీలూ జంతికలూ వీలుంటే సున్నుండలూ స్వయంగా చేసి తీసుకు వస్తుంది.

బహుమతి పొందిన ఫ్యామిలీ సీరియల్

# మమతల తరంగాలు

**సీరియల్**

వచ్చేటప్పుడే తనకు పరోపక్షంగా యెదురవబోయే చీదరింపులకు పెడసరి మాటలకూ ఆమె మానసికంగా సంసిద్ధురాలయే వస్తుంది.తను కళ్ళబడగానే వియ్యంకురాలి హావభావాలు యెలా ఉంటాయో,ఆవిడ వైఖరి నిప్పులో పోసిన యెండు మిరప కాయలా యెలా మారుతుందో తను ముందుగానే ఊహించుకుంటుంది.

తనెప్పుడైనా ఉగ్గబట్టలేక యేమైనా ప్రతిస్పందన గాని చేయబూనితే ఆవిడ తిన్నగా అత్తపైన కోపం దుత్తపైన చూపించిన చందంగా శారద పైన యేదో ఒక నెపంతో విరుచుకు పడుతుందని ఆమెకు బాగానే తెలుసు.అంతేకాక,అలాగ్గాని జరిగినప్పుడు శారద మెట్టింట యేమేమి జరిగిందో భద్రమ్మ వైఖరి వల్ల యెటువంటు ముభావాన్ని చవిచూడవలసొచ్చిందో,ఇవన్నీ కొడుకు సూర్యవివేక్ వద్ద ప్రస్తావించకుండా నోరుమెదపకుండా దాటవేస్తుంది.

ఆడపిల్లను కన్న తల్లి, వ్యవహారం శృతి మించి రాగాన పడకుండా ఉండాలంటే ఆమె ఆ పాటి సహనం చూపించే తీరాలి కద,అదేగా తెలుగింటి రివాజు, ఇదిలా ఉండగా,అటు శారద కూడా అన్నయ్య చెవిన యేదీ వేయదు;భర్తను యెక్కడైనా యెప్పుడైనా నడిరోడ్డున నిలదీస్తాడేమోనని.

పూర్ణ చందర్ తనకు భర్త మాత్రమే కాదు,తన నలుగురు ఆడ కూతుళ్ళకూ కన్నతండ్రి కూడాను. ఎంతటి గడ్డు పరిస్థితి యేదురైతే మాత్రం,ఆ వాస్తవాన్ని మదిన అనునిత్యమూ మెదిలే ఆ మృదు మనోభావాన్ని యెలా మరచిపోతుంది?ఎవరు యేమన్నా యెక్కడ యెలా వ్యాఖ్యానించినా చిట్టచివర తన నలుగురు పిల్లలకూ మూలస్తంభంలా దన్నుగా నిల్చుని ఆదరించేది అతనే కదా! కేవలం తన తగవుల మారి అత్తగారి పైనున్న అక్కసు వెళ్ళగక్కేందుకు విషయాన్ని రచ్చబండకు ఈడ్చడం వల్ల సమస్యలు ముఖ్యంగా కుటుంబానికి సంబంధినవి అనుకున్నంత సులభంగా తీరవు,దానికి మారుగా మరింత జటిలమయం కూడా కావచ్చు.యతా మాతా తథా పుత్రీ, ఆరీతిన తల్లిలో ప్రస్ఫుటిత మయే అదే విజ్ఞత అదే ఓర్పు శారదలో కూడా పరిఢవిల్లి వికసించుతుంటుంది,బంగారానికి వెలిగారం తోడైనట్టు, సహనం ఉన్నచోట యిటువంటి సకారాత్మక గుణాంశాలు సహజంగానే విస్తృతమవుతాయి కదా!

శారదలో పొడచూపే మరొక సకారాత్మక ఆరోగ్యకర గుణాంశం,దు:ఖాన్ని కన్నీటి రూపంలో కరిగించడానికి ఆమె యేమాత్రమూ మొహమాట పడదు. ఎవరో యెక్కణ్ణించో చూస్తున్నారని వెనుకంజ వేయదు. దు:ఖభారం తగ్గిన తరవాతనే వ్యాకులత తీరినట్లనిపించిన తరవాతనే ఆమె కంచం ముందు కూర్చుంటుంది. సేద తీర్చుకుంటుంది,పిమ్మట పెద్ద కూతుళ్ళిద్దరికీ హోమ్ వర్కు చేసిపెడ్తుంది. చిన్న కూతుళ్ళ కు చందమామకథలో భేతాళుడి కథలో చెప్పి బుజ్జోపెడ్తుంది. అదంతా ఐన తరవాతనే తీరిగ్గా భర్త పిలుపందుకుంటుంది. ఆమెకు రోజులు యిలానే కొండపైనుండి జారిపడే పొత్తరాళ్ళలా చకచకా సాగిపోతుంటాయి.

నిమ్మళంగా తిరిగి చూస్తే ఆమెకు అనిపిస్తుంటుంది;రోజులెంత వేగంగా మలుపు తిరగని వాగులా సాగిపోతున్నాయో!రాలిన కన్నీటి చుక్కలు యెండిన అత్తరు మరకల్లా ఎన్నెన్ని మిగిలిపోతున్నాయో!ఇక ముందు సహితం ఇంకెన్ని చుక్కలు రాలి పడబోతున్నాయో!

( ఇంకా ఉంది )

బహుమతి
పొందిన
కామెడీ
సీరియల్








బొందల నాగేశ్వర రావు

ఉదయం ఆరు గంటలకు అలారం మోగింది.నిద్ర మత్తుతోనే కళ్ళు నులుపకొంటూ లేచింది సంధ్య.బాగా నిద్రపోతున్న భర్త చక్రవర్తి ముఖంలోకి చూసి ఏదో ఒక రకమైన తృప్తితో లేచి జుట్టు ముడి వేసుకొని అవతలి పడగ్గదిలోకి నడిచింది. అక్కడ ఓ కార్పోరేటు స్కూల్లో మూడవ తరగతి చదువుకొంటున్నవాళ్ళ ఏకైక ముద్దుల కొడుకు తరణ్ చక్రవర్తి బాగా నిద్రపోతున్నాడు. దగ్గరకు వెళ్ళి కుదుపుతూ "నాన్నాతరణ్!లేగు నాన్నా గంట ఏడైంది"అంటూ లేపింది.

బహుమతి
పొందిన
కామెడీ
సీరియల్

# నా మొగుడు నాకే సొంతం

**సీరియల్**

అదృష్టంకొద్ది వాళ్ళిద్దరి కుటుంబాలకు దగ్గరి బంధుత్వం వుండడంతో ధైర్యంగా వాళ్ళ ప్రేమాయణాన్నిగూర్చి ఉభయుల తల్లిదండ్రులకు చెప్పుకొన్నారు. ఓ మంచి శుభ ముహూర్తాన రెండు కుటుంబాలు కలిసి మాట్లాడుకొని చక్రవర్తికి ఇంజినీరింగ్ డిగ్రీ, సంధ్యకు ఆర్ట్స్ డిగ్రీ పూర్తి అవుతూనే పెళ్ళి జరిపిద్దామని తాంబూలాలు మార్చుకున్నారు.

తరణ్ చక్రవర్తి అటూ ఇటూ కదిలాడు.అలా కళ్ళు తెరచి గోడ గడియారం వేపు చూశాడు.

"ఏంటి మమ్మీ! అప్పుడేనా? గడియారంలోని పెద్ద ముళ్ళు ఇంకా ట్వెల్వ్ మీదికి రాలేదుగా! ఇంకా సేపు నిద్రపోతాను"బద్ధకంగా ఒల్లు విరుచుకొంటూ దుప్పటి లాక్కొన్నాడు.

కోపం వచ్చింది సంధ్యకు. పిల్లాడ్ని కదుపుతూ"అది ట్వెల్వ్ మీదికి రావటానికి అయిదు నిముషాలే వుంది. లే నాన్నా!హోం వర్కు చెయ్యవా...లేమ్మంటుంటే" అంటూ మెల్లగా లేపి తీసుకువెళ్ళి బ్రష్కు పేస్టుంచి బాత్ రూములోకి పంపింది.

పిల్లాడు తరణ్ చక్రవర్తి బ్రష్ చేసుకొని వచ్చేసరికి పుస్తకాల బ్యాగును టేబుల్ మీద పెట్టి "ఇదిగో...చదువుతూ వుండు. నువ్వు చదివేది నాకు కిచ్చన్లోకి వినబడాలి.ఈ లోపు నీకు హార్లిక్సుకలుపుకువస్తాను.

ఓకే"అంటూ కిచ్చన్లోకి వెళ్ళిపోయిందిసంధ్య.

చక్రవర్తి సంధ్యలు భార్యాభర్తలు. చక్రవర్తి ఇంజినీరింగ్ గ్రాడ్యుయేటు. తను చదువు కొంటున్న రోజుల్లోనే స్థానిక కళాశాలలో డిగ్రీ చదువవుకొంటున్న సంధ్యతో ప్రేమను పడ్డాడు చక్రవర్తి.

అదృష్టంకొద్ది వాళ్ళిద్దరి కుటుంబాలకు దగ్గరి బంధుత్వం వుండడంతో ధైర్యంగా వాళ్ళ ప్రేమాయణాన్నిగూర్చి ఉభయుల తల్లిదండ్రులకు చెప్పుకొన్నారు. ఓ మంచి శుభ ముహూర్తాన రెండు కుటుంబాలు కలిసి మాట్లాడుకొని చక్రవర్తికి ఇంజినీరింగ్ డిగ్రీ, సంధ్యకు ఆర్ట్స్ డిగ్రీ పూర్తి అవుతూనే పెళ్ళి జరిపిద్దామని తాంబూలాలు మార్చుకున్నారు.

నాలుగు నెలల వ్యవధిలో చక్రవర్తి,సంధ్యల చదువులు పూర్తయ్యాయి. వెంటనే చక్రవర్తికి ఓ రెపూటెడ్ కంపినీలో అసిస్టంటు మేనేజరు వుద్యోగం వచ్చింది.సంధ్య మాత్రం ఇంటికే పరిమితమైంది. ఇక ఆలస్యం చేయకూడదనుకున్న ఉభయుల తల్లిదండ్రులు పెళ్ళి ముహూర్తాలు పెట్టించి టౌనులో గొప్పగా చెప్పుకునే ఓ కళ్యాణ మంటపంలో ఇద్దరికి అంగరంగ వైభవంగా పెళ్ళి జరిపించారు.

రోజులు గడిచిపోతున్నాయ్. సంధ్య కడుపు పండింది.పెళ్ళయి సంవత్సరం తిరక్కుండానే పండంటి మగపిల్లాడికి జన్మనిచ్చిందామె. వాడే ఇప్పుడు మూడవ తరగతి చదువుకొంటున్న తరణ్ చక్రవర్తి. సంధ్య హార్లిక్సు కలుపుకొని తీసుకెళ్ళి తరణ్ చక్రవర్తి టేబుల్ మీద వుంచింది.కాఫీ కలుపుకొని వాళ్ళ బెడ్ రూంలోకి వెళ్ళింది.చక్రవర్తి ఇంకా నిద్రపోతూనే వున్నాడు.

"ఏమండీ!కాఫీ తెచ్చాను. తీసుకొండి"అంటూ భర్త చక్రవర్తిని కదిపింది సంధ్య.

టక్కున లేచాడు చక్రవర్తి.కాఫీ కప్పునందుకొని టీపాయి మీదుంచి సంధ్యను కుడిచేత్తో పట్టుకులాగి ప్రక్కన కూర్చొపెట్టుకొని బుగ్గను ముద్దుపెట్టుకోబోయాడు.

"ఛీ...పాచి మొహం మీరూనూ!కాకపోతే ఏమిటండి మీ ప్రవర్తన.అవతల పిల్లాడు చదువుకొంటున్నాడు.కాఫీ తాగి తతిమ్మా పనులు చేసుకొండి. నేను వంట చెయ్యాలి"అంటూ




# నా మొగుడు నాకే సొంతం

**సీరియల్**

నాలుకతో పెదాలను నొక్కు కొంటూ తన అందాన్ని అద్దంలో చూసుకొని మురిసిపోయాడు. హీరోలా తయారైన తను తన అందాన్ని వెంటనే సంధ్యకు చూపాలనుకున్నాడు. ఏ.సి.ని వేసుకొని అక్కడే వున్న కుర్చీలో కూర్చొన్నాడు. "సంధ్యా... సంధ్యారాణీ"అని పెద్దగా పిలిచాడు.

లేచింది తొలిగి పోయిన యెదమీది పమిటను సర్దుకొంటూ.

చక్రవర్తి భార్య సంధ్యను మళ్ళీ లాగాడు.ఆమె తప్పించుకొని పెదాలపైకి చిరు నవ్వు తెచ్చుకొని కిచ్చన్లోకి వెళ్ళిపోయింది. చక్రవర్తి కాఫీ తాగి టవల్ తీసుకొని బాత్ రూం లోకి వెళ్ళిపోయాడు.

కొడుకు తరణ్ చక్రవర్తి పుస్తకాలను బ్యాగులోకి సర్దుకొన్నాడు.స్నానం చేసుకొని యూనిఫాం తొడుక్కొని డైనింగ్ టేబుల్ ముందుకొచ్చాడు. తండ్రికొడుకులకు టిఫన్ పెట్టింది సంధ్య.

తరణ్ చక్రవర్తి టిఫన్ తిని చేతులు కడుక్కొని టవల్తో మూతి తుడుచుకున్నాడు. అంతలో స్కూల్ వ్యాన్ వాకిట్లోకొచ్చి హారన్ చేసింది. సంధ్య పరిగెత్తినట్టు వచ్చి బోలెడు పుస్తకాలున్న బ్యాగును పిల్లాడి భుజాలకు తగిలించి క్యారియర్ను చేతికిచ్చింది.తరణ్ చక్రవర్తి వ్యానులోకూర్చొని తల్లితండ్రులకు టాటా చెపుతుండగా వ్యాను కదిలింది.

పిల్లాడ్ని సాగనంపి ఇంట్లోకి వచ్చారు భార్యాభర్తలిద్దరూ. యథావిధిగా కిచ్చన్లోకి వెళ్ళిపోయింది సంధ్య. చక్రవర్తి పడగ్గదిలోకి వెళ్ళి డ్రస్ చేసుకొన్నాడు. హాల్లో వున్న నిలువుటద్దం ముందుకొచ్చి నిలబడి చక్కగా తల దువ్వుకున్నాడు.పౌడరు ముఖానికి పూసుకొని,పెర్ఫ్యూమ్ను ఒంటికి స్ప్రే చేసుకొని అక్కడే డ్రస్సింగ్ టేబుల్ మీదున్న కళ్ళ జోడును తీసి కళ్ళకు పెట్టుకున్నాడు.

నాలుకతో పెదాలను నొక్కు కొంటూ తన అందాన్ని అద్దంలో చూసుకొని మురిసిపోయాడు. హీరోలా తయారైన తను తన అందాన్ని వెంటనే సంధ్యకు చూపాలనుకున్నాడు. ఏ.సి.ని వేసుకొని అక్కడే వున్న కుర్చీలో కూర్చొన్నాడు. "సంధ్యా... సంధ్యారాణీ"అని పెద్దగా పిలిచాడు. భర్త చక్రవర్తి కేకకు అదిరిపోయిన భార్య సంధ్యారాణి ఇస్త్రీ వేస్తున్నఅతని షర్టును చేత పట్టుకొని పరిగెత్తినట్టు హాల్లోకి వచ్చింది.భర్త వాలకాన్ని చూసి మనసులోనే నవ్వుకుంది. "ఏంటండీ! అలా కేకేశారు.

నేనేం వూరికేలేను.ఈ షర్టుకు ఇస్త్రీ వేస్తున్నాను.ఇదిగో మీరేసుకున్నఆ ప్యాంటుకు ఈ షర్టే మ్యాట్చింగ్ .ఆ షర్టు విప్పేసి దీన్ని వేసుకొండి బాగుంటారు.తీసుకొండి"అంటూ షర్టును చేతికిచ్చింది కాస్త కోపాన్నిప్రదర్శిస్తూ.

"అయితే నన్నుఈ షర్టు ప్యాంటులో చూడ్డం నీకిష్టమా సంధ్యా!అడిగాడు చక్రవర్తి.

అవునన్నట్టు తలూపింది సంధ్య.వెంటనేసంధ్య ఇస్త్రీ చేసిచ్చిన షర్టును వేసుకొని బట్టన్సు పెట్టుకున్నాడు చక్రవర్తి. మెల్లగా సంధ్యకు దగ్గరగా వెళ్ళి ఆమెను కూల్ చేసి నవ్వుతూ "ఆగ్రహమేల సంధ్యా!సమయంబు ఇప్పుడు తొమ్మిది గంటల ముప్పది నిముషంబులాయె! కార్యాలయమునకు ఆలస్యంబుగా నేగుట తగునా?అందుకు అధికారులు ఒప్పు కొనెదరా? నుడువుము"కాస్త వ్యంగ్య ధోరణితో అన్నాడు ఆమె చేయి పట్టుకొని.

చెయ్యి విదుల్చుకొంది సంధ్య. చాల్లే సంబడం అని మనసులో అనుకొని తనుకూడా వ్యంగ్య ధోరణితోనే " అయ్యా...కవిగారూ! మీ కవిత్వపు ధోరణి మాటల్నికాస్తా కట్టి పెట్టి ఈ ప్రపంచంలోకి రండి ప్లీజ్ "బ్రతిమాలినట్టు అంది. అయినా ఈ ప్రపంచంలోకి రాలేదు

బహుమతి పొందిన కామెడీ సీరియల్

# నా మొగుడు నాకే సొంతం

సీరియల్

చక్రవర్తి.

ఈసారి "చిరాకెందుకే బేలా!విషయంబేమిటో విన్నవించుకోరాదా ..." పెద్ద మహారాజు టీవితో పోజు పెట్టుకొని అన్నాడు .

సంధ్యా కొపంతో చక్రవర్తి ముఖంలోకి చూస్తూ "ఏమండోయ్!నేను మీ భార్యను.

నాతో కాస్త మామూలుగా మాట్లాడండి ప్లీజ్?"అంటూ తన వేపుకు తిప్పుకొంది చక్రవర్తిని. 'అర్థమైంది.తనెందుకు కోప్పడుతుందో అర్థమైంది.నాకో ముద్దివ్వటానికి కాబోలు సందర్భం కోసం తాపత్రయపడుతూ అలా కోపంగా ఎదురు చూస్తుంది. పోనీ... సంధ్యకు ఆ సందర్భం కలుగ జేద్దాం'అని మనసులో అనుకొన్న చక్రవర్తి సంధ్యను మెల్లగా కౌగిలికి తీసుకున్నాడు.

చక్రవర్తి చేతుల్లోబందీ అయిన సంధ్య అతని చేతుల్లోనుంచి తప్పించుకోలేక ఏమి చెయ్యాలో తోచక సూటిగా అతని కళ్ళలోకి చూసింది.

"ఏమిటిది...నా నడుము చుట్టూ ఈ చేతులేమిటి?వదలండి ప్లీజ్ "పమిట సర్దు కొంటూ అంది. "సారీ సంధ్యా!మూడొచ్చేసిందో

చక్రవర్తి చేతుల్లోబందీ అయిన సంధ్య అతని చేతుల్లోనుంచి తప్పించుకోలేక ఏమి చెయ్యాలో తోచక సూటిగా అతని కళ్ళలోకి చూసింది. "ఏమిటిది... నా నడుము చుట్టూ ఈ చేతులేమిటి?వదలండి ప్లీజ్ "పమిట సర్దు కొంటూ అంది. "సారీ సంధ్యా!మూడొచ్చేసిందో య్!అందుకే..."అంటూ ముద్దు పెట్టుకోబోయాడు చక్రవర్తి.

య్!అందుకే..."అంటూ ముద్దు పెట్టుకోబోయాడు చక్రవర్తి.

"మూడొచ్చేసిందా...రాదు మరి.ఏ బాదరాబందీ లేకుండా వండి వారుస్తుంటే లక్షణంగా తింటూ హాయిగా వుంటున్నారుగా... అదీ సంగతి"అని విశ్వ ప్రయత్నంతో చక్రవర్తి కౌగిలినుంచి తప్పించుకొని పమిటను బొడ్లో దోపుకొని మామూలు ధోరణితో "సరే!సాయంత్రం ఆఫీసవుతూనే ఇంటికొస్తారా లేక ఇంకె క్కడికైనా ప్రోగ్రాం వుందా?"అంటూ చెప్పుల స్టాండు వద్దకెళ్ళి' షూ' తెచ్చి చేతికి చ్చింది సంధ్య.

"ఊహు..ఏ ప్రోగ్రామూ లేదమ్మా! ఆఫీసవుతూనే సరాసరి నా సంధ్యారాణి సన్నిధి కొచ్చేయడమే !"ఆమెను ఐస్ చేస్తూ మళ్ళీ దగ్గరకు లాక్కొబోయాడు.

"ఊఁ...ఈ పిచ్చి వేషాల్ను ప్రక్కన పెట్టి తప్పుకొండి. టై తెస్తాను"అంటూ లోనికెళ్ళి 'టై' తెచ్చి యిచ్చింది.

చక్రవర్తి 'టై'కట్టుకొంటున్నాడు. అప్పుడు భర్తను తదేకంగా చూస్తూ నిలబడి పోయింది సంధ్య.

చక్రవర్తి' టై' కట్టుకొన్న తరువాత తన్ను అద్దంలోకి చూసుకున్నాడు.మచ్చ లేని తన అందానికి మరోసారి మురిసిపోతూ జగత్తులోనే తనొక్కడే అందగాడన్న ట్టుగా గర్వంతో ఫీలైయ్యాడు. కనుకనే భార్య సంధ్య కూడా తనపై ఆకాశమంత ప్రేమనుం చుకొని దాన్ని బయటికి తెలీకుండా ఆమె మనసులోనే దాచుకొని తన్ను ప్రాణ పదంగా చూసుకొంటుందనుకున్నాడు. అద్దంలోనుంచి చూపులను మెల్లగా సంధ్య వేపుకు తిప్పు కున్నాడు చక్రవర్తి.తన్నేతదేకంగా కళ్ళార్పకుండా చూస్తున్న సంధ్య ను కదుపుతూ "సంధ్యా... సంధ్యా!" అని పిలిచాడు.

భర్త పిలుపుకూ,కుదుపుకూ వులిక్కి పడిన సంధ్య " ఆఁ... పిలిచారాండీ!"మెల్లగా అడిగింది.

(ఇంకా ఉంది )

బహుమతి పొందిన ఫ్యామిలీ సీరియల్

సీరియల్

# బాంధవ్యం





పి.వి.సుధా రమణ

హాలులో ఫోన్ రింగవుతోంది. అప్పుడే టిఫిన్ తిని, కాఫీ తాగి మంచంపై నడుం వాల్చిన వర్ధనమ్మగారు ఉలిక్కిపడి లేచారు. “ఆ వచ్చే వచ్చే..” అంటూ లేవబోతున్న వర్ధనమ్మగారితో వంటగదిలో ఉన్న విశాల "నేను చూస్తాలెండి అత్తయ్యగారు " అంటూ హాలులోకి వచ్చి ఫోన్ మాట్లాడి అత్తగారి దగ్గరకు వచ్చింది. విశాల, వర్ధనమ్మగారి ఏకైక కోడలు. వర్ధనమ్మగారు, కోటేశ్వరరావుగార్ల ఏకైక కుమారుడు రఘు. రఘు భార్య విశాలాక్షి. ఇంట్లో అందరూ విశాల అనే అంటారు. వీళ్ళకి ఒక బాబు ధీరజ్, పాప నీరజ.

బహుమతి పొందిన ఫ్యామిలీ సీరియల్

# బాంధవ్యం

సీరియల్

ఫోన్ రింగ్ అయితే నౌకర్లు కాకుండా ఇంట్లో వాళ్ళే ఎత్తాలని ఎప్పుడో చాలాకాలం కిందట వర్ధనమ్మగారి భర్త రావుగారు పెట్టిన నిబంధన అది. రావుగారు లేకపోయినా ఇప్పటికి అదే పాటిస్తున్నారు ఇంట్లో అందరూనూ.
ఇక రఘు విషయానికి వస్తే, రఘు చాలా మంచివాడు. అమ్మ అన్న, భార్య అన్న చాలా ఇష్టం. పాపం ఈ మధ్యే వాళ్ళ నాన్నగారు శ్రీ కోటేశ్వరరావు గారు కాలం చేసారు.

వీళ్ళకి చాలా వ్యాపారాలున్నాయి. బాగా కలిగిన కుటుంబం. ఎంత మంది నౌకర్లు ఉన్నా, ఇంటి పని అంతా స్వంతంగా చేసుకుంటే గాని తృప్తి ఉండదు విశాలకి. వయసులో ఉన్నప్పుడు వర్ధనమ్మగారు కూడా అంతే.

ఫోన్ రింగ్ అయితే నౌకర్లు కాకుండా ఇంట్లో వాళ్ళే ఎత్తాలని ఎప్పుడో చాలాకాలం కిందట వర్ధనమ్మగారి భర్త రావుగారు పెట్టిన నిబంధన అది. రావుగారు లేకపోయినా ఇప్పటికి అదే పాటిస్తున్నారు ఇంట్లో అందరూనూ. ఇక రఘు విషయానికి వస్తే, రఘు చాలా మంచివాడు. అమ్మ అన్న, భార్య అన్న చాలా ఇష్టం. పాపం ఈ మధ్యే వాళ్ళ నాన్నగారు శ్రీ కోటేశ్వరరావు గారు కాలం చేసారు. అప్పటినుండి అమ్మని అంటే వర్ధనమ్మగారిని ఇంకా జాగ్రత్తగా చూసుకుంటున్నారు ఇద్దరూను. విశాలకి అత్తగారంటే ప్రాణం, అత్తగారికి విశాల, రఘులు రెండు కళ్ళు. వాళ్ళది చాలా చక్కని జీవితం. ఇంట్లో అందరూ మంచి మనసున్న మంచి మనుషులు.

దగ్గరికి వచ్చిన కోడలిని చూసి, "ఎవరు చేసారు ఫోనూ" అని అడిగారు వర్ధనమ్మగారు. "ఇదివరకు మన ఇంట్లో అద్దెకుండేవారు కదా కామాక్షి పిన్నిగారు, ఆవిడ చేసారు అత్తయ్యా" అంది విశాల.

"ఆ.. ఎవరూ... మన కామాక్షా! అబ్బా! ఎన్నేళ్లు అయ్యింది వాళ్ళని చూసి, దాదాపు ఆరేళ్లు అయ్యింటుంది కదూ వాళ్ళు ఇక్కడ నుండి వెళ్ళిపోయి " అన్నారు అత్తగారు.

“అవును అత్తయ్యా, మన మున్నీ ( మున్నీ అంటే విశాల కూతురు నీరజ) పుట్టేక వెళ్లిపోయారు"అంది విశాల.

“అవునవును.. మన మున్నీ పుట్టేసరికి ఇక్కడే ఉన్నారు కదూ” అన్నారు అత్తగారు

"అయినా వాళ్ళు అలా ఎందుకు వెళ్లిపోయారో, మళ్ళీ ఇన్నాళ్ళకి వస్తున్నాం అంటూ ఫోను ఏమిటో, నాకేం అర్థం కావట్లేదు అత్తయ్యా" అంది విశాల.

"ఇంతకీ ఏం చెప్పింది కామాక్షి " అన్నారు అత్తగారు.

"వాళ్ళబ్బాయికి పెళ్లిట. పిలుపులకి వస్తున్నాం రేపు ఉదయం పది గంటలికి అని చెప్పేరు అత్తయ్యా " అంది విశాల.

"ఓహో, సరే అయితే రానీ, రేపు వస్తారుగా తెలుస్తాయి విషయాలన్నీ. “కామాక్షికి ఇద్దరు మగపిల్లలు, పెద్దవాడు రాజా, చిన్నవాడు రవి. నీకు తెలుసుగా వాళ్ళని " అన్నారు వర్ధనమ్మగారు.

“అవును అత్తయ్యా తెలుసు, నన్ను అక్కా... అక్కా.. అంటూ చాలా కలివిడిగా ఉండేవారు" అంది విశాల.

"అప్పట్లో కామాక్షి నాకు కుడిభుజం అనుకో, ఎంత సాయంగా ఉండేదో, కామాక్షి నేనూ రక్త సంబంధం లేకపోయినా, రక్తసంబంధం వాళ్ళకేమి తీసిపోనట్టుగా ఉండేవాళ్ళం ఆ రోజుల్లో రఘుని చాలా జాగ్రత్తగా చూసుకునేది. రఘుకి నీళ్లు పొయ్యడం, ముస్తాబు చెయ్యడం అయ్యేకా, టిఫిన్ పెట్టి స్కూలకి దింపి, తీసుకువచ్చేది. వాడికి అన్నం పెట్టి, చక్కగా పాటలు

బహుమతి పొందిన ఫ్యామిలీ సీరియల్

# బాంధవ్యం

సీరియల్

పాడి పడుకోబెట్టేది. మొదట్లో ఓ రెండు రోజులు మారాము చేసినా, మర్నాడు నుండి బాగా చేరిక అయిపోయాడు రఘు కామాక్షికి. రోజూ సాయంత్రం కాసేపు అలా షికారు తిప్పి తీసుకొచ్చి, చదువు చెప్పేది కామాక్షి ".

"అవును, మీరు ఈ విషయాలన్నీ చాలాసార్లు చెప్పేరు నాకు, మీ అబ్బాయి కూడా చెప్తుంటారు ఇవన్నీ" అంటూ "అన్నట్టు మా పెళ్ళికి కూడా పిన్నిగారే అన్ని పనులు చూసుకున్నారు కదా" "అవును, మీ పెళ్ళికి అన్ని పనులు కామాక్షే చూసుకుంది. నన్ను ఒక్క పని చెయ్యనివ్వలేదు అనుకో, పాపం అన్ని పనులు దగ్గరుండి చూసుకునేది.

అవునూ రాజా నీకంటే రెండేళ్లు చిన్నవాడు కదా అంటే ముప్పై ఏళ్ళు దాటిపోయాయి, మరి ఇప్పటివరకు పెళ్లెందుకు చేయలేదో, " అన్నారు అత్తగారు. "ఏమో, రాజా పెళ్ళో, రవి పెళ్ళో మనకి తెలియదు కదా, ఎలాగూ రేపు వస్తున్నారు కదా అన్ని విషయాలు తెలుస్తాయి. మీరు కాసేపు అలా పడుక్కొని రెస్ట్ తీసుకోండి, నాకు కొంచెం పని ఉంది వంటగదిలో, అది అయ్యేక మీకు కొంచెం కాఫీ పట్టుకొని వస్తాను " అంటూ వంటగదికి వెళ్ళిపోయింది విశాల.

"ఏమోటోయి! అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావు" అన్న కోటేశ్వరరావుగారి మాటలకి ఉలిక్కిపడి నవ్వుతూ "ఆ..ఏం లేదూ, పైకప్పు దేనితో వేద్దామా అని ఆలోచిస్తున్నా " అంది శ్రీ వర్ధని.

కామాక్షిని తలచుకుంటూ గతంలోకి వెళ్ళిపోయింది వర్ధనమ్మ.

★★★★

నడుం మీద రెండు చేతులు పెట్టుకొని ఏదో ఆలోచిస్తున్న వర్ధనిని చూసి

"ఏమోటోయి! అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావు" అన్న కోటేశ్వరరావుగారి మాటలకి ఉలిక్కిపడి నవ్వుతూ "ఆ..ఏం లేదూ, పైకప్పు దేనితో వేద్దామా అని ఆలోచిస్తున్నా " అంది శ్రీ వర్ధని.

" ఆహా! అలాగా, చాలుగాని సంబందం, నే చెప్పేది విను కాస్త, " అన్నారు రావుగారు. " చెప్పండి అంది వర్ధని. "ఇదిగో చూడు, ఈ ఇంటికి కావలసిన ఫర్నిచర్ అంతా ఆర్డర్ చేసేసాను. రేపటి నుండి అన్నీ తెచ్చి ఎక్కడవక్కడ పెట్టేస్తారు. నాలుగు రోజులు పడుతుంది " అన్నారు రావుగారు.

"అవునా నేనింకా అక్కడ సామాను అంతా తెచ్చి ఇక్కడ ఎలా సర్దించాలా అని ఆలోచిస్తున్నా " అంది వర్ధని. "నీకు అంత శ్రమ ఎందుకని ఇక్కడకు మొత్తం కొత్తవి ఆర్డర్ చేశాను " అంటున్న రావుగారిని వారిస్తూ.. "ఆగండాగండి శ్రీవారు, మరి అక్కడి సామాను ఏం చేస్తాం " అంది వర్ధని.

"మొద్దూ! ( అప్పుడప్పుడు రావుగారు, భార్యని ముద్దుగా పిలిచే పేరు లెండి అది ) ఆ సామాను అలాగే ఉంచి ఆ ఇంటిని అద్దెకు ఇచ్చేసాను " అన్నారు రావుగారు. "ఓహో! మంచిది శ్రీవారు " అంటూ ఇల్లంతా తిరిగి చూస్తూ---

"అబ్బా చాలా పెద్ద ఇల్లండీ బాబూ ఇది. ఇంత ఇంటికి నేను ఒక్కదాన్నే ఎక్కువ సేపు గడుపుతాను ఇంట్లో, మీరేమో బిజినెస్ పని మీద ఊర్లు తిరుగుతుంటారు, ఇక మన రఘు ఉదయం తొమ్మిదింటికి స్కూల్కి వెళ్లి ఒంటి గంటకి వస్తాడు.

రాగానే వాడికి అన్నం తినిపించి పడుకోబెట్టేస్తాను పాపం. ఇదేళ్ల వయసుకి అంత కన్నా ఏం చేస్తాడు పాపం" అంది వర్ధని.

బహుమతి పొందిన ఫ్యామిలీ సీరియల్

# బాంధవ్యం

సీరియల్

"ఇంటినిండా నౌకర్లు ఉంటారు, బయట సెక్యూరిటీ ఉంటుంది, నువ్వెక్కడికైనా వెళ్లాలంటే కార్ ఉంది. ఇంక దేనికోయ్ విచారం " అన్నారు రావుగారు.

"ఎన్ని ఉన్నా ఇంత ఇంటిలో ఒక్కదాన్ని ఉండాలంటే ఏదోలా ఉంది " అంది వర్ధని. ఆమె మాటలకి వస్తున్న నవ్వు అప్పుకుంటూ

"సరే గాని పద అలా ఇల్లంతా అలా తిరిగిద్దాం " అన్నారు రావుగారు. సరే అని ఇద్దరు ఇల్లంతా చూస్తున్నారు. రావుగారు ఒక్కొక్క గది చూపిస్తూ ఎక్కడెక్కడ ఏ ఏ ఫర్నిచర్ ఆర్డర్ చేసారో చెపుతున్నారు. అన్నీ శ్రద్ధగా వింటూ ఊ కొడుతోంది వర్ధని. అలా చూస్తూ ఒక దగ్గర ఆగి, " అవునండీ, ఇటుపక్క మళ్ళీ ఇన్ని రూమ్స్ ఎందుకు, నేను అప్పుడే అడుగుదామనుకున్నా మళ్ళీ ఎందుకనో మరచిపోయా "అంది వర్ధని.

"ఎందుకేమిటోయ్! మనవాళ్ళు అదే మా అన్నయ్యా, చెల్లి వాళ్ళు గాని, మీ అమ్మగారు వాళ్ళు, మీ అన్నయ్యా వాళ్ళు ఎవరైనా గాని వస్తే వాళ్ళకి ప్రైవసి ఉంటుందని ఇలా ప్లాన్ చేశా" అన్నారు రావుగారు. "ఆహా! ఏం చెప్పారండీ, వాళ్లంతా ఎప్పుడు వస్తారు, మీ అన్నయ్య యూ. కే లో, మీ చెల్లి కెనడాలో, ఇక మా వాళ్ళు అంతా ఆస్ట్రేలియాలో సెటిల్ అయిపోయారు. మన గృహప్రవేశనికే రాలేదు, సింపుల్ గా, ఫోటోలు, వీడియోలు పంపండి... ఇక్కడనుండే చూసేసి దీవించేస్తాం అనేసారు. అలాగే పంపించాము కూడా. నిజంగా ఎప్పుడైనా మన భాగ్యం కొద్దీ వచ్చినా, పైన ఉన్న గెస్ట్ రూమ్స్ సరిపోతాయి శుభ్రంగా అంచేత " అంటూ ఆగింది వర్ధని.

"ఆ, అంచేత అంటూ ఆగిపోయావేం, చెప్పు నువ్వేం చెప్పదలచుకున్నావో " అన్నారు రావుగారు. " ఊహు, నేను చెప్పను, మీకు ఎదుటివారి మనసుని ఇట్టే పసిగట్ట గల విద్య తెలుసని అందరూ అంటారు కదా, ఇప్పుడు చెప్పండి నేనేమి ఆలోచిస్తున్నానో " అని వర్ధని అంటుండగా, నౌకరు రంగన్న వచ్చి

"అయ్యా, ఎవరో వచ్చేరండి" అని చెప్పేడు. అది విని ఆశ్చర్యంగా "ఇక్కడికి ఎవరు వచ్చేరు మన కోసం" అంది వర్ధని. పదా చూద్దాం అంటూ బయటకు నడిచారు రావుగారు, అతడిని అనుసరించింది వర్ధని.

బయట ఒక జంట నిలబడి ఉన్నారు. వారిని చూసి... "ఎవరు మీరూ?" అని అడిగారు. అప్పుడు ఆమె ఒక అడుగు ముందుకు వేసి

"నా పేరు కామాక్షి అండీ, వీరు మావారు, పేరు హరికృష్ణ మమ్మల్ని కస్తూరి పంపించింది అండి" అంది. "ఓహో మీరేనా, రండి, లోపలికి రండి అని హాల్లో కూర్చోమన్నారు" రావుగారు.

"కస్తూరి మా బంధువుల అమ్మాయి, మేము వాళ్ళింట్లోనే దిగాం ఇప్పుడు. మీ ఇంట్లో పోర్షన్ అద్దెకిస్తారని కస్తూరి చెప్పింది, అందుకే వచ్చాము " అన్నాడు హరికృష్ణ. "ఆ, ఆ, మరి రండి పోర్షన్ చూద్దురుగాని " అంటూ "ఈమె నా భార్యామణి, పేరు వర్ధని " అంటూ భార్యని పరిచయం చేసారు రావుగారు. "నమస్తే అండీ" అన్నారు ఇద్దరూ ఒకేసారి.

(ఇంకా ఉంది )

**సాహితి సామ్రాట్ కవితలు**

**మొదటి బహుమతి పొందిన ఈ నెల కవిత**

# కవి భుజాల పైన శాలువా..!!



**కొప్పుల ప్రసాద్**

కవి భుజాల పైన శాలువా పడితే
అంతరంగంలో ఆందోళనలు కనిపించే
అక్షరాల చొక్కా విప్పి తిరిగితే
మనసు మగ్గంలో నూతన వస్త్రం మెరిసే...

పట్టు వస్త్రాల గౌరవం దొరికితే
ముతక బట్ట ఒళ్ళు తుడుస్తున్నట్లుంది
కళ్ళ ముందు గతం చీలికలు వ్రేలాడే
బ్రతుకులో గోచీ గుడ్డ సరిచేసి చూపిస్తూ..

పశువుల కొట్టంలో సద్ది బువ్వ నవ్వింది
పరమాన్నపు రుచులు తెలియకుండా
బదుగు జీవనంలో  భవిత కనపడకుంటే
పాత గుర్తులను కొత్తగా మార్చుకున్నట్లుంది.

చదువునే సంస్కారంగా భావిస్తూ
కష్టాల బాల్యంలో కవిత్వం నేర్చుకుంటే
సన్మాన వేదిక కన్నీళ్ల చుక్కలతో తడిసింది
మెడలో దండ  ముళ్ళల్లా గుచ్చుకున్నాయి..

ఆశీర్వదించే వేదమంత్రాలు
గాయపడిన పసి హృదయానికి హత్తుకునే
వదిలిపోయిన కొన్ని బంధాలను
మరలా ఆహ్వానం పలుకుతూ వచ్చినందుకు..

కవిత్వపు మాధుర్యాన్ని రుచి చూసిన
చిలుకలేన్నో చిరునవ్వులు చిందిస్తూ
కొత్త మాటలు పలకడం రావడం లేదని
రంగులు పులిమి సీతాకోకచిలుకలా ఎగిరే..

సమ్మేళనములో కోయిల గుంపులు ఎన్నో
పోటీ పడుతూ గాత్రాన్ని వినిపిస్తే
గాయపడ్డ కంఠంలో కొత్త రాగం కలిసిపోతే
పాఠక లోకం కన్నీళ్ళతో చప్పట్లు కొట్టారు..

## సదాశివ శతకం

చేట్టుకున్నంత సేపు అరిటాకు
తిన్నంత సేపు విస్తరాకు

తిన్న తరువాత ఎంగిలాకు
విసిరేసినంతనే ఎండుటాకు

అవసరమున్నంత వరకే
మనుషులకు విలువ

ఈ నిజం తెలుసుకోలేక
విలపింతులేలరా  సదా శివ

సహస్ర వ్యాస కవి

చరిత్రాత్మక సీరియల్

# రాణాప్రతాప్ సీరియల్

ఓ మహావీరుడి విజయ గాధ





డా. పులిచెర్ల సాంబశివరావు

ప్రతీకారేచ్ఛ........రాజామాన్ సింగ్ షోలాపూర్ని జయించి ఢిల్లీకి తిరిగివస్తున్నాడు!

ఈ వార్త అక్బర్ చెవిని పడినంతనే ఆయన మహానందంతో వార్తాహరునికి నూరు అష్రఫీలు బహూకరించాడు. ఢిల్లీ నగరాన్ని గులాబిపూలతో అలంకరింప జేశాడు. కోటమీద విజయధ్వజాలు ఎగురవేయించాడు.

తాను కొల్లగొట్టిన అపార ధనరాసులతోను, ఏనుగులూ, గుర్రాలతోనూ మాన్సింగ్ ఢిల్లీనగర సింహద్వారం దగ్గర నిలిచాడు. మంగళవాద్యాలు మారు మ్రోగాయి. తురుష్కుల వేశ్యలు వీధుల్లో నాట్యమాడారు.

చరిత్రాత్మక సీరియల్

# రాణాప్రతాప్



ఓ మహావీరుడి విజయ గాధ

**జరిగిన కథ** అక్బర్ చక్రవర్తి! అశేష సైన్యసమూహాలతో, విశేషాయుధ సంపత్తితో చిత్తోడ్ను కైవసం చేసుకోవడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు! ఈ ఆలోచనలతో సతమతమవుతూ, మనశ్శాంతి కోసం ఉదయసింహుడు రాజధానిని విడిచి అరణ్యమార్గాన అనుచరవర్గంతో ఏకలింగనాథస్వామి సన్నిధికి చేరాడు.అక్కడ 'ఓం నమశ్శివాయ!' అంటూ వినపడింది. ఆ శబ్దం వచ్చిన దిశగా వెతుక్కుంటూ వెళితే ఓ సాధువు కనిపించాడు . 'ఉదయా చిత్తోడ్ వదిలి నేను చుపించాచోట కోట నిర్మంచమని చెపుతాడు . దానికి ఉదయసింహుడి మంత్రులు అది పిచ్చి ఆలోచన అంటారు .కాని ఉదయ సింహుడి కొడుకు మాత్రం తండ్రి ఆజ్ఞ పాటించలంటాడు. అక్బర్ అనుమతితో బైరాంఖాన్ తన కరకు కరవాలంతో హేమూ శిరమును ఒక దెబ్బతో తెగనరికాడు .చిత్తోడ్ అక్బర్ వశంఅయ్యింది . అగ్ర కోటకి ఇరు వైపులా జయమల్, పత్తా విగ్రహాలను నిలిపాడు అక్బర్ .చిత్తోడ్ మొత్తం శ్మశానంలా మారిపోయింది.దానితో దిగులుతో మంచం ఎక్కాడు ఉదయ సింహుడు .చిన్నరాణి తనకొడుకు జగమ్మల్లుడికి పట్టాభిషేకం చెయ్యమంటుంది .మాట ఇచ్చి మరణిస్తాడు ఉదయ సింహుడు. కాని అక్కడి సర్దారులు అందుకు ఒప్పుకోరు . రాణాప్రతపుడికే పట్టం కడతారు .దానితో జగమ

ఇస్లాం ధర్మరక్షకుడైన రాజామాన్సింగ్కి స్వాగతం నెరపడానికి స్వయంగా అక్బర్ చక్రవర్తి ఏనుగునెక్కి ఎదురువచ్చాడు. మాన్సింగ్ని కౌగిలించుకొని తన హర్షాతిరేకాన్ని ప్రకటించాడు.

మాన్ సింగ్ ముఖంలో మాత్రం కళలేదు.

"రాజామాన్ సింగ్! మా ఏకచ్ఛత్రాధిపత్యాన్ని వ్యతిరేకించినవారి పీచమణిచి పడమటి ప్రాంతాలన్నిటినీ మాకు స్వాధీనంచేసినందుకు మా హార్దికాభినందన లందుకోండి!" మాన్ సింగ్ బదులు పలుకలేదు.

అక్బర్ మనస్సు కీడు శంకించింది.

విజయం సాధించి వచ్చిన మహావీరుడు మౌనంగా వుండటమేమిటి? మ్లాన వదనుడు కావడానికి కారణమేమిటి? అక్బర్ మనస్సులో 'సమాధానం చిక్కని సమస్య లుత్పన్నమైనాయి.

షాహిన్షా తన సరసన మత్తగజంపై మానిసింగ్ను అధిరోహింపజేసి, ఢిల్లీనగర వీధుల్లో ఊరేగుతూ రాజదర్బారుకు తెచ్చాడు. వీధులకిరువైపులా వుండే సౌధాగ్రాలనుండి కాంతలు వారిపై పూలజల్లులు కురిపించారు.

దర్బారులో షాహిన్షా రాజామాన్సింగ్ను తన సమీపంలో కూర్చోబెట్టుకున్నాడు.

"రాజా! మీ వలన మా కీర్తి దిగంతాల వ్యాపించింది. మీరు

**చరిత్రాత్మక సీరియల్**

# రాణాప్రతాప్



ఓ మహావీరుడి విజయ గాథ

వెళ్ళిన ప్రతిచోటా విజయమే లభించింది. ఇది ఎంతో ఆనందింపవలసిన శుభసమయం! కానీ.... మీ వదనం చూస్తే ఎందుకో విషాదంతో నిండివున్నట్లుగా మాకనిపిస్తుంది!"

"మహాబలీ! మీరన్నట్లు నా కత్తికీ, మీ కీర్తికీ ఎదురులేదు! షోలాపూర్ను డీలాపడ జేశాను! డుంగర్పూర్ను కుంగగొట్టాను! కానీ....."

"అనుమానమేమిటో త్వరగా చెప్పండి రాజా!"

"అనుమానం కాదు చక్రవర్తీ! అవమానం! ఘోరావమానం!"

"ఎవరికి? ఎక్కడ?"

"మాకు! కాదు, కాదు మనకు! ఉదయపూర్ దగ్గర!"

"ఎవరా అహంకారి?"

"మహారాణాప్రతాప్?"

"...? ....?"

"అతడే మహాబలీ! రాణా ఉదయసింహుని పుత్రుడు! నేడు మేవాడకు మహారాణా! ప్రతాపుడు!"
"చిత్తోడ్ను చిత్తుచిత్తుచేశాం! పిరికిపందలై పారిపోయి ప్రాణాలు దక్కించుకున్న శిశోదియావంశంవారు నేడు మనలనే అవమానించే స్థితికి



వచ్చారా? రాజామాన్ సింగ్! అదెలా సాధ్యమో వివరించండి!"

"మీ పక్షాన రాయబారిగా మేము వెళ్ళి అతణ్ణి మర్యాదగా మహాబలికి లొంగిపొమ్మని మనవిచేశాం! మామాట వినలేదు సరికదా అవమానించాడు!"

అప్పటిదాకా గుండెల్లో దాచుకున్న అవమానాగ్ని ఒక్కసారి అగ్నిపర్వతం బ్రద్దలైనట్లుగా ప్రేలిపోవడంతో మాన్సింగ్ బాలకుడిలాగా రోదించాడు.

"ఊరుకోండి మాన్సింగ్! ఇంత ఘోరపరాభవం చేసినవాడిని ఊరికే వదిలిపెడతామా? వాణ్ణి ఈ క్షణాన్నే పట్టి బంధించి ఢిల్లీ నగరానికి తెప్పించి గాడిదపై ఊరేగిస్తాం!"

"త్వరపడకండి చక్రవర్తీ!"

"త్వరపడక? మా నవరత్నాలలో మాణిక్యం వంటి మాన్ సింగ్ను అవమానించిన ద్రోహిని వెంటనే శిక్షింపక మానతామా?"

"మమ్ములనే కాదు చక్రవర్తీ! మిమ్మల్ని కూడా అవమానించారు ఆ




# రాణాప్రతాప్



ఓ మహావీరుడి విజయ గాధ

అహంకారులు!" "మమ్మల్నా!"
"ఈ పర్యాయం వచ్చేటప్పుడు పూఫా అక్బర్ను కూడా వెంటతెచ్చుకొమ్మని అమరసింహుడు అన్నాడు! అతడి అనుచరులు మేము చెప్పరాని, మీరు వినరాని మాటలన్నారు!"

మాన్ సింగ్ చెప్పుడుమాటలతో అక్బర్లో నిదురించే రక్తపిశాచం ఆవులించి లేచింది!

"అవమానిస్తుంటే మీరేం చేశారు?" "మహాబలీ! ఇంకొక్కణ్ణయితే అక్కడే, అప్పుడే ఖండఖండాలుగా ఖండించి వుండే వాడిని! కానీ వాడు సామాన్యుడు కాడు! ప్రతాపుని పుత్రుడు! మా రసపుత్ర వీరుల కందరికీ ప్రతాపుడు నేడు సాక్షాత్తు శ్రీరామచంద్రభగవానుడు! ఆయనపై ఈగ వాలితే అక్కడున్న సర్దారులెవరూ సహించలేరు! ఆ క్షణాన నా ప్రక్కన లక్ష మంది సైన్యమున్నా మేవాడవీరులు పదిమందే ప్రళయకాలరుద్రులై విజృంభింపగలరు! అందుకే అవమానాన్ని దిగమింగి మీతో మనవిచేసుకోవడానికి వచ్చాను!"

నిజమే! చిత్తోడ్లో ఆ వీరవరుల ప్రతాపం ఎలాంటిదో తాను రుచిచూచి వున్నాడు!

మాన్ సింగ్ మాటలు వింటున్న దర్బారులోని అక్బర్ అనుచరులకు సైతం భయంతో గుండెలు వేగంగా కొట్టుకున్నాయి.

"మహాబలీ! ఆ దుర్మార్గుడు పవిత్రమైన ఇస్లాంను గూడా అవమానించాడు! మేము సంకరపడిపోయామట! తిరిగి మమ్మల్ని శుద్ధిచేసి హిందువుల్లో కలుపుతా నన్నాడు." అక్బర్ కోపం తారస్థాయి నందుకుంది!

"చాలు! మాన్ సింగ్ చాలు! ఈ అవమానం మీకూ మాకూ మాత్రమే కాదు! పవిత్రమైన మా తురుష్కజాతికీ, పరమపవిత్రమైన మా ఇస్లాంమతానికీ! సమస్త భారతదేశాన్ని ఒక్క దెబ్బతో అవమానించాడా విగ్రహారాధకుడు! దేశభక్తులైన ఢిల్లీ సర్దారులారా! వినండి! మా జీవితంలో ఎన్నడూ ఇటువంటి అవమానం పొందలేదు. ఇకముందు మేము గానీ, మా తరువాత ఈ భారతదేశాన్ని పాలించే ఏ ఇస్లాం ప్రభువు గానీ ఈవిధమైన అవమానం పొందరాదు!

హిందూస్తాన్ను పాలించే చక్రవర్తిని అవమానించడమంటే ఏమిటి? మొత్తం భారతదేశాన్ని అవమానించడమేకదా! అంటే ఈ దేశ రక్షణకోసం నా దర్బారులో చేరిన మీవంటి మహాదేశభక్తులైన వీరులనందరినీ అవమానించడమే కదా!"

అక్కడున్న అక్బర్ అడుగులకు మడుగులొత్తే సర్దారు లందరూ "ఔను! ఔను!!" అని ముక్తకంఠంతో అన్నారు.

"కనుక మీరంతా ఆ దేశద్రోహి రాణాప్రతాప్ని పట్టుకొని అతడి శిరస్సు ఖండించి ఢిల్లీకోటపై వ్రేలాడగట్టటానికి నేటినుండే సిద్ధంకండి!"

అక్బర్ సభ చాలించాడు. దర్బార్లో సింహంలా గర్జించిన చక్రవర్తి, అంతఃపురానికి చేరేసరికి చల్లబడిపోయాడు.

ఎందుకైనా మంచిదని అంబర్ ప్రభువైన రాజాభగవాన్ దాస్ని అక్టోబరు నెలలో ప్రతాపుని దగ్గరకు రాయబారం పంపాడు.

భగవాన్ దాస్ భగ్నహృదయుడై రిక్తహస్తాలతో తిరిగివచ్చాడు.

ఆశ చావక, అక్బర్ గుజరాత్ దివాన్ తోడరమల్లుని తిరిగి అదే పనికి వినియోగించాడు. తోడర్మల్ గొప్పయోధుడు, నాయకుడు, ఆర్థికశాస్త్రవేత్త, రాజకీయ చతురుడు. అన్నింటికంటే మించి హిందూధర్మంపై అపరిమితమైన గౌరవం కలవాడు. అతడు తప్పక

చరిత్రాత్మక సీరియల్

# రాణాప్రతాప్



ఓ మహావీరుడి విజయ గాధ

మహారాణాని మంచిమాటలతో లొంగదీయగలడని షాహిన్షా విశ్వాసం. 1573 డిసెంబర్ లో తోడర్మల్ మహారాణాప్రతాప్ని కలుసుకుని, దేశభక్తి ముందు వాక్చాతుర్యం వెలవెలబోగా తెల్లమొగం వేసుకొని వట్టిచేతులతో తిరిగి వచ్చాడు!

★★★

18 మార్చి, 1576

అక్బర్ చక్రవర్తి బుర్రనిండా రాణాప్రతాప్ను గూర్చిన ఆలోచనలే గిర్రున తిరుగుతున్నాయి. ఉన్నది దర్గాలో! ఆలోచిస్తున్నది దుర్గాల గూర్చి!! బంగాళ ప్రాంతాన్ని పూర్తిగా స్వాధీనం గావించుకొని, పరిపాలనకు తగిన ఏర్పాట్లను గూడా పూర్తిగావించాడు. ఆ మరుసటేడే జోధ్పూర్లో చంద్రసేనుణ్ణి ఓడించి, ఆ ప్రాంతాలన్నీ చేపట్టాడు. మొత్తం ఉత్తరభారతం – కాశ్మీర్, ఒరిస్సా తప్ప – అక్బర్ వశం

ఇక మిగిలింది ప్రతాపుడే!

అతణ్ణి అణిచేస్తేగాని మేవాడు ప్రాంతం పూర్తిగా స్వాధీనంగాదు!. ఆకడ్డి చేస్తేగాని రసపుత్రులంతా తనకు లొంగివుండరు! ఇందుకు సమర్థుడెవరు? వజ్రాన్ని వజ్రంతోనే కోయాలి! అంటే ప్రతాపును జయించడానికి మరో రసపుత్రవీరుచే తగినవాడు! అటువంటి వీరుడు మానసింహుడు!

వెంటనే చక్రవర్తి మానసింహుడికి కబురుచేశాడు. మానసింహుడు చెక్కులు ట్టుకొ వాలాడు.

"జీ హుజూర్!"

"మాన్సింగ్! నువ్వు అసమాన ప్రతావశాలివి! ఉత్తర భారతదేశంలో నీ అంతటి వీరుడు లేదు! పైగా గొప్ప రసపుత్రవంశానికి చెందినవాడివి!"

"షాహిన్షా వారు దయార్ద్రహృదయులు! మనుషుల విలువలను గుర్తించగ ఉదార హృదయులు!"

"అందుకే మిమ్మల్ని మా సేనాపతులుగా నియమించుకున్నాం! మంచుతో నిండిన కాకసస్ నుండి హిందూ మహాసముద్రం వరకు గల ఈ విశాల భూఖండాన్ని సాయంతోనే స్వాధీనం గావించుకున్నాం.

కాబూల్, అరకాన్ రాజ్యాల్ని అణచడంలో మీ పాత్ర మరువరానిది! మిమ్మల్ని ఇప్పుడు సర్వసేనాధ్యక్షులుగా చేస్తున్నాం!"

"ఇందుకు జన్మజన్మలకూ మీకు ఋణపడి ఉంటాం!"

"పైగా మా బంధుగణంలో మీరు ముఖ్యులు! మహారాణి పక్షపు వారంటే మారు ప్రీతి!"

"అది మా మేనత్తగారి అదృష్టం!"

"ఇప్పుడు మీరు చేయగల కార్యం ఒకటున్నది!"

"మహారాణా ప్రతాపుడు మాకు పక్కలోబల్లెంగా ఉన్నాడు! మా ఆధిపత్యాని తిరస్కరించాడు! చిక్కడు దొరకడు! కంటిలోని నలుసులా ఈ మహారాణా విషయం మమ్మల్ని అనునిత్యం బాధిస్తోంది!"
.

"అవును! ప్రతాపుడు పరమదుర్మార్గుడు. మిమ్మల్ని మమ్మల్ని అవమానించాడు. అహంకారి!"

"అతడి అండ చూచుకొని రాజపుత్రస్థానంలో ప్రతివాడూ మాపై కాలు దువ్వు తున్నాడు!"

"మీరు ఆజ్ఞ ఇవ్వండి జహాపనా! ఆ ప్రతాపుణ్ణి కండకండలుగా కోసి పారేస్తాను.

అతడి అండ చూచుకొని ధిక్కరించేవారిని చీల్చి

చరిత్రాత్మక సీరియల్

# రాణాప్రతాప్



ఓ మహావీరుడి విజయ గాధ

చెండాడతాను!"

"భేష్! మాన్సింగ్! నువ్వు రెండులక్షల సైన్యంతోనూ, ఆధునిక ఆయుధాలతోను రాణాపై దండెత్తు! ఘాజీఖాన్, ఖ్వాజామహమద్ రఫీ, షియాబుద్దీన్ పైండా కజాక్, అలీ మురాద్ ఉజ్బెక్, కాజీఖాన్లు మీకు తోడుగా వస్తారు! ప్రతాప్ను బంధించిగానీ, శిరస్సును ఖండించిగానీ మా ముందు ఉంచు!"

ఏప్రిల్ 3వ తారీఖు 1576! కున్వర్ మాన్సింగ్ అజ్మేర్ నుండి బయలుదేరాడు.

వెంట హేమాహేమీలైన సేనా నాయకులున్నారు. ఆసఫ్ ఖాన్, మెహతర్ఖన్, సయ్యిద్ అహ్మద్, సయ్యద్ హాషిమ్ బెర్హా, రాజా జగన్నాథ్ కచ్ఛవాహ, రాయ్ లోన కరణ్ వంటి యోధానయోధులు తమ తమ సైన్యాలతో మాన్సింగ్ వెంట నడిచారు. ఇందులో రాజా జగన్నాథ్ కచ్ఛవాహగారు స్వయాన మాన్సింగ్ మామ!

అబుల్ఫజల్ ఈ సందర్భంలో తన 'అక్బర్నామా'లో ఇలా వ్రాసుకున్నాడు. "కుంవర్ మాన్సింగ్ చక్రవర్తిగారి సర్వసైన్యాధక్ష్యులుగా నియమింపబడ్డారు. షాహిన్షా వారి ఆస్థానంలో అతడు మిగుల విశ్వాసపాత్రుడూ, సాహసికుడూ, మేధావీ కావడమే దీనిక్కారణం, ఇతర బహూకృతులతో పాటు షాహిన్షా మాన్సింగ్కి ఫర్ంద్ (కొడుకు) అనే బిరుదును అతని సేవలను మెచ్చి ప్రసాదించారు!"

బదౌని మాత్రం మహమ్మదీయ సేనానాయకులు హిందువైన మాన్సింగ్ సైన్యాధ్యక్షుడు కావడాన్ని హర్షించలేకపోయిన సంగతి పసిగట్టి తన 'మునతాఖబ్ ఉత్తవారిఖ్"లో "ముస్లిం సైన్యాధిపతులు మానసింహుని సర్వసైన్యాధ్యక్షత్వాన్ని నిరసించారు" అని వ్రాశాడు..

అసలు రహస్యం మాత్రం అక్బరికే తెలుసు!

మాన్ సింగ్ పూర్వులు రాణాల కొలువులో ఉండి, శిశోదియా వారికి సేవలొనర్చిన వారు! అందువలన తన పైకి మాన్సింగ్ దండెత్తి వచ్చాడంటే మహారాణాప్రతాప్ రోషంతో కొండలు, అడవులు విడిచి బహిరంగ ప్రదేశంలో యుద్ధానికి దిగుతాడు. అదే తనక్కావల సింది. కొండల్లోనైతే ప్రతాప్ను పట్టుకోవడం తమకు చేతకాదు కాని, మైదానప్రాంతంలో నైతే అనంతమైన తన సైన్యవాహినిముందు రాణా తలవంచక తప్పదు!

(ఇంకా ఉంది )

సాహితి సామ్రాట్ కవితలు

# అంతరంగం

రెండవ బహుమతి పొందిన కవిత



కొమ్ముల వెంకట సూర్యనారాయణ



అద్దం పగలబడి నవ్వుతోంది
వలువలను చుట్టుకున్న బల్లిని చూసి
అంతరంగం కనపడదని భ్రమ
తెల్లని గోడకు అతుక్కుని

బయట చీకటిని చూసి
ఎవరూ చూడటం లేదనే భ్రమలో
మెల్లగా కీటకం వైపు
ఎక్కడ లేని ప్రేమ ఒలకబోత

సూక్తులు వల్లిస్తూ పులిచర్మం పై
వికటాట్టహాసం చేస్తూ
కాళ్ళకు చేరిన జుట్టు
తన కమండలంలో మరో ఈగ

విచిత్రంగా ముళ్ళు లేని గులాబి చెట్టుకి
పూరేకులపై ముళ్ళు
కాపాడటానికి రక్షక దళమట

హేంగర్ కి వేలాడుతూ తోలు బెల్టు
చొంగ కారుస్తూ
పాయలుగా విడిపోయి పరుగులు తీస్తూ

ఆత్రృతగా ఆక్రమిస్తుంది
ఎప్పటికీ తనివి తీరని దాహం
కుడితి తాగుతూనే ఉంది

అయోమయంలో ఆకాశం
తెల్లబోయి చూస్తుంది
దిగులు మేఘాన్ని ఎత్తుకుని

అలుపెరగని మీనం
ఏటికి ఎదురీదుతూనే ఉంది
కనిపించని ఆశల తీరాన్ని వెదుకుతూ


కాలం ఏటవాలు గాలికి
తెరచాప వేసిన పడవ ప్రయాణంలా
ముందుకు సాగిపోతూనే ఉంది

వార్తల్లో వ్యక్తి

# తల్లవజ్ఝల పతంజలి శాస్త్రి

సాహిత్య అకాడమీ పురస్కారం








2023 ఏడాదికి సంబంధించి కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగులో 'రామేశ్వరం కాకులు.. మరికొన్ని కథలు' రచనకు గాను తల్లవజ్ఝల పతంజలి శాస్త్రికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందిస్తున్నట్టు తెలిపారు. 1945లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పిఠాపురంలో జన్మించిన పతంజలి ఒంగోలులో విద్యనభ్యసించారు. లెక్చరర్‌గా, ప్రిన్సిపాల్‌గా పనిచేసిన ఆయన పతంజలి శాస్త్రి కథలు, వడ్ల చిలుకలు లాంటి కథా సంపుటాలు వెలువరించారు. 1960ల నుంచి కథలు రాస్తున్న పతంజలి శాస్త్రిది తెలుగులో ప్రత్యేక శైలి. తేటతెల్లంగా కథావస్తువును బయల్పరచకుండా పాఠకుడి మేధ కొద్దీ అర్థం చేసుకునే విషయాలను ఇమడ్చుతారు ఆయన. నిర్దిష్టమైన సాంస్కృతిక నేపథ్యంతో కాకుండా సార్వజనీనమైన మానవ ప్రవర్తనలతో కథను చెప్పడం ఆయన ధోరణిలో కనిపిస్తుంది. జేబు దొంగలు, హోటల్ క్లీనర్లు, ఐటీ ఉద్యోగాల కట్టు బానిసలు, రంగు రాళ్ల వెతుకులాటలో ప్రాణాలు కోల్పోయే వాళ్లు, వేశ్యలు, గారడీల వాళ్లు పాత్రలుగా ఆయన కథల్లో కనిపిస్తారు.




# తల్లవజ్ఝల పతంజలి శాస్త్రి




'వడ్ల చిలుకలు', 'పతంజలి శాస్త్రి కథలు', 'నలుపెరుపు', 'రామేశ్వరం కాకులు' పతంజలి శాస్త్రి కథాసంపుటాలు కాగా 'హోరు', 'దేవర కోటేశు', 'గేద మీద పిట్ట'నవలలు. వీటిలో 'గేద మీద పిట్ట'ముఖ్య వస్తువు 'మగ వేశ్యలు'కావడం ఒక ప్రత్యేకత. 'మాధవి' అనే నాటకం రాశారు. 'నేను నడుస్తున్నా, బస్సులో ఉన్నా, ఏం చేస్తున్నా మనసులో ఏదో కథ రాస్తూనే ఉంటాను'అని చెప్పే పతంజలి శాస్త్రి అలుపెరగక రాస్తూనే ఉన్నారు. సాధారణంగా ఎవరైనా కవిత్వంతో ప్రారంభించి కథలు, నవలలు రాస్తారు. కానీ తల్లావజ్ఝల పతంజలి శాస్త్రి మాత్రం తన రచనా ప్రస్థానాన్ని కథలతోనే మొదలు పెట్టారు. ఆ తరవాత కవిత్వం, నాటకాలు, నవలలు రాశారు. గాథా సప్తశతిలోని 100 కథల్ని అడవి పూలు పేరుతో తెలుగులోకి అనువదించారు.




తెలుగు రచయిత, పర్యావరణవేత్త. తల్లావజ్ఝల శివశంకరశాస్త్రి వీరి పితామహుడు, మొక్కపాటి నరసింహశాస్త్రి వీరి మాతామహుడు. వీరి విద్యాభ్యాసం ఒంగోలు, తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో నడిచింది. పూణేలోని దక్కను కళాశాలలో పురావస్తు శాస్త్రంలో పి.హెచ్. డి.చేశాడు. అధ్యాపకుడిగా ఉద్యోగం చేసి రిటైర్ అయిన తరువాత ,ప్రస్తుతం పూర్తిస్థాయి పర్యావరణవేత్తగా పనిచేస్తున్నాడు. రాజమండ్రిలో "ఎన్విరాన్‌మెంటల్ సెంటర్" అనే పర్యావరణ సంస్థను స్థాపించి నిర్వహిస్తున్నారు

ప్రభుత్వ వ్యవస్థల్లో పనిచేసే ఉద్యోగుల అవినీతి మీద లెక్కకు మిక్కిలి కథలొచ్చాయి తెలుగు సాహిత్యంలో. వీటితో పోల్చుకుంటే నిజాయితీగా పనిచేసే ఉద్యోగులు కథా వస్తువులైన సందర్భాలు అరుదు. ఇలాంటి అరుదైన ఇతివృత్తంతో రాసిన రెండు కథలు కనిపించి ఆశ్చర్య పరిచాయి 'రామేశ్వరం కాకులు' కథా సంకలనంలో. సుప్రసిద్ధ కథకుడు, నవలా రచయిత, పర్యావరణ వేత్త తల్లావఝుల పతంజలి శాస్త్రి రాసిన పన్నెండు కథల సంకలనం ఈ 'రామేశ్వరం కాకులు. తన స్నేహితుడు ఇంద్రగంటి శ్రీకాంత శర్మకి అంకితం ఇచ్చిన ఈ సంకలనంలో కథలన్నీ గతంలో వివిధ పత్రికల్లో అచ్చయినవే.

మానవ జీవితంలో వివిధ పార్శ్వాలని నిపుణతతో తన కథల్లో చిత్రించే పతంజలి శాస్త్రి అదే పంథాని కొనసాగిస్తూ రాసిన కథలివి. వస్తు విస్తృతి, పాత్ర చిత్రణలో వైవిధ్యం ప్రతి కథనీ దేనికదే ప్రత్యేకంగా నిలబెట్టాయి. 'కె. ఎల్. గారి కుక్కపిల్ల' కథలో నాయకుడు కె. ఎల్. రావు సెక్రటేరియట్లో సెక్రటరీ స్థాయి అధికారి. చూస్తున్నది గనుల శాఖ బాధ్యతలని. విలువలున్న వాడు, అతర్ముఖుడూ కూడా. తనకి చేతనైనంత మేరకి వ్యవస్థకి మంచి చేయాలన్న ఆలోచన ఇంకా మిగిలి ఉన్నవాడు కూడా. అతని పై అధికారి, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రావుకి బాల్య మిత్రుడే. అయితే, ఆ విషయం ఎవరికీ తెలీదు. రావు ఆలోచనలు, అతని సంఘర్షణా అంతా చీఫ్ సెక్రటరీకి తెలుసు.

వార్తల్లో వ్యక్తి

# తల్లవజ్ఝుల పతంజలి శాస్త్రి

సాహిత్య అకాడమీ పురస్కారం

కథ నేరుగా కాక ప్రతీకాత్మకంగా నడుస్తుంది. చీఫ్ సెక్రటరీ ఇంట్లో ఉండే నల్లని కుక్కపిల్ల అంటే రావుకి చిరాకు. తన దగ్గర పనిచేసే పీయే మీద కూడా ఒకలాంటి అయిష్టత. ఆఫీసులో పీయేని చూడక తప్పదు, చీఫ్ సెక్రటరీ ఇంటికి ప్రయివేటు పార్టీకి వెళ్ళినప్పుడల్లా కుక్కపిల్ల గుర్ గుర్ లని భరించకా తప్పదు. గుర్తుండిపోయే ముగింపుని ఇచ్చారీ కథకి.

'మంచుగాలి' కథలో నాయకుడు స్వామి, గనుల శాఖలో జిల్లా స్థాయి అధికారి. ఒత్తిళ్ళని తట్టుకుని విధి నిర్వహణ చేసే ఉద్యోగి, విద్యావంతురాలైన భార్య, ఉద్యోగం చేస్తున్న కొడుకు, చదువుకుంటున్న కూతురు.. వీళ్ళందరికీ ఈజీమనీ మీద ప్రేమ, ఒక్క స్వామికి తప్ప. ఇంటికి వచ్చే సూట్ కేసుల్ని స్వామి తిరగ్గొట్టేయడం పట్ల వాళ్లలో అసంతృప్తి. వాటిని తీసుకుంటే బాగుండునని వాళ్ళకి కోరిక. అయితే దానిని నేరుగా కాక, అన్యాపదేశంగా వెలిబుచ్చుతూ ఉంటారు. వాళ్ళ మనసుల్లో ఏముందో స్వామికి తెలుసు. పై నుంచి, స్థానికంగా కాంట్రాక్టర్ల నుంచీ వచ్చే ఒత్తిళ్లు సరేసరి. వీటన్నింటి మధ్యా స్వామి వ్యక్తిగత, వృత్తిగత జీవనం ఎలా సాగిందో చిత్రించిన కథ ఇది. ఈ కథా చాలావరకూ ప్రతీకాత్మకంగానే సాగుతుంది. స్వామి భార్యా, కూతురూ కలిసి చేసే 'పులకాలు' కూడా కథ చెబుతాయి. ఈ రెండు కథలూ గనుల శాఖ నేపథ్యం. నుంచి రావడం యాదృచ్ఛికం కాదేమో.

రాజకీయాలు ఇతివృత్తంగా తీసుకుని రాసిన రెండు కథలకీ బౌద్ధ జాతక కథల్ని నేపథ్యంగా వాడుకున్నారు. వీటిలో మొదట చెప్పుకోవాల్సిన కథ 'గారా. ఈమధ్య కాలంలో ఇంత గొప్ప పొలిటికల్ సెటైర్ రాలేదు తెలుగులో. ఆశ్రమంలో మిగిలిన భిక్షువులకి భిన్నంగా ప్రవర్తించే ఇద్దరు భిక్షువుల భవిష్యత్ దర్శనం ఈ కథ. రాజకీయ నాయకులుగా జన్మించి, శాప వశాన గాడిదలుగా మారి, అక్కడ కూడా రాజకీయాన్ని వదలని జీవుల కథ ఇది.

'అతను', 'అతను, ఆమె, ఏనుగూ', 'అతని శీతువు', 'అతని వెంట' ఈ నాలుగు కథల పేర్లూ దగ్గరగా వినిపిస్తున్నాయి కానీ ఏ రెండు కథలకీ పోలిక ఉండదు. వర్చువల్ జీవితానికి, వ్యక్తిగత జీవితానికి మధ్య గీతని చెరిపేసుకున్న ఓ సాఫ్ట్వేర్ ఉద్యోగి కథ 'అతను'. తాను చేసింది తప్పు అనే స్పృహ కూడా లేనంతగా ఉద్యోగ జీవితానికి (మరీ ముఖ్యంగా స్క్రీన్ కి) బానిస అయిపోయిన వాడి కథ ఇది. సాఫ్ట్వేర్ జీవితాల్లో ఓ కొత్త కోణాన్ని పరిచయం చేస్తుంది. ప్రస్తుత కాలపు అర్బన్ జంటల వైవాహిక జీవితం ఇతివృత్తంగా రాసిన కథ 'అతను, ఆమె, ఏనుగూ'. అసంతృప్తులని లోపలే దాచుకునే జంటలో ఇద్దరి కథా చెప్పారు రచయిత. 'కష్టాలు లేనిది ఎవరికీ?' అనే ప్రశ్నకి సరైన సమాధానం 'ఎదుటి వాళ్లకి.' తాను తప్ప తతిమ్మా ప్రపంచం అంతా సుఖంగా ఉందని నమ్మే ఓ ఆచార్యులు కథ 'అతని శీతువు.' ఈ కథలో తాత్వికత వెంటాడుతుంది. రజ్జు భ్రాంతి చుట్టూ అల్లిన కథ 'అతని వెంట.'

ఒక రచయిత పర్యావరణ వేత్త కూడా అయిన ఫలితం 'ఉర్వి' కథ. ప్రతీకాత్మకమైన కథ ఇది. త్రికాలాలనీ, పంచ భూతాలనీ, ఋతువులనీ గుర్తు పట్టగలిగితే కథ సాఫీగా సాగిపోతుంది. 'వెన్నెల వంటి వెలుతురు గూడు' పేరులాగా పొయెటిక్ గా సాగే చిన్న స్కెచ్. ఇక పుస్తకానికి శీర్షిక, సంపుటంలో మొదటి కథ 'రామేశ్వరం కాకులు'. వ్యభిచార వృత్తిలోకి లాగబడిన ఓ అమ్మాయీ, జీవితం మీద అనురక్తి కోల్పోయిన ఓ వ్యాపారీ, ఖాకీ వెనుక లోపలెక్కడో తడి మిగిలి ఉన్న ఓ పోలీసూ ముఖ్య పాత్రలీ కథలో. చదివాకా చాలాసేపు ఆలోచనల్లోకి నెట్టేసే కథ. ఆ మాటకొస్తే, అన్ని కథలూ ఆలోచింపజేసేవే, ఆలోచించిన కొద్దీ కొత్త కోణాలని చూపించేవే. ★★★

క్రైం
సీరియల్

సీరియల్



# గర్భశోకం

ఈదర శ్రీనివాస రెడ్డి

"ఇప్పుడే మిటి నీ ప్రాబ్బమ్," నీకు పిల్లలు కావలి అంతేగా?" ఉష వేణుని నిలదీసింది

"కాపురం చెయ్యను , పిల్లల్ని కనను అని ప్రతిదానికి అడ్డం తిరిగేటప్పుడు, అసలు ప్రేమించటం ఎందుకు, పెళ్ళి చేసుకోవటం ఎందుకు. విసుక్కున్నాడు వేణు

నిజమేనా అన్నట్టు సుస్మిత వంక చూసింది ఉష

ఎదో ఒకరకంగా కన్విన్స్ చెయ్యమన్నట్టు సైగ చేసింది సుస్మిత

అర్ధమయిన దానిలా తల ఆడిస్తూ, "వేణు సినీ ఫీల్డు సంగితి నీకు తెల సుకదా? హిరోయి న్ పెళ్లైయందంటేనే, పక్కన పెట్టేస్తారు, ఇంక పిల్లల్ని కంటే అమ్మమ్మ వేషాలు వస్తాయి కాని, హీరోయి నో వేషాలు రావు ..

క్రైం
సీరియల్

# గర్భ శ్లోకం

సీరియల్

**జరిగిన కథ**

ఓ గుర్తు తెలియని మహిళ , పోలీసులు వెంబడిస్తుంటే తన బిడ్డతో సహా కృష్ణా నదిలోకి దూకుతుంది .ప్రముఖ హీరోయిన్ సుస్మిత హత్యకు గురవుతుంది .డి సి పి శ్రీనివాస రావు కేసు టేక్ అప్ చేస్తాడు .సుస్మితను పెళ్లి చేసుకోమని హీరో నవీన్ బ్లాక్మెయిల్ చేస్తుంటాడు .జూనియర్ ఆర్టిస్ట్ కాంతం తన కూతురు సుస్మితని ఇండస్ట్రీలో పెద్ద స్టార్ని చెయ్యాలని ప్రయత్నిస్తుంది.డి . సి పి మళ్ళీ ఒకసారి హత్యా జరిగిన ఇంట్లో వాళ్ళఅందిరిని ప్రశ్నిస్తాడు . ఊరి శివార్లలో ఎవరిదో శవం ఉన్నాడని తెలిసి అక్కడకు వెళతాడు డి .సి .పి.అక్కడ శవం పక్కన పోలీసులు పెట్టుకునే స్టార్ పడి ఉంటుంది. సుస్మితను పెళ్లి చేసుకోవటానికి నవీన్ ఇష్టపడకపోతే సి .ఐ. అంబుజం ఒప్పిస్తాడు. సి సి టి వి ఫుటేజిలు పరిశీలించిన డి . సి .పి ఎదో అర్థమయిన వాడిలా తన బృందంతో ముందుకు కదులుతాడు. ఎంత ప్రయత్నించినా ఒక్క సాక్ష్యం కుడా సేకరించలేక పోవటంతో సుస్మిత నటించిన సినిమాల్లో పనిచేసిన వాళ్ళను ఇంటరాగేట్చెయ్యాలని నిర్ణయించుకుంటారు. తీర వాహిని స్టూడియో కి వివేక్ వెళ్లేసరికి డైరెక్టర్ అనిల్ కుమార్ తన కారవాన్ లో చచ్చిపడి ఉంటాడు . డి.సి.పి తన బృందం తో అక్కడి కెళ్ళి దర్యాప్తు చేస్తే అనిల్ ని చంపింది కుడా ఒక ఆడదే అని తెలుస్తుంది.ఉష మీద అనుమానం తో ఆమె ఫోటో తో పోల్చి చూస్తాడు వివేక్ .సుస్మిత వేణు అవుట్ డోర్ షూటింగ్ కి వెళతారు .వాళ్ళతో పాటు రౌడి శంకర్ కుడా వాళ్ళను అనుసరిస్తాడు . **చదవండి**

. ఉష మాటలు పూర్తికాకముందే " ఆవేశంతో ఏదో మాట్లా డబోయాడు వేణు
"నన్ను పూర్తిగా చెప్పనివ్వు .. ఏమిటన్నట్టు, చిరాగ్గా చూశాడు వేణు ఉష వైపు.
అందుకతి మధ్యే మార్గంగా సరగోసి పద్ధతిత పిల్లల్నినంటే సరి, "తను చెప్పాలనుకున్నది పూర్తి చేసింది ఉష్ణ సరగోసినా?.." సుస్మిత, వేణు ఇవరూ ఆశ్చర్య పోతూ అన్నారు.
అవును సరగోసినే. ఇప్పుడు చాలామంది హీరోయిన్లు, ధనవంతుల భార్యలు బిడ్డల్ని కంటే తమ అందం ఎక్కడ చెడిపోతుందో అని, అద్దె గర్భాల ద్వారా తమ బిడ్డల్ని కంటున్నారు..." వివరంగా చెప్పింది ఉష

"అవును కదా? నేను విన్నాను, మన లేడి అమితాబ్ కూడా పిల్లల్ని అలాగే కన్నది . కాని లీగల్ ప్రాబ్లమ్స్ వస్తాయట కదా? " మరో అనుమానం లేవనెత్తింది సుస్మిత

"నీత వచ్చిన గొడవ ఇదే, లీగల్ ప్రాబ్లమ్స్ వస్తే, వాటి సంగతి నేను చూసుకుంటాను. ముందు మీ ఇద్దరికి ఇష్టమా కాదా చెప్పండి " అంటూ వేణు వంక చూసింది ఉష

అంతా బాగానే వుంది కాని అద్దె గర్భాన్ని ఇచ్చే అవిడ మనకు దొరకాలిగా?.. ఈ సారి వేణు తన

క్రైం
సీరియల్

# గర్భ శ్లోకం

సీరియల్

అనుమా నాన్ని బయట పెట్టాడు.

" డబ్బు కోసం వళ్ళ అమ్ముకుంటు న్న ఈ రోజుల్లో , అద్దె గర్భం మొయ్యటానికి ర్నుకు ముందుకు రారు వేణు. కాకపోతే కాస్త ఖర్చు ఎక్కువ అవుతుంది అంతే " నిష్కర్షగా చెప్పింది

ఉష మాటలు, సుస్మిత గుండెల్ని ఎక్కడో తాకటంతో, మౌనంగా తలవంచుకుంది.

★★★

'సార్, మీ అనుమానమే నిజమైంది " శంకర్, సి.ఇ అంబుజం ఎదురుగా నిలబడి వినయంగా చెప్పాడు

"అంటే? " అర్ధం కానట్టు సైగ చేసాడు అంబుజం, కుర్చీలో నుండి కదలకుండా

"వాళద్దరి మధ్య ఏదో వుంది, సార్"

"ఎవరిద్దరి మధ్య, ఏం వుంది...' ... " ఈ సారి గట్టిగా అరిచినట్టు అడిగాడు

"అదే సర్ , మీరే కదా సుస్మిత మేడమ్ మీద ఒక కన్నువేసి వుంచ మన్నారు' శంకరు కూడా స్వరం పెంచి జవాబిచ్చాడు.

' ఓ అదా రా, మర్చేపోయాను, చెప్పు చెప్పు...'' అంటూ శంకరం వైపు తిరిగాడు ఉత్సుకతతో

'అదే సార్, సుస్మిత మేడమేకి. ఆమె



డ్రైవర్ వెనుకు ఎదో సంబంధం ఉంది "

''సంబంధం.. అంటే'

"అదే సా ర్, ఇల్లీగల్ కనక్షన్. 'ఇల్లి కనక్షనా? దానికి పెళ్ళయింది కదరా ? అయినా వుండే వుంటుందిలే. ముసలోడిని కట్టుకున్న ఏ ఆడది మాత్రం సుఖపడింది. ఏమన్నా ఫోటీలు తీసావా?'

"ఫోటోలా?, ఫోటోలు ఎలా తీస్తాను సార? వాళ్ల బెడ్ రూమ్ లోకి నన్ను రానిస్తారా ఏమిటి? '

మరి నువ్వు చూడకుండా, ఫోటీలు తీయకుండా, ఎలా చెప్పావు వాళ్ళ మధ్య ఇల్లీగల్ కనెక్షన్ వుందని

'ఆ వేణు రాత్రంతా మేడమ్ గారి గదిలోనే " వున్నాడు సార్

"ఒకే, ఆ గదిలో ఇంకెవరు లేరా? '

"లేరా వంటి, ఉన్నారు సార్, మేడమ్ మేకప్ వుమెన్ ఉషా కూడా వుంది సార్"

'మరి ముగ్గరుంటే, వాళ ఇద్దరి మధ్య ఇల్లీగల్ కనక్షన్ ఎలా అవుతుంది. ఒక వేళ ఉష కి వేణుకి కనక్షన్ వుందేమో? పైదైన నువ్వ ఫోటో తీసుంటే బాగుండేది."

మౌనంగా తలవంచుకున్నాడు

క్రైం
సీరియల్

# గర్భ శ్లోకం

**సీరియల్**

శంకర్ తప్పుచేసినట్లు

"సరే, ఈ విషయం ఎక్కడా చెప్పుకు, నేను చూసుకుంటాను" అంటూ ఏదో అర్థమైన వాడిలా లేచి నిలబడ్డాడు
502 , బండి తియ్యి అని పెద్దగా కేక పెట్టాడు

★★★

'"అది ఎవడితో తిరుగుతుందని ఇప్పుడంటే నేనేం చేయను, నేను ముందే చెప్పాను .అది నన్ను దగ్గరకు రానివట్లేదని, మీరే వినిపించు కోలా, నేనేం చెయ్యను" వాపోయాడు నవీన్

'ఆడంగి వెధవ, మరి పెళ్లి ఎందుకు చేసుకున్నవు " బూతులు తిట్టాడు అంబుజం

"ఇదిగో అంబుజం నీ పెద్ద తేమి బాగా లేదు .ఇలా అయితే నేను అంతా పోలీసులకు చెప్పేస్తా నోరు విప్పాడు నవీన్

అంబుజం ఏదో అనబోతూ వుండ గా

"వాడితో మాట లేంటి అన్నా, మనమే ఆ డ్రైవరి ని ఏసేస్తే పోలా? " అనీల్ మధ్యలో తలదూర్చాడు

ఎయ్యాల్సింది డ్రివారిని కాదు వేడిని, వీడు ఎదో ఒక రోజు మన విషయం పోలీసులకు చెపుతాడు " అంటూ నవీన్ మీదకు వెళ్లాడు అంబుజం కొట్టటానికి

"అయ్యో అంబుజం ఎదో బుద్ది తక్కువై నోరు జారాను ,నన్ను క్షమించు , నేనెందుకు చెపుతాను పోలీసులకు "

"అన్నా వాడ్ని వదిలేయ్ జరగాల్సింది చెప్పు "అనిల్ అమ్బుజాన్ని పక్కకు తీసుకు వెళ్లాడు

" వేణు గాడ్ని లేపేద్దాం "

'ఈ చిన్నదానికి మర్డర్ ఎందుకని ఆలోచిస్తున్న , వాణ్ణి ఉద్యోగంలో నుండి పీకి పారే "అంటూ నవీన్ వంక గుడ్లురిమి చూసాడు.

"దానికి అది ఒప్పుకోవాలిగా.... పైపెచ్చు వాడు దానికి మేనేజర్ కుడా , ఇప్పుడు తీసేస్తే దాని కాల్షీట్లు ఎవరు చూస్తార్ "తన అసక్తతను బయట పెట్టుకున్నాడు నవీన్

" నువ్వు ఉన్నావుగా,నువ్వు చూడు దాని కాల్ షీట్లు "

"ఇంత బతుకు బతికి కాల్షీట్లు చూడాలా , నేను స్టార్ హీరో ని "

" ఏ స్టార్ ముసలి స్టార్ హీరోవా , ,అన్న ఒక ఐడియు, ఆ డ్రైవర్ గాడికికుడా ద్దేన్నో ఒక దాన్ని చూసి పెళ్ళి చేస్తే పోతుంది గదా? కర్ర ఇరగదు, పాము చావా దు ఓ ఉచిత సలహా ఇచ్చాడు అనీల్

"మంచి మాట చెప్పావు తమ్ముడు, మీరు ఆపని మీద వుండండి, ఆ సుష్మత సంగతి నేను చూసుకుంటా"

"ఒకే అన్నా నేను ఆపని మీదే వుంటా. డబ్బుకోసం వళ్ళమ్ముకునే ఈ రోజుల్లో. పెళ్ళి చేస్తామంటే ఎందుకురారు, మణ వెంట పడతారు

"అదంతా వద్దు మళ్ళీ బయటకు తెలిస్తే వాడు తప్పించుకోవచ్చు మీదగ్గర ఎవరో ఒకళ్ళు ,జూనియర్ ఆర్టిస్టులు వుంటారు కదా, వాళ్ళలో కాస్త మనమాట వినేవాళ్ళను చూసి ఒప్పించు. మనమనిషిలా పడి వుంటుంది. వాడి ఆట కట్టించి నట్టు అవుతుంది"
" సరే అన్నా, నువ్వు చెప్పినట్టే చేస్తాను నన్ను మాత్రం మరచిపోకు పనయ్యిన తరువాత"

" అలాగేలే తమ్ముడు ,ముందు పని కానియ్యి "


(ఇంకా ఉంది )

నాలుగో కోతి

# మంకీ ట్రాప్


డా. మణికంఠ M.D

జరుగుతున్న కథ



మంకీ ట్రాప్ ,ఇటీవల మూడు రోజుల క్రితం చదివిన ఒక చిన్న వార్త ... తల నుండి బయటికి పంపించేసినా.. పదే పదే మళ్ళీ వచ్చి మది తలుపు తడుతూనే ఉంది..భాగ్యనగరంలో ఒక బిక్షగాడు మృతి.. పోస్టుమార్టం లో తేలింది ఏమిటంటే, అతనుకు 14 రోజుల నుంచి భోజనం లేదు... అంటే ఆకలి మరణం. ఇది కూడా పెద్ద సంచలన వార్త ఏమి కాదు, కానీ ఈ వార్తలోని కొసమెరుపు ఏమిటంటే బిక్షగాడి జోలిలో కానీ సంచిలో కానీ అక్షరాల మొత్తము 1లక్ష 34 వేల రూపాయలు దొరికాయి. న్యూస్ హెడ్డింగ్ కూడా ఇదేను. "బిచ్చగాడి దగ్గర భారీ మొత్తమని". ఇక్కడ బాగా గుంజి పడేస్తున్న విషయం ఏమిటంటే అంత డబ్బు ఉంచుకున్న బిక్షగాడు ఒక పూట ఆహారం ఎందుకు తీసుకోలేకపోయాడు? అదీ తన ప్రాణం పోతున్నా.. 14 రోజుల నుంచి ఆకలితో ఉన్నాడు.. తప్ప డబ్బు ఎందుకు ఖర్చు పెట్టలేకపోయాడు? ఏమిటి ఈ మనస్తత్వం ? ఇటువంటి దౌర్భల్యం మనందరిలో కూడా ఉంటుందా? అంటే.. అవుననే చెబుతుంది





# మానసిక శాస్త్రము.

ఈ విషయం చదవగానే నాకు మొదట గుర్తు వచ్చిన విషయము "మంకీ ట్రాప్" అవును ఆఫ్రికాలోని ఒక తెగ వారు కోతులను వేటాడటానికి నికి చెట్టు తొర్రలో కానీ, పుట్టలో కానీ, ఇవి కాకపోతే ఎండు కొబ్బరికాయలో ... ఖచ్చితంగా కోతి చేయపట్టే అంత రంధ్రం చేస్తారు.

ఈ రంధ్రం ప్రత్యేకత ఏమిటంటే ఇది కోతి చేయి పట్టే అంత పెద్దది గా మరియు.. కోతి పిడికిలి బయటికి రానంత చిన్నదిగా ఉంటుంది.. ఇక ఈ రంధ్రంలో కోతి కి కావలసిన అరటికాయనో వేరుశనగ గింజలనో పోసి ఉంచుతారు. దీనికి ఆశ పడిన కోతి రంధ్రములో చేయి పెట్టి వాటిని పట్టుకుంటుంది. కానీ పిడికిలిని మాత్రం బయటికి తీయలేక పోతుంది. సరిగ్గా ఇదే సమయంలో ఆ తెగ వారు ఆ కోతిని పట్టుకుంటారు.

గమ్మత్తుగా మనుషులు తనను సమీపిస్తున్న... ప్రమాదం పొంచి ఉన్న.. కోతి మాత్రం ఆ పిడికిల్ని తెరవలేకపోతుంది. తాను పట్టుకొన్నది వదలలేక పోతుంది.చివరికి దొరికిపోతుంది. దీన్నే సింపుల్ గా మంకీ ట్రాప్ అంటాము.



నిజంగా మనకి ప్రమాదమని.. నష్టమని తెలిసినప్పటికినీ కొన్నిటిని మనం వదులుకోలేకపోతున్నామా ? అయితే ఇటువంటి మంకీ ట్రాప్ లో మనం ఉన్నట్లే.. రోజువారి కష్టపడి సంపాదించుకున్న కూలీ డబ్బులను దాచిపెట్టుకొని ఆసుపత్రికి వెళ్ళటానికి కూడా మనసు ఒప్పుకోకుండా తనువు చాలించిన చుట్టాలు నాకు చాలా మంది తెలుసు.నిజంగా డబ్బు అంతగా కట్టి పడేస్తుందా అంటే.. డబ్బు కాదుకాని మన తత్వం మనల్ని ట్రాప్ లో పడేస్తుంది.

విశదంగా ఇంకా పరిశీలిస్తే మన నష్టాన్ని మనం అంత తొందరగా వదులుకోలేము అనిపిస్తుంది..... చచ్చిన బిచ్చగాడిని చూసి నవ్వుకునే మనము .. మనకు తెలియకుండానే మనం అదే ట్రాప్ లో ఉన్నామనిపిస్తుంది. ఎప్పుడో తెగిపోయిన ఒక బంధాన్ని పట్టుకొని ఇప్పటికి ఏడుస్తున్న వాళ్ళము ఎంతమంది లేము? ఒక మాట పంతానికి ఇంకెన్నో బంధాలను దూరం చేసుకుని ఒంటరిగా మిగిలిపోయిన వాళ్లు మనలో లేరా?వ్యాపార లాభాలు అంటూనో, పేరు ప్రతిష్ఠలంటునో వృత్తికి అంకితం అయిపోయి తన కుటుంబాన్ని పిల్లల్ని నిర్లక్ష్యం చేసిన పెద్దలు నాకు బాగా తెలుసు. మేము పరాజితులమని వాళ్లే ఒప్పుకుంటున్నారు ఇప్పుడు.

**సాహితి సామ్రాట్ కవితలు**

ఈ తరం వాళ్ళు ఇటువంటి మంకీ ట్రాప్లో ఎక్కువగా చిక్కుకుంటున్నారు . అందుకే చిన్న మోతాదుల కానీ పెద్ద మోతాదులో కానీ మనం కూడా ఇటువంటి ట్రాప్ లో ఏమైనా ఉన్నామేమో చూసుకోవాలి. అది బంధం కావచ్చు డబ్బు కావచ్చు, కీర్తి కావచ్చు.. మనల్ని పట్టేసి ఉంచుతుందేమో గమనించుకోవాలి. అవసరానికి దాన్ని వదులుకోగలమో లేదో చూసుకోవాలి. అప్పుడే మనము ఈ ట్రాప్ నుంచి బయటపడగలం.

మనల్ని ఏడిపించే జ్ఞాపకాలు...
నో చెప్పలేని మోహమాటలు...
తిరిగి అడగలేని అప్పులు...
దండిచలేని ప్రేమలు...
ఊపిరి సలపనివ్వని పనులు...
వత్తిడి పెంచే కోరికలు....
ఆరోగ్యాన్ని హరించే సంపాదనలు...
పేరు వెంట చేసే పరుగులు....
అన్నీ మంకీ ట్రాప్ లే.

మాటలు మాంత్రికుడు త్రివిక్రమ్ చెప్పినట్లు " వదలటం గొప్పా పట్టుకోవడం గొప్ప? అంటే.. అవును సీతను వదిలేసి ఉంటే రావణుడు ప్రాణాలతో బతికేవాడు. కాబట్టి మనం కుడా కొన్ని కోరికలను వదిలేస్తే కోల్పోయిన ఆనందాన్ని పొడగాలము , తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుంది .

★★★

# ఆశల దుప్పటి

కన్సొలేషన్ బహుమతి పొందిన కవిత

ఆశల దుప్పటి ఇదిలించాను
ఎన్ని కోరికలో!
మూకమ్మడిగా చేరి
దుప్పటి కింద దూరి
గుస గుస లాడుతున్నాయి

మనసు ఆగక
చేసిన పని ఫలించింది
సమాజానికి చేరువలో
కవి, కవిత్వం అంటూ వాపోయాయి
లోకాన్ని ఉద్ధరించే
న్యాయాన్ని గెలవాలని
అన్యాయాన్ని తరిమెయ్యాలని
ఆశలట

దేశ సమరక్షణలోభాగంగా
రక్తం చిందించాలని
ఈ పుణ్య భరతా వనిలో
తరగని ఫలాలు పంచే తరువవ్వాలనే
ఆశగా ఉందట

ఘూజాను తరిమే
ఆయుధాన్నావ్వాలంటూ ఎన్నో ఆశలు
తీరే మార్గం కోసం ఆశల పడిగాపులు

విన్న మనసు చలించిపోయింది
కోటి ప్రశ్నల తలంపులు
సమాధానానికై వెతుకులాటను
కొనసాగించింది

యం. లక్ష్మి

సెటైర్

మారుతున్న కాలం

# చావు కుడా పెళ్ళిలాంటిదే ...

## నెట్టింటి రామాయణం



ఈ. సాయి అలేఖ్య



ఇటీవల ఢిల్లీ లో జరిగిన వాణిజ్య ప్రదర్శనలో ( ట్రేడ్ ఫెయిర్ ) ఒక స్టాల్ అందరినీ ఆకట్టు కుంది. ఇంతకీ ఆ స్టాల్ పేరు ఏమిటంటే 'సుఖాంత్ ఫ్యునరల్ మేనేజ్ మెంట్ ప్రైవేట్ ప్రైవేట్ లిమిటడ్'. ఇప్పటికే మీకు ఈ సంస్థ చేసే వ్యాపారం అర్థమయ్యే వుంటుంది, అది అందంగా అంత్యక్రియలు జరపటమే. చావును కుడా పెద్ద వ్యాపార వస్తువుగా మార్చిన ఆ కంపెనీ ప్రతినిధుల తెలివి తేటలను అభినందలు తెలియ చేయాలో, చావు కూడా ఖరీదైన వ్యాపారంగా మారిపోయి నందుకు బాధ పడాలో అర్థం కావట్లేదు. అందుకే నేమో ఒక మహాకవి 'చావుకూడా పెళ్లి లాంటిదే బ్రదర్' అంటు రాశాడు. ఆరోజు ఈ వాక్యానికి అర్థం సరిగా తెలియ రాలేదు కాని, ఈ రోజు పూర్తిగా అర్థమయ్యింది. ఇప్పటికే పెళ్లి ని వ్యాపార వస్తువుగా మార్చి కోట్ల మీద వ్యాపారం చేస్తున్నారు .ఇప్పుడు చావు వంతు వచ్చింది . కాంట్రాక్టు పద్ధతి మీద రెడీమెడ్ పిండాలు తయారి దగ్గర నుండి , శవాలను మోయటం దగ్గరనుంచి, పూజారి, పూజాసామాగి ), చివరకు ఏడ్చే వాళ్ళను సైతం ఏర్పాటు చేసి అంత్యక్రియలు నిర్వహిస్తు న్నాయి ఈ సంస్థలు.

సెటైర్

# నెట్టింటి రామాయణం
## చావు కుడా పెళ్ళిలాంటిదే ...

మారుతున్న కాలం

మారుతున్న సమాజంలో ఎక్కడో పిల్లలు, మరెక్కడో తల్లి దండ్రులు డబ్బు సంపాదన కోసం విదేశాల్లో పిల్లలు, వృద్ధులైన తల్లిదండు) లు ఇక్కడ .తల్లితండ్రులు కాలం చేస్తే వచ్చి కర్మ కాండలు నిర్వహించాలనే కనీసం సంస్కారం కుడా కొరవడటంతో, ఇటు వంటి సంస్థలకు చేతినిండా పని, జేబు నిండా డబ్బులు దొరుకుతున్నాయి.

35000 రూపాయలోతో సభ్యత్వం తీసుకుంటే ,కుటుంబ సభ్యుల ప్రమేయం లేకుండా ఈ సంస్థలే ఆంత్య క్రియలు .నిర్వహిస్తాయి ప్రస్తుతం ఈ సంస్థ వ్యాపారం 5 లక్షలు పైమాట, వచ్చే ఏడాదికి ఈ మొత్తం 2000 కోట్ల వ్యాపారం దాటుతుందని చెపు తోందంటే ,ఎంత మంది తల్లిదండ్రుల శవాలు అనాధ ప్రేతాలుగా మారి పోతున్నాయో అర్ధం చేసుకోవచ్చు. ఈ స్టాల్ వద్ద పెద్ద ఎత్తున పేర్లు నమోదు చేసుకునేవారి సంఖ్య చూస్తె నోట మాట రాదు . మనుషుల్లో మానవత్వం చచ్చిపోయింది అనటానికి ఇంతకంటే ఉదాహరణ ఏం కావాలి.

ఒకప్పుడు ఎవరన్నా చచ్చిపోతే, ఊరు ఊరంతా కలిసి వచ్చేది , చి వరి చూపు చూడటానికి. పాడె కట్టటం దగ్గర నుండి, శవానికి స్నానం చేయించటం వరకు అందరు దగ్గర ఉండి నిర్వ హించే వాళ్ళు. శవాన్ని మోయాటానికి పోటీపడే వాళ్ళు, శవం వెనుక స్మశానం వరకు ఊరు ఊరంతా తరలి వెళ్ళేది.

ఉపాధి కోసం నగరాలకు




వలస పోయిన కుటుంబాలు, అక్కడ అనామకుల్లా బతకటం వల్ల, ఎవరన్నా మరణిస్తే దగ్గర బంధువులు మాత్రమే అంత్యక్రియలకు క్రియలకు హాజరయ్యే వాళ్ళు . రాను, రాను దూరా భారాలు పెరగటంతో బంధువులు మొహం చాటెయ్యటం నేర్చుకున్నారు. . పాడే మొయటానికి నలుగురు మనుషుల్ని కూడా వెతుక్కోవలసి వస్తోంది . ఆ అవసరం తీర్చటానిన్నట్లు మహాప్రస్థానం (స్మశానం) వాహనాలను ప్రభుత్వాలే ఉచితంగా ఏర్పాటు చేస్తున్నాయి. కొంతమంది దాతలు కూడా ఈ వాహనాలను ఉచితంగా ఏర్పాటు చేసి పుణ్యం పోగేసుకుంటున్నారు.

ఈ మధ్య స్మశానాలను కొన్ని ధార్మిక సంస్థలు దత్తత తీసుకుని వాటిని కార్పొరేటు స్థాయిలో తీర్చి దిద్ది అన్నీ శేవలు అందిస్తున్నారు. ముందుగా వారికి ఫోన్ చేసి చెపితే మహాప్రస్థాన వాహనం దగ్గరనుండి, పాడే, చితికి అవసరమైన కట్టెలు వంటి వన్నీ సమకూరుస్తున్నాయి.

ఇప్పుడు ఇంకొక అడుగు ముందుకేసి' సుఖాంతి' వంటి సం స్థలు పాడే, పూజారి, పూజా సామాగ్రి ఏడ్చే వాళ్లను, కొరివి పెట్టే వాళ్ళను,పాడె మోసే వాళ్ళను, సమకూరుస్తోంది. విదేశాలలో వున్న వాళ్లకు అంత్యక్రియల తతంగం మొత్తాన్ని ఆన్ లైన్లో చిత్రకరించి చూపించటం కూడా జరుగుతోంది.

లాస్, రైట్స్, లాస్ట్ జర్నీ, అంత్యేష్ఠి, స్వర్గపురి, అంతిమయాత్ర




# నెట్టింటి రామాయణం

## చావు కుడా పెళ్ళిలాంటిదే ...

మారుతున్న కాలం

వంటి మరికొన్ని సంస్థలు కూడా ఈ  అంత్యక్రియల చావు వ్యాపారం కోసం అనేక రకాల ప్యాకేజీలు రూపొందించి రెండు చేతులా సంపాదిస్తున్నాయి. ఢిల్లీకి చెందిన లాస్ట్ జర్నీ అనే సంస్థ ముక్తి, మోక్ష, నిర్వానా అవే మూడు ప్యాకేజీలు అందిస్తోంది. వీటిల్ విశేషమేమిటంటే. అంద్య క్రియలు ఘనంగా నిర్వహించటమే కాకుండా , అంతిమ యాత్ర వీడియో , ఫోటోలు  ఒక ప్యాకేజిలో అందిస్తే మరో ప్యాకేజిలో  వచిత భస్మాన్ని కుడా  కూడా వాళ్ళ పుణ్య నదుల్లో కలిపేస్తారు కలిపేస్తారు. అంత్య క్రియల అనంతరం సంతాపసభ పెద్ద దినానికి భోజనాలు, భజనలు, ప్రవచనాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు.

ఈ వ్యాపారంలోకి స్టార్టప్ ల పేరుతో ఇఇఎమ్ విద్యార్థులు కూడా ప్రవేశిస్తున్నారు. ఒకరి చావు మరొకరికి లాభం చేకూరుస్తోంది. “ముందు ముందు పుట్టుక కూడా వారంగావ్యాపారంగా మారుతుందేమో?  ఇప్పటికే సరగోసి పద్దతిలో తాము మొయాల్సిన గర్భాన్ని వేరొక తల్లి గర్భం  ద్వారా మోయిస్తూ బిడ్డల్ని కంటున్నారు. నవమాసాలు మోసి బిడ్డల్ని కంటేే వాళ్ల మీద ప్రేమ వుంతుంది . కట్టుకున్న ఇంటి మీద ప్రేమాభిమానాలు వుంటాయి కాని, అద్దే ఇంటి మీద వుండదు కదా? బిడలల మీద ప్రేమ లేనపుడు, వాళ్ళనుఏ హాస్టల్ లోనో ఉంచి చదివిస్తారు . ప్రేమ రాహిత్యంతో కొంత మంచది పిల్లలు ఆత్మ హత్యా చేసుకుంటే , మరి కొంత మంది విదేశాలకు ఎగిరి పోతున్నారు. చివరకు తల్లి దండ్రలు అనాధల్లా మిగిలి పోతున్నారు. అద్దె గర్భంలో పెరిగారు కాబట్టి,అద్దె  మనుషులతో అంత్యక్రియలు ఘనంగా జరిగేట్టు చూస్తున్నారు నేటి తరం పిల్లలు. ఇందులో వాళ్ళ తప్పు  ఎంత మాత్రం లేదు , చెల్లుకు చెల్లు, చేసుకున్న వాళ్లకు చేసుకున్నంత .

టెక్నాలజీ అభివృద్ధి చెందటంతో సకల సమపాయాలు మన కాళ్ళ దగ్గరకి వస్తున్నాయి అని సంతోషిస్తున్నాము కాని, రోజు రోజుకి మనుషుల్లో మమకారాలు అవిరైపోతున్నాయని గ్రహించ లేక పోతున్నము. కన్నవాళ్ళను కాటికి చేర్చటం మనుషులుగా కనీస బాధ్యత. అది కూడా మరచి పోతున్నము అంటే మన సమాజం ఎటు పోతందో అర్థం కావట్లేదు. ఇప్పటికే కరోనా వచ్చి మనుషుల నిజస్వరూపాలను బయట పెట్టింది. కరోనా సమయంలో శవ దహానాలకు కూడా లక్షలు ఖర్చుపెట్టాల్సి వచ్చింది. డబ్బు లేని పేదల శవాలను గుట్టలుగా పోసి తగుల బెట్టిన ఉదంతాలు కూడా చూశాము.

ముందు ముందు,mమనుషులకు ఏడ్చే ఓపికలేక ఎడవటానికి, పాడె  మొయ్యటానికి రోబోట్లను వదాతారేమో ?అవి అయితే చెప్పినట్లు చేస్తాయి ,ఖర్చు కూడా తక్కువే  మరి .


ఉంటా మరి

### సుమతి సాహితీ స్రవంతి

కవులకు ,సాహిత్య ప్రియులకు  ఇక నెలల పండగే . 2024 జనవరి  నెల 13 న ,14 న ,15న సాయంత్రం 5 గంటల నుండి జూమ్ లో సాహిత్య గోస్టులు జరప తలపెట్టింది సుమతి. కవులు తమ కవితలను , కథలను , సాహితీ విమర్శలను , ఇతర సాహిత్య ప్రక్రియలను  సుమతి సాహితీ స్రవంతిలో ఆన్లైన్ లో శ్రోతలకు వినిపించవచ్చు .ఒక రకంగా సుమతిరేడియో అన్నమాట .తదనంతరం . సాహితీ స్రవంతిని రికార్డు చేసి సమతి ఛానల్ లో(యు ట్యూబ్ ) ప్రసారం చెయ్యబడును .సుమతిచందా దారులకు ముందుగా అవకాశం ఇవ్వబడును .

కార్టూన్
కార్నర్

# నవ్వండి ప్లీజ్ !





**నవ్వటం ఒక యోగం ,**

**నవ్వలేక పోవటం ఒక రోగం ,**


**ఆ తరువాత మీ ఇష్టం**

## గోపాలకృష్ణ కార్టూన్లు











# అయోధ్య


ఒక మనిషికి గుణగుణాలు ఎంత ముఖ్యమైనవో తెలియజెప్పే విష్ణుమూర్తి అవతారాల్లో ఒకటైన శ్రీరాముని అవతారం గురించి తెలియని వారుండరు. రామాయణాన్ని ఒక మహా కావ్యంగా, సీతారాములను ఆదర్శప్రాయంగా ప్రజలు భావిస్తారు. అందుకే రాముడు జన్మించిన అయోధ్య నగరానికి, హిందూ ప్రజలకు మధ్య విడదీయరాని అనుబంధం ఏర్పడింది. కేవలం హిందువులకే కాదు.. ముస్లిం, బౌద్ధ, జైన మతాల ప్రజలు కూడా ఈ ప్రదేశాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు. దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షిస్తున్న ఈ రామ జన్మభూమి విశేషాలు ఏమిటి? ప్రజలతో ఈ ప్రదేశానికి ఉన్న అనుబంధం ఏమిటి? పర్యాటకంగా దీనికి ఉన్న ప్రాముఖ్యత ఏమిటి? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

# యాత్ర

హిందువుల ఏళ్ల నాటి కల అతి త్వరలో సాకారం నెరవేరబోతోంది. ఎన్నో ఉద్రిక్తతలు, ఘర్షణల మధ్య అయోధ్యలో శ్రీరాముని మందిరం నిర్మాణ కల నెరవేరనుంది. ఈ ఏడాది జనవరి 22వ తేదీన సోమవారం నాడు శ్రీరాముని దేవాలయంలో ప్రాణ ప్రతిష్ట జరగనుంది. అనంతరం శ్రీరాముని విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. ఈ అద్భుతమైన ఘట్టాన్ని తిలకించేందుకు దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది రామ భక్తులు అయోధ్య వెళ్లేందుకు సిద్ధమౌతున్నారు.

భారతదేశంలోని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అయోధ్య, హిందువుల ఆరాధ్యదైవం రాముడి జన్మస్థలం మరియు మతపరమైన చారిత్రక ప్రాధాన్యతతో నిండి ఉంది. చారిత్రాత్మకంగా సాకేత అని పిలువబడే అయోధ్య రామాయణం ,మహాభారతంతో సహా వివిధ పురాతన గ్రంథాలలో ప్రస్తావించబడింది. అయోధ్య అంటే జయించశక్యం కానిది అని అర్థం. శ్రీరాముని పూర్వీకుడైన ఆయుథ్ మహారాజు పేరిట ఈ నగరానికి అయోధ్య అనే పేరు స్థిరపడినట్లు చెబుతారు. మరికొన్ని ఆధారాల ప్రకారం హిందువులకు ధర్మశాస్త్రం అందించిన సూర్యవంశ ఆద్యుడు మనువుచే తొమ్మిది వేల సంవత్సరాలకు పూర్వం ఈ నగరం స్థాపించబడినట్లు కథనం. అతడి కుమారుడు ఇక్ష్వాకు అయోధ్య రాజధానిగా కోసల రాజ్యాన్ని పాలించినట్లు పురాణ కథనాలు వివరిస్తున్నాయి.

అలాగే ఈ వంశానికి చెందిన పృథువు అనే రాజు వలన ఈ భూమికి పృధ్వి అనే పేరు వచ్చిందని చెబుతారు. సత్యవాక్పరిపాలనకు ప్రసిద్ధి చెందిన హరిశ్చంద్రుడు సూర్యవంశపు 31వ రాజు. ఆయన తన సత్య వాక్కుతో సూర్య వంశ చక్రవర్తుల ప్రతిష్టను ఇనుమడింపజేశాడు. గంగను భువికి దించిన భగీరథుడు, అయోధ్య రాజ్య విస్తరణ చేసిన రఘుమహారాజుల కీర్తి కూడా ఇందులో ప్రత్యేకంగా చెప్పుకోదగ్గవి. రఘుమహారాజు పాలనలో సూర్యవంశాన్ని రఘువంశం అని కూడా పిలిచేవారు. సూర్యవంశపు 63వ రాజు దశరథుని రాజ్యసభగా అయోధ్య పట్టణం ఉండేది. ఆ దశరథుడి పూజల ఫలితంగా కలిగిన సంతానమే శ్రీరాముడు. శ్రీ రాముడు కూడా అయోధ్య రాజధానిగా కొంత కాలం రాజ్య పరిపాలన చేశాడు. అధర్వణ వేదం ప్రకారం దేవతలచే నిర్మించబడిన ఈ నగరాన్ని భువిపై ఉన్న స్వర్గపురి అని కూడా పిలుస్తారు. వాల్మీకి రామాయణం, తులసీదాస్ రామచరితమానస్ వంటి అనేక పురాణ గ్రంథాల్లో అయోధ్య గొప్పదనం విపులీకరించబడింది. కేవలం శ్రీరాముడు మాత్రమే కాదు బాహుబలి, సుందరి, పాదలిప్తసూరీశ్వరి, హరిచంద్ర,



అచలభరత వంటి ఎందరో కారణజన్ములు ఈ నేలపై జన్మించిన వారే.

హిందువులకే కాకుండా జైన మతస్థులకు కూడా అయోధ్య ఓ ముఖ్య నగరం. 2000 సంవత్సరాలకు ముందే ప్రముఖ జైన మతతీర్థంకులైన వృషభ, గాంధారాలకు అయోధ్య జన్మస్థలంగా ఉంది. మౌర్య చక్రవర్తుల కాలంలో ఇక్కడ అనేక బౌద్ధాలయాలు, స్మారక చిహ్నాలు నిర్మించినట్లు చెబుతారు. క్రీస్తు పూర్వం 5వ శతాబ్దం నుంచి క్రీస్తు శకం 5వ శతాబ్దం వరకూ అయోధ్య బౌద్ధ మత కేంద్రంగా విలసిల్లినట్లు చరిత్రకారుల అంచనా. అయోధ్య నగరాన్ని బుద్ధుడు పలు మార్లు సందర్శించినట్లు కూడా కథనం. అదే విధంగా మొఘల్ వంశానికి ఆద్యుడైన బాబర్ అయోధ్యలో బాబ్రీ మసీదును నిర్మించాడు. దీంతో హిందూ, బౌద్ధ, జైన, ముస్లిం మతాల పవిత్ర ప్రదేశంగా అయోధ్యకు ప్రత్యేక పర్యాటక

# అయోధ్య





పురాణాలు ,చరిత్రతో నిండిన అయోధ్య మతపరమైన మరియు సాంస్కృతిక ప్రాముఖ్యతకు కేంద్ర బిందువుగా ఉంది, యాత్రికులు, చరిత్రకారులు మరియు పర్యాటకులను ఆకర్షిస్తుంది. అయోధ్య యొక్క బహుముఖ కోణాలను – దాని చారిత్రక మూలాల నుండి ఆలయ వైభవం వరకు మరియు దాని గొప్పతనానికి దోహదపడే కొన్ని అంతగా తెలియని వాస్తవాలను వెలికితీద్దాం: హిందూ గ్రంధాల ప్రకారం, అయోధ్య పురాతన కోసల రాజ్యానికి రాజధాని మరియు విష్ణువు యొక్క ఏడవ అవతారమైన శ్రీరాముని జన్మస్థలం. ఈ నగరాన్ని రాముని తండ్రి, ప్రసిద్ధ రాజు దశరథుడు పరిపాలించాడు మరియు



తరచుగా సంపన్నమైన మరియు సామరస్యపూర్వకమైన రాజ్యంగా వర్ణించబడింది. తాబ్దాల తరువాత, మౌర్య మరియు గుప్త రాజవంశాల పాలనలో అయోధ్య బౌద్ధమతానికి అభివృద్ధి చెందుతున్న కేంద్రంగా మారింది. ఈ నగరం అనేక బౌద్ధ విహారాలు మరియు స్తూపాల నిర్మాణాన్ని చూసింది, దాని సాంస్కృతిక సమీకరణ మరియు విభిన్న చరిత్రను ధృవీకరిస్తుంది. అయితే, మధ్యయుగ కాలంలోనే 16వ శతాబ్దంలో బాబ్రీ మసీదు నిర్మాణంతో అయోధ్య మతపరమైన కేంద్రంగా ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ మసీదు మతపరమైన సమకాలీకరణకు చిహ్నంగా మారింది, ఈ ప్రాంతంలో హిందూ మరియు ఇస్లామిక్ సాంస్కృతిక ప్రభావాల యొక్క సంక్లిష్టమైన పరస్పర సంబంధానికి నిదర్శనంగా నిలిచింది.


2019లో భారత సర్వోన్నత న్యాయస్థానం చారిత్రాత్మకమైన తీర్పు వెలువరించే వరకు బాబ్రీ మసీదు, అయోధ్య గురించి అంతగా తెలియని వాస్తవాలు ఒకసారి చూద్దాం

## వివాదం :

దశాబ్దాల అయోధ్య భూవివాదంపై కోర్టు కేసులు 1528 నుంచి మొదలుకొని 2019 వరకు (Ayodhya Verdict@1528-2019) ఎన్నో పరిణామాలు, మరెన్నో

యాత్ర

# అయోధ్య



భావోద్వేగాల మధ్య ఈ అంశం నలుగుతూ వస్తోంది. ముఖ్యంగా దేశ యవనికపై రాజకీయాలకు కీలక అంశంగా మారింది. ఈ నేపథ్యంలో ఆది నుంచి ఈ కేసు ఎటువంటి తీర్పులతో ముందుకు సాగిందనే దాన్ని ఓ సారి పరిశీలిద్దాం.

హిందువుల పవిత్ర గ్రంథం రామాయణం ప్రకారం సరయు నది తీరంలోని అయోధ్యలో రాముడు జన్మించాడు. అక్కడ రాముని ఆలయం ఉండేదని 1528లో ఆ ఆలయాన్ని మొదటి మొఘల్ చక్రవర్తి బాబర్ సైన్యాధిపతుల్లో ఒకరైన మీర్ బాకీ నేలమట్టం చేసి అక్కడ బాబ్రీ మసీదు నిర్మించాడంటారు. ఈ మసీదునే 1992 డిసెంబర్ 6న కరసేవకులు ధ్వంసం చేశారు.

బాబ్రీ మసీదు నిర్మాణం తరువాత మసీదు లోపల ముస్లింలు, బయట హిందువులు ప్రార్థనలు చేసుకునేవారంటూ ఈస్టిండియా కంపెనీ సర్వేయర్ ఫ్రాన్సిస్ బుచానన్ తన పుస్తకాల్లో రాశాడు. ఈయన 1813-14లో ఈ ప్రాంతంలో సర్వే చేసినట్లుగా చరిత్ర చెబుతోంది.

తొలిసారిగా ఇక్కడ 1853లో ఇరువర్గాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయని చెబుతారు. ఈ వివాదంపై దృష్టి పెట్టిన అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం 1859లో ఆ స్థలాన్ని రెండు భాగాలు చేసి, కంచె వేసింది. లోపలి స్థలం మసీదు కోసం, బయటి స్థలం హిందువుల కోసం ఉద్దేశిస్తూ విభజించింది. ఆ తర్వాత 1885లో స్థల వివాదం తొలిసారి కోర్టుకు వెళ్లింది. ఆలయాన్ని కూల్చి బాబ్రీ మసీదు నిర్మించిన స్థలంలో రాముడి ఆలయం కోసం ప్రత్యేకంగా భూమి కేటాయించాలని ఫైజాబాద్ న్యాయస్థానంలో మహంత్ రఘుబీర్ దాస్ కేసు వేశారు. అయితే ఈ వివాదానికి మాత్రం పరిష్కారం దొరకలేదు.

ఈ నేపథ్యంలో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1949లో మసీదులో రాముడు, సీతాదేవిల విగ్రహాలు మసీదు మధ్య భాగంలో గుర్తు తెలియని వ్యక్తులు ప్రతిష్టించారు. దీంతో ఈ వివాదం మరింత ముదిరింది. అల్లర్లు చెలరేగాయి. ఇరువర్గాలు సివిల్ సూట్‌ను ఫైల్ చేశాయి. దీంతో ప్రభుత్వం అక్కడ గేటుకు తాళాలు వేసి దానిని వివాదాస్పద స్థలంగా ప్రకటించింది. ఆ తరువాత 37 ఏళ్లకు బాబ్రీ మసీదు తలుపులు మళ్లీ తెరుచుకున్నాయి. 1986లో హిందుత్వ వాదులకు అనుకూలంగా ఫైజాబాద్ కోర్టు ఆదేశాలిచ్చింది. అప్పటి రాజీవ్ గాంధీ ప్రభుత్వ అనుమతితో విశ్వహిందూ పరిషత్ రామ మందిరానికి పునాదిరాయి వేసింది.

1990 – 91లో బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ రామ మందిర నిర్మాణం కోసం రథయాత్ర చేపట్టారు. మసీదు ప్రాంతంలోకి దూసుకెళ్లడానికి ఓసారి కరసేవరకులు ప్రయత్నించగా పోలీసులు జరిపిన కాల్పుల్లో చాలా మంది మృతి చెందారు. బాబ్రీ మసీదును 1992 డిసెంబర్ 6న కరసేవకులు కూలగొట్టడంతో ఈ వివాదం విస్ఫోటనంగా మారింది.

ఆ ఘటన నేపథ్యంలో జరిగిన మత అల్లర్లలో దేశవ్యాప్తంగా దాదాపు 2 వేల మంది చనిపోయారు. ఈ పరిణామాల అనంతరం అయోధ్యలోని భూ యాజమాన్యానికి సంబంధించి అలహాబాద్ హైకోర్టులో కేసు నమోదైంది. దీనిపై సుదీర్ఘ విచారణ చేపట్టిన అలహాబాద్






హైకోర్ట్ సంచలన వ్యాఖ్యలు చేసింది. ఈ చిన్న భూభాగం మీద అడుగుపెట్టటానికి దేవతలు కూడా భయపడతారు. దీని నిండా లెక్కలేనన్ని మందుపాతరలున్నాయి. దానిని తామే శుభ్రం చేయాల్సి ఉందని అలహాబాద్ హైకోర్టు వ్యాఖ్యానించింది.

అయోధ్య భూమిని మూడు భాగాలుగా విభజించాలని, అందులో ఒక భాగం హిందూ మహా సభ ప్రాతినిధ్యం వహిస్తున్న రామ్ లల్లాకు, రెండో భాగం సున్నీ వక్ఫ్ బోర్డుకు, మూడో భాగం నిర్మోహి అఖాడాకు వెళుతుందని 2010 సెప్టెంబర్ 30న తీర్పు చెప్పింది. అందులో 3 ప్రశ్నలకు సమాధానం ఇచ్చింది.

వివాదాస్పద భూభాగం రాముడి జన్మస్థలమని చెప్పింది. అక్కడ ఉన్న దేవాలయాన్ని కూల్చివేసిన తర్వాత మసీదును నిర్మించారని పేర్కొంది. ఆ మసీదును ఇస్లాం సూత్రాలకు అనుగుణంగా నిర్మించలేదని కోర్టు తన తీర్పులో వ్యాఖ్యానించింది. దీంతో మళ్లీ రెండువర్గాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. సుప్రీంకోర్టులో అప్పీలు చేయటంతో అత్యున్నత ధర్మాసనం అలహాబాద్ హైకోర్టు తీర్పును సస్పెండ్ చేసింది. కేసును మళ్లీ వినేందుకు సిద్ధమైంది.

సుప్రీం న్యాయమూర్తులు ఆగస్టు 6వ తేదీ నుంచీ 40 రోజుల పాటు కేసును విచారించారు. మసీదు నిర్మించిన స్థలం రాముడి జన్మస్థలమని, 16వ శతాబ్దంలో ఓ ముస్లిం ఆక్రమణదారు అక్కడ ఉన్న ఒక హిందూ ఆలయాన్ని ధ్వంసం చేసి ఆ మసీదును నిర్మించారని హిందువులు తరపున న్యాయవాదులు వాదించారు. ఆ మసీదులో 1949 వరకూ తాము ప్రార్థనలు చేశామని, అయితే ఆ ఏడాది కొంత మంది రాత్రి వేళ చీకట్లో రాముడి విగ్రహాలను తెచ్చి మసీదులో పెట్టారని ముస్లిం తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాతే ఆ విగ్రహాలను పూజించటం మొదలైందని వాదించారు. దశాబ్దాలుగా నలుగుతున్న అయోధ్య భూవివాదం కేసు (Ayodhya Case Verdict) పై సుప్రీంకోర్టు కీలక తీర్పును ఇచ్చింది. అయోధ్యలోని రామజన్మభూమి-బాబ్రీ మసీదు(Ram Janmbhoomi - Babri Masjid) స్థల వివాదం కేసులో సుప్రీం కోర్టు చారిత్రాత్మకమైన తీర్పును ఇచ్చింది. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ రంజన్ గొగొయ్ తీర్పును చదివి వినిపించారు. ఇందులో భాగంగా అయోధ్యలోని వివాదాస్పద స్థలాన్ని పంచుకోవాలంటూ గతంలో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు తప్పుబట్టింది. వివాదాస్పద స్థలాన్ని పంచే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది.

సుప్రీం తీర్పుతో అయోధ్యలో రామ మందిర (Ayodhya Ram mandir)నిర్మాణానికి మార్గం సుగమమైంది. అయోధ్య (Ayodhya)లోనే మసీదు నిర్మాణానికి ముస్లింలకు ప్రత్యామ్నాయంగా ఐదు ఎకరాల స్థలం కేటాయించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది

## ఆలయ నిర్మాణం

అయోధ్యలో నిర్మితమవుతున్న రామాలయం అద్భుతమైన వాస్తు, శిల్పకళా నైపుణ్యంతో నిర్మితమవుతోంది. అయోధ్యలో రామాలయ నిర్మాణానికిసరిగ్గా ముప్పై ఏళ్ల క్రితమే డిజైన్(Sompura's design) రూపొందించారు. గుజరాత్ వాసి చంద్రకాంత్ సోంపురా 1989లో నాటి విశ్వహిందూ పరిషత్ చీఫ్ అశోక్ సింఘాల్ వినతి మేరకు రామాలయ నిర్మాణానికి డిజైన్ గీశారు. 1990లో అలహాబాద్‌లో

యాత్ర

# అయోధ్య

దర్శనీయం

కుంభ మేళా సమయంలో సమావేశమైన సాధువులు ఈ ఆకృతికి అంగీకరించారు. ఆలయ వాస్తుశిల్పి శ్రీ (చంద్రకాంత్) సోంపురా గుజరాత్ లోని సోంపురా కుటుంబం దేవాలయాలను మాత్రమే నిర్మిస్తుంది. ఈ ఒప్పందం 1992లో సంతకం చేయబడింది. ఆర్కిటెక్ట్ కు 1992లో ఈ ఉద్యోగం ఇచ్చారు. అతను అన్ని దేవాలయాల వివరాలను సేకరించిన తర్వాత.. ఈ అయోధ్య రామ ఆలయాన్ని 'నగర' నిర్మాణ శైలిలో నిర్మించాలని నిర్ణయించుకున్నాడు. దానికి అనుగుణంగా వివరాలు అందించారు. సోంపురా కుటుంబంతో సంబంధం కలిగిన దేవాలయాలు భారత దేశంలోనే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాల్లో వందల సంఖ్యలో ఉన్నాయి . వాస్తవానికి చంద్రకాంత్ తన తండ్రి ప్రభాకర్ సోంపురాతో కలిసి గుజరాత్ లోని సోమనాథ్ ఆలయంలో పనిచేశాడు. చంద్రకాంత్ ప్రతిపాదించిన 'నగర' శైలిలో.. ఆలయ గర్భగుడి అష్టభుజి ఆకారంలో ఉండగా.. ఆలయ చుట్టుకొలత వృత్తాకారంగా ఉంటుంది.

## రాముడి విగ్రహం

నేపాల్ లోని కాళీ నది నుంచి శాలిగ్రామ రాళ్లను తొలగించేందుకు ముందుగా నియమ నిబంధనల ప్రకారం, పూజలు నిర్వహించారు. కాళేశ్వర్ మహాదేవ్ ఆలయంలో కూడా శిలాభిషేకం చేశారు. ఆ తర్వాతే దేవుళ్లకు క్షమాపణ చెబుతూ ఈ పవిత్ర శాలిగ్రామ శిలలను భారతదేశంలోని అయోధ్యకు



తరలించారు. శ్రీరామ నవమి రోజున సూర్య కిరణాలు నేరుగా స్వామి వారి నుదుటిపై పడేలా విగ్రహం ఎత్తును ఉంచనున్నారు. అధికారిక సమాచారం ప్రకారం, ఈ పవిత్ర రాళ్లలో ఒకదాని బరువు 26 టన్నులు. మరొక రాయి బరువు 14 టన్నులు. ఈ పవిత్రమైన రాళ్లతో శ్రీరాముని విగ్రహంతో పాటు తన ముగ్గురు సోదరులు లక్ష్మణుడు, భరతుడు, శత్రఘ్నుల విగ్రహాలు కూడా చెక్కబడతాయి.

శాస్త్రాల ప్రకారం, ఈ శాలిగ్రామంలో శ్రీ మహా విష్ణువు కొలువై ఉంటాడని నమ్ముతారు. శాలిగ్రామ రాళ్లు గండకీ నదిలో మాత్రమే లభ్యమవుతాయి. శాలిగ్రామ రాయిని పూజించడం వల్ల ఇంట్లో ఆనందం, శాంతి, ఐశ్వర్యం, ప్రేమ చెక్కు చెదరకుండా ఉంటాయని చాలా మంది నమ్ముతారు. అంతేకాదు లక్ష్మీదేవి అనుగ్రహం కూడా లభిస్తుందని చాలా మంది విశ్వాసం.హిమాలయాల నుంచి ప్రవహించే నది భారీ శిలలను చీల్చుకుంటూ ప్రవహిస్తుంది. 33 రకాల శిలాజాలతో ఈ శాలిగ్రామ శిలలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. 2024 సంవత్సరం కంటే ముందే ఈ శాలిగ్రామ శిలలతో అయోధ్య రాముని విగ్రహం తయారు కానుంది. రాముని విగ్రహంతో పాటు సీతాదేవి విగ్రహాన్ని కూడా తయారు చేయనున్నారు. ఈ రెండు విగ్రహాల తయారీ అనంతరం గర్భగుడిలో ప్రతిష్ఠించనున్నారు.

రామ మందిరం ట్రస్ట్ సభ్యులు తెలిపిన సమాచారం మేరకు.. శ్రీరాముని బాల్య స్వభావాన్ని ప్రతిబింబించే విగ్రహం ప్రతిష్ఠాపనకు ఎంపిక చేయబడుతుంది. ఈ విగ్రహం చూడటానికిఅ అందంగా, ఆకర్షణీయంగా ఉండి,

# అయోధ్య



భక్తులను ఆకర్షించేలా ఉంటుంది. సృజనాత్మక రూపకల్పన, ఆలోచనా తీరు, రాయి నాణ్యత, విగ్రహ వయసు అన్నింటినీ పరిగణనలోకి తీసుకోవడంతో పాటు శిల్పుల కీర్తిని కూడా పరిగణనలోకి తీసుకుని విగ్రహాన్ని ఎంపిక చేయనున్నారు.

అయోధ్యలోని రామ మందిరంలో ప్రతిష్టించే శ్రీరాముని విగ్రహానికి పైన పేర్కొన్న లక్షణాలన్నీ ఉండాలి. ముగ్గురు ప్రముఖ శిల్పులు చెక్కిన విగ్రహాలలో ఒక విగ్రహాన్ని రామ మందిరంలోని గర్భ గుడిలో ఏర్పాటు చేసి, మిగిలిన రెండు శిల్పాలను ఆలయంలో ప్రతిష్టించనున్నారు.

రామమందిరంలో ప్రతిష్టించడానికి మూడు విగ్రహాలను.. ముగ్గురు శిల్పులు చెక్కగా. మైసూరుకు చెందిన అరుణ్‌తో పాటు బెంగళూరుకు చెందిన జివిల్ భట్, రాజస్థాన్‌కు చెందిన సత్యనారాయణ పాండే కూడా ఈ రామ్ లల్లా విగ్రహాన్ని చెక్కారు. విగ్రహం పొడవు 51 అంగుళాలు, విగ్రహం మొత్తం ఘరా 8 అడుగుల ఎత్తు .. మూడు అడుగుల వెడల్పు ఉంటుంది. ఈ విగ్రహాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించనున్నారు.

. కర్ణటక మైసూరుకు చెందిన శిల్పి అరుణ్ యోగిరాజ్ చెక్కిన రామలల్లా విగ్రహాన్ని గర్భ గుడిలో ప్రతిష్టించడానికి ఎంపిక చేశారు.

## ఎవరి అరుణ్ యోగి రాజ్



అరుణ్ యోగిరాజ్ మైసూరుకి చెందిన అపర మేధావి. రాతి విగ్రహ శిల్పకళలో అరుణ్ కు 200 సంవత్సరాల తరతరాల వారసత్వం ఉంది. అరుణ్ తండ్రి, తాత, ముత్తాత.. ఇలా దాదాపు ఐదు తరాల నుండి రాళ్ళను శిల్పాలుగా మలచే పనిలో కళలో నిమగ్నమై ఉన్నారు. అరుణ్ తండ్రి యోగిరాజ్ కూడా నైపుణ్యం కలిగిన శిల్పి. అతని తాత బసవన్న శిల్పి మైసూర్ రాజభవనంలో ఉండేవాడు. తాత ముత్తాతలు కూడా శిల్పులే. అరుణ్‌కి దాదాపు 200 ఏళ్ల క్రితం నాటి శిల్ప కళ వారసత్వంగా వచ్చింది .

అరుణ్ యోగిరాజ్‌కి చిన్నప్పటి నుంచి కార్వింగ్‌లో అభిరుచి ఉంది. అయితే ఎంబీఏ పూర్తి చేసిన తర్వాత ఓ ప్రైవేట్ కంపెనీలో కొంతకాలం పనిచేశాడు. అయితే అతనికి సంతృప్తినివ్వలేదు. అప్పుడు తమ పూర్వీకుల నుంచి వస్తున్న శిల్పకళను కొనసాగించాలని భావించారు. దీంతో తన కోరికను తండ్రికి చెప్పాడు. దీనికి తండ్రి ముందుగా అంగీకరించలేదు. అయితే కొడుకు కోరిక ముందు తలొగ్గాల్సి వచ్చింది. ఓ షరతుతో కొడుకుకు అనుమతి ఇచ్చాడు. MBA గ్రాడ్యుయేట్ వి కనుక శిల్ప కళను ఓ వ్యాపార వస్తువుగా భావించవద్దు. భక్తి శ్రద్ధతో పని చేయాలి. అంతేకాని రాతి విగ్రహాల కొనుగోలు, అమ్మకాలు వంటి మార్కెటింగ్ చేయరాదు.

అరుణ్ యోగిరాజ్ తన

యాత్ర

# అయోధ్య

దర్శనీయం

కళలో నిమగ్నమయ్యాడు. కళ అతని రక్తంలో ఉందని నిరూపించుకున్నాడు. అద్భుతాలు పుట్టుకొచ్చాయి. మొదట్లో చిన్న చిన్న మంటపాలను చెక్కి కొత్త ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు. అనంతరం పంచముఖి గణపతి, మహావిష్ణువు, బుద్ధుడు, నంది, స్వామీ శివబాల యోగి, శివకుమార్, బనశంకరీ దేవి విగ్రహాలను చెక్కి ఆలయాలకు అందజేశారు.



జనవరి 22న అయోధ్య రామ మందారలో జరగనున్న ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి 2,000 మంది ఆహ్వానితులలో అరుణ్ ఒకరు. MBA గ్రాడ్యుయేట్ అయిన అరుణ్ తన కార్పొరేట్ ఉద్యోగాన్ని విడిచిపెట్టి.. తన కుటుంబం వారసత్వంగా నిర్వహిస్తున్న శిల్పకళా వృత్తిని ఎంచుకున్నాడు. 2008 నుండి వెయ్యికి పైగా విభిన్న విగ్రహాలను చెక్కాడు. గతంలో కేదార్‌నాథ్ ఆలయంలో ఆదిశంకరాచార్య విగ్రహాన్ని అరుణ్ చెక్కారు. ఢిల్లీలోని ఇండియా గేట్ దగ్గర ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని కూడా అరుణ్ చెక్కారు. ఇప్పుడు ఢిల్లీలోని జైసల్మేర్ హౌస్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని చేక్కేందుకు న్యాయశాఖ అరుణ్‌కు ఆఫర్ ఇచ్చింది. ఈ విగ్రహాన్ని ఫిబ్రవరి నెలాఖరులోగా విగ్రహాన్ని అందజేయాలని ఆదేశించింది. ఇది ఏప్రిల్ 14న ప్రారంభించబడుతుంది.

దీని తరువాత, మైసూర్‌లో 5 అడుగుల గరుడ దేవుని విగ్రహం. KR నగర్‌లోని 7 అడుగుల లార్డ్ యోగనరసింహ స్వామి విగ్రహం, భారతదేశంలోనే అతిపెద్ద 10 అడుగుల ఏకశిలా తెల్ల పాలరాతి శ్రీ రామకృష్ణ పరమహంస శిల్పం, 11 అడుగుల ఏకశిలా ఆధునిక కళ రాతి శిల్పం మైసూర్ విశ్వవిద్యాలయంలో "క్రియేషన్ ఆఫ్ క్రియేషన్", 15 అడుగుల ఏకశిలా తెలుపు పాలరాతి మైసూర్ మహారాజా జయచామరాజ వడయార్ పీఠంతో, శిల్పం, 15 అడుగుల తెల్లని పాలరాతి ఏకశిలా పీఠంతో కూడిన అంబేద్కర్ శిల్పం. KR నగర్‌లోని చుంచకట్టెలో 21 అడుగుల ఏకశిలా హనుమాన్ హొయసల శిల్పం అరుణ్ నైపుణ్యంతో అద్భుతంగా రూపొందించాడు. ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌లో 12 అడుగుల ఆదిశంకరాచార్య విగ్రహం, ఇండియా గేట్ వద్ద 28 అడుగుల ఏకశిలా బ్లాక్ గ్రానైట్ రాయిలో వికసించిన సుభాష్ చంద్రబోస్ కళాఖండాలు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన అరుణ్ యోగిరాజ్‌ను జాతీయ స్థాయికి తీసుకెళ్లాయి. ఈ కళాఖండాలను ప్రధాని స్వయంగా ఆవిష్కరించారు. ఇప్పుడు రామ్






లల్లా విగ్రహంతో అరుణ్ చేతిలో సృష్టించిన హ్యాట్రిక్ కళాఖండం అవుతుంది.

బాల రామయ్య రాతి విగ్రహం అయోధ్య అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది రామ్ లల్లా.. లల్లా అంటే బిడ్డ. రామ్ లల్లా అంటే రాముడి చిన్ననాటి విగ్రహం. అయోధ్య రామమందిరంలోని గర్భ గుడిలో బాల రాముడి రాతి విగ్రహం ప్రతిష్టించనున్నారు. రాముడు బాలుడిగా ఉన్నప్పుడు ఎలా ఉండేవాడు అనే కాన్సెప్ట్ ఆధారంగా ఈ విగ్రహాన్ని రూపొందించారు. 51 అంగుళాల రాతి విగ్రహం రాముడి చిన్ననాటి స్వభావాన్ని రాముడి అమాయకత్వం, అల్లరి, మహిమను అభివర్ణిస్తుంది. చిన్న పిల్లవాడు ఉన్న రాముడి రూపు రేకలు పురాణాల్లో, కథల్లో, సీరియల్స్‌లో, సినిమాల్లో, పుస్తకాల పేజీల్లో ఎక్కడా కనిపించక పోవడం విశేషం. పురాణాల ద్వారా రాముడి బాల్యానికి సంబంధించిన చిత్రాలు.. శ్రీ కృష్ణుని బాల్యనికి సంబంధించిన కొన్ని విషయాలు మాత్రమే. కనుక ఇదొక విభిన్న కళాఖండంగా వెలుగొందుతుందనడంలో సందేహం లేదు. ఇంత విభిన్నమైన, ప్రత్యేకమైన విగ్రహాన్ని అరుణ్ రూపొందించడం విశేషం.

సాంప్రదాయ భారతీయ వాస్తుశిల్పం నుండి ప్రేరణ పొందిన ఆలయ రూపకల్పనలో రామాయణంలోని ఎపిసోడ్‌లను వివరించే క్లిష్టమైన శిల్పాలు మరియు శిల్పాలు ఉన్నాయి. గర్భగుడిలో దేవతా విగ్రహం ఉంది మరియు ఆలయ సముదాయం భక్తి మరియు నిర్మాణ నైపుణ్యానికి విశాలమైన నిదర్శనం.

## 600 కిలోల కంచు గంట

అయోధ్య రామాలయానికే ప్రత్యేక ఆకర్షణ అయోధ్య రామ మందిర గర్భగుడిలో ఏర్పాటు చేయబోయే గంటను తమిళనాడులో ప్రత్యేకంగా తయారు చేయించారు. అష్టధాతువుతో తయారు చేసిన 600 కిలోలకు పైగా బరువున్న ఈ గంటను 2020 నుంచే తయారు చేయడం ప్రారంభించారు. తాజాగా దీన్ని తమిళనాడు నుంచి అయోధ్యకు తరలించారు. ఆ గంటపై జై శ్రీరామ్ అని రాసి ఉంది కాగా, తమిళనాడులోని నమక్కల్‌కు చెందిన కళాకారులు అయోధ్యలోని రామమందిరంలో ఉపయోగించే 42 గంటలను రూపొందించారు. బెంగళూరుకు చెందిన రాజేంద్ర ప్రసాద్ అనే భక్తుడు ఆండాళ్ మోల్డింగ్ వర్క్స్‌కు 48 గంటలను తయారీకి ఆర్డర్ ఇచ్చాడు. వీటిలో 1,200 కిలోల బరువున్న 42 గంటల తయారీ పూర్తి చేసి ప్రత్యేక పూజల అనంతరం బెంగళూరుకు పంపించారు. ఆలయంలో మొత్తం 108 గంటలు ఏర్పాటు చేయనున్నారు..

## అయోధ్యలో చూడవలసి-నవి

### హనుమాన్ గర్హి:

శ్రీ రాముడికి అత్యంత గొప్ప భక్తుడైన ఆంజనేయ స్వామి ఆలయం అయోధ్య రైల్వేస్టేషన్ నుంచి కేవలం ఒక కిలోమీటర్ దూరంలో ఉంది. హనుమంతుడిని అయోధ్య రక్షకుడిగా భావిస్తారు. శ్రీరాముని దర్శనానికి వెళ్లే ముందు ప్రతి ఒక్కరూ హనుమంతుడిని ఆలయంలో అనుమతి తీసుకునే అయోధ్య వెళ్లాలి. ఈ ఆలయాన్ని 300 సంవత్సరాల క్రితం స్వామి

# అయోధ్య



అభయ రామదాసు సన్నిధిలో సిరాజ్-ఉద్-దౌలా స్థాపించారు. ఈ ఆలయం రాజ ద్వారం ముందు ఎత్తైన గుట్టపై నిర్మించబడింది. అయోధ్యను కాపాడేందుకు వచ్చిన హనుమంతుడు ఇక్కడే ఉండేవారని చాలా మంది నమ్ముతారు. ఈ వాయుపుత్రుడిని దర్శనం కోసం భక్తులందరూ సుమారు 76 మెట్లు ఎక్కాల్సి ఉంటుంది.

ఈ ఆలయం అయోధ్యకు నైరుతి దిశలో ఉన్న ఫైజాబాద్ నగరంలో నిర్మించబడింది. ఈ ఆలయంలో ప్రతిష్టించబడిన మాతా గిరిజా దేవి విగ్రహం విషయానికొస్తే, సీతా దేవి తనతో పాటు ఈ విగ్రహాన్ని తీసుకొచ్చిందని నమ్ముతారు. దశరథ మహారాజు దేవకాళి ఆలయాన్ని నిర్మించి అక్కడ ఈ విగ్రహాన్ని ప్రతిష్టించాడు. ఈ ఆలయం వివరాలు రామాయణంలో పూర్తిగా ఉన్నాయి.

## నాగేశ్వరనాథ్ ఆలయం

అయోధ్యలో నాగేశ్వరనాథ్ అత్యంత ప్రసిద్ధి చెందిన దేవాలయం. శ్రీరాముడు ఈ ప్రాంతంలో స్వయంగా శివలింగాన్ని ప్రతిష్టించాడని చెబుతారు. ఆ తర్వాత శ్రీరాముని కుమారుడు కుశ అయోధ్యలో ఈ ఆలయాన్ని నిర్మించాడు. శ్రావణ మాసంలో ఈ ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. భక్తులందరూ ఈ దేవాలయం సమీపంలోని సరయు నదిలోని నీటితో శివలింగానికి అభిషేకం చేస్తారు.
గుప్తర్ ఘాట్.




## గుప్తర్ ఘాట్

అత్యంత అందమైన ప్రకృతి అందాలతో ఉండే ఆరో ఘాట్. ఈ ప్రదేశంలో శ్రీరాముడు, సీతా దేవి, లక్ష్మణులు కలిసి రహస్యంగా జల రవాణా చేశారని నమ్ముతారు. అందుకే దీనిని గుప్తర్ ఘాట్ అని పిలుస్తారు. ఈ నది ఒడ్డున అద్భుతమైన రామ మందిరం ఉంది.

## కనక భవన్

కనక భవన్ అనేది చాలా అద్భుతమైన దేవాలయం. ఇక్కడు శ్రీ సీతారాములు, లక్ష్మణుల విగ్రహాలు దర్శనమిస్తాయి. రామాయణం ప్రకారం, రాముని తల్లి కైకేయి తన అత్తగారి ఇంటికి వచ్చినప్పుడు సీతా దేవికి ఈ భవనాన్ని బహుమతిగా ఇచ్చిందని నమ్ముతారు. ఈ ఆలయ శిల్పం, శిల్పకళా వైభవానికి సంకేతం.

## రామ్ కీ పైడి


రామ్ కీ పైడి సరయు నది ఒడ్డున ఉన్న అయోధ్యలోని అత్యంత ప్రసిద్ధ ఘాట్. ప్రతి సంవత్సరం ఇక్కడ ఛోటి దీపావళి నాడు దీపాల పండుగ నిర్వహిస్తారు. ఇక్కడికొచ్చే భక్తులు సరయు నదిలో స్నానాలు చేసి మతపరమైన ఆచారాలు నిర్వహిస్తారు. ఇక్కడ భక్తులు స్నానాలు చేసేందుకు పాలకమండలి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంది.

## రామ్ కథా పార్క్

అయోధ్య వెళ్లినప్పుడు రామ్




# అయోధ్య



కథా పార్కును తప్పకుండా సందర్శించాలి. శ్రీరాముని జీవితానికి సంబంధించి ధార్మిక, ఇతర కార్యక్రమాలు ప్రతిరోజూ జరుగుతాయి. ప్రతి సాయంత్రం ఇక్కడ అద్భుతమైన లేజర్ షో నిర్వహించబడుతుంది. ఈ ప్రదేశం ఉదయం నుంచి సాయంత్రం వరకు జనసందోహంతో నిండి ఉంటుంది.

## సీతా కి రసోయ్

సీతా కిచెన్ అని అనువదించబడింది, నగరంలోని ఈ ప్రదేశం సీతా దేవి అయోధ్యలో ఉన్న సమయంలో భోజనం చేసిన ప్రదేశం అని నమ్ముతారు. ఈ ప్రదేశం సింబాలిక్ వంటగదితో గుర్తించబడింది మరియు యాత్రికులు తమ మతపరమైన ప్రయాణంలో భాగంగా దీనిని సందర్శిస్తారు.

## వార్షిక దీపోత్సవ్

అయోధ్య దాని అద్భుతమైన దీపోత్సవ్‌కు ప్రసిద్ధి చెందింది, ఇది వార్షిక పండుగ, ఇది వేలాది మట్టి దీపాలతో నగరాన్ని ప్రకాశవంతం చేస్తుంది. ఈ కార్యక్రమం అనేక మంది సందర్శకులను ఆకర్షిస్తుంది మరియు కాంతి, ఆధ్యాత్మికత మరియు సాంస్కృతిక చైతన్యానికి సంబంధించిన వేడుక. వివాదాస్పదంగా మిగిలిపోయింది, ఇది రామమందిర నిర్మాణానికి మార్గం సుగమం చేసింది.

## 6 లక్షల దీపాల వెలుగుల్లో అయోధ్య, గిన్నిస్ రికార్డు

అయోధ్యలోని సరయూ నది తీరం దేదీప్యమానంగా వెలిగిపోయింది. ఏకంగా 6 లక్షల దీపాలను వెలిగించారు. దీపావళి వేడుకల్లో భాగంగా శనివారం నిర్వహించిన 'దీపోత్సవం' కన్నుల పండువగా సాగింది. యూపీ సర్కారు ఆధ్వర్యంలో రాష్ట్ర పండుగగా ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. గత ఏడాది 3లక్షల 108 దీపాలను వెలిగించారు. ఈ ఏడాది అరు లక్షల దీపాలను వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు. దీపావళి పర్వదినం సందర్భంగా రామజన్మ భూమి అయిన అయోధ్యలో త్త రికార్డు నమోదైంది. అక్కడి సరయు నది తీరంలో సోమవారం మొత్తం 37 ఘాట్లలో 17 లక్షల దీపాలను వెలిగించారు. దీంతో ఇది గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకుంది. అయితే, ఇందులో 15.70 లక్షల దీపాలనే గిన్నీస్ బుక్ అధికారులు లెక్కలోకి తీసుకున్నారు. కనీసం 5 నిమిషాల పాటు వెలిగిన వాటినే అందులో చేర్చారు. అది కూడా ఈ రికార్డు నెలకొల్పాలంటే కేవలం 40 నిమిషాల వ్యవధినే కేటాయించారు. దీంతో 19వేల మంది వాలంటీర్లు పాల్గొని ఈ భారీ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు.



# యాత్ర





## 108 అడుగుల అగరబత్తీ

వడోదరలోని తర్సాలికి చెందిన విహాభాయ్ భర్వాద్ వృత్తి రీత్యా రైతు, పశువుల పెంపకందారుడు. రామయ్యను ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తాడు. రామ మందిరం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని భారీ అగరబత్తిని తయారు చేస్తున్నారు. ఇది 108 అడుగుల పొడవు, నాలుగున్నర అడుగుల వెడల్పు గల భారీ దూద్ బత్తి. దీనిని డిసెంబర్ నెలాఖరున వడోదర నుంచి అయోధ్య వరకు భారీ ఊరేగింపుగా తీసుకుని వెళ్లనున్నారు.

5 వేల వజ్రాలలతో
రామ మందిరం థీమ్‌తో



గుజరాత్‌కు చెందిన వజ్రాల వ్యాపారి ఓ అద్భుతమైన హారాన్ని రూపొందించారు. ఈ హారాన్ని రామమందిరానికి కానుకగా అందజేయనున్నారు. సూరత్‌కు చెందిన ఆ వ్యాపారి ఏకంగా ఈ హారం కోసం 5 వేల అమెరికన్ డైమండ్లను వినియోగించారు. రెండు కిలోల వెండి, వేలాది వజ్రాలతో రోజుకు 40 మంది కళాకారులు 35 రోజుల పాటు శ్రమించి ఈ హారాన్ని తయారుచేయడం విశేషం. అయోధ్య ఆలయాన్ని పోలిన ఈ హారంతో పాటు సీతాలక్ష్మణ హనుమత్ సమేత రాముడు, ఆ పక్కనే బంగారు లేడితో కూడిన విగ్రహం కూడా అత్యంత రమణీయంగా ఉన్నాయి. ఈ అద్భుత కళాఖండాన్ని చూసేందుకు రెండు కళ్లు చాలవంటే అతిశయోక్తి కాదు.

మరి కొన్ని విశేషాలు :

25 00 సంవత్సరాల వరకు చెక్కు చెదరకుండా ఉంటుంది ఈ రామ మందిరం

తీవ్రమైన భూకంపాలను (10 రిక్టర్ స్కేల్ )తట్టుకుని నిలబడ గలుగుతుంది ఈ మందిరం

27 నక్షత్రాల సూచికగా నక్షత్ర వాటిక నిర్మాణం
11 5 దేశాల మట్టి , నీళ్ళతో ఆలయ నిర్మాణం

ప్రపంచమోలోనే 3 వ అతి పెద్ద దేవాలయం

ఎక్కడా ఇనుము వాడకుండా మందిర నిర్మాణం

బాల రాముడి విగ్రహంపై surya కిరణాలు ప్రసరించేలా డిజైన్

★★★

విహారి

చూడాల్సిన ప్రదేశం



# స్వర్వేద్ ఆలయం

ప్రపంచంలోనే అతి పెద్ద ధ్యాన మందిరం అందుబాటులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో భారత ప్రధాని నరేంద్ర మోదీ సర్వవేద్ మహామందిర్ లో ధ్యానమందిరాన్ని ప్రారంభించారు. 7 అంతస్తుల్లో నిర్మించిన ఈ మందిరంలో 20,000 మంది ఒకేసారి ధ్యానం చేసుకునేందుకు వీలుంటుంది.

స్వర్వేద్ మహామందిర్ వారణాసి సిటీ సెంటర్ నుంచి సుమారు 12 కి.మీ దూరంలో ఉంది. ఇది 3,00,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది.ఈ ఆలయం 20,000–సీటింగ్ కెపాసిటీని కలిగి ఉంది. 125–రేకుల తామర గోపురాలతో అందమైన డిజైన్ ను కలిగి ఉంటుంది.ఈ ధ్యానమందిరానికి సంత్ ప్రవర్ విజ్ఞాన్ దేవ్, సద్గురు ఆచార్య స్వతంత్ర దేవ్ 2004లో పునాది వేశారు.ఈ భవన నిర్మాణానికి 15 మంది ఇంజనీర్లు, ఆరు వందల మంది కార్మికులు శ్రమించారు.ఈ ఆలయంలో 101 ఫౌంటైన్లు, టేకు చెక్క తలుపులు, పైకప్పులు ఉన్నాయి. మహామందిర్ అని పిలువబడే ఏడు అంతస్తుల నిర్మాణం గోడలపై స్వర్వేదంలోని శ్లోకాలను ముద్రించారు.

# విహారి

## చూడాల్సిన ప్రదేశం



ఆలయ గోడలపై, స్వర్వేద ద్విపదలు, వేద మంత్రాలు మరియు సాధువుల సూక్తులు తెలుపు మక్రానా పాలరాయిపై చెక్కబడి ఉన్నాయి. ఆలయ అధికారుల ప్రకారం, 80,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన 180 అడుగుల ఎత్తైన ఏడు అంతస్తుల మహామందిర్‌లోని ప్రతి అంతస్తులో సద్గురుదేవ్ యొక్క అందమైన పాలరాతి విగ్రహం ఏర్పాటు చేయబడింది.

ఆలయ గోడలపై, స్వర్వేద ద్విపదలు, వేద మంత్రాలు మరియు సాధువుల సూక్తులు తెలుపు మక్రానా పాలరాయిపై చెక్కబడి ఉన్నాయి. ఆలయ అధికారుల ప్రకారం, 80,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన 180 అడుగుల ఎత్తైన ఏడు అంతస్తుల మహామందిర్‌లోని ప్రతి అంతస్తులో సద్గురుదేవ్ యొక్క అందమైన పాలరాతి విగ్రహం ఏర్పాటు చేయబడింది.

గోడలు పింక్ ఇసుకరాయితో అలంకరించబడి ఉంటాయి. ఔషధ మొక్కలతో నిండిన మనోహరమైన గార్డెన్ తో మరింత అందాన్ని ఇస్తుంది.సద్గురు శ్రీ సదాఫల్ డియోజీ మహారా రచించిన ఆధ్యాత్మిక సాహిత్యం స్వర్వ్ పేరు మీదుగా ఈ ఆలయానికి పేరు పెట్టారు.ఈ ఆలయం బ్రహ్మ విద్యపై దృష్టి సారించి స్వర్వేద బోధనలను ప్రచారం చేస్తుంది.

ఈ 125-రేకుల తామర గోపురాలతో అద్భుతమైన డిజైన్‌ను కలిగి ఉంది మరియు 20,000-సీటింగ్ కెపాసిటీని కలిగి ఉంది, ఇది ప్రపంచంలోని అతిపెద్ద ధ్యాన కేంద్రాలలో ఒకటిగా నిలిచింది.

వారణాసి సిటీ సెంటర్ నుండి సుమారు 12 కి.మీ దూరంలో ఉమరహా ప్రాంతంలో ఉన్న స్వర్వేద్ మహామందిర్ 3,00,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది.

సద్గురు ఆచార్య స్వతంత్ర దేవ్ మరియు సంత్ ప్రవర్ విజ్ఞాన్ దేవ్ 2004లో మహామందిర్ పునాది వేశారు.

నిర్మాణంలో 600 మంది కార్మికులు మరియు 15 మంది ఇంజనీర్ల సహకార ప్రయత్నాలు చేస్తున్నారు.

ఈ ఆలయంలో 101 ఫౌంటైన్‌లతో పాటు, టేకు చెక్క పైకప్పులు మరియు క్లిష్టమైన శిల్పాలతో తలుపులు ఉన్నాయి.

మహామందిర్ గోడలపై స్వర్వేద శ్లోకాలు చెక్కబడ్డాయి -- ఏడు అంతస్తుల నిర్మాణం.


పింక్ ఇసుకరాయి గోడలను అలంకరిస్తుంది మరియు ఔషధ మూలికలతో కూడిన అందమైన తోట గొప్పతనాన్ని పెంచుతుంది. ఈ ఆలయానికి శాశ్వతమైన యోగి మరియు విహంగం యోగ స్థాపకుడు సద్గురు శ్రీ సదాఫల్ డియోజీ మహారాజ్ రచించిన ఆధ్యాత్మిక గ్రంథం స్వర్వేద్ పేరు పెట్టారు.

★★★









## మన మరణాన్ని మనం ముంచి ఊహించ వచ్చా?
## మనం ఎప్పుడు మరణిస్తామో తెలుసుకోవచ్చా?

ఈ ప్రశ్నలకు సమాధానంగా, అవునంటున్నారు కృతి) మ మేధో శాస్త్రవేత్తలు. అమెరికా మరియు డెన్మార్క్ కు చెందిన శాస్త్ర వేత్తలు రూపొందించిన(అల్గోరిథం ) నునురువు వ్యక్తుల సమాచారాన్ని సేకరించి, క్రోడీకరించి వాళ్ళు ఎప్పుడు మరణిస్తారో తెలియ చెపుతోంది. 'లివ్ 2 వెక్ ' (live 2 vec) అని పిలవబడే ఈ యంత్ర అభ్యాసన అల్గోరిధమ్ వ్యక్తుల మరణాలను 78% కచ్చితత్వంతో అంచనా వేయ గలుగుతోంది. ఇతర నమూనాల్లో కాకుండా, వ్యక్తుల సమాచారం ఆధారంగా ఇది మరణాన్ని అంచనా వేస్తోంది.


అమెరికా, డెన్మార్క్ శాస్త్రవేత్తలు సంయుక్తంగా రూపొందించిన ఈ నమూనాకు, డెనార్కులోని 6 మిలియన్ ల ప్రజల సమాచారాన్ని అందించి శిక్షణ నివ్వటం జరిగింది. వ్యక్తులకు సంబంధించిన వారి ఆదాయం, వృత్తి, ఆహారపు అలవాట్లు, గతంలో జరిగిన గాయాలు, గతంలో వచ్చిన రోగాలు వంటి సమాచారం ఆధారంగా ఇది పని చేస్తుంది చాట్జిపిటి లా మనం ఏదన్న కొత్త విషయంపై వ్యాసమో, కవిత, కథో వ్రాయమంటే, అది ఎలా రాస్తుందో.. అదే విధంగా 'లివ్2 వెక్' అల్గరిథమ్ ను ఫలానా వాళ్ళు ఎప్పుడు మరణిస్తారు అని అడిగితే , అది సరైన జవాబు చెబుతోంది. మన జీవితం మొత్తాన్ని ఒక కథగా మార్చి దానికి ఇవ్వగలిగినే అందులోని వాక్యాలను జరిగిన సంఘటనలకు ప్రతిరూపంగా భావిస్తూ, వారి కథ ఇంకెంత కాలం కొనసాగుతుందో అంచనా వేయగలుగుతోంది ఇది.




2005 నుండి 2016 మధ్య కాలంలో నివసించిన వారి సమాచారం సేకరించి ఇది అంచనా వేసిన మరణాలలో 2020 లో నిజంగా మరణించిన వారిని పోల్చి చూసినప్పుడు. 78% ఫలితాలు సరిపోయాయి. వ్యక్తిగత సమాచార హక్కుకు భంగం కలుగుతుందని, ఈ ఫలితాలను బహిరంగంగా వెల్ల డించటం సాధ్యం కాలేదని ఈ ప్రొజెక్టు నాయకుడు "సూనే లేమానో' వెల్లడించారు.

ఈ అల్గోరిథం బహిరంగ పరచటానికి డెనమార్కు ప్రభుత్వం నిషేధించే అవకాశం లేక పోలేదు అంటున్నారు శాస్త్రవేత్తలు. ఎందుకంటే ఇటువంటి వాటి వల్ల సమాజంలో అనేక సమస్యలు తలెత్తే ప్రమాదం వుంది, మరణం గురించి ముందే తెలిస్తే, ఇమ్మారెన్స్ కంపెనీలు భీమా చెయటానికి ముందుకు రాకపోవచ్చు . అదే విధంగా మానవ సంబంధాలపైన ఇది తీవర ప్రభావం చూపె ప్రమాదమూ లేక పోలేదు. మరణం గురించి తెలిస్తే సున్నిత మనస్కులు ముందే మరిణించే అవకాశాన్ని కొట్టి పారెయ్యలేము.

‘ఒక దేశ ప్రజల సమాచారంతో శిక్షణ పూర్తి చేసుకున్న అల్గరిథమ్ ఫలితాలు ఆ దేశానికి పరిమితం. దేశం మారితే మళ్ళీ శిక్షణ ఇవ్వాల్సిన అవసరం వుంటుంది. కేవలం మరణం మాత్రమే కాకుండా భవిష్యత్తులో వ్యక్తుల వ్యక్తిత్వాన్ని,



నడవడికను కూడా ఇది అంచనా వేయగలదు . వ్యక్తుల సమాచారాన్ని చిన్న చిన్న ముక్కలుగా మార్చి, వాటికి టోకన్ నంబర్లు ఇచ్చి, ప్రతి ఒక్కరి కథకు ఒక ప్రత్యేకమైన కోడు ద్వారా ఈ టకెన్లంటిని జతచేస్తారు. అంతకు ముందు చనిపోయిన వారి టోకెన్ల తో సరిపోల్చి . ఈ టోకెన్ల సహాయం తో వారి ఆయుష్షను లెక్క గడుతున్నారు.

యమలీల సినిమాలో భవిష్యవాణి అందరికీ గుర్తుండే వుంటుంది. ఆ పుస్తకం ద్వారా కథానాయకుడు తనతల్లి మరణం గురించి తెలుసుకుని, అమెను కాపాడు కావటానికి నానాపాట్లు పడతాడు

ఇప్పుడు ‘లివ్ 2 వెక్’ ద్వారా మరణం ఎప్పుడు సంభవిస్తుందో తెలిస్తే సామన్యడు అందోళన చెందకుండా వుండగలడా? అసలు మరణం గురించి తెలుసుకోవాలని ఎవరికి వుంటుంది.. చాలామంది తమ జాతకాలు, చేతులు చూపించు కుని భవిష్యత్తును అడుగుతుంటారు. అందులో భాగంగా వారి ఆయుష్షు గురించి చెప్పినా చాలా తేలికగా తీసుకుంటారు ఎందుకంటే, వాళ్ళకి జాతకాలు చెప్పే వాళ్ళని నమ్మరు కాబట్టి. మరి ఇప్పుడు కచ్చితంగా ఎప్పుడు మరిణిస్తామో తెలియ చెప్పే లివ్ 2 వెక్ ముందుకు వీళ్ళు వస్తారా, రారో వేచి చూడాలి.

లివ్ 2 వెక్ ‘ వంటి భవిష్య వాణి మార్కెట్లకి రావటానికి ఎంతో కాలం పట్టుదు. గుండెలు దిటవు చేసుకుని వేచి వుండండి మరి.

★★★

సాహితి సామ్రాట్ కథలు

# పెళ్లినాటి ప్రమాణాలు

ఈ నెల కథ

రెండవ బహుమతి పొందిన కథ



నల్లబాటి రాఘవేంద్రరావు

జైలర్ కంప్యూటర్లో ఫీడ్ అయిన డేటా ఆధారంగా యావజ్జీవ కారాగార శిక్షకు సంబంధించి రెండు సంవ త్సరాలు ముందుగానే శిక్షా కాలం పూర్తి చేసుకుని ఇంటికి వెళ్ళిపోతున్న అర్జునరావుకు రిలీజ్ ఫైల్  విషయాలన్ని పూర్తి చేశాడు .

"చూడు మిస్టర్ అర్జునరావు ఒక్క క్షణం ఉద్రేకం  14 సంవత్సరాల నీ అమూల్యమైన జీవితాన్ని  హరించి వేసింది. అయినా పర్వాలేదు. ఇప్పుడు నీ వయసు 58 సంవత్సరాలే. మిగిలిన జీవితాన్నయినా చక్కగా పండించుకో. బై ది బై.. మీ సొంత ఊరు అంజనాపురం లో పరిస్థితులు  నీకు అనుకూలంగా ఉన్నట్లు కనిపిం చడం లేదు. . నీ భార్య  సుమిత్ర... ఆ మాజీ  ఎమ్మెల్యే వెంకటసత్యానందంతో గత పన్నెండు సంవత్సరాల నుంచి కలిసి ఉంటున్నట్లు తెలిసింది.

సాహితి సామ్రాట్ కథలు

# పెళ్లినాటి ప్రమాణాలు

రెండవ బహుమతి పొందిన కథ

నీకు కూడా తెలిసే ఉంటుంది . మరో విషయం అప్పట్లో నీకు ఉండే చిన్న సొంత ఇల్లు ఇప్పుడు పాడైపోయి నివాసయోగ్యం కాకుండా ఉంది. నువ్వు అక్కడికి వెళ్లడం అంత ఉత్తమం కాదేమోనని నా ఆలోచన." జైలర్ అర్జునరావుకి చెప్పవలసింది చెప్పి పంపించాడు.

అర్జునరావు షోల్డర్ బ్యాగ్ తగిలించుకొని 30 కిలో మీటర్లు దూరంలో ఉన్న సొంత ఊరికి ఆటో ఎక్కి తన ఊరి సమీపంలో దిగాడు.. పుష్కర కాలం తర్వాత.

మారిన ఈ రూపంతో ఉన్న నన్ను ఎవరూ గుర్తుపట్ట లేరు అన్న ధీమాతో నడుస్తున్నాడు. పెద్దగా ఊరు మారలేదు.

దారిలో ఎదురైన అతని అన్న సూర్య "నువ్వా.." అంటూ కంగారుపడి చేయి పట్టుకొని దూరంగా తీసు కొని వెళ్లి " ఈ ఊర్లో ఉండకు ఎక్కడికైనా వెళ్ళిపో" అన్నాడు.

"సుమిత్ర తో మాట్లాడాలి" అన్నాడు అర్జునరావు నిబ్బరంగా.

'మీరు జైలుకు వెళ్లాక ఇన్ని సంవత్సరాల నుంచి ఆ వెంకటసత్యానందం వల్లే దాని ప్రాణం ఈరోజు వరకు నిలబడింది. 50 ఏళ్లు పైబడి దాటిపోయిన దాని జీవి తాన్ని నరకంలోకి మళ్లీ ఇప్పుడు తోయొద్దు. దయ చేసి మీరువెళ్ళిపోండి బావగారు మళ్ళీ ఎప్పుడు ఈ ఊరు రావద్దు.." ఏ మాత్రం మొహమాటం లేకుండా చెప్పాడు అర్జునరావుతో అతని బావమరిది చక్రవాకం.

"సుమిత్ర నీ భార్య కావచ్చు కానీ ఆవిడ దారి ఆవిడ చూసుకుందిరా. మిమ్మల్ని ఇద్దరిని కలపడం నావల్ల కాదు. మీ బావమరిదిని పట్టుకో.."



అంటూ తమ్ముడికి అతను లేనప్పుడు జరిగిన విషయాలన్నీ వివరించి చెప్పాడు.

అప్పటికే కొంచెం చీకటి పడుతుంది. అర్జునరావు పక్క వీధిలోనే ఉన్న అతని బావమరిది చక్రవాకం ఇంటికి వెళ్ళాడు. వీధి అరుగు మీద కూర్చున్న చక్రవాకం బావ గారిని గుర్తుపట్టి కొంచెం పక్కకు తీసుకువెళ్ళాడు.

'బావగారు బాగున్నారా. ఇన్నాళ్లు మేం ఎవరూ వచ్చి మిమ్మల్ని మీరు శిక్ష అనుభవించే చోటులో కలుసు కోలేకపోయాము . సరే ఇప్పుడు ఏ ఊర్లో సెటిల్ అవు దామనుకుంటున్నారు. అమౌంట్ ఏమైనా అవసరమా" అంటూ తీసి ఇవ్వబోయాడు..

" బామ్మర్ది నాకు డబ్బు వద్దు కానీ చిన్న సాయం చేయరా.. మీ అక్క తో ఒకసారి మాట్లాడాలిరా." చేతులు పట్టుకుని అడిగాడు అర్జునరావు.

"ఎలా కుదురుతుంది. మీకు అంతా తెలిసే ఉంటుంది. ఈ ఊర్లోనే ఉంటున్నా నేను అక్కతో మాట్లాడి చాలా సంవత్సరాలయింది.. ఇక ఆ ఆశ వదులుకుని మీ జీవితం మీరు చూసుకోండి బావగారు." అన్నాడు చక్రవాకం.

"నువ్వే అలా అంటే ఎలాగరా చక్రం. బతిమాలో బామాలో దాన్ని తీసుకొచ్చి నాతో మాట్లాడించే శక్తి నీకు మాత్రమే ఉందిరా. ముందు మీ అక్క మనసు తెలుసు కోవాలి. ఆ తర్వాతే నా నిర్ణయాలు."..

సాహితి సామ్రాట్ కథలు

# పెళ్లినాటి ప్రమాణాలు

రెండవ బహుమతి పొందిన కథ

ఖచ్చితమైన అభిప్రాయంతో అన్నాడు అర్జునరావు.

" మీరు జైలుకు వెళ్లాక ఇన్ని సంవత్సరాల నుంచి ఆ వెంకటసత్యానందం వల్లే దాని ప్రాణం ఈరోజు వరకు నిలబడింది. 50 ఏళ్లు పైబడి దాటిపోయిన దాని జీవి తాన్ని నరకంలోకి మళ్లీ ఇప్పుడు తోయొద్దు. దయ చేసి మీరువెళ్ళిపోండి బావగారు మళ్ళీ ఎప్పుడు ఈ ఊరు రావద్దు.." ఏ మాత్రం మొహమాటం లేకుండా చెప్పాడు అర్జునరావుతో అతని బావమరిది చక్రవాకం.

ఇక అక్కడ ఉండి వేరొక మాట మాట్లాడబుద్ధి వేయ లేదు అర్జునరావుకి. నెమ్మదిగా నడుచుకుంటూ ఊరికి కొంచెం దూరంలో ఉన్న విష్ణాలయం సమీపించాడు.

అక్కడ పూజారి కృష్ణమాచార్యులు గారు దూరం నుండే అర్జునరావుని గుర్తుపట్టి.. గుడి అరుగు మీద కూర్చో మని చెప్పి, కుశల ప్రశ్నలు వేసి ఇలా అన్నాడు..

"అర్జునరావు...మీ ఇద్దరి పెళ్లి జరిపించిన వాడిగా నీకు జరిగింది అన్యాయం అని చెప్పాలో తన జీవితం విష యంలో నీ భార్య సుమిత్ర తీసుకున్న నిర్ణయం న్యాయం.. అని చెప్పాలో అర్థం కాని

> అర్జునరావు గుండె తట్టుకోలేకపోయింది. 20 సంవత్స రాల ముద్దు పెంపకం భూస్థాపితం అయిపోయింది. కన్నకూతురిపై చూపించిన ప్రేమానురాగం ఒక్క సెకను లో పటాపంచలైపోయింది!

పరిస్థితిగా ఉందిరా.

నువ్వు జైలుకు వెళ్లిన తర్వాత ఒకసారి సుమిత్ర గుడి కి వచ్చినప్పుడు "ఇదేమిటమ్మా ... ఈ పని నీకు ఎలా ధర్మం అనిపించింది?" అని అడిగాను.. దానికి సుమిత్ర ఏమందో తెలుసా..

"నేను మీ కూతురుని అనుకుని ఆలోచించండి నాన్న గారూ.. జవాబు మీకే దొరుకుతుంది".. అంది. అంతే ఇక నేను ఏమీ మాట్లాడలేకపోయానురా. సరే ఇక నువ్వు ఇక్కడే ఉండదలుచుకుంటే ఊరికి బాగా చివర ఉన్న పాడుబడిన నూతి గట్టుమీద ఉంటూ రాత్రుళ్ళు వచ్చి ప్రసాదం తింటూ వెళ్లి అక్కడే పడుకుంటూ రోజులు బాగుపడే వరకు కాలం గడుపు." అని మాత్రం సలహా ఇచ్చారు. దైవాన్ని నమ్ముకుంటే దైవం అంతా మంచే చేస్తుందని దీవించారు.

★★★

ఊరికి బాగా చివర ఉన్న పాడుబడిన నూతి గట్టుమీద చలికి దుప్పటి ముసుగుపెట్టి పడుకున్న అర్జునరావుకు తన జీవితంలో చాలా ఏళ్ల క్రితం.. జరిగిన సంఘట నల.. ఆ గతం గుర్తొస్తుంది.. కలలా.. అలలా.. అలా అలా..

విజ్జి ఒక్కగానొక్క తన ముద్దుల కూతురు. సిటీ కాలేజీలో బీటెక్ చదువుతుంది. చదువు వంటపట్ట దంతో పాటు ప్రేమ కూడా వంటపట్టింది. ప్రతి విష యంలోనూ తన ప్రమేయంతో అడుగులు వేస్తున్న తనకూతురు ఈ విషయంలోమాత్రం తన సలహాలు సూచనలు తీసుకోకపోవటం అర్జునరావు గుండెల్లో అగ్నికుంపటికి కారణమయ్యింది.

."ఆ అబ్బాయి పేరు అశోక్.. కోటీశ్వరుల కొడుకు. ఎన్నో కోట్లుకు అధిపతి అయిన అశోక్ భార్యగా కోటీశ్వరు రాలు కానక్కరలేదు తన కూతురు. కార్లు, విమానాల లో ప్రపంచం చుట్టి రానక్కరలేదు తన కూతురు.

ఎన్ని యుగాలు గడిచినా పెద్ద చేపలకు చిన్న చేపలను తినే తత్వం మారదు.."

అన్న అభిప్రాయం లో ఉన్న

**సాహితి సామ్రాట్ కథలు**

# పెళ్లినాటి ప్రమాణాలు

**రెండవ బహుమతి పొందిన కథ**

ఒక్క నీకు తప్పు! ఇది కూడా నేను కావాలని చేసిన తప్పిదం కాదు. విధి ఆడిన నాటకంలో సుమిత్ర నా మనిషిగా నా దగ్గర ఉండవలసొచ్చింది. అది కూడా సేవకురాలిగా మాత్రమే భార్య స్థానం కాదు. నాకు, సుమిత్రకు, దేవుడికి తెలిసిన ఆ నిజం నీకు మాత్రమే తెలిస్తే చాలు. జరిగినదంతా అప్రస్తుతం..గతం గతః.

అర్జునరావు కూతురు ని ప్రేమగా దగ్గర కూర్చోపెట్టుకొని చాలా హితబోధ చేశాడు. తెలుసుండి ఆలాంటి ఊబిలో ఇరుక్కుని ఆనక అందరి జీవితాలు అష్టకష్టాలు పాలు చేయవద్దు అని నచ్చచెప్పాడు . చదువు పూర్తి అయిన వెంటనే తమ అంతస్తు సరిపడా అబ్బాయితో పెళ్లి చేసి పంపి స్తానని ప్రేమగా చెప్పాడు. అలా చెప్పిన నాలుగు రోజులకే 22 సంవత్సరాల ఆ కుర్రాడు కనీసం తనతో కూడా మాట్లాడకుండా తనను లెక్కచేయకుండా గుడి లో పెళ్లి చేసుకున్నాడు తన కూతుర్ని. అతని ఇంటికి తీసుకుని వెళ్ళిపోయాడు.

అర్జునరావు గుండె తట్టుకోలేకపోయింది. 20 సంవత్స రాల ముద్దు పెంపకం భూస్థాపితం అయిపోయింది. కన్నకూతురిపై చూపించిన ప్రేమానురాగం ఒక్క సెకను లో పటాపంచలైపోయింది!

అశోక్ తో గట్టిగా గొడవపడాలని వాళ్ల ఇంటికి వెళ్లి వాళ్లతో వాగ్వివాదం పెట్టుకొని ఆ తోపు లాటలో క్రింద పడిపోయిన తన కూతురు కంఠం మీద తానే అను కోకుండా అడుగువేశాడు. అంతే ఊపిరాడక తన కూతురు విజ్జి తన చేతిలోనే చచ్చిపోయింది..!

రెండు సంవత్సరాలు కోర్టులో వాదనలు తర్వాత 14 సంవత్సరాలు శిక్ష పడింది తనకు. అప్రయత్నంగా జరిగిన ఆ సంఘటనతో తను హంతకుడు అయి పోయాడు. 14 సంవత్సరాల జీవితం మాడి మసి అయిపోయింది..బూడిదైపోయింది.

అలా అలా..గత జ్ఞాపకాల నుంచి బయట పడి గట్టిగా అరిచాడు అర్జునరావు.. ఆ ఊరి చివరి నూతి గట్టు మీదే ఉండి. ఆ అరుపు ఊరు వారెవరికీ వినబడ నంత దూరంలో గాలిలో కలసిపోయింది.

★★★

ఆ మర్నాడు సాయంత్రం చీకటి పడే వేళ.. మాజీ ఎమ్మెల్యే వెంకటసత్యానందం.. శివాలయం మర్రిచెట్టు పెద్దదిమ్మమీద ఒంటరిగా కూర్చున్నాడని తెలిసి అక్క డికి వెళ్ళాడు అర్జునరావు.

"అర్జునరావు నీకు అన్యాయం జరిగింది కాదనలేను. రాజకీయంగా నేను చెడుపనులు చేశానేమో కానీ కుటుంబాల పరంగా నావల్ల ఎవరికీ నష్టం జరగలేదు.

ఒక్క నీకు తప్పు! ఇది కూడా నేను కావాలని చేసిన తప్పిదం కాదు. విధి ఆడిన నాటకంలో సుమిత్ర నా మనిషిగా నా దగ్గర ఉండవలసొచ్చింది. అది కూడా సేవకురాలిగా మాత్రమే భార్య స్థానం కాదు. నాకు, సుమిత్రకు, దేవుడికి తెలిసిన ఆ నిజం నీకు మాత్రమే తెలిస్తే చాలు. జరిగినదంతా అప్రస్తుతం..గతం గతః.

నువ్వు ఊర్లోకి వచ్చినట్టు తెలిసి నేను సుమిత్ర తో మాట్లాడాను. నీ దగ్గరకు వెళ్ళిపొమ్మన్నాను. ఇక ఎప్పుడూ అలాంటి మాటలు మాట్లాడవద్దు అంది.

'14 ఏళ్ళు జైలులో గడిపిన నీ భర్త అర్జునరావు నువ్వు నా దగ్గర ఉంటున్నావు అన్న విషయం తెలిసి కూడా మిగిలిన జీవితం నీతో పండించుకోవాలని వచ్చాడు తాళి కట్టిన భర్త కదా నువ్వెందుకు ఆలోచి స్తున్నావు..' అంటూ గట్టిగా కూడా చెప్పాను. ఆవిడ.. నేను ఇంకా మాట్లాడితే అఘాయిత్యం చేసుకుంటాను అన్నట్టు చూసింది.

సాహితి సామ్రాట్ కథలు

# పెళ్లినాటి ప్రమాణాలు

రెండవ బహుమతి పొందిన కథ

చివరగా నిన్న ఏం జరిగిందో చెబుతా విను.. 'నాకున్న ఆస్తి మొత్తంలో సగం అంటే 30 లక్షలు నీకు అందేలా చేస్తాను.. ఈ ఊరులో కాకపోతే వేరే ఊరు నీ భర్తను తీసుకొని వెళ్ళిపో.. '..అని చెప్పాను. నాతో పాటు మన ఊరి పెద్దలు రావుగారు,వెంకటప్పయ్య, సింహ, చలం కూడా అప్పుడు అక్కడే ఉన్నారు...సుమిత్ర ససేమిరా అంది.

ఆమెను భయపెట్టి ..ఆశ చూపి నా అదుపులో పెట్టు కోలేదు అర్జునరావు. గతంలో నేను రాజకీయంలో చేసిన పాపాల వల్ల నాకు కుటుంబం లేకుండా పోయింది. పాపం చేసి శిక్ష అనుభవించాను. ఇప్పుడు నీ భార్య సుమిత్ర తో నేను కలిసి ఉండడం.. ఇది కూడా ఒక పాపమేమో.. దీని తాలూకు దైవం విధించే శిక్ష కూడా అనుభవిస్తానేమో.

చివరగా నీకొక మాట.. నా ఇంటి నుండి నీ భార్యను తీసుకెళ్లడం విషయంలో నా ఇంటి తలుపులు ఎప్పు డూ తెరిచే ఉంటాయి."

వెంకటసత్యానందం చెప్పినదంతా విన్న అర్జునరావు అతనిమీద విపరీతమైన ద్వేషం, పగ , కసి ఉన్నప్పటికీ ప్రస్తుతం అతని ప్రవర్తనను బట్టి మూగవాడిగా ఉండ డం తప్పించి ఏమీ మాట్లాడలేకపోయాడు.

★★★★

"అర్జునరావు ఊరికి బాగా చివర ఉన్న పాడుబడిన నూతిగట్టు మీద శక్తి కోల్పోయి పడిఉన్నాడు కదా.

అనుకోకుండా కూతురుని చంపవలసి వచ్చింది కానీ హంతకుడు కాదు." అన్నాడు ఊరిపెద్ద చంద్రరావు గారు.

"నిజమే మనందరికీ భయపడి అతను ఊరు చివర నూతి గట్టు మీద ఉండిపోయాడు." అన్నాడు వెంకట ప్పయ్య

" సరే అతని అన్నతో బావమరిదితో మాట్లాడి అతని పాడుబడిన ఇంటిని కొద్దిగా బాగు చేయించి అక్కడ ఉండే ఏర్పాటులన్నీ నేను చూస్తాను.నాకు బాగా దోస్తీ కదా అర్జునరావు" అంటూ ముందుకొచ్చాడు సింహా చలం.

" అర్జునరావు ఆరోగ్యం పూర్తిగా చెడిపోయిందయ్యా. ముందు అతనికి వైద్యం చేయించాలి." అప్పుడే వచ్చిన విష్ణాలయం గుడి పూజారి కృష్ణమాచార్యులుగారు కంగారుపడుతూ అన్నారు.

అంతే...నీరసంతో ఉన్న అర్జునరావు రెండు రోజుల్లో తన సొంత ఇంటి ఒక గదిలో నులక మంచం మీద శక్తి కోల్పోయి అలా పడుకున్నాడు. తగు వైద్యం జరుగు తుంది. ఎవరోఒకరు వచ్చి అతనికి తినడానికి ఏమైనా ఆ మంచం మీద పెట్టి వెళ్లిపోతున్నారు.

★★★★

ఆ రెండో రోజు మధ్యాహ్నం కృష్ణమాచార్యులు గారే స్వయంగా వచ్చారు.

కొంచెం గుర్తుపట్టాడు అర్జునరావు. అతని నోట్లో నుంచి బుగ్గలమీదకు కారుతున్న రక్తపుదారను పక్కనే ఉన్న గుడ్డతో తుడిచి చేతులు కడుక్కున్నారు కృష్ణమాచా ర్యులు గారు.

ఆ నిస్సత్తువ స్థితిలోనే మంచం మీద పడుకొని ఉన్న అర్జునరావు ఆచార్యులుగారి చెయ్యి నెమ్మదిగా పట్టు కున్నాడు.

" పర్వాలేదురా..భయపడకు ఆ దేవుడున్నాడు. నీ కోసం పూజలు చేస్తున్నాను. నువ్వు తప్పకుండా బాగుంటావు." అంటూ అతని శిరస్సు మీద చేతితో దీవించారు కృష్ణమాచార్యులుగారు..

ఆయన చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు నెమ్మదిగా అర్జునరావు. " అయ్యా,




# పెళ్లినాటి ప్రమాణాలు

**రెండవ బహుమతి పొందిన కథ**

నేనిక బ్రతకను.. ప్రాణం పోయే లోపు నా సుమిత్ర తో మాట్లాడలేకపోయాను కనీసం కళ్ళారా చూసుకోలేకపోయాను. అదొక్కటే ఇప్పుడు బాధ.

మీతో ఒకసారి.. నేను వెళ్తే సుమిత్రను తీసుకునే ఈ ఊరు నుండి వెళ్తాను అన్నాను కానీ ఇప్పుడు వద్దు. సుమిత్రను నేను సుఖ పెట్టలేను.ఇప్పుడు నాకు ఊరు మధ్యలో చావడం కూడా ఇష్టం లేదు. నన్ను ఎలాగైనా గతంలో లాగా ఊరికి దూరంగా ఉన్న ఆ నూతి గట్టు కాడకి చేర్చి పుణ్యం... కట్టు... కో........డి." ఒక్కొక్కమాట పేర్చి ఎలాగో తన భావం చెప్పగలిగాడు అర్జునరావు.

"కృష్ణమాచార్యులుగారు ఉత్తరీయంతో తన కళ్ళు తుడుచుకుని.. కంగారుపడకు.. అని చెప్పి తను తెచ్చిన పళ్ళు అక్కడ పెట్టి బయటకు వచ్చారు. ఎదురైన అన్నగారు కి జాగ్రత్తగా చూడమని చెప్పి వెళ్ళిపోయారు.

★★★

ఆ తర్వాత బావమరిది చక్రవాకం పని ఒత్తిడితో ఒక రోజు బావగారిని చూడడానికి వెళ్ళలేదు. రెండవరోజు ఉదయం పాలు పండ్లు పట్టుకొని వెళ్ళాడు.

లోపలకు వెళ్లి చూశాడు.

"సుమిత్ర అర్జునరావుతో కలిసి ఉండటానికి పిసరంత కూడా ఇష్టపడటం లేదని మనందరికీ తెలుసుకదా. ఆ పరిస్థితుల్లో అతనితో కలిసివెళ్ళడం కూడా అసం భవం. అయినా చాలా రోగాలతో నిండిపోయి ఊపిరి ఆడని స్థితి లో ఉన్న ఒక రోగిష్టి లాంటి మొగుడుని నమ్ము కుని వెళ్లిపోవాలి అని ఈ భూప్రపంచంలో ఏ ఆడది కూడా అనుకోదు". అన్నాడు ఊరిపెద్ద.

నులకమంచం మీద ఎవరూ లేరు. అర్జునరావు షోల్డర్ బ్యాగ్ అతని పాతబట్టలతో ఓ మూలన ఉంది. పెద్దలందరికీ విషయం చెప్పాడు.. అందరూ కలిసి ఊరి చివర నూతిగట్టు, రెండుమూడు వీధులు చుట్టపెట్టి.. మళ్లీ మర్రి చెట్టు పెద్దదిమ్మ దగ్గరకు చేరారు.

అప్పటికే అక్కడకు వచ్చి కూర్చున్నాడు వెంకట సత్యా నందం. వాళ్లంతా చెప్పగా అర్జునరావు కనబడడం లేదు అన్న విషయం తెలుసుకున్నాడు.

"నిన్న రాత్రి నుండి సుమిత్ర కూడా కనిపించడం లేదు. నేను కూడా మీలాగే ఆమె గురించి ఊరంతా వీధి వీధి గాలించి.. ఏం చేద్దాము అన్న విషయం మీతో మాట్లా డదామని ఇక్కడకు వచ్చాను.." అంటూ గాబరాగా చెప్పాడు.. వెంకటసత్యానందం.

అందరూ కాసేపు ఆశ్చర్యపోయారు.

"ఆశ్చర్యపోకండి.. ఎందుకంటే సుమిత్ర ఎక్కడికి వెళ్లదు అన్న నమ్మకం నాకుంది. అవును నిజంగా ఊరు విడిచి వెళ్ళి పోవాలనుకుంటే..200 కాసుల బంగారం ఉన్న బీరువాతాళాలు ఆవిడ దగ్గరే ఉ న్నాయి.. ఒక విషయం గురించి మొన్ననే బ్యాంకు నుండి తెచ్చిన ఐదు లక్షల రూపాయలు క్యాష్ కూడా ఆ బీరువాలోనే ఉంది. ఇంకా విలువైన వజ్రాలున్న వెండి భరిణె కూడా అందులోనే ఉంది.

ఆ మొత్తం విలువే 10 లక్షలు.... ఆవిడ అధీనంలో ఉన్న ఆ మొత్తం తీసుకుని వెళ్ళిపోవాలి. కానీ ఒక్క రూపాయి కూడా తీసుకెళ్లలేదు. తాళాలు బీరువాకి అలాగే ఉన్నాయి . కనీసం తన బట్టలు, మందులు కూడా తీసుకువెళ్ళలేదు.. అందుకని సుమిత్ర ఎక్కడికి వెళ్లి ఉండదనే నమ్మకం నాకుంది." అంటూ మిగిలిన పెద్దలందరితో చెప్పాడు.. వెంకటసత్యానందం.

"సుమిత్ర అర్జునరావుతో కలిసి ఉండటానికి పిసరంత కూడా ఇష్టపడటం లేదని మనందరికీ తెలుసుకదా. ఆ పరిస్థితుల్లో అతనితో కలిసివెళ్ళడం కూడా అసం

సాహితి సామ్రాట్ కథలు

# పెళ్లినాటి ప్రమాణాలు

రెండవ బహుమతి పొందిన కథ

భవం. అయినా చాలా రోగాలతో నిండిపోయి ఊపిరి ఆడని స్థితి లో ఉన్న ఒక రోగిష్టి లాంటి మొగుడుని నమ్ము కుని వెళ్లిపోవాలి అని ఈ భూప్రపంచంలో ఏ ఆడది కూడా అనుకోదు". అన్నాడు ఊరిపెద్ద.

" ఈ అర్జునరావు అడుగుతీసి అడుగు వెయ్యలేని దుస్థితిలో ఉన్నాడు కదా. చాలా వ్యాధులు చుట్టు ముట్టి ఉన్నాయని పరీక్ష చేసిన మన ఆయుర్వేద డాక్టర్ గారు కూడా చెప్పారు. అతనిది మానసిక వ్యాధి అని అతని మనసులో ఉన్నది దరి చేరితే కానీ అతను ఎక్కువ కాలం బ్రతకడం కష్టమని కూడా ఖచ్చితంగా చెప్పేసారు కదా. అలాంటప్పుడు అతను ఎలా ఊరు దాటి వెళ్ళగలడు? ఆలోచిస్తే ఇద్దరూకలిసి వెళ్లి ఉంటా రు అనడానికి ఏ మాత్రం ఆధారం దొరకడం లేదు.". అన్నాడు మునసబు గిరి వెలిగించిన వెంకటప్పయ్య.

"పైగా మన వెంకటసత్యానందం. లక్షలు ముట్ట చెప్పి తన అడ్డు కూడా లేకుండా చేస్తానని మనందరి ఎదురు గానే కదా సుమిత్రకు చెప్పాడు.. అలాంటప్పుడు ఆ ఐశ్వర్యాన్ని వదులుకొని దిక్కుమాలిన జీవితం అను భవించడానికి ఇష్టపడే వారు పిచ్చివాళ్ళ లో సైతం ఉండరు.".. అన్నాడు మరో పెద్ద సింహాచలం.

"కృష్ణమాచార్యులుగారు.. నేను శివరాత్రికి శ్రీశైలం వెళ్ళాను. అక్కడ ఓ అద్భుతం చూసి నా సెల్ కెమెరా లో బంధించాను. అది ఊరివారు ఎవ్వరికి చూపించ కూడదనిది, చెప్పకూడనిది. దైవ సమానులైన మీకు మాత్రమే చూపించాలని చెప్పాలని వచ్చానండి." మహదానందంగా అన్నాడు చక్రవాకం.

చేసేదిలేక అర్జునరావు అన్న సూర్య.. బావమరిది చక్రవాకం తో సహా అందరూ పోలీస్ కంప్లైంట్ ఇచ్చి ఎవరి ఇళ్లకు వాళ్ళు వెళ్ళిపోయారు.

★★★★★

ఆరు నెలలు గడిచింది.

అర్జునరావు.. సుమిత్ర జాడ తెలియలేదు.పోలీస్ ఎంక్వైరీ కొనసాగుతూనే ఉంది

ఆ ఊరి వారందరూ ఎక్కడికి వెళ్ళినా వాళ్ళిద్దరు గురించి వివరాలు సేకరించే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు.

శివరాత్రి... దాటిపోయి రెండు రోజులు అయింది.

ఆ రోజు భక్తులు ఎవరూ లేని సమయంలో అర్జున రావు బామ్మర్ది చక్రవాకం విష్ణాలయం సమీపించాడు. కృష్ణమాచార్యులుగారి దగ్గర కూర్చున్నాడు ప్రశాం తంగా.

"కృష్ణమాచార్యులుగారు.. నేను శివరాత్రికి శ్రీశైలం వెళ్ళాను. అక్కడ ఓ అద్భుతం చూసి నా సెల్ కెమెరా లో బంధించాను. అది ఊరివారు ఎవ్వరికి చూపించ కూడదనిది, చెప్పకూడనిది. దైవ సమానులైన మీకు మాత్రమే చూపించాలని చెప్పాలని వచ్చానండి." మహదానందంగా అన్నాడు చక్రవాకం.

"ఏమిటి రా అది..అంత గొప్ప విషయమా.."మరింత ఆనందంగా చూశారు..కళ్లు పెద్దవి చేసుకుని సెల్లులో చక్రవాకం చూపిస్తున్న పిక్స్ వైపు.

" ఏమిట్రా ఇది.. వీరిద్దరూ మీ అక్క బావ కదూ...".. ఆనందం పొంగిపోతూ అడిగారు.

" ఉన్నారు ఆచార్యులుగారు. మా అక్క.. బావగారు క్షేమంగా ఉన్నారు.శ్రీశైలం లో మనుషులకు కనిపించని దూరం లో నాలుగు ఆకులతో పాతగుడ్డలతో చిన్న గుడిసె లాంటిది వేసుకుని వాళ్ళ బ్రతుకు వాళ్ళు బ్రతు కుతున్నారు.,నేను దూరం నుండి అంతా గమనిం

సాహితి సామ్రాట్ కథలు

# పెళ్లినాటి ప్రమాణాలు

రెండవ బహుమతి పొందిన కథ

చాను. ఆ దేవుని దయ వల్ల ఇద్దరూ ఆరోగ్యం గా ఉన్నారు .

మధ్యాహ్నం వరకు గుడి దగ్గరలో కూర్చుంటూ భక్తులు ఇచ్చిన కొబ్బరిముక్కలు, దేవుని ప్రసాదం తింటూ బ్రతికేస్తున్నారు. మధ్యాహ్నం దగ్గరలో ఉన్న కొండ ప్రాంతం తిరుగుతూ రకరకాల పువ్వులు, పత్రి కోసు కొచ్చి భక్తులకు అమ్ముతూ చిన్న వ్యాపారం కూడా చేసుకుంటున్నారు. ఆ రకంగా వాళ్ళు శారీరిక వ్యా యామం కూడా పొందుతున్నారు. వాళ్ళ మానసిక ఆనందం, నవ్వులు చూస్తే నాకు వాళ్ళ దగ్గరే ఉండి పోవాలనిపించింది. అంత తన్మయత్వంలో బ్రతికేస్తు న్నారు.

అవును కృష్ణమాచార్యులు గారు.. ఇక్కడకు వస్తే తెలుసున్న ఈ మనుషుల మధ్య అంత ఆనందంగా గడపలేరు. ఆరోగ్యం కూడా పొందలేరు.. ప్రతి నిమిషం గత జీవితాన్ని గుర్తు చేసుకుంటూ మనోవేదనతో గడ పడంకన్నా వాళ్ళిద్దరుకు అదే సరైన స్థానం అని నేను పలకరించలేదు.

కుళ్ళు కుట్రలతో నిండిన ఈ భూప్రపంచంలో వాళ్లకు అంత కన్నా పవిత్రమైన ప్రదేశం ఉండదనీ నా మన సుకు తోచింది. వాళ్ళిద్దరినీ చల్లగా చూడమని ఆ శివుడికి ఒక నమస్కారం పెట్టి.. వాళ్లకు తెలియకుండా కొన్ని ఫొటోస్ తీసుకుని వచ్చాను." చక్రవాకం ఆనంద భాష్పాలతో ఊగిపోతూ చెప్పాడు..

అంతా విన్న కృష్ణమాచార్యులు గారు.."భగవంతుడు ఉన్నాడురా చక్రవాకం. నేను పెళ్లి చేసిన నాటి వేద మంత్రాలు వృథా కానివ్వలేదు మీ అక్క..సుమిత్ర. ఆ మంత్రాలకి విలువ లేకుండా చేస్తున్న మాలోకపు భూ లోకంరా మనది. అలాంటి ఈ లోకంలో ఆ మంత్రాల అర్థం తెలియకపోయినా ఆ మంత్రాలకే కొత్త ప్రాణం పోసిన మహాసాధ్వి రా మీ అక్క. కనపడకుండా కుటిలత్వపు పనులు చేసేవాళ్ళు, కులట కులట అని వాగేవాళ్లు.. అందరి నోళ్ళు మూయించిన ఉత్తమురాలురా మీ అక్క.

సమాప్తం

## పాఠకులకు విజ్ఞప్తి

సుమతి సకుటుంబ వార పత్రికకు పాఠకులే మూల స్తంభాలు . మీరిచ్చే ప్రోత్సాహమే సుమతికి ఆయువు . మీరు కట్టే చందాలే సుమతికి ఆధరవు. అందుకనే పాఠకుల అభిప్రాయాలకు సుమతి ఎప్పుడు అత్యంత విలువనిస్తుంది. కావున సుమతి పాఠకులు తమ తమ అభిప్రాయాలను ఈ కింది మెయిల్ కు పంపండి . పాఠకుల కోసం ఇకనుండి ఒక పేజిని కేటాయించటం జరుగుతుంది. పాఠకుల అభిప్రాయాలతో పాటుగా photo కుడా ప్రచురించ బడును.

ఉత్తమ అభిప్రాయానికి రు 116 /– బహుమతిగా ఇవ్వ బడును .

sumathi.salahaalu@gmail.com

దసరా కథల పోటీలో గెలుపొందిన కథలు

# ఫ్లాట్ నెంబర్ 505

కథ

బహుమతి పొందిన కథ






విజయానంద్ దెందులూరి

"ఇన్స్పెక్టర్…ఈ కేసు మన డిపార్ట్మెంట్ కే ఒక సవాల్ గా ఉంది… ఫ్లాట్ నెంబర్ 505 లో అనుమానాస్పద పరిస్థితుల్లో చనిపోయిన ఆమెది హత్యా లేక ఆత్మహత్యా…తేలాల్సి ఉంది. ఐ నో ఎబౌట్ యువర్ కాలిబర్… మీరే దీనిని ఛేదించగలరన్న నమ్మకం ఉంది నాకు…అందుకే ఈ కేసు మీకు అప్పగిస్తున్నాను. వెంటనే మీ ఇన్వెస్టిగేషన్ ప్రారంభించండి…ఒక పక్క పైనించి, మరొక పక్క మీడియా నించి చాలా వత్తిడి వస్తోంది…మేకిట్ ఫాస్ట్…" అంటూ ఎస్పీ కిషోర్ ఇన్స్పెక్టర్ విక్రమ్ ని ఆదేశించాడు.

"ఎస్ సార్…మీకు నామీద ఉన్న నమ్మకానికి చాలా థాంక్స్… తప్పకుండా నా శాయశక్తులా ప్రయత్నించి మిస్టరీని ఛేదిస్తాను

దసరా కథల పోటీలో గెలుపొందిన కథలు

# ఫ్లాట్ నెంబర్ 505

బహుమతి పొందిన కథ

సార్..." అన్నాడు విక్రమ్ సెల్యూట్ చేస్తూ.

"ఫ్లాట్ లో వివాహిత అనుమానస్పద మరణం...ఆమె భర్త ఊర్లో లేని సమయంలో ఇలా జరగడం అనేక అనుమానాలకు దారితీస్తోంది...ఆమెది హత్యా...ఆత్మహత్యా... కుటుంబ తగాదాలు లేక వివాహేతర సంబంధాలు కారణమా... ఉత్కంఠ రేపుతున్న యువతి మరణం..." టివి లలో బ్రేకింగ్ న్యూస్...

"పోస్ట్ మార్టం రిపోర్ట్ వస్తేనే గాని ఏమీ చెప్పలేమంటున్నారు పోలీసులు..." లైవ్ లో వివాహిత చనిపోయిన ఫ్లాట్ నుండి గ్రౌండ్ రిపోర్ట్ ఇస్తున్న కొన్ని టివి ఛానెల్స్. ఇన్స్పెక్టర్ విక్రమ్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నాడు.

ఒక ఇరవై ఫ్లాట్స్ ఉన్న అపార్ట్మెంట్ అది. అయిదవ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నెంబర్ 505 లో ఈ సంఘటన జరిగింది.

అప్పటికే క్లూస్ టీం, ఫోరెన్సిక్ నిపుణులు, ఫొటో గ్రాఫర్ వచ్చి తమ పని మొదలెట్టారు.

గదిలో ప్రతీ అంగుళం క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అనుమానంగా కనిపించిన వస్తువులను, వేలి ముద్రలను సేకరిస్తున్నారు.



ఇన్స్పెక్టర్ విక్రమ్ ఫ్లాట్ లోకి వెళ్ళి అన్ని జాగ్రత్తగా పరిశీలిస్తున్నాడు. బెడ్ రూంలో బెడ్ మీద ఆ యువతి శరీరం బోర్లా పడి ఉంది. వొంటిమీద బట్టలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. క్లూస్ టీం వారిని అడిగి వివరాలు తెలుసుకుంటున్నాడు. బహుశా మధ్యాహ్నం మూడు, నాలు మధ్యన ఆమె చనిపోయి ఉండొచ్చని భావిస్తున్నారు.

"ఓకే...బాడీని పోస్ట్ మార్టం కి తీసుకెళ్ళండి...నేను కాసేపట్లో వస్తాను" అంటూ ఫ్లాట్ బయటికి వచ్చి, ఆ ఫ్లోర్లో ఎదురుగాను, పక్కన ఉన్న ఫ్లాట్స్ లోకి వెళ్ళి, వారినుండి సమాచారం సేకరిస్తున్నాడు విక్రమ్. కింద సెల్లార్ లోకి వచ్చి, వాచ్మెన్ రాజుని అడిగి మరికొంత సమాచారం తీసుకున్నాడు.

ఆ ఫ్లాట్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ అరవింద్ దనీ, అతని భార్య శ్వేత గృహిణి అని, ఇద్దరూ చాలా అన్యోన్యంగా ఉంటారని, అందరితోనూ చాలా బాగుంటారని, వారికి తెలిసినంతవరకూ ఇద్దరి మధ్యనా ఎలాంటి విభేదాలు కానీ గొడవలు కానీ లేవని వాళ్ళు చెప్పారు. వారి ఫోన్ నెంబర్లను అడిగి తీసుకున్నాడు విక్రమ్.

వాచ్మెన్ రూంలో ఉన్న సీసీ కెమెరా ఫుటేజ్ ని తీసుకున్నాడు. అయితే, సిసి నెట్ వర్క్ రెండు రోజులనుండి పనిచేయడం లేదని, కంపెనీ వారికి కంప్లైంట్ కూడా ఇచ్చామని, వాళ్ళు ఇంకా బాగు

దసరా కథల పోటీలో గెలుపొందిన కథలు

# ఫ్లాట్ నెంబర్ 505

బహుమతి పొందిన కథ

చేయడానికి రాలేదని చెప్పాడు వాచ్మెన్ రాజు. అతనిని ఇంకా కొన్ని వివరాలు అడిగి తెలుసుకుని, పోలీస్ స్టేషన్ కి బయల్దేరాడు విక్రమ్.

★★★★★

"సార్...నా పేరు అరవింద్... చనిపోయిన శ్వేత నా భార్య. నేను ఆఫీస్ పనిమీద రెండురోజుల క్రితం బెంగుళూరు వెళ్ళాను. ఈవినింగ్ అక్కడ టివిలో ఈ షాకింగ్ న్యూస్ చూసి వెంటనే బయలుదేరి వచ్చాను. ఫ్లైట్ దిగగానే మీ ఫోన్ వచ్చింది...ఏమిటి సార్ ఇది... ఏమైంది అసలు...నా శ్వేత ఎందుకు చనిపోయింది..." ఉద్వేగంతో వస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ ఇన్స్పెక్టర్ విక్రమ్ ని అడిగాడు అరవింద్.

"రండి కూర్చోండి...చూడండి మిస్టర్ అరవింద్, ఆమెది సహజం మరణం కాదు. వెరీ సారీ టు సే యువర్ వైఫ్ వజ్ కిల్డ్...ఇంతకు ముందే పోస్ట్ మార్టం రిపోర్ట్ వచ్చింది...ఇంక ఆమె మరణ విషయంలో చెప్పాల్సింది మీరే... మాకన్నా మీకే అన్నీ తెలుసు... దయచేసి మాతో కోపరేట్ చేసి ఏదీ దాచకుండా అన్నీ చెప్పండి... లేకపోతే మా పంథాలో మేం నిజాలు రాబట్టాల్సి వస్తుంది. మీకు ఎవరైనా శత్రువులు ఉన్నారా...మీకు ఎవరిమీదైనా అనుమానం ఉందా... ఎందుకంటే, మా ఇన్వెస్టిగేషన్ మీరు చెప్పే విషయాల మీదే ఆధారపడి ఉంటుంది..." అన్నాడు విక్రమ్.

"ఆ...ఏంటి సార్ మీరనేది...శ్వేత హత్య చేయబడిందా...అయ్యో ...చీమకైనా కీడు తలపెట్టని ఆమె కెందుకు ఈ గతి పట్టింది... తప్పకుండా సార్...ఈ విషయంలో నా సహకారం ఎప్పుడూ ఉంటుంది...మాకు ఎవరు శత్రువులు లేరు... అలాగే నాకు ఎవరిమీద అనుమానం కూడా లేదు..." అన్నాడు అరవింద్.

"అవునా...మరి వంశీ ఎవరు...? అతనికి మీకు ఏమిటి సంబంధం...?" సూటిగా అరవింద్ కళ్ళలోకి చూస్తూ అడిగాడు విక్రమ్.

"వంశీ ఆఫీసులో నా కొలీగ్... మా ఫ్యామిలీ ఫ్రెండ్...నాకు తమ్ముడు లాంటివాడు. అంతేకాదు, అతనికి మా మరదలుతో పెళ్ళి కూడా నిశ్చయం అయింది. అయినా అతని గురించి ఎందుకు అడుగుతున్నారు..."

"ఏమీలేదు...మీరు ఇంట్లో లేకపోయినా, అతను మీ ఇంటికి రావడాన్ని ఏవిధంగా అనుకోవాలి...మీ ఆవిడ ఒంటరిగా ఉన్నప్పుడు అతను మీ ఇంటికి రావాల్సిన అవసరం ఏముంటుంది..."

"చెప్పాను కదా సార్...అతను మా ఫ్యామిలీ మెంబర్ కిందే లెక్క... బెంగుళూరు వెళ్ళేముందు నేనే అతనిని శ్వేత ఒంటరిగా ఉంటుంది, కొంచెం కనిపెట్టుకొని ఉండమని చెప్పాను..." అన్నాడు అరవింద్.

"మరి శ్వేత హత్య విషయం ఈపాటికి అతనికి తెలిసే ఉంటుంది కదా...మరి ఇప్పటిదాకా ఎందుకు రాలేదు...కనీసం మీకు ఫోన్ చేసి చెప్పాడా..."

"లేదు సార్...నాకు ఈ విషయం తెలియగానే, ముందు వంశీకి ఫోన్ చేసాను. కానీ అతని ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది... ఇప్పటికీ చాలా సార్లు చేసాను...కాల్ బేక్ చేస్తాడని చూసాను. ఆఫీసుకి ఫోన్ చేస్తే, ఈరోజు వంశీ ఆఫీస్ కి రాలేదని తెలిసింది...నాకు కంగారుగా ఉంది వంశీకి ఏమైనా ఉంటుందా అని..."

"వెరీ సింపుల్ ... మీరు ఎంతగానో నమ్మిన వంశీ, శ్వేతా మధ్యన ఏదో గొడవ జరిగి ఉండవచ్చు...ఆ కోపంలో వంశీ శ్వేతని హత్య చేసి పారిపోయి ఉండొచ్చు... ఎందుకంటే, మీ వాచ్మెన్ చెప్పిన దానిని బట్టి, ఆమె హత్యకు ముందు వంశీయే మీ ఫ్లాట్ కి వచ్చాడు.

అతనే ఈ హత్య చేసి ఉంటాడని నా అనుమానం. అతని ఫోన్

దసరా కథల పోటీలో గెలుపొందిన కథలు

# ఫ్లాట్ నెంబర్ 505

బహుమతి పొందిన కథ

"అవునా...! మంచి వార్త చెప్పారు. అయితే ఒకసారి అతన్ని మనింటికి లంచ్ కో డిన్నర్ కో పిలవండి. అతన్ని చూసినట్లూ వుంటుంది...అతని గురించి, వాళ్ళ ఫామిలీ గురించి కూడా వివరాలు తెలుసుకోవచ్చు. అతని మాటలనిబట్టి, ఆ అబ్బాయి ఎలాంటివాడో అంచనా వేయొచ్చు. ముందు మనకి నచ్చితే తరవాత బాబయ్యావాళ్ళకి చెప్పొచ్చు. ఏమంటారు..." అంది శ్వేత

కాల్ లిస్ట్ లో కూడా మీ నెంబర్ తో పాటు మీ మిసెస్ నెంబరే ఎక్కువ సార్లు ఉంది. అతని ఫ్లాట్ కి వెళ్తే, లాక్ చేసి ఉంది... ప్రస్తుతం మా టీం అతనిని పట్టుకోడానికి సెర్చింగ్ ఆపరేషన్ లో ఉన్నారు..."

"లేదు సార్...! ఎక్కడో ఏదో పొరబాటు జరిగి ఉంటుంది... వంశీ ఎప్పటికీ అలా చేయడు... బహుశ అతను కూడా ఏదైనా ప్రమాదంలో ఉన్నాడేమో అన్న భయం కలుగుతోంది...వంశీని ఎలాగైనా ట్రేస్ చేయండి... అతను దొరికితే అన్ని వివరాలు తెలుస్తాయి...ఎవరో కావాలనే అతనిని ఇందులో ఇరికించారని అనిపిస్తోంది..."

"యూ మే బీ కరెక్ట్... ప్రస్తుతం మేము అదే పనిలో ఉన్నాము... ఓకే...మీరు వెళ్ళవచ్చు...కానీ మా విచారణ పూర్తయ్యేవరకు మీరు మాకు అందుబాటులో ఉండాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరు దాటి వెళ్ళకూడదు.

మేము రమ్మన్నప్పుడు రావాలి. తెలిసిందా...మార్చురీ లో శ్వేత గారి బోడి ఉంది. అక్కడ ఫార్మాలిటీస్ పూర్తిచేసి, బాడీని మీరు తీసుకెళ్ళొచ్చు..." అని, అరవింద్ ని పంపించాడు విక్రమ్. జరగవలసిన కార్యక్రమాలన్నీ పూర్తి చేసి సాయంత్రానికి ఇల్లు చేరుకున్నాడు అరవింద్. అతని తల్లిదండ్రులు, అత్తమామలు అందరూ వచ్చారు. శ్వేత ఎందుకు హత్య చేయబడింది అనేది వారికి ఎంతో ఆలోచించినా తోచడం లేదు. ఇన్స్పెక్టర్ విక్రమ్ చెప్పినట్లు ఒకవేళ వంశీయే ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడా...అందుకే కనిపించ కుండా ఎటైనా పారిపోయాడా...అనే అనుమానాలు కలుగుతున్నాయి... కానీ అరవింద్ మట్టుకు వంశీ ఈ పని చేసి ఉండడని గట్టిగా నమ్ముతున్నాడు.

★★★★★★

ఒక సంవత్సరం ముందు... "శ్వేతా...అన్నట్టు చెప్పడం మర్చిపోయాను. మా ఆఫీసులో, నా టీమ్ లో వంశీ అని కొత్తగా ఒకతను చేరాడు మొన్న. మంచి మెరిట్లో సెలక్టయ్యాడు. కత్తిలాంటి కుర్రాడు. అందరూ నన్ను సార్ అని పిలిస్తే ఇతనొక్కడే అన్నయ్యా అని పిలుస్తాడు. నేనంటే అంత అభిమానం అతనికి. మంచి పెళ్ళికొడుకు. మీ బాబయ్యగారమ్మాయికి సంబంధాలు చూస్తున్నారన్నావు కదా...అతన్ని సజెస్ట్ చేయొచ్చు. ఏమంటవు...?" అనడిగాడు అరవింద్ రాత్రి భోజనం చేస్తూ తన భార్య శ్వేతని.

"అవునా...! మంచి వార్త చెప్పారు. అయితే ఒకసారి అతన్ని మనింటికి లంచ్ కో డిన్నర్ కో పిలవండి. అతన్ని చూసినట్లూ వుంటుంది...అతని గురించి, వాళ్ళ ఫామిలీ గురించి కూడా వివరాలు తెలుసుకోవచ్చు. అతని మాటలనిబట్టి, ఆ అబ్బాయి ఎలాంటివాడో అంచనా వేయొచ్చు. ముందు మనకి నచ్చితే తరవాత బాబయ్యావాళ్ళకి చెప్పొచ్చు. ఏమంటారు..." అంది శ్వేత పెరుగు వడ్డిస్తూ.

"గుడ్ ఐడియా... అయితే రేపు వచ్చే సండే లంచ్ కి పిలుస్తాను. కాబోయే పెళ్ళికొడుకుకి బాగా మర్యాద చెయ్యాలి మరి" అన్నాడు నవ్వుతూ.

★★★★★

అరవింద్ ఒక సాఫ్ట్ వేర్ కంపెనీలో టీమ్ లీడర్ గా పనిచేస్తున్నాడు.




**బహుమతి పొందిన కథ**

# ఫ్లాట్ నెంబర్ 505

ఏడాది క్రితమే శ్వేతతో పెళ్ళయింది. శ్వేత డిగ్రీ చేసి, వాళ్ళ ఊరిలోనే ఒక ప్రైవేటు స్కూల్ లో టీచర్ గా పనిచేసేది. పెళ్ళయ్యాకా ఉద్యోగం మానేసి అరవింద్ తో హైదరాబాద్ కాపురానికి వచ్చేసింది.

సాధారణంగా అరవింద్ ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడడు. అలాగే అంత చనువుగా మూవ్ అవడు కూడా. అతనిపనేదో చూసుకుంటాడు. ఎవరి విషయాలలో జోక్యంచేసుకోడు. అలాగే తన పర్సనల్ విషయాలలో ఎవరినీ రానివ్వడు. అందుకే అతనికి పెద్దగా స్నేహితులు కూడా ఎక్కువ లేరు. శ్వేతకి మటుకు ఎటువంటి లోటూ రాకుండా చూసుకుంటాడు. శ్వేత మనస్తత్వం అతనికి పూర్తిగా వ్యతిరేకం. అంటే, తనకి అందరితోనూ కలుపుగోలుగా, చనువుగా ఉండడం ఇష్టం. మంచి మాటకారి. తనమాటలతో ఎవరినైనా తనవైపు తిప్పుకోగల నేర్పరి. ఎదుటి మనిషి మాట్లాడకపోయినా, తనే మాట్లాడుతూ వాళ్ళతోకూడా మాట్లాడించే నైపుణ్యం వుంది ఆమెలో. అంతే కాకుండా, ఆమెది సహజ సౌందర్యం. కొత్తవాళ్ళెవరైనా ఒకసారి చూస్తే, చూపు మరల్చుకోలేరు. పచ్చనైన శరీరఛాయకి తగ్గ పొందికైన రూపం. యౌవన సంపదతో, అవయవ సౌష్టవంతో పుష్టిగా కనిపించే రామప్ప గుడిమీద చెక్కిన శిల్పం లాంటి సౌందర్యవతి. అంత అందమైన శ్వేతను కనీసం ఒక్కసారైనా ఆమె అందం గురించి పొగడని అరవింద్ లో అదొక్కటే ఆమెకి నచ్చనిది. కానీ, ఎప్పుడూ ఆ విషయంలో తన అసంతృప్తిని గురించి భర్తకి చెప్పలేదు.

ఎందుకంటే, తనని ప్రాణ ప్రదంగా చూసుకునే భర్త దొరికాడని అంతకంటే తనకేం కావాలి అని సంతృప్తి పడుతుంది శ్వేత.

★★★★★★

"రా వంశీ...కూర్చో..." అంటూ ఇంటికి వచ్చిన వంశీని లోనికి ఆహ్వానించాడు అరవింద్.
"థాంక్యూ అన్నయ్యా...మీ ఫ్లాట్ చాలా బాగుంది" అన్నాడు సోఫాలో కూర్చుంటూ.
లోపల్నించి శ్వేత మంచినీళ్ళగ్లాసుతో వచ్చింది.

"నా భార్య శ్వేత...! నీకు చెప్పానే వంశీ అనీ, ఇతనే...!" అంటూ ఇద్దరినీ పరిచయం చేసాడు అరవింద్.

"నమస్తే వదినా...!" అంటూ లేచి నిలబడి తనతో తెచ్చిన స్వీట్ పాకెట్ ఆమె చేతికందించాడు వంశీ. అలా అందించినప్పుడు ఆమె చేతివేళ్ళ స్పర్శకి ఏదో తెలియని అనుభూతిని పొందాడు.

"థాంక్స్...! అయినా, ఇప్పుడు ఎందుకండీ ఇవన్నీ..." అంటూ తీసుకుంది నవ్వుతూ శ్వేత అతని వంక చూస్తూ. వంశీ ఆరడుగుల పొడుగుతో, విశాలమైన ఛాతితో మంచి శరీర ఛాయతో చూపరులను ఆకట్టుకునే అందమైన విగ్రహం. 'అందగాడే..' అనుకుంది మనసులో.

ఆమె అందానికి ఫిదా అయి, ఆమెనే ఒక్క క్షణం చూస్తూ ఉండిపోయాడు వంశీ.

'ఇంటిని చూసి ఇల్లాలిని చూడాలన్నారు...ఇల్లు ఇంత బాగా తీర్చిదిద్దిందంటే, ఆమె ఎలా ఉంటుందో ముందే ఊహించుకున్నా...తన ఊహలకి మించి ఉంది ఆమె అందం. ఏమైనా అన్నయ్య చాలా అదృష్టవంతుడు' అనుకున్నాడు మనసులోనే వంశీ.

"వంశీ...నీ గురించి కొంతవరకూ తెలుసును. మీ ఫామిలీ గురించి కూడా తెలుసుకోవాలని ఉంది. చెప్తావా నీకు అభ్యంతరం లేకపోతే..." అన్న అరవింద్ మాటలకి ఈలోకంలోకి వచ్చాడు వంశీ.




# ఫ్లాట్ నెంబర్ 505

**బహుమతి పొందిన కథ**

రాత్రి రూంలో పడుకున్న వంశీకి శ్వేత గుర్తుకొస్తోంది. ఎందుకో ఎంత వద్దనుకున్నా, ఆమె రూపం, మాట అతనికి నిద్రపట్టనీయడంలేదు. ఇంతకుముందు చాలా మంది అమ్మాయిలనే చూసాడు. కానీ ఎవరిమీదా ఇలాంటి భావన రాలేదు. ఆమె తీక్షణమైన చూపులు, మాటలూ పదేపదే మనసులో అలజడిచేస్తూ, కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

"అ...తప్పకుండా అన్నయ్యా...! మా నాన్నగారు స్కూల్ టీచర్ గా పనిచేస్తున్నారు. ఇంకో మూడేళ్ళలో రిటైర్ అవుతారు. అమ్మ హౌస్ వైఫ్...నాకు ఒక తమ్ముడు, ఒక చెల్లెలూ ఉన్నారు. తమ్ముడు బి.టెక్ థర్డ్ ఇయర్, చెల్లాయి డిగ్రీ సెకండియర్ చదువుతున్నారు. మాకు మా ఊళ్ళో సొంత ఇల్లు ఉంది. ఇది మా ఫ్యామిలీ గురించి టూకీగా" అన్నాడు వంశీ.

"మీ నాన్నగారు టీచరా...నాకు టీచింగ్ ప్రొఫెషనల్స్ అంటే చాలా గౌరవం, ఇష్టంకూడా. అందుకే నేను కూడా కొన్నాళ్ళు టీచర్ గా పనిచేసాను" అంది శ్వేత.

"అవునండి... మా చెల్లాయిని కూడా టీచర్ ని చేయాలని మా నాన్నగారి కోరిక. అందుకే డిగ్రీ చదివిస్తున్నారు" అన్నాడు వంశీ.
"గుడ్...ఇప్పుడు నీకు ఉద్యోగం కూడా వచ్చింది కదా...మరి నీకు పెళ్ళిచేయాలని మీ ఇంట్లో వాళ్ళు ఏమైనా అనుకుంటున్నారా..." అనడిగాడు అరవింద్.

"ఏమో...ఇంకా తెలీదు. నాకైతే ఇంకో రెండుమూడేళ్ళు ఆగుదామని ఉంది. జీవితంలో పూర్తిగా స్థిరపడ్డాకానే పెళ్ళి ఒదామనుకుంటున్నాను" అన్నాడు వంశీ.

"ఏంలేదు...మా చెల్లెలు, అంటే మా బాబాయ్ గారమ్మాయి పెళ్ళికి ఉంది. సంబంధాలు చూస్తున్నారు. మీలాంటి మంచి అబ్బాయి కోసం చూస్తున్నారు. అంచేత మీకు ఓకే అయితే మావాళ్ళకి చెప్తాను..." అంది శ్వేత.

"అలాగా... నాకు కొంచెం టైమివ్వండి. ఆలోచించుకుని చెప్తాను..." అన్నాడు.

"సరే...! భోజనాలకి లేవండి. ఇప్పటికే ఆలస్యమైంది..." అంది శ్వేత కిచన్ లోకి వెళ్తూ. అరవింద్, వంశీ లేచి డైనింగ్ టేబుల్ దగ్గరకి వెళ్ళారు.

★★★★★★

రాత్రి రూంలో పడుకున్న వంశీకి శ్వేత గుర్తుకొస్తోంది. ఎందుకో ఎంత వద్దనుకున్నా, ఆమె రూపం, మాట అతనికి నిద్రపట్టనీయడంలేదు. ఇంతకుముందు చాలా మంది అమ్మాయిలనే చూసాడు. కానీ ఎవరిమీదా ఇలాంటి భావన రాలేదు. ఆమె తీక్షణమైన చూపులు, మాటలూ పదేపదే మనసులో అలజడిచేస్తూ, కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

'ఈ పెళ్ళి సంబంధం వంకతో ఆమెతో ఉన్న పరిచయాన్ని ఇంకా పెంచుకుని, ఆమెకు దగ్గరవ్వాలి. ఎందుకో ఆమె కూడా నామీద ఏదో ప్రత్యేక మైన ఇంట్రెస్ట్ చూపిస్తున్నట్లుగా అనిపిస్తోంది' అనుకుంటూ నెమ్మదిగా నిద్రలోకి జారాడు వంశీ.

★★★★★★

"వంశీ...రేపు శ్వేత పుట్టినరోజు. ఈవినింగ్ ఆమె బర్తడే సెలబ్రేట్ చేసుకుంటానంది. నిన్ను తప్పకుండా రమ్మని చెప్పింది. ముగ్గరం ఏదైనా మాల్ కి వెళ్ళి, సరదాగా టైం స్పెండ్ చేద్దాం...రాత్రి అక్కడే డిన్నర్ చేసి వద్దాం. వీలైతే నైట్ షో మూవీకి కూడా వెళ్ళొచ్చు...ఏమంటావు..." అన్నాడు అరవింద్ ఆఫీసులో లంచ్ అవర్ లో వంశీతో.

"ఓ...అలాగా...రేపు వదిన పుట్టినరోజా...తప్పకుండా

దసరా కథల పోటీలో గెలుపొందిన కథలు

# ఫ్లాట్ నెంబర్ 505

బహుమతి పొందిన కథ

వస్తాను..." అన్నాడు వంశీ.

★★★★★★

మర్నాడు సాయంత్రం ఐదింటికి అరవింద్ ఇంటికి వచ్చాడు వంశీ. అప్పటికే అరవింద్ రడీ అయి హాల్లో సోఫాలో కూర్చుని ఉన్నాడు.

"హలో...రా వంశీ...! నీ కోసమే చూస్తున్నా..." అన్నాడు వంశీని చూడగానే అరవింద్.

"అవునా...ఏదీ వదిన ఇంకా రడీ అవుతోందా..." అన్నాడు శ్వేతని చూడాలనే ఆత్రుతతో.

"హా...ఈ ఆడవాళ్లు మేకప్ కి ఎంత టైం తీసుకుంటారో వాళ్ళకే తెలీదు. ఐదు నిముషాలంటారు... ఐదు గంటలైనా బయటికి రారు..." అన్నాడు నవ్వుతూ.

"ఆ...నేను రడీ...ఓ...వంశీకూడా వచ్చేసాడా...వెరీగుడ్... బయల్దేరదామా...!" అంది శ్వేత చీర కుచ్చిళ్ళు సవరించుకుంటూ గదిలోంచి వస్తూ.

ఎల్లో కలర్ మీద గ్రీన్ డిజైన్ ప్రింటెడ్ శారీ, గ్రీన్ కలర్ బ్లౌజ్... లూజుగా వదిలిన జుట్టు, జలపాతంలా జాలువారుతూ పిరుదలను తాకుతోంది. అలా వయ్యారంగా నడుచుకుంటూ వస్తున్న శ్వేత కనిపించగానే, అలాగే ఆమెకేసి చూస్తూ ఉండిపోయాడు వంశీ...అందంగా చెక్కిన శిల్పానికి పల్చటి చీర చుట్టినట్లు... ఆమెకట్టుకున్న చీర ఆమె వొంటికి అతుక్కుపోయి, శరీరంలోని వంపులు ఆమె శరీరాకృతిని బహిర్గతం చేస్తున్నాయి. పమిట చాటున దాచలేని ఎత్తైన గుండ్రటి వక్షద్వయ సోయగం, లోనెక్ బ్లౌజ్ అంచులోంచి బయటకు ఉబికి వస్తున్న యద పొంగులు, సన్నని నడుము కి పొట్టభాగానికి మధ్యన ముడతలూ, చీర బొడ్డు కిందకి కట్టడంవలన నగ్నంగా కనిపించే విశాలమైన పల్చటి పొట్ట, మధ్యలో లోతైన బొడ్డు...చూస్తున్న వంశీని పిచ్చివాడిని చేస్తున్నాయి. వెంటనే తేరుకుని.....

"విష్ యూ వెరీ మెనీ హేపీ రిటర్న్స్ ఆఫ్ ద డే...విష్ యు ఎ వెరీ హేపీ బర్తడే శ్వేత వదినా..." లేచి, ఆమెకి ఎదురెళ్ళి షేక్ హేండ్ ఇస్తూ విష్ చేసాడు వంశీ.

"ఓ...థాంక్యూ సోమచ్ వంశీ గారూ...!" అంది అతని చేతిని సున్నితంగా నొక్కుతూ.

"హా...హియర్ ఈజ్ ఎ స్మాల్ గిఫ్ట్ ఫర్ యూ..." అంటూ జేబులోంచి ఒక పేకట్ తీసి ఇచ్చాడు.

"ఓ...థాంక్యూ... వాటీస్ దిస్...?" అనడిగింది.

"ఓపెన్ చేసి చూడండి..." అన్నాడు.

శ్వేత గబగబా పేకెట్ విప్పింది. ఒక చిన్న పెట్టె...అందులో ఒక స్మార్ట్ వాచ్...

"ఓ...వెరీనైస్...రియల్లీ ఐ లైకిట్ ...!" అంది దానిని చూస్తూ. "మీరిచ్చిన గిఫ్ట్ కదా...మీరే పెట్టండి..." అంది చెయ్యి చాపుతూ.

"ఓ...ఇట్స్ మై ప్లజర్...!" అంటూ ఒకచేతితో ఆమె మునివేళ్ళని పట్టుకుని, రెండో చేతితో వాచి పెట్టాడు ఆమె ఎడమ చేతికి. అలా ఆమె చేయి పట్టుకున్నపుడు మృదువైన ఆమె చేతి స్పర్శకి వంశీ శరీరం పులకించి, మనసు ఆనందంతో నిండిపోయింది. "థాంక్యూ వంశీ...

ఎప్పట్నుంచో స్మార్ట్ వాచ్ నుక్కోవాలనుకుంటున్నాను. అరవింద్ ని చాలాసార్లు అడిగాను. అయినా నా కోరిక తీరలేదు. ఈరోజు నాకిష్టమైన గిఫ్ట్ ఇచ్చినందుకు మీకు ఎలా థాంక్స్ చెప్పాలో తెలియడంలేదు...రియల్లీ ఐయామ్ వెరీ హేపీ..." అంది శ్వేత ఆనందంగా...

దసరా కథల పోటీలో గెలుపొందిన కథలు

# ఫ్లాట్ నెంబర్ 505

**బహుమతి పొందిన కథ**

“నా గిఫ్ట్ మీకు ఇంత స్పెషల్ అనుకోలేదు వదినా...ఐయామ్ లక్కీ...!” అన్నాడు వంశీ.
“సరే...ఇంక బయల్దేరదామా...” అన్నాడు అరవింద్ లేస్తూ...
ముగ్గురూ అరవింద్ కారులో బయలుదేరారు ఇనార్బిట్ మాల్ కి.

మాల్ అంతా తిరిగి, చివరికి థర్డ్ ఫ్లోర్ లో ఉన్న ఫుడ్ కోర్ట్ లో కూర్చున్నారు ముగ్గురూ. ఎవరికేమి కావాలో అడిగి ఆర్డరివ్వడానికి వెళ్ళేడు అరవింద్. శ్వేత, వంశీ టేబుల్ కి ఎదురెదురుగా కూర్చున్నారు. ఇద్దరూ ఏకాంతంగా ఉండడంతో వంశీ మనసు రేసుగుర్రంలా ఉరకలేస్తోంది. ఆమెతో మాట్లాడాలనీ, ఆమెని టచ్ చెయ్యాలనీ తహతహలాడుతున్నాడు.
“ఆ...వంశీ...ఇంతకీ చెప్పడం మర్చిపోయాను. నీ ప్రొఫైల్, ఫొటో మా బాబయ్యకి పంపించాను. వాళ్ళకి నచ్చిందట. మా చెల్లెలికి కూడా నీఫొటో నచ్చిందిట. అంటే నువ్వు నచ్చినట్లే...ఇదిగో మా చెల్లాయి ఫొటో, ప్రొఫైల్...నీకు ఫార్వార్డ్ చేస్తాను...చూసి చెప్పు ఎలా ఉందో...నీకు ఓకే అయితే మీ పేరెంట్స్ కి కూడా పంపు... ఏమంటావు...” అంది, తన మొబైల్ నించి వంశీ మొబైల్ కి ఫార్వార్డ్ చేస్తూ.

“అలాగా...అయితే ఈ మాచ్ సెటిలయితే మనం బంధువులం అవుతాం వదినా...నాకు చాలా సంతోషంగా ఉంది” అన్నాడు మొబైల్ చూస్తూ...

“లేదు వదినా...నాకు నచ్చిన మీలాంటి అమ్మాయి ఎవరూ తారసపడలేదు ఇప్పటిదాకా... సారీ...ఏదో ఫ్లోలో అలా వచ్చేసింది... ఏమనుకోకు వదినా...” అన్నాడు భయపడుతూ.
“ఓ...అయితే నేను నీకు అంతలా నచ్చేనా...మొత్తానికి నీ మనసులోని మాట బయటికొచ్చింది...థాంక్స్ ఫర్ యువర్ కాంప్లిమెంట్స్...” అంది వంశీకి షేక్ హేండ్ ఇస్తూ నవ్వుతూ.

“ఓ...నైస్...మీ సిస్టర్ కూడా బాగుందండి..” అన్నాడు ఆమె ఫొటో చూస్తూ.

“దాని పేరు శృతి... బాగుందా అయితే...” అనడిగింది.

“నాకు నచ్చింది... మావాళ్ళకి నచ్చితే ఓకే...” అన్నాడు నవ్వుతూ.
“అవును వంశీ...నువ్వెవరినీ లౌ చేయలేదా...ఎందుకంటే, ఈరోజుల్లో లౌలో పడని అబ్బాయిలు, అమ్మాయిలు ఉండడం అరుదు. అందుకే అడుగుతున్నాను చనువు తీసుకుని...” అంది శ్వేత.
“లేదు వదినా...నాకు నచ్చిన మీలాంటి అమ్మాయి ఎవరూ తారసపడలేదు ఇప్పటిదాకా... సారీ...ఏదో ఫ్లోలో అలా వచ్చేసింది... ఏమనుకోకు వదినా...” అన్నాడు భయపడుతూ.
“ఓ...అయితే నేను నీకు అంతలా నచ్చేనా...మొత్తానికి నీ మనసులోని మాట బయటికొచ్చింది...థాంక్స్ ఫర్ యువర్ కాంప్లిమెంట్స్...” అంది వంశీకి షేక్ హేండ్ ఇస్తూ నవ్వుతూ.

‘హమ్మయ్య...అయితే వదినకి నామీద కోపంరాలేదు...పైగా తనని పొగిడినందుకు థాంక్స్ చెప్పింది’ అనుకున్నాడు మనసులో.
ఈలోగా అరవింద్ వచ్చాడు...
“ఏమిటి... వదినా మరిదులు ఇద్దరూ కబుర్లు...” అన్నాడు నవ్వుతూ కూర్చుంటూ...
ఆర్డరిచ్చిన ఐటమ్స్ రావడంతో తినడంలో నిమగ్నమయ్యారు ముగ్గురూ.

★★★★

కాలక్రమేణా...వంశీ అరవింద్ వాళ్ళకి బాగా దగ్గరయి, మంచి ఫామిలీ ఫ్రెండ్ గా మారాడు. సమయం దొరికినప్పడల్లా, అరవింద్ ఇంట్లోనే టైంపాస్ చేస్తున్నాడు. వంశీ తరచు అరవింద్ ఫ్లాట్ కి రావడం గమనించిన మిగతా ఫ్లాట్స్ వాళ్ళకి కూడా, వంశీ అరవింద్ ల స్నేహం

దసరా కథల పోటీలో గెలుపొందిన కథలు

# ఫ్లాట్ నెంబర్ 505

బహుమతి పొందిన కథ

గురించి అర్ధమయింది. అందువల్ల ఎవరూ కూడా వంశీని ఎప్పుడూ ప్రశ్నించలేదు. కొత్తలో వాచ్మెన్ రాజు రెండు మూడు సార్లు వంశీని అడిగాడు...'అతను ఎవరని, ఎవరింటికి ఏమీ వెళ్ళాలని...' తరువాత అరవింద్, వంశీ గురించి వాచ్మెన్ కి చెప్పడంతో ఇంక ఎప్పుడూ అడగలేదు.

★★★

"మిస్టర్ అరవింద్...నేను ఇన్స్పెక్టర్ విక్రమ్ ని...మీరు అర్జెంటుగా పోలీసు స్టేషన్ కి రండి ఒకసారి..." విక్రమ్ నించి వచ్చిన ఫోన్ తో వెంటనే బయలుదేరి పోలీస్ స్టేషన్ కి వెళ్ళాడు అరవింద్.

"ఇన్స్పెక్టర్ సార్... ఏమిటి అర్జెంటుగా రమ్మన్నారు...ఏదైనా క్లూ దొరికిందా..." అనడిగాడు అరవింద్.

"క్లూ కాదు...అసలు హంతకుడే దొరికాడు...అడిగి అటు చూడండి సెల్ లో ఉన్నాడు..." అంటూ సెల్ వైపు చూపించాడు.

సెల్ లో ఉన్న వ్యక్తిని చూసి అదిరి పడ్డాడు అరవింద్...

"రాజు...ఏంటి సార్...మా వాచ్మెన్ రాజా హత్య చేసింది... నమ్మలేకపోతున్నాను...ఎలా... అసలేంజరిగింది..." అనడిగాడు ఆశ్చర్యపోతూ.

"మీరే కాదు నేను కూడా ఆశ్చర్యపోయాను... వాచ్మెన్ రాజు స్టేట్మెంట్ తీసుకున్నాను... అందులో అతను ఏదో పనిమీద మీ ఫ్లోర్ కి వచ్చినప్పుడు మీ ఫ్లాట్ లోంచి శ్వేత అరుపులు వినిపించాయని, ఏమైందా అని లోపలికి వెళ్తే, అక్కడ వంశీ, శ్వేతతో ఏదో గొడవపడుతున్నాడనీ, తను ఎంత వారించినా వినకుండా, తనని బయటికి పంపించి, శ్వేతని చంపేసి, బయటికి వెళ్ళిపోయాడని చెప్పాడు తన స్టేట్మెంట్ లో.

కానీ నాకెందుకో, రాజు చెప్పినది నమ్మశక్యంగా లేదనిపించింది. నేను వేసిన కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పలేక తడబడ్డాడు. నాకు రాజు మీద అనుమానం కలిగి, అతనిమీద నిఘా పెట్టాను. మా మనుషులు అతని కదలికలను అనుసరిస్తూ ఉన్నారు. ఆ ప్రోసెస్ లోనే నిన్న రాత్రి మీ ఫ్లోర్ లోనే ఖాళీగా ఉన్న ఫ్లాట్ నెంబర్ 501 తాళంతీసి లోపలికి వెళ్ళాడు రాజు. మా మనుషులు కూడా అతనిని వెంబడించి లోపలికి వెళ్ళారు.

అక్కడ గాయాలతో పడి ఉన్న ఒక వ్యక్తి కనిపించాడు. వెంటనే మా కానిస్టేబుల్స్ రాజుని అదుపులోకి తీసుకుని, ఇక్కడికి తీసుకొచ్చారు. అపస్మారక స్థితిలో ఉన్న అతనిని హాస్పిటల్లో జాయిన్ చేసారు. అతను ఎవరో కాదు...మీ వంశీ...

రాత్రంతా రాజుని ఇంటరాగేట్ చేసాము. అయినా పూర్తిగా నిజం చెప్పలేదు. శ్వేతని హత్య చేసి పారిపోతుంటే, వంశీని పట్టుకొని అక్కడ బంధించానని చెప్పాడు. అతను ముందు చెప్పిన దానికి, దీనికి ఎక్కడా పొంతన లేదు. హంతకుడిని పోలీసులకి అప్పచెప్ప కుండా ఎందుకు బంధించావని అడిగితే సమాధానం లేదు.

ఎనీవే...మా స్టైల్ లో వాడి నించి నిజం ఎలా రాబట్టాలో మాకు తెలుసులే...ఈలోగా వంశీ కూడా పూర్తిగా కోలుకుని జరిగింది చెప్తేనే గానీ అసలు నిజం తెలీదు...రండి మనం హాస్పిటల్ కి వెళ్దాం..." అంటూ లేచాడు ఇన్స్పెక్టర్ విక్రమ్. అరవింద్ రాజుని కోపంగా చూస్తూ విక్రమ్ తో వెళ్ళాడు.

★★★★

రెండు రోజుల తరువాత... వంశీ పూర్తిగా కోలుకుని, హాస్పిటల్ నించి డిశ్చార్జి అయ్యాడు. ఆరోజు అరవింద్ ఫ్లాట్ లో శ్వేత హత్యకు ముందు జరిగిన వివరాలన్నీ

దసరా కథల పోటీలో గెలుపొందిన కథలు

# ఫ్లాట్ నెంబర్ 505

బహుమతి పొందిన కథ

పోలీసులకి అరవింద్ కి చెప్పాడు వంశీ.

ఇంతకీ ఆరోజు ఏం జరిగిందంటే....

ఆరోజు వంశీ ఆఫీస్ కి వెళ్ళడానికి బయలుదేరుతుంటే శ్వేత ఫోన్ చేసింది. ఒక ముఖ్యమైన విషయం మాట్లాడాలి అర్జంటుగా రమ్మని చెప్పింది. వంశీ వెంటనే అరవింద్ ఫ్లాట్ కి వెళ్ళి శ్వేతని ఏమైందని అడిగాను.

"రా వంశీ...నీకు ఒక మాట చెప్పాలి..." అంటూ లోపలికి పిలిచి, తలుపు వేసింది.

"ఏమిటి... ఏమైంది...ఎందుకంత కంగారుగా ఉన్నావు..."

"మా వాచ్మెన్ రాజు ఉన్నాడు కదా...వాడు పొద్దున్నే వచ్చి మనిద్దరి గురించి చాలా నీచంగా మాట్లాడేడు...సార్ లేనప్పుడు వంశీ సార్ రోజూ ఎందుకొస్తున్నాడు...

మీరిద్దరూ అరవింద్ సార్ ని మోసం చేస్తున్నారు. సార్ కి మీ విషయం చెప్తా నంటూ ఏదేదో వాగాడు. పైగా వాడు నన్ను బ్లాక్ మెయిల్ చేస్తూ, అరవింద్ కి చెప్పకుండా ఉండాలంటే నేను వాడికి లొంగిపోవాలిట...నేను వాడికి గట్టిగా ఇచ్చి పడేసాను.

ఒకరిమీద ఒకరు పడి కొట్టుకున్నారు. శ్వేత పోలీసులకి ఫోన్ చెయ్యడానికి తను బెడ్ రూంలోకి వెళ్ళింది ఫోన్ కోసం. బలంగా ఉన్న రాజు కొట్టే దెబ్బల ధాటికి తట్టుకోలేక వంశీ కింద పడిపోయాడు. రాజు ఒక్క ఉదుటున బెడ్ రూంలోకి వెళ్ళి, శ్వేత చేతిలోని ఫోన్ లాక్కుని, నేలకేసి కొట్టి, ఆమెని బెడ్ మీద పడేసి అత్యాచారానికి పాల్పడ్డాడు.

నీ దిక్కున్నచోట చెప్పుకో... నువ్వనుకుంటున్నట్లు మా మధ్యన ఏమీ జరగడం లేదని గట్టిగా చెప్పి, పిచ్చి వేషాలు వేస్తే పోలీస్ కంప్లయింట్ ఇస్తానని చెప్పి వాడిని బయటికి పంపించాను. వాడు ఉక్రోషంగా చూస్తూ వెళిపోయాడు..." అంది శ్వేత.

"రాస్కెల్...అంతమాటన్నాడా ఉండు ఇప్పుడే వాడి పని చూస్తా ..." అంటూ కిందికి వెళ్ళాడు వంశీ. కానీ వాడు రూంలో లేడు. బయటికి వెళ్ళాడని వాడి భార్య చెప్పింది. ఆరోజు వంశీ శ్వేతకి సాయంగా అక్కడే ఉండిపోయాడు.

మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో రాజు బాగా తాగి వచ్చి, వంశీతో గొడవ పడ్డాడు. శ్వేత రాజుని వారిస్తున్నా వినిపించు

కోకుండా ఆమెని తోసేసాడు.

ఒకరిమీద ఒకరు పడి కొట్టుకున్నారు. శ్వేత పోలీసులకి ఫోన్ చెయ్యడానికి తను బెడ్ రూంలోకి వెళ్ళింది ఫోన్ కోసం. బలంగా ఉన్న రాజు కొట్టే దెబ్బల ధాటికి తట్టుకోలేక వంశీ కింద పడిపోయాడు. రాజు ఒక్క ఉదుటున బెడ్ రూంలోకి వెళ్ళి, శ్వేత చేతిలోని ఫోన్ లాక్కుని, నేలకేసి కొట్టి, ఆమెని బెడ్ మీద పడేసి అత్యాచారానికి పాల్పడ్డాడు.

శ్వేత పిడికిలి బిగించి, రాజు పొట్టలో గుద్దింది. ఆదెబ్బకు రాజు బాధతో అరుస్తూ, శ్వేత మీద పడ్డాడు. ఆమెను బెడ్ మీద బోర్లా పడేసి, ఆమె రెండు చేతులు వెనక్కి విరిచి, ఆమె చీర కొంగు మెడకి చుట్టి గట్టిగా బిగించాడు. దాంతో ఆమె విలవిలలాడి, ఊపిరాడక ప్రాణాలు విడిచింది. రాజు ఆమె చనిపోయిందని నిర్ధారించుకుని, కంగారుగా హాల్లో కింద పడి ఉన్న వంశీని ఈడ్చుకుంటూ, ఖాళీగా ఉన్న ఫ్లాట్ నెంబర్ 501 లో పడేసి, నోటికి గుడ్డ కట్టి, తాళ్ళతో కాళ్ళు, చేతులు కట్టి, ఓ మూల పడేసాడు. శ్వేతని వంశీయే హత్య చేసి, పారిపోయాడని అందరూ అనుకునేలా పథకం వేసి, పోలీసులకు అదే చెప్పాడు. కానీ పోలీసులు తమ శైలిలో రాజుని

మేలుకొలుపు

# భవిష్యత్తును ఉహించలేని జ్యోతిష్యులు

ఇది వాస్తవం

## నమ్మకాలు- నిజాలు



ఈ మధ్యే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికళ ఫలితాలు వెలువడ్డాయి . సుమారు మూడు నెలలుగా వివిధ ఛానళ్లలో జ్యోతిష్కులు రకరకాలుగా వ్యాఖ్యానిస్తూ వచ్చారు . రాశులు, నక్షత్రాలు అంటూ కొందరు , పేరు బలంతో గవ్వలు విసిరి కొందరు, యజ్ఞాలు యాగాలు అంటూ మరి కొందరు ,రాజకీయ అంచనాలను జోడించి కొందరు తమ తను పాండిత్యాన్ని ప్రదర్శించారు . కాని దాదాపు 90 శాతం మంది చెప్పినవేవి జరగలేదన్నది నిజం . ఏవేవో గతంలో కొందరికి జరిగినవి ఉదహరిస్తూ అవి తమ సూచనల వల్లే వారికి సంభవించాయని, తమ మాట పెడ చెవిన పెట్టి వినకుండా కొందరు నష్టపోయారని అలా తమ నిర్ణయాలకు బలం చేకూరే ఉదాహరణలు జోడిస్తున్నారు. ఎన్నికల ఫలి తాలు వచ్చే దాకా కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి ఖాయ మన్న వీళ్లే ఇప్పుడు ఇదేంటి స్వామి, కథ అడ్డం తిరిగింది అంటే ఏవో డొంక తిరుగుడు సమాధానాలతో దాట వేస్తు న్నారు.

గురువు బలంగా ఉన్నా శని పొంచి ఉన్నాడని అప్పుడే చెప్పానని, దానికి శాంతి జరిపించకపోవడమే ఓటమికి కారణమని తెలిగ్గా తప్పించుకుంటున్నారు. మూడోసారి గెలుపు ఖాయం కాని గ్రహాల రీత్యా నీ కన్నా ఎదుటివాడి జాతకం బలంగా ఉందని సరిపెడుతున్నారు .

మేలుకొలుపు

# నమ్మకాలు- నిజాలు

ఇది వాస్తవం

కొన్ని నెలల కిందటే దేశం లో ఉన్న జాతక రత్నాలు అందరూ రకరకాల లెక్కలేసి క్రికెట్ ప్రపంచ కప్ 2023లో భారత్ గెలిచి తీరుతుందని జోస్యం చెప్పారు .







జగన్నాధ శర్మ అనే పండితుడు ఇండియా, ఆస్ట్రేలియా క్రీడాకారుల జాతకాలు ముందేసుకుని ఒక్కొక్కరి గ్రహాలు ఎలా ఉన్నాయో చెబుతూ ఇండియాకు కప్ ఖాయమన్నాడు. ఆయనకు ఆస్ట్రే నియా వాళ్ల జాతకాలు ఎలా లభించాయో మరి, ఇండియా క్రికెటర్లు గిల్, కోహ్లి, రాహుల్, షమీ, బుమ్రా రాశులు దేదీప్య మానంగా వెలిగిపోతున్నాయని సుమీత్ బజాజ్ అనే జ్యోతి షుడు అన్నాడు. ఇది వరకు సుమీత్ చెప్పిన క్రికెట్ జోష్యాలు 55 నిజమయ్యాయని, ఆయన మాటలపై గురితో బెట్ కట్టి నష్టపోయామని జూదగాళ్లు తిట్టుకున్నారు.

జ్యోతిష్యం ఓ శాస్త్రమని ఎందరు ఒప్పించే ప్రయత్నం చేసినా అది కేవలం ఊహాగానమేనని పలుమార్లు తేలిపోయింది. హస్త రేఖలు, జన్మ నక్షత్రాలు, రాశి ఫలాలు, జాతక చక్రాలు లాంటివి మనిషి జీవిత గమనాన్ని, జయాపజయాలను నిర్ణయిస్తాయనో, నిర్దేశిస్తాయనో.. నమ్మేవాళ్ళు చాలా ఉన్నా ,నిర్దిష్టంగా ఎప్పుడూ నిరూపించబడ లేదు, పైగా విఫలమై నవ్వులపాలైన సందర్భాలు అనేకం. అలా చెప్పే వాళ్ల మాటలు ఎప్పుడో ఓసారి అనుకోకుండా గాలిలో విసిరిన బాణాల్లా తగులుతుంటాయి. దాన్నే పదే పదే ప్రచారం చేసి తమను నమ్మేవాళ్ళను మోసం చేస్తూ ఉంటారు . పైగా కిరాయి మనుషులతో ప్రచారం చేయించి తమ వృత్తిని నిలబె ట్టుకునే ప్రయత్నాలు చేస్తుంటారు.

నమ్మేవాళ్ళు ఉన్నంత కాలం ఎల్లకాలం నడిచే గారడీ విద్యల్లో ఇదొకటి. అయితే వివిధ సందర్భాల్లో ఇవి శుద్ధ తప్పులని తేలినా అటు జ్యోతిష్యులు, ఇటు నమ్మేవాళ్లు ఏదో సర్దుబాటు మాటలతో గట్టెక్కుతున్నారు...

అంతేకాకుండా వారి యూ ట్యూబ్ పోస్టుల్లో గురు వు గారు మీరు దైవ సమానులు మీ జ్యోతిష్యం నూటికి నూరు పాళ్లు నిజమైంది. అని వరుసగా కామెంట్లు ఉంటాయి. ఎవరు ఏమి అడగకున్నా సొంతంగా యూట్యూబ్ ఛానల్ లేక షేడ్ ఛానల్ వారి ద్వారానో కట్టుకథలు చెబుతూ కింద మొబైల్ నంబర్ ఇచ్చి బిజినెస్ చేసుకుంటున్నారు.

నోరు విప్పితే పలు రంగాల్లోని

మేలుకొలుపు

# నమ్మకాలు- నిజాలు

ఇది
వాస్తవం

పెద్ద మనుషుల పేర్లు తప్ప సామా న్యుల ప్రస్తావన ఉండదు. మూడోసారి కెసిఆర్ తెలం గాణ సీఎం అవకపోతే జ్యోతిష్యం చెప్పడం ఆపేస్తా అన్న జ్యోతిష్యుడు ఇప్పుడు రేవంత్ పక్కన ఉన్నట్లు ఫోటోలు పెడుతున్నారు. సోషల్ మీడియాలో జ్యోతిష్యుల అంద నాలు అన్ని తారుమారయ్యాయని నెటిజన్ల పోస్టులు మొదలయ్యాయి. ఏ జ్యోతిష్యుడి అంచనా వెదికినా. అందరూ కెసిఆర్కు అనుకూలంగా చెప్పినవారే తప్ప కాంగ్రెస్ కు తగిన మెజారిటీ వస్తుందని గానీ, వస్తే ఫల నావాళ్లు సిఎం అవుతారని ఒక్కరు చెప్పలేదు.

అయితే. ప్రస్తుత పరిస్థితులను కొంత  ఊహించి అంత బాగానే ఉంది గాని అన్నట్లు గోడ మీద వాటం ప్రదర్శించారు. ఫలితాలు ఎలా ఉన్నా తమకు కొంత సర్దుబాట్లు అవకాశం ఉండేలా మాటలున్నాయి. ముందు జాతంకలో బలముండాలి, తరువాత యోగముండాలి, అందుకు తగ్గ పూజలు చేయాలి, జ్యోతిష్కుడి మాట వినాలి, వీటిలో ఏది తప్పినా ఫలితం తారుమారవుతుందని ముందు జాగ్రత్తలు తీసుకున్నారు...

ఎవరు ఏది చెప్పినా వారికి ఆయా రంగాల్లో వున్న అవగాహన, విషయ పరిజ్ఞానం తప్ప మరేదీ పని చేయదు. వేషభాష లతో జనాల్ని మోసగించి బతకడమే జ్యోతిష్యుల పని, దీన్ని వృత్తిగా స్వీకరించి ప్రాక్టీస్ చేస్తున్న వారిపై చట్టపర చర్యలుం దాలి. అయితే కేంద్ర ప్రభుత్వం కొన్ని యూనివర్సిటీలలో ఆస్ట్రాలజీ పై కోర్సులకు అనుమతించింది. సర్టిఫికెట్ కోర్సు నుండి పేజి దాకా చదువొచ్చు. వాటిని పూర్తి చేసిన వారు జ్యోతిష్యులుగా, హస్తసాముద్రికులుగా, వైదిక గణికులుగా, న్యూమరాలిజిస్టులుగా వృత్తి చేపట్టవచ్చని కాలేజ్ బ్రోచర్లలో ఉంది. నిరూపణ కాని విషయాన్ని శాస్త్రంగా పరిగణించడమే. మొదటి తప్పు ప్రభుత్వాలు తప్పులను పెంచి పోషిస్తే మంచి చెడులను ఎంచుకునే విచక్షణ ఇక ప్రజల వంతే.




కరెంట అఫైర్స్

సమకాలీనం

# “ఎర్ర సముద్రంలో యుద్ధమేఘాలు “





కొండేటి వీణ

అరేబియా ద్వీపకల్పానికి, ఆఫ్రికా ఖండానికి మధ్య గల ఒక పొడవాటి, సన్నని భూపరివేష్టిత సముద్రమే ఎర్ర సముద్రం. ఇది మధ్యధరా సముద్రాన్ని సూయజ్ కాలువగుండా అరేబియన్ సముద్రాన్ని గల్ఫ్ ఆఫ్ ఎడెన్ గుండా అనుసంధానిస్తూ యూరప్, ఆసియా ఖండాల మధ్య అత్యంత రద్దీ గల కీలక సముద్రమార్గంగా పరిగణింప బడుతోంది .ఈ సముద్రానికి ఒక పక్క ఈజిప్ట్, సూడాన్, ఎరి త్రియా, జిబౌటీ వంటి దేశాలు ఉంటె , మరోపక్క సౌదీ అరేబియా. ఎమెన్లనూ ఉన్నాయి . ఈ ఎర్రసముద్రం 2,250 కి.మీ. పొడవు, 335 కి.మీ. గరిష్ట వెడల్పు కలిగిన అతి చిన్న సముద్రము . సముద్ర వర్తకంలో దీనికిగల ప్రాముఖ్యం దృష్ట్యా జగజ్జేతలైన అలెగ్జాండర్ నుంచి నెపోలియన్ వరకూ ఎర్ర సముద్ర ప్రాధాన్యాన్ని గుర్తించిన వారే.

కరెంట అఫైర్స్

# "ఎర్ర సముద్రంలో యుద్ధమేఘాలు "

సమకాలీనం

నౌకా భద్రత, వ్యూహాత్మక ాగోళిక ప్రాధాన్యం దృష్ట్యా ఎర్ర సముద్రపు దక్షిణ ముఖద్వార ప్రాంత మైన బబ్ ఎల్ మన్డాబ్ సిందురేఖ తీరంలో గల జిబౌట్ ప్రాంతంలో ఇప్పటికే అమెరికా, ఇతర యురోపియన్, ఏషియన్ అగ్రరాజ్యాలు సైనిక స్థావ రాలు ఏర్పాటుచేసుకొని భారీగా సైన్యాన్ని, యుద్ధ నౌకలను మోహరించాయి. దీనంతటికీ కారణం ఈ ఎర్ర సముద్రం చమురు రవాణ, వర్తకం, సమాచార కేబుల్ వ్యవస్థ, మిలిటరీ ఆపరేషన్స్ కీలకమార్గం కావడం. అయితే ఈ ప్రాంతానికి ఉన్న ప్రాముఖ్యం అనేక సమస్యలనూ సృష్టిస్తోంది.



ప్రాదేశిక జలాల సరిహద్దు వివాదాలు, సముద్ర బందిపోట్లు, ఉగ్రవాదం, నౌకలపై దాడి/ హైజాకింగ్ హానికర వ్యర్థాలు రసాయనాల డంపింగ్, సీ కేబుల్స్ స్పై దాడులు, జలచరాల ఆక్రమవేట, తీయుధ, మాదకద్రవ్యాల స్మగ్లింగ్, చమురు లీకేజీలు వంటి అనేక సమస్య లకు ఈ ప్రాంతం నెలవుగా ఉంది.ఈ పరిస్థితుల్లో తమ నౌకలకు, వాణిజ్యానికి రక్షణ కల్పించేందుకు ఈ మార్గంలో వాణిజ్య క్రమ బద్ధీకరణకు అగ్ర రాజ్యాలన్నీ ఇక్కడ తమ వర్తక, సైనిక స్థావరాలను ఏర్పాటుచేసుకున్నాయి. ముఖ్యంగా పేద ఆఫ్రికన్ దేశాలైన ఎరిత్రియా, జిబౌటీ, సొమాలియాల్లో వాటి అంతర్గత పరిస్థితులను, జాతుల వైరాలను ఆసరా చేసుకొని మరింత పట్టుబిగించాయి. ఎర్రస ముద్ర తీరదేశాల మధ్యగల విభేదాలను సైతం వి దేశీ శక్తులు రెచ్చగొడుతున్నాయి.అసబ్ నౌకాశ్రయం కోసం ఎరిత్రియా ఇథియో పియా మధ్య వివాదం నడుస్తోంది. అదేవిధంగా ఎరిత్రియా సూడాన్ మధ్య సరిహద్దు వివాదం ఉంది. ఇజ్రాయిల్ – ఈజిప్ట్ మధ్య దీవుల వివాదం, సూడాన్ – దక్షిణ సూడాన్ మధ్య వర్గపోరు. సోమా లియా కెన్యా మధ్య ప్రాదేశిక జలాల వివాదం నడుస్తున్నాయి.

అంతేకాక సౌది అరేబియా ఇరాన్, ఇరాన్ – అమెరికా, అమెరికా రష్యా మధ్య వైరం ఈ ప్రాంతంలో ప్రతిప లిస్తూ ఉంటుంది. ముఖ్యంగా సొమాలియా వంటి దేశాల్లో రాజకీయ అస్థిరత, విస్తారంగా ఉన్న చమురు నిల్వల వంటి ఖనిజ సంపద, ఈ ప్రాంతాల్లో అగ్రరాజ్యాల సహాయ సహకారాల పేరిట పాతుకుపోవడానికి కారణమవుతోంది. తమకు అనుకూల పరిస్థితులు సృష్టించుకోవడానికి అంతర్గత కల్లోలాలను మరింత రెచ్చగొట్టడానికి సైతం అగ్రరాజ్యాలు వెనుకాడటం లేదు.
ప్రతి దేశం, ఆ ప్రాంత వ్యూహాత్మక,

**కరెంట అఫైర్స్**

# "ఎర్ర సముద్రంలో యుద్ధమేఘాలు "



భౌగోళిక రాజకీయాల్లో ఏదో ఒక అగ్రదేశం చేతిలో పావుగా మారింది. చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ లో భాగంగా ఆసియా, యూరప్, ఆఫ్రికా ప్రాంతంలో కీలక ఓడరేవుల నిర్మాణానికి సహకారం అందిస్తూ తన పట్టును ఆ ప్రాంతాల్లో బిగిస్తోంది. ఆఫ్రికా కొమ్ము ప్రాంతంలోని జిబౌటీ, సొమాలియా, కెనాల్లో ఈవిధంగా చైనా పట్టుసాధించింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న దేశాల జాబితా నుంచి సూడాన్ ను తీసివేసి మరీ అమెరికా ఆ దేశ తీరంపై పట్టు కోసం ప్రయత్నిస్తుండగా, చైనా నౌకా: శ్రయ నిర్మాణ వ్యూహాన్ని అనుసరిస్తోంది. యురోపి యన్ యూనియన్ దేశాలు, కొన్ని మధ్యప్రాశ్చ్య దేశాలు, ఇండియా, జపాన్, టర్కీ, ఇరాన్, ఖతార్ వంటి దేశాలు ఈ ప్రాంతంలో ఉనికిని చాటుకుంటు న్నాయి.

అయితే క్రమంగా అగ్రరాజ్యాల మధ్య ఉన్న ప్రతీ వివాద పరిణామం ఈ ప్రాంతంలో ప్రతిప ఉంది. అంతేకాక ఎర్రసముద్ర తీరదేశాల మధ్య వాదాలు వీటితో కలగలుస్తున్నాయి. దీనికి తార్కాణంగా ఇటీవల ఇజ్రాయిల్ గాజాపై జరుపుతున్న దాడులకు వ్యతిరేకంగా, హమాస్ కు మద్దతుగా – హౌతీ రెబల్స్ వరుసగా ఎర్ర సముద్రంలోని ఇజ్రాయిల్ సంబంధిత నౌకలపై దాడిచేయడం, హైజాక్ చేయడం వంటి ఉదంతాలను చెప్పుకోవచ్చు. అంతే కాళ యెమెన్కు చెందిన హౌతీరెబల్స్కు




సహకరించే ఇరాన్ ప్రత్యర్థి అయిన అమెరికా యుద్ధనౌకలపై కూడా ఎర్రసముద్ర ప్రాంతంలో హౌతీ రెబల్స్ దాడి చేశారు. దీనితో ఇప్పటికే ఎర్రసముద్రంలో విస్తారంగా సైన్యాన్ని మోహరించిన అమెరికా మరో మూడువేలమంది సైనికులను, మరో రెండు అత్యాధునిక యుద్ధనౌకలను, ఎయిర్ క్రాఫ్ట్లు, సబ్మెరైన్స్, ఫైటర్ జెట్లను ఆ ప్రాంతానికి తరలిస్తోంది. మరో పక్క అమెరికా నౌకలను ఇరాన్ తరచూ అడ్డుకో వడం వంటి చర్యలు ఎర్రసముద్ర ప్రాంతంలో మరింత అలజడిని రేపుతున్నాయి.

ఇజ్రాయిల్పై హౌతీరెబల్స్ జరుపుతోన్న మిస్సైల్ దాడులకు ప్రతీకగా వారిపై ఇజ్రాయిల్ దాడి చేయా లంటే, దాని మిస్సైల్స్ సౌదీ అరేబియా మీదుగా వెళ్లాలి. ఇప్పటికే సత్సంబంధాలులేని ఆ దేశం మీదుగా దాడిచేయడం అంటే దానిని సైతం వివా దంలోకి లాగడమే. హౌతీరెబల్స్, ఇరాన్ ఎర్రసముద్రంలోని ఓడ లను నిర్బంధించడం, దాడులు చేయడం అంటే ఆ ప్రాంతంలో వాణిజ్య కార్యకలాపాలు నెరుపుతున్న విదేశాలను సైతం మరణలోకి ఆహ్వానించడమే. ఎర్రసముద్ర ప్రాంతంపై పైచేయి కోసం అగ్రరాజ్యాల మధ్య ఇప్పటికే ఉన్న పోటీకి, స్థానిక వివాదాలు, హమాస్, హౌతీ, హిజుల్లా వంటి ఉగ్రసంస్థలు తోడవడంతో ప్రాంతాన్ని మరో యుద్ధక్షేత్రంగా మారుస్తోంది.


★★★

**మన భాష**

# మనకు తెలియని

# తెలుగు

నేర్చుకుందాం



మన అమ్మ నుడి తెలుగు. అనేక వందల వేల సంవత్సరాల చరిత్ర గల నుడి (భాష) మన తెలుగు. ప్రజలు మాట్లాడే భాషలోనే విజ్ఞాన వ్యాప్తి జరగాలనే వాదన 1909 లో మొదలైనది. అటు గిడుగు రామమూర్తి పంతులు గారు ఇటు గురజాడ అప్పారావు గారు పలుకుబడి భాషకై ఉద్యమించారు. ఈ తరంలో కాళోజిగారు నడుం కట్టారు. అటువంటి మన తెలుగు గురించి కొన్ని వాస్తవాలు తెలుసుకుందాము. ప్రస్తుతం మనం మాట్లాడుచున్న, వ్రాస్తున్న తెలుగు మాటలు అసలు తెలుగివి కావు. ఇది ముమ్మాటికి నిజం. మనం (నేను కూడ) నిత్యం వాడుతున్న తెలుగు పలుకులన్నీ ఇంగ్లిషు లేదా సంస్కృత పదాలే లేదా ఉర్దూ, అరబ్బీ లేదా ఇంగ్లీషు పదాలే ఎక్కువ. ఈ విషయం మనలో చాలా మందికి తెలియదు.

అంతర్జాతీయ కరణ తో , ప్రపంచం లోని అన్నీ భాషలపై ఆంగ్ల భాష తన పెత్తనాన్ని కొనసాగిస్తోంది . సామాజిక మాధ్యమాల ప్రవేశంతో తెలుగు భాష మరింతగా దిగాజారింది . ఇప్పుడు మనం మాట్లాడుతోంది తెలుగు కాదు , తిన్గ్లి_ష్ .మనం మాట్లాడుతున్న తెలుగులో నూటికి వంద పదాలలో 90 పదాలు ఇంగ్లిషు వే .

. దాదాపు ప్రతి మాటకు అచ్చ తెలుగు పదం ఉన్నా, ఇతర భాషల ప్రభావం వల్ల, మన మాటలు మనకు కాకుండా పోయాయి.

సంవత్సరం, విరామం, వార్త, ఆలస్యం, అర్చన, దేవుడు, మధ్యాహ్నం, అల్ప, అధిక, స్వల్ప, సంతోషం, కావ్యం, కవి, కవిత, పుస్తకం, ధన్యవాదాలు, కృతజ్ఞతలు, అధికారి, అభిమానం, ప్రభుత్వం, విశ్వవిద్యాలయం, అంతర్జాలం, గణితశాస్త్రం, సాంఘికశాస్త్రం, జీవశాస్త్రం, త్రికోణమితి, వాహనం, వ్యవహారం....యిలా...యిలా ఎన్నెన్నో సంస్కృత పదాలను వాడుతూ, వాటికి సరైన తెలుగు పదాలు. మరచిపోయాము. తెలుగుపదాలు ఏర్పాటు చేసుకోలేకపోతున్నాము. తమిళులు, కన్నడీగులు వారి నుడి లోనే ఇంగ్లీషుకు మారు మాటలు కనిపెడుతున్నారు.

మనం వాడే హిందీ, ఉర్దు, అరబ్బీ పదాలు : జిల్లా, తాలూకా, జమీను, జబ్బు, కిమ్మత్తు, శిస్తు, రోజు, సుల్తాను.. సుస్తీ, పద్దు, తాసిల్దారు, సర్కారు, స్వారీ, తగాదా, తాఖీదు, తడాఖా, జప్తు, చాకిరీ, నౌకరీ, హంగామా, ఆఖరు, సలాం, గులాం, జమిందారు, ఖరీదు దస్తూరి, ఖైది, షరాబు, రుమాలు, సాలీనా, దవాఖానా, జాస్తి.. మొదలైనవి

మనం వాడే ఇంగ్లిషు పదాలు బస్సు,క్లాసు , స్కూల్ , రోడ్ ,టీచర్ , పెన్సిల్ ,పెన్ , ట్రైన్ ,లంచ్ ,డిన్నర్ , ఫ్రుఇత్స్ , కూల్డ్రింక్ , ...ఇలా వీటికి అంతేలేదు .

ఈ జాబితా చూస్తే ఎన్ని అచ్చ తెలుగు పదాలు వాడుకలో లేకుండా పోయాయో తెలుస్తుంది.

| వాహనము | బండి |
|---|---|
| బస్సు | పేరేగి |
| ట్రైన్ | కమ్మల బండి |
| లారి | సరుకేగి |
| ఆటో | మరముగ్గాను |
| ప్యాసింజర్ | ఎగబండి |
| రిక్షా | ముగ్గాను |
| మోటార్ బైక్ | మర ఇగ్గాను |
| సైకిల్ | ఇగ్గాను |
| సీటు | ఇరవు |
| స్టాండు | నిలిపెన |
| హెల్మెట్ | తలకాపెన |
| విమానం | మిన్నేగి |

(ఇంకా ఉంది )

**మన భాష**

# కరి మింగిన వెలగ పండు అంటే ఏమిటి ?

**నేర్చుకుందాం**

తెలుగు పదబంధాలు వాడె టప్పుడు,చదివేటప్పుడు అసలు అర్థాలు మారిపోతూ ఉంటాయి . ఆవంటి వాటినిలో కొన్ని

సిరిదా వచ్చిన వచ్చును
సలలిత ముగ నారికేళ సలలితము
భంగిన్
సిరిదా బోయిన బోవును
కరిమింగిన వెలగపండు కరణిని
సుమతీ...!

దీని భావం

సంపద వచ్చినప్పుడు కొబ్బరికాయలోకి నీరు వచ్చిన విధంగా రమ్యంగానే ఉంటుంది. కానీ అదే సిరి పోయినప్పుడు మాత్రం ఏనుగు మింగిన వెలగపండులో గుజ్జు మాయమైనట్లుగా ఉంటుందని భావము. సంపద యొక్క రాకడ పోకడ రెండూ కూడ అద్భుతంగానే ఉంటాయి

కొబ్బరి కాయలోకి నీరు ఎలా వచ్చాయో ఆ విధంగానే డబ్బు రావడం మొదలు పెడితే తెలియకుండానే కుప్పలు తెప్పలు గా వచ్చిపడుతుంది. ఆ సమయం లో తెలివైన వాడు విచక్షణ తో జాగ్రత్త పడి దాచుకుంటాడు.

అలాగే డబ్బు పోవడం మొదలు పెడితే ఏనుగు మ్రింగిన వెలగ పండు లోని గుజ్జు లాగ మాయమై పోతుంది. కాబట్టి బుద్ధిమంతుడు సరైన సమయం లో జాగ్రత్త పడి పొదుపు చేయాలి.

'కరి మ్రింగిన వెలగపండు' అనగా 'ఏనుగు తిన్న వెలగ పండు' అని, ఏనుగు యొక్క గొప్పదైన జీర్ణశక్తి వలన అది మ్రింగిన వెలగ పండు అలాగే ఉండి దాని లోని గుజ్జు మాయ మౌతుందని తెలుగు కవులు వ్రాశారు .

.

కాని సంస్కృతం లో 'గజ భుక్త కపిత్థవత్ ' అని గలదు.
దీనికి "గజ క్రిమి రూపేణ " అని వ్యాఖ్య. కంటికి కనపడని క్రిమి వెలగ కాయ లోనికి ప్రవేశించి గుజ్జు నంతటిని నల్లగా మార్చి వేస్తుందని 'కరి అనగా నలుపు 'అని, " కరి మ్రింగిన "అంటే "నల్లగా మారిన " అని అర్థం చెపుతున్నారు.ఆంధ్రుల సాంఘీక చరిత్ర లో శ్రీ సురవరం ప్రతాపరెడ్డి గారు ఈ విషయాన్ని చర్చించారు.

డబ్బు పోయే కాలం వస్తే కంటికి కనపడకుండా పోతుంది అని అర్థం . పైన ఉదాహరించిన రెండింటిలో సరైన భావం రెండవదానికే వర్తిస్తుంది .

వచ్చేనెల మరొకటి ...




ఫోటో గ్రఫి

# విరి కుసుమాల ఛాయా చిత్రీకరణ

మూడో కన్ను





**తమ్మ శ్రీనివాస రెడ్డి**

ప్రకృతి ఎల్లప్పుడూ ఆహ్లాద కరంగానే వుంటుంది. ప్రకృతి అందాలను ఛాయా చిత్రాల్లా వుంచుకోవాలని ప్రతి ఒక్కరూ ఆలోచిస్తారు . ప్రకృతిలో విరబూసిన కుసుమాలు ఎంతో ఆకర్షణీయ మైన వస్తు సంపద. సుందర కుసుమాలు వివిధ రంగుల్లో రూపాల్లో 'మన హృదయాలకు హత్తుకునేలా అగుపిస్తూ, చేతిలో కెమేరా వుంటే, వెంటనే వాటిని చిత్రీకరించటానికి సమాయుత్తమవుతాం. అందుచేత పుష్పాలను ఉత్తమ పద్ధతిలో, శ్రద్ధతో చిత్రీకరించేందుకు మనం కొన్ని విషయాలను మననం జేసుకోవాలి.

## ఫోటో గ్రఫి

# మూడో కన్ను

ఫోటోగ్రఫీ అనేది ఒక కళ,
కెమెరాచేతిలో ఉన్న ప్రతి ఒక్కరు
ఫోటోగ్రాఫర్ కాలేరు.అంతర్జాతీయ
ఖ్యాతి గడించిన ప్రముఖ
ఫోటోగ్రాఫర్
తమ్మ శ్రీనివాస రెడ్డి గారు
సుమతి పాఠకులకు ప్రతి నెల
ఫోటోగ్రఫి లో మెలకువలు
నేర్పనున్నారు.



1. పూలచిత్రీకరణలో సక్రమ వెలుగు ప్రసరణ శక్తివంతమైన పాత్ర వహిస్తుంది. సుమాలన్నీ సహజంగా సున్నితమైనవి కనుక ఛాయాచిత్రీకరణలో సరళమైన విధానాన్ని పాటించాలి. మృదువైన కాంతులు పుష్ప వివరాలను విశదీకరిస్తాయి. అంటేగాక, ఈ మృదు వెలుగులు ఛాయాచిత్రానికి అనుభూతి ప్రభావాన్ని అదనంగా పోడిసాయి. ఉషోదయపు సూర్య కాంతులు, సంధ్యాసమయపు వెలుగులు మీ ఉద్దేశ్యాన్ని ఆదర్శవంతంగా నెరవేరుస్తాయి.

పుష్పాలను వెలుగులకనుకూల దృక్కుల 'నుండేగాక 'వ్యతిరేక దృక్కుల' నుండి గూడా ఛాయాచిత్రీకరణ చేయ వచ్చు. ఈ రెండురకాలవెలుగుల్లోను వాటి ప్రత్యేకనాణ్యత చిత్రాల్లో వ్యక్త మవుతాయి. అనుకూల దశలోని వెలుగులు విషయ సౌందర్యపు లోతులను వివరిస్తే, వ్యతిరేకదిశవెలుగులు సుందర పూదళాలను వర్ణింపజేస్తాయి. ఒక వైపునుండి వెలుగును ప్రసరించినపుడి, పుష్పాని కావలివైపు ఛాయాబింబాలు ప్రతిబింభిస్తాయి కనుకే వెలుగులను ప్రతి ఫలకంతా ప్రసారం చేయాలి. గదిలోని కిటికీద్వారా లేక వాకిలిద్వారా ప్రసరించే వెలుగులు కుసుమాల ఛాయాచిత్రీకరణకు వాటి సహజమాదవతను పయోగించుకో వీలవుతుంది.

ఇలాంటి వెలుగు ప్రసరణలు పుష్పవివరాలను చక్కగా ప్రతిబింబిస్తాయి. అంతే గాక యీ వెలుగులు చిత్రానికొక అనుభూతి నిస్తాయి.

2. ఒక పుష్పాన్ని చిత్రశరణకు నిర్దేశించు కోవటం ఒక మ్యూ పద్ధతి. ఎప్పుడు మనం తాజా పుష్మాలనే చిత్రీకరణకు ఎన్నుకోవాలి. వడతిపోయిన్న ఎండిన, దెబ్బతిన్న పూదళాలతో వున్న పూవులను వదిలివేయాలి. ఒక పుష్పంతా బాటు కొన్ని త్రాల పత్రదళాలు, మొగ్గలతో కలిసి వున్నట్లయితే మరింత శోభాయ మానంగా వుంటుంది ఛాయాచిత్రం.

3. పుష్ప ఛాయాచిత్రీకరణలో వాటి నేపథ్య ప్రాంతం శక్తి వంతమైన పాత్ర వహిస్తుంది. అందమైన నేపథ్యమయితే చిత్రానికెక్కువ పాధాన్యత వుంటుంది. ఈ నేపథ్యం రెండురకాలు ఒకటి సహజమైనది, రెండోది కృత్రిమమైనది. బాహ్య చిత్రీకరణలో, మన చుట్టూ వున్న హరిత సంపణ ఆదర్శవంతమైన నేపథ్యంగా వుంటుంది. అదికూడా



# ఫోటో గ్రఫి

## మూడో కన్ను



మసకబారిన వారిత వర్ణం ఛాయాచిత్రానికి ఉత్తమమైనది. అలాంటి మసక నేపథ్యం కారకు స్థూల దర్శిని కటకాన్ని ఉపయోగించి నట్లయితే ఉత్తమ ఫలితముంటుంది.

కృత్రిమ నేపథ్యం (ఒక నల్ల గుడ్డను లేదా నల్లటి కాగితాన్ని) సైతం మనకు సహాయకారి కాగలదు. ఇలా చేసేటపుడు మనవిషయవస్తువు కనుకూలంగా బహిర్గతం చేయాలి. అలాగాకుండా, పూర్తిగా వెలుగును బహిర్గతం జేసినట్లయితే చిత్రం అసంతృప్తి కరంగాను, విశదీకరణను వ్యతి శేశ పరుస్తుంది.

4. సమ్మిశ్రీతం జేయటమొక ప్రధాన విధానం. క్లుప్తమైన, సంయమన పూరితమైన సహ్మేశమం ఎప్పుడూ శ్రేయోదాయకం. ఛాయాచిత్రాన్ని సమ్మిశ్రమరీతిలో, మొదటి చూపులోనే ఆకట్టుకునేలా వినిమయం. జేయాలి.

5. కుసుమాల చిత్రీకరణకవసరమైన కొన్ని ఉపయుక్త చిట్కాలు:

(అ) మనఛాయాచిత్రంలో స్పష్టతకు, విషయలోతుల వివరణకు వీలుగా సూక్ష్మ దర్శక రంధ్రం యొక్క ఆవశ్యకత: కలిగి వుండాలి. తద్వారా ఒక పుష్పం యొక్క దళాలనుస్పష్టంగా చూడటానికి వీలవుతుండి, వేగంగా కేంద్ర కృతం చేయగలిగే అవకాశముంటుంది.

(ఆ) తక్కువ వెలుగు ప్రసరణసమయాల్లో సూక్ష దర్శక రంధ్రందా్వరా కప్పతర మవుతుంది చిత్రీకరణ. తద్వారా షట్టర్ వేగాన్ని MEDAK DISTR తగ్గించాల్సిన అవసరమేర్పడుతుంది. ఈ సమస్యనధిగమించాలంటే. ముక్కాలిపీఠం ఆవశ్యక మెంద వుంది .


(ఇ) నేపథ్యం (సహజమైనా, కృత్రిమమైనా కుసుమాలకు చాలా దగ్గరగా వుండరాదు. పుష్పానికీ, నేపథ్యానికి మధ్యదూరాన్ని మనం సక్రమ నిర్వహణ గావించాలి.
(ఈ) పూలను, పూలగూర్ఖాలను కొద్దిగా చల్లటి నీటితో చిలకరించినట్లయితే అవి తాజాగా నిగనిగలాడతాయి.

(ప్ర) బాహ్యచిత్రీకరణలో వేగమైన గాలులు అపుష్పాల కేంద్రీకరణలో ఆటకం కల్పిస్తాయి. దీన్ని నియంత్రించేందుకు పుష్పానికి దగ్గరలో ఒకచెక్కే ఫలకాన్ని గాల్పులను వేరేదిశలో మరలించటవలన సమస్యను పరిష్కరించ వచ్చు.

★★★

వ్యక్తిత్వ
వికాసం

# యువత తెలుసుకో
# నిన్ను నువ్వు మలుచుకో



## ఉత్సాహంగా ఉల్లాసంగా

ఉత్సాహం ఎప్పుడైతే వుంటుందో, అప్పుడు ఆ వ్యక్తి ఒక బలమైన చోదక శక్తిగా అవతరిస్తాడు. మీరు ఏ పనినైనా ఉత్సాహంగా చేసినట్లయితే అది తక్కువ సమయంలో అలసట లేకుండా పూర్తి చేయటానికి వీలు కలుగుతుంది. నిరంతరం మీలో ఉత్సాహం జ్వలిస్తుంటే, అగ్నికి ఆజ్యం పోస్తున్నట్లుగా, కొత్త విషయాలను ప్రయత్నించడానికి అవసరమైన ధైర్యాన్ని, పట్టుదలను ఇస్తుంది. రోజూ ప్రతి గంటా, ప్రతి నిమిషం, ప్రతి క్షణం నవ్వుతూ శక్తివంతంగా కనిపించడం ఒక వరం.

నవ్వడం ఒక భోగం నవ్వించగం ఒక యోగం నవ్వలేక పోవడం ఒక రోగం

– ఒక మహాకవి

## వ్యక్తిత్వ వికాసం

మీ ఉత్సాహం మీ విజయాల మీద ఆధారపడి వుంటుంది. ఏ మనిషయినా విజయపథంలో పయనిస్తుంటే ఉత్సాహం రెట్టింపవుతుంది. ఒకవేళ అపజయాలు సిద్ధిస్తుంటే, నిరుత్సాహం ఆవహిస్తుంది. అటువంట ప్పుడు, మీరు ఏపని చేస్తే ఉత్సాహంగా వుంటారో, తెలుసుకుని అందులో నిమగ్నమైతే మరలా ఉత్సాహాన్ని పొందవచ్చు.

ఉత్సాహం అంటువ్యాధి లాంటిది. నలుగురితో పంచుకుంటే అది మరింత పెరుగుతుంది. ఒక వ్యక్తిని స్వేచ్ఛగా వదిలిపెట్టినప్పుడు ఉత్సాహం, ఉల్సాసం పదింతలౌతాయి. కాబట్టి స్వేచ్ఛగా చేసే దేనిలోనైనా ఉత్సాహం ఇనుమడిస్తుంది. విద్యార్థులను అది చదువు ఇది చదువు అని ఇబ్బంది పెట్టకుండా, వారికిష్టమైనది చదవమన్నప్పుడు ఫలితం గొప్పగా వుంటుంది. విద్యార్థులు కూడా ఒకటి గమనించాలి. మీరు బాధ్యతగా మెలిగినప్పుడు మీకు స్వేచ్ఛ లభిస్తుంది. ఆ స్వేచ్ఛలో నుంచి ఉత్సాహం లభిస్తుంది.

ఉత్సాహంగా, ఉల్లాసంగా వున్నట్లయితే మీ వ్యక్తిత్వంలో కూడా మార్పు వస్తుంది. చాలా సున్నితంగా, దయతో, స్నేహభావం కలిగి వుంటారు. ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ, తమ చుట్టూ వుండే

> ఉత్సాహం, ఉల్లాసం మీ వైఖరి మీద ఆధారపడి వుంటుంది. మీ ఆలోచనలు స్పష్టంగా వున్నప్పుడు, మీ వైఖరి, మీ పరిధి మీకు తెలుస్తుంది. దాంతో నిర్మాణాత్మకంగా ముందుకు సాగటానికి దోహదం చేస్తుంది. దీనివల్ల ఉత్సాహం పెరుగుతుంది. మన పరిధి దాటి, మన వైఖరిలో స్పష్టత లేనప్పుడు ఉత్సాహం కరువవుతుంది.

వాతావరణాన్ని ఆనందంగా వుండేట్లు చూసుకుంటారు. తమ ప్రతి ఆలోచన, ప్రతి చర్యను నిర్మాణాత్మకంగా ఉండేలా శ్రమిస్తారు. తమ చుట్టూ వుండే వారిని ప్రోత్సహించి వారు కూడా ఉన్నత స్థితికి రావడానికి పాటు పడతాడు.

ఉత్సాహం, ఉల్లాసం మీ వైఖరి మీద ఆధారపడి వుంటుంది. మీ ఆలోచనలు స్పష్టంగా వున్నప్పుడు, మీ వైఖరి, మీ పరిధి మీకు తెలుస్తుంది. దాంతో నిర్మాణాత్మకంగా ముందుకు సాగటానికి దోహదం చేస్తుంది. దీనివల్ల ఉత్సాహం పెరుగుతుంది. మన పరిధి దాటి, మన వైఖరిలో స్పష్టత లేనప్పుడు ఉత్సాహం కరువవుతుంది.

ఒకరోజు ఉదయాన్నే నిద్రలేచిన దగ్గర్నుంచి మరల నిద్రించే వరకు అందరినీ చిరునవ్వుతో పలుకరించి చూడండి, మార్పు మీకే తెలుస్తుంది. మీ చుట్టూ ఆహ్లాదమైన వాతావరణం ఏర్పడుతుంది. అటువంటి వాతావరణం నుండి మీకు పూర్తి సహకారం దొరుకుతుంది.

యాపిల్ చెట్లు కొత్తకాదు, యాపిల్ పండ్లు రాలడం కొత్తకాదు. ఎన్ని చెట్లు మొలవలేదు, ఎన్ని పండ్లు రాలలేదు. న్యూటన్ మాత్రమే ఎందుకు అందులో నుంచి కొత్త సత్యాన్ని తెలుసుకున్నాడు. ఎంతో ఆనందంగా, ఉల్లాసంగా యాపిల్ చెట్టుక్రింద వున్నప్పుడు ఆ సత్యాన్ని కనుగొన్నాడు. ఉల్లాసంగా వున్నప్పుడు మనసు మేధస్సు అన్ని పరిపూర్ణంగా సహకరిస్తాయి. కొత్త ఆలోచనలకు నీ హృదయం వేదిక అవుతుంది.

ఏ పని చేసిన నూరుశాతం ఆసక్తి, సంతోషంతో ఆ పని పూర్తి చేయండి. ఒకవేళ విజయం సాధించలేకపోతే మరోసారి ఆ పని చేసే అవకాశం లభించిందని సంతోషించండి. మీరు సంతోషంగా వున్నప్పుడే మీ ప్రతిభ పరిపూర్ణంగా వెలువడుతుంది. మీరు మాత్రమే కాకుండా మీ చుట్టూవున్న వాళ్ళని సంతోషంగా అట్టిపెట్ట గలిగితే ప్రతి పని చాలా ఆనందంగా, అందంగా పూర్తవుతుంది.

ప్రపంచంలో చాలా ఆవిష్కరణలు తీరికగా సంతోషంగా వున్నప్పుడు కనుగొన్నవే. బాత్టబ్లో సంతోషంగా స్నానం చేస్తున్నప్పుడు కనుగొన్నదే ఆర్కిమెడిస్ సూత్రం. జీవితం ఒక ఆట, గెలుపోటములు గురించి పట్టించు కోకుండా ఆనందంగా ఆడినప్పుడే విజయం మనదౌతుంది.

★★★

భేతాళ భారతం

# ఊడలమర్రి ఉపన్యాసాలు

మారుతున్న సమాజం

అఘోరా



విక్రమార్కుడు యధావిధిగా భేతాళుడి  కోసం కళ్ళుఈడ్చుకుంటూ స్మశానం లో ని ఊడల మర్రి  చెట్టు చేరు కునేసరికి , అక్కడ చెట్టుకి ఓ ముగ్గురు మనుషుల్ని కట్టేసి వాళ్ళ కాళ్ళ దగ్గర చుట్టూ చితి పేర్చి, నిప్పు అంటించటమే తరువాయి అన్నట్టు కాగడాలు పట్టుకుని నిలబడ్డాయి కొన్ని పిల్ల దెయ్యాలు

వాళ్ళ వాలకం చూస్తుంటే నిజంగానే చెట్టుకు కట్టేసిన వాళ్ళను సజీవ దహనం చేసేటట్టు వున్నాఉన్నారని కంగారు పడుతు

“ఉండండిరా, పిల్ల దెయ్యాలు ..."అంటూ వాళ్ళ దగ్గరకు పెద్ద పెద్ద ఏడుగులేస్తూ పరుగులాంటి నడక తో చేరుకున్నాడు.

ఇలోపు, విక్రమార్కుడి రాకను గమనించిన భేతాళుడు, చెట్టు మీద నుండి కిందకి దూకి, “వాళ్ళను ఆపకు విక్ర మార్కా. "అంట పెద్దగా అరిచాడు.

ఆ అరుపుకి  విక్రమార్కుడితో పాటు, అక్కడున్న పిల్ల భూతాలు కూడా అదిరిపడ్డాయి.

# భేతాళ భారతం

# ఊడలమర్రి ఉపన్యాసాలు

## మారుతున్న సమాజం

ముందుగా తేరుకున్న విక్రమార్కు డు వాళ్ళేమి తప్పు చేశారు? అయినా సజీవ దహీనమేమిటి? నీకు ఉన్నకొంచికి మతి పోతోంది " అంటూ భేతాళుడిని నిలదీశాడు

'తప్పా, తప్పున్నరా. నేనిలా ఎన్నికల్లో ఓడిపోయి, గోళ్ళు గిల్లుకుంటా ఇంట్లో కుర్చోవటానికి వీలే కదా కారణం 'అంటూ ఇంతెత్తున అరిచాడు భేతాలుడు .

" నువ్వు ఎన్నికల్లో ఓడి పోవటానికి కారణం వీళ్ళా?నీ అహంకారం వల్లే నువ్వు ఓడిపోయావు అనుకున్నానే..పెద్ద భూతాల రాజువని విర్ర వీగతం వల్లే ఓడిపూయవు అనుకున్నా " సందేహం వెలిబుచ్చాడు విక్రమార్కుడు

"అహంకారమా? అది ఎట్లుండును రాజా? అంటూ వెక్కిరిస్తున్నట్టుగా అడిగాడు

"అహంకారమంటే ఇదే ,ఇది కాస్త తగ్గించుకునుంటే ఎలక్షన్లలో గెలిచేవాడివి "సున్నితంగా మందలించాడు విక్ర మార్కుడు

ఎనునుతున్నాడో ఏమో?

భేతాళుడుడు మొహం చిన్న బుచ్చుకుని మౌనంగావుండి పోయాడు.

మళ్లీ విక్రమార్కుడే, " నువ్వు గత ఎన్నికల్లో గెలిచిన తరువాతఎప్పుడన్నా బయట కొచ్చి జనం ఎలా వున్నారు, బతికారా ?చచ్చారా అని విచారించావా? ఇప్పుడు. చూడు ఆ జినిగాడు , గెలవగానే పాడుబడ్డ భవంతిని దెయ్యాల దిబ్బగా పేరు మార్చి ప్రతిరోజూ భూతాలవాణి అంటూ కనపడ్డ భూతాన్ని పలకరిస్తున్నాడు ' భేతాళుడ చేసిన తప్పును ఎత్తి చూపాడు

"ఊరికినే పలకరిస్తే సరిపోయిందా? మేం చేసిన అభివృద్ధి ఎవరు చేశారు చెప్పు" ఎదురుప్రశ్నించాడు. భేతాళుడు

"భేతాళా, అరవై కూరలతో అన్నం పెట్టగానే సరిపోదు, తిన్నారా? ఎలావుంది భోజనం అని పులకరిస్తేనే ఎవరికైనా తృప్తి సంతోషం "

అసలు విషయం బోధపడిన వాడిలా తల ఊపుతు. 'ఇదిగో ఈ గొడవంతా అసలు వీళ్ళ వల్లే వచ్చింది"అంటూ చెట్టుకు కట్టేసిన వాళ్ళ వైపు చూసాడు భేతాళుడు.

"ఇందాకటి నుండి వాళ్ళ మీద అరుస్తున్నావుకాని వాళ్ళు ఎవరో చెప్పావు కాదు"

"వీళ్ళా, నా కొంప ముంచిణ వాళ్ళు , అదిగో ఆ ఎర్ర చొక్కా వేసుకున్నాడే వాడి పేరు 'వయలిన్ స్వామి'. వాడు పెద్ద పెద్ద వాళ్ళు జాతకాలు చూసి, వాళ్ళ భవిష్యత్తు చెపుతుంటాడు. సినిమా నటీనటుల దగ్గర నుండి, రాజకీయ నాయకుల వరకు వీడి చేత పూజలు చేయించుకుని బాగుపడ్డారు చాలా మంది . వీడు, వచ్చే ఎన్నికల్లో కూడా ' నేనే ముఖ్యమంత్రినవుతాను అవి ఢంకా బజాయించి మరి చెప్పాడు. పైపెచ్చు నేను చెప్పిన జ్యోతిష్యం కనుక తప్పయితే నన్ను ఉరితీయండి అంటే,'నిజమని నమ్మి గడప దాట లేదు నేను" అంటు తన గోడు వెళ్ళ బోసుకున్నాడు భేతాళుడు

' "భేతాళా నువ్వు ఎంత అమాయకుడివి, వాడికి భవిష్యత్తు ను మార్చగల శక్తి వుంటే, వాడి భవిష్యత్తును వాడు మార్చుకోవచ్చు కదా? ఇలా జాతకాలు చెప్తూతూ బతకటమెందుకు చెప్పు , మీలాంటి వాళ్ళ అమాయకత్వమే . వాళ్ళ పెట్టుబడి, ఇంతకి మిగిలిన ఇద్దరు ..". విక్రమార్కుడు అంటు వుండగానే "ఇదిగో ఇతని పేరు విరూపానంద స్వామి, ఈయన ఎవరి చేతైనా 'రాజ విమల యాగం ' చేయించాడంటే వాళ్ళు

ముఖ్యమంత్రి అయినట్టే లెక్క. ఈయన నా చేత కుడా ఆ యాగం చేయించాడు. కాని ఫలితం సున్న'

భేతాళుడి మాటలకు పగలబడి నవ్వ సాగాడు. విక) మార్కుడు." అయినా దెయ్యాలకు కూడా జాతకాలు వుంటాయా? ఒక వేళ జాతాకాలు ఉన్నా, వాటిని మీ దెయ్యాలు, భూతలు నమ్ముతాయా ?ఏమో లే, ఉన్నా వుండి వుండ వచ్చు .. .ఎవరు చుడోచ్చారు"

'ఎందుకలా పెద్దగా నవ్వుతావు రాజూ? అసలే ఓడిపోయిన దిగులుతో నేనుంటే, ఇంకా నన్ను అవమానించాలా? భేతాళుడు కాస్త బాధపడ్డాడు.

'అబ్బెబ్బే నేను నవ్వింది . అందుకు కాదు, యాగాలు యజ్ఞాలు చేసే రాజులైపోతారని అని నువ్వు అంటుంటే నవ్వు వచ్చింది, అంతే!

" నిజం రాజా, ఆయనగారు గతంలో ఇద్దరి ముగ్గరి చేత యాగాలు , చేయిస్తే, వాళ్ళు మంత్రులు, ముఖ్య మంత్రులు అయ్యారు"

అయినా మీ దెయ్యాలు , భూతాలు యజ్ఞాలు, యాగాలు చెడగొట్టి వాళ్ల కాని, చేసే వాళ్ళు కాదే"

"అవుననుకో, కానీ ఈ యన్ని చూసిన తరువాత యాగాల మీద నమ్మకం ఏర్పడింది..

'భేతాళా ఇదేమన్నా రాజుల కాలమా? ఆశ్వ మేధ యాగం చేసి రాజ్యాలను స్థాపించటానికి. ఒకరికో ఇద్దరికో కాకతాళీయంగా పదవులు వచ్చి వుండ వచ్చు, అంతమాత్రాన అందరికి మంత్రి పదవులు వస్తే అందరూ మంత్రులు అయ్యే వాళ్ళేగా ?"

"అవును కదా రాజా? నేను అంత దూరం ఆలోచించలేక పోయాను. అయితే అ జిని గాడు కూడా ఈయన చేత ఏదో ఒక యాగం చేయించి వుంటాడు "అంటూ దిగులుపడటం మొదలు పెట్టాడు

భేతాళుడి అమాయకత్వానికి నవ్వబోయి, మళ్లీ భేతాళుడు బాధపడతాడని, పంటికింద నవ్వుని పడికో బెట్టి," సరి సరి మరి మూడోవాడు .."

'వస్తున్నా రాజా అక్కడికే వస్తున్నా , ఈయనగారి పేరు 'గవ్వల బాల రాజు! గవ్వలు వేసిభవిష్యత్తు చెపుతుంటాడు .
" నువ్వు అడిగావా గవ్వలు వెయ్యమని ?"

"నేనా, గవ్వలా, నా కసలు ఇవి ఒకటున్నాయని కూడా తెలీదు. వాడే ఏదో టి.వి ఛానల్లో గవ్వలు వేసి, తరువాత ముఖ్య మంత్రి నేనే అన్నాడు "

'అందరూ నువ్వే ముఖ్యమంత్రి) అనగానే, ఇంక నాదేలే ఈ స్మశానం మొత్తం నాదే అనుకుని దుప్పటి కప్పుకుని పడుకున్నావు, అంతేనా?"

ఆ మాటలకు సిగ్గుతో తల వంచుకున్నాడు.

'భేతాళా, యజ్ఞాలకు, యాగాలకు, జాతకాలకు , గవ్వలకు భవిష్యత్తు మారిపోతే అందరూ అదేపని చేసే వాళ్ళ గదా? శ్రీకృష్ణుడు అంతటి వాడు పక్కన వున్నా, అర్జునుడికి యుద్ధం చేయ చేయక తప్పిందా?

"అవును రాజ నాకు జ్ఞానోదయం కలిగింది .అందుకనే వీళ్ళకి ఈ శిక్ష ""అంటూ నిష్క్రమించ పోయడు.


'ఆగు భేతాళ, వాళ్ళని చంపినంత మాత్రాన్నం మూఢ నమ్మకాలు పోతాయ? వీళ్ళు పోతే మరొకళ్ళు వస్తారు. మనం చంపాల్సింది మనుషుల్ని కాదు మూఢ నమ్మకాలను.

విక్ర మార్కుడి మాటలకు-అవున నన్నట్లు తల ఉపుతూ అక్కడున్న పిల్ల దెయ్యలకు వాళ్ళను వది లేయమని సైగ చేశాడు భేతాళుడు.
★★★

మన
కథా
నాయకులు

# మహా కవుల మానస పుత్రులు

## గణపతి




1920లో వచ్చింది ఈ పుస్తకం గ్రాంధికంలో సాగుతుంది . మొక్కపాటి వారి బారిస్టర్ పార్వతీశం అమాయకుడైతే ఈ గణపతి మొద్దు, మూర్ఖుడు, బద్ధకస్తుడు. ఆ కాలపు స్థితిగతులని అద్దం పడుతుంది. సున్నితమైన హాస్యం తో సాగుతుంది . తెలుగులో కూడా ఇంతటి హాస్యం పండించిన నవల అప్పుడెప్పుడోనే వచ్చిందంటే మీరు నమ్మరు.శ్రీ రాముడు చారు ఎందుకు పెట్టారో తెలుసుకోవాలంటే మీరు ఈ నవల చదివి తీరాల్సిందే!

ఆనాటి సమాజంలో వున్న దురాచారమైన కన్యాశుల్కాన్ని, బద్ధకాన్ని పురిగొల్పే విధంగా వున్న యాచకం పై వ్యంగ్యంగా రాసిన నవల గణపతి నవల ముఖ్యంగా బ్రాహ్మణ్యంతోటీ, బ్రాహ్మణ జీవనరీతి తోటీ ముడిపడిన నవల. ముఖ్యమైన మూడు పాత్రలున్నాయి. ఆ పాత్రల జీవితాన్ని వివరించడానికి సహకరించే ఉపపాత్రలు, స్థల వివరాలూ ఉన్నాయి. ప్రధాన పాత్ర గణపతి. అవలక్షణాల పుట్ట అయిన ప్రధాన పాత్ర గణపతి ఈ నవలలో కథానాయకుడు. ఈ పాత్రను కేంద్రంగా మలచుకుని గణపతిని హాస్యనవలగా తీర్చిదిద్దారు రచయిత. గణపతికి ముందు ఆ వంశంలోని ఏడుతరాల ప్రసక్తి ఉన్నా, రచయిత ముఖ్యంగా మూడుతరాల కథని చెప్పడం జరిగింది.

నవలలోని ముఖ్యపాత్ర గణపతి అనాకారి, పెద్ద పొట్ట, వికృత రూపం, మరుగుజ్జు. అన్ని అవలక్షణాల ప్రతిరూపం గణపతి. అతని తాత పాపయ్య కన్నా తండ్రి గంగాధరం అవలక్షణాలు ఎక్కువ. వారిద్దరి కన్నా గణపతి పాత్రలో అవలక్షణాలు ఎక్కువ. శుచికి, పద్ధతికి, సత్కర్మలకి, మంచి అలవాట్లకీ, ఆహారనియమాలకీ ఆలవాలమైన బ్రాహ్మణ జీవిత విధానంలో చొరబడుతున్న అలసత్వం, తిండియావ, దుర్లక్షణాలన్నిటినీ ఎద్దేవా చేయడానికే ఈ మూడు పాత్రలనీ ఇలా తీర్చిదిద్దారని సాహిత్య విమర్శకులు అభిప్రాయపడ్డారు.

గణపతి తాత పాపయ్య, మందపల్లి నివాసి. తద్దినాలకి, తదితర తంతులకి భోక్తగా



వెళ్ళడం అతని వృత్తి. చిల్లర దొంగతనాలు ప్రవృత్తి. తిండి పుష్టి, యావ ఎక్కువ. తల్లి బతికి ఉండగా అతనికి వివాహం కాలేదు. ఆమె మరణానంతరం సంపాదన కోసం, పెళ్ళి కోసం, తన వృత్తి బహుధా బావుంటుందని తలచి పూనాకి వెడతాడు. పూనాలో తెలుగు బ్రాహ్మణుల సంస్కృత ఉచ్చారణకి గౌరవం, విలువ ఉంటుందని తలచి ఆ ప్రాంతానికి వెళతాడు. అక్కడ సంపాదించుకుంటున్నా యావ తీరక శవాలను మోస్తే ఇంకా ఎక్కువ సంపాదించుకోవచ్చని ఆ వృత్తిలో దిగుతాడు. అలా దిగజారి బాగా సంపాదించుకున్నా, పాపయ్యని దుర్వ్యసనాలు పట్టిపాడుచేశాయి. చివరకు పాపయ్య అరవయ్యో ఏట పన్నెండేళ్ల పిల్లతో వివాహమైంది. అప్పుడే పాపయ్య తిరిగి మందపల్లి వచ్చి కాపురం ప్రారంభించాడు. ఆ పాపయ్య కొడుకు గంగాధరుడు.

గంగాధరుడు చిన్న వయసులోనే అతని తండ్రి పాపయ్య మరణించాడు. గంగాధరం తల్లి పిచ్చమ్మ మందపల్లిలో ఇల్లు అమ్మి, అప్పటికి ఈతిబాధలు తీరక ప్రక్కనే

మన
కథా
నాయకులు

# మహా కవుల మానస పుత్రులు

ఉన్న ఏనుగుల మహలు గ్రామానికి మకాం మార్చింది. గంగాధరునికి ఉపనయనం అయ్యాకా, మధూకరం, యాయవారం, బ్రాహ్మణార్థాలతో కుటుంబం గడుపుతూ వచ్చాడు. ఇతనికి ఉన్న అవకరం తిండియావ. ఇది తెలిసి వృత్తిలోనే ఇబ్బందులు వచ్చినా గంగాధరం లెక్క చెయ్యలేదు. కానీ పరిస్థితులు అనుకూలించక కాకినాడ చేరి కావడితో నీళ్లు మోయడం ప్రారంభిస్తాడు. సంపాదనతో పాటూ జూదం, స్త్రీలోలత్వం అబ్బాయి. శనిదానాలు పట్టడమే కాక నీచకార్యాలకు ఒడిగట్టే స్థితికి చేరుకుంటాడు. ఎన్నో అరిష్టాలు గడిచి అతనికి ఆఖరుకు పెళ్ళి అవుతుంది. భార్య సింగమ్మకు 13ఏట, అతని 53వ ఏట సంసారం మళ్లీ మందపల్లిలో ఆరంభమైంది. వారి పుత్రుడే గణపతి.

అన్నగారింట చేరడంతో, మేనమామ ఇంటిపంచన, తల్లిగారాబంతో తండ్రి తాతల తిండి పిచ్చి, అనాకారిత్వంతో పాటు మరిన్ని అవలక్షణాలు ఉన్నాయి. గణపతి చెయ్యని అల్లరి పనులు లేకపోగా కొన్ని కొన్ని పనులు చిన్నతనంలోనే అల్లరి స్థాయిని దాటిపోతాడు. దొంగతనాలు, చుట్టలు కాల్చడం, చదువు రాకపోవడం వంటి లక్షణాలకు అంతే లేదు. పెద్దయ్యే కొద్దీ వితండవాదం, విచిత్రమైన కోర్కెలు పెరుగుతాయి. గుర్రమెక్కాలన్న కోరిక ఎలాగోలా తీరినా నిరంతరం తిరిగే వీలు లేదు కనుక ఆ స్థానే గాడిదనెక్కి తిరగాలని నిర్ణయించుకొంటాడు. ఇటువంటి వాడు చేసే గాడిద సవారీ, తల్లి చనిపోయిందని అబద్ధాలాడి దహనానికి డబ్బు అడుక్కోవడం, తద్దిన భోక్తగా అవతారం, నాటకాల్లో వేషాలు, వంట బ్రాహ్మడిగా కుదరడం వంటివి ఎన్నో చేస్తాడు. ఏం చేసినా హాస్యం ఉట్టిపడుతుంది. మాస్టారిగా గౌరవప్రథమైన అవతారం ఎత్తినా చింత బరికెలతో పిల్లలను బాది, భయపెట్టి నోరు మూయించి, తెలిసీ తెలియనివి ఎవో చెప్పడం అతను చెప్పే చదువు.

ఇటువంటి గణపతికి పెళ్ళి చేయాలనేదే తల్లి కోరిక. ఎన్ని అడ్డదారులు తొక్కినా ఫలితం దక్కలేదు. గణపతి పెళ్ళి కూడా ఈ నవలలో ఓ ప్రహసనం. చివరికి చావు తప్పి కన్ను లొట్టపోయినట్టు, గణపతి పెళ్ళి నేరం నుంచి పారిపోయి ఇప్పటివరకూ కనిపించకపోవడమే ముగింపు.

గణపతి (నాటకం), చిలకమర్తి లక్ష్మీనరసింహం రచించిన హాస్య నాటకం. దీనిని గణపతి నవలఆధారంగా అదే పేరుతో రేడియో నాటకంగా నిర్మించారు. ఇది ఆల్ ఇండియా రేడియోలో తెలుగు భాషలో 1960, 1970 లలో ప్రసారం చేయబడింది. ఈ హాస్య నాటకాన్ని వినడానికి ప్రజలు రేడియో సెట్ల దగ్గర సమూహాలలో గుమిగూడడంతో ఆ రోజుల్లో ఇది చాలా విజయవంతంగా ఉండేది. మొదటగా ఇది 1967లో ఆకాశవాణి విజయవాడ కేంద్రం వారు బందా కనకలింగేశ్వరరావు వారి పర్యవేక్షణలో రూపొందించారు.ఈ నాటకం రేడియోలో హైదరాబాదు కేంద్రం నుండి ప్రసారం అయ్యింది .

(వచ్చే వారం మరో కథానాయకుడితో కలుద్దాం )

టెక్నాలజీ

# కృత్రిమ మేధా ఉపకరణాలు

## Parrot Ai

పి. దేవకాంత్



Parrot AI అనేది AI సాధనం, ఇది వీడియో సమావేశాలు, ప్రెజెంటేషన్‌లు లేదా కస్టమర్ కాల్‌ల వంటి ముఖ్యమైన వ్యాపార అనుభవాలను సేకరించడానికి, లిప్యంతరీకరించడానికి మరియు సురక్షితంగా నిల్వ చేయడానికి వ్యాపారాలను అనుమతిస్తుంది.

దీని ముఖ్య లక్షణాలు , ప్రయోజనాలు:

సవరించగలిగే పేజీలు: బృందంలోని ఎవరితోనైనా సులభంగా భాగస్వామ్యం చేయగల రికార్డ్ చేయబడిన కంటెంట్ నుండి సవరించగలిగే పేజీలను సృష్టించవచ్చు

రికార్డ్ చేయబడిన సంభాషణల నుండి కీలక క్షణాలను కనుగొని, ముఖ్యమైన అంశాలను వివరించడానికి లేదా అభిప్రాయాన్ని పొందడానికి వాటిని సవరించగలిగే పేజీలలో అతికించవచ్చు

విలువైన జ్ఞానాన్ని దాచుకోవచ్చు . కాలక్రమేణా ఇతర సమూహాలచే ప్రభావితం చేయగల విలువైన జ్ఞానాన్ని నిలుపుకోవడంలో వ్యాపారాలకు సహాయం చేయవచ్చు మెదడు ప్రవాహాన్ని నిరోధించండి

కస్టమర్ వాయిస్‌లను వినండి: కస్టమర్ వాయిస్‌లు మరియు అంతర్దృష్టులను వినడానికి వ్యాపారాలను ప్రారంభించండి, టీమ్‌లు వారి అత్యుత్తమ పనిని చేయడానికి మరియు ఆ స్వరాలను వ్యాపార కార్యకలాపాల ఫ్యాబ్రిక్‌లో పొందుపరచడానికి ప్రేరేపించవచ్చు

స్వయంచాలక లిప్యంతరీకరణ: జూమ్, మైక్రోసాఫ్ట్ బృందాలు మరియు Google Meet నుండి సమావేశాలను స్వయంచాలకంగా లిప్యంతరీకరించండి మరియు నిల్వ చేయవచ్చు

సురక్షిత కార్యస్థలం: గోప్యత మరియు డేటా భద్రతకు ప్రాధాన్యత ఇవ్వండి, రికార్డ్ చేయబడిన కంటెంట్ సురక్షితంగా మరియు అధీకృత వినియోగదారులకు మాత్రమే అందుబాటులో ఉండేలా చూసుకోవచ్చు


parrot AI కోసం ఉపయోగించే సందర్భాలలో వివిధ వ్యాపార సంబంధిత కార్యకలాపాలు ఉంటాయి:

వీడియో కాన్ఫరెన్స్‌లు, ప్రెజెంటేషన్‌లు లేదా కస్టమర్ కాల్‌ల వంటి ముఖ్యమైన వ్యాపార అనుభవాలను సేకరించవచ్చు . లిప్యంతరీకరించండి మరియు సురక్షితంగా నిల్వ చేయండి ముఖ్యమైన రికార్డ్ చేయబడిన సంభాషణలు మరియు విజ్ఞానం ముగిసిన తర్వాత వాటిని ఉపయోగించడం కోసం నిర్వహించడం మరియు ప్రయోజనం పొందడం ఉత్తమం వ్యాపార కార్యకలాపాలను మెరుగుపరచడానికి మరియు వారి ఉత్తమ పనిని చేయడానికి బృందాలను ప్రేరేపించడానికి కస్టమర్ వాయిస్‌లు మరియు అంతర్దృష్టులను వినవచ్చు .

మొత్తంమీద, Parrot AI అనేది విశ్వసనీయమైన పరిష్కారం, ఇది ముఖ్యమైన రికార్డ్ చేయబడిన సంభాషణలు మరియు జ్ఞానాన్ని మెరుగ్గా నిర్వహించడానికి మరియు ప్రభావితం చేయడానికి వ్యాపారాలకు సహాయపడుతుంది.




# నవ్వండి ప్లీజ్





నవ్వటం ఒక యోగం ,

నవ్వలేక పోవటం ఒక రోగం , తరువాత మీ ఇష్టం

శ్రీనివాస్ కార్టూన్లు
















జీవన చిత్రాలు



# శవాలతో సావాసం



ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త అనారోగ్యంతో మంచం పట్టాడు. కొన్నాళ్లకు మరణించాడు. కనిపెంచిన తండ్రి కదల్లేని స్థితిలో ఉండిపోయాడు. కడుపున పుట్టిన పిల్లలది ఇంకా లోకం తెలియని వయసు. ఓపికున్నప్పుడు సంపాదించిన కొద్ది మొత్తం సహా.. ఉన్న ఇల్లు.. కొద్దిపాటి ఆస్తిపాస్తులు భర్త అనారోగ్యానికి ఖర్చయిపోయాయి. ఉన్నట్టుండి భర్త చనిపోవడంతో తనకంటూ మిగిలింది ఇంకా చిన్నవయసులో ఉన్న పిల్లలు.. అనారోగ్యంతో ఉన్న తండ్రి. ఎలా బతకాలి..? వారిని ఎలా పోషించాలి..? ఇది ఆమెను వేధించిన ప్రశ్న. దీనికోసం ఆమె ఓ కటువైన నిర్ణయం తీసుకుంది. కనీవినీ ఎరగని రీతిలో ఏ మహిళా చేపట్టిని వృత్తిని ఎంచుకుంది.

గతంలో భర్త చేసిన వృత్తే అయినా.. కనీసం మహిళలు వెళ్లడానికి కూడా సాహసించని ప్రదేశంలో నిత్యం రాత్రనక.. పగలనక ఉంటూ తన వృత్తిని నిబద్ధతతో నిర్వహిస్తోంది.

కుటుంబ పోషణకు ఆమె ఎంచుకున్నది మామూలు వృత్తిని కాదు.. కాటికాపరి పనిని. పనిలోనే పుణ్యం వెతుక్కుని బతుకీడుస్తోంది మహిళ అరుణ. కాష్టాల గడ్డ.. స్మశానం.. ఏపేరుతో పిల్చినా ఇది ప్రతి మనిషి జీవితంలో చివరి ప్రయాణం. ఆ ప్రయాణం గౌరవ ప్రదంగా.. తమ మధ్య నుంచి జరిగిపోయిన పెద్దలకు అంతిమ క్రియలు సంప్రదాయ బద్ధంగా జరిపించాలని ప్రతి కుటుంబ సభ్యుడూ కోరుకుంటారు. దీనికోసం కర్మకాండలు మొదలు.. కాష్టం దగ్గర చేసే అనేక కర్మలను చేసే వాళ్లు దొరకని పరిస్థితి ప్రస్తుతం నెలకొంది. మగవాళ్లు సైతం ముందుకురాని ఈ వృత్తిని ఈ అరుణ ఎంచుకుంది. పైగా శ్రద్ధగా తన పనిని చేస్తోంది. ప్రజల మన్ననలు పొందుతోంది.

భద్రాచలానికి చెందిన అరుణకు, రాజమండ్రికి చెందిన శ్రీనుతో చిన్నవయసులో ప్రేమవివాహం జరిగింది. శ్రీను భద్రాచలం కరకట్ట పక్కనే ఉన్న స్మశానంలో కాటికాపరి వద్ద పనిచేసేవాడు. అనంతరం తానే కాటికాపరి అయ్యాడు.

అయితే పెళ్లయిన కొన్నేళ్లకు శ్రీను అనారోగ్యం పాలయ్యాడు. తన భర్త ఆరోగ్యం కోసం ఆమె ఎంతో శ్రమించింది. అతనికి తోడుగా స్మశానంలో పనులు చేసేది. సాధారణంగా మామూలు మహిళలు ఆ దరిదాపుల్లోకి కూడా రాని పరిస్థితుల్లో అరుణ తన భర్తకు తోడుగా నిలిచింది. దురదృష్టం ఆమెను వెంటాడింది. కొన్నాళ్లకు భర్త శ్రీను మరణించాడు. అప్పటికే అరుణ తండ్రి అనారోగ్యంతో మంచం పట్టాడు. ఇటు భర్త మరణం.. అటు తండ్రి అనారోగ్యం.. ఇంట్లో చూస్తే చిన్నపిల్లలు.. ఇక తనకు వేరే దిక్కులేక తన భర్త చేపట్టిన వృత్తినే ఎంచుకుంది. ఏ సమయంలో అయినా తన వృత్తి విషయంలో ఇప్పటికీ నిబద్ధతతో అరుణ వ్యవహరిస్తోంది. భద్రాచలం టెంపుల్ సిటీ కావడంతో ఇక్కడకు వచ్చి స్వామిని దర్శించుకుని, గోదావరిలో మునిగి తనువు చాలించే అభాగ్యులు ఎందరో..

## జీవన చిత్రాలు

## విధి విచిత్రం



ఊరుపేరు తెలియని ఆ అనాథ శవాలను సైతం గ్రామ పంచాయతీవాళ్లు స్మశానం దాకా తీసుకొచ్చి వదిలేసేవాళ్లు.. అలా వచ్చిన అనాథ శవాలను సైతం అరుణ శ్రద్ధగా అంత్యక్రియలు నిర్వహించేది. దీంతో పాటు గతేడాది కమ్మేసిన కరోనా మహమ్మారి వికటాట్టహాసంతో చనిపోయిన వాళ్లకు అంత్యక్రియలు చేయడానికి రక్తసంబంధీకులు సైతం దూరంగా ఉన్నా.. ఈ మహిళ మాత్రం తన వృత్తి ధర్మాన్ని వీడలేదు. కరోనా వచ్చి మృతిచెందిన వారి దేహాలకు సైతం గౌరవ ప్రదంగానే అంతిమ సంస్కారం చేసేది. తనకు, తన వారికి కడుపు నింపుతున్న ఈ పని పట్ల తనకు గౌరవమని.. తాను ఇష్టపడి ఈ పనిని ఎంచుకున్నానని అరుణ చెబుతుంటారు. ఇలా ఏ మహిళా సాహసించని రీతిలో ఓ అరుదైన వృత్తిని చేపట్టిన అరుణ.. ఐదుగురు అనాథలకు ఆశ్రయం కల్పించి వారిని పెంచుతోంది. వీరిలో ఓ యువతికి తగిన వరుణ్ని చూసి వివాహం సైతం జరిపించి తన గొప్పదనాన్ని చాటుకుంది ఈ మహిళ. ఎక్కడ.. ఎలాంటి పనిచేస్తున్నామని కాకుండా చేసే పనిని ప్రేమించి.. పదిమంది మన్ననలు పొందుతూ తన కుటుంబాన్నే కాకుండా మరో ఐదుగురికి ఆసరగా నిలిచిన అరుణ నిజమైన విజేత అంటారు భద్రాచలం వాసులు.

ఇదిలా ఉంటె , శవాలేం చేస్తాయ్.. బతికున్నవాళ్లను చూసే భయపడాలి కానీ..''.. పోస్టుమార్టం గదిలో శవాలను కోసే వరాలు అనే యువతి చెబుతున్న మాటలు ఇవి. శవాన్ని చూడాలంటేనే చాలా మంది భయపడతారు. కానీ ఎం.కామ్ చదివిన వరాలు ఏడాదిన్నరగా ఈ పని చేస్తున్నారు.

శవపరీక్ష కోసం మృతదేహాలను కోసే పనిలో ఎక్కువగా మగవాళ్లే ఉంటారు. ఆడవాళ్లు ఉండటమనేది చాలా అరుదు. మరి ఇలాంటి వృత్తిలోకి వరాలు ఎలా వచ్చారు? ఆమె కథ ఏంటి? ప్రస్తుతం గర్భిణిగా ఉన్న వరాలు, మెటర్నిటీ లీవులో ఉన్నారు.

పేరు పగడాల వరాలు. వయసు 24. కడపజిల్లాలోని చాపాడు మండలంలో గల చిన్నవరదాయపల్లె. ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అటెండెంట్‌గా పనిచేస్తున్నారు .

ప్రమాదాల్లో చనిపోయిన, ఆత్మహత్య చేసుకున్న, హత్యకు గురైన వారి మృతదేహాలను పోస్టుమార్టం కోసం తీసుకొస్తారు. ఆ మృతదేహాలను కోసి అందులోని అవయవాలను బయటకు తీయడం ఆమె పని.

ఇల్లు గడవడం కోసం ఈ వృత్తిలోకి వచ్చాను. ఇంటర్ (సీఈసీ) వరకు ప్రొద్దుటూరులో చదివి, ఆ తరువాత తిరుపతిలో ఎంకామ్ వరకు చదువుకున్నా. నాన్న గొర్రెలు కాస్తాడు. అమ్మ ఇంటి దగ్గరే ఉంటుంది. ఇంతకు ముందు ఒక ప్రైవేటు కంపెనీలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పని చేసేదాన్ని.పోయిన ఏడాది నాకు పెళ్లయింది. పోస్టుమార్టం అటెండెంట్ నోటిఫికేషన్ చూశా. అమ్మాయిని కదా మనకు పేపర్ వర్క్ ఉంటుందిలే అని అప్లై చేశా. కానీ ఇలా శవాలను కోయాల్సి వస్తుందని ముందు తెలియదు అని అంటోంది వరాలు . . ప్రభుత్వ ఉద్యోగం కాబట్టి... జీతం పెరుగుతుందని, భవిష్యత్తులో ఉద్యోగం రెగ్యులర్ అవుతుందేమోనన్న ఆశతో ఇందులో చేరానంటోంది . చేస్తున్నారు

★★★

దసరా కథల పోటీలో గెలుపొందిన కథలు

బహుమతి పొందిన కథ

# కిరణ్మయి

## కథ



మల్లారెడ్డి మురళీ మోహన్

కళ్ళు మూసుకుని నిశ్చలంగా కూర్చుని ఆలోచిస్తున్నాడు అతను. ఆలోచనలు మాత్రం అస్థిరంగా ఉన్నాయి, ఎప్పటిలాగానే. ఆలోచనల నిండా కిరణ్మయే. కళ్ళు తెరిచి చూశాడు – పక్కనే టీపాయ్ మీద  తెరిచిన డైరీ, పెన్... గోడమీద కిరణ్మయి తనూ కలిసి తీయించుకున్న ఒకటిన్నరేళ్ల వయసు పెళ్ళిఫోటో .. అలా చూపు ముందుకెళితే వంటగది.. ద్వారం వద్ద కొత్త ఫ్రిజ్.. నిలువెత్తు కొత్త ఫ్రిజ్.. ఒక మనిషి పట్టేంత ఎత్తు కొత్త ఫ్రిజ్.

“కావ్ .. కావ్ ..” కాకి అరిచింది, కిరణ్మయి తలపుని గాఢమచేస్తూ.

“కావ్ .. కావ్..” .. కిరణ్మయి  మళ్ళీ అరిచింది.

దసరా కథల పోటీలో గెలుపొందిన కథలు

# కిరణ్మయి

**బహుమతి పొందిన కథ**

ఆమెకి కాకులంటే ఇష్టం. రోజూ ఏం వండుకున్నా కొద్దిగా తీసి బాల్కనీలో పిట్టగోడ మీద కాస్త పెట్టేది. పక్షుల కోసమని పెట్టేది కానీ కాకులే వచ్చేవి.

కాకులంటే ఆమెకిష్టం.. మరి తనంటే.. ఆమెకి..

"కావ్ .. కావ్.." మళ్ళీ అరిచింది కిరణ్మయి లాంటి కాకి, ఆలోచనలకు భంగం కలుగజేస్తూ. 'దీనికేమన్నా తినడానికి పెట్టాలి' అనుకుంటూ లేచాడు అతను.

ఎదురుగానున్న ఫ్రిజ్ తెరవబోతూ ఆగి కిచెన్ లోకి వెళ్ళాడు.

చిందరవందరగా పడున్న గిన్నెల్లో ఏదో ఒక దాంట్లో ఉదయం చేసుకుని సగం తినగా మిగిలిన నూడుల్స్ కొంచెం కనిపించాయి. అతనికి వంట సరిగా చేతకాదు, అందుకే చేతనైన నూడుల్సొక్కటే చేసుకుని తింటున్నాడు నాలుగు రోజులుగా. కొద్దిగా మిగిలిన నూడుల్స్ ఒక ప్లేట్ లో వేసి, తీసుకెళ్ళి బాల్కనీ పిట్టగోడ మీద పెట్టాడు. తాను దగ్గరుంటే కాకులు రావు కాబట్టి గదిలోకి వచ్చి ప్లేట్ వంక చూడసాగాడు.

"కావ్.. కావ్.."
ఓ కాకి వచ్చి ప్లేట్ దగ్గర వాలి అనుమానంగా అటూ ఇటూ చూడసాగింది. కిరణ్మయి కి కూడా అలా చూడడం అలవాటు, పైగా తనకి అలా అనుమానంగా చూడడం అలవాటని దబాయిస్తుంది. చూడగా, చూడగా ఆ కాకిలో కిరణ్మయి పోలికలు కనిపించసాగాయతనికి. కిరణ్మయే వచ్చిందేమో కాకి రూపంలో. అతను ఇంకా ఆసక్తిగా చూస్తున్నాడు.

"కావ్.. కావ్.."
మళ్ళీ అరుస్తూ చుట్టూ చూడసాగిందా కాకి. బహుశా తోటి కాకుల్ని పిలుస్తుందేమో. అతనికి కోపమొచ్చింది. కిరణ్మయి ఇంతే. చుట్టూ అందరూ ఉండాలనుకుంటుంది. ఇంకో రెండు కాకులు వచ్చి ప్లేట్ ముందు వాలాయి. అవి తప్పకుండా 'మగ' కాకులే అయిఉంటాయి.

సందేహం లేదు. కోపంలో అతని పిడికిట్లోకి పేపర్ వెయిట్ ఎప్పుడొచ్చి చేరిందో తెలియదు.

సూటిగా.... బలంగా.... కోపంగా.... ఒక్క విసురు విసిరాడు. ఆ పేపర్ వెయిట్ కిరణ్మయి లాంటి కాకికి తగిలింది. ఎగరబోతున్నదల్లా విలవిల్లాడుతూ బాల్కనీలో పడిపోయింది.

జరిగినది అర్థమవడానికి అతనికో క్షణం పట్టింది. అర్థమయాక నుదుట చెమట పట్టింది. కాకి.. కిరణ్మయి లాంటి కాకి...... పడుంది, ఎదురుగా, నిర్జీవంగా.

"అయ్యో ! కావాలని విసర్లేదు, కిరణ్మయీ.. ఇట్స్ జస్ట్ ఆనాక్సిడెంట్.. నన్ను నమ్ము .. నమ్ము ..నమ్ము.. అయినా నువ్వెప్పుడు నన్ను నమ్మావనీ.. కావాలని విసర్లే.." అతని మనసు ఆక్రోశించింది.. కానీ ఆ ఆక్రోశం తోటి కాకుల గుంపుకి వినిపించలేదు. వినిపించినా అర్థం కాదు. అర్థమయితే అవి కాకులు కావు.

అందుకే క్షణాల్లో గాయపడ్డ కాకి చుట్టూ మిగతా కాకులు మూగి విపరీతంగా అరవసాగాయి.

ఇంకొద్ది క్షణాల తర్వాత కాకులు అతని మీద దాడి చేయనారంభించాయి. గభాల్న ఇంట్లోకి దూరి బాల్కనీ తలుపులు మూసేశాడు. శబ్దం మాత్రం దాడి చేస్తోంది. కాకుల సంఖ్య పదులలోంచి వందల్లోకి మారినట్టుంది. బాల్కనీ నిండా నల్ల సముద్రంలో అలల్లా కాకులు... అలల హోరులా నల్లటి కాకుల అరుపులు.

"అయ్యో! కిరణ్మయీ.. ఈట్స్ జస్ట్ యానేక్సిడెంట్ .. నమ్ము.." మనసునిండా ఆక్రోశం.. బాల్కనీ నిండా కాకుల ఆవేశం.

దసరా కథల పోటీలో గెలుపొందిన కథలు

# కిరణ్మయి

బహుమతి పొందిన కథ

సాయంత్రమై చీకటి చిక్కబడుతూనే కాకుల గోల పలచబడింది.

అతనికి మాత్రం నిద్రపట్టట్లేదు. డైరీ తీసి రాసుకుంటున్నాడు. డైరీ.. పెన్.. గోడమీద ఒకటిన్నరేళ్ల వయసు పెళ్ళిఫోటో.. గది మూల మనిషి పట్టేంత నిలువెత్తు ఫ్రిజ్.. గది నిండా కాకి అరుపుల ప్రతిధ్వని..

అలసిన ఆలోచనలతో.. ఆలోచనల వల్ల అలసటతో కొద్దిగా కళ్ళు మూతలు పడుతుంటే ఏదో కాకి వచ్చి పొడిచినట్టు హఠాత్తుగా ఉలిక్కిపడి మేల్కొంటున్నాడు. గోడల నిండా కాకి అరుపులు.. గోడల్ని చీల్చుకుంటూ కాకులు వస్తున్నట్టు .. బీరువాలోంచీ కాకులు.. అరుపులు.. గోడమీద ఫోటో చూశాడు... కిరణ్మయి స్థానంలో పొద్దున్న గాయపడ్డ కాకి. చీకటి పడింది. నెమ్మదిగా లేచి తలుపు తీసి బాల్కనీలోకి వెళ్ళాడు. కిరణ్మయి లాంటి కాకి ఇంకా అక్కడే పడుంది... చలన రహితంగా

......చీకట్లో చీకటిలా. అలసటతోనే ఘూము లోంచి ఘూము లోకి జారిపోతున్నాడు. కిరణ్మయి ఆలోచనలతో.. డైరీ.. పెన్.. గోడ మీద ఫోటో.. నిలువెత్తు ఫ్రిజ్.. అలసట..

ఎప్పుడు నిద్ర పట్టిందో తెలియదు. సన్నగా కాకుల గోల మళ్ళీ. 'నిద్రలో కూడానా' అనుకున్నాడు. వీపుమీద ఎవరో పొడిచినట్టు చురుక్కుమనడంతో లేచి చూశాడు.

తెల్లవారుతోంది. కాకుల సముద్రంలో ఉన్నట్టనిపించింది. నల్లటి బొగ్గు ధూళి కమ్మేసినట్టు చుట్టూ కాకులు చేరి దాడి చేయడం మొదలుపెట్టాయి. అప్పటికే ఆలస్యం అయిపోయింది. తప్పించుకునే వీల్లేకుండా అతని శరీరాన్ని వాడి ముక్కులతో పొడవసాగాయి.

"కిరణ్మయీ.. ఆపమని చెప్పు.. కావాలని చేయలేదు.. ఇట్వాజ్ జస్ట్ ఆనేక్సిడెంట్.. ప్లీజ్.. గిమ్మియే ఛాన్స్.." అరుస్తున్నాడు...... శారీరకంగా, మానసికంగా బాధ పడుతూ. కాకుల గోలలో కలిసిపోతున్నాయి అతని అరుపులు. కళ్ళనే టార్గెట్ చేసుకున్నాయి కొన్ని కాకులు. బాల్కనీ లోంచీ ఇంట్లోకి పరిగెత్తాడు.

కాకులు కూడా అతన్ని వేటాడుతూ ఇంట్లోకి చొరబడ్డాయి. కాకుల 'నలుపు'తో 'ఎరుపు' పోటీ పడుతున్నట్టు ఒళ్ళంతా రక్తం. ఫోన్ అందుకోడానికి విఫల ప్రయత్నం చేశాడు. ఇన్నాళ్ళూ కిరణ్మయి తిండిపెట్టి పోషించిన కాకులన్నీ పగ తీర్చుకోవడానికి వచ్చినట్టనిపించిందతనికి. ఎక్కువసేపు నిలవలేక పోయాడు. రక్తపుముద్దలా కింద కూలిపోతూ ఫోటోవంక, ఫ్రిజ్ వంకా తలతిప్పి చూడడానికి ప్రయత్నించాడు. కానీ, కళ్ళు ఉండాల్సినచోట పెద్ద రక్తపు ఊబి ఉండడంతో చూడలేకపోయినా అతని మనసులో అవే మెదిలాయి.

కొద్దిసేపటి తర్వాత అతనూ చలనరహితమవడంతో వచ్చిన పని అయిపోయినట్టు కాకులన్నీ నెమ్మదిగా వెళ్ళిపోయి బాల్కనీలో దెబ్బతగిలి చనిపోయిన కాకి ముందు వాలి అరుస్తూ దాన్ని ముక్కులతో కదిలిస్తూ అక్కడనించి తీసుకెళ్ళే ప్రయత్నం చేయసాగాయి.

ఇప్పుడు వినిపిస్తున్న కాకుల గోలలో ఆవేశం లేదు.. ఆవేదన వినిపిస్తోంది.

★★★

"ఫోరెన్సిక్ టీం వస్తోందా?" అనడిగాడు సి.ఐ. సవ్యసాచి, కానిస్టేబుల్తో.

"వస్తున్నారు సర్.. మరో పది నిమిషాల్లో ఇక్కడుంటారు.." అని చెప్పాడు కానిస్టేబుల్ ఫ్లాట్ గుమ్మం బయటనించే.

"ముందుగా ఇన్ఫర్మేషన్

దసరా కథల పోటీలో గెలుపొందిన కథలు

# కిరణ్మయి

**బహుమతి పొందిన కథ**

ఇచ్చిందెవరు?" చుట్టూ చెల్లాచెదురుగా పడున్న వస్తువులు, నల్లని కాకి ఈకల మధ్య చాలా భయంకరంగా కనిపిస్తున్న శవాన్ని చూస్తూ అడిగాడు సవ్యసాచి.

"అపార్ట్ మెంట్ సెక్రెటరీ సర్... పిలవమంటారా? " అంటూ కారిడార్లో నించుని ఉన్న ఓ వ్యక్తిని రమ్మన్నట్టు సైగ చేశాడు.

టేబుల్ మీద ఏదో మెడికల్ రికార్డ్ ఫైల్ ఉంది. దానిపై 'చేతన్' అన్నపేరు కనబడింది. తల తిప్పి మెయిన్ డోర్ మీద నేమ్ ప్లేట్ చూశాడు. 'చేతన్–కిరణ్మయి' అని ఆక్రిలిక్ బోర్డ్ అతికించి ఉంది. ఎదురుగా టేబల్పై , గాలికి రెప రెపలాడుతూ ఎగురుతున్న పేజీలపై డయాగ్నసిస్ అన్నచోట "షిజో ఫ్రే నియా" అన్న అక్షరాలు కనిపించాయి సవ్యసాచికి.

"సర్..నేనే ఈ అపార్ట్ మెంట్ సెక్రెటరీని" అంటూ మెయిన్ డోర్ వద్దకి ఒక వ్యక్తి వచ్చి నించున్నాడు మర్యాదపూర్వకంగా నమస్కరిస్తూ.
"ముందుగా చూసిందెవరు?"

"మా వాచ్ మేన్ సర్... నాలుగు రోజులుగా ఫ్లాట్ నుండి ఎవరూ బయటికి రాకపోవడం... అదీగాక నిన్న రోజంతా ఈ ఫ్లాట్ బాల్కనీ దగ్గర చాలా పెద్ద కాకుల గుంపు గోల గోల చేయడం... అనుమానమొచ్చి వాచ్ మేన్ నాకు చెప్పాడు. కాలింగ్ బెల్ కొట్టినా, తలుపు ఎంతగా బాదినా ఎవరూ రెస్పాండ్ కాకపోవడంతో ఎందుకైనా మంచిదని మీకు ఇన్ఫార్మ్ చేశాం..." అన్నాడు సెక్రెటరి.

"ఈ ఫ్లాట్ లో ఎవరెవరు ఉంటారు..?"

"భార్యా, భర్త మాత్రమే సర్.."

"భార్య ఎక్కడుంది?"

"తెలీదు సర్.. వాచ్ మేన్ చెప్పిందాన్ని బట్టి ఆమె కూడా అయిదారు రోజులుగా బయట ఎక్కడా కనిపించలేదట..."

"పెద్దవాళ్ళు.. పిల్లలు.."
"లేరు సర్.. ఇద్దరే.. పిల్లలు లేరనుకుంటా.."

"అంటే మీకూ సరిగా తెలీదా?"

"ఈ కపుల్ ఓ రెండు నెలల క్రితమే ఇందులో దిగారు సర్.. అందుకే వీళ్ళ గురించి ఇంకే వివరాలు పూర్తిగా తెలియవు.."

'చేతన్.. షిజోఫ్రే నియా... కిరణ్మయి.. హిచ్ కాక్ 'బర్డ్స్' మూవీని తలపిస్తూ కాకులచే హింసించబడి రక్తపు ముద్దలా నేలపై పడున్న శవం_ _ _' సాలోచనగా అప్పటివరకూ గమనించిన విషయాలు మనసులో మననం చేసుకుంటూ, దాహమేసి ఫ్రిజ్ వైపు అడుగేసాడు సవ్యసాచి.

ని లువెత్తు ఫ్రిజ్ డోర్ తీసిన సవ్యసాచి ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు, లోపలి దృశ్యం చూసి. నిలువెత్తు ఫ్రిజ్ లో ఒక అమ్మాయి దేహం, అచేతనంగా...

అప్రయత్నంగా గోడమీద ఫోటోని చూసిన సవ్యసాచి, 'కిరణ్మయి_ _ _' అంటూ నెమ్మదిగా తనలో తనే గొణిగాడు.

అప్పుడే అటుగా వచ్చిన కానిస్టేబుల్ కూడా ఆ దృశ్యం చూసి స్థాణువైపోయాడు.

తలమీద బలమైన గాయమైనట్టు అట్టలు కట్టిన రక్తంతో అమ్మాయి మృతదేహం.

ఫ్రి జ్ పక్కనే నేల మీద పడున్న పేపర్ వెయిట్ చూపిస్తూ, "బహుశా దీంతో తలపై బలంగా కొట్టినట్టున్నారు సర్.." అన్నాడు కానిస్టేబుల్.

గోడమీద ఫోటోలో కిరణ్మయి మొహంపై అంటుకుని ఉన్న కాకి ఈక ఒకటి జారి సవ్యసాచి యూనిఫారం పై పడింది.

సమాప్తం



జీవితంలో ప్రతి ఒక్కరికి కొన్ని అనుభూతులు, అభిరుచులు ఉంటాయి. అవి ఏవైనా కావచ్చు. కొందరికి సాహసాలు చేయడం ఇష్టమైతే.. మరికొందరికి ప్రశాంతంగా బతకడం ఇష్టం. అయితే, చాలా మందికి సాహసాలు చేయాలనే ఆసక్తి ఉన్నా ధైర్యం చాలక వాటి జోలికెళ్లరు. ముఖ్యంగా మనసులో ఏవైనా భయాలుంటే అస్సలు వాటి గురించే ఆలోచించరు. కానీ, కొందరు మాత్రం సాహసాలంటే సై అంటారు. ఎలాంటి భయంకరమైన ప్రదేశాలన్నా ధైర్యంగా వెళ్లి చూసొస్తారు. అలాంటివారికే బాగా నచ్చుతుంది రాజస్థాన్‌లోని భంగర్ కోట. దీనికి ఉన్న చరిత్ర గొప్పదే అయినా ఇప్పుడు హాంటెడ్ టూరిస్ట్ స్పాట్‌గాగా మారింది.

# మిస్టరీ

## అంతుచిక్కని రహస్యాలు



రాజస్థాన్‌లోని అల్వార్ ప్రాంతంలో ఉన్న ఈ భంగర్ కోట భారత్‌లోనే అత్యంత భయంకరమైన ప్రదేశాలలో ఒకటి. ఈ ప్రాంతాన్ని భగ్‌వంత్ దాస్ అనే రాజవంశస్తుడు పాలించాడని, తన కుమారుడు మాధో సింగ్ కోసం 16వ శతాబ్దంలో ఇక్కడ కోటను నిర్మించారని ప్రసిద్ధి. దీంతో అప్పట్లో ఇక్కడ సుమారు 10 వేల మంది జనాభా ఉండేవారని అంటరు. అయితే, ఈ ప్రాంతానికి రెండు భిన్న కథలు వ్యాప్తిలో ఉన్నాయి. ఒకటి.. ఆ కోట పరిసర ప్రాంతాల్లో ఒక సాధువు ఉండేవాడని, అతడి నివాసానికి ఎత్తుగా ఆ ప్రాంతంలో ఏది నిర్మించినా , దాని నీడ తన ఇంటి మీద పడితే అది కూలిపోతుందని ఆ సాధువు ముందే హెచ్చరించాడనే కథ చెబుతారు. ఈ క్రమంలోనే ఆ కోట గోడలు నిర్మిస్తుండగా వాటి నీడ ఆ సాధువు ఇంటిపై పడటంతో ఆ చుట్టు పక్కల ప్రాంతాలన్నీ నాశనమయ్యాయని అంటారు.

పూర్తిగా శిథిలమైన ఈ కోట ప్రధాన ద్వారం గుండా లోపలికి ప్రవేశిస్తే దేవాలయాలు, రాజభవనాలు మొదలైనవి కనిపిస్తాయి. అలాగే ఈ కోటలోకి ప్రవేశించడానికి మరో నాలుగు ముఖ ద్వారాలు కూడా ఉన్నాయి. లాహోరీ గేట్, అజ్మేరీ గేట్, ఫుల్బారి గేట్, ఢిల్లీ గేట్‌లని వాటికి పేర్లున్నాయి. ప్రధాన ద్వారం ప్రవేశం వద్దే హనుమాన్ ఆలయం, గోపీనాథ్ ఆలయం, సోమేశ్వరాలయం, కేశవ రాయ్ ఆలయం, మంగళ దేవి ఆలయం, గణేష్ ఆలయం వంటివి ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయి. దీంతో పర్యాటకులు కూడా ఇక్కడికి వచ్చేవారు ఆయా ఆలయాల్లో మొక్కుతుంటారు.

మరొక కథనం ప్రకారం.. ఆ ప్రాంతంలో ఓ మాంత్రికుడు ఉండేవాడని. అదే సమయంలో భంగర్ రాజ వంశానికి చెందిన ఓ రాకుమార్తె అందంగా ఉండటంతో ఆమెను ఇష్టపడ్డాడని ప్రసిద్ధి. దీంతో ఆ రాకుమార్తెను తన వశం చేసుకునేందుకు ఒక మంత్రం ప్రయోగించిన రసాయనం ఆమెకు ఇవ్వగా.. దాన్ని ఆమె నేలకేసి కొట్టడంతో ఆ మాంత్రికుడితో పాటు ఆ ప్రాంతం నాశనం అయ్యిందని చెబుతారు. ఆ మాంత్రికుడు చనిపోయే ముందు ఆ ప్రాంతమంతా భూస్థాపితం అవుతుందని శపించినట్లు చెబుతారు. ఈ రెండూ ఆ భంగర్ కోట సమీప ప్రాంతాల్లో చెప్పే కథలు. ఇవి ఎంతవరకు నిజం అనేది తెలియకపోయినా అక్కడ మాత్రం బాగా పాపులర్. నిజ జీవితంలోనూ ఇలాంటి భయంకరమైన ప్రదేశాలు ఉన్నాయంటే నమ్మబుద్ధి కాదు. కానీ, దీని చరిత్ర తెలిస్తే ఎవరైనా ఔనని చెప్పక తప్పదు. ఇక్కడ చెప్పే కథలు పుకార్లుగానో లేక కట్టుకథలని కొట్టి పారేయలేం. ఎందుకంటే ఇక్కడ రాత్రిపూట భయంకరమైన ఏడుపులు వినిపిస్తాయని స్థానికులు చెబుతుంటారు. అలాగే కొందరు టూరిస్టులు, స్థానికులు అక్కడికి వెళ్లిన వారు చనిపోవడమో లేక కనిపించకుండా పోవడమో కూడా జరిగాయని అక్కడి వారు అంటారు. దీంతో ఇదొక మిస్టరీ ప్లేస్‌గా మారడమే కాకుండా హాంటెడ్ ప్లేస్‌గానూ పేరుగాంచింది.



క్రైం
సీరియల్

సీరియల్

# డెత్ మెసేజ్



క్రైం
సీరియల్



కొండగుంట వెంకటేష్.

హాలులో నిశబ్దం పూర్తిగా నిండుకుంది. సోఫాలో అన్నిపోగోట్టుకున్న మనిషిలా కూర్చుంది భారతి. ప్రపంచంలో ఉన్న దైన్యం అంతా ఆమె మొహంలో గూడుకట్టుకుని ఉంది. ఏడ్చీ ఏడ్చీ కళ్ళు ఎర్రగా ఉన్నాయి. ఆమెకు ఎదురుగా అవినాష్ కూర్చున్నాడు. అతని మొహం సున్నం కొట్టినట్టు తెల్లగా పాలిపోయింది. జరిగింది అతను జీర్ణం చేసుకోలేకపోతున్నాడు. ఇదంతా తన తప్పు అని భావిస్తున్నాడు.

డెత్ మెసెజ్ ను అతను కుసుమ చాల తేలికగా తీసుకున్నారు.

క్రైం
సీరియల్

# డెత్ మెసేజ్

సీరియల్

**జరిగిన కథ**

పోలీసు డిపార్ట్మెంటు లో పనిచేసిన సుయోధనరావు ను ఎవరో అనుసరిస్తూ ఉంటారు .అవినాష్, కుసమలు ఒకరిని ఒకరు ఇష్టపడతారు. సుయోధనరావును వెంటాడుతున్న వ్యక్తే అవినాష్ ని కుడా అనుసరిస్తూ ఉంటాడు. సుయోధన రావు, ఒక కుటుంబాని అన్యాయం చెయ్యటంతో అ కుటుంబం లోని వాళ్లు ఆత్మహత్య చేసుకుంటారు . అ కుటుంబం లోని వారసుడు అతని మీద పగబడతాడు. కుసుమకు అతడు ఫోన్ చేసి బెదిరిస్తుంటాడు.సాగర్ భార్య ప్రమీల ఫోన్ చేస్తే సుయోధన రావు అక్కడికి వెళతాడు. అక్కడ సాగర్ చచ్చిపడి ఉంటాడు .ఫ్యామిలీ డాక్టర్ ప్రకాష్ కి ప్రమీలకి సంబంధం ఉండనే అనుమానం తో ప్రకాష్ తో గొడవ పడతాడు సాగర్. కోపం లో ప్రకాష్ సాగర్ని చంపేస్తాడు . ప్రకాష్ కోసం సుయోధన రావు వెళితే అతను కనిపించుడు. చివరకు అతను చచ్చి శవమై తేలతాడు .కాని చనిపోయింది ప్రకాష్ కాదు సాగర్ అని తెలుసుకుంటాడు సుయోధన రావు .సుయోధన రావుకు బెదిరింపు లేఖ వస్తుంది.రవి

తన తండ్రిని చంపినా సుయోధన రావును చంపాలని నిర్ణయించుకుంటాడు .సుయోధనరావు జాగింగ్ చేసే టప్పుడు రవి అతన్ని కాల్చి చంపుతాడు. పోలీసులు దర్యాప్తు మొదలు పెడతారు.

ఇక చదవండి

అప్పుడే తండ్రికి చెప్పి ఉంటే ఇంత అనర్థం జరిగేది కాదు. తగిన జాగ్రత్తలు తీసుకునేవాడు. చెప్పకపోతే ఏం జరుగుతుందిలే అనుకున్నాడు. చాల తేలికగా తీసుకున్నాడు. కనీసం పోలీసులకు రిపోర్ట్ చేసి ఉంటే బాగుండేది. ఈ దారుణం జరిగేది కాదు.

ఇప్పుడు ఏం అనుకుని ఏం లాభం. అంతా ముగిసిపోయింది. డెత్ మెసెంజర్ అనుకున్నట్టుగా తన పని పూర్తిచేశాడు. ఒక రకంగా తన పెళ్ళి ఆపించాడు. కాని ఒక్క విషయం అవినాష్ కు అర్థంకావటం లేదు.

డెత్ మెసెంజర్ తనను కుసుమను మాత్రం ఫోన్లో హెచ్చరించాడు. తండ్రి జోలికి వెళ్ళలేదు. ఎందుకు? ఒక సారి మాత్రం హెచ్చరించాడు.

ఒక కాగితం మీద హెచ్చరిస్తూ రాశాడు. దాన్ని కారు అద్దం మీద అంటించాడు. ఆ కాగితాన్ని సుయోధనరావు చూశాడు. కాని పెద్దగా పట్టించుకోలేదు. ఆయన ఒక రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్. ఆ హెచ్చరికను మాత్రం సీరియస్ గా తీసుకోలేదు. క్యాజువల్ గా తీసి పక్కన పెట్టాడు. ఆయన దాన్ని సీరియస్ గా తీసుకుని ఉంటే ఈ అనర్థం జరిగేది కాదు. హంతకుడు ఇంత సాహసం చేసేవాడు కాదు.

ఇప్పుడు ఏం అనుకుని ఏం లాభం. అంతా ముగిసింది. కన్న తండ్రి లేకుండ పోయాడు.

తన తండ్రి చావుకు కారణమయిన సుయోధన రావును చంపాలని నిర్ణయించుకుంటాడు . ఒక్కసారిగా దు్ఖం ముంచుకువచ్చింది అవినాష్ కు. రెండు చేతులతో మొహం దాచుకున్నాడు. జాలిగా చూశాడు ప్రతాప్.

"సారీ మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నందకు ఏం అనుకోకండి. ఇది హత్యకేసు. కొన్ని ఫార్మాలిటిస్ ఉంటాయి. దయచేసి




# డెత్ మెసేజ్

సీరియల్

నాతో సహకరించండి “అన్నాడు ప్రతాప్.

“అడగండి” కళ్ళు తుడుచుకుంటు అన్నాడు అవినాష్.

“మీ నాన్నగారికి ఏదైనా బెదిరింపు కాల్స్ కాని ఉత్తరం కాని వచ్చాయా” అడిగాడు.

“బెదిరింపు కాల్ రాలేదనుకుంటాను. వచ్చి ఉంటే నాన్నగారు అమ్మతో చెప్పేవారు”అన్నాడు అవినాష్
“పోని బెదిరింపు ఉత్తరం కాని వచ్చిందా?

“ఒకే ఒక ఉత్తరం వచ్చింది.”
“ఎప్పుడు? ఆత్రంగా అడిగాడు ప్రతాప్.

“కొన్నిరోజులకు ముందు. అ సమయంలో నేను ఇక్కడ లేను. అమెరికాలో ఉన్నాను. ఉత్తరం వచ్చినప్పుడు అమ్మ పక్కనే ఉంది. ఆవిడకు అన్ని తెలుసు.” అన్నాడు అవినాష్.

“ద్యాంక్యు” అని భారతి దగ్గరకు వెళ్ళాడు ప్రతాప్.

“ఈ సమయంలో మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నాను.

క్షమించండి. కాని తప్పదు. హత్యచెయ్యబడింది ఒక మాములువ్యక్తి కాదు. రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్. అందుకే మా మీద ఇంకా ఎక్కువ వత్తిడి ఉంటుంది. దయచేసి మాతో సహకరించండి. మీ వారిని చంపిన హంతకుడిని పట్టుకోవటానికి సహాయపడండి”అన్నాడు. మెల్లగా తలపైకి ఎత్తింది భారతి. ఆమె మొహం పూర్తిగా వాడిపోయింది. పదిలంకణాలు చేసిన దానిలా ఉంది. కళ్ళు ఎర్రగా జ్యోతుల్లా ఉన్నాయి.

“అడగండి”అంది.
“మీ వారికి వచ్చిన బెదిరింపు ఉత్తరం గురించి చెప్పండి” అన్నాడు.

“ఆ రోజు సాయంత్రం ఆయన ఒక పార్టీకి వెళ్ళాడు. ఆ పార్టీ అయిన కొలిగ్ ఇస్తున్నాడు. అయన కూడా ఈ మధ్యనే రిటైర్ అయ్యాడు. ఇద్దరికి మంచి స్నేహం ఉంది. తన ఫారమ్ హౌజ్ లో పార్టీ ఇస్తున్నాడు ఆయన. సాయంత్రం ఆరుగంటలకు వెళ్ళారు. రాత్రి పదిగంటలతరువాత తిరిగి వచ్చారు. అప్పుడే కారు మీద ఒక కాగితం ఉంది. అందులో ఒక రకమైన బెదరింపు ఉంది. నాకు కూడా ఆ కాగితం చూపించారు. నేను కొంచం భయపడ్డాను. నా భయం చూసి ఆయన కంగారుపడ్డారు. తన స్నేహితుడికి కాల్ చేసి చెప్పారు. ఆయన ఏం చెప్పారో నాకు తెలియదు. అంతే ఆ తరువాత ఆ విషయం మరిచిపోయాం.”

“ఆయన ఉద్యోగం చేస్తున్నప్పుడు ఎవరితో అయిన గొడవపడ్డారా. అంటే మాట మాట అనుకున్నారా?
“లేదు. ఆయన అందరితో ఒకేలా ఉంటారు. చిన్నా పెద్ద అని తేడా చూపించరు. ఎవరు తప్పు చేసిన చర్య తీసుకుంటారు. అందరు ఆయన్ని ఎంతో అభిమానిస్తారు. గౌరవిస్తారు. ఎవరు ఆయనను పరుషంగా ఒక్క మాట కూడా అనలేదు. అలాంటిది ఆయనను ఎవరు చంపారో అర్ధంకావటంలేదు. ఆ అవసరం ఎవరికి ఉందో తెలియటం లేదు”అని కదిలిపోయింది.

ఇంకా ఆమెను ఇబ్బంది పెట్టటం ప్రతాప్ కు ఇష్టంలేకపోయింది.
“ఒకే మేడం. నేను వస్తాను. మీకు ఏ చిన్న విషయం గుర్తుకువచ్చిన నాకు చెప్పండి. ఇదిగో నా కార్డ్. మీరు ఎప్పుడు కాల్ చేసిన వస్తాను”అన్నాడు ప్రతాప్.

తరువాత అవినాష్ దగ్గర సెలవు తీసుకుని తన స్టేషన్ చేరుకున్నాడు. అప్పుడే యస్ పి దగ్గరనుంచి కాల్ వచ్చింది.

సుయోధనరావు డిపార్ట్ మెంట్ మనిషి. పెద్ద ఆఫీసర్ గా రిటైర్

క్రైం
సీరియల్

# డెత్ మెసేజ్

సీరియల్

అయ్యాడు. ఆలాంటి వ్యక్తిని ఎవరో గుర్తుతెలియని వ్యక్తి హత్యచేశాడు. దాంతో అది పెద్ద సెన్సేషన్ అయింది. పత్రికలు మీడియాలు ఆ విషయానికి ఎంతో ప్రాముఖ్యతను ఇస్తున్నాయి. ముఖ్యంగా టీవి చానల్స్ దాన్ని బ్రేకింగ్ న్యూస్ గా వేస్తున్నారు. “ఇది చాల ముఖ్యమైన కేసు”అన్నాడు యస్. పి. ఆయన మన డిపార్ట్ మెంట్ మనిషి.

చాల జాగ్రర్తగా డీల్ చెయ్యండి. తొందరగా హంతకుడిని పట్టుకోండి. లేకపోతే చాల విమర్శలు ఎదురుకోవాలి.

మీ డిపార్ట్ మెంట్ మనిషిని కాపాడుకోలేకపోతున్నారు మీరు ప్రజలను ఏం కాపాడతారు అని అన్ని పత్రికలు విమర్శిస్తాయి. ఆ పరిస్థితి రాకుండ చూడండి. మీకు ఎలాంటి సహకారం కావాలంటే నేను ఇస్తాను. కాని హంతకుడిని తొందరగా పట్టుకోండి”.

“తప్పకుండ సార్” అన్నాడు ప్రతాప్. నా శాయశక్తుల ప్రయత్నిస్తాను. సాధ్యమైనంత తొందరగా హంతకుడిని పట్టుకుంటాను”

“గుడ్. నాకు మీ మీ నమ్మకం ఉంది. ప్రొసీడ్. ప్రతిరోజు నాకు అప్ డెట్స్ ఇవ్వండి. మరిచిపోకండి. ఉంటాను”అని లైన్ కట్ చేశాడు యస్. పి. కుసుమ ఇంటి ముందు స్కూటర్ ఆపింది ప్రభ. దిగిలోపలికి వెళ్ళింది. హాలులో కూర్చుని ఉంది కుసుమ. ఆమె మొహంలో రక్తం పూర్తిగా ఇంకిపోయింది. కళ్ళు శూన్యంలోకి చూస్తున్నాయి. సుయోధనరావు మరణం గంట ముందే తెలిసింది. అవినాష్ కాల్ చేసి చెప్పాడు. ఆ వార్త విన్న వింటనే నిర్ఘాంతపోయింది కుసుమ. నవనాడులు కృంగిపోయినట్టుగా అయింది. నిస్సత్తుగా సోపాలో కూలబడింది.

జరిగింది పూర్తిగా జీర్ణంచేసుకోలేకపోతుంది. పెళ్ళి వాయిదా పడుతుందని ఆమె విచారపడటం లేదు. సుయోధన్ రావు లేడని బాధపడుతోంది. ఆయన అంటే ఆమెకు చాల ఇష్టం. గౌరవం కూడా. ఎప్పుడు ఎదురుపడి ఆప్యాయంగా పలకరిస్తాడు. చిరునవ్వుతో మాట్లాడతాడు. అలాంటి మనిషి ఇప్పుడు లేడు. అది తలుచుకుంటే ఆమెకు దృుం ఆగటం లేదు. అంతకంటే ఇంకో విషయం ఇబ్బందిపెడుతోంది. సుయోధనరావు మాములుగా చనిపోయిఉంటే ఇంత ఫీలయ్యేది కాదు. ఒక ఏడుపు ఏడ్చి ఊరుకునేది. కాని ఆయన హత్యచెయ్యబడ్డాడు. ఎవరో దారుణంగా ఆయనను చంపేశారు. అది తుపాకితో. అంత పగ ఎవరికి ఉంది. ఆయన చాల నిజాయితిపరుడని విన్నది. వృత్తి ని దైవంగా భావిస్తాడని అవినాష్ కూడా చెప్పాడు. అలాంటి మంచిమనిషిని ఎవరు చంపి ఉంటారు. అదే విషయం ఆమెకు అర్థంకావటం లేదు.
జరిగింది తెలుసుకుని కుసుమ తండ్రి తల్లి అవినాష్ ఇంటికి వెళ్ళారు. అంతకుముందే కుసుమ వెళ్ళింది. అవినాష్ ను భారతిని ఓదార్చి వచ్చింది.

ఆ సమయంలో ప్రభ లోపలికి వెళ్ళింది.

“కుసుమ”అని మెల్లగా పిలిచింది. మెల్లగా తలఎత్తి చూసింది కుసుమ. ఎదురుగా ప్రభ.

“నువ్వా ప్రభ రా” అని బలహీనంగా నవ్వింది.

“వెరీసారీ కుసుమ. జరిగింది విని తట్టుకోలేకపోయాను. నువ్వు ఎలా ఉన్నావో అని భయపడ్డాను. అందుకే వచ్చాను”అంది ప్రభ.

“నాకేం. నేను బాగానే ఉన్నాను. అవినాష్ పరిస్థితి బాగా లేదు. తండ్రి మరణం అతన్ని అతలాకుతలం చేస్తోంది. విపరీతంగా బాధపడుతున్నాడు. అతన్ని ఎలా ఓదార్చాలో తెలియటం లేదు”అంది కుసుమ.

క్రైం సీరియల్

# డెత్ మెసేజ్



“బాధపడకు. నువ్వు ఇలా డీలా పడితే అవినాష్ ను ఓదార్చేవారు ఎవరు. ఈ టైంలోనే నువ్వు ధైర్యంగా ఉండాలి. అవినాష్ కు ధైర్యం చెప్పాలి. భారతిగారిని కూడా ధైర్యంగా ఉండమని చెప్పాలి” అంది ప్రభ.

“నాకే ధైర్యంలేదు. వాళ్ళకు ఏం ధైర్యం చెప్పగలను.”

“నువ్వు అలా అంటే ఎలా చెప్పు. అతన్ని ఎవరు ఓదారుస్తారు. “
“మామగారి చావుకు ఒక రకంగా నేను అవినాష్ కారణం”

“అనవసరంగా నిన్ను నువ్వు నిందించుకోకు. ఎవరో చేసినదానికి నువ్వు ఎలా బాధ్యత వహిస్తావు”.
“అసలు విషయం తెలియదు. అందుకే ఇలా అంటున్నావు.”
“అసలు విషయమా ఏమిటది? కసుమ భారంగా నిటుర్చి”ఈ విషయం చాల రోజులకు ముందు జరిగింది” అంది కుసుమ. తరువాత అంతా వివరంగా చెప్పింది. తనకు అవినాష్ కు బెదిరింపు కాల్స్ రావటం తరువాత సుయోధనరావుకు ఒక బెదరింపు ఉత్తరం రావటం చెప్పింది.
“అప్పుడు ఆ విషయం మేము సీరియస్ గా తీసుకోలేదు. పోలీస్ రిపోర్ట్ ఇద్దామని చాల సార్లు అనుకున్నాం. కాని ఇవ్వలేదు.

ఎవడో పిచ్చివాడు అలా ప్రవర్తిస్తున్నాడని అనుకున్నాం. ఆ తరువాత అవినాష్ స్టేట్స్ కు వెళ్ళిపోయాడు. నాకు మళ్ళి బెదిరింపు కాల్స్ రాలేదు. దానికి కారణం నాకు తెలియలేదు. అయిన నేను ఒక రకంగా సంతోషపడ్డాను. ఇప్పటికైన ఆ డెత్ మెసెంజర్ తన జోక్స్ ఆపాడని అనుకున్నాను. ఆ తరువాత సుయోధనరావు గారు ఒక పార్టీకి వెళ్ళాడు. అప్పుడే ఆయన కారుమీద ఒక బెదిరింపు ఉత్తరం కనిపించింది. ఆయన కూడా ఆ విషయాన్ని సీరియస్ గా తీసుకోలేదు. క్యాజువల్ గా తన స్నేహితుడికి కాల్ చేసి చెప్పాడు అంతే. అంతకుమించి ఆ విషయాన్ని గట్టిగా తీసుకోలేదు. కులకుషంగా చూడలేదు. కొంచం శ్రద్ధ పెట్టి ఉంటే ఇంత అనర్ధం జరిగేది కాదు. ఆయన చనిపోయేవారు కారు. ఒక రకంగా ఆయన చావుకు మేమే కారకులం.

మాకు వచ్చిన బెదిరింపు కాల్స్ చెప్పి ఉంటే ఆయన సీరియస్ గా రియాక్ట్ అయ్యేవాడు. ఈ పనిచేస్తుంది ఎవరో తెలుసుకునేవారు. మా అలసత్వం వల్ల ఆ పని జరగలేదు. ఇప్పుడు చింతిస్తున్నాం.” అంది కుసుమ.

“మైగాడ్ ఇంత పని జరిగిందా. నాతో ఎందుకు చెప్పలేదు? అంది ప్రభ విస్తుబోతూ.

“చెప్పాలనిపించలేదు. పైగా ఇది ఏమంత పెద్ద విషయం కాదనిపించింది. అదే మేము చేసిన పెద్ద తప్పు. దానికి మూల్యం చెలిస్తున్నాం”అంది.
“ఈ దారుణం ఎవరు చేసిఉంటారు. ఆ అవకాశం ఎవరికి ఉంది.?
“ఏమో. అవినాష్ కూడా తెలియదు. భారతిగారు ఈ విషయం గురించి ఏం చెప్పలేకపోయారు. కాని ఒక విషయం మాత్రం రూఢీగా చెప్పగలను”అంది కుసుమ.
“ఏమిటి?

“ఆ కుటుంబం మీద ఎవరికో పగ ఉంది. అందుకే అలా ముందు నన్ను అవినాష్ ను ఇబ్బంది పెట్టారు. తరువాత సుయోదనరావును చంపారు. ఆ మనిషి కి సుయోధనరావు కుటుంబం గురించి బాగా తెలుసు. చాల రోజులనుంచి ఆ కుటుంబం మీద దృష్టి పెట్టాడు. వాళ్ళు ఎక్కడికి వెళతారో ఏం చేస్తారో పూర్తిగా తెలుసుకున్నాడు. తరువాత పని పూర్తిచేశాడు.”

“నిజం అయిఉండవచ్చు. ఈ విషయం ఇన్స్ పెక్టర్ కు చెప్పావా? అడిగింది ప్రభ.

“లేదు. అప్పుడు ఈ ఆలోచన రాలేదు”అంది కుసుమ.




# డెత్ మెసేజ్

★★★

"చూస్తున్న ఫైలు మూసింది ప్రభ. దాన్ని జాగ్రత్తగా డ్రాయర్ లో పెట్టి తాళం వేసింది. టేబుల్ మీద ఉన్న బ్యాగ్ తీసుకుని బయలుదేరింది. టైం దాదాపు ఆరుగంటలు కావస్తోంది. అప్పటికే స్టాఫ్ అంతా వెళ్ళిపోయారు. ఒక ముఖ్యమైన స్టేట్ మెంట్ తయారుచెయ్యాలి ప్రభ.

దాన్ని హెడ్ ఆఫీసుకు పంపించాలి. దాన్ని పూర్తిచేసేసరికి ఈ వేళ అయింది. పార్కింగ్ స్పేస్ లోకి వెళ్ళి స్కూటి స్టార్ట్ చేసింది.

మెయిన్ రోడ్డు మీదకు వచ్చింది. అప్పుడే వాతావరణంలో మార్పు వచ్చింది. ఆకాశంలో కారుమేఘాలు కమ్ముకున్నాయి. నల్లచీరకప్పుకున్నట్టుగా ఉంది ఆకాశం. గాలి చల్లగా వీస్తోంది. వెలుతురు కూడా తగ్గిపోయింది. ఏ క్షణంలో అయిన వర్షం వచ్చేలా ఉంది అనుకుంది ప్రభ.

అయిదు నిమిషాలవరకు ఏం కాలేదు. తరువాత మెల్లగా మొదలైంది వర్షం. చిన్న చిన్న చినుకులతో మొదలయిన వర్షం రెండు నిమిషంలో భారి వర్షంగా మారిపోయింది. పది అడుగులు వెళ్ళేసరికి ప్రభ బాగా తడిసిపోయింది. అటు ఇటు చూసింది. ఎదురుగా ఒక హోటల్ కనిపించింది. దాని ముందు స్కూటి ఆపింది. దిగిలోపలికి వెళ్ళింది.

లోపల కొంచం రష్ గానే ఉంది. అది ఉడిపి హోటల్. లోపల నుంచి టిఫిన్ వాసన కాఫీ వాసన ముక్కుకు సోకుతోంది. ఒక టేబుల్ ముందు కూర్చుని కాఫీ ఆర్డర్ ఇచ్చింది ప్రభ. కాఫీ తాగుతూ చుట్టు క్యాజువల్ గా చూసింది. ఆమె చూపులు ఒక చోట ఆగిపోయాయి. ఆమెకు కొంచం దూరంలో ఒక టేబుల్ ముందు రవి కూర్చుని ఉన్నాడు. అతనికి ఎదురుగా ఒక అందమైన అమ్మాయి ఉంది. జీన్స్ టీషర్ట్ వేసుకుంది. ముందుకు వంగి రవితో ఏదో అంటుంది. రవి వింటున్నాడు. కాని కొంచం కూడా రియాక్ట్ కాలేదు. ఆమె ఏం చెపుతుందో తెలియదు. కాని అతనిలో మాత్రం కొంచం కూడా స్పందనలేదు.

ఆమె మాట్లాడటం ఆపింది. ఆమె వైపు సూటిగా చూసి నోరు విప్పాడు రవి.

అతను ఏమని చెప్పాడో తెలియదు. కాని ఆ అమ్మాయి మాత్రం విపరీతంగా స్పందించింది. మొహంలో కళ పోయింది. విస్తుబోయి చూసింది. తరువాత రవి ఏం చెప్పాడో తెలియదు. విసురుగా లేచింది ఆమె. కోపంతో అతని వైపు చూసి ఏదో అన్నది. తరువాత విసవిసమంటు హోటల్ లోంచి వెళ్ళిపోయింది. చుట్టు ఉన్న వాళ్ళు అదో రకంగా చూశారు. కాని రవి మాత్రం పట్టించుకోలేదు. అతను మామూలుగానే ఉన్నాడు. కాఫీ తాగుతూ ఏదో ఆలోచిస్తూ కూర్చున్నాడు. తరువాత బిల్ పే చేసి బయలుదేరాడు.

అతన్ని పిలవాలని నోరు తెరవబోయింది ప్రభ. కాని తరువాత వద్దులే అనుకుంది. రవి మాత్రం వెళ్ళిపోయాడు. బిల్ పే చేసి ఇంటికి చేరుకుంది ప్రభ. బట్టలు పూర్తిగా తడిసిపోయాయి. వాటిని విప్పి పొడి బట్టలు కట్టుకుంది. ఫ్యాన్ కింద తలఆరబెట్టుకుంది. కాఫీ తాగుతూ హాలులో కూర్చుంది. ఆమె మనస్సు రవి చుట్టు తిరుగుతోంది. ఆ అమ్మాయి బహుశా అతని కొలిగ్ అయిఉంటుంది. ఇద్దరు ఒకరినిఒకరు ఇష్టపడుతున్నారో లేదో తెలియదు. కాని వాళ్ళ మద్య ఏదో ఉంది. అది ఏమిటో తెలియదు. వాళ్ళమద్య ఏదో మనస్పర్ధ వచ్చింది. ఆమె కోపంగా ఏదో అని వెళ్ళిపోయింది.

ఆశ్చర్యంగా రవిలో కొంచం కూడా స్పందన లేదు. మాములు

క్రైం సీరియల్

# డెత్ మెసేజ్

విషయం తీసుకున్నట్టుడు తీసుకున్నాడు.
కాని ప్రభ మనస్సు మాత్రం కుదుటపడలేదు. ఏదో మూల చిన్న అసూయ కలుగుతోంది. ఇద్దరి మద్య ప్రేమ లేకపోతే ఫర్వాలేదు. కాని ఉంటే. ఆ ఆలోచన ఆమెకు చేదుమాత్ర మింగినట్టుగా ఉంది. ప్రేమ విషయంలో మొహమాటం ఉండకూడదు. అడిగితే పోలా అనుకుని సెల్ తీసింది. నెంబర్ నొక్కబోతూ ఆగిపోయింది.

కాల్ చేసి మాట్లాడటం కంటే ముఖాముఖి అడగటం మంచిది. మర్యాదగా ఉంటుంది. డిగ్నిఫైడ్ గా ఉంటుంది ఆ ఆలోచన రావటంతో ఆగిపోయింది.

ఆ రాత్రి ప్రభకు నిద్రపట్టలేదు. రవి గురించిన ఆలోచనలు ఆమెను పూర్తిగా చుట్టుముట్టాయి. మొదటి సారి ఒక మగవాడిని ఇష్టపడింది. అది ఈ రకంగా బెడిసికొట్టింది. తట్టుకోలేకపోతుంది.

(ఇంకా ఉంది )



మధుర గీతాలు

ఆ పాత మధురాలు..

**వినాల్సిన పాట**

చిత్రం:ఆరాధన

సంగీతం : ఎస్.హనుమంతరావు

సాహిత్యం: దాశరథి

పాడిన వాళ్ళు: జానకి

దర్సకత్వం :బి .వి .ప్రసాద్



దీకొండ చంద్రకళ




# నీకేలా ఇంత .....

జీవిత మాధుర్యం దాగున్నది ఎందులో?!
కష్టాల్లేని జీవితం లేదు, కన్నీళ్ళూరని హృదయం లేదు, నిరంతర ప్రయత్నం చేయాలి, సమస్యలను ఎదుర్కొని గెలవాలి!
కష్టాలే వ్యక్తిత్వశిల్పాన్ని తీర్చిదిద్దే ఉలిదెబ్బలు కష్టాల్లో ఉన్న వ్యక్తికి ఇలాంటి ధైర్యవచనాలు జీవన చైతన్యాన్ని కలిగిస్తాయి. నిరాశ తిమిరంలో ఆశాజ్యోతిని వెలిగిస్తాయి.అలాంటి పాటలు నాటి చిత్రాల్లోనే కాదు,ఆధునిక చిత్రాల్లోనూ సిరివెన్నెల సీతారామశాస్త్రి,చంద్రబోస్ వంటి వారు రచించిన పాటలు కొన్ని ఉన్నాయి.జీవితంలో ఎదురయ్యే సమస్యల వలన నిరాశలో కూరుకుపోయినప్పుడు, కల కానిది,విలువైనది బ్రతుకు కన్నీటి ధారలలోనే బలిచేయకు వంటి పాటలు వింటే మనసులోకమ్ముకున్న నిరాశ మబ్బులు చెల్లాచెదురైపోతాయి.

మధుర గీతాలు

# ఆ పాత మధురాలు

**వినాల్సిన పాట**

మార్చి 12,1976 లో విడుదలైన ఆరాధన చిత్రంలో దాశరథి గారు సాహిత్యం అందించిన అలాంటి పాట వివరాలు తెలుసుకుందాం. ఎస్.హనుమంతరావు గారు సంగీతం సమకూర్చగా జానకి గారు తన సన్నాయి స్వరంతో పాటను శ్రావ్యంగా ఆలపించారు.

**నీకేలా ఇంత నిరాశా**
**నీకేలా-ఆ-ఇంత నిరాశా**
**నీ కన్నులలో కన్నీరేలా**
**అంతా దేవుని లీల**
**అంతా దేవుని లీల**

అనే పల్లవితో ఆరంభమయ్యే గీతమిది.

కష్టాలు రాగానే మనకు గుర్తొచ్చేది భగవంతుడే.అతని లీలే ఇదంతా అనుకోవడం మామూలే. మనకు వెన్నుదన్నుగా ఒక శక్తి ఉన్నదనే భావన మనిషికి ఊరటను అందిస్తుంది.భరోసాను కలిగిస్తుంది. అదే పల్లవిగా అందించారు దాశరథి గారు.

**ఆశ నిరాశల దాగుడుమూతల**
**ఆటేలే ఈ లోకం-ఆటేలే ఈ లోకం**

అంటూ సాగే మొదటి చరణంలో ఆశ,నిరాశలను దాగుడుమూతల ఆటతో పోల్చారు కవి.


కష్టసుఖాల కలయికలోనే ఉన్నదిలే మాధుర్యం–జీవిత మాధుర్యం అంటూ కష్టసుఖాలు జీవితంలో సహజంగా వచ్చిపోయే వసంత,శిశిర ఋతువుల్లాంటివని,వాటి కలయికలోనే జీవిత మాధుర్యం దాగి వుందని తెల్పిచెప్పారు. అంతేకదా–––తీపి ఎక్కువగా తింటే ముఖం మొత్తుతుంది. అప్పుడప్పుడూ చేదు కష్టాలు తగులుతుంటేనే సుఖాల తీపి అనుభవమౌతుంది.

**చీకటి కొంత-వెలుతురు కొంత**
**ఇంతే జీవితమంతా-ఇంతే**
**జీవితమంతా**

అంటూ కష్టాలను చీకటితోనూ,సుఖాలను వెలుతురుతోనూ పోలుస్తూ చీకటి తరువాత వెలుగు తప్పక వస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేసారు కవి.

**నీ మదిలోని వేదనలన్నీ**
**నిలువవులే కలకాలం**
**నిలువవులే కలకాలం**
**వాడిన మోడు పూయక మానదు**
**వచ్చును వసంతకాలం**

అంటూ సాగే పాట రెండవ చరణంలో ప్రకృతిలో కనిపించే




వాడిన మోడు చిగురించే సన్నివేశాన్ని సోదాహరణంగా చూపిస్తూ వేదన నిండిన మనసులో ఉత్సాహం రగిలించారు. అంతేకాక,

**నీతో కలిసి నీడగ నడిచే**
**తోడుగ నేనున్నాను**
**నీ తోడుగ నేనున్నాను**
**నీకేలా ఇంత నిరాశా**

అంటూ ముగించారు.ప్రక్కన తోడుగా, నీడగా మనసెరిగిన మనిషి ఉంటే,ధైర్యం కలుగుతుంది. జీవితంపై ఆశ చిగురిస్తుంది. పరీక్షలో ఫెయిల్ అవడం వంటి చిరు కారణాలకే ఆత్మహత్యాయత్నం చేసేవారు

మధుర
గీతాలు

# ఆ పాత మధురాలు

**వినాల్సిన పాట**

ఆత్మవిశ్వాసాన్ని,ఓదార్పును, ధైర్యాన్ని కలిగించే ఇలాంటి పాటలు తప్పక వినాలి.పాటలు వారిలో మార్పును తెచ్చే అవకాశం ఉంది.
ఎన్టీఆర్, వాణీశ్రీ గారి సహజమైన అభినయాలు,జానకి గారి గళంలో శ్రావ్యత,పై స్థాయిలో సాగిన ఎత్తుగడలో హనుమంతరావు గారు కూర్చిన మధురమైన సంగీత స్వరాలు ఎన్నేళ్ళైనా ఈ పాటను ఆపాతమధురంగా నిలిపాయి.

జనవరి 1,1970 లో విడుదలైన గీత్ హిందీ చిత్రాన్ని తెలుగులో ఆరాధన గా పునర్నిర్మించారు. అయినా రెండు చిత్రాల్లోనూ నటన,సాహిత్యం వేటికవే ప్రత్యేకం.దూరదర్శన్ లో ప్రసారమైన సంచలన రామాయణ దర్శకుడు రామానందసాగర్ చిత్రానికి కథను సమకూర్చడం విశేషం.ఆనంద్ భక్షీ సాహిత్యం; కళ్యాణ్ జీ,ఆనంద్ జీలు సంగీతం సమకూర్చారు.లతా మంగేష్కర్ గారు మధురంగా ఆలాపించారు. పాటల సాహిత్యం గమనించండి...




Tere naina kyon bhar aaye
Woh hai sabka rakhvala
Tu kahe ko ghabraye
Tere naina kyon bhar aaye
Tere naina kyon bhar aaye

Yeh aansu aur yeh dukh
Sare le ja prabhu ke dware
Le ja prabhu ke dware
Woh hi tuti aas bandhaye
Bigade kaj sanvare
Bigade kaj sanvare
Dwar se uske koyi khali
Hath naa vapas jaye
Tere naina kyon bhar aaye
Tere naina kyon bhar aaye

ఓ
మంచి
పుస్తకం

# డై ఎంప్టీ

చదవాల్సిన
పుస్తకం







**పద్మావతి రాంభక్త**

ఈ మధ్య నేను చదివిన అద్భుతమైన పుస్తకం టాడ్ హెన్రీ రాసిన "డై ఎంప్టీ". ఈ పుస్తకం చదవగానే ఒక కొత్త ప్రపంచపు తలుపు తెరుచుకున్నట్టు అనిపించింది. పుస్తకం తెరవగానే ఈ రెండు వాక్యాలు మనల్ని కట్టిపడేస్తాయి, ఆలోచనలోకి నెట్టేస్తాయి. " Alas for those that never sing But die with all their music in them" ఇవి ఆలివర్ వెండల్ హోమ్స్ రాసినవి. వీటి అర్థమేమిటంటే "తమలో ఎంతో సంగీతాన్ని దాచుకున్న వారు, ఏమీ పాడకుండానే చనిపోయారని" ఎంత బరువైన వాక్యాలివి!! చెయ్యాల్సిన పనులు చెయ్యకుండా వెళ్ళిపోయిన వారి గురించి ఎంత కవితాత్మకంగా చెప్పారు కదా అనిపిస్తుంది.




## చదవాల్సిన పుస్తకం



ఫిబ్రవరి 2011లో కేండీ చాంగ్ అనే టౌన్ ప్లానర్ మరియు డిజైనర్ తన ఖాళీగా ఉన్న ఇంటిని కళాత్మకంగా తీర్చిదిద్దింది. ఆమె మనసుకు దగ్గరగా ఉన్న వ్యక్తి చనిపోయినపుడు ఆమెను 'జీవితమంటే ఏమిటి? మనకి నిజంగా అవసరమైనవి ఏవి

ఇలా అందరికీ ఎప్పుడైనా అనిపిస్తుందా' అనే ఆలోచనలు చుట్టుముట్టాయి. వెంటనే ఆమె " నేను చనిపోయేలోగా_ _ _.నేను ఇవి చెయ్యాలనుంది" అని ఇంటి గోడపై రాసి ఖాళీలు విడిచిపెట్టింది. అవి ఎవరైనా చూస్తారా అని అనుకున్నప్పుడు ఆమె అక్కడ పెట్టిన సుద్దముక్కలతో ఎంతో మంది ఇలా రాసారుట. "నేను చనిపోయేలోగా ఒక పుస్తకం రాస్తాను" "నేను చనిపోయేలోగా వేల జనం ముందు పాడతాను" "నేను చనిపోయేలోగా మా అమ్మతో నేను ఆమెను ఎంత ప్రేమిస్తున్నానో చెబుతాను" ఇలా ఎంతో మంది రాసేసరికి అక్కడ వచ్చిన స్పందనకు ఆమె ఆశ్చర్యపోయిందిట. ఈ విషయం అందరికీ తెలిసి మరి కొందరు వాళ్ళ స్వప్నాలను ఆకాంక్షలను అక్కడ పరవడం మొదలుపెట్టారు. అంతే కాకుండా మరి కొన్ని ప్రాంతాలలో కూడా ఇటువంటివి ప్రజలు ఏర్పాటు చేసుకున్నారు. ఇలా ఇప్పటికి దాదాపు వంద ఉన్నాయని వినికిడి.

చాంగ్ చేసిన ఈ పనికి ప్రపంచమంతా ఎంతో ప్రాచుర్యం లభించిందని చెప్పుకోవాలి, ఎందుకంటే కాలం ఎవరి కోసమూ ఆగదు. మనం రోజులు గడిపేస్తూ ఉంటాం కానీ మనసులో మెదిలే ఆశలను, కోరికలను పట్టించుకోం. ఇలా పరుగులు తీస్తుంటే జీవితం మనకు తెలియకుండానే కొవ్వొత్తిలా కరిగిపోతుంటుంది.

కొందరు తమని తాము " ఇప్పటి వరకు నేను చేసిన ఇంత పని అవసరమా" అని ప్రశ్నించుకుంటే జవాబు స్ఫురించదు. అలాగే ఎంతో దూరం జీవితంలో ప్రయాణించాక ఆగి " నేనెవరిని, ఇక్కడి వరకు ఎలా వచ్చాను, వెనక్కి ఎలా వెళ్ళడం" అని ఆలోచిస్తే ముందు ఏమీ బోధపడదు. కానీ ఇప్పటి నుండి అయినా ఉన్న కొద్ది రోజులు మన స్వప్నాల దిశగా, మనకు నచ్చిన చెయ్యడం, వాయిదా వేస్తూ వస్తున్న పనులను పూర్తి చెయ్యడం చేస్తే మనకు తృప్తి, ఆనందం మిగులుతుంది. రచయిత ఇదివరకు రాసిన పుస్తకం " ద ఆక్సిడెంటల్ క్రియేటివ్". ఆ సమయంలో ఒక ఫ్రెండ్ ద్వారా అతడు ఒక విచిత్రమైన ప్రశ్నను ఎదుర్కొన్నాడు.

అదేమిటంటే ప్రపంచంలోకెల్లా విలువైన ప్రదేశం ఏమిటని. . దానికి జవాబుగా కొందరు దక్షిణ ఆఫ్రికాలోని బంగారు గనులని_ _ _ ఇలా తాము అనుకున్న జవాబులు చెప్పారు. కానీ ఆ ఫ్రెండ్ అవేవీ కాదని శ్మశానమని చెప్పేసరికి అతడు విస్తుపోయాడు. దానికి కొనసాగింపుగా శ్మశానంలో రాయకుండా పాతిపెట్టబడిన ఎన్నో నవలలు, చెయ్యకుండా మిగిలిపోయిన వ్యాపారాలు, కొనసాగించకుండా ఉన్న ఆత్మీయానుబంధాలు_ _ _ఇలా ఎన్నో మట్టిలో కలిసిపోయాయని వివరించాడు. ఇదంతా హృదయంలో కలవరం సృష్టించడంతో రచయిత ఆఫీసుకు వెళ్ళి తన ఆఫీసు గోడపై " డై ఎంప్టీ" అని రాసుకున్నానని చెప్పారు.

SUMATHI TV Channel సుమతి

# ఓ మంచి పుస్తకం

ఈ పుస్తకం మూడు విభాగాలుగా విడగొట్టబడింది. ఒక్కొక్క విభాగం పొరలు పొరలుగా మనలో దాగిన ప్రతిభను తట్టిలేపి, మనసును సిద్ధపరచుకుని ఉత్తమమైన పనితనాన్ని వెలికితీస్తుంది. దైనందిన జీవితంలో ఆ సూత్రాలను అమలు చేయడమెలాగో చెబుతుంది.

జీవితంలో వెనువెంటనే అమలు చేసి మార్పులు చేర్పులు చేయడం కాదని కూడా రచయిత హెచ్చరిస్తారు. సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని మెరుగైన జీవితాన్ని ఎలా నిర్మించుకోవాలన్నదే ఈ పుస్తకం నేర్పుతుంది. ఎవరి పాత్ర వారు పోషిస్తూ ఆచరించడం వారి చేతుల్లోనే ఉంటుంది అంటారు రచయిత. ఈయన చెప్పిన కొన్ని విషయాలు మనసుకు హత్తుకుంటాయి. “పని చేయడమంటే జీవనోపాధి గురించి కాదు దానితో పాటు మన పరిధిలో ఈ ప్రపంచాన్ని మెరుగుపరచడానికి ఏం చేస్తున్నామని” అంటారు.

అలాగే “ ఎంత (జీవితంలో) అలసిపోయినా మరొక్క అడుగు ముందుకు” అంటారు. “రాత్రి నిద్రపోయే ముందు ఈ రోజు చేసిన పని వల్ల సంతృప్తి లభించిందా?” ఇలా తనను తాను ప్రశ్నించుకుంటారుట ఆయన.

“సమయాన్ని శక్తిని చూపును కేంద్రీకరిస్తూ చేసే పని మీద శ్రద్ధ పెట్టాలి” పుస్తకంలోని ప్రతి వాక్యాన్ని నెమ్మదిగా నెమ్మదిగా చదవాలి. కొన్ని పేజీలను మళ్ళీ మళ్ళీ చదవి ఇంకించుకోవాలి. నూట ఇరవై ఏడు పేజీలలో రచయిత ఎంతో వివరంగా ఎన్నో విషయాలు చర్చించారు. ఈ పుస్తకాన్ని ప్రతి ఒకరూ తప్పక చదవాలి. కొత్త వ్యక్తిగా మనకు మనం తప్పక పరిచయమవుతాం ★★★.



చూడాల్సిన సినిమా


ఆణిముత్యాలు

ఓ మంచి సినిమా

# కాథల్ ది కోర్



ఈదర శ్రీవిద్య



పల్లెటూరి వాతావరణం నేపథ్యంలో భార్యాభర్తల మధ్య జరిగే కథతో 'కాథల్ ది కోర్' సినిమా తెరకెక్కించారు. ఇందులో మమ్ముట్టి మరోసారి తన నటన, హావభావాలతో ఆకట్టుకున్నారు . జ్యోతిక నటన గురించి సైతం ప్రత్యేకంగా చెప్పుకోవాలి . స్టార్ హీరో అయిన మమ్ముట్టి ఇటువంటి పాత్రలో నటించటం నిజంగా చాల గర్వపడాల్సిన విషయం .అందుకునే జాతీయ అవార్డులన్నీ మలయాళ సినిమాలకే వస్తున్నాయి . మన తెలుగు హీరోలు మూస పాత్రాలకే పరిమితమౌతున్నారు. భార్య పాత్రలో జ్యోతిక జీవించారని చెప్పవచ్చు . సినిమా మొత్తం ఎమోషన్స్ నిండి ఉంటుంది .

**చూడాల్సిన సినిమా**

# ఆణిముత్యాలు

**ఓ మంచి సినిమా**

ఇంతకి కథ ఏమిటంటే , మాథ్యూ (మమ్ముట్టి), ఓమన (జ్యోతిక) దంపతులు. వాళ్లమ్మాయి ఫెమి (అనఘా రవి) వేరే ఊరిలో చదువుకుంటోంది. ఫ్యామిలీకి మంచి ఆస్తిపాస్తులు ఉన్నాయి. సో, అంతా హ్యాపీ. మాథ్యూ వార్డు ఎన్నికల్లో పోటీ చేయడానికి నామినేషన్ వేస్తాడు. భర్త గే అని, అతని నుంచి విడాకులు కావాలని కోరుతూ ఓమన కోర్టులో పిటిషన్ వేస్తుంది. ఆమె చేసిన ఆరోపణలు నిజమేనా? మాథ్యూ గే అయితే బిడ్డ ఎలా పుట్టింది? ఎన్నికల నేపథ్యంలో అపోజిషన్ పార్టీలు ఏమైనా కుట్ర చేశాయా? ప్రజలు ఎలా రెస్పాండ్ అయ్యారు? చివరకు ఏమైంది? అనేది సినిమా . భార్యాభర్తలు విడాకులు తీసుకోవడంతో ఆ కథ ముగుస్తుంది.

ఈ సినిమాలో ముఖ్యమైన కథ భర్త నుంచి విడాకులు కోరుతూ భార్య కోర్టుకు వెళ్లడంతో మొదలవుతుంది. కోర్టు, సెక్షన్ 377ను కేవలం తన కథకు అవసరమైనంత మేరకు మాత్రమే దర్శకుడు వాడుకున్నారు. భార్యభర్తల మధ్య వైవాహిక సంబంధం ఎలా ఉంది? వాళ్ల మానసిక పరిస్థితి ఏమిటి? వాళ్లిద్దరూ కోరుకుంటున్నది ఏంటి? అనేది చెప్పారు.

భార్యాభర్తల గొడవలు అనేసరికి అరుపులు, కొట్లాటలు వంటివి తెరపై ఎక్కువగా వచ్చాయి. ఆ సినిమాలకు 'కాథల్ ది కోర్' పూర్తిగా భిన్నమైన సినిమా. అరిచి గీ పెట్టడాలు, గుండెలు బాదుకుంటూ ఏడవడాలు, కొట్టుకోవడాలు అసలు లేవు. కేసు వేసిందని భార్య మీద భర్త కోప్పడడు. విడాకులకు భర్త మీద లేనిపోని ఆరోపణలు చేయదు భార్య. ఇద్దరూ కోర్టుకు కలిసి వెళతారు. ఒకరికొకరు సాయం చేసుకుంటూ కనిపిస్తారు. ఫస్టాఫ్ చాలా స్లోగా ఉంటుంది. కానీ, ఎవరు చెప్పేది నిజం? ఇద్దరి మధ్య ఏం జరిగింది? అని కుతూహలం మాత్రం ఉంటుంది.



మాథ్యూ గే అని తెలిశాక, భర్త నుంచి భార్యకు సుఖం లేదని అర్థమైన తర్వాత ఆ పాత్ర మీద ప్రేక్షకులకు కోపం రాదు. జాలి కలుగుతుంది. భర్తను ఓమన అర్థం చేసుకున్న తీరుకు ఆమెకు సలాం చేయాలనిపిస్తుంది. 'ఈ ఒక్క రాత్రికి నాతో పడుకుంటారా' అని అడిగే సన్నివేశం కంటతడి పెట్టిస్తుంది. భార్యాభర్తల భావోద్వేగాలపై పెట్టిన దృష్టి భర్త స్నేహితుడి మీద పెట్టలేదు. అతని బాధను చూపించలేదు. దర్శకుడు చెప్పాలనుకున్న విషయాన్ని సూటిగా చెప్పారు. కానీ, నెమ్మదిగా ఎక్కువ సమయం తీసుకున్నారు. అందువల్ల, సాగదీసినట్లు ఉంది. సందేశం పేరుతో క్లాసులు పీకలేదు. ఆ విషయంలో మెచ్చుకోవాలి.

ఓమన పాత్రలో జ్యోతిక జీవించారు. కొన్ని సన్నివేశాల్లో

## చూడాల్సిన సినిమా




ఆమె నటన మమ్ముట్టిని డామినేట్ చేసింది. కేవలం కళ్లతో నటించారు. మాథ్యూ పాత్ర చేసిన మమ్ముట్టిని మెచ్చుకోవాలి. అటువంటి క్యారెక్టర్ చేయడానికి గట్స్ కావాలి. 70 ఏళ్ళ వయసులో ప్రయోగాలు చేస్తున్న ఆయన నటుడిగా మరోసారి మెప్పించారు. మిగతా ఆర్టిస్టులు తమ తమ పాత్రలకు తగ్గట్టు నటించారు.

నాలుగు గోడల మధ్య భార్యాభర్తల మధ్య సంసార జీవితం ఎప్పుడూ రహస్యమే. మన దేశంలో బెడ్ రూమ్ మ్యాటర్ డిస్కస్ చేయడానికి మెజారిటీ జనాలు ఇంట్రెస్ట్ చూపించరు. అదొక బూతు అన్నట్లు వ్యవహరిస్తారు. ఉద్దేశం మంచిది అయితే బూతు లేకుండా చెప్పవచ్చని 'కాథల్ ది కోర్' చెబుతుంది. సినిమాలో బూతులు లేవు. అసభ్యకరమైన సన్నివేశాలు అసలే లేవు.

భార్యను కొట్టడం, తిట్టడం మాత్రమే హింస కాదు. ఆమెకు అవసరమైన సుఖాన్ని భర్త ఇవ్వకపోవడం కూడా ఒక విధమైన హింస. సమాజం ఏమనుకుంటుందోనని తమ నిజస్వరూపం దాచి ఒకరిని పెళ్లి చేసుకోవడం తప్పని, అదే సమయంలో ఒకరి ఇష్టాఇష్టాలను గౌరవించాలని చెబుతుందీ 'కాథల్ ది కోర్'. గే / ఎల్‌జిబిటీ కమ్యూనిటీ నేపథ్యంలో ఇంత అర్థవంతమైన భావోద్వేగాలతో కూడిన సినిమా ఈ మధ్య కాలంలో రాలేదని చెప్పవచ్చు. స్లోగా ఉంటుంది. కానీ, తప్పకుండా ఎంగేజ్ చేస్తుంది. ఆలోచించేలా చేస్తుంది. డోంట్ మిస్ ఇట్.

★★★



కబుర్లు

# క్రాస్ రోడ్స్ కబుర్లు

జి .అనుదీప్

## రేడియో నాటకాలు

కాసేపు కాలక్షేపానికి






మనకు టి వి ఆపైన 24 గంటల శాటిలైటు చానెళ్ళు రాక పూర్వం కాలక్షేపానికి నేస్తం రేడియో మాత్రమె. అవ్వొక రోజులు! ప్రతి ఆదివారం మద్యాహ్నం మూడు గంటలకు నాటకం కాని సంక్షిప్త శబ్ద చిత్రం (సినిమా డైలాగులు) కాని ప్రసారం చేసేవారు. అలాగే వారంలో రెండురోజులు (అవి రక రకాలుగా అనేక సార్లు మారాయి) ఒకరోజున 15 నిమిషాల నాటిక, మరోకరోజున 30 నిమిషాల నాటికలు వేసేవారు. ఇవి కాక, కార్మికుల కార్యక్రమంలోను, వనితావని కూడా అప్పుడప్పుడు ధారావాహికంగా నాటకాలు వచ్చేవి. సంవత్సరానికి ఒకసారి నాటకోత్సవాలు జరిగేవి.

కబుర్లు

# రేడియో నాటకాలు

కాసేపు కాలక్షేపానికి

ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుండి అనేకమైన చక్కటి నాటికలు, నాటకాలు ప్రసారమైనాయి. అలనాడు అప్పటి కళాకారు ఎంతగానో శ్రమపడి తమ చాతుర్యమంతా చూపించి, చక్కటి నాటికలు తయారు చేసి, శ్రోతలందరిని అలరించారు.

గంట నిడివిగల నాటకంతో పాటు అరగంట, పావు గంట, కాల వ్యవధితో ఉండే నాటికలు వారంవారం ప్రసా రం అయ్యే ధారవాహికనాటకాలు, కార్మికులు, స్త్రీల కార్యక్ర మాల్లో సందర్భోచితమైన నాటికలు పిల్లల కార్యక్రమాల్లో సైతం నాటికలు ప్రసారం చేసేఘనత ఆకాశవాణికే సొంతం.

ప్రముఖ రచయిత ముద్దుకృష్ణ రాసిన 'అనార్కలి' నాటకం 01 జూన్ 1938న ఆకాశవాణి మద్రాసు కేంద్రం నుంచి ప్రసారమై "తొలి తెలుగు శ్రవ్య నాటకం"గా చరిత్రకె క్కింది దీనిలో అక్బర్గా అయ్యగారి వీరభద్రరావు, సలీంగా దేవులపల్లి కృష్ణశాస్త్రి, అనార్కలిగా రేడియో భానుమతిగా ప్రసిద్ధి పొందిన పసుమర్తి భానుమతిగాత్రాభినయం చేశా రు. ఈ శ్రవ్యరూపకాలు శబ్ద సంగీత ప్రధానమైనవిగా రచిం చబడతాయి.

నండూరి రామ్మోహన్ రావు రాసిన సంగీత నాటకం 1947 నవంబర్ 5న ఆకాశవాణి మద్రాసు కేంద్రం నుంచి ప్రసారమైంది. ఆయన తొలితరం తెలుగు శ్రవ్య నాట క రచయితల్లో ఒకరు. తెలుగు శ్రవ్య నాటక రచనల్లో సుమా రు వెయ్యి నాటకాలు రాసి అగ్రశ్రేణిలో నిలిచిన వింజమూరి శివరామారావు, కేవలం శ్రవ్య



నాటకాలే వ్రాసి కొత్త కొత్త ప్ర యోగాలు చేసిన కొడవటిగంటి కుటుంబరావులతోపాటు ఉత్తమోత్తమ ఆకాశవాణి నాటకాలు వ్రాసిన అలనాటి రచ యితలు గోరా శాస్త్రి జరుక్ శాస్త్రి, అమరేంద్ర, దాశరధి, శ్రీ వాత్సవ, బుచ్చిబాబు, తదితరులను చెప్పవచ్చు.


ఆకాశవాణి విజయవాడ కేంద్రం ప్రసారం చేసిన శ్రవ్య నాటకాలలో పాండవ ఉద్యోగ విజయాలు, గయోపాఖ్యానం, శ్రీకృష్ణ తులాభారం, రోషనార, ప్రతాప రుద్రీయం, వరవిక్రయం, మాభూమి, పల్లెపడుచు ప్రధానంగా చెప్పవచ్చు. అదేవిధంగా హైదరాబాదు ఆకాశవాణి కేం ద్రం కూడా తెలుగు సవ్య నాటకాల నిర్మాణంలో విశేషమైన కృషి చేసింది 1950-60 సంవత్సరాల మధ్య కాలంలో మం త్రి శ్రీనివాసరావు తెలంగాణ మాండలికంలో అనేక శ్రవ్య నాటకాలు రాసి బహుళ ప్రాచుర్యం పొందారు.

విజయవాడ ఆకాశవాణి నాటకాలకు పెట్టింది పేరు. నండూరి సుబ్బారావు, శంకరమంచి సత్యం, సి. రామమోహనరావు, ఏ.బి.ఆనంద్, మరెందరో రేడియో నటులు ఆంధ్రదేశానికి సుపరిచితులు. ఈ కేంద్రం నాటకాల రచయితగా జంధ్యాల ప్రసిద్ధులు. అప్పుడాయన విజయవాడలో వుండేవాడు. తర్వాత సినిమాల కెళ్ళాడు. ఆకాశవాణికి తరచూ వస్తూపోతూ ఉండేవాడు. రేడియో కళాకారులకు సినిమాలలో అవకాశం కల్పించాడు. అందులో కోట శ్రీనివాసరావు, శంకరరావు సోదరులు ప్రముఖులు. కోట శ్రీనివాసరావు బ్యాంకులో పనిచేస్తూ సినిమా రంగానికి తరలివెళ్లాడు.

కబుర్లు

# రేడియో నాటకాలు

కాసేపు కాలక్షేపానికి



ఆదివిష్ణు నాటకాలు చాలా రేడియో ప్రసారం చేసింది. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హైదరాబాదులో పి.ఆర్.ఓ.గా పనిచేసేవారు. సినిమాలను వ్రాశారు. రేడియోకు వ్రాస్తూ సినిమా రంగానికి వెళ్ళినవారిలో ఆకెళ్ళ చెప్పుకోదగినవాడు. బి.యస్.యన్.యల్.లో తిరుపతిలో పనిచేస్తూ తర్వాత హైదరాబాదులో స్థిరపడ్డారు. ఆయనకు నందులపంట పండింది. ఒంగోలులో స్థిరపడ్డ యం.యస్. హరనాథరావు రేడియోకి, సినిమాలకు రచనలు చేశాడు.



మరి ఏ కళన ఈ మంచి ఆలోచన వచ్చిందో కాని, ఆకాశవాణి వారు వారి పాత కార్యక్రమాలను – భక్తిరంజని, లలితా గీతాలు, నాటకాలు సి డిల రూపంలో అమ్ముతున్నారు. విజయవాడ, హైదరాబాదు కేంద్రాలలోనే చిన్న స్టాళ్ళు పెట్టి ఈ అమ్మకం జరుపుతున్నారు.

గణపతి, వరవిక్రయం నాటకాలు దొరుకుతున్నాయి. హైదరాబాదు ఆకాశవాణి స్టాల్లో కూచున్న ఆవిడకు తాను అమ్మే వాటి విలువ వివరాలు ఏ మాత్రం తెలియదు. విజయవాడ లో మాత్రం గుడ్డిలో మెల్లగా అతనికి కొంత జ్ఞానం ఉన్నది.

అప్పటి నటులు–సర్వశ్రీ నండూరి సుబ్బారావు, సి. రామ్మోహన రావు, ఎ బి ఆనంద్, వి బి కనకదుర్గ ల గొంతులు మళ్ళీ వినగలిగే అవకాశం కలిగించినందుకు, ఆకాశవాణి వారికి ధన్యవాదాలు. కాని, రేడియో ఆ రోజులలో వేసిన ఆణిముత్యాలవంటి కార్యక్రమాలు చాలా ఉన్నాయి. వాటికి పెద్దగా మార్కెట్టు లేకపోవచ్చు. కాని అవి కావాలనుకొనే వారు అనేకమంది. ఆకాశవాణి వారు, వారి పాత కార్యక్రమాలన్నిటిని డిజిటైజు జ చేయించి, వారి వెబ్ సైటులోకి ఎక్కించి, అభిరుచికలవారు డౌన్లోడ్ చేసుకునే వీలు కల్పిస్తే ఎంతయినా బాగుంటుంది.

అప్పటి సాంస్కృతిక రూపాలను కాపాడినవారవుతారు. యూరోపియన్ లేదా అమెరికన్ దేశాలలో 1920లలోని కార్యక్రమాలు కూడా వెబ్ సైట్లలో ఉంచి కాపాడుకుంటున్నారు, ఇప్పటి తరాలకు అందిస్తున్నారు. మనకేమో గట్టిగా ఒక పాతిక, ముప్పై సంవత్సరాల క్రితం రికార్డింగులు దొరకటం గగనమైపోతున్నది.

ఇంకా ఉంది

యూత్ సీరియల్

సీరియల్

# పరుగులు తీసే నీ వయసునకు ..!

## సీరియల్



యలమర్తి అనూరాధ

రెండవరోజు సరాసరి 'పవయూ ఉద్యానవనం' కి తీసుకు వెళ్ళారు. అన్ని పార్కుల్లో లాగా ఇక్కడ మొక్కలను క్రమపద్ధతిలో పెంచలేదు.అదీ ఒక అందంగానే ఉంది. విచ్చలవిడిగా పెరిగిన వృక్షాల మధ్య మెట్లతో కూడిన దారి పైకి పైకి పోతూ ఉంటే దానితో పాటూ వీళ్ళు కూడా వెళ్ళారు.

అక్కడ ఒక చల్లటి నీళ్ళతో ఉన్న సరస్సు దగ్గర తేలారు. అంటే బాగాపైకి వచ్చేసారు. అక్కడ ఈకలుతో తయారు చేసిన బూరలు,టోపీలు అమ్ముతున్నారు. ఆటోపీ పెట్టుకుంటే లేని అందాలు కూడా రావటంతో అందరూ కొనుక్కున్నారు. భలే తమాషా పని చేస్తున్నట్లు అనిపించింది అందరికీ.

యూత్ సీరియల్

# పరుగులు తీసే నీ వయసునకు ..!

సీరియల్

**జరిగిన కథ**

ధృతి ఇంజనీరింగ్ కాలేజిలో చేరుతుంది. కాలేజిలో రాగ్గింగ్ గురుంచి ఆందోళన చెందుతుంది .కాలేజిలో తన మొదటి రోజు అనుభవాలాను తన తల్లి, అన్నలతో పంచుకుంటుంది ధృతి. కాలేజిలో ధృతి కి ప్రవాహ పరిచయం అవుతుంది. పక్కింటి ప్రభాకర్ కూతురు సరసు కనిపించకుండా పోతుంది. ధృతి వెతకటానికి బయలుదేరుతుంది .సరసు ఒక ఆటో డ్రైవర్ తొ వెళ్లిందని తెలిసి ప్రభాకర్ దంపతులు బాధపడతారు . తిరిగి వచ్చిన సరసును ఆమె బావ బర్ధవ్ కిచ్చి పెళ్లిచేస్తారు . ధృతి కి సామ్రాట్ , కృపాల్ , బాంధవ్ స్నేహితులవుతారు .ధృతి , సామ్రాట్ సి .ఆర్ లు గా ఎన్నుకోబడతారు . వారి ఆరుగురి స్నేహం మరింత బలపడుతుంది . కాలేజిలో ఫెస్ట్ జరుగుతుంది . హీరో రాకేశ్ ను గెస్ట్ గా పిలుస్తారు .అందారు ఫెస్టులోఆది పాడి ఆనందంగా గడుపుతారు . పని మనిషి గంగ లంకేబిందలు కోసం ఒ స్వామిజిని ఆశ్రయిస్తుంది . ప్రవాహ , అనన్య పబ్బుకు వెళతారు . ఆ అలవాటు మనుకోమని సలహా ఇస్తుంది ధృతి.ధృతి చిన్నాన్న కూతురు హర్షిత ప్రేమ వివాహం చేసుకుంటుంది .కాని కట్నంకోసం వేధించటం తో ఇంటికి తిరిగి వచ్చేస్తుంది . ధృతి కృపాల్ కి మరింత దగారవుతుంది .కాలేజిలో అందరు కలసి బొంబాయి టూర్ కి బలుదేరతారు **ఇక చదవండి**

ఇక్కడే పైనుంచి క్రిందకు, క్రింద నుంచి పైకి ఎక్కే ఒకే ఒక్క ఆట పరికరం ఉంది.దాని పైన కూడా కొందరు ఫొటోలు తీసుకుని క్రిందకు వచ్చేసారు.

ఇక 'విహార్ ఉద్యానవనం' కే మన పయనం అని చెప్పింది గైడ్.ఆ వెళ్లే దారి అంతా మెలికలు మెలికలు తిరిగి ఉండటంతో విద్యార్ధినీ విద్యార్థులు అందరూ చాలా ఉత్సాహపడ్డారు.

ఇక్కడ మొక్కలన్నీ వారికి అటు ప్రక్క ఇటు ప్రక్క అందంగా అమర్చబడ్డాయి. రకరకాల పువ్వులతో తోటంతా చూడటానికి ఆహ్లాదకరంగా ఉంది. అక్కడక్కడా విశ్రాంతి తీసుకోవటానికి అనువుగా గొడుగు లాంటి ఒక నీడ లాంటి ప్రదేశాన్ని ఏర్పాటు చేయటం ప్రయాణికులకు శ్రమ ఇవ్వకూడదని కాబోలు అనుకుంది ధృతి.ఉండే కొలదీ ఎత్తు ప్రదేశానికి వెళుతూ ఉండటం వలన కొంచెం అలసటగా అనిపించింది అందరికీ.

రోడ్డుకి కుడి వైపున నెమ్మదిగా నీరు ప్రవహిస్తోంది.అవి త్రాగటానికి అక్కడి వారు ఉపయోగిస్తారు.ఇక ఎడమ వైపున సిమ్మెంటు చేసిన చదును నేల ఆడుకోవటానికి అనువుగా ఉంది.అక్కడ కొందరు డ్రమ్స్ వాయించుకుంటూ డాన్స్ చేస్తున్నారు.వాళ్ళు వీళ్ళనీ రమ్మని పిలవటంతో అయిదు నిముషాలు వాళ్ళతో పాటూ పాల్గొన్నాక అక్కడ దగ్గిర లో ఉన్న బోట్ లైక్ షిప్ దగ్గరకు తీసుకుని వెళ్ళారు. ఆ లోతు ప్రదేశం నుండీ పైకి వచ్చేసాక ఒక రాక్షసి ముఖం కనిపించింది .దాని నోరు జారుడు బల్లలాగా తయారు చేసారు. గుహలాంటి అతని తల వెనుక నుంచి నోటిలోకి ప్రవేశించి జారడం, చాలా బాగుండటంతో అందరూ ఒక్కసారి చిన్న పిల్లలై పోయారు, దాని ప్రక్క నుంచీ మెట్లు.అవి ఎక్కి పైకి వచ్చి ఫొటోలు తీసుకుని వచ్చిన దారినే తిరిగి ప్రయాణం కట్టేసారు. బస్సు తారు రోడ్డు మీద సర్రున దూసుకుపోతోంది.

యూత్ సీరియల్

# పరుగులు తీసే నీ వయసునకు ..!

సీరియల్

అలా వెళ్ళి వెళ్ళి అజ్జర్ వేటర్ ఉద్యానవనం దగ్గరకు వెళ్ళి ఆగింది. ఇందులోకి అడుగు పెట్టగానే నాలుగు గజరాజులు వెళ్లిన వాళ్ళందరినీ ఆహ్వానిస్తాయి. వాటి చుట్టూ పూల కుండీలు. ఆ అమరిక ఎంతో ఆకర్షణీయంగా ఉంది.

దానికి కొంచెం దూరంలో ఒకే ఒక చిన్న ఏనుగు దానిపైన నూరు వరహాల పూలు ఎర్రగా ఆకర్షణీయంగా నన్నే చూడండోయ్ అన్నట్లు అందంగా పలకరిస్తున్నాయే అనుకుంది ధృతి..

క్రోటన్ పువులన్నీ గాలిలో ఊగుతూ ఒక వరుసలో నిలిచి అందంగా అలరిస్తున్నాయి. చిన్నగా, పొట్టిగా కత్తరించబడిన అవి రహదారికి ద్వారపాలకుల్లాగా నిలుచున్నాయి. ఆ ద్వారం లోంచి లోపలికి వెళ్ళారందరూ. అక్కడ మధ్యలో పచ్చగడ్డి, చుట్టు పూల మొక్కలు తో నయనానందకరంగా ఉందా ప్రదేశం. ఆకుపచ్చ, ఎర్రటి కలయిక ఎప్పుడూ అందమే అనుకుంది మనసులో ధృతి.ఒక్క ఆదివారం తప్ప అక్కడ ప్రతి రోజూ షూటింగ్ జరుగుతుందని గైడ్ చెబుతుంది.

ఆ రోజు ఆదివారం కావటం వాళ్ళ అదృష్టం. లేకపోతే వాళ్ళను చూస్తూ వీటన్నిటినీ చూడలేకపోయే వాళ్ళ మేమో అని పించకపోలేదు. అక్కడ ఓ చిన్న బాబు పచ్చగా, అందంగా బొద్దుగా ఉన్నాడు ఫోటో తీయించుకుంటున్నాడు. ఎంత ముద్దు వస్తున్నాడో. సంతోషంతో



ఆ దృశ్యం ముద్ర పడిపోయింది ఫొటోలా. కళ్ళలో నీళ్ళు తిరిగాయి ధృతికి. ఎందుకో ఆ బాబును జన్మలో మరిచిపోలేనేమో అనిపించింది. ఇప్పటి దాకా చూసిన ఉద్యానవనాల లో కెల్లా ఇదే బాగుందనిపించింది అందరికి.

ఆ తర్వాత "నేషనల్ పార్క్" కి కెళ్ళారు. కాలేజీ విద్యార్థినీ, విద్యార్థులతో, పెద్దలతో, పిన్నలతో నవ యవ్వన యువతిలా మెరిసి పోతోంది ఆ పార్కు. విద్యార్థుల అల్లరిలో, విద్యార్థినుల గోలలలో, పిల్లల కేరింతలతో సమయం ఎలా గడిచిపోయిందో వారికే అర్థం కాలేదు. అక్కడ ఉన్న "సత్యాదేవి" గుడికి వెళ్ళి ఆమెను దర్శించారు. అక్కడ విద్యార్థి, విద్యార్థినల పాటలూ, డాన్స్ లే ప్రత్యేక ఆకర్షణైంది. ఒకరు హీరోలాగా మధ్య లో నిలబడి ఎరుపు రంగు చేతి రుమాలు చేతికి కట్టుకొని డాన్సు చేస్తుంటే. చుట్టూ మిగతా వాళ్లంతా గుండ్రంగా నిలబడి డాన్స్ చేస్తున్నారు. మధ్యలో అతన్ని చూస్తుంటే అమ్మ ఇష్టపడే అక్కినేని నాగేశ్వరావే గుర్తు వచ్చాడు ధృతికి. ఏది ఏమైనా ఆ పార్కు అందరికీ అమధురమైన అనుభూతిని మిగిల్చింది.

"కన్హేరీ" గుహలు తప్పక చూడవల్సిన స్థలం అని గైడ్ "గంగోత్రి" చెప్పింది. బస్ దిగగానే మెట్లు కనిపించాయి.

యూత్ సీరియల్

# పరుగులు తీసే నీ వయసునకు ..!

సీరియల్

అవి ఎక్కుతుంటే తరగని పెన్నిధిలా వస్తూనే ఉన్నాయి. అక్కడ 108 గుహలు వున్నాయి. బుద్ధ విగ్రహం నయనానందకరంగా ఉంది. అక్కడ ఉన్న శివలింగం చాలా ప్రత్యేకంగా ఉంది. అంతా మెట్లు ఎక్కి రావటం వలన బాగా అలసటగా ఉన్నారు. ఏ మాత్రం పట్టు తప్పినా క్రింద పడే అవకాశముందని శ్రీకాంత్, శ్రీధర్ జాగ్రత్త సూచనలని ముందుగానే అందించారు విద్యార్థులకు.
అక్కడ ఉన్న దర్బారుహాలు, బుద్ధుని విగ్రహం,చుట్టూ బౌద్ధ విగ్రహాలు ఎంతో ప్రశాంతతను కలిగించాయి.

అమ్మ,అబ్బ,బాబోయ్ అని అరుచుకుంటూనే మెట్లు ఎక్కుతున్నారు అందరూ అలా అన్నీ చూసుకుంటూ.
ఆ తర్వాత గదులు వచ్చాయి.ఆ గుహలన్నీ కొత్త కొత్త సందేశాలిస్తున్నట్లని పిస్తున్నాయి. అక్కడే ఓ పెద్ద కొలను ఉంది. అక్కడి నుంచీ నీటి సరఫరా జరుగుతుంది. క్రిందకు మెట్లు కనిపించటంతో అందరికీ ప్రాణాలు లేచి వచ్చినట్లయింది. ఎక్కడము కష్టం. దిగటం చాలా సులభం అనుకున్నవారికి దిగటం కూడా అంతా సులభంగా అనిపించలేదు అక్కడ. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా,ఏ రాయన్నా తగిలినా తొందర ఆలస్యానికి మొగుడు

అన్న సూక్తి నిజమవుతుంది అని శ్రీ కాంత్ సార్ హాస్య పద్ధతిలో ముందుగానే హెచ్చరించారు. ఆ గుహలు చూడటం అందరికీ నచ్చింది. ముఖ్యంగా వాళ్లు అక్కడ అనుభవించిన ప్రశాంతతే ఆ సంతృప్తికి కారణం.అలా ఆ రోజు ముగిసింది.

చెబుతూ ఉండటంతో అందరూ శ్రద్ధగా వినేస్తున్నారు. ఆ విన్నది అక్కడ ప్రత్యక్ష్యంగా చూడటంతో అనుభూతిని అందుకుంటున్నారు వాళ్ళంతా ఇలా అందరూ ఆలోచనలలో ఉండగానే బస్సు వెళ్ళి "గేట్ వే ఆఫ్ ఇండియా" ముందు ఆగింది. విశాలమైన ఆ గేటు ద్వారాన్ని అలా ఎంత సేపు చూసినా ఇంకా చూడాలని పిస్తోంది వాళ్ళందరికీ.



వెనకంతా సముద్రం, ముందంతా మనుషులు, చుట్టు ప్రక్కలంతా దుకాణాలులతో ఆ ప్రదేశమంతా కోలాహలంగా ఉంది.

భోజనాలు, టిఫిన్ ల సమయంలో తప్ప ఎక్కువగా మాట్లాడుకోవటం విద్యార్థులకు కుదరటం లేదు. అందుకే గదులకు వచ్చాక ఓ గంట దాకా రోజూ కబుర్ల కాలక్షేపంతో గడిపి ఉపక్రమిస్తున్నారు.

★ ★ ★

మరునాడు" ఎలిఫెంటా కేవ్స్" కి బయలు దేరారు.గంగోత్రి దారిలోనే ఆ ప్రదేశాల గురుంచి వివరంగా

అక్కడ యువతులు పంజాబీ డ్రెస్సులలో అత్యంత అధునికంగా కనిపిస్తూ డ్రమ్స్ వాయిస్తూ హిందీ పాటలు పాడుతూ గోల గోల చేస్తూ బోటు ఎక్కారు. దాని తర్వాత బోటు పేరు 'రాజ్యలక్ష్మి', దాంట్లో ఎక్కారు వీళ్ళు. సాగిపోతున్న ఆ బోటులో ప్రయాణం అందరికీ ఉల్లాసంగా ఉంది. అటూ ఇటూ ఊగుతూ, చేతితో నీళ్ళను తాకుతూ అలా జీవితాంతం ప్రయాణం చేస్తే బాగుంటుందని

యూత్ సీరియల్

# పరుగులు తీసే నీ వయసునకు ..!

సీరియల్

ప్రతి ఒక్కరికీ అనిపించిందంటే అది సత్యమే.

జల జలమని ప్రవహిస్తున్న కెరటాలను చూస్తుంటే ధృతికి ఏవేవో ఆలోచనలు వచ్చేస్తున్నాయి.

కెరటాలు సరసరమని ప్రాకే నాగుపాముల్లాగా ఒక క్షణం. నీరెండ తళతళలు దీపావళి వెలుగులను గుర్తుకు తెస్తున్నట్లు మరో క్షణం. కెరటం వెనక కెరటం పరుగులు చూస్తుంటే పరుగు పందాలకు వెళ్ళుతున్నట్లు ఇంకో క్షణం . ఇంకోసారి కన్నె పిల్ల వయ్యారాలు కెరటం నడకలో కనిపిస్తున్నట్లు అనిపిస్తుంటే ధృతి ఏమిటో నాకు కవిత్వం వచ్చేస్తున్నట్లుంది అనుకుంది మనసులో.

బోట్ కాలిబాటను చేరటంతో ధృతి ఆలోచనలకు కూడా గండి పడింది. చక చకా అందరూ క్రిందకు దిగారు. అక్కడ ఒక ఫలహారశాల, ఫ్యాన్సీ పాపు ఉన్నాయి. కాస్త పైకి వెళ్ళగానే ఒక గంధపు చెక్కతో తయారు చేసిన చేసిన బొమ్మల పావు, మరి కొంత దూరంలో శ్రీ మండపం. దానికి కొద్దిదూరంలో ఓ రావి చెట్టు. ఇప్పటి దాకా ఎక్కడానికి పడిన శ్రమనంతా తీర్చినట్లుగా విశ్రాంతినిచ్చింది రావి చెట్టు. ఇక్కడ గుహలు చాలా విశాలంగా పెద్ద పెద్దవిగా ఉన్నాయి. లోపల అక్కడక్కడా బొమ్మలు చెక్కి ఉన్నాయి. అక్కడ ఒక నటరాజ విగ్రహం శిధిల స్థితిలో ఉంది . ఆవిగ్రహాలకు కాళ్ళు ఉంటే చేతులుండవు.

చేతులుంటే కాళ్ళు ఉండవు. ఈ వినాశనానికి కారణమైన మహమ్మద్ బీన్ తుగ్లక్ మీద ధృతి కి చాలా కోపం వచ్చింది. తర్వాత ఓ పెద్ద శివ లింగం.

చూడటానికి ఎంతో ముచ్చట గొల్పుతోంది. భక్తిగా అందరూ నమస్కరించుకున్నారు. ఇప్పటికీ అక్కడ పూజలు నిర్వహిస్తున్నారు. గోడల మీద చెక్కన శిల్పాలు చాలా వరకూ నాశనం చేయబడ్డాయి. ఆ హాలుకు నలుమూలల బ్రహ్మ. మార్కెండేయ శివ, నజరాజ శివ అని రక రకాల దేవతా విగ్రహాలు ఉన్నాయి. అదే హాలుకి ఎడమ వైపుగా ఓ కొలను ఉంది. అక్కడ ఎంతో బాగుండటంతో అందరూ ఫొటోలు తీసుకున్నారు.

అదంతా చూసి తిరిగి వస్తుంటే కొందరు విదేశీయులు ధృతి వాళ్ళని అడిగి వారితో ఫోటోలు దిగారు. వాళ్ళకు హిందూ స్త్రీలు అంటే అదొక విధమైన అభిమానం. వారు భారతీయ సాంప్రదాయాలను గౌరవిస్తారు. అదే వారి గొప్పతనం. తర్వాత అందరూ క్రిందకు వచ్చేసారు.మళ్ళీ అంతా బోట్ ఎక్కేసారు .

వెళ్ళేటప్పుడు కన్నా ఈ వచ్చేటప్పుడే వాళ్ళందరికీ ఎంతో హుషారుగా ఉంది . ఎందుకంటే బోటు వేగంగా వెళుతూ ఉండటంతో అలలు పైకి పైకి ఎగిరిపడి వాళ్ళ ముఖాల మీద పడి తడిపేస్తుంటే ఉత్సాహం కాక ఇంకెలా ఉంటారు? మనసంతా ఒకింత హాయితో నిండిపోయింది ధృతికి సైతం. వద్దు వద్దని వాళ్ళెంత కోరుకున్నా రాజ్యలక్ష్మి తీరానికి వచ్చేసింది.సముద్రం మధ్యలో ఉన్నప్పుడు బొంబాయి నగరంలో ఉన్న భవనాలును చూస్తుంటే ఎంతో ముచ్చట వేసింది ధృతికి. ఇప్పుడు మళ్లీ వాటి మధ్యకు వచ్చేసింది. వద్దు వద్దని వాళ్ళెంత కోరుకున్నా రాజ్యలక్ష్మి తీరానికి వచ్చేసింది .జీవితం కూడా అంతేనేమో అనిపించింది ఆ క్షణం లో.

చల్లగాలి తోడుగా బస్సు ప్రయాణాన్ని ఆనందిస్తున్నంతలోనే మానసిక రుగ్మతలున్నవారికి ఏర్పాటు చేసిన సంస్థ దగ్గిర ఆగింది బస్సు.ఏదో ఒక లోపంతో ఉన్న ఆ బాల బాలికలను చూస్తూ ఉంటే అక్కడ అందరి మనసులూ కలిచి వేయబడ్డాయి.కొంత మంది చాలా అందంగా ఉన్నా వారిలో తెలివితేటలు తక్కువగా ఉన్నాయన్న లోపం కనిపిస్తూనే ఉంది . అజ్ఞానంలో ఉన్న అలాంటి

యూత్ సీరియల్

# పరుగులు తీసే నీ వయసునకు ..!

సీరియల్

వారిని జ్ఞానవంతులుగా చేసేందుకు పాటుపడుతాన్న ఆ సేవా తత్పరులకు అందరూ జోహార్లు అర్పించారు. ధృతి కయితే భవిష్యత్తులో తను కూడా అలాంటి కార్యక్రమాలు చేపట్టాలనే నిర్ణయాన్ని ఆనిముషానే గట్టిగా తీసుకుంది.




ఎందరో ధనవంతుల పిల్లలు కూడా అక్కడ ఉన్నారు. ఎంత గొప్పవాళ్ళైనా వాళ్ళ డబ్బులతో పిల్లల మనస్తత్వాలను మార్చలేరుగా. మానసికంగా వారి మనసులలోకి వెలుగు వచ్చేంత వరకూ వారి తల్లితండ్రులు వేచి ఉండక తప్పదు. ఇలాంటి పిల్లలలో ప్రపంచంలో విషయాలన్నీ వాళ్ళ బుర్రలలో నాటించాలని అక్కడ నిర్వాహకులు ఆరాటపడే తీరుని చూస్తుంటే చెప్పనలవి కానీ ఆనందం ఏదో దక్కుతోంది ధృతికి.

పక్షి బొమ్మ ఒకటి నాలుగైదు భాగాలుగా ఉన్న దానిని విడి విడి గా పడేసి వాళ్ళతో పెట్టించాలని చూస్తున్నారు .చాలా సేపటి తర్వాత వాళ్ళు ఆ పనిని చేస్తారు. దానికే వీళ్ళు చంద్ర మండలానికి వెళ్ళినంత సంబరపడతారు. నిజంగానే వాళ్ళు అంతగా సంతోషిస్తారు. వాళ్ళలో కొందరు నమస్తే, టాటాలు కూడా చెబుతున్నారు. వాళ్ళు కొద్దిగా ఎదిగారని అర్థమయ్యింది. అలా అక్కడ ఉన్న అందరూ మామూలు వారిగా మారాలని భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థించింది ధృతి. దానితో ఆరోజు కార్యక్రమం ముగిసింది. హాయిగా స్నానాలు చేసి అందరూ నిద్రకుపక్రమించారు.

* * *

మరుసటి రోజు ప్రొద్దున్న నుంచి మధ్యాహ్నం దాకా షాపింగ్ కి కేటాయించటంతో విద్యార్థులందరూ బాగా ఖుషీ అయ్యారు. ఆ వయసులో వాళ్ళంతా ఇష్టపడేది ముఖ్యంగా అదే కదా. అందుకే వాళ్ళకు కావల్సినవి, వాళ్ళ కిష్టమైన వాళ్ళకి కావల్సినవి ఇచ్చినది కాస్త సమయం అయినా చక చకా కొనేసుకున్నారు. గాంధీ మార్కెట్ వాళ్ళందరికీ తెగ నచ్చేసింది. మరి అక్కడ లేని వస్తువు లేదు.

ఆ తర్వాత " ది నబ్ అప్ బ్లైండ్ వర్కింగ్' భవనం దగ్గరకు తీసుకువెళ్ళారు. అదొక పెద్ద భవనం. దాని ముందు భాగంలో రకరకాల రంగులలో పూల మొక్కలు వచ్చేవారిని స్వాగతం చెబుతున్నట్లుగా పలకరిస్తున్నాయి. ఆ లోపలికి వెళ్ళాక ఆశ్చర్యపోవటం వీరి వంతయింది. అక్కడ చాలా వరకు అందరూ గ్రుడ్డివారే. కానీ అన్ని పనులూ వాళ్ళే చేసేసుకుంటున్నారు. ఇందాక చూసిన పూల మొక్కలకు నీళ్ళు పోస్తున్న అతనికి కూడా కళ్ళు లేవు, అక్కడొక 'స్టేజీ' కూడా ఉంది. వీళ్ళను పరిచయం చేయగానే వాళ్ళంతా నమస్తే చెప్పారు.

బ్రెయిలీ లిపి వచ్చిన వారు చెబుతూ ఉంటే ఇంకో అమ్మాయి

# పరుగులు తీసే నీ వయసునకు ..!



దాన్ని టైప్ చేస్తోంది. మరో రూమ్ లో మెషిన్స్ తో పనిచేస్తున్న వాళ్ళు కూడా వీరే!
అదంతా వీళ్ళందరికీ ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించింది.ఏమైనా ఆ ప్రదేశం వారికి బాధను,సంతోషాన్నీ కూడా అందించింది.

మరునాడు 'దాదర్ ఎంపోరియమ్' కి తీసుకువెళ్ళి మళ్లీ షాపింగ్ చేసుకోమన్నారు. అదవగానే దాదర్ స్టేషన్ కి చేరిపోయారందరూ.ధృతికి ఎక్కువ ఆశ్చర్యాన్ని కల్గించిన విషయమేమంటే ఇక్కడా. చిన్నా వాళ్ళు, పెద్ద వాళ్ళు అందరూ ఎంతో అందంగా ఆరోగ్యంగా కనిపించటమే.అక్కడ నుండి రైలు లో 'మీరజ్' కి చేరారు. అక్కడ నుంచీ ట్రైన్ మారి గోవాకి బయలుదేరారు .ప్రయాణం చేసి వాస్కోడి గామా లో దిగారు. అక్కడ బస్సు ఎక్కి ఓ నది దగ్గర ఆగారు. అక్కడ బ్రిడ్జి లేక పోవటం వలన వాహనాలు, మనుషులు కూడా బోటు మీదే దాటారు. చల్లని గాలి వీయడం, ఆ దృశ్యం చూడటం రెండూ బాగున్నాయనిపించింది ధృతికి.

మధ్యాహ్న సమయానికి హోటల్ కి చేరారు.ఇక్కడ మూడు బీచ్ లున్నాయి. తొందరగా రెడీ అయి వాటిని చూడటానికి బయలుదేరారు. 'కాలన్ గూటే' బీచ్ కి చేరారు. గోవా లో అన్ని బీచ్ ల కంటే ప్రత్యేకంగా చెప్పుకునే బీచ్ ఇదే.కండోలం, బాగా బీచ్ ల మధ్య ఉన్న ఈ బీచ్ స్వర్గం ఎలా ఉంటుందో తెలియకపోయినా స్వర్గాన్ని తలపిస్తుందని ప్రతీతి. ఇక్కడ ప్రత్యేక ఆకర్షణ తీరం వెంబడి ఉండే కొబ్బరిచెట్లే. అంత ఎండలో కూడా చల్లనినీడని, ప్రశాంతమైన గాలిని ఇస్తూ ఎండ తగలకుండా చేస్తున్నాయి.ఇకపోతే ఇక్కడ మగవాళ్ళు కట్ డ్రాయర్ తోనూ, ఆడవారు బ్రా, కట్ డ్రాయర్ తోనూ ఉన్నారు.


సహజమైన అందాన్ని అలా బట్టబయలు చేసుకోవటం ఎందుకో ధృతికి నచ్చలేదు. చూడటానికే అసహ్యంగా అనిపిస్తోంది ఆమెకు. ఊడదీసుకోవటంలో కన్నా కప్పుకోవటంలో అందం మరింత దిగ్విణీకృతం అవుతుంది అనిపించింది ఆ క్షణంలో.

దూరంగా కనిపిస్తున్న ఆ నీరు, దాని పైన పూతలాగా ఉన్న వెండి లాంటి ఎండనూ చూస్తుంటే వెలుగు పరుగెత్తుకొస్తున్నట్లుంది ధృతికి. దగ్గరకు వచ్చేటప్పటికి దాని ఉధృతి మరింత తెలిసింది నురుగలు క్రక్కుతూ కాళ్ళను తాకుతుంటే. తీరాన అలా నడుస్తూ సముద్రాన్ని ఎంత సేపయినా చూడాలనిపిస్తోంది అందరికీ.కానీ గాయత్రి బయలు దేరాలి అని చెప్పటంతో వెళ్ళాలని లేకున్నా కదలక తప్పలేదు అందరికి. వెళ్ళేప్పుడు వెదురుతో తయారు చేసిన టోపీలు, ఫ్లవర్ వాజ్ లు కొనుక్కున్నారు. కానీ వాటిని జాగ్రత్తగా తీసుకువెళ్ళగలిగితేనే ఇంటి దాకా వెళ్ళేది అని గాయత్రి ముందే హెచ్చరించింది.

(ఇంకా ఉంది)




# నవ్వండి ప్లీజ్ !






**నవ్వటం ఒక యోగం ,**

నవ్వలేక పోవటం ఒక రోగం , తరువాత మీ ఇష్టం

నాగిశట్టి
కార్టూన్లు










వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

బహుమతి పొందిన కథ

# పాఠకురాలు దొరికింది

కథ



చాగంటి ప్రసాద్

"వినాయకుడు మహాభారతం రాసినట్టు .. స్పీడుగా కథలు , నవలలు రాసేయడం కాదు! ముందు `వాళ్ళని` వెతుకు. అది చాలా ఇంపార్టెంట్! ... రచయిత ఏకదంతానికి అతని కథా గురువు విపంచి ఉపదేశం చేశాడు.

ఆ మధ్య త్యాగరాజు గాన సభకి ఒక పుస్తక ఆవిష్కరణ చూడడానికి వెళ్ళినప్పుడు , తెలుగు రాష్ట్రాలని ఒక ఊపు ఊపిన , తల పండిన రైటర్స్ ని స్టేజ్ మీద చూసినప్పుడు అసూయ కలిగింది.. వాళ్ళకి ఇప్పటికీ బోల్డు క్రేజు.. తాను రాసిన కథలు పుంఖాను పుంఖాలుగా తిరిగొచ్చినా అడపాదడపా ఏదో ఒక పత్రిక లో పడుతూనే ఉన్నా ఎవరూ గుర్తించడం లేదు అని బాధ పడ్డాడు..

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# పాఠకురాలు దొరికింది

బహుమతి పొందిన కథ

అదే విషయం గురువు విపంచి తో బాధగా అన్నాడు.

"ఈ రోజుల్లో కథలు రాయడం, రచయతలు అవ్వడం కుక్కర్లో అన్నం వండడం అంత ఈజీ వోయ్ ! వీధికో రచయిత,ఇంటికో కవి ఉన్నాడు. పాఠకుల కన్నా రచయితలే ఎక్కువున్నారు. పాఠకులు దొరకడం అంటే తెలుగు వాడి చేత ఒత్తులు సరిగ్గా పలికించడం అంత కష్టం. అందు చేత నీ కథ గాని, నవల గాని నచ్చింది, నచ్చలేదు, అని చెప్పే పాఠకులు మనకి అందుబాటులో లేరు. రోజులు మారిపోయాయి. నీకు గుర్తింపు రావాలంటే నువ్వే వాళ్ళని వెతికి పట్టుకోవాలి.., చదివించాలి.. కనీసం నీ ఫ్లాట్స్ లో వాళ్ళకైనా నువ్వో రచయితవని తెలుసా ? కనీసం అక్కడైనా గుర్తింపు తెచ్చుకో చాలు!.. అని గురోపదేశం చేసాడు .

పాఠకులను ఎలా పట్టాలా? అని పెన్నుతో బుర్ర గోక్కుంటూ ఆలోచిస్తూ .. వాకింగ్ ట్రాక్ మీదకు వచ్చి నిలబడ్డాడు.. ఇంతలో " ఏకదంతం గారు ! ఏమిటి దీర్ఘంగా ఆలోచిస్తున్నారు ?".. అడిగాడు ఫ్లాట్స్అ సోసియేన్ సెక్రెటరీ బాబురావు పచ్చ గడ్డిలో వ్యాయామం చేస్తూ..

"తనని అపార్ట్మెంట్ లో వాళ్ళు ఎవ్వరూ పేరు పెట్టి పిలిచిన పాపాన పోలేదు. ఓహ్ ! ఈ రోజు గొప్ప శుభ దినం ఫ్లాట్స్



అసోసియేషన్ సెక్రెటరీ లాంటి ముఖ్యమైన వ్యక్తి నన్ను గుర్తు పట్టి పలకరించాడు . `ఓహో! నేను రైటర్ని కనుక నన్ను అవలీలగా గుర్తుపట్టినట్టున్నాడు.`.అనుకున్ నాడు . అలా అనుకోగానే .. ఛాతీ నాలుగు అంగుళాలు పొంగింది ఏకదంతానికి.

"సార్ బావున్నారా ? తమరికి ఎప్పటినుంచో చిన్న విషయం విన్నవించుకుందామని ఆలోచిస్తున్నాను సర్"

.అన్నాడు చేతులు నలుపుతూ.

"చెప్పండి".. అన్నాడు బాబూరావు.

"ఆఫకోర్స్ ! నేను ప్రముఖ రైటర్నని మీకు తెలిసే ఉంటుందనుకోండి. నా కథలు బోల్డన్ని పత్రికల్లో పడుతున్నాయి కదా ! నవలలు కూడా రాశాను. కాని నా సాహితీ సేవకు మీ లాంటి పెద్దల గుర్తింపు కరువయ్యింది, అనే చిన్న అసంతృప్తి వెంటాడుతోంది సర్" .. అంటూ అసలు విషయం బయటపెట్టాడు..

" ఏంటండీ మీరు రైటరా ? నాకీవిషయం తెలియదే ?..అంటూ .. `హహ... హహ`.. అని గట్టిగా నవ్వుని ప్రాక్టీసు చేస్తున్నాడు ..వ్యాయామం లో భాగంగా.
" ఇందాకా నన్ను పేరు పెట్టి పిలిచారు కదా? నన్ను రైటర్ గా గుర్తు పట్టారనుకున్నా?". బిక్కమొహం పెట్టి అడిగాడు బాధని, అవమానాన్ని దిగమింగుకుంటూ..

"అబ్బే! మన ఫ్లాట్స్ లో కాస్త యాక్టివ్ గా ఉండే వాళ్ళందరి పేర్లు మన సెక్యూరిటీ ద్వారా తెలిసిపోతాయి.. ఎందుకంటే, మళ్ళీ రాబోయే ఫ్లాట్స్ ఎలక్షన్లో సెక్రెటరీ పోస్ట్ కి పోటీ

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# పాఠకురాలు దొరికింది

బహుమతి పొందిన కథ

చెయ్యమని అందరూ ఒకటే గొడవ. అందర్నీ కలుపుకు పోవాలి కదా! అందుకనే పేరు తెలుసుకుని పిలిచా " ...అన్నాడు. వంటికి పట్టిన చెమట ని తుడుచుకుంటూ....
"వార్నీ ! అలా గుర్తు పెట్టుకున్నాడా వీడు ?".. నీరు కారిపోయాడు ఏకదంతం.

"ఇంతకీ మీ తాపత్రయం ఏమిటీ ? మీకు గుర్తింపు కావాలి, .. పాఠకులు కావాలి.. లేదా బలవంతంగా అయినా చదివించాలి" అంతే కదా"....అంటూ ఏదో ఆలోచిస్తూ ఆకాశం లో కి చూశాడు.

ఏకదంతం కూడా పైకి చూశాడు .. ఏదైనా కనిపిస్తుందేమోనని... అక్కడక్కడ ఎగురుతున్న పావురాలు తప్ప ఏం కనబడలేదు.
గట్టిగా ఊపిరి పీల్చి.. .."చాలా కష్టం సారు.! హైదరాబాద్ లో కాకులు దొరకడం ఎంత కష్టమో ,మీకు కథలు కహానీలు చదివే వాళ్ళు దొరకడం అంత కష్టం.. ఏదో ఒకటి చేసి ఏ అదిలాబాద్ అరణ్యం నుంచో ,కోనసీమ నుంచో కాకులని పట్టుకొచ్చి ఇక్కడ పెంచచ్చు గాని,, పుస్తకాలు చదివే తెలుగువాళ్ళని పట్టుకోవడం మహా కష్టం గురువుగారు. నేను ఈ ఫ్లాట్స్ కి పది ఏళ్ల బట్టి సెక్రెటరీ గా ఉన్నాను.. ఉన్న ఐదు వందల ఫ్లాట్స్ లో తెలుగు పేపర్ తెప్పించే వాళ్ళు పట్టుమని పదిమంది కూడా ఉండరు.. పేపరే చదవని వాళ్ళ చేత కథలు, నవలలు చదివించడమంటే "మొదట దానికి మొగుడు లేడు, కడదానికి కళ్యాణం` అన్నట్టుంటుంది ఏకదంతం గారు. కాబట్టి ఆ ఆలోచన వదులు కోండి".. అని ఉచిత సలహా ఒకటి పడేశాడు..

"బాబ్బాబు బాబూరావు గారు ! ఉభయతారకంగా ఉండే నాదో చిన్న ఐడియా" .. అంటూ చెవి లో గొణిగాడు.

బాబూరావు కళ్లు విప్పారాయి . ఇద్దరికీ అంగీకారం కుదిరింది. బాబు రావు తన ఫ్లాట్ వైపు కదిలాడు ..

ఇంట్లోకి అడుగు పెట్టిన వెంటనే, భార్య దమయంతి .. "వచ్చారా ! రిటైరయ్యాకా ..పొద్దున్నే తిరుగుళ్లు ఎక్కువయ్యాయి . కాస్త కాఫీ అయినా కాచి ఇవ్వచ్చు కదా ? ఎప్పుడు చూసినా ఆ కథలు కాకరకాయలు అంటూ తిరుగుతారు" అంటూ అష్టోత్తరం మొదలుపెట్టింది. ముఖానికి పేపర్ అడ్డం పెట్టుకుని, దమయంతి దెప్పుళ్లన్నీ వినడం అయ్యాకా .. ఆమె ఇచ్చిన కాఫీ తాగి బాత్ రూమ్ లోకి దూరాడు ఏకదంతం.

★★★★

ఏకదంతం ,బాబూరావుని ప్రసన్నం చేసుకున్న తర్వాత ఒక పాంప్లెట్ తయారుచేసుకున్నాడు. "అతి తక్కువ కాలంలో వంద కథలు ,పది నవలలు రాసిన మన గేటెడ్ కమ్యూనిటీ నివాసి ప్రసిద్ధ రచయత శ్రీ ఏకదంతం గారికి రాబోయే ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు కమ్యూనిటీ క్లబ్ హౌస్ లో జరగబోయే సన్మానకార్యక్రమానికి అందరికీ ఆహ్వానం. ఆ సభ కు వచ్చిన వాళ్ళందరికీ ఆకర్షణీయమైన బహుమతులు ప్రత్యేక ఆకర్షణ. లక్కీ డిప్ లో ఎవరూ ఊహించని బహుమతి.. మన ఆప్తులు, దశాబ్దం నుంచి మన గేటెడ్కమ్యూనిటి అసోసియేషన్ సెక్రెటరీగా ఉన్న శ్రీ బాబురావు గారు అధ్యక్షత వహిస్తున్నారు" అని దాని సారాంశం. ఏకదంతం వాటిని ప్రతీ ఫ్లాట్ కి గ్రామ కుంకుమ నోము పట్టిన కొత్త పెళ్లి కూతురులా పంచి పెట్టడానికి బయలుదేరాడు.

ఎందుకైనా మంచిదని `ఆత్మరక్షణార్థం`ఓ సెక్యూరిటీ గార్డ్ ని కూడా తీసుకెళ్ళాడు.

విసుక్కుంటూ కొందరు, విచిత్రంగా చూస్తూ మరికొందరు

SUMATHI TV Channel సుమతి

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# పాఠకురాలు దొరికింది

బహుమతి పొందిన కథ

తీసుకున్నారు. వేరే రాష్ట్రాల వాళ్ళకి అర్ధం అవక మొహం మీద తలుపేసేసారు.కొన్ని ఫ్లాట్లలో ఉన్న రిటైర్ ఖాళీగా ఉన్న వాళ్ళు మటుకు ఆసక్తిగా చదివారు.

"బహుమతులు ఇస్తామనగానే , ఎంతమంది పాల్గొవచ్చు ? వచ్చిన వాళ్ళందరకి ఇస్తారా? సాయంత్రం స్నాక్స్ పెడతారా?" అంటూ ప్రశ్నలు సంధించారు తప్ప, పాంప్లెట్స్ చదివి మీరు రచయితా? ఏం రాసారు? అంటూ ఒక్ఖళ్ళూ కూడా అడగలేదని ఏకదంతం వాపోయాడు.

కొందరైతే తప్పకుండా లక్కీ డిప్ లో పాల్గొంటాం, ఎంత విలువైన బహుమతి ఇస్తారు? అని ప్రశ్నించారు. అలా అన్ని ఫ్లాట్స్ కి వెళ్ళి ఫోన్ నెంబర్లు కూడా తీసుకుని `లక్కీ డిప్ " అన్న వాట్స్అప్ గ్రూప్ పెట్టాడు. దాంట్లో ప్రతిరోజు . తేదీ గుర్తు పెట్టుకోండి..తప్పక రండి, ఆకర్షణీయమైన ఎన్నో బహుమతులు కూడా ఉన్నాయి, అంటూ సమాచారం పోస్ట్ చేయడం మొదలు పెట్టాడు ఎవరూ మర్చిపోకుండా.

అనుకున్న రోజు రానే వచ్చింది. రైటర్ లుక్ కనబడాలని మాన్యావర్ లో ఒక కుర్తా పైజమా కొనుక్కుని వేసుకున్నాడు. స్టేజ్ వెనకాల కట్టిన స్క్రీన్ మీద ఏకదంతం రాసిన కథలు, నవలల లిస్టుతో పాటు పెన్ను

"బహుమతులు ఇస్తామనగానే , ఎంతమంది పాల్గొవచ్చు ? వచ్చిన వాళ్ళందరకి ఇస్తారా? సాయంత్రం స్నాక్స్ పెడతారా?" అంటూ ప్రశ్నలు సంధించారు తప్ప, పాంప్లెట్స్ చదివి మీరు రచయితా? ఏం రాసారు? అంటూ ఒక్ఖళ్ళూ కూడా అడగలేదని ఏకదంతం వాపోయాడు

పెదాల దగ్గర పెట్టుకుని ఏదో ఆలోచిస్తున్నట్లు బిల్డప్ ఇస్తూ ఫోటో పేయింట్ చేయించిన బానర్స్ కట్టించుకున్నాడు..సాయంకాలం సభ మొదలైంది. ముఖద్వారం దగ్గర వేడి వేడి జిలేబి, సమోసా,ఇరానీ ఛాయ్ అందరికీ అందించే ఏర్పాట్లు చేశాడు. అవన్నీ పోటీ పడి తాపీగా తిని వచ్చి కూర్చున్నారు. నెమ్మదిగా హాలు నిండింది.సెక్రెటరీ బాబు రావు, అధ్యక్షతన సభ మొదలైంది..

అతనితో పాటు సభ నిండుగా ఉంటుందని ఫ్లాట్స్ ట్రెజరర్ యాదగిరి కూడా ఎక్కాడు . బాబు రావు మైకు తీసుకుని పైన వేళ్ళతో కొట్టి మాట్లాడడం మొదలెట్టాడు.. "ఫ్లాట్స్లో ఆనందంగా నివసిస్తున్న వాళ్ళందరికీ స్వాగతం.. నా పర్యవేక్షణలో మీరందరూ సుఖ సంతోషాలతో నివసిస్తున్నారని నాకు బాగా తెలుసు.. నేనూ.... అంటూ.. తన సోత్కర్ష తో గంటైనా మైకు వదిలిపెట్టలేదు..

బాబురావు తన గురించి ఎప్పుడు మాట్లాడతాడా! అని ఆతృతగా మెడ పక్కకి పెట్టి చూస్తున్నాడు ఏకదంతం.

"అంచేత.. నేను మళ్ళీ వచ్చే నెల లో మీ కోరిక మీద పోటీ చేస్తున్నాను. మీ అందరికి సేవ చేసే అవకాశం మళ్ళీ ఇవ్వాలి అని కోరుకుంటున్నాను అంటూ రెండు చేతులు పైకి పెట్టి నమస్కరించాడు.. వాళ్ళందరూ చప్పట్లు గట్టిగా కొట్టారు.. వెర్రి మొహం వేసుకుని ఏకదంతం కూడా కొట్టాడు. బాబు రావు,ఏకదంతం కేసి చూసి నాలిక్కరుచుకుని,.. "ఇంతకీ చెప్పొచ్చేదేంటంటే,ఈయన ప్రఖ్యాత రచయిత ఏకదంతం గారు..మన ఫ్లాట్స్ లోనే ఉన్నాపాపం మనం గుర్తించలేకపోయాం. కథలు అవీ రాస్తారుట పాపం .. వీరి గురించి చెప్పాలంటే పాపం .. అంటూ ..

పక్కన ఉన్న ట్రెజరర్ యాదగిరి కేసి చూసి.. ఏదైనా రాసుకొచ్చావా యాదగిరి"? అడిగాడు.. అతను బుర్ర గోక్కున్నాడు... ఏం పాపమో అర్ధం కాక.

"శ్రీ ఏకదంతం గారినే స్వయంగా వారి గురించి కాస్త చెప్పమని మా విన్నపం".. అంటూ అతనికి మైకు అంద జేశాడు..




# పాఠకురాలు దొరికింది

**బహుమతి పొందిన కథ**

ముందు వరసలో కూర్చున్న దమయంతి ఏకదంతం కేసి కొరా కొరా చూస్తోంది..ఇంటికి రా నీ పని చెప్తాను .

బోల్డు డబ్బులు తగలేసి .. గిఫ్ట్ లు కొనుక్కొస్తావా ?. అన్నట్టుగా ఉన్నాయి ఆమె చూపులు.

ఏకదంతం ఆమె కేసి చూస్తే వణుకొచ్చి మాట్లాడలేనని,,చూపు పక్కకు తిప్పేసుకుని. .. గొంతు సవరించుకుని,.

"సాహితీ మిత్రులారా "! అంటూ మొదలుపెట్టగానే,కబుర్లు చెప్పుకుంటున్న వాళ్ళు అలర్ట్ అయ్యారు..ఇంక ఆలస్యం చేస్తే .. వినడం మానేస్తారని,,

"నేనో ప్రఖ్యాత రచయితను".. అంటూ పాజ్ ఇచ్చి . వాళ్ళ చప్పట్ల కోసం చూశాడు. ఐతే ఏంటిటా ? అన్నట్టుగా

నిర్లక్ష్యంగా చూశారు. వాళ్ళ దృష్టి అంతా పక్కన పెట్టిన గిఫ్ట్ ల మీదే ఉంది. గట్టిగా నిట్టూర్చి.. కొనసాగించాడు.
"నేను వంద వరకు కథలు, పది నవలలు రాశాను.. చాలా వాటికి బహుమతులు కూడా వచ్చాయి. నా ఒక్క కథనైనా మీరెవరైనా చదివారా ?"

ప్రశ్న సంధించాడు..ఒక ఎనభై ఏళ్ల పెద్దాయిన చేయి పైకెత్తి ..అదేదో `శ్మశాన వైరాగ్యం` అన్న కథ చదివాను బావుంది. అన్నాడు..
ఆయన స్పందనకి , తిరిగొచ్చిన కథ కు లక్ష రూపాయలు బహుమతి వచ్చినంత ఆనందమేసింది ఏకదంతానికి.

" శ్మశాన వైరాగ్యం కాదండీ మాస్టారు! ప్రేమ వైరాగ్యం".. సర్ది చెప్పాడు...పోన్లే .. ఒక్కడైన చదివాడుగా పాపం అనుకుని ..

"భేష్.. పెద్దవాళ్ళు,మేధావులు చదువుతున్నారు.. యువకులు, యువతులు, మధ్య వయస్కులు ఆడవాళ్ళు చదివి స్పందిస్తే మా లాంటి రచయత కు రాయలని తపన కలుగుతుంది... పాఠకులు లేక పత్రికలు మూత పడుతున్నాయి. మన తెలుగు భాష ఏమైపోతుందో ఆలోచించారా ? ఎందుకు చదవడం లేదు ?".. మళ్ళీ ప్రశ్న సంధించాడు..

"ఒక మధ్య వయస్కుడు లేచి.. "ఏం చదవమంటారు.?ఎలా చదవమంటారు ?.. చదువుతూ కూర్చుంటే వంటెవరు చేస్తారు ?అదయ్యాకా క్యారేజీ కట్టుకుని ఉద్యోగానికి పోతాం.. ఇంక ఎక్కడ ఓపిక,తీరికా ?" .. అని కూర్చున్నాడు. అతని మాటలకి అందరూ ఘోల్లున నవ్వారు.
"అలాగే యువకుల్లో ఒకతను లేచి, మాకు మామూలు కథలు నచ్చడం లేదు అంకుల్. సస్పెన్స్ థ్రిల్లర్స్, హారర్ కథలతో ఓ. టి. టి సీరీస్ వస్తున్నాయి . అవి బావుంటాయి అంకుల్ చదవడం కన్నా" .. అన్నాడు.

ఏకదంతం పట్టు వదలలేదు. ఎలాగైనా పాఠకుల్ని సంపాదించాలి అనుకున్నాడు కసిగా.

" అయ్యో! పుస్తకాలు మస్తకాన్ని మారుస్తాయి,, మంచి కథలు చదివితే మీ ఆలోచనల పరిధి విస్తరిస్తుంది".

... అంటూ కాసేపు బుక్ రీడింగ్ గురించి చిన్న ఉపన్యాసం ఇచ్చాడు. ఎవ్వరూ మాట్లాడక పోయేసరికి, "కనీసం పిల్లల చేత తెలుగు పుస్తకమైనా చదివించండి" అన్నాడు నీరసంగా.

రెండేళ్ల ఆడపిల్లని ఒళ్ళో కూర్చోబెట్టుకున్న ఒక తండ్రి లేచి .. "పిల్లలకి తెలుగు ఎక్కడ వచ్చండి ఇప్పుడు? .. అంతా ఇంగ్లీషే !.. .అయినా , తెలుగు చదివి బాగు పడ్డవాళ్లు ఎవరు సర్?".. హేళనగా అన్నాడు.

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# పాఠకురాలు దొరికింది

**బహుమతి పొందిన కథ**

ఏకదంతానికి వాడిని పీక పిసికి చంపేయాలనిపించింది.. బలవంతాన కోపాన్ని నిగ్రహించుకున్నాడు.
అది గ్రహించిన బాబు రావు గొంతు సవరించుకుని ,..

" అవును ఏకదంతం గారు చెప్పినది నిజం. తెలుగు చదవాలి. పిల్లల కు నేర్పాలి. మాతృ భాష ఎంత బాగా వస్తే,,మిగిలిన భాషలు అంత బాగా వస్తాయి. ఏకదంతం గారిలా రచయిత కావొచ్చు. ఇలా అందరం సమావేశమై పండగ చేసుకోవచ్చు. బహుమతులు తీసుకోవచ్చు" అన్నాడు..

" అవును ఏకదంతం గారు చెప్పినది నిజం. తెలుగు చదవాలి. పిల్లల కు నేర్పాలి. మాతృ భాష ఎంత బాగా వస్తే,,మిగిలిన భాషలు అంత బాగా వస్తాయి. ఏకదంతం గారిలా రచయిత కావొచ్చు. ఇలా అందరం సమావేశమై పండగ చేసుకోవచ్చు.బహుమతులు తీసుకోవచ్చు" అన్నాడు..

ఏకదంతం వెంటనే ... "ఈ రోజు నుంచి ఒక పోటీ మీ అందరికీ. నా కథల పుస్తకాలు మన క్లబ్ లో అందుబాటులో ఉంచుతాను. ఎవరి వీలుని బట్టి వాళ్ళు వాటిని చదివి మీ అభిప్రాయం తెలియ జేయండి.. ఎవరైతే తమ అభిప్రాయం చక్కగా తెలియజేస్తారో వాళ్ళు ఉత్తమ పాఠకులు. అలాంటి ఒక ఉత్తమ పాఠకునికి వారానికి ఒక బహుమతి ఇస్తాను" అన్నాడు.ఇంతకాలం రచయితలు బహుమతుల కోసం కథలు రాశారు. ఇప్పుడు పాఠకులు బహుమతుల కోసం కథలు చదువుతారన్నమాట అనుకున్నాడు ఏకదంతం...అందరూ ఆమోద సూచకంగా చప్పట్లు కొట్టారు. తర్వాత బాబు రావు ఏకదంతానికి అతనే కొనుక్కున్న శాలువా కప్పి , దండ వేసి, సన్మానం చేశాడు..
అందరికీ తాను కొన్న గిఫ్ట్లు పంచి పెట్టాడు ఏకదంతం. అందరూ లక్కీ డిప్ త్వరగా తీయమని అరవడం మొదలు పెట్టారు..క్లబ్ లోకి వచ్చే ముందు సెక్యూరిటీ గార్డ్స్ రిజిస్టర్ లో రాసిన పేర్లు చీటీల మీద రాసి వాటిని బ్యాలెట్ బాక్స్ లో వేసారు. బాబు రావు లక్కీ డిప్ తీశాడు.. చీటి మీద పేరుని ..గట్టిగా ..

''సరస్వతి'' అని అనౌన్స్ చేశాడు..
'తెలుగు ఎవరు చదువుతారండి ? అని ప్రశ్నించిన తండ్రి ఆ రెండేళ్ల ఆడ
పిల్ల ని ఎత్తుకుని స్టేజ్ మీదకు తీసుకు వచ్చాడు. అందరి కరతాళ ధ్వనుల మధ్య ఏకదంతం తన దగ్గర ఉన్న ప్యాకెట్ని బాబు రావు చేతుల మీదుగా సరస్వతి కి ఇప్పించాడు. అందులో ఏముందా? అని అందరూ ఆతృతగా ఎదురు చూస్తున్నారు.. సరస్వతి నాన్న ప్యాకెట్ విప్పి అందరికీ చూపించాడు.. అది ఏకదంతం రాసిన "పిల్లల కోసం అల్లరి కథలు" అనే కొత్త కథల పుస్తకం. తన కొత్త పాఠకురాలు రెండేళ్ల సరస్వతి తండ్రి చేతులలోంచి ఆ పుస్తకం తీసుకుని ,అందులో బొమ్మలు ఆసక్తిగా చూడడం గమనించిన ఏకదంతంనికి ఏదో తెలియని ఆనందం, ఆశ కలిగాయి.

ఫర్వాలేదు `పాఠకురాలు దొరికింది``. తాను కథలు రాయడం కొనసాగించవచ్చుఅనుకున్నాడు

సమాప్తం

దసరా
కథల పోటీలో
గెలుపొందిన
కథలు

బహుమతి
పొందిన
కథ

# " ట్రాప్ "

కథ



పారుపల్లి అజయ్ కుమార్

'అన్నయ్యా..
చిరునవ్వుకు చిరునామావి.
మంచి మనసుకు మారురూపానివి.
మమతలకు ప్రాకారానివి.
ఆప్యాయతలకు నిలువెత్తు రూపానివి
రక్షా బంధన్ శుభాకాంక్షలతో
నీ చెల్లెలు...'

అని రాసివున్న కార్డును ఆనంద్ కిచ్చి అతని నుదుట కుంకుమ బొట్టు పెట్టింది శోభ. రంగులీనుతున్న రాఖీని ఆనంద్ చేతికి కట్టి " నన్ను ఆశీర్వదించు అన్నయ్యా "అని నమస్కరించింది.




# " ట్రాప్ "

బహుమతి పొందిన కథ

ఆనంద్ శోభ నెత్తిన నాలుగు అక్షింతలు వేసి " చెల్లీ !" అంటూ శోభను బిగియారా కౌగిలించుకున్నాడు.

జేబులో నుండి 500 రూపాయల నోట్ల కట్టను,

'ఒక్క తల్లి బిడ్డలం కాకపోయినా..
అంత కంటే ఎక్కువ
అనురాగాన్ని
పంచిన ప్రియ సోదరికి
-- రక్షాబంధన్
శుభాకాంక్షలు..!'

అని రాసి ఉన్న కార్డును శోభకు ఇచ్చాడు ఆనంద్.

శోభ పళ్ళెంలో వున్న ఒక లడ్డును తీసుకుని ఆనంద్ నోటికి అందించింది.

ఆనంద్ సగం లడ్డు కొరికి మిగిలిన సగం లడ్డూను శోభ నోటికి అందించాడు.

శోభ కిలకిలా నవ్వుతూ లడ్డును తినేసింది.

"అన్నయ్యా " అంటూ ఆనంద్ కళ్ళల్లోకి తన్మయత్వంగా చూసింది శోభ.

"చెల్లీ" అంటూ శోభను కౌగిలి లోకి తీసుకున్నాడు ఆనంద్.

టీవీ చూస్తున్న అనంత్ కు వొళ్ళు మండిపోయి రిమోట్ తో టీవీని ఆపేశాడు.

టీవీ సీరియల్స్ జనాలను మరీ వెర్రి వెధవలను చేసి ఆడిస్తున్నాయి.

పవిత్రమైన అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని కూడా కమర్షియలైజ్ చేయడానికి టీవీ సీరియల్స్, సినిమాలు ప్రయత్నిస్తుంటే పిచ్చి జనాలు కూడా వాటి వొరవడిలో పడి కొట్టుకు పోతున్నారు.

నిన్న జరిగిన సంఘటన అచ్చం ఇప్పుడు టీవీలో చూపించినట్లే వుంది అని అనిపించింది అనంత్ కు.నిన్న రాఖీ పండుగ అని అనంత్ భార్య ఇందుమతి ప్రక్క ప్లాటు ప్రసాదరావుకు రాఖీ కట్టటం, అతను ఇందుమతికి డబ్బులిచ్చి దీవించటం, స్వీట్ తినిపించడం,ఆ నవ్వులు అవన్నీ అనంత్ కు అస్సలు నచ్చలేదు.

ఏ సొంత అన్నయ్య కూడా చెల్లెలుతో ఆ విధంగా ప్రవర్తించడు అనిపించింది.

ఆ ఇద్దరి మితిమీరిన చనువు చూస్తుంటే అనంత్ కు కోపం వచ్చింది.

ఇందుమతి సంగతి తెలుసు. ఏమన్నా అంటే అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని మీరే వక్ర దృష్టితో చూస్తున్నారని గోల గోల చేస్తుంది.

ఇందుమతి నోటికి జడిసి అనంత్ ఆమెను ఏం అనలేక మనసులోనే తిట్టుకున్నాడు.

అనంత్ పేరున్న ఓ మంచి కంపెనీ లో పెద్ద పొజిషన్ లోవున్నాడు.
రెండు సంవత్సరాల క్రితం ఇందుమతిని పెళ్ళి చేసుకున్నాడు. బొమ్మరిల్లు అపార్ట్ మెంటులో ఫస్ట్ ఫ్లోర్ లో టూ బెడ్ రూం ప్లాట్ తీసుకుని హాయిగా భార్యతో ఉంటున్నాడు.అప్పుడే పిల్లలు వద్దనుకుని సరదాగా కాలం గడిపేస్తున్నారు.

ఆరునెలల క్రితం ప్రసాదరావు ప్రక్క ప్లాటు కొనుక్కొని గృహప్రవేశం చేసాడు. ప్రసాదరావు మెడికల్ రెప్రజెంటేటివ్ గా పనిచేస్తున్నాడు.
అతని భార్య విశాల గవర్నమెంట్ జాబ్ చేస్తున్నది.

విశాల,ఇందుమతి త్వరగానే స్నేహితురాళ్ళు అయ్యారు. కుటుంబాల మధ్య కూరలు ఇచ్చిపుచ్చుకోవడాలు కలసి షాపింగులు,సినిమాలు, అన్నీ జరిగిపోతున్నాయి. అనంత్, ప్రసాదరావులు పైకి స్నేహంగానే వున్నా ఆడవాళ్ళు

దసరా
కథల పోటీలో
గెలుపొందిన
కథలు

# " ట్రాప్ "

బహుమతి
పొందిన
కథ

కలిసిపోయినంతగా వారిద్దరూ అంతగా కలవలేదనే చెప్పాలి.

ఈ మధ్య కాలంలో ఇందుమతి, ప్రసాదరావుల మధ్య మితిమీరిన చనువు అనంత్ మనసును అల్లకల్లోలం చేస్తున్నది.

ఒక ఆడ, మగ కలసి మాట్లాడితే వారిని అపార్థం చేసుకునే సంకుచిత మనస్తత్వం కాదు అనంత్ ది.

కానీ ఎందుకో ఇందుమతి, ప్రసాదరావుల దగ్గరితనం, వాళ్ళ ప్రవర్తన అనుమానం రేకెత్తించేలా అనిపించింది.

రెండుమూడు సార్లు అన్యాపదేశంగా హెచ్చరించాడు ఇందుమతిని, ఆ మితిమీరిన చనువు ఎవరైనా చూస్తే బాగుండదని. అన్నా చెల్లెళ్ళ అనుబంధాన్ని కూడా అనుమానిస్తున్నారా అని ఏడ్చి రాగాలు తీసింది. చేసేదేం లేక నోరు మూసుకున్నాడు అనంత్.

★★★★

ఆఫీసు పని మీద బెంగుళూరు వెళ్ళాడు అనంత్. నాలుగు రోజుల పని అని ఇందుమతికి చెప్పి వెళ్ళాడు. వెళ్ళిన పని మూడు రోజుల లోనే పూర్తి అయ్యింది.

వెంటనే తిరుగు ప్రయాణం అయ్యాడు.ఇందుమతికి ఫోన్ చేయలేదు.సడన్ గా కనపడి సర్ప్రైజ్ చేయాలనుకున్నాడు.

మధ్యాన్నం మూడింటి కల్లా ఇంటికొచ్చాడు.తలుపు వేసి వుంది. డోర్ బెల్ నొక్క బోయి ఆగిపోయాడు.లోపలి నుండి ఎవరో గొడవ పడుతున్నట్లుగా మాటలు వినపడుతున్నాయి.చెవులు రిక్కించి విన్నాడు.ఇందుమతి గొంతు, మరో మగ గొంతు వినిపిస్తున్నాయి. అది ప్రసాదరావు కంఠంలా అనిపించింది.

బెల్లు నొక్కాడు.

లోపల మాటలు ఆగిపోయాయి. తలుపు తీయలేదు.

మరింత గట్టిగా బెల్ నొక్కాడు. ఒక నిమిషం తరువాత తలుపు తెరుచుకుంది.తలుపు తీసిన ఇందుమతి, అనంత్ ను చూస్తూనే కంగారుగా

"ఇప్పుడే వస్తున్నారా? రేపు వస్తానని చెప్పారుగా" అంది.

అనంత్ ఆమెకు ఏం జవాబు చెప్పకుండా లోపలికి నడిచాడు. హాలులో ఎవరూ లేరు.
బెడ్ రూం లోకి వెళ్ళి చూసాడు.

పక్కంతా నలిగివుంది.
ఇందుమతి కేసి ఎగాదిగా చూసాడు. కట్టుకున్న చీర అస్తవ్యస్తంగా వుంది.

మనిషి ఆందోళనగా చూస్తున్నది. భయంతో వణికి పోతున్నది.

బాల్కనీలో ఏదో చప్పుడు వినిపించి అటు నడిచాడు అనంత్. అప్పటికే ఒక మనిషి బాల్కనీలో నుండి క్రిందికి దూకి పరుగెత్తి పోయాడు.
వెనుకనుండి ప్రసాదరావు లానే అనిపించాడు.

" ఎవడు వాడు? ప్రసాదరావేనా?" ఇందుమతి చెంపలు రెండూ వాయిస్తూ పెద్దగా అరిచాడు.

" ఎవరు? ఏంమంటున్నారు మీరు ? నాకేం అర్థం కావటం లేదు"
అంది ఇందుమతి చెంపలు చేతులతో పట్టుకుని.

అనంత్ లో ఆవేశం కట్టలు తెంచుకుంది.ఇందుమతిని వంగదీసి నాలుగు దెబ్బలు వేసాడు.

"పడుకొని నిద్రపోతున్నాను. కాలింగ్ బెల్మో తకు లేచాను.ప్రసాదరావు అన్నయ్య ఇక్కడెందుకుంటాడు?" అంది ఇందుమతి భయం భయంగా చూస్తూ.

" అన్నయ్యా ? గన్నయ్యా ? వాడొక అన్న!

దసరా
కథల పోటీలో
గెలుపొందిన
కథలు

# " ట్రాప్ "

బహుమతి
పొందిన
కథ

నువ్వాక చెల్లి ? ఎవరికోసం ఈ నాటకాలు ? " పళ్ళు కొరుకుతూ అన్నాడు అనంత్. ఇందుమతి ఏడుస్తూ ఉండిపోయింది.

"వాడేనా?ఆ ప్రసాద్ గాడిదేనా? ఇప్పుడు పారిపోయింది." అనంత్ కోపంతో రెట్టించాడు.

ఆ కేకలు వినపడి చుట్టు ప్రక్కల వాళ్ళు తలుపు దగ్గర వుండి లోపలికి తొంగి చూస్తున్నారు.

ఇందుమతి ఏడుస్తూ " ప్రసాదరావు నాకు అన్నయ్య అండీ. మమ్ములను అనుమానిస్తున్నారా? ఇంట్లో నేనొక్క దాన్నే వున్నాను. ఎవరూ లేరని చెపుతుంటే నమ్మరేం?" అంది.

అనంత్ అసహనంతో ఉగిపోతూ "ఛీ... ఛీ అబద్ధాలు కూడానా? రంకు నేర్చినమ్మ బొంకు నేర్వదా? అని నీలాంటి వాళ్ళను చూసే అనుంటారు. వెళ్ళి వాడితోనే వూరేగు. నిన్ను చూస్తేనే అసహ్యంగా వుంది. పవిత్రమైన అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని అడ్డుపెట్టుకుని మీరాడే నాటకాన్ని గమనిస్తూనే వున్నాను.

నా ఎదురుగా వుంటే నిన్నేం చేస్తానో నాకే తెలియదు. నిన్ను నరికి ముక్కలు ముక్కలు చేసినా పాపం లేదు. నువ్వున్న ఈ ఇంట్లో ఒక్క క్షణం కూడా వుండబుద్ధి కావటం లేదు. ఆఫీసు కెళ్ళి ఒక గంటలో వస్తా. నేను వచ్చేసరికి నువ్వు వెళ్ళిపోవాలి. ఎక్కడకి వెళతావో నీ యిష్టం. మళ్ళీ నువ్విక్కడ కనపడితే నిన్ను చంపి పాతరేస్తాను."

అంటూ బయట గుమికూడిన జనాన్ని పట్టించుకోకుండా వేగంగా అడుగులు వేస్తూ వెళ్లిపోయాడు.

ఇందుమతి చేతులతో ముఖాన్ని దాచుకుని ఏడుస్తూ కూలబడిపోయింది.

★★★

ఆ సాయంత్రం ఆరింటికి విశాల ఇంటికి వచ్చేసరికి ఇరుగు పొరుగు వాళ్ళు మధ్యాన్నం జరిగినదంతా ఆమెకు చేరవేశారు.

అది వింటూనే " అనంత్ గారు ఏదో పొరపడి ఉంటారు. మా ఆయన,ఇందుమతి స్వంత అన్నాచెల్లెళ్ల కంటే ఎక్కువ అనురాగంతో వుంటారు. పోయిన వారం రాఖీ పండుగ రోజు ఇందుమతి మా వారికి రాఖీ కట్టింది. అయినా మావారు ఊళ్లో లేరు. ప్రొద్దున్న ప్రక్క వూరి డాక్టరు దగ్గరకి వెళ్ళాడు. సాయంత్రానికల్లా వస్తానన్నాడు." అంది విశాల.

యింట్లోకి వెళ్ళి టీ పెట్టుకుని తాగింది. సింకులో గిన్నెలు కడిగాక ఇందుమతిని చూసి పలకరిద్దామని వెళ్ళింది.

తలుపు దగ్గరికి వేసి వుంది. "ఇందూ" అని పిలుస్తూ తలుపు నెమ్మదిగా తోసింది.

తలుపు తెరుచుకుంది.
లోపల దృశ్యాన్ని చూస్తునే కెవ్వున కేక వేసింది.

ఇందుమతి రక్తపు మడుగులో పడివుంది.కడుపులో కత్తి దిగబడి వుంది.ఒక్క వుదుటున ఇందుమతి దగ్గరికి వెళ్ళి చూసింది.

ఇందుమతి కళ్ళు తేలేస్తూ విశాలను చూస్తునే "ఆయన ..." అంటూ ఏదో చెప్పబోయింది.

"ఎవరు ఇందూ ఇంత పనిచేసింది?" అంది విశాల దిగ్భ్రాంతిగా చూస్తూ. "అ...అ ..."అంటూనే తల వాల్చేసింది ఇందుమతి.

బాల్కనీ లో నుండి ఎవరో దూకిన చప్పుడు వినిపించి అటు వెళ్ళి చూసింది.
మసక చీకటిలో మనిషి పరుగెత్తుతూ కనిపించాడు.రోడ్డు

దసరా కథల పోటీలో గెలుపొందిన కథలు

# " ట్రాప్ "

**బహుమతి పొందిన కథ**

దాటి వెళ్లిపోయాడు. ఎర్రచొక్కా వేసుకుని ఉన్నాడు.

వెంటనే ప్లాటు బయటకు వచ్చేసి చుట్టు పక్కల వారికీ విషయం చెప్పింది.

పోలీసులకు, ఆంబులెన్స్ కు ఫోన్లు చేసారు ఇరుగుపొరుగు వారు.

పోలీసులు,ఆంబులెన్స్ ఒకేసారి వచ్చారు.

అప్పటికే ఇందుమతి చనిపోయింది.

SI చక్రవర్తికి ఇరుగు పొరుగు వారు మధ్యాహ్నం జరిగినదంతా చెప్పారు.

విశాల తను చూసింది చెప్పింది. పారిపోతున్న వ్యక్తి ఎర్రచొక్కా వేసుకుని వున్నాడని చెప్పింది.

ఇంతలో వాచ్ మ్యాన్ "ఈ చొక్కా మెట్ల దగ్గర పడేసి వుంది సార్ " అంటూ ఎర్ర చొక్కాను తీసికొచ్చి చక్రవర్తికి చూపించాడు.

అనంత్ వస్తూనే ఇంటి ముందు జనాన్ని చూస్తూ ఆశ్చర్యపోయాడు.

అందరూ అతన్ని చూస్తునే గుసగుసలు మొదలుపెట్టారు.

లోపలికొచ్చి ఇందుమతి శవాన్ని చూస్తునే కలవరపడి నిలుచుండి పోయాడు.

"ఇందూ " అంటూ శవం దగ్గరకి పోబోతుండగా కానిస్టేబులు అతడిని పట్టుకుని ఆపేసాడు.

" పోస్టుమార్టం అయ్యేదాకా ఎవరూ బాడీని ముట్టుకోకూడదు సార్" అన్నాడు నెమ్మదిగా.

SI చక్రవర్తి ఎర్రచొక్కాను చూపిస్తూ "మిష్టర్ అనంత్ ,ఈ చొక్కా మీదేనా?"
అని అడిగాడు.

అనంత్ దాన్ని చూస్తునే " ఈ రంగు చొక్కా నాకు వుంది.అది బీరువాలో వుంది." అన్నాడు.

" లోపలికి వెళ్ళి తీసికొచ్చి చూపించండి."
చక్రవర్తి అడిగాడు.

అనంత్ లోపలికి వెళ్ళి రెండు నిమిషాలలో వట్టి చేతులతో తిరిగి వచ్చాడు.
"బీరువాలో లేదు.అక్కడే పెట్టినట్లు నాకు జ్ఞాపకం.కానీ కనపడటం లేదు." అన్నాడు.

" ఇప్పుడు చూడండి. ఇదేగా అది" అని ఎర్రచొక్కాను అనంత్ కు ఇచ్చాడు.

అనంత్ కాలర్ దగ్గరవున్న టైలర్ లేబుల్ చూసి "ఇది నాదే. మీకు ఎవరిచ్చారు?" అని అడిగాడు.

అప్పుడే ప్రసాదరావు వచ్చి విషయం తెలిసి "అయ్యో చెల్లెమ్మా " అంటూ పెద్దగా రోదించాడు.

అనంత్, ప్రసాదరావును చూస్తునే కోపంతో " నువ్వేరా దీనికంతటికీ కారణం" అంటూ ప్రసాదరావు గొంతు పట్టుకుని పిసుకబోయాడు.

చక్రవర్తి,అనంత్ ను అడ్డుకుని

"చాలించు మిష్టర్ నీ నాటకాలు. మీ భార్యను చంపినందులకు మిమ్ములను అరెస్టు చేస్తున్నాను.పద స్టేషన్ కు "

అంటూ అనంత్ ను పట్టుకొని కానిస్టేబుల్స్ కు అప్పగించాడు.

" SI గారూ! నాకేం తెలియదు. నా భార్యను నేను చంపలేదు. నన్ను నమ్మండి. ప్లీజ్ "

అని మొత్తుకుంటున్నా వినకుండా అనంత్ ను తీసుకెళ్ళి జీపులో కూలేసారు కానిస్టేబుల్స్.

పోలీసులతో వచ్చిన ఫోటో గ్రాఫర్ ఫొటోలు తీయటం పూర్తి కాగానే బాడీని ఆంబులెన్స్ లో శవ పరీక్షకు తరలించారు.

దసరా
కథల పోటీలో
గెలుపొందిన
కథలు

# " ట్రాప్ "

బహుమతి
పొందిన
కథ

★★★

నాలుగు రోజుల తరువాత
ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ ను
ప్రారంభిస్తూ సిఐ
శ్రీధర శర్మ

"మనం వినేదంతా సత్యం కాదు.
చూసేదంతా నిజం కాదు.
ఇవి అనాదిగా వింటున్న మాటలే.
నిజమే. ఒక్కోసారి మన చెవులూ,
కళ్ళే మనలని మోసం చేస్తాయి.

మహాభారతంలో కురుక్షేత్ర
సంగ్రామం జరుగుతున్నప్పుడు
'అశ్వత్థామ హతః... కుంజరః'
అన్న ధర్మజుని మాటలు పూర్తిగా
వినకుండానే, ద్రోణాచార్యులు
నిజానిజాలు పూర్తిగా
తెలుసుకోకుండానే అస్త్ర సన్యాసం
చేసారు.వారే కనుక నిజానిజాలు
నిర్ధారణ చేసుకుని వుంటే కురుక్షేత్ర
సంగ్రామం ఎలా ముగిసేదో మరి...
ఇదంతా ఎందుకు చెపుతున్నానంటే
ఈ కేసు అటువంటి కోవకు
చెందినదే.

దీని పూర్వాపరాలు నేను చెప్పిన
దానికంటే ఈ కేసును ఛేధించిన
సబ్ ఇన్ స్పెక్టర్ చక్రవర్తి చెపితేనే
బాగుంటుంది."
అని చక్రవర్తి వైపు చూసాడు.

చక్రవర్తి గొంతు సవరించుకొని
చెప్పటం మొదలు పెట్టాడు.

" ఇందుమతి, అనంత్ లు
భార్యాభర్తలు.
బొమ్మరిల్లు అపార్టుమెంటు లో
ఫస్ట్ ఫ్లోర్లో వుంటున్నారు. నాలుగు
రోజుల క్రితం ఇందుమతిని
ఎవరో చంపేశారని స్టేషనుకు
ఫోన్ వచ్చింది.వెంటనే అక్కడికి
వెళ్ళాము.

ఇరుగు పొరుగు వారు భార్యా
భర్తలు మధ్యాన్నం గొడవ
పడ్డారని, అనంత్
కోపంతో ఇందుమతిని
చంపేస్తానని బెదిరించాడని
చెప్పారు.

ఇందుమతి స్నేహితురాలు
విశాల హంతకుడు పారిపోతుంటే
వెనుకనుండి చూసానని, ఎర్ర
రంగు చొక్కా వేసుకుని ఉన్నాడని
చెప్పింది. ఇందుమతి చనిపోతూ
అనంత్ పేరు చెప్పటానికి
ప్రయత్నించిందని కూడా
చెప్పింది.

నేరస్తుడు అనంత్ అన్న
అనుమానమె వెలిబుచ్చారు
అక్కడ ఉన్న అందరూ. బాడీని
పోస్టుమార్టంకు పంపి అనంత్
ను అరెస్టు చేసి స్టేషనుకు
తీసుకొచ్చాము.

అనంత్ తనకేమీ తెలియదని,
ప్రసాదరావుకు, తన భార్యకు
అక్రమ సంబంధం ఉన్నదనే
అనుమానం వెలిబుచ్చాడు. ఆ
రోజు మధ్యాన్నం జరిగినదంతా
వివరించాడు. నాకెందుకో అతని
మాటల్లో నిజాయితీ కనిపించింది.

అనంత్ చెప్పిన విషయం మీద
దర్యాప్తు ప్రారంభించాను.

పోస్టుమార్టం రిపోర్ట్ వచ్చింది.
కత్తిపోటు తోనే ఇందుమతి
మరణించింది. చనిపోవటానికి కొన్ని
గంటల ముందు ఆమె సంభోగంలో
పాల్గొన్నది.సరిగ్గా ఆరుగంటలకు
ఆమె చనిపోయింది.

అనంత్ మూడురోజుల నుండి
ఊళ్లో లేడు. ఆఫీసు పని మీద
ఊరెళ్ళి ఆరోజు మధ్యాన్నమే ఇంటికి
వచ్చాడు.

రావటం తోనే ఇందుమతితో
గొడవపడి ఆఫీసుకు వెళ్ళాడు.
అతను ఆపూట ఇందుమతితో
శారీరకంగా కలిసే అవకాశం లేదు.
ఈ సంగతులన్నీ వాళ్ళ ఆఫీసులో,
అపార్టుమెంటులో కొంతమందిని
అడిగి నిర్ధారించుకున్నాను. హత్య
జరిగిన టైమ్ లో అనంత్ వాళ్ళ MD
చాంబర్ లోనే ఉన్నాడు.
అతని ఎలిబీ స్పష్టంగా వుంది.

నా దృష్టి అనంత్ చెప్పిన
ప్రసాదరావు పైకి మళ్ళింది.
ప్రసాదరావును స్టేషనుకు
పిలిపించాను.
అతను ఆరోజు ఉదయం నుండి
ఊళ్ళోనే లేనన్నాడు. ఫలానా డాక్టరు

దసరా
కథల పోటీలో
గెలుపొందిన
కథలు

# " ట్రాప్ "

బహుమతి
పొందిన
కథ

గారి దగ్గిరకు కంపెని మందులు కొనుగోలు చేయమని అడగటానికి వెళ్ళానని చెప్పాడు. అతను చెప్పినది కొంతవరకే కరెక్టు.

పదకొండు గంటల సమయంలో అతను డాక్టరు దగ్గర ఉన్నాడు.అరగంట మాట్లాడి వెళ్లిపోయాడని ఆ డాక్టరు చెప్పాడు.

అనంత్, ప్రసాదరావులను ఆసుపత్రికి తీసుకెళ్లి వారి వీర్యం సేకరించి పరీక్షకు పంపించాను.

దానితో ఇందుమతితో సంభోగంలో పాల్గొన్నది ప్రసాదరావు అని రుజువయ్యింది.

ప్రసాదరావును ఎంత ప్రశ్నించినా తామిద్దరికీ అక్రమ సంబంధం ఉన్నదని వొప్పుకున్నాడే గానీ ఇందుమతిని తాను చంపలేదన్నాడు.

ఆరోజు ఒంటిగంటకల్లా అపార్టుమెంటుకు వచ్చాడు ప్రసాదరావు.అతని రాకను ఎవరూ చూడలేదు.అతను అనంత్ ప్లాటులోకి వెళ్ళాడు. అనంత్ రావటం చూసి బాల్కనీ లోనుండి దూకి పారిపోయానని చెప్పాడు. తమ సంగతి పసిగట్టి అనంత్ భార్యను చంపి ఉంటాడని చెప్పాడు.

అనంత్ ఎర్రచొక్కా కూడా కేసులో కీలకంగా పరిగణనలో వుంది. బాగా దూరం నుండి అనంత్,ప్రసాద రావులను వెనుక వైపుగా చూస్తే ఒకేలాగా అనిపిస్తారు.

అనంత్ ఎర్రచొక్కా లాంటివి నాలుగు సంపాదించి అనంత్,ప్రసాదరావు, అదే ఒడ్డు పొడుగు వున్న మరోముగ్గురిని ఎర్ర చొక్కాతో వీపులు కనపడేలా నిలబెట్టి విశాలను దూరం నుండి చూడమన్నాను.

ఆమె చూసి కుడివైపు నుండి రెండో వ్యక్తి అని చెప్పింది. ఆమెను పంపించేసి ఆ వ్యక్తిని ఇటు తిరగమన్నాను.
అతను ప్రసాదరావు."

చక్రవర్తి ఒక్క క్షణం ఆగి టేబుల్ మీద వున్న మంచి నీళ్ళ గ్లాసు తీసుకొని తాగి తిరిగి కొనసాగించాడు.

"'వందమంది దోషులు తప్పించుకున్నా ఫరవాలేదు గాని ఒక్క నిర్దోషికి శిక్ష పడకూడదు' అన్నది మన న్యాయ వ్యవస్థ సిద్ధాంతం. ఏ నేరమైనా ఒక వ్యక్తిపై మోపబడినప్పుడు అది నిర్ద్వంద్వంగా నిరూపించబడాలి. ప్రస్తావించిన సాక్ష్యాలు అనుమానాస్పదంగా ఉంటే, ముద్దాయి గత చరిత్ర మంచిగా ఉండి అతను అలాంటి నేరం చేసి ఉండే అవకాశం తక్కువ అని న్యాయమూర్తి అభిప్రాయపడితే, సాక్ష్యాధారాలు సరిగా లేనందున ముద్దాయి సచ్ఛీలతపై అధారపడి అతనిని నిర్దోషిగా విడుదల చేయవచ్చు.

ఈ కేసులో మొదటి అనుమానితుడు అనంత్. అపార్ట్ మెంట్ వ్యక్తుల సాక్ష్యం అతన్ని అనుమానించేలా వున్నా కోర్టు కెళితే అవన్నీ వెంటనే వీగిపోతాయి.

సరిఅయిన సాక్ష్యాధారాలు చూపలేదని పోలీసులనే నిందిస్తుంది కోర్టు. అందుకే మేము పకడ్బందీగా సాక్ష్యాల సేకరణ చేసేది.

అతడే ఖచ్చితంగా ఆ నేరం చేసాడని ఖచ్చితంగా నిరూపించలేనప్పుడు 'అతడు చేసే ఉంటాడు' అని కాక 'బహుశ అతడు చేసి ఉండడు' అని ఆలోచించమంటుంది న్యాయ విజ్ఞత (జూరిస్ ప్రూడెన్స్). అలా ముద్దాయి వైపు నుండి మంచిగా ఆలోచించడమే "బెనిఫిట్ ఆఫ్ డౌట్".

అలానే నేను కూడా అనంత్ ఈహత్య చేసి ఉండడు అన్న కోణంలో పరిశోధించి సఫలం అయ్యాను.

దసరా
కథల పోటిలో
గెలుపొందిన
కథలు

# " ట్రాప్ "

బహుమతి
పొందిన
కథ

ప్రసాదరావు పెద్ద కళాకారుడు. కొద్దిగా బలహీన మనస్కులైన ఆడవారిని బుట్టలో వేసుకోవటం అతనికి వెన్నతో పెట్టిన విద్య.

అందమైన ఆడవారిని ట్రాప్ చేసి వారితో శారీరక సంబంధం పెట్టుకునేవాడు. ఆ ఇల్లీగల్ సంబంధాలను భార్యకు కూడా తెలియకుండా జాగ్రత్తగా మైంటైన్ చేసేవాడు.

బొమ్మరిల్లు అపార్ట్ మెంటుకు రాగానే అతని దృష్టి పక్క ప్లాటులో వున్న ఇందుమతి పై పడింది. ఆమె త్వరగానే అతని వలలో పడింది. వాళ్ళ సంబంధానికి అన్నాచెల్లీ అని మసిపూసి అందరినీ నమ్మించారు.

ఎవరైనా ఎవరినైనా ఎల్లకాలం మోసం చేయలేరు. అనంత్ కు అనుమానం వచ్చింది. కానీ అతను వెంటనే బయటపడలేదు.

కొంతకాలానికి ప్రసాదరావు అదే అపార్ట్ మెంటులో ఈ మధ్యనే వచ్చి చేరిన ఒక యంగ్ విడోతో పరిచయం చేసుకుని ఆమెతో కూడా శారీరక సంబంధం పెట్టుకున్నాడు.

అది ఇందుమతికి తెలిసి గొడవ పెట్టుకున్నది.

ఇందుమతి కన్నా యంగ్ విడోనే నచ్చింది ప్రసాదరావుకు. ఇందుమతికి తనే డబ్బులు ఇవ్వాలి. యంగ్ విడోకు డబ్బులు ఈయనవసరం లేదు. పైపెచ్చు ఆమే ప్రసాదరావుకు డబ్బులిచ్చేది. ఇందుమతి యంగ్ విడోతో సంబంధం వొదులుకోకపోతే విశాలకు చెపుతానని గొడవ చేసింది ఆ రోజు.

ప్రసాదరావు, అనంత్ రాగానే బాల్కనీ నుండి దూకి పారిపోయి చుట్టూ తిరిగి అపార్టుమెంటు చేరుకుని దూరం నుండి చూడసాగాడు.
అనంత్ బెదిరింపులు అందరూ వినడం చూసాడు.

అనంత్ వెళ్ళిపోయాక, అందరూ కాసేపు నిలబడి మాట్లాడి ఎవరి ప్లాటులోకి వాళ్ళు వెళ్ళిపోయారు.

ప్రసాదరావు ఎవరూ చూడకుండా అనంత్ ప్లాటులోకి చొరబడ్డాడు. సోఫాలో ఏడుస్తూ పడుకున్న ఇందుమతిని చూస్తూ చప్పుడు చేయకుండా కిచెన్ లోకి వెళ్ళి అక్కడున్న గ్లౌజులు చేతికి తొడుక్కుని పెద్ద కత్తి పట్టుకుని ముఖాన కర్చీఫ్ కట్టుకుని బెడ్ రూం బీరువాలో వున్న ఎర్రచొక్కా తొడుక్కుని హాల్ లోకి వచ్చి ఇందుమతిని సోఫాలో నుండి లేపి బలంగా ఒక్క పోటు పొడిచాడు.

బయట చప్పుడు విని బాల్కనీలో నుండి దూకి పారిపోయాడు. కాసేపటికి ఎర్రచొక్కా విడిచి దానిని తీసుకువచ్చి మెట్ల క్రింద పడేసాడు.

ఆ అపార్టుమెంటులో తరచూ ఎర్రచొక్కా వేసుకునేది అనంత్ అని చాలా మందికి తెలుసు. అనంత్ వామపక్ష పార్టి అభిమాని. ఆ పార్టీ మీటింగులకు ఎర్రచొక్కా ధరించి హాజరయ్యేవాడు. అందుకే అనుమానం అతని మీదకే వెళ్ళాలని అలా చేసాడు.
ఆ ఎర్రచొక్కా మీద ప్రసాదరావు వేలిముద్రలు కూడా అతని నేరాన్ని బలపరిచాయి.

ఆ రోజు ఇందుమతి అ... అ... అని చెప్పబోయింది అని విశాల చెప్పింది. అనంత్ అనే అనుకున్నాం అందరం.

అ అంటే అన్న కావచ్చు అని ఇప్పుడు అనిపిస్తున్నది.
ఇందుమతి, ప్రసాదరావును అన్నా అనే పిలిచేది.

ప్రసాదరావుకు నాలుగు పోలీసు దెబ్బల రుచి చూపించేసరికి మొత్తం ఇదంతా చెప్పేసాడు.
పథకం ప్రకారం అనంత్ ను ఉచ్చులో బిగించాలని ప్రయత్నించి చివరకు తానే ఆ ఉచ్చులో చిక్కుకు పోయాడు.

అతన్ని కోర్టులో ప్రవేశపెట్టి జ్యుడీషియల్ రిమాండ్ కు

పంపించాము.

అనంత్ కు సారీ చెప్పి విడిచిపెట్టాము. ఇందుమతి బాడీని అతనికి అప్పగించాము. నిన్ననే ఆమె దహన సంస్కారాలు పూర్తి అయ్యాయి."
అంటూ ముగించాడు చక్రవర్తి.

★★★★

విశాల ఆ అపార్ట్ మెంటు ఖాళీ చేసి వెళ్ళిపోతూ అనంత్ దగ్గరికి వచ్చి
" సారీ అనంత్ గారూ " అంది.
ఇంకేం మాట్లాడలేక వడివడిగా అడుగులు వేస్తూ వెళ్ళిపోయింది.

అనంత్ కూడా ఏం మాట్లాడ లేక చూస్తూ నిలబడి పోయాడు.

సమాప్తం




**బహుమతి పొందిన కవిత**

# కార్పోరేట్ కొడుకు

ఇప్పుడు వాడు కాలపు అంచు మీద నడవడం మానేశాడు..
ఆకాశం లోనే ప్రయాణం.
ఇక్కడ పూత పూసే కాలాన్ని చిదిమేసి ప్రకృతితో సంభాషించడం ఎప్పుడో మానేశాడు.
ఈ దేశాన్ని వదిలి అమ్మకు నాన్నకు దూరమై..
ఇప్పుడు వాడు కార్పొరేట్ కి కొడుకయ్యాడు.

మానవీయ కోణాన్ని కరెన్సీగా మార్చేసి మరో దేశానికి అమ్ముడైపోయాడు.
పాశ్చాత్య అనాగరిక జీవన దృశ్యాలకు అలవాటు పడి..
మన నాగరికతను అక్కడ అనాగరికం చేస్తున్నాడు.
కలువల కోనేరు లాంటి ఈ దేశంలో హంసలు కన్నీరు కారుస్తున్నాయ్.

కాలాన్ని ఊహించటానికి వాడెవడు?
చిగురేసే కాలాన్ని ఇక్కడ నుంచేగా మొదలుపెట్టాడు..
శిరస్సు వంచి మొక్కాలిగా నా నేలను.
ఇక్కడ కోయిల కూస్తుంది..
సెలయేరు పారుతుంది..
కొండలు కళ్ళతో ఊసులు చెబుతాయ్.
ఇక్కడ వేకువనే సీతాకోక చిలుకల రెక్కల చప్పుళ్ళు కూడా వినిపిస్తాయ్.

ఇప్పుడు వాడు ప్రపంచ సంతలో దళారీగా మారి డాలర్ల డబ్బు మూటల్ని అక్కడే మరో దేశానికి ఎగుమతి చేస్తున్నాడు..

పరాయి పంచను పెంచుకుంటూ పోతున్నాడు.
వెన్నెముక లేని పొగ గొట్టంగా మారి పర్యావరణాన్ని పాడు చేసే ఫ్యాక్టరీగా మారిపోయాడు.
ఎటు పోతాడో పోనియ్యండి..
గాలిపటంలా తెగిపోయాకా నేల మీద వాడే పడిపోతాడు.
ఆశనొదిలి ఆకర్షణ నుండి జారిపోయి కాళ్ళు విరిగిన వాడి దేహాన్ని ఈ మట్టిలోనే కదా పూడ్చాలి.
కాల్చినా కమురు వాసన వేయని వాడి శరీరం నిండా కరెన్సీ కంపు కొడుతోంది..
వాడిని కాల్చకండి.. పూడ్చండి.

పి .సీతారామరాజు

వినాయక చవితి కథల పోటిలో గెలుపొందిన కథలు

బహుమతి పొందిన కథ

# పాపం అవతారం!

కథ



పద్మావతి దివాకర్ల

అలసి సొలసి ఆఫీసు నుండి తిరిగి వచ్చిన అవతారం ఇంట్లో జరుగుతున్న రగడ విని గుమ్మం వద్దే ఆగిపోయాడు.

"అది కాదు అత్తయ్యా! ఇప్పుడు ఆషాఢ దీపం సీరియల్ 'ఢీ' టీవిలో వస్తుంది. అది పెడ్తాను, మీరూ చూడండి. సీరియల్ చాలా బాగుంటుంది." చెప్పింది ఛాయ.

"ఊరుకో నువ్వూ, నీ బోడి ఆషాఢ దీపం సీరియలునూ! దానికన్నా 'గమినీ' టివిలో వచ్చే 'కోడలు కన్న అత్త మిన్న!' సీరియల్ నువ్వసలు చూసావా! ఎంత బాగుంటుందో తెలుసా?

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# పాపం అవతారం!

బహుమతి పొందిన కథ

అసలు అందులో అత్త వేషం వేసిన నటికి ఏ పద్మశ్రీవో, పద్మ భూషణ్ అవార్డో ఇవ్వాలి. అందులో కోడలేమో నీ లాంటి తింగరిదే! మాటి మాటికి అత్త మాటలకి ఎదురు తిరుగుతూ ఉంటుంది. అడ్డు తగులుతూ ఉంటుంది. బొత్తిగా పెద్దలంటే గౌరవం లేదు. పాపం ఆ అత్తేమో నాలాంటి ఉదాత్త స్వాభావం గలది. అలాంటి మంచి సీరియల్స్ చూడాలిగానీ, నువ్వు చూసే చెత్త ఎవరు చూస్తారు?" అంది కాంతం మెటికలు విరుస్తూ.

"ఆఁ... ఏమిటీ నేను తింగరిదాన్నా? మీరేమో ఉదాత్త స్వభావులా? 'అత్తను మొత్తిన కోడలు' సీరియల్ చూస్తే మీకు తెలిసేది నేనెంత మంచిదాన్నో, ఉత్తమురాలినో?" అరిచినట్లు చెప్పింది చేతిలో ఉన్న చేగోడీ నోట్లో పెట్టుకొని పరపరా కొరుకుతూ.

"పెళ్ళి చూపుల్లో నువ్వు నోట్లో వేలు పెడితే కొరకడం రాని అమాయకురాలివని మీ అమ్మ చెప్తే ఏమో అనుకున్నాను గానీ, ఇప్పుడేమో కొరకరాని కొయ్యవైపోయావు." అంది కాంతం పళ్ళు పటపట కొరుకుతూ.

"ఏది ఏమైనా ఇవాళ ఆషాడ దీపం సీరియల్ చూడాల్సిందే!" అంది ఛాయ పట్టుదలగా.

"ఊహూ...కోడలి కన్న అత్త మిన్న సీరియలే చూడాలి." అరిచింది కాంతం తను తగ్గేదేలే అన్నట్లు. వాళ్ళ రగడ ఇంకా తారస్థాయికి చేరకముందే వాళ్ళిద్దరి మధ్యకి వెళ్ళాడు అవతారం.

వెంటనే ఛాయ సోఫాలోంచి లేచి, "చూసారా!...చూసారా!... మీ అమ్మ నన్ను, మా అమ్మని ఎన్నెన్ని మాటలు అంటున్నారో?" భర్తకి కంప్లైంట్ చేసింది.

అది విని తనేమీ తక్కువ తినలేదు అన్నట్లు కాంతం కూడా కొడుకు దగ్గరకు దూసుకు వచ్చింది.

"అసలు నేనేమిటన్నానని నన్ను అంతంత మాటలంటోందిరా నీ భార్య? నా కిష్టమైన సీరియల్ చూడటం తప్పా!" అంది కొడుకుని నిలదీస్తూ.

"తప్పేం కాదులే! అయినా ఇద్దరూ కలసి ఒకే సీరియల్ చూడొచ్చు కదా! అలా చేస్తే మీ కొంపేం మునిగిపోతుంది?" దాదాపు కసురుకున్నట్లు అన్నాడు అవతారం.

"అలా ఎలా చూస్తాను? గత పదేళ్ళనుండీ, పెళ్ళి కాక ముందు నుండి చూస్తున్న 'ఆషాడ దీపం' సీరియల్ చూడటం మానేయాలా? నాకా మాత్రం స్వతంత్రం కూడా లేదా? ఇందుకేనా మిమ్మల్ని పెళ్ళి చేసుకుంది! అత్తయ్యే ఈ సీరియల్ చూడొచ్చుకదా! మరీ అమ్మ కూచిలా మాట్లాడతారనుకోలేదు." అంది ఛాయ భర్త మీద ఎగురుతూ.

"అద్దదీ సరిగ్గా చెప్పావు నాయనా! అలా గడ్డిపెట్టు! లేకపోతే నన్ను 'కోడలి కన్న అత్త మిన్న' సీరియల్ చూడనివ్వదా!" అంది కాంతం పమిట కొంగుతో రాని కన్నీళ్ళు తుడుచుకుంటూ, ముక్కు చీదుతూ. దాంతో మరింత చిరాకు పడిపోయాడు అవతారం.

"అబ్బ! ఆపవమ్మా నీ ముక్కు చీదుకోవడాలు, కళ్ళు తుడుచుకోవడాలు. నువ్వైనా కాస్త అడ్జస్ట్ అవొచ్చు కదా అమ్మా!" అన్నాడు అవతారం విసుగ్గా. "అనురా అను! అమ్మకే చెప్పేంత మొనగాడివయ్యావు కదా మరి! పెళ్ళాం బెల్లమని ఊరికే అన్నారా!" అంది కాంతం మరింత ముక్కు చీదుతూ.

వాళ్ళిద్దరి తగువు మధ్యలో దూరినందుకు తనని తానే చెప్పుచ్చుకు కొట్టుకోవాలన్న కోరికని బలవంతంగా నిగ్రహించుకున్నాడు అవతారం. నీరసంగా వంటింట్లోకి అడుగుపెట్టాడు కాఫీ కలుపుకు

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# పాపం అవతారం!

బహుమతి పొందిన కథ

తాగుదామని. ఈ అత్తాకోడళ్లిద్దరికీ ఆఫీసు నుండి అలిసిపోయి వచ్చిన తనకి కాఫీ ఇద్దామన్న ఇంగిత జ్ఞానం కూడా లేదు అని విసుక్కున్నాడు. 'టివిలొచ్చిన కొత్తలోనే బాగుండేది. ఒక్క దూరదర్శన్ తప్ప ఇలాంటి వందలాది ఘోరదర్శనాలు లేవు, చెత్త సీరియల్స్ లేవు. ఒకే ఒక్క ఛానెల్ ఉండేది కాబట్టి సమస్యలే లేవు. ఇంటిల్లిపాదీ ఒకే ప్రోగ్రాం కలిసి చూసేవాళ్ళు. ఇప్పటికైనా ఏ రాజకీయ పార్టీ అయినా ఈ ఛానెల్స్ అన్నీ బంద్ చేస్తామని హామీ ఇస్తే తన ఓటు కచ్చితంగా ఆ పార్టీకే వెయ్యాలని మనసులోనే ఓ దృఢ సంకల్పం చేసుకున్నాడు.

"ఏమండీ మిమ్మల్నే! కాఫీ కలిపి మీరో కప్పు తీసుకొని మా ఇద్దరికీ కూడా తీసుకురండి!" ఛాయ ఆర్డరేసింది.

"ఆ చేత్తోనే డబ్బాలో ఉన్న ఓ డజను జంతికలు కూడా ప్లేట్లో పెట్టి తీసుకురా నాయనా!" అంది కాంతం.

'ఇలా ఆర్డర్లేయడానికి మాత్రం తక్కువ తినలేదు. ఈ విషయంలో మాత్రం అత్తా కోడలిద్దరూ ఒక్కటైపోతారు. 'అత్తారింటికి దారేది?' అని కనుక్కోవడానికి ఏళ్ళ తరబడి సీరియల్ చూస్తుంది గాని, వంటింటికి దారేదీ అని తెలుసుకోవడానికి ప్రయత్నం మాత్రం చేయదు.' అని భార్య మీద విసుక్కొని చేసేది లేక మూడు కప్పులతో కాఫీ తీసుకొని హాల్లో కొచ్చాడు.

అయితే అక్కడ టివి సీరియల్ కోసం ఇంకా ఇద్దరి మధ్యా అలుపూ సొలుపూ ఎరగని పోరాటం జరుగుతోంది.

"పోనీ! ఎనిమిది గంటలకి వచ్చే 'కోడలా.. కోడలా.. కొడుకు పాలిట భూతమా!' సీరియల్ అయినా చూడనిస్తావా నన్ను." అంది కాంతం.

"ఆ దిక్కుమాలిన సీరియల్ ఎందుకు చూడటం, ఎంచక్కా 'రాధిక కలగనలేదు' చూడొచ్చుగా!" అంటూ ఛాయ కౌంటరిచ్చింది.

ఇద్దరూ అలా గొడవ పడుతుండగా, ఒక చేత్తో కాఫీ కప్పు పట్టుకొని, ఇంకో చేత్తో రిమోట్ అందుకున్నాడు అవతారం.

మరుక్షణం టివి స్క్రీన్ పై ప్రత్యక్షమైంది ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారం.

అది చూస్తూనే ఒకేసారి అత్తా కోడళ్ళిద్దరూ సైలెంటైపోయారు. సరిగ్గా అప్పుడే స్కై (అదే... సూర్య కుమార్ యాదవ్) ఆకాశం కేసి చూసి ఓ భారీ సిక్సర్ బాదాడు. స్టేడియం అంతా ఒక్కసారి చప్పట్లతో, కేకలతో, ఈలలతో మారుమోగిపోయింది.

అవతారం కూడా సంతోషం పట్టలేక 'హుర్రే!' అని గట్టిగా అరిచి చప్పట్లు కొట్టసాగాడు. మరుక్షణం అతని తల మీద బొప్పి కట్టి బాగా నొప్పి కలిగితే తడుముకున్నాడు. టివి స్క్రీన్ వైపు బిత్తరపోతూ చూసాడు. అక్కడ సిక్స్ కొడితే బంతి ఏ స్టేడియం బయటో పడాలిగానీ, టివి స్క్రీన్ ఛేదించుకొని మరీ తన తలను తాకి మళ్ళీ ఎలా బౌన్స్ అయిందబ్బా అని బిత్తరపోతూ చుట్టూ చూసాడు.

బంతైతే హాల్లో ఎక్కడా కనపడలేదు కానీ, తన ఇరుపక్కలా క్రోధంతో పళ్ళు కొరుకుతున్న అత్తా కోడళ్ళిద్దరూ బ్యాటర్లలాగ చెత్తో చేరో అప్పడాల కర్రతో దర్శనమిచ్చారు. అంతే! విషయం అర్థమై నిలువు గుడ్లేసుకొని రిమోట్ వాళ్ళ చేతికి అందించి, బుర్ర తడుముకుంటూ అక్కణ్ణుంచి చల్లగా జారుకున్నాడు.

ఇక ఆ పూటకి వంట తనే చెయ్యాలని అర్థమై తల మీది బొప్పెలు తడుముకుంటూ ఆ పనిలో పడ్డాడు. ఇంకా హాల్లో వాళ్ళ కిష్టమైన సీరియల్స్ కోసం తగువులాడుకొని కొద్దిసేపటి తర్వాత ఓ రాజీకి వచ్చారు. చెరో పావుగంట చొప్పున సీరియల్స్ మార్చి మార్చి

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# పాపం అవతారం!

**బహుమతి పొందిన కథ**

చూడసాగారు. గట్టిగా నిట్టూర్చాడు అవతారం. ఇవాళ సంగతి సరే, మరి రేపటి సంగతేమిటి అని అనుకున్నాడు. అత్తాకోడళ్ళిద్దరి తగువెలా శాశ్వతంగా తీర్చాలా అన్న ఆలోచనతోనే చాలా సేపు గడిపాడు అవతారం.

భోజనం చేస్తున్నప్పుడు కాంతం అంది, "ఒరే అబ్బాయీ... రోజూ మేము ఇలా సీరియల్స్ కోసం తగువులాడుకోవడం ఏం బాగులేదు కానీ, నువ్వో పని చేస్తే మా సమస్య తీరుతుందిరా!"

"ఏం కేబుల్ కనెక్షన్ పీకించేమంటావా?" అన్నాడు అవతారం.

అంతే! కెవ్వున కేకేసింది ఛాయ. "కేబుల్ కనెక్షన్ తీయించేస్తే నేనొప్పుకోను. అత్తయ్యగారి ఉద్దేశ్యమేమిటంటే ఇద్దరికీ చెరో టివి కొనేస్తే మా మధ్య ఇంక తగువుకి ఆస్కారమే లేదు. ఏ డిస్టర్బెన్సు లేకుండా మీరు హాయిగా వంట చేసుకోవచ్చు." అంది.

"మీ ఐడియా నా కొంప ముంచేట్లుంది. ఒక్క టివికే ఇంట్లో ఇంత శబ్ద కాలుష్యమైతే, రెండు టీవిలు ఉంటే ఇంక మనం ఇంట్లో ఉండగలమా, చుట్టుపక్కలవాళ్ళు మనల్ని బతకనిస్తారా! అంతేకాక, ఇంత డబ్బులు ఇప్పుడు ఎక్కణ్ణుంచి తేను?" అన్నాడు అవతారం అయోమయంగా.

"ఆ సమస్య నీదిరా అబ్బాయీ! ఎలా చేస్తావో ఏమో, రేపటికల్లా ఇంట్లో రెండు టివిలు ఉండాలంతే!" గట్టిగా చెప్పింది కాంతం.

"అంతే!...ఇంట్లో రెండు టివిలు ఉండాల్సిందే, రెండు కేబుల్ కనక్షన్లు ఉండాల్సిందే!" డైనింగ్ టేబుల్ గుద్ది మరీ చెప్పింది అవతారం భార్యామణి ఛాయ. ఆ మాటలు వింటూనే అవతారం గుండెల్లో రైళ్ళు పరిగెత్తాయి. 'సరే, ఎలాగోలా ఇంకో టివి కొని తేస్తే మాత్రం, ఆ కొత్త టివి నాదంటే నాదని మళ్ళీ గొడవ పడరుకదా!' అని మనసులో మెదలడంతో బేజారెత్తిపోయాడు అవతారం.

★★★

ఆఫీసులో కూడా ఆలోచనలతోనే సతమతమవుతూ అన్యమనస్కంగా ఉండేసరికి కోలీగ్ బ్రహ్మానందం అది గమనించి, "ఏమిట్రా ఏదోలా ఉన్నావు?" అని అడిగాడు.

అతన్ని పట్టుకొని బావురుమని ఏడ్చి విషయమంతా చెప్పి తన బరువు దించుకున్నాడు అవతారం.

"ఏం చేస్తాం అవతారం! ఆడవాళ్ళ ఈ సీరియల్స్ పిచ్చి మన ప్రాణానికి వచ్చింది! సరే! ఒక పని చెయ్యకూడదూ?" సాలోచనగా అన్నాడు బ్రహ్మానందం.

"చెప్పు, త్వరగా చెప్పు, ఏం చెయ్యాలో చెప్పు! ఈ అత్తాకోడళ్ళతో వేగలేకపోతున్నాను." అతృతగా అన్నాడు అవతారం.

కొద్దిసేపు ఆగి సూటిగా అవతారం మొహంలోకి చూసాడు. "ఒకే ఒక్క ఉపాయం ఉంది. కరెంటు, కేబుల్ టివి లేని ఊరికి బదిలీ చేయించుకుంటే సరి! కేబుల్ టివి లేకపోయినా కరెంట్ ఉందనుకో, మళ్ళీ సెల్లో సీరియల్స్ చూసి గొడవకి దిగగలరు." అన్నాడు తాపీగా.

ఆ ఉపాయం ముందు నచ్చలేదు అవతారంకి. అయితే డీప్‌గా ఆలోచించిన కొద్దీ బ్రహ్మానందం ఇచ్చిన ఉపాయం బ్రహ్మాండంగా తోచిందతనికి. అంతే! ఆ ఉపాయాన్ని ఆచరణలోకి పెట్టడానికి సిద్ధమైయ్యాడు. వెంటనే తన బాస్ రూంలోకి జొరబడ్డాడు. పిలవని పేరంటానికి వచ్చిన వాడ్ని చూసినట్లు

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# పాపం అవతారం!

బహుమతి పొందిన కథ

అవతారాన్ని ఎగాదిగా చూసాడు బాస్ జంబులింగం. అతని ఎదురుగా చేతులు కట్టుకొని నిలబడ్డ అవతారాన్నీ, అతని వాలకాన్నీ చూసి, "అతి వినయం ఏ లక్షణమంటారు." అని అడిగాడు.
"ఒక్కనిమిషం ఉండండి సార్! గూగుల్లో సెర్చ్ చేసి చెప్తాను."

ఏ మాత్రం వినయం తగ్గకుండా జేబులోంచి సెల్ తీసాడు.
"నాకు తెలుసులే ఆ లక్షణమేమిటో! నీకు తెలుసో లేదోనని జస్ట్ టెస్ట్ చేసా! తీరిగ్గా తెలుసుకో! ఇంతకీ నువ్వు వచ్చిన పనేంటో?" అని అడిగాడు చూస్తున్న ఫైలు పక్కన పెట్టి.

"సార్! నాకు ఇక్కణ్ణుంచి దూరంగా కరెంటూ, కేబులూ లేని చోటికి ట్రాన్ఫర్ చెయ్యరూ దయచేసి!" అన్నాడు అవతారం.

"దానికింత వినయ విధేయతలు చూపాలా అవతారం? నువ్వా ఊ అంటే చాలు, 'కరెంటూరు' అని ఉంది. ఉన్నఫళంగా బదిలీ చేస్తాను సరేనా! కానీ ఇంట్లో ఏమైనా ప్రాబ్లెమా!" సానుభూతిగా చూస్తూ అడిగాడు.
"బాగానే కనిపెట్టారు సార్! మా అమ్మకి, మా అవిడకి సీరియల్ చూడటంలో బొత్తిగా రాజీ లేకుండా రోజూ నా బుర్ర తినేస్తున్నారు. కరెంటూ, కేబులు కనెక్షనూ లేని ఊర్లైతే నా ప్రాణానికి హాయిగా ఉంటుందని ఈ బదిలీ అడిగాను సార్! కాని 'కరెంటూరు' అంటున్నారు మరి, అక్కడ కరెంటు ఉంటుందేమో సార్!" సందేహంగా అడిగాడు అవతారం.

"ఎలాగూ ఊళ్ళో కరెంటు లేదు కాబట్టీ, కనీసం పేరులోనైనా కరెంటు ఉండాలని విధంగా పెట్టుకుందాం అనుకున్నారయ్యా ఆ ఊరి జనం. ఎప్పుడో ఆ ఊళ్ళో కరెంటు స్తంబాలు వేసారు కానీ, ఆ తర్వాత చాలా ప్రభుత్వాలు మారినా ఇప్పటివరకూ ఆ ఊర్ని పట్టించుకునే నాధుడే లేడు. ఆ ఊళ్ళో ఇంతకు ముందు పనిచేసిన క్యాషియర్‌కి బదిలీ అయి మూడేళ్ళైంది. ఇప్పటివరకూ ఆ ఖాళీ ఇంకా భర్తీ అవలేదు. నువ్వు ఒప్పుకుంటే అక్కడికి బదిలీ చేయిస్తాను. ఊరికి దూరంగా ఉండటం మూలాన, మన ఆఫీసుకి మాత్రం పక్క ఊరి నుండి విద్యుచ్ఛక్తి సరఫరా అవుతోంది. మొబైల్ కూడా తగులుతుంది, కానీ ఊళ్ళో మాత్రం ఎక్కడా కరెంటు కానీ కేబుల్ టివి కానీ లేదు. అందుకే ఆ ఊరికెళ్ళడానికి ఎవరూ ముందుకు రావడం లేదు." విడమర్చి చెప్పాడు జంబులింగం ఎందుకైనా మంచిదని.

"నాకు ఓకే సార్! ఇలాగైనా నా సమస్యకి పరిష్కారం దొరుకుతుందేమో?" అన్నాడు అవతారం.

★★★★

సరిగ్గా వారం రోజుల తర్వాత అవతారం కోరుకున్నట్లు అతనికి కరెంటూరికి బదిలీ అయింది. ఆ రోజు చాలా సంతోషంగా ఆఫీసులో అందరికీ పార్టీ ఇచ్చాడు, ఆఫీసు వాళ్ళందరూ అతనికేసి సానుభూతితో చూసినా పట్టించుకోకుండా.

ఆ రోజు ఇంటికి తొందరగా తిరిగి వచ్చి, "నాకు ఇక్కణ్ణుంచి బదిలీ అయింది. వారం రోజుల్లోపే ఆ ఊళ్ళో జాయినవ్వాలి." అని ఆ శుభవార్త కాస్త తల్లి కాంతం, భార్య ఛాయ చెవిలో వేసాడు.

"అదేంటిరా! మనం ఈ ఊరు వచ్చి ఇంకా రెండేళ్ళు కూడా కాలేదు, అప్పుడే బదిలీ ఏంట్రా!" అంది కాంతం.

"అదంతే!" అని జవాబిచ్చాడు అవతారం.

"అది సరే! ఇంకో టివి కొనే మాటేం చేసారు?" అడిగింది ఛాయ.
"అక్కడ ఆ సమస్యే ఉండదులే!"

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# పాపం అవతారం!

**బహుమతి పొందిన కథ**

నమ్మగర్భంగా అన్న అవతారాన్ని వింతగా చూసారిద్దరూ.

సామానంతా సర్ది లారికెక్కించి, టాక్సీలో కరెంటూరికి బయలుదేరారు ముగ్గురూ.

మరుసటి రోజు సాయంకాలంకల్లా ఆ ఊరు చేరారు. ఇంకా సామానంతా ఇంట్లోకి చేరక మునుపే, "అబ్బాయీ! ముందు కేబుల్ టివి వాడ్ని పిలువు. కనెక్షను ఇస్తాడు. ఏడు గంటలకి వస్తున్న సీరియల్ మంచి రసపట్టులో ఉంది. మిస్ కాకూడదు." అంది కాంతం.
"ఇక్కడ కరెంటూ, కేబులూ రెండూ లేవమ్మా!" చల్లగా చెప్పాడు అవతారం.

ఆ మాటలకి ఉలిక్కిపడ్డారు అత్తా కోడళ్ళిద్దరూ. వాళ్ళకి ఆ విషయం నమ్మశక్యంగా లేదు.

"ఊర్కోండి...అవి లేని ఊళ్ళు ఎక్కడైనా ఉంటాయా విడ్డూరం కాకపోతే!" అంది ఛాయ.
"కానీ ఈ కరెంటూర్లో మాత్రం లేదు." అవతారం చెప్పాడు.
"మరి ఇలాంటి ఊరికి బదిలీకి మీరెలా ఒప్పుకున్నారండీ" అందామె. కాంతం కూడా కొడుకుని వింతగా చూసింది.
'మీ తిక్క కుదర్చాలని.' మనసులోనే అనుకున్నాడు అవతారం.
"ఇలాంటి ఊళ్ళో మాకెలా తోస్తుందిరా, అసలే టివి సీరియల్స్‌కి అలవాటు పడిన ప్రాణాలాయె!" అంది కాంతం ఉసూరుమంటూ.

"అందుకు నేనో ఉపాయం ఆలోచించానుగా! ఇలా తోస్తుంది!" అని లారీలోంచి అప్పుడే దిగిన గోనె బస్తాని తెరిచి నేలపై బోర్లించాడు. అందులోంచి పడిన వందలాది పుస్తకాలు, నవలలు చూసి నోరు తెరిచి ఉండిపోయారు కాంతం, ఛాయానూ.

"మీకు సమయం గడవాలంటే ఈ నవలలు, పుస్తకాలు చదవండి. మీ కళ్ళకి, ఒంటికి మంచిది. మన ఇంటికి మంచిది. నాకు కూడా మనఃశాంతి లభిస్తుంది." అన్నాడు అవతారం.

"ఎప్పుడో పాతికేళ్ళ క్రితం నవలలు చదివిన గుర్తు. ఇప్పుడు చదవగలమంటావురా?" కాంతం కోపంగా అంది.

"అంతే! మరో ఛాన్స్ లేదు మీకు." చెప్పాడు అవతారం ఇంట్లో సామానంతా సర్దుతూ.

ఓ వారం రోజులు ఏ అవాంతరం లేకుండా రోజులు దొర్లిపోవడంతో చాలా హాయిగా అనిపించింది అవతారంకి. ఆ రోజు ఆఫీస్ నుండి ఇంటికి బయలుదేరిన అవతారంకి ఎడంకన్ను అదిరింది. ఎందుకో ఈ అశుభ సూచకం అనుకున్న అవతారంకి ఇంటికి వచ్చిన తర్వాత కారణం బోధపడింది. ఇల్లు మళ్ళీ రణరంగాన్ని తలపించింది అత్తాకోడళ్ళ మధ్య జరుగుతున్న జగడంతో.

"అత్తకు సవాల్ అన్న నవల్లో కోడలు మీలాంటి గయ్యాళి అత్తగారికి ఎలా బుద్ధి చెప్పిందో తెలుసా?" తీవ్రంగా చెప్తోంది ఛాయ నడుం మీద చేతులు వేసి తాను కయ్యానికి సై అన్నట్లు.
"అత్తల రాజ్యం అన్న నవల్లో నీలాంటి తింగరి కోడలికి ఎలా సరైన సమాధానం చెప్పిందో తెలుసా?" ఆమెతో ఢీ అంటే ఢీ అని ముందుకొచ్చింది కాంతం.

అది చూసి తల పట్టుకున్నాడు పాపం పూర్ ఫెలో అవతారం.

సమాప్తం

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# అబ్బ నీ తియ్యని దెబ్బ---

కథ

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

**వసుంధర**

అనగనగా ఒక నేను. ఆ నేనుకి ఇద్దరు మిత్రులు – రవి, ప్రకాష్. ముగ్గురికీ పెళ్లీడొచ్చింది. వేటకెళ్లే మూడ్‌లో కొచ్చాం.

వేటకెళ్లడమంటే వేటాడ్డానికి కాదు. చేప కనుల పాపల చూపుల బాణాల తాకిడితో వేటాడబడ్డానికి.

వేటంటే అడవికి వెళ్లాలిగా – పార్కులు, అలాంటి విహారస్థలాలే మా అడవులు.

ప్రతి ఆదివారం వేటకి బయల్దేరతాం. వేటగాళ్లు కనబడగానే కళ్లప్పగించి చూస్తాం. వాళ్ల కంటపడాలని ఆత్రపడతాం.

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# అబ్బ నీ తియ్యని దెబ్బ...

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

కొన్ని నెలలుగా ఇదే జరుగుతోంది. వందకుపైగా పాపల్ని చూశాం. ఒక్కరి చూపుల బాణమైనా మమ్మల్ని తాకలేదు.

ను చూపులకి హీరోని. కానీ– ఉద్యోగస్థుణ్ణయ్యేదాకా డబ్బుకి మొహం వాచిన సామాన్యుణ్ణి. నా మిత్రులు చూపులకి అతి సామాన్యులు. కానీ– నాకు కొలీగ్సు కావడానికి ముందునుంచే డబ్బుకి వళ్లు వాచిన హీరోలు.
నా పెర్సనాలిటీ అమ్మాయిల్ని ఆకర్షించే ఎర అనీ, అలా పరిచయమైన అమ్మాయిలకి తమ డబ్బు ఓ ఎర అనీ వాళ్ల ఆశ. అమ్మాయిలకి వాళ్ల డబ్బు ఒక ఎర అనీ, అలా పరిచయమయ్యేక నా పెర్సనాలిటీ ఓ ఎర అనీ నా ఆశ! ఎరని దగ్గరుంచుకుని, అమ్మాయిల్ని వేటగాళ్లని చెయ్యడమేమిటీ అని ఆశ్చర్యంగా ఉందా! అందుకో కథ ఉంది...

– – – – –

నాక్కావలసింది అలాంటిలాంటమ్మాయి కాదు. చెంప చెళ్లుమనిపిస్తే, 'అబ్బ నీ తియ్యని దెబ్బ' అని పాడుతూ నా వెంటబడి నన్ను ప్రేమించి పెళ్లి చేసుకోవాలి. ఎందుకంటే నా పెళ్లి ఓ చెంపదెబ్బతో ముడిపడి ఉందన్నాడు యాజి.
యాజి మా ఇంటి పురోహితుడి కొడుకు. కంప్యూటర్ ఇంజనీరింగులో క్లాస్‌మేటు. కాంపస్ ఇంటర్వ్యూలో నేను డేటా అనలిస్టుగా సెలక్టయ్యాను. వాడు రిజెక్టయ్యాడు. కోపమొచ్చి, మరి ఇంటర్వ్యూలకెళ్లనని చాణక్యశపథం చేశాడు. చెరువుమీద అలగొద్దని మందలించాను. కానీ వాడు, "వేదమంత్రాలకీ, ప్రవచనాలకీ, నామస్తోత్రాలకీ, దేవుళ్లకీ, భక్తికీ, మొక్కులకీ విపరీతంగా డిమాండ్ పెరిగిపోతున్న ఇరవయ్యొకటో శతాబ్దమిది. అన్నింటికీ మించి జ్యోతిషానికి డిమాండ్ పెరిగిన కాలమిది. నాన్నలాగే జ్యోతిష్కుణ్ణౌతాను. ఆయనకంటే పది రెట్లు పేరు, డబ్బు సంపాదిస్తాను" అన్నాడు కసిగా.
"అంటే శాస్త్రజ్ఞానానికి మీ నాన్నకంటే గొప్ప గురువుని ఆశ్రయించి మళ్లీ చదువు మొదలెడతావా?" అనడిగాను.
వాడు ఓరి అమాయకుడా అన్నట్లు నవ్వి, "జ్యోతిషానికి కావలసింది శాస్త్రజ్ఞానం కాదు, లోకజ్ఞానం. నిన్న జరిగింది మొన్నే చెప్పానని రేపటికి అందర్నీ ఒప్పించ గలగాలి. పట్టుపంచ కట్టి, నుదుట బొట్టు పెట్టి, ఓ చేత్తో మెడలో జంధ్యాన్నీ, రెండో చేత్తో టాబ్లెట్‌నీ పట్టాలి. అప్పుడు మనం జనం వెనుక కాదు, జనమే మన వెనుక పడతారు" అన్నాడు.

అరచేతిలో ఇమిడే కంప్యూటరే టాబ్లెట్టు. అది వైకుంఠంతోపాటు గ్రహాలన్నింటినీ చూపుతూ పంచాంగానికి మరో మెట్టు.
ఏడాది తిరక్కుండా– తనని డేటా అనలిస్టు పోస్టుకి పనికిరాడన్న మా కంపెనీలోనే ఆస్థాన ఆస్ట్రాలజిస్టుగా నియమితుడై నాకు కొలీగయ్యాడు యాజి. కంపెనీలో బాస్ దగ్గర వాడికున్న చేరిక నాకు లేదు.
అంతేనా– తన బంధువుల్లో మోస్ట్ మోడ్రన్ అమ్మాయిని జ్యోతిషంతో పడగొట్టి పెళ్లాడాడు. ఇప్పుడామె చూపులకి పాత సినిమాల్లో పతివ్రతల లెవెలుకి మారిపోయి– సోషల్ మీడియాలో ఫేస్‌బుక్, ట్విటర్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వగైరా గ్రూపుల్లో సంప్రదాయాల సంప్రదింపుకి అథారిటీగా సాటిమహిళల్లో వెలిగిపోతోంది. ఈమధ్యే థ్రెడ్ గ్రూపూ మొదలెట్టింది.
ఉద్యోగంలో చేరి మూడేళ్లయినా

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# అబ్బ నీ తియ్యని దెబ్బ- - -

**సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ**

నాకింకా పెళ్లి కాలేదు.
బాల్యమిత్రుణ్ణన్న అభిమానంతో, అడక్కుండానే జోస్యం చెప్పాడు నాకు వాడు– నా పెళ్లి ఓ చెంపదెబ్బతో ముడిపడిందని!
అని ఊరుకున్నాడా, “నా మాట తేలిగ్గా తీసుకోకు. కర్ణుడికి కవచకుండలాల్లా నాకు పుట్టుకతోనే జోస్యం సహజంగా అబ్బింది. గుర్తు చేసుకో– సెవెన్తులో ఉండగా, ఒక్కడివీ కాలవకెడుతుంటే– ఆరోజు నీకు నీటిగండముందని నేనూ తోడుగా వచ్చా. పాకుడుకి కాలు జారి మునిగిపోతున్న నిన్ను రక్షించా. ఇంటికెళ్లేక మీ అమ్మగారు, ‘నీ జ్యోతిషమే మావాడి ప్రాణాలు కాపాడింది.
ఇంగ్లీషు చదువులు చదివినా, ఈ విద్య మాత్రం వదలకు బాబూ!’ అని మాట తీసుకుంది. ‘పురోహితులకీ, దేవుళ్లకీ వయసుతో నిమిత్తం లేకుండా దణ్ణం పెట్టొచ్చు కాబట్టి చిన్నవాడివైనా నీకు నమస్కరిస్తున్నాను’ అని రెండు చేతులూ జోడించింది. నీకు గుర్తులేకపోతే ఆవిణ్ణే అడుగుదాం.
ఆమెకు మాటిచ్చాననే నేను జ్యోతిషాన్ని పట్టుకున్నాను” అని తన ప్రతిభకు కొత్తగా నన్నే సాక్షిని చేశాడు.
నాకైతే వాడు చెప్పింది ఏమాత్రం గుర్తులేదు. పైగా పది పన్నెండేళ్ల వయసులో కాలవలో మునిగిపోతే– మర్చిపోవడం అసాధ్యం. ఐనా వాడికి కోర్టులో సాక్షిని ప్రిపేర్ చేసే లాయరుకుండే సమ్మోహనశక్తి ఉంది. ఏమో, జరిగిందేమోనని నాకే అనిపించింది. సందేహనివృత్తికి అమ్మ నడగొచ్చు కానీ వృథా! వాడు నాకంటే సులభంగా అమ్మని ఒప్పించగలడు.
మనసు వాడి మాటలు నమ్మింది.
‘ఏ పుట్టలో ఏ పాముందో, యాజి చెప్పిన చెంపదెబ్బ చిట్కా ఉపయోగించడానికి తగిన అమ్మాయిని వేటాడి పట్టుకో’ అని పోరడం మొదలెట్టింది.
జీవితమే ఒక ఆట– అంటారు చాలామంది. కానీ నిజానికది ఓ వేట. పెద్దలది పిల్లలకోసం స్కూళ్లలో సీట్ల వేట.
నాయకులది పదవికోసం ఎన్నికల్లో ఓట్ల వేట. ఉన్నవాళ్లది సంపదకోసం సమాజంలో నోట్ల వేట. పేదలది ఉనికికోసం భూమిపై చోట్ల వేట.
సినీప్రముఖులది రికార్డులకోసం బాక్సాఫీస్ హిట్ల వేట! నాదీ ప్రేయసికోసం హిట్ల వేట!
‘ట్ల’ తో ప్రాస కోసం తాపత్రయపడుతూ– ఇంక దొరక్క ఆగిపోయాననుకునేరు.
అటు బాక్సాఫీసునీ, ఇటు ప్రేయసినీ కూడా దక్కించుకుందుకు హిట్లే కావాలని స్ఫురించగానే రెండింటికీ ఏమైనా లంకె ఉన్నదా అన్న అనుమానం కలిగింది. ఎందుకంటే– ‘అబ్బ నీ తియ్యని దెబ్బ’ అన్న పాట సినిమాలోదే కదా! మరి

సినిమాలాగే ఆట కూడా వినోదానికే. వేటలో హింస ఉందనుకుంటాం కానీ, వేటకి మృగయావినోదమని మరో పేరుంది. కొందరు జీవితాన్ని ఆట అనడానికి కారణమదే!
వేట అనే పదాన్ని చిన్నప్పుడు మాటలింకా సరిగ్గా రానప్పుడు అమ్మ నోట విన్నాను. నన్ను ఉల్లాసపర్చడానికి అమ్మ చెప్పిన తొలి తెలుగు కథ– రాజుగారు, ఏడు చేపలు. అందులో రాజుగారి ఏడుగురు కొడుకులు వేటకెళ్లి ఏడు చేపలు తెస్తారు.
మొత్తం కథంతా పెద్ద పెద్ద కళ్లు చేసుకుని వినేవాణ్ణట. అమ్మ చెప్పింది.
మొదట్లో విన్నప్పుడు ఆ కథ నాకు అర్థమవలేదు. కానీ వినడానికి బాగుండేది. ఏడెనిమిదేళ్ల వయసు దాకా అమ్మని మళ్లీ మళ్లీ అడిగి చెప్పించుకున్న కథల్లో అదొకటి.
ప్రేక్షకులు రాజమౌళి సినిమాల్ని ఎన్నిసార్లైనా చూడరూ– కథల విషయంలో మా అమ్మ నాకు రాజమౌళి.
క్రమంగా కథలు కొంచెం కొంచెంగా జీర్ణమౌతుంటే – నేను అమ్మనడిగిన మొదటి ప్రశ్న– వేట అంటే ఏమిటని!

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# అబ్బ నీ తియ్యని దెబ్బ...

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

"అవసరమైనవాటిలో ఇంట్లో మనకి దొరకనివి కొన్నుంటాయి. వాటిని బయటికెళ్లి తెచ్చుకోవడమే వేట!" అంది అమ్మ.
పక్కనే ఉన్న నాన్న తనూ ఏదో చెప్పాలని అనుకున్నాడేమో, "నేను సంతకెళ్లి కూరలు తేనూ, అలాగన్న మాట!" అన్నాడు.
వేట అంటే సంతకెళ్లడం కాబోలనుకున్నాను.
ఆ సాయంత్రం ఎందుకో మరి నాన్న సంతకెడుతూ అమ్మని కూడా రమ్మన్నాడు. "వేటకి ఆడవాళ్లూ వెడతారా" అని ఆశ్చర్యమేసి, అమ్మనడగాలనుకున్నాను. కానీ ఎప్పుడైనా, "ఆడాళ్లూనా?" అనడిగితే, "ఏం, ఆడాళ్లు మగాళ్లకంటే ఎందులో తక్కువ?" అని అమ్మ కోప్పడుతుంది.
ఎలాగూ అమ్మ వెడుతోంది కాబట్టి పిల్లలూ వెళ్లొచ్చేమోనన్న ఆశ పుట్టి, "నేనూ వస్తానమ్మా!" అన్నాను.
"నిన్ను తీసుకెడితే, అక్కడ నిన్ను చూసుకోవడంతోనే సరిపోతుంది. తొందరగా హోంవర్కు పూర్తి చేసుకో. మేమొచ్చేక ఆటలకు పంపిస్తాగా" అని బుజ్జగించి, నన్ను ఇంట్లో బామ్మ దగ్గర వదిలి ఇద్దరూ వెళ్లారు.
వాళ్లిలా వెళ్లారో లేదో – పక్కింటి బబ్లూ వచ్చి ఆటలకు పిలిచాడు.
"అమ్మ, నాన్న వేటకెళ్లారు. వాళ్లొచ్చేలోగా హోంవర్కు పూర్తి చేస్తేనే, ఆటలకి పంపుతానన్నారు" అన్నాను గొప్పగా.
వేటంటే వాడికి తెలియదుగా, వాణ్ణి ఆశ్చర్యపర్చాలని అలా అన్నాను.
ఊహించినట్లే వాడు తెగ ఆశ్చర్యపడ్డాడు. నేను చాలా గొప్ప మొహం పెట్టి, వేటంటే ఏమిటో వాడికి చెప్పాను.
వాడు వెంటనే, "నిజమేన్రోయ్! మీ నాన్న కూరలు తెస్తాడు కానీ, మా నాన్న అచ్చం కథలోలాగే సంతకెళ్లి చేపలు తెస్తాడు. రాజుగారి కొడుకులు ఏడుగురూ ఏడు చేపలు తెస్తే, మా నాన్నొక్కడే ఏడు చేపలు తెస్తాడు" అన్నాడు గర్వంగా.

బాల్యంలో వేట పట్ల నా అవగాహన అలా మొదలైంది. తర్వాత చదువుకి విద్యాలయాల్లో సీట్ల వేట, చదువయ్యేక ఉద్యోగాల వేట ముగిసి ఓ స్థాయికి చేరడంలో – "ప్రతి మనిషికీ కూడా వేట ఒక వినోదం" అనే జీవితసత్యం తెలిసింది.
"ఇది గ్రహించావుగా, ఇక నీకు పెళ్లి చేసుకునే సమయం వచ్చింది" అంది అమ్మ.
అలాగని పిల్లని తను చూడదట. ఈ పిల్ల నచ్చిందని చూపిస్తే, తనూ నాన్నా అక్షింతలేసి దీవించేస్తారుట! మరి నేనేమో –
వాళ్లో పిల్లని ఓకే చేస్తే, నోరెత్తకుండా ఆమె మెడలో తాళి కట్టేద్దామని ఎదురు చూస్తున్నాను.
అలాగని అమ్మలో ప్రేమ పెళ్లిళ్లను ప్రోత్సహించేంత ఆధునికతా లేదు. నాలో పెద్దలపట్ల మరీ అంత విధేయతా లేదు.
ఇద్దరిదీ అసహాయత! ఎందుకంటే– ఒకప్పుడు అమ్మాయిలు తలిదండ్రుల చాటునుంటూ, పుట్టిందే పెళ్లికోసం అన్నట్లు ఉండేవారు. పుట్టీపుట్టగానే అబ్బాయిని పెళ్లికొడుకు అనేవారు. వాడు పెద్దయ్యేక ఎందరో అమ్మాయిల్ని ఉఊఁ అని చివరికో అమ్మాయిని ఊఁ అనేవాడు. ఆ అమ్మాయికి జన్మ తరించినట్లు అనిపించేది.
రోజులు మారాయి. ఇప్పుడు ముప్పై ఏళ్లొచ్చిన అమ్మాయి కూడా పెళ్లనగానే, 'అప్పుడేనా?' అంటోంది. పాతికేళ్లకే పెళ్లికి ఒప్పుకున్న అమ్మాయిలు కూడా ఎందరినో ఉఊఁ అన్నాకే ఒకర్ని ఊఁ అంటున్నారు.
తన ప్రయత్నాలకి కొన్ని ఉఊఁ లయ్యాకే అమ్మ నన్ను పిల్లను చూసుకోమంది. ఐతే చూసుకోవడం కష్టమేంకాదు. మా ఆఫీసులోనే పెళ్లి కాని అమ్మాయిలున్నారు. కొందరు నా స్థాయికి మరీ ఫాస్టు. కొందరికి అప్పటికే బాయ్‌ఫ్రెండ్సున్నారు. గంతకు తగ్గ బొంతలా నాకు మిగిలింది శుకిత ఒక్కతే.
తనతో మాట కలిపాను. తను మా దూరపు బంధువని తెలిసి మరింత

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# అబ్బ నీ తియ్యని దెబ్బ---

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

ఉత్సాహపడ్డాను. మా చనువు కాస్త పెరిగి, ఆఫీసు
కాంటీన్లో కలిసి కాఫీ తాగడందాకా వచ్చింది. ఐతే రెండో రోజే తను కాఫీ తాగుతూ, ఓ అబ్బాయిని ప్రస్తావించి,
"నాలుగేళ్లు కాలేజిలో చదివాడు. ఒక్క గర్ల్‌ఫ్రెండు లేదుట. వాణ్ణే అమ్మాయి ఇష్టపడుతుంది?" అంది ఈసడింపుగా.
ఆమె యథాలాపంగానే అనుండొచ్చు. నేను మాత్రం భుజాలు తడుముకుని వెంటనే ఆమెను దూరం పెట్టాను. అందుకు శుకిత చలించలేదు. వేరే వాళ్లతో కాఫీ తాగుతోంది.
ఎందుకో నాకు శుకిత నచ్చింది. పైగా బంధువులమ్మాయి. నా హిస్టరీ చింపేస్తే చిరిగిపోయేది కాదు కాబట్టి మరో
విధంగా తనని ఇంప్రెస్ చెయ్యడమెలా అని ఆలోచిస్తున్నాను. ఈలోగా యాజి చెంపదెబ్బ గురించి చెప్పాడు.
ఒక్కసారి శుకితని సాచి లెంపకాయ కొడితే------?
జగదేకవీరుడు– అతిలోకసుందరి సినిమాలో చిరంజీవికి కోపమొచ్చి శ్రీదేవికి చెంప చెళ్ళుమనిపిస్తాడు. శ్రీదేవి
కోప్పడలేదు. 'అబ్బ నీ తియ్యని దెబ్బ' అని స్టెప్పేస్తూ పాడి ముచ్చట పడుతుంది.
'సినిమాలో సాధ్యమైనట్లే ఇది నా విషయంలోనూ సాధ్యపడుతుందా?' అన్న అనుమానం మనసులో రేగడమేమిటి– నా మరదలు రేఖ గుర్తుకొచ్చింది.

రేఖ నేను పుట్టిన నాలుగేళ్లకి పుట్టింది. నాకు పెళ్లాం పుట్టిందన్నారు ఇంటా బయటా అంతా!
అస్తమానూ కాకపోయినా అడపాతడపా మా ఇంటికి వాళ్లొచ్చేవాళ్లు. వాళ్లింటికి మేము వెళ్లేవాళ్లం.
నేను, రేఖ స్నేహంగా ఉండేవాళ్లం. ఒకరంటే ఒకరికి బాగా ఇష్టముండేది– తను ఏడో తరగతి ప్యాసయ్యేదాకా.
ఆ సెలవులకి వాళ్లు మా ఇంటికొచ్చారు. రేఖ, నేను పెరట్లో త్రోబాల్ ఆడుతున్నాం. నేను బంతి విసరబోతే తను ముందుకొచ్చి నన్నాపడంలో, నా చేతిలో బంతి జారిపడింది. అనుకోకుండా నా చెయ్యి వేగంగా తన బుగ్గల్ని తాకింది.
"బావ కావాలనే నా చెంప చెళ్లుమనిపించాడు" అని ఇంట్లో ఫిర్యాదు చేసింది రేఖ.
"అనుకోకుండా తగిలింది" అని సంజాయిషీ ఇచ్చి, సారీ కూడా చెప్పాను.
"మావాడికి వంటిమీద వాలిన దోమని చంపడానికే చేతులు రావు" అని అమ్మ నాకు వత్తాసు పలికింది.
"అంటే నేను తనకి దోమకంటే హీనమన్నమాట!" అని రేఖ వేరే పాయింటు లాగింది.
అత్త నా నిజాయితీని కొంత నమ్మింది కానీ, అంతకంటే ఎక్కువగా తన కూతురి తెలివికి ముచ్చటపడింది.
ఆ తర్వాత మేం కలుసుకున్నది, మళ్లీ తను టెన్తు పరీక్షలు రాసేకనే! అప్పటికి నేను ఇంజనీరింగు సెకండియరు పూర్తి చేశాను. నూనూగు మీసాలు చిక్కబడుతున్నాయి.
రేఖ పదహారేళ్ల వయసు సంతరించుకున్న అందాలు ఆకర్షణీయంగా చక్కబడుతున్నాయి.
ఈసారి మేము పెరట్లో త్రోబాల్ కాదు, ఇంట్లో కేరమ్సు ఆడాం. రేఖ ఆట అంతంత మాత్రం. తనని ఓడించడానికి మూడు బోర్డులు చాలు.
మూడో బోర్డులోకి వచ్చేక, "మా కాలేజిలో ఏ అబ్బాయీ నామీద ఒక్క బోర్డు కూడా నెగ్గలేదు" అంది రేఖ ఉక్రోషంగా.
"అంత చెత్తగా ఆడతారా వాళ్లు!" అన్నాను ఆశ్చర్యంగా.
"అందమైన ఆడపిల్లల్ని గెలిపించడమే గొప్పతనం– అనుకుంటారు వాళ్లు. వాళ్ల ఆట చెత్తో కాదో నాకు తెలియదు. నువ్వు మాత్రం చెత్త మగాడివి" అని బోర్డుమీద బిళ్లలన్నీ కలిపేసి అక్కణ్ణించి లేచి వెళ్లిపోయింది రేఖ. అమ్మాయిలది ఆట ఐతే,

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# అబ్బ నీ తియ్యని దెబ్బ...

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

అబ్బాయిలది వేట అని అప్పుడే తట్టి ఉంటే – రేఖకీ నాకూ మధ్య దూరం మరింత పెరిగేది కాదు.
అధునికత. తగినంత స్వేచ్ఛ. అనుకూల వాతావరణం. సెల్ ఫోన్లు. వరసైన మా ఇద్దరికీ – ఆకాశం బద్దలైన సౌండు గుండెల్లో ప్రతిధ్వనించడానికి – బోలెడు అవకాశాలు. కానీ మేం మాట్లాడుకున్నదే తక్కువ.
యాజి జోస్యం విన్నాక నాలో మళ్లీ ఆశ పుట్టి, చిన్న చిట్కా ప్రయోగించాను.

రేఖకి హింటిద్దామని నా మొబైలుకి రింగ్‌టోన్ 'అబ్బ నీ తియ్యని దెబ్బ' పాట పెట్టాను. తర్వాత రేఖకి మిస్డ్ కాల్
ఇచ్చాను.
రేఖ మంచిదే! నా కాల్ ఇగ్నోర్ చెయ్యలేదు. వెంటనే ఫోన్ చెయ్యడమే కాదు – నేను వెంటనే ఫోను తియ్యకపోయినా కట్ చెయ్యకుండా, రింగ్ టోన్ పాటలో రెండు చరణాలు విని అప్పుడు కట్ చేసింది. నేను కాసేపాగి మళ్లీ ఫోన్ చేస్తే – 'వీడు ఆరడుగుల బుల్లెట్టూ' అని రింగ్ టోన్.
నా ఎత్తు ఐదడుగుల పదంగుళాలే. అంటే ఆమె అంచనాకి రెండంగుళాలు తక్కువ. పాత మాయాబజార్ చిత్రంలో అభిమన్యుడి బాణాల్ని చిత్తు చేసిన ఘటోత్కచుడి మాయాజాలంలా – ఈ హింటు నా హింటుని చిత్తు చేసింది.
ఆ పాటలో మిగతా అంశాలు వింటే నా కాంప్లెక్సు మరింత పెరిగిపోతుందని జాలి పడిందేమో – రేఖ వెంటనే కాల్ ఆక్సెప్ట్ చేసి, "ఓ ఎక్సయిటింగ్ న్యూస్ నీతో షేర్ చెయ్యాలనుకుంటే, ఇంతలో నువ్వే ఫోన్ చేశావు. చెప్పు బావా!" అంది.
రేఖ చెప్పిన ఎక్సైటింగ్ న్యూసేమిటంటే...
ఆమె సీనియర్ షీలా పాత బాయ్‌ఫ్రెండుకి బ్రేకప్ చెప్పి, కొత్త బాయ్‌ఫ్రెండుతో తిరుగుతోందిట. పాతవాడు ఉక్రోషపడి ఒక రోజు ఆమెకి చెంప చెళ్లుమనిపించి, 'ఇప్పుడు నువ్వు – అబ్బ నీ తియ్యని దెబ్బ' అని పాడాలి' అన్నాట్ట.
"చిరంజీవిలా మెగాస్టార్ కాకపోయినా, కనీసం నానోస్టార్ లెవెల్ సెలబ్రిటీవి అనిపించుకో. అప్పుడు పాడతాను. అందాకా ఇది తీసుకో" అని చెప్పు తీసుకుని కొట్టిందిట ఆ అమ్మాయి.
మెగా అంటే ఒకటికి పదిలక్షల రెట్లు పెద్ద. నానో అంటే ఒకటిలో వందకోట్లో వంతు చిన్న. చిరంజీవి మెగా ఐతే
నాలాంటివాళ్లు ఆయనలో పదిలక్షల వందకోట్లవ వంతు కూడా కాదని రేఖ హింటు.
దాంతో ఆమె ఎక్సయిటింగ్ అన్నది నాకైతే డిప్రెసింగ్‌గా తేలింది. బహుశా అదే రేఖ షేరింగ్ ఉద్దేశ్యం.
నేను భైరవుణ్ణీ, భార్గవుణ్ణీ, భాస్కరుణ్ణీ కాను. ఆరడుగుల బుల్లెట్ని కాను. కనీసం నానోస్టార్ని కూడా కాను.
అమ్మాయిల్ని చెంపదెబ్బతో వశపర్చుకునే స్థాయి నాకెక్కడిది? మరి యాజి అలా చెప్పాడెందుకు? అతడి జోస్యం తప్పా – అని

**ఆలోచించగా ఓ విషయం స్ఫురించింది నాకు. ప్రేమ కూడా ఒక వేట! హింస లేని ఆట. దక్కనిది**

దక్కించుకునేందుకు వేసే బాట. నాకు రేఖ తెలుసు. శుకిత తెలుసు. తెలిసినవారితో వేట ఏమిటి? మా ఆఫీసులో నాలాంటివాళ్లే రవి, ప్రకాష్! వాళ్లతో కలిసి తెలియని వేటగాళ్లకోసం వేటకి పూనుకున్నాం.
అదీ సంగతి!
"★★★
అలా ఓ ఆదివారం సాయంత్రం ముగ్గురం వెడుతుంటే సుచేతా పార్కు రాగానే మా కారుకి సడెన్ బ్రేకు పడింది.
కారు నడుపుతున్న రవి, "నేనేం చెయ్యలేదు. కారు దానంతటదే ఆగింది" అన్నాడు.
అటు చూస్తే – పార్కు గేటు వద్ద –

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# అబ్బ నీ తియ్యని దెబ్బ...

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

ఓ అమ్మాయి. మా కలల పంటలా ఉంది.
ఆమె కారు కేసి చూడగానే, ఆచూపుల్నించి ప్రసారమైన రిమోట్ కిరణాలే రవిచేత మా కారుని ఆపించాయని అర్థమైంది.
కళ్లప్పగించి ఆమెను చూస్తుంటే, ఆమె వెనక్కి తిరిగి గేటు పక్క వికెట్ గేటులోంచి పార్కులోకెడుతోంది. గేటు తిరుగుతుంటే, మా మనసులు కూడా గింగిరాలు తిరిగాయి. అంతలో ఆ అమ్మాయి కనుమరుగైంది.
అంతే! కార్ని ఎక్కడ, ఎలా పార్క్ చేశామో తెలియకుండా పార్కులో అడుగెట్టాం. హడావుడిగా లోపలి కెళ్లేసరికి – ఆ అమ్మాయి పార్కు మధ్యకి చేరింది.
అక్కడ నాలుగు చెట్ల మధ్య కాళీ స్థలముంది. నాలుగు చెట్లూ కొమ్మలతో కమ్మెయ్యడంవల్ల లోపలేం జరుగుతోందీ బయటివారికి కనిపించదు. దానికి లవర్స్ డెన్ అని పేరు. ముందుగా బుక్ చేసుకున్నవారికే అందులో ప్రవేశార్హత.
ఆమె అన్నీ బాగా తెలిసినదానిలా లవర్స్ డెన్‌లోకి వెళ్లింది. అంటే ఆమె ముందుగానే ప్రవేశార్హత పొంది ఉండాలి.
మేమామెను అనుసరించి చెట్లదాకా వెళ్లి ఆగిపోయాం. లవర్స్ డెన్‌లో లోపలున్నవారి ప్రైవసీని భంగపర్చకూడదని మర్యాదస్థుల ఒప్పందముంది. ఐతే చెట్లచాటునుంచి లోపలికి తొంగి చూడ్డం లోపలివాళ్లకు తెలియనంత కాలం– అమర్యాద కాదని సరిపెట్టుకుని ముగ్గురం చెట్ల మాటున పొజిషన్సు తీసుకున్నాం.
అప్పటికే లోపల ఓ యువకుడున్నాడు. అతడామెని అసహనంగా చూసి, "ఎప్పుడు రావాలి? ఎప్పుడొచ్చావ్? ఇంత నిరీక్షణ నాకెంత పెద్ద శిక్షో ఊహించలేవా?" అన్నాడు.
"శిక్ష కాదు. శిక్షణ. నీకు సహనం తక్కువ. అది అలవడ్డానికి ఈ నిరీక్షణ అవసరం" అందామె కోయిల గొంతుతో.
ఇద్దరూ మౌనంగా ఒకర్నొకరు చూసుకుంటే– మేము వాళ్లిద్దర్నీ చూస్తున్నాం.
పీలగా ఉన్నాడు. ఎత్తు ఐదున్నర అడుగులు. రంగు చామనచాయ. అతి సామాన్యంగానే ఉన్నాడు. కానీ మగాడు.
నాజూగ్గా ఉంది. ఇంచుమించు అతడంత ఎత్తూ ఉంది. గులాబి రంగు వళ్లు. అందగత్తె అనిపిస్తుంది. కానీ ఆడది.
"కాకి ముక్కుకి దొండపండు" ప్రకాష్ ఊహలు మా చెవుల్లో గుసగుసలాడాయి. "తన పక్కన నువ్వున్నా కాకినే అనిపించే అందమామెది" మనసు నాతో ఊసులాడింది.

ఉన్నట్లుండి అతడామె చెయ్యి పట్టుకుని దగ్గరకు లాక్కున్నాడు.
"ఇదే వద్దన్నాను. ముందు నేను చెప్పేది విను" ఆమె అతణ్ణి విదిలించింది.
"ఏంచెబుతావ్!" విసుగ్గా అన్నాడతడు.
"నీకూ నాకూ పొసగదు. అది చెప్పడానికే వచ్చాను" అందామె దృఢంగా.
మా ముగ్గురికీ చెప్పలేనంత ఆనందం. ఎందుకు పొసగదని అడుగుతాడనుకున్నాం. అప్పుడామె ఏదో జవాబిస్తుందిగా– ఆ జవాబుకి అనుగుణంగా మమ్మల్ని మేము తీర్చి దిద్దుకోవాలని సిద్ధపడుతూ ఆశగా చెవులు రిక్కించాం.
కానీ అతడు ఉన్నట్లుండి, "నేనెవరనుకున్నావ్! ఎంపీకి మనవణ్ణి. ఎమ్మెల్యే కొడుకుని. నన్నెదిరించడానికి పుటిన్‌కీ, బైడెన్‌కీ కూడా ధైర్యం చాలదు. నన్ను కాదనే అవకాశం నీకు లేదు" అంటూ ఆమె చెయ్యి పట్టుకుని దగ్గరకు లాక్కున్నాడు.
ఆమె గజగజ వణుకుతోంది. అరుద్దామంటే– అసలే చిన్న నోరు. భయానికి మరింత చిన్నదైంది. ఇక ఆ నోట్లోంచి మాటేమొస్తుంది? పెద్ద పెద్ద కళ్లు.
నోటి అవస్థ చూసి అవి మరింత పెద్దవయ్యాయి. వాటితో జాలిగా చుట్టూ చూస్తోంది, ఎవరైనా సాయమొస్తారేమోనని.

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# అబ్బ నీ తియ్యని దెబ్బ...

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

చెట్ల మధ్య వాళ్లిద్దరే! చెట్ల చాటునుండి వాళ్లని చూస్తున్నది మేం ముగ్గురమే!
అసలే ఆవేశపరుణ్ణి. చటుక్కున డెన్‌లోకి చొరబడి, ఆ యువకుణ్ణి సమీపించి, చెంప చెళ్లుమనిపించాను. అంతే! ఆ ఎంపీ మనవడు– ఎమ్మెల్యే కొడుకు– నిలువునా నేలకూలాడు.
అంతలోనే నేనూహించని విశేషం జరిగింది. అక్కడున్న చెట్లమీంచి కొంతమంది మనుషులు నేలకురికారు.
"ఎవడ్రా నువ్వు?" అంటూ గద్దించాడొకడు.
నేనెవణ్ణో చెబుతాడని ఎంపీ మనవణ్ణి చూశాను. వాడింకా నేలమీదే ఉన్నాడు. మాట్లాడే స్థితిలో లేడు. అది గమనించి, "ఎవడు చెంప చెళ్లుమనిపిస్తే దిమ్మ తిరిగి మైండ్ బ్లాకౌతుందో, వాడే నేను" అన్నాను పొగరుగా.
కానీ ఆ పొగరు దిగిపోవడానికి ఎంతోసేపు పట్టలేదు.
ఎందుకంటే– ఆ యువకుడు ప్రముఖ సినీ నిర్మాత జయసేన కొడుకు మునిరాజు. జయసేన రాజకీయనేత కాకపోవచ్చు కానీ– ఆయన కనుసన్నల్లో మసిలేవాళ్లది అంతకంటే పెద్ద హోదా. కొడుకుని దిమ్మతిరిగేలా చెంప చెళ్లుమనిపించినందుకు ఆయన ప్రతీకారం మహాభయంకరంగా ఉండొచ్చు.
జరిగిందేమిటంటే–
కొడుకు మునిరాజుని హీరో చెయ్యాలని– భారీ ప్రోజెక్టు తలపెట్టాడు జయసేన. షూటింగుని కొత్త తరహాలో చెయ్యాలని అనుకున్నాడు. పబ్లిక్ స్థలాల్లో, జనం మసిలే సమయంలో– అది షూటింగని తెలియకుండా ఉండేలా కొన్ని సీన్లు ప్లాన్ చేశాడు. ఆ వివరాలకి పబ్లిసిటీ ఇవ్వకుండా గోప్యంగా ఉంచాడు. ఈ పార్కు సీను ఆ షూటింగులో భాగం.
"ఇదంతా నాకు తెలియదు. ఆమెకు ఎక్కువ మాట్లాడే అవకాశమివ్వకుండా, అంత వెంటనే ఆమె చెయ్యి పట్టుకుంటే– అత్యాచారం కామోసు అనుకున్నాను" అన్నాను సంజాయిషీగా.
"చెయ్యి పట్టుకుందుకు గంటలకు గంటలు తీసుకుందుకు– ఇదేమన్నా టీవీలో డెయిలీ సీరియల్ అనుకున్నావా– సినిమా" అని గద్దించాడు మరొకడు.
అతణ్ణి చూస్తే కొన్ని డెయిలీ సీరియల్సు తీసి, కొత్తగా ప్రమోషనొచ్చిన సినిమా డైరెక్టరయుంటాడని అనిపించింది.
"అయాం వెరీ సారీ" అని చేతులు జోడించాను.
"సారీతో తప్పించుకోలేవు. తెలిసి తాకినా, తెలియక తాకినా– నిప్పు కాల్చక మానదు. ఇప్పుడు నీ విషయంలోనూ అంతే! మా మునిరాజే క్షమించమన్నా– ఆయన అభిమానులు ఒప్పుకోరు. పద, పోలీస్ స్టేషనుకి" అన్నాడు డైరెక్టరు.
మునిరాజు పేరే వినలేదు. అతడి సినిమా ఇంకా రిలీజవలేదు. అప్పుడే అతడికి అభిమానులా, అని ఆశ్చర్యపడబోయాను.
కానీ– "వాళ్లు పోలీసు స్టేషను అంటున్నారు. ఆశ్చర్యానికిదా సమయం! ముందీ పరిస్థితినుంచి తప్పించుకునే ఉపాయం ఆలోచించు" అని హెచ్చరించింది వివేకం.
"హమ్మయ్య, నువ్వింకా నాతోనే ఉన్నావుగా, అది చాలు నాకు"

అంటూ వివేకానికి ధన్యవాదాలు చెప్పి– సాయానికి రవి, ప్రకాష్‌ల కోసం చూశాను.
కానీ వాళ్లెప్పుడో– ఎరని వేటకీ, కలల్ని గాలికీ వదిలి కారుతోసహా అక్కణ్ణించి ఉడాయించారు.
ఇక వివేకమొక్కటే నాకు దిక్కనుకుని అక్కడున్నవాళ్లలో ఒకొక్కర్నే చూస్తుంటే హీరోయిన్ కనిపించింది. చటుక్కున ఆమెను సమీపించి, "జరిగింది నీకు తెలుసు. నిజం చెప్పి నువ్వే నన్ను కాపాడాలి" అన్నాను.
ఆమె తెల్లబోయి, "ఏ నిజం

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# అబ్బ నీ తియ్యని దెబ్బ...

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

చెప్పాలి? నువ్వు హీరో సార్ని కొట్టిన మాట నిజమే కదా!" అంది.

"నేను హీరో సార్ని కొట్టాను. ఆయన కింద పడ్డాడు. ఆ వెంటనే ఆయనకు స్పృహ తప్పింది. ఇవి కనిపించే మూడు నిజాలు. కానీ కనిపించని నాలుగో నిజమొకటుంది. అది చెప్పాలి నువ్వు" అన్నాను.

"ఏమిటా నాలుగో నిజం!" అందామె.

"ఓ అమ్మాయి కష్టంలో ఉందని జాలిపడ్డాను. మానవత్వంతో స్పందించాను. పర్యవసానం ఆలోచించకుండా – ఓ అమాయకుణ్ణి కొట్టాను. అది తెలియక చేసిన తప్పు. అందుకు కనుక నాకు శిక్ష పడితే, ఇకమీదట ఎవ్వరూ ఆపదలో ఉన్న మహిళకు సాయం చెయ్యాలని అనుకోరు. అదీ కనిపించని నాలుగో నిజం"" అని ఆక్రోశించాను.

ఆమె ఆశ్చర్యంగా, "మా సినిమాలో నెక్స్ట్ సీన్లో ఓ కేరెక్టరు యాక్టరు డైలాగిది. నీకెలా తెలిసింది?" అంది.

డైరెక్టరు దిగులుగా చూసి, "మన రైటరువి మరీ రొటీన్ డైలాగ్స్. రాసేవన్నీ ఇలా జనాలు పట్టేసేవే! అందుకే డైలాగ్స్ కూడా నేనే రాస్తానని జయసేన సారుకి చెప్పాను. ఆయన వినలేదు. ఇప్పుడు నువ్వైనా చెప్పు" అని వాపోయాడు.

ఆ పాలిటిక్సులోకి దిగడం హీరోయిన్‌కి ఇష్టం లేదు కాబోలు. అందంగా నవ్వేసి, "జయసేన సార్ – కొత్త సినిమా రేపే కదా రిలీజ్! బాగా టెన్షన్లో ఉన్నారు. ఇప్పుడు ఇక్కడ జరిగింది వింటే బాగా డిస్టర్బౌతారు. ఇప్పటికి వివరాలు తీసుకుని ఇతణ్ణి వదిలెయ్యండి. తర్వాత సార్‌కి నెమ్మదిగా చెప్పి, ఆయనేం చెబితే అది చేద్దాం" అంటూ మాట తప్పించింది.

అప్పుడామె ఆకర్షణీయమైన యువతిలా కాక, ఆలయంలో దేవతలా అనిపించి, అప్రయత్నంగా చేతులు జోడించాను.

నామీద జాలితో కాక, ఆ అందగత్తెను ప్లీజ్ చెయ్యడానికేమో – వాళ్లు ఒప్పుకున్నారు.

బ్రతుకు జీవుడా అనుకుంటూ వాళ్లకు నా వివరాలిచ్చి అక్కణ్ణించి బయటపడ్డాను. ఐనా నాలో భయం పోలేదు. ఆ తర్వాత రెండు వారాలు ఆఫీసుకి సెలవెట్టాను. ఇంట్లో టూర్ అని అబద్ధం చెప్పి ప్రయాణమయ్యాను. దిక్కు లేనివారికి దేవుడే దిక్కంటారు. దేవుళ్లలో పవర్‌ఫుల్ అయిన ఏడుకొండలవాణ్ణి ప్రార్థిద్దామని ముందు తిరుపతి వెళ్లి శ్రీనివాసుణ్ణి దర్శించుకున్నాను.

కొండమీద వాతావరణం నచ్చి, సెలవయ్యేదాకా అక్కడే ఉండిపోవాలనిపించింది.

కానీ మునిరాజు ఎలా ఉన్నాడో! తెలివొచ్చిందో లేదో! జయసేనకు విషయం తెలిసి పోలీసు కంప్లయింటు ఇస్తే, వాళ్లు నాకోసం అన్వేషణ మొదలెట్టారేమో! స్థిరంగా ఒకేచోట ఉంటే, నన్ను పట్టుకోవడం పోలీసులకి సులభమౌతుందన్న భయం పట్టుకుంది.

పోలీసులు తరుముతున్న ఉగ్రవాదికంటే ఎక్కువ జాగ్రత్తలు తీసుకుంటూ నాలుగూళ్లు మారాను. పేపరు చదవాలన్నా, టివి చూడాలన్నా భయం. అలా బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా పది రోజులు గడిపాను.

పదోరోజు నాకో కొత్త నంబర్నించి ఫోనొచ్చింది. ఎవరా అని చూస్తే, "జయసేన స్పీకింగ్" అంది అవతలి గొంతు.

తెల్లబోయాను. ప్రముఖ నిర్మాత జయసేన నాకు ఫోన్ చేశాడు. ఎలా? అప్పుడు గుర్తొచ్చింది. ఆరోజు పార్కులో నేను జయసేన టీముకి ఇచ్చిన వివరాల్లో నా ఫోను నంబరు కూడా ఉన్నదని!

నన్ను కంటాక్ట్ చేసే ఆధారాన్ని వాళ్లకిచ్చి, నేనిన్నాళ్లూ బయటెందుకు తిరుగుతున్నట్లు? ఊళ్లెందుకు మారుతున్నట్లు?

"నమస్కారం" అంటూ నా పేరు చెప్పాను.

"వచ్చే ఆదివారం సాయంత్రం

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# అబ్బ నీ తియ్యని దెబ్బ...

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

సుచేతా పార్కుకి రా. ఎవరికీ చెప్పకు. కూడా ఎవర్నీ తీసుకు రాకు" అన్నాడాయన.
ఆయన గొంతులో కోపం లేదు. ఆవేశం లేదు. పైగా ప్రసన్నత ఉంది. ప్రమాదం లేదని ఆశ పుట్టినా– 'సినిమావాళ్లు. డైలాగ్సులో ఫీలింగ్సు బయటపెడతారా?' అని హెచ్చరించింది మనసు.

"ఐతే ఎన్నాళ్లని ఇలా పరుగులు తీస్తావు! ఏమైతే ఔతుంది. ఆయన్ని కలవడమే దీనికి పరిష్కారం" అంది వివేకం.
ఆదివారం వచ్చింది. జయసేన మాట పాటించి ఇంట్లో విషయం చెప్పలేదు. కూడా ఎవర్నీ తీసుకెళ్లలేదు. అన్న టైముకి సుచేతా పార్కుకి వెళ్లాను.
అక్కడ లవర్స్ డెన్‌లో జయసేనతో పాటు– మునిరాజు, హీరోయిన్ కూడా ఉన్నారు.
"ఇదే షూటింగ్ అనుకో. జరిగింది జరిగినట్లుగా, అప్పటి సీన్ మళ్లీ రిపీట్ కావాలి" అన్నాడు జయసేన నాతో.
అంటే– మళ్లీ మునిరాజు చెంప చెళ్లుమనిపించాలా? లేక– 'దీని భావమేమి?' అని తటపటాయిస్తుంటే– "ఊఁ క్విక్" అని గద్దించాడు జయసేన.
భయపడి ప్రయత్నించాను కానీ, చెయ్యి లేవడం లేదు. "నా వల్లకాదు సార్!" అన్నాను.
అంతే! జయసేన చేతిలో రివాల్వర్ మెరిసింది.
'ఏమిటి ఈయన ఉద్దేశ్యం! తను చూస్తుండగా నేరం చేయించి ఎన్‌కౌంటర్ చేస్తాడా?' అనిపించింది.
'అన్న పని చెయ్యకపోయినా, ఎన్‌కౌంటర్ తప్పదు. ఊఁ గో ఎహెడ్' అంది మనసు జయసేన గొంతునే మిమిక్రీ చేస్తూ.
నెమ్మదిగా చెయ్యెత్తి, మునిరాజుని సమీపించాను. మునిరాజు గట్టిగా కళ్లు మూసుకున్నాడు. నా చెయ్యి అతణ్ణి తాకింది.
మునిరాజు కళ్లు తెరవలేదు. అతడి ముఖంలో పరవశం. "ప్రియా! నీ చేయి ఇంత మృదువుగా అనిపించడం ఇదే మొదటిసారి. ఎంతో హాయిగా ఉంది. అలాగే మృదువుగా నా బుగ్గలమీద రాస్తూండు. తర్వాత వాడెంత బలంగా కొట్టినా తట్టుకోగల శక్తి వస్తుంది" అన్నాడతడు.
జయసేన నన్ను చిరాగ్గా చూసి, "ఎంత మృదువుగా తాకావయ్యా, మావాడు తనను కొట్టింది అమ్మాయనుకుంటున్నాడు' అని గాల్లోకి రివాల్వర్ పేల్చి, "దెబ్బకి మావాడు నేలమీద పడిపోవాలి. లేకపోతే గుండు సరాసరి నీ గుండెల్లోకే" అని హుంకరించాడు.
తప్పదని అర్థమైంది, మనసు చిక్కబట్టుకుని– బలంగా మునిరాజు చెంప చెళ్లుమనిపించాను.
అంతే– మునిరాజు కింద పడిపోయాడు. చెట్లమీంచి కొందరు యువకులు కిందకి ఉరికారు.
నేను గజగజ వణుకుతున్నాను. కానీ ఆశ్చర్యంగా జయసేన ముఖంలో చిరునవ్వు. రివాల్వర్ పాంటు జేబులోకి తోసి, నన్ను సమీపించి ఆప్యాయంగా భుజం తట్టాడు.

"ఆ రోజు ఇదే చెంపదెబ్బకి– అప్పటిదాకా వెనకదీస్తున్న నలుగురు పెద్ద బయర్స్ సడెన్‌గా మనసు మార్చుకుని, పిక్చర్ కొనడానికి ముందుకొచ్చారు. పిక్చర్ వసూళ్లలో వందకోట్ల క్లబ్బులోకి చేరిపోయింది. ఈ రోజు రాత్రి– ప్రొడక్షన్లో ఉన్న మా మునిరాజు పిక్చరుకి బయర్స్ మీట్ ఉంది. దని సక్సెసుకే ఇక్కడకు నిన్ను పిలిచింది" అన్నాడు జయసేన.
ఒకసారి నేను చెంప చెళ్లుమనిపిస్తే దిమ్మతిరిగి మైండ్ బ్లాకైపోయింది మునిరాజుకి. ఐనా– దాన్ని 'అబ్బ నీ తియ్యనీ దెబ్బ' అంటూ పరవశించడానికి తండ్రీ కొడుకులిద్దరూ సిద్ధపడ్డారు.
'ప్రతిభకంటే సెంటిమెంటుకి ప్రాధాన్యమిచ్చే సినీరంగమా! నీకు నా జోహార్లు' అనుకుంటూ అక్కణ్ణించి బయటపడ్డాను.
సినీరంగంలో రహస్యాలు దాగవు. ఈ చెంపదెబ్బ విశేషం కూడా రెండ్రోజుల్లో గాసిప్ కాలంలోకి

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# అబ్బ నీ తియ్యని దెబ్బ...

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

వచ్చేసింది. అందులో నా పేరూ బయటికొచ్చింది. లోపాయికారీగా నాకు మరికొన్ని ఆఫర్సొచ్చిన ప్రస్తావన కూడా ఉంది. మూడోరోజు రేఖనుంచి ఫోనొచ్చింది. "జయసేన పిక్చర్ చూశాను బావా! వాటే మూవీ! నువ్విప్పుడు నానోస్టార్‌వి కాదు. సెలబ్రిటీవి. నాకైతే గిగాస్టార్‌వి. అంటే మెగాకి వెయ్యిరెట్లు. అయాం ఫ్లాట్ ఫర్ యూ" అంది.

'పెళ్లి చెంపదెబ్బతో ముడి పడిందంటే– ఇలాగా! యాజి జోస్యం ఇలా నిజమైందా?" అని ఆశ్చర్యపడ్డాను.

నా చెంపదెబ్బకి బ్లాక్‌బస్టరైన జయసేన మూవీలో విశేషమేమిటో తెలుసుకోవాలనిపించింది. బుక్ మై షో లో– జీయస్టీ ఎక్కువని తెలిసీ– కాంబో టికెట్లు తీసుకుని– ఆ రోజే మొదటాటకి వెళ్లాను.

సినిమా టతిటిల్పించే మహా రొటీన్. మొదలై పది నిముషాలయిందో లేదో– ఉన్నట్లుండి నాకు చెంప చెళ్లుమన్నట్లు అనిపించింది. ఉలిక్కిపడి చుట్టూ చూస్తే– కనబడ్డ ప్రేక్షకులదీ అదే ఫీలింగ్ అనిపించింది. కానీ సెంటిమెంటులో మేమూ తక్కువేం కాదన్నట్లు– వాళ్లంతా మధ్యమధ్య ఈలలు వేస్తూ, 'అబ్బ నీ తియ్యని దెబ్బ' అని మురిసిపోతూ– ఆ చిత్రం బ్లాక్‌బస్టర్‌గా కొనసాగడానికి తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు.

'ప్రముఖులైనా, ప్రేక్షకులైనా– సినీరంగంలో చేసుకున్నవారికి చేసుకున్నంత మహాదేవ' అనుకుని నిట్టూర్చి అడుగడుగునా తగిలే చెంపదెబ్బల్ని ఓర్చుకుంటూనే– మూవీ చూడసాగాను.

స్పష్టీకరణః ఇది సినీరంగానికే కాదు– రాజకీయరంగానికీ వర్తిస్తుందని ఎవరికైనా అనిపిస్తే– అందుకు నేను బాధ్యుణ్ణి కాను.


సమాప్తం

మన
పురాణాలు

# మహాభారతంలో ఉపాఖ్యానాలు

సంస్కృతి

## యవక్రీతు చరిత్ర





ఆచార్య ఇరపని మాధవి

రైభ్యుడు, భరద్వాజుడు మహానుభావులై తమలో తాము మిత్రులై చిత్తవృత్తులను నిగ్రహించే యోగీశ్వరులై అరణ్యంలో తపస్సు చేస్తూ ఉండేవారు. రైభ్యుడికి అర్థావసుడు, పరావసుడు అనే ఇద్దరు కుమారులు. వీరిద్దరూ చక్కగా వేద శాస్త్రాలను అధ్యయనం చేసి పాండిత్యాన్ని సంపాదించారు. భరద్వాజుడికి యవక్రీతుడనే కుమారుడు ఉన్నాడు. రైభ్యుడు, అతడి కుమారులు విద్వాంసులచే ప్రశంసించబడటం చూసి యవక్రీతుడికి మాత్సర్యం కలిగింది. తాను కూడా వారిలాగా జ్ఞానాన్ని సంపాదించటానికి వారిలాగా కష్టపడి అభ్యసించకుండా, ఎక్కువకాలం వెచ్చించకుండా తపస్సు చేసి సంపాదించాలనుకున్నాడు.

మన
పురాణాలు

# యవక్రీతు చరిత్ర

సంస్కృతి

యవక్రీతుడు తీవ్రమైన తపస్సు చేస్తుంటే అతడి తపస్సుకు తాళలేక ఇంద్రుడు అతడి దగ్గరకు వచ్చి నీవు ఏమి కోరి ఇంత గాఢ తపస్సు చేస్తున్నావని అడిగాడు .
దానికి , యవక్రీతుడు " ఏ గురువు దగ్గర విద్యాభ్యాసం చేయకుండానే సర్వ వేదాలు, సకల శాస్త్రాలు అవగతం కావాలి " అన్నాడు.

దానికి ఇంద్రుడు "అధ్యాపకుడి నోటి ద్వారా జరిగే ప్రబోధాన్ని పొందకుండా తీవ్రమైన తపస్సు వలన పొందేటటువంటి విద్యలు పరమార్థంలో ఎలాంటి వారికైనా గర్వాన్ని, అసూయను కలిగిస్తాయి, ఇది విద్యను సంపాదించడానికి తగిన పద్ధతి కాదు" అని చెప్పి వెళ్ళిపోయాడు.

యవక్రీతుడు మళ్ళీ తపస్సు చేయటం ప్రారంభించాడు.

ఇంద్రుడు కృశించిన దేహం గల ముసలివాడి ఆకారం ధరించి బలం లేకున్నా పిడికిళ్ళతో ఇసుకను పోస్తూ లోతైన గంగ నీటి వెల్లువకు అడ్డంగా ఆనకట్ట కట్టే ప్రయత్నం చేస్తున్నాడు. అది చూసిన యవక్రీతుడు నవ్వుతూ "నువ్వు నూరేళ్లు నిండిన ముసలివాడవి కదా, కృశించి ఉన్నావు. ఎందుకు అసాధ్యమైన లక్ష్య మందు ఆసక్తి చూపి మందబుద్ధివైనావు. ఈ ఆనకట్ట ఎప్పటికీ పూర్తి కాగలదు" అన్నాడు. ఇంద్రుడు దానికి నేను నీలాగే అసాధ్యమైన లక్ష్యం కోసం కృషి చేస్తున్నానని తన నిజరూపం చూపాడు .

వృథాప్రయాసపడటం మాను అని యవక్రీతుడికి మరలా ఇంద్రుడు చెప్పగా "నా కోరిక తీరకుండా నా తపస్సు విరమించను, నా కోరిక తీర్చు" అన్నాడు యవక్రీతుడు .

ఇంద్రుడు అతడు కోరిన వరం ఇచ్చాడు. తాను సాధించిన విజయాన్ని గురించి యవక్రీతుడు తండ్రి భరద్వాజుడికి చెప్పగా అతడు కొడుకు గర్వాన్ని సహించక " దేవ గీతలు"గా ప్రసిద్ధాలైన పద్యగాథల భావాన్ని కొడుకుకు వివరించాడు. " బాలధి అనే మునిశ్రేష్ఠుడు తన కొడుకు మరణానికి పరితపించి భయంకరమైన తపస్సు చేసి దేవతలను మెప్పించి చిరంజీవి అయిన పుత్రుడిని పొందాడు. అతడి పేరు మేధావి. మేధావి ఆయుష్షు కలవాడినన్న గర్వంతో మునులను లక్షపెట్టక విచ్చలవిడిగా తిరుగసాగాడు.

ఒకరోజు ధనుషాక్షుడు అనే తపస్విని లక్ష్యం చేయక పొగరుబోతుగా మాట్లాడగా ఆ తపస్వి ఆగ్రహించి మేధావిని యముడింటికి పంపాడు

ఎలాంటివారికైనా వారికైనా గర్వం చెడ్డది, క్షణంలో కాల్చేస్తుంది. గర్వం వదిలినవాడే మంచివాడు . కాబట్టి నువ్వు అహంకారాన్ని వదిలి, కోపం లేనివాడివై, శాంతస్వభావులైన రైభ్యుడి కొడుకులపట్ల అసూయ లేనివాడవై ఉండు" అని కొడుకుకు భరద్వాజుడు చెప్పాడు. యవక్రీతుడు తండ్రితో నాకు రైభ్యుడు నీతో సమానుడు, అలాగే చేస్తానని సమాధానం చెప్పాడు కానీ ఋషుల సభలలో తన పాండిత్య ప్రకర్ష ప్రదర్శింపసాగాడు.

ఒకరోజు యవక్రీతుడు రైభ్యుడి ఆశ్రమానికి వెళ్లి పరావసుడి భార్య, రైభ్యుడి కోడలు అయిన కృష్ణ సౌందర్యానికి మోహితుడై ఆమెకు తన కోరిక తెలిపాడు. కృష్ణ కాదంటే ముని శాపమిస్తాడనే భయంతో అంగీకరించినట్లు నటించి వేగంగా మామగారి దగ్గరకొచ్చి జరిగింది చెప్పి దుఃఖించింది. రైభ్యుడికి యవక్రీతుడిపై పట్టరాని కోపం వచ్చింది. తాను శిఖ నుండి ఒక జడను లాగి అగ్నిహోత్రంలో వేల్చాడు. దాని నుండి కోడలి కంటే అధిక సౌందర్యం గల సుందరాంగి వచ్చింది. మరొక జడను పీకి హోమంలో వేశాడు. భయంకరమైన రాక్షసుడు వచ్చాడు. ఆ ఇద్దరు రైభ్యుడికి నమస్కరించి కర్తవ్యాన్ని శాసించమనగా దుష్ట

మన
పురాణాలు

# యవక్రీతు చరిత్ర

సంస్కృతి

స్వభావం కలిగిన యవక్రీతుడిని సంహరించమన్నాడు.

ముందుగా ఆ యువతి మదనతాపంతో ఉన్న యవక్రీతుడి దగ్గరకు చేరి అతని చేతిలో ఉన్న కమండలాన్ని సంగ్రహించింది. కమండలం పోగొట్టుకొని అతడు అపవిత్రుడయ్యాడు. అతడు తపశ్శక్తి నశించింది . రాక్షసుడు ఆలశ్యం చేయకుండా అతన్ని ఎదుర్కొన్నాడు. ఆ రాక్షసుడికి భయపడి యవక్రీతు పారిపోయి నదులలో, సరసులలో ప్రవేశించగా అవి



ఎండిపోయాయి. తన తండ్రి యజ్ఞశాలలో దాక్కున్నాడు. ఆ రాక్షసుడు యవక్రీతును వెంటాడి క్రూరంగా అతన్ని చంపాడు. అడవి నుండి ఆశ్రమానికి వచ్చిన భరద్వాజుడు దుఃఖిస్తూ " రైభ్యుడు ఎక్కువ కోపం కలవాడని నీకు నేను ముందే చెప్పాను కదా. ఆ ముని ఆశ్రమం వైపు కూడా వెళ్లవద్దని హెచ్చరించాను కదా. నీవు నా మాట వినలేదు. గర్వం కలవాడికి మంచి బుద్ధి కలుగుతుందా" అని యవక్రీతుడికి అగ్ని సంస్కారం చేశాడు. పుత్ర శోకానికి తాళలేక అదే చితిలో పడి దేహాన్ని త్యజించాడు.

బృహద్యుమ్నుడు అనే రాజు సత్రయాగం చేయ సంకల్పించి రైభ్యుడి కుమారులను ఋత్విజులుగా ఎన్నుకున్నాడు. వారు కూడా తమ తండ్రి అనుమతితో ఆ యజ్ఞాన్ని జరిపిస్తున్నారు. ఒకరోజు పరావసుడు వేకువ చీకటిలో తన ఆశ్రమానికి వస్తూ ఎదురుగా వస్తున్న రైభ్యుడిని క్రూరజంతువనుకొని తన ప్రాణాలు కాపాడుకోవడం కోసం అతడిని చంపాడు. తాను చంపింది తన తండ్రిసె అని పరావసుడు తెలుసుకొని ఎంతగానో దుఃఖించి తండ్రి శవానికి అగ్ని సంస్కారాలు నిర్వర్తించి, బృహద్యుమ్నుని సత్రయాగశాలకు వచ్చి తాను చేసింది అన్నగారికి చెప్పాడు. అర్థావసుతో పరావసుడు " ఈ సత్రయాగాన్ని నువ్వు ఒక్కడివే చేయలేవు. నేను ఒక్కడినే అయినా నిర్వహించగలను. కనుక నువ్వు నా బదులుగా బ్రహ్మహత్యా పాపం పోగొట్టే వ్రతాన్ని చెయ్యి" అని చెప్పాడు. దానికి అర్థావసుడు అంగీకరించి వ్రతాలు చేయసాగాడు. పరావసుడొక్కడే సత్తయాగాన్ని నిర్వహిస్తున్నాడు. అర్థావసుడు బ్రహ్మహత్యా పాపం తొలగటానికి పరిహార వ్రతాలు చేసి సత్రయాగాన్ని

# యవక్రీతు చరిత్ర



నిర్వహించడానికి రాగా అతడిని చూసి పరావసుడు బృహద్యుమ్న రాజుతో " ఓ రాజా! ఈ ఋషి యాగశాల ప్రవేశించుటకు యోగ్యుడు కాడు. ఇతడు శుభకార్యాలను వదిలి బ్రహ్మ హత్యా పాతకాన్ని పరిహరించే వ్రతాలు చేస్తున్నాడు" అని చెప్పాడు. రాజు అనుచరులు అర్ధావసుడిని లోనికి ప్రవేశించనీయక అడ్డుకోగా అతడు బ్రహ్మహత్య చేసింది తాను కాదని పరావసుడే తండ్రిని చంపాడని, అతడి పాపాలు పోవడం కోసం తాను నోములు నోచానని చెప్పాడు. అతడి సత్యమైన మాటలకు దేవతలు "పాపరహితుడివైన అర్ధావసు మహర్షీ! నీ తమ్ముడు చేసిన పాపాలను తొలగించటానికి పూనుకున్న ధర్మాత్ముడివి నువ్వు. నీవు చేసిన వ్రతాలు గొప్పవి. నీకు ఇష్టమైన వరాలు కోరుకో, ఇస్తాం" అన్నారు. అర్ధావసుడు తన తండ్రి, భరద్వాజుడు, యవక్రీతుడు తిరిగి బ్రతకాలని, పరావసు చేత తండ్రి చంపబడిన దోషం పరిహరించబడాలని వరాలు కోరుకున్నాడు. దేవతల దయవలన రైభ్య భరద్వాజ యవక్రీతులు తిరిగి బ్రతికారు.

యవక్రీతుడు అప్పుడు దేవతలతో "నేను వివిధ శాస్త్రాలను, వేదాలను ఎరిగినవాడను. సమస్తవ్రతాలు దీక్షతో ఆచరించినవాడిని. కాని ఈ విధంగా రైభ్యుడి చేత ఎలా సంహరించబడ్డాను, నాకంటే రైభ్యుడికి ఎక్కువ శక్తి ఎలా వచ్చింది" అని అడిగాడు. దానికి దేవతలు "గురువుకు సపర్య చేస్తూ ఎంతో ప్రయాసకోర్చి అభ్యసించిన విద్యలు ఎక్కడైనా శోభిస్తాయి కాని గురుముఖతః అభ్యసించకుండా ఆర్జించిన విద్యలు ఎక్కడైనా శోభిస్తాయా? నీవు గురుముఖతః వేదాది విద్యలు పొందలేదు. వేరే విధంగా ఆర్జించడం వల్ల అవి శక్తివిహీనాలయ్యాయి. గురువు సంతోషించేటట్లు రైభ్యుడు విద్యనభ్యసించడం వలన అతడికి గొప్పతనం కలిగింది" అని చెప్పి స్వర్గానికి వెళ్ళారు.

ఈ కథ విద్యను ఎలా అభ్యసించాలో తెలియజేస్తుంది. విద్యను గురుముఖతః నేర్చుకోవాలని తెలుపుతుంది. కష్టపడకుండా లభించిన విద్య అయినా సంపద అయినా అహంకారాన్ని కలిగిస్తాయి. తల్లిదండ్రులు మేలుకోరి చెప్పిన మాటలను తప్పక పాటించాలి. అహంకారం ఎప్పుడూ అనర్థహేతువే. ధర్మం, సత్యాన్ని ఆచరించిన వారికి తప్పక మేలు కలుగుతుందని ఈ కథ తెలుపుతుంది .

(ఇంకా ఉంది )

దసరా
కవితల పోటీలో
గెలుపొందిన
కవిత

బహుమతి
పొందిన
కవిత

# ఆమె..!

అండాన్ని పిండంగా మార్చి
గండాలెన్నో అధిగమించి
రుధిరాన్ని చిందించి..
మరణపు అంచున నిలబడి
నన్ను నేలకుపరిచయంచేసింది ఆమె..!

క్షీరాన్ని పట్టి.. సారాన్ని పెంచి..
భారాన్ని మోసి..
బ్రతుక్కిబాసటగా నిలిచింది ఆమె.!

ఉషోదయానికి సలాం కొట్టి
వెలుగు దివిటీ చేత పట్టి
వంటింటి గిన్నెల్లో మనోహరమైన
సంగీతాన్ని ఆలపిస్తుంది.
ఎద గదిలో ఉబికిన లావా
అక్ష ద్వయం
వెంటపరుగులెడుతుంటే..
చీర కొంగులో
దుఖఃసంద్రాన్ని దాచుకున్న
స్థితప్రజ్ఞతకు చిరునామా ఆమె..!

తన ఆశల్ని త్యాగం చేసి
ఆకాంక్షల్ని ఆవిరి చేసి
రక్తం పంచిన గువ్వలకు
వెండి బువ్వనందించేందుకు
ఎన్నో వెన్నెల రాత్రుల్ని కోల్పోయింది ఆమె.!
బిడ్డల్ని అడ్డాల్లో మోసి
గడ్డాలు వచ్చాక మురిసి
సరి జోడు గువ్వతోజతకలిపి
మొగ్గతొడిగిన
తన  వంశాంకురాన్ని చూసి
పుచ్చ పువ్వులా
స్వచ్ఛంగానవ్వుతుందిఆమె!

డాలర్ల వేటలో పడి
రెక్కలొచ్చిన గువ్వలు
దిక్కుల్లోకి ఎగిరిపోయి
వృద్ధ విహంగాల గూట్లో తనని బంధిస్తే..
రెక్కలు తెగినజటాయువులా రోదిస్తూ..
కొన్ని మాటల మూటలువిప్పి
మమతలుపంచే తోడు కోసం
బిక్కుబిక్కుమంటూ
దిక్కులేని పక్కిలా
ఎదరు చూస్తుంది ఆమె.!!

కోరాడ అప్పలరాజు

జ్ఞాపకాలు

# గుర్తుకొస్తున్నాయి ..

1950-75 లో పుట్టిన వాళ్ళు ఒక ప్రత్యేక తరానికి చెందిన వాళ్ళం. చాలా సాధారణ స్థాయి బళ్ళో చదువుకున్నా, దాదాపు ఆ తరం వాళ్ళు అన్ని విషయాలలో నిష్ణాతులుగా కనిపిస్తారు. ఆంగ్ల మాధ్యమంలో చదువుకోకున్నా, ఆ భాష మీద ఉండే పట్టు అమోఘం. ఒక్క ఆంగ్లమే కాదు చదువుకొన్న ప్రతి విషయంలో ఎంతో ప్రతిభ చూపించేవాళ్ళు లెక్కలు, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రం ఇంకా అనేక విషయాలు ఎంతో శ్రద్ధతో నేర్చుకునేవాళ్ళు.పోటీ చాలా ఎక్కువ ఉన్న ఈ రోజుల్లో అదేమంత గొప్ప విషయంగా కనపడకపోవచ్చు, కానీ ఆనాడు ఉన్న సామాజిక -ఆర్థిక పరిస్థితులకు సాధించింది చాలా ఎక్కువ అనే చెప్పుకోవాలి.
దాదాపు ప్రతీ కుటుంబంలో కనీసం నల్గురు నుండి ఆరుగురు పిల్లలు ఉండేవాళ్ళు. ఇంత పెద్ద కుటుంబం కేవలం తండ్రి సంపాదన పైనే ఆధార పడేది... అంటే అందరికీ కడుపునిండా తిండి దొరకటమే కష్టం అయ్యేది.

పొద్దున్నే చద్దన్నం, మధ్యాహ్నం మామూలు భోజనం ఉండేది. రాత్రికి కూడా అంతే.
పండగ రోజుల్లో మాత్రం కాస్త ప్రత్యేకంగా ఉండేది. బొగ్గుల కుంపటిలోనో, కట్టెల పొయ్యిలోనో వంటలు చేసి, ఇంత మంది పిల్లలను పెంచిన ఆ నాటి తల్లుల ఋణం ఎంత ఇచ్చినా తీర్చుకోలేరు .దాదాపు అందరం దుంపల బడిలోనో ప్రభుత్వ ఉచిత పాఠశాలలోనో చదువుకొన్న వాళ్ళే. చాలా మంది డిగ్రీ చదువులకు వెళ్లేవరకూ చెప్పులు లేకుండా నడిచిన వాళ్ళే. ఆ రోజుల్లో చాలా సాధారణంగా ఉండేది. బడి చదువులు అయిన వెంటనే తల్లి-దండ్రులు తమ బిడ్డలకు ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగం వస్తే చాలు అనుకునేవాళ్ళు.
ఆ రోజులల్లో ప్రభుత్వ డిగ్రీ చేసి PG చేసిన వాళ్ళు తక్కువే.ఆ తరం వాళ్లకి సినిమా, రేడియో తప్ప వేరే వినోదం ఉండేది కాదు. మూడు అణాలు ఇచ్చి తెరకు దగ్గరగా కూర్చొని చూసిన సినిమాలు ఎన్నో. అదీ కాకుండా, రేడియోలో పాత కొత్త పాటలు వినటం ఎంతో ఇష్టంగా ఉండేది. ఘంటసాల వెంకటేశ్వరరావు, పిఠాపురం నాగేశ్వరరావు , మాధవపెద్ది సత్యం, సుశీల, లీల, జిక్కీ గార్లు పాడిన తెలుగు పాటలు అంటే పడి చచ్చేవాళ్ళు . ఇక హిందీ పాటల విషయానికొస్తే, పాటల ట్యూన్ ని బట్టి సంగీత దర్శకులెవరో చెప్పేవాళ్ళు . SD బర్మన్, నౌషాద్, మదన్ మోహన్, శంకర్ జైకిషన్, లక్ష్మీ కాంత్ ప్యారేలాల్,కళ్యాణ్ జీ ఆనంద్ జీ ... ఒకరేమిటి, ఎన్ని పేర్లు చెప్పుకోవాలో తెలియదు. ఈ సంగీత సామ్రాట్టులు అందించిన పాటలు ఈనాటికీ శ్రోతల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉన్నాయి.

ఆ తరం వాళ్ళకు ఉన్న మరో వినోదం పగలు గూటిబిళ్ల గోళీలాట ఏడుపెంకులాట బుచ్చులాట రాత్రికి హరికథలు బుర్ర కథలు నాటకాలు చూడటం ఇదే వినోద కాలక్షేపం. ఈ నాటికీ దాదాపు అందరూ 48-70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వాళ్ళే అయ్యుంటారు ..అయినా ఉత్సాహం ఏమాత్రం తగ్గక ఇంకా యువకుల్లా కనిపిస్తున్నవాళ్ళే . ఈ వయసులో కూడా చిన్నప్పటి స్నేహితులను పేరు పేరునా గుర్తుంచుకొని పిలుస్తున్న వాళ్ళే .

వాళ్ళల్లో మీరు ఒకరైఉండి,ఆ తరానికి మీరు చెందిన వాళ్ళైతే , ఇంకేముంది , కాగితం కలం పట్టండి , మీ జ్ఞాపకాలన్నీ పోగేయ్యండి . మీ చిన్ననాటి తమాషా సంఘటనలు , తీయని మధురానుభూతులు , మీ అందమయిన ఫోటోలు మాకు పంపండి ప్రచురిస్తాం . ఉత్తమ జ్ఞాపకాల దొంతరకు బహుమతి కుడా ఉంది సుమా !

ఫ్యామిలీ సీరియల్

# విధి విన్యాసం

సీరియల్

## సీరియల్



రాయప్రోలు సుజాతా ప్రసాద్

ఆ రాత్రి మళ్ళీ నిద్ర దూరమయింది. ఇదేమి చిత్రం! రజని నా దగ్గర నిజం దాచినంత కాలం నాకు ఏమీ తెలియలేదు. కానీ రామిచెప్తున్న విషయాలు అతని నీచత్వానికి పరాకాష్ట! రజని అనుభవిస్తున్న నరకానికి నగ్న చిత్రాలు. ఆడదాని బతుకు మగవాడు అదీ మొగుడిగా ఎంత దిగజార్చగలడో చెప్పిన జుగుప్సాకర దృశ్యాలు. అతన్ని మార్చేందుకు, ఆ బంధం నిలబెట్టుకునేందుకు తను చేసే ప్రయత్నాలు పూర్తయాయో లేదో, తెలీదు.

రజని ఇక తీసుకోబోయే స్టెప్ ఏంటో నాకు తెలీలేదు. తనని కంటాక్ట్ చేయాలనిపించేది. కానీ తనకి నచ్చని పని అని మానేసేదాన్ని. ఆధైర్యానికి, ఆ పోరాటానికి, మనసులోనే ఎంతో అభినందించేదాన్ని..

ఫ్యామిలీ సీరియల్

# విధి విన్యాసం

సీరియల్

**జరిగిన కథ**

రజనీ గురించి శుభవార్త విన్న విజయ తమ పరిచయం జ్ఞాపకం చేసుకుంటుంది. ... ఇద్దరు పిల్లల తల్లి విజయకు, టెంత్ చదివే రజనీకి స్నేహం ఏర్పడుతుంది. ఆవయసులో రజని ప్రేమలో పడడం విజయకు నచ్చదు. తను ప్రేమించిన మధు గురించి, తన ఫ్యూచర్ ప్లాన్స్ గురించి చెప్పి విజయను కన్విన్స్ చేస్తుంది రజని. కొన్ని సంవత్సరాల పాటు ఇద్దరిమధ్య కమ్యూనికేషన్ ఉండదు. తరువాత ఒకే మండలంలో టీచర్స్ గా కలుస్తారు. రజనీకి విజయ పిల్లలు శివ, అంజు అంటే చాలా ఇష్టం. రజనీకీ శ్రీ ధన్య, శ్రీ నిధి ఇద్దరు పిల్లలు. ఆమె భర్త మధు పెద్దగా ఎవరితోనూ కలవడు. అతనికి యాక్సిడెంట్ అయి ట్రీట్మెంట్ తీసుకుంటాడు. శివ, విజయల మధ్య బంధాన్ని చూసి తనకూ ఒక బాబు ఉంటే బావుండును అంటుంది విజయతో రజని. విజయ ఇంట్లో ఇంజనీరింగ్ చదువుతున్న మరిది కూతురు రేణు ప్రేమలో పడి అతన్నే చేసుకుంటానంటుంది. విజయ, రఘు నచ్చచెప్పినా వినదు. రజనీ చిన్నపుడే పెళ్ళి చేసుకుని బావుంది కదా అని ఆర్గ్యూ చేస్తుంది. ఆ మాటలు తలుపు అవతల నుంచి విన్న రజనీ బాధపడి తన జీవితం గురించి రేణూ కి ఉత్తరం వ్రాస్తుంది. .ఆ ఉత్తరంలో రజనీ సంసారం మధు వలన ఎంత నరకమైందో తెలుస్తుంది. రజని, తను ఆఖరి పోరాటం చేస్తానని, కొన్నాళ్ళు ఫోన్ కి దొరకనని వ్రాస్తుంది. విజయ చాలా బాధపడుతుంది. ఆ ఉత్తరం రేణులో మార్పు తెస్తుంది.**ఇక చదవండి**

రోజూ మెడిటేషన్ చేసేటపుడు తనకు మంచి జరగాలి, తను ప్రశాంతంగా ఉండాలని పాజిటివ్ ఎనర్జీని పంపేదుకు ప్రయత్నించేదాన్ని. రెండు మూడు సార్లు తన స్కూల్ కి వెళ్ళి దూరంనుంచి తనని చూసి వచ్చాను. రంగు తగ్గిపోయి, కళ,కాంతి లేకుండా కనిపించింది. జీవితం మొత్తం అనుభవించాల్సిన కష్టాన్ని. ఒక్కసారిగా తన మీద విధి కుమ్మరించేస్తోందా అనిపించింది. విధి ఆడే వింత ఆట ఎవరికి అర్ధమవుతుంది?

కాల ప్రవాహం ఎప్పుడూ ఒకవైపే ఉండదు. రజని గురించిన బాధ లో కొట్టుకుపోతున్న నాకు మళ్ళీ నా జీవితంలోకి ఆనందం బాధ్యత రూపంలో ప్రవేశించింది. అంజు నెల తప్పింది. దాంతో ఒక్క సారిగా మా ఇంటికి, మా మనసులకి కొత్త సందడులు వచ్చాయి. కొత్త ఊహలు, కొత్త ఆశలు చివురించాయి. కానీ అంజు ఆరోగ్యం సరిగ్గా లేదు. దానికి బెడ్ రెస్ట్ చెప్పడంతో ఐదవ నెలలోనే దాన్ని పురిటికి తీసుకొచ్చాం. రేణు హడావుడి కి హద్దు లేకుండా పోయింది.

మా అత్తయ్యగారు అమ్మ కూడా మనుమరాలి మీద మమకారంతో పిలవగానే సాయంగా వచ్చి ఉన్నారు. వాళ్ళ రాకతో మా అందరికీ ధైర్యం పెరిగింది. ఇంటికి అంజుని చూడడానికి వచ్చే స్నేహితులు, బంధువులతో ఇల్లంతా సందడిగా అయిపోయింది.అందరూ వచ్చి వెళుతుంటే ఒకసారి అంజు అడిగింది "అమ్మా! అందరూ వస్తున్నారు. రజని అక్క రాలేదేం అని. నేను రజని గురించి దానికి చెప్పాను. "అమ్మా! అక్క తను అనుకున్నది పూర్తి చేసి తొందరలో వస్తుందమ్మా! నిన్ను కలియకుండా తను మాత్రం ఉండగలదా?" అని ధైర్యం చెప్పింది.




# విధి విన్యాసం

సీరియల్

ఒక్కసారిగా రోజులు చాలా బిజీ గా, తొందరగా గడిచిపోయాయి. తొమ్మిదవ నెల వచ్చినప్పటి నుంచి నేను మెడికల్ లీవ్ పెట్టి ఇంట్లోనే ఉన్నాను. దానికి నార్మల్ డెలివరీ అవాలని అయితే బావుంటుంది అనుకున్నాను కానీ, సిజేరియన్ అయింది. చిన్న మల్లెమొగ్గలాటి పాప పుట్టింది. మా ఆనందానికి అవధులు లేవు. శివ కూడ వచ్చి మేనకోడలిని చూసి సంతోషపు వరదయ్యాడు.. అందరికీ మెసేజ్ పెడుతున్నపుడు రజనీకి కూడా పెట్టాను.

నువ్వు ఆడించిన చిన్న పాప అంజు మరో బుజ్జి పాపకి జన్మనిచ్చి అమ్మ అయింది" అని. చాలా రోజుల తర్వాత రజని ముక్తసరిగా కాకుండా రిప్లై మనస్ఫూర్తిగా ఇచ్చింది. అంజు అమ్మ అయింది ఆనందం!! మా మేడమ్ అమ్మమ్మ అయినందుకు పరమానందం. !!! అని రాసింది. నేను వెంటనే మరి" ఈ అమ్మమ్మని, మనుమరాలిని ఎప్పుడు చూసేందుకు వస్తావు? "అని పెట్టాను. "తొందర్లోనే" అని సమాధానం వచ్చింది. నేను పొంగిపోయాను.ఎన్నాళ్ళ తరువాత రజని దగ్గరనుంచి మంచి మెసేజ్ వచ్చింది. రజని అజ్ఞాతవాసం ముగిసి పోతోందని, మళ్ళీ మా మధ్య కమ్యూనికేషన్ తొందరలోనే బలంగా పుంజుకుంటుందని నమ్మకం వచ్చింది.

అంజుకి 11 రోజుల నీళ్ళపోత అయినాక స్కూల్ కి వెళ్ళడం ప్రారంభించాను. మార్నింగ్ సెక్షన్స్ కాబట్టి ఓ పూట అంతా ఇంట్లో ఉన్నట్లుండేది., పాపను నెలకో రోజు తక్కువ చేసి ఉయ్యాలలో వేయడం, వియ్యాలవారు రావడం మర్యాదలు అన్నీ బాగానే జరిగిపోయాయి.

నేను స్కూల్ కి వెళ్ళిన పదిహేను రోజుల్లోనే మళ్ళీ వేసవి సెలవులు వచ్చాయి. మనుమరాలు నన్ను అసలు ఇబ్బంది పెట్టలేదు అని అంజుతో అనేదాన్ని. ఒకరోజు రజని దగ్గరనుంచి ఓ మెసేజ్ వచ్చింది.

"మేడమ్! రేపు మధ్యాహ్నం మూడు గంటలకి రాగలరా? నాలుగయిదు గంటలన్నా ఉండాలి.. ఇంటికి రాగలరా? మీతో మాట్లాడే పని ఉంది. " అని అడ్రస్ పెట్టింది. కలక్టరేట్ దగ్గర ఆఇల్లు. ఊరికి ఈ చివర మేముండేది. ఊరికి ఆ చివర రజని వాళ్ళ ఇల్లు. అంత సేపు నేను వెళితే ఫర్వాలేదా? అని అంజుని,అడిగాను. అత్తయ్యగారు, అమ్మ.. అంజు, రేణు. ఆయన అంతా ధైర్యంగా వెళ్ళి రమ్మనే చెప్పారు. నా మనసు కూడా ఎన్నాళ్ళ తరువాతో కలియబోతున్న నా ప్రియ నేస్తాన్ని తలుచుకుని చాలా ఉద్వేగంతో నిండిపోయింది. మధ్యాహ్నం మూడయేసరికి ఆ ఎడ్రస్ కి వెళ్ళాను. రజని కూడా ఎక్కడి నుంచో అప్పుడే వచ్చినట్లుంది. తాళం తీస్తోంది. నేను రజనీని చూసి నివ్వెర పోయాను. అంత నల్లగా, కంపలా అయిపోయింది. నన్ను చూడగానే" చాలా రోజులయింది చూసుకుని.

రండి మేడమ్! అని లోపలికి ఆహ్వానించింది. ధన్య, నిధి ఏరి? కనపడడం లేదు! జంట సిరులని చూస్తాననుకున్నాను" అన్నాను కాస్త నిరాశగా! నేనే వాళ్ళని అమ్మదగ్గర దింపి వచ్చాను.

మనం ఫ్రీగా మాట్లాడుకోవాలని.. మేడమ్! ప్లీజ్! ఒక్క టెన్ మినిట్స్ టైమ్ ఇస్తారా? ఇప్పుడే స్నానం చేసి వస్తాను. చాలా చిరాగ్గా ఉంది." అంది. " సరే! దానికి ఇంతలా మొహమాట పడడ మేమిటి? వెళ్ళు. ఇక్కడ పుస్తకాలున్నాయిగా చూస్తాను." అన్నాను.

. టేబిల్ మీదున్న కాగితాలు తీస్తుంటే " సీతా – శకుంతల – రంభ –ద్రౌపది,నేటి యువతులెంతో మంది, విద్య నేర్చినా–గద్దెనెక్కినా, అన్ని రంగాలలోనూ ఉన్నా, యుగాలపూర్వం ఇదే కథ! యుగయుగాలుగా అదే కదా!! అణచివేతలు – ఆక్రందనలు, ఎదురు తిరిగితే చావుదెబ్బలు!!" స్త్రీ జీవితం ఉగ్రవాదం" మీద తను రాసిబహుమతి పొందిన కవితలో భాగం. అప్పుడు తన కలం రుధిరం

ఫ్యామిలీ సీరియల్

# విధి విన్యాసం

సీరియల్

చిందించింది అనుకున్నాను గానీ అవి తన రక్తాశ్రువుల అనుభవమని తెలియలేదు.

సరిగ్గా పదే పది నిమిషాలలో తలారా స్నానం చేసి వచ్చింది రజని. రాగానే నా దగ్గర కొచ్చి కాళ్ళకి దండం పెట్టింది. “ శుభం భూయాత్” అని ఆశీర్వదిస్తూనే అరే! ఇదేమిటి? లే!లే!” అంటూ లేపాను. పక్కన కూచోబెట్టుకున్నాను.

“ఇప్పుడు చెప్పు! ఎలా ఉన్నావు? ఇన్నాళ్లు అసలు మాటల్లేకుండా ఎలా ఉండగలిగావు? నేనెంత తల్లడిల్లి పోయానో తెలుసా? నువ్వెంత మధనపడి ఆ నిర్ణయానికి వచ్చి ఉంటావో ఊహించగలిగినా ఈ బాధ మాత్రం అంతే! అన్నాను. రజని కాసేపు ఏం మాట్లాడకుండా అరచేతుల్లోకి చూసుకుంటూ ఉండిపోయింది.

ఏముంది మేడమ్ ఈ చేతుల్లో? ఈ రేఖల్లో? మాయ ! మంత్రం! లేదా మనుష్యుల మనసులు కాలక్రమేణా మారిపోయినట్లు ఈ గీతలు కూడా మారిపోయి వక్రంగా అయిపోతాయా? నా చేతులలో గీతలే నా బతుకులో వంకరటింకరలకి కారణమని మా మామ్మ మొన్న అంటుంటే.... చేతుల్లో గీతలు, నుదుటి మీద రాతల్ని కూడా చదివేస్తుంటే, ఏం చెయ్యాలి మేడమ్?” విరక్తిగా నవ్వింది రజని.

ఛ! ఊరుకో! పెద్దావిడ ఏదో ఛాదస్తంగా అంటే నువ్వు పట్టించుకోవడం ఏంటి?” అన్నాను. “ “ఉహూ! ఒక్క మా మామ్మే అయితే నేనూ వదిలేద్దును. పట్టించుకోపోదును. కానీ, అయినవాళ్ళు, కాని వాళ్ళు, కన్నవాళ్ళు, కావల్సినవాళ్ళు అందరూ ఇదే భావాన్ని వేరు వేరు పదజాలంతో ప్రయోగిస్తున్నారు.

నా దురదృష్టం మీద నాకే నమ్మకం కలిగేటట్టు చేయడంలో చాలా వరకు విజయం సాధించేసారు.” నిరాశగా అంది. “వద్దు! రజని ! నువ్వు బలహీన పడకు. నీ మీద నీకు విశ్వాసం ఎప్పుడూ చెదరకూడదు. మన మీద మన థాట్ పవర్ బాగా పని చేస్తుంది తెలుసా? నువ్వెంత పాజిటివ్ గా ఆలోచిస్తే అంతగా నీ జీవితం బావుంటుంది” అన్నాను. “దానికేం తక్కువ లేదు.

ఇన్నాళ్ళు ఈ యుద్ధం ఎలా చేసాననుకున్నారు? ఆ శక్తి తోనే! ఇక అంతా అయిపోయింది. యుద్ధమూ లేదు. గెలుపు ఓటమీ లేదు. ఆ స్థితికి వచ్చేసాను.” అంటే ? అసలు జరిగిందేమిటో చెప్పకపోతే, ఇలా యుద్ధం లేదు. గెలుపోటమిలు లేవు లాటి మాటలు మాట్లాడితే ఏమి అర్ధమవుతుంది?”

“ కడవరకూ నీ తోడుంటానని, కనుపాపగ నిను కాచుకొనెదని, బాసలు చేసి–ఆశలు చూపి, బ్రతుకును చిందరవందర చేసి, తనువూ – మనసూ – వ్యక్తిత్వాన్ని, సంపాదననీ సర్వస్వాన్ని, కడతేర్చె అతి కరకు కథ యుగయుగాలుగా ఇదే కదా! “ తన కవితని పూర్తిగా చదువుతూ పేలవంగా నవ్వింది. నా కథలో పైవాడు స్క్రీన్ ప్లే, దర్శకత్వం చాలా భిన్నంగా చేసాడు. అతను మొదటిసారి పెళ్ళికి ముందే తన లోపాలు చెప్పమన్నపుడు అప్పుడప్పుడు బిజినెస్ పరంగా స్నేహితులతో కలిసి ఒక చిన్న పెగ్ తీసుకుంటానన్నాడు. నాకు చాలా భయమని, నచ్చదని చెప్పాను.

” నాకు అది అలవాటు కాదు, వ్యసనం కాదు. ఒక అవసరమే అనుకో!” అంటే గుడ్డిగా నమ్మాను. కానీ పెళ్ళయాక తెలిసింది.... ఎంత కొంచెం తాగినా ఆ సాహచర్యం సహించలేనిదని. నేను దూరం పెడితే భరించలేకపోయేవాడు.” ఒక్క క్షణం మౌనంగా ఉంది.

నాకు చదువంటే ఇష్టం, అంటే చదివిస్తానన్న వాగ్దానానికి పొంగిపోయాను కానీ దానికి నీ వంతు సహకారం ఎంత వరకు ఇస్తావు అని అడగలేదు, అడగాలని తెలియలేదు. కాలేజీలో జాయిన్

ఫ్యామిలీ సీరియల్

# విధి విన్యాసం

సీరియల్

అయితే చేసారు కానీ ఆ చదువు టెన్షన్ అంతా నాదే! కోడలిగా గానీ, భార్యగా గానీ నా బాధ్యత ఏదీ ఏ నిమిషమూ నేను వదలకూడదు. ఈ ట్రిపుల్ యాక్షన్ వలనే కాలేజీలో ఒక మంచి నేస్తాన్ని కూడా సంపాదించుకోలేక పోయాను.

హైస్కూలులో నాతో చదివిన స్మిత తప్ప మరో స్నేహితురాలే నాకు లేదు. ఉదయం సాయంత్రం కూడా వంటింట్లో ఉండాల్సిందే! వంట ఆవిడే చేసేవారు. కానీ అంత సేపు అక్కడే ఉండి ఆవిడకి అసిస్ట్ చేయాల్సిందే. మధు తన పనులు అన్నీ ఈచ్ అండ్ ఎవ్విరిథంగ్ నేనే చేయాలని అంటే సంతోషంగానే చేసాను. అందరికీ ఇవ్వాల్సిన టైమ్ ఇచ్చేసి,నా నిద్ర టైమ్ తగ్గించుకునే చదువుకునేదాన్ని. ఆ వయసులో ఫిజికల్, మెంటల్ ఎనర్జీ లెవల్స్ చాలా బాగా ఉండేవి. కానీ పరీక్షలప్పుడు, అలసటగా ఉన్నపుడైనా వెసులుబాటు ఉండేది కాదు. మధు ఎప్పుడూ నా తరుపున వాళ్ళ వాళ్ళతో మాట్లాడింది లేదు.

పెద్దవాళ్ళ కోపతాపాలకి నా మనసు బాధ పడితే దాని ప్రభావం మధు తో గడిపే సమయం మీద పడితే S చిరాకుకి ఇక అంతు ఉండేది కాదు. ఇవన్నీ ఇలాగే ఉంటాయి రజనీ! పెద్ద వాళ్ళు కుదిర్చినదైనా, ప్రేమించి చేసుకున్న వివాహంలోనైనా, ఈ పరిస్థితి మారదు. కోడలు వస్తోంది అంటే, బాధ్యత పంచుకునేది, ఆర్ధికంగా ఎంతో కొంత పుష్టి చేకూర్చేది అని అత్త, మావలు, తన పాలిటి మధుకలశం అని భర్త !...........

ఇవన్నీ మీకు తెలుసా? అందరి జీవితాల్లోనూ ఇదే ఉంటుందా? మరి అలాటపుడు మీరు పెళ్ళాయక నేను బాగా చదువుకున్నానని మాత్రమే చెప్పకుండా పెళ్ళి తరువాత చదువుకోవడంలో ఉండే ఇబ్బందుల మీద ఎక్కువ ఫోకస్ చేసి చెప్పి ఉంటే రేణుకకి కాస్త భయం వచ్చేది ఏమో!

నేను ఒక్క నిమిషము మౌనంగా ఉండిపోయాను. “నిజమే రజనీ! నాకు నీ మీద ఉన్న ఇష్టం, గౌరవం వల్ల లక్ష్యం సాధించావనే చెప్పాను కానీ దానికోసం నువ్వు పడ్డ ప్రగుల్ గురించి ఎప్పుడూ నిన్ను అడగలేదు. ఎవరితోనూ చెప్పలేదు. అది సాధారణ విషయంగా ఇప్పుడు నేను మాట్లాడుతున్నాను. చూడు.

ఆడవాళ్లం ఎందుకిలాటి తప్పులు చేస్తాం? వైవాహిక జీవితంలో ఇవన్నీ కామన్ థింగ్స్! కానీ నువ్వు ఇలాంటి పరిస్థితుల్లోనూ చదువుకోవడం చాలా స్పెషల్! సారీ! రజని! వెరీ వెరీ సారీ! ఎవరితోనన్నా మాట్లాడుతున్నపుడు ముఖ్యంగా టీనేజర్స్ తో మాట్లాడేటప్పుడు ఎంత జాగ్రత్త పడాలి! నాకూ అర్ధమయింది. చిత్రమేమిటో తెలుసా? అంజుకి, శివకీ ఇలాగే చెప్పాను. కానీ రేణు.......

శివ, అంజు చిన్నప్పటినుంచి మీ చేతుల్లో పెరిగినవాళ్ళు. వాళ్ళకి మంచి చెడు విచక్షణ ఉంది. రేణు పెరిగిన వాతావరణం వేరు. వాళ్ళ తత్వాలకి హస్తిమసికాంతరం ఉంది. అయినా రేణు కూడా చాలా మంచి అమ్మాయే! కాబట్టే ఉత్తరమైనా పూర్తిగా చదివింది. మారింది. ఈరోజు మిమ్మల్ని క్రాస్ చేస్తూ మాట్లాడాను. వెరీ సారీ !నాకు మా డాడీ, మమ్మీ తరువాత ఆత్మీయులు ఎవరంటే మీరే! నా మంచిని మనసారా కోరేవారు, సలహా చెప్పే వాళ్ళు కూడా ఎవరన్నా ఉన్నారంటే అది మీరే! అందుకే ఎప్పుడూ మా అమ్మతో కూడ చెప్పలేని కొన్ని ఫీలింగ్స్ మీతో షేర్ చేసుకోగలననే, కానీ మాప్రేమ, పెళ్ళి, వివాహ జీవితం......ఈరోజు పరిస్థితి వీటి మధ్య క్రమ పరిణామం మిమ్మల్ని సాక్షిగా పెట్టుకుని ఒక్కసారి విశ్లేషించి చూడాలనిపించింది.

ఇందులో నా దోషాలేమైనా ఉన్నాయా? అని కూడా చూడాలి కదా? నాకు నిజం తప్ప మాట్లాడడం రాదని మీకు తెలుసు. మీ తీర్పు కూడా నిష్పక్షపాతంగా ఉంటుందని నాకు నమ్మకం ఉంది.

# విధి విన్యాసం

"తప్పకుండా నువ్వేమి చెప్పాలనుకున్నావో అన్నీ చెప్పు. నీ కష్ట కాలాన్ని నాతో షేర్ చేసుకుని అది మానసికంగా పెడుతున్న హింస బారి నుండి బయటపడు. "అన్నాను.

"నా కష్ట కాలానికి ఆరంభం అయితే ఉంది. అంత మయితే అవలేదు. ఇదంతా ఒకరోజు లోనో ఒకసంవత్సరం లోనో జరిగింది కాదు. ఒక క్రమ పరిణామం. ఇక అక్కడే ఉంటే ఆ ఫ్రెండ్స్ సర్కిల్ నుండి ఆ వ్యసనం నుండి తప్పించడం కష్టం అని నాకు జాబ్ కి కౌన్సెలింగ్ అయినపుడు నెల్లిమర్ల మండలం ఎంచుకున్నాను. బొబ్బిలి సైడ్ ఖాళీ ఉన్నా ఇక్కడ అడిగానని వాళ్ళ ఫాదర్ కి విపరీతమైన కోపం వచ్చింది. అందరం కోరుకునేదీ ఆయన మంచే కదా! ఇదొక ప్రయత్నం అని ఎంతలాగో నచ్చచెప్పాను. ఒకటే శాపనార్థాలు పెట్టారు. విజయనగరంలో డాడీ ఇన్ఫ్లుయన్స్ చేసి కలక్టరేట్ లో వెలుగు ప్రాజెక్టు లో వేయించారు.

ఫ్రెండ్స్ గోల ఉండదు కాబట్టి, అతను యమ్.బి.ఏ, నేను మరో పి.జి. చేయవచ్చని, ప్రశాంత జీవనం సాగించవచ్చని అనుకున్నాను. కానీ వ్యసన పరులకి "ఇందు గలరందు లేర"న్నట్లు ఎక్కడన్నా స్నేహితులు ఏర్పడతారని తెలుసుకోలేక పోయాను. నేను స్కూల్ కి వెళ్ళగానే తను ఆఫీసుకి కాకుండా షాప్ కి వెళ్ళిపోవడమే! జీతంలో నెల ఖర్చులకని తీసుకోవడం, అది పది రోజులలో అవగొట్టడం, ఇక అక్కణ్ణించి ఇంట్లో డబ్బులు మాయం చేయడం! బీరువాకి తాళం మరిచిపోతే, ఇక అతనికి పండుగే! మిగిలిన కాస్త విలువైన సామాను అమ్మ వాళ్ళింట్లో దాచాను నేనున్న ఏరియాలో దొంగ భయాలు ఎక్కువని అబద్ధం చెప్పాను. ధన్య ఎదురుగా నేను గట్టిగా మాట్లాడే దాన్నికాను. అదే అతనికి బలమయిపోయింది.

పిల్లి పిల్లల్ని ఏడిళ్ళు తిప్పినట్లు అస్తమానూ అద్దె ఇల్లు మార్చేదాన్ని. ఎక్కడున్నా ఏ వీధిలోను పరువు ఉంచేవాడు కాదు." ఊపిరి తీసుకోడానికి అన్నట్లు కాసేపు ఆగి మళ్ళీ ఆరంభించింది.

" ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే తాగని రోజులు చాలా కొద్దిగా ఉన్నా, ఆ రోజుల్లోనువ్వే నా పరదేవతవి అనేట్టు, ధన్య, నిధి తప్ప లోకం లేదనేట్టు ఉండేవాడు. ప్రతీ సారీ అతని యాక్షన్ కి పడిపోయేదాన్ని. అంతలా నటించేవాడు. మారతాడేమో అని ప్రతీసారి అనుకునేదాన్ని. ఇలాంటి ఆశ ప్రతీ సారీ మొగ్గ లేసేది.

(ఇంకా ఉంది )




# మా ఆవిడ టీవీ యాంకర్..

కథ

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

మీనా ముక్తేశ్వర్

సర్వ సుందరం... చాలా అందంగా రెడీ అయ్యాడు..ఒరేయ్ సుందు అంటూ..వచ్చాడు నందు

అబ్బా సుందు ఏమిట్రా సుందు.. సర్వ సుందరం అని పిలవరా.. అంటూ నవ్వాడు.. సుందరం..

ఏమిటి యమ సోగ్గా రెడీ అయ్యావుఏంటి కథ!ఆఫీసుకు సెలవు... హూ.. నీకేమిరా..పెళ్ళి కానీ బ్రహ్మచారివి.

ఏమీ లేకుండా ఈ విధంగా.. రెడీ అయ్యావా.. అంటూ ఒకరకంగా... కన్ను కొట్టి అడిగాడు నందుడు..

ఒరేయ్ నందు యాంకర్ లిచిత.. ప్రోగ్రాం వస్తుంది రా! అందుకు అంటూ నవ్వాడు

సుందరం.. ఏమిటి టీవీలో యాంకర్..లిచిత ప్రోగ్రాం వస్తుందని, టీవీ ముందు కూర్చోడానికి..అందంగా తయారయ్యావా!

ఒరేయ్ అర్జెంటుగా పెళ్లి చేసుకోరా చూడగా,చూడగా నీలో పెళ్లికి కావలసిన కళలు కనపడుతున్నాయి రా..

రాత్రి కూడా నువ్వు కారం పట్టించుకు వచ్చినట్లు,ఇంట్లో పప్పు రుబ్బినట్లు,ఇల్లు తుడుస్తున్నట్లు- - - ..కలలోకి వచ్చావురా.. ఖచ్చితంగా.. నీకు పెళ్లి జరిగిపోతుంది అంటూ నవ్వేసాడు నందుడు.. అంటూ ఉన్న నందు మాటలకు

ఒరే ఆపరా.. మూడు పాడు చేయకురా ఫ్రెండ్ వి...ఎంకరేజ్ చేయరా అంటూ ఉంటే,

అసలు ఏమిటి.. నీ.. ప్రేమ.. కథ.. తెలియదే అంటూ ఉన్న.. నందు మాటలకు..

ఒకరోజు.. మా అమ్మా,నాన్న అప్పుడు తిరుపతి వెళ్ళి ఉన్నారు కదా..! స్వామి వారి కళ్యాణం కోసం..

అదేరా నా కళ్యాణం జరగాలని స్వామివారి కల్యాణంలో..పాల్గొని, ఆ కోరికను విన్నవించుకు రావాలని.. రావాలని వెళ్లారు కదా.. ఆరోజు ఇలాగే సెలవు ఉంది..ఏమి తోచక...అమ్మ తయారు చేసి పెట్టిన, తేనె దిబ్బరట్టు తీసుకొని తింటూ,టీవీ పెట్టుకున్నాను.. ...ప్రోగ్రాం... స్టార్ట్ అయింది.. హాయ్ అంటూ... ఏంటి ఈ.. అమ్మాయి కొత్తగా ఉంది అని చూస్తున్నారా.

నా పేరు లిచిత.. లిచి ఫ్రూట్ గురించి చెప్పడానికి నన్ను సెలెక్ట్ చేశారు.. అంటూ అందంగా నవ్వేసింది రా!

అంతే అలా చూస్తూ కొయ్య బొమ్మలా ఉన్న వాడిని..,వీణ వేణువైన సరిగమ విన్నావా... అన్నట్లుగా,నా గుండెల్లో ఏవో వీణలు మోగాయి.. ఇంతవరకు తెలుసుగా నీకు అలాంటి అనుభవాలు లేవు కదా నాకు..

# మా ఆవిడ టీవీ యాంకర్..



అలా చూస్తూ ఉండిపోయాను.. లిచి...ఫ్రూట్ ఎంత మంచిదో, అసలు ఆరోగ్యానికి ఎన్ని పోషకాలు ఉన్నాయో!లిచి ఫ్రూట్ పేరు ఎంతో క్యూట్ గా ఉందో తినడానికి కూడా, అంత స్వీట్ గా ఉంటుంది.. మృదువుగా,అందంగా నోట్లో వేసుకుంటే కరిగిపోతుంది..అని చెప్తున్న లిచీ వైపు చూసి అబ్బా నువ్వు కూడా అలాగే ఉన్నావు..

లిచ్చి ఫ్రూట్ లాగా అంటూ నవ్వుకున్నాడు సుందరం..

ఆరోగ్యం కావాలంటే తినండి లిచి...లిచిత మాట వినండి హుషారుగా ఉండండి... అంటూ కొన్ని ఫ్రూట్ జ్యూస్ లు గురించి కొత్తగా పరిచయం చేసింది..

ఆ అరగంట కూడా,నా... జీవితంలో ముఖ్యమైన అరగంటగా తన జీవితంలో అర్థ భాగంలా. నా..మనసులో...అర ప్రేమలా నిలిచిపోయింది రా...నందు..పైన మాటలు పర్వాలే దు..

ఈ అర ప్రేమ ఏమిటి రా? అన్నాడునందు నవ్వాపుకుంటూ... అర ప్రేమంటే,వన్ సైడ్ లవ్ రా!ఆ అమ్మాయి నాకు నచ్చింది..

కానీ ఆ అమ్మాయికి నేను తెలియదు అందుకే అలా,అర ప్రేమ అన్నాను.. అంటున్న సుందరం వైపు చూసి,పడ్డావు రా నువ్వు ఖచ్చితంగా ప్రేమలో పడ్డావు..అంటూ ఉండగానే..,

ఏమో ఫోన్లో లిచిత ప్రోగ్రాం వస్తే చాలు అసలు ఎన్ని లైక్స్ అంటూ

తన ఫోన్లో ఆ అమ్మాయి ప్రోగ్రామ్స్ వాటికి తనిచ్చిన లైక్స్,కామెంట్స్ అన్నీ చూపించాడు సుందరం..

ఒరేయ్ యాంకరు లిచీ ఫ్రూట్ లా..ఉందని..నమ్మకు. మేకప్ వేశారేమో తెలియదు కదా! ఒరిజినల్ ఎలా ఉంటుందో తెలియదు అన్ని తెలుసుకొని ఇష్టపడరా బాబు.. అన్నాడు నందు తల గోక్కుంటూ..

ఒరేయ్ నందుడు, ఈ సర్వ సుందరం గాడు తెలివితక్కువ వాడు కాదు రా!ఆ అమ్మాయి నిజస్వరూపాన్ని కూడా ముందే,అదే...మన రాత్రి పత్రికలో వేస్తే చూశాను అన్నాడు సుందరం.

పత్రికే రాత్రి...ఆ చీకట్లో ఆ అమ్మాయి అందం.. ఏం తెలుస్తుంది పత్రికకు..!

కనీసం పగలు పత్రికలో పడ్డ బాగుండేది కదా! అంటూ జోక్ చేసినట్లు నవ్వేశాడు నందుడు.. ఆపరా, నేను ఆ...అమ్మాయిని పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాను.

హెల్ప్ చేయరా అంటున్న సర్వ సుందరం మాటలకు,

పరవాలేదు క్రాఫ్ట్ ఓకే..! కాస్త ఒడ్డు పొడుగు మరీ ఎక్కువ కాకపోయినా.. పర్వాలేదు అనిపిస్తావు. మీడియం అందగాడివి.

కాస్త శ్రద్ధ తీసుకుంటే,అందగాడిలా కనిపిస్తావు నో ప్రాబ్లం.. కానీ ఈ లిచిత అనే అమ్మాయి.. ఎక్కడ ఉంటుందో అంటూ ఉంటే,

.. ఒరేయ్ ఆ అమ్మాయి భాగ్యనగరంలోనే ఉంది... కాకపోతే,మనకి చాలా దూరంలో ఉంది అని నవ్వేశాడు సర్వ సుందరం.

నీకు అంతా నమ్మకం ఉందంటరా అంటూ ఉంటే,ఏమోరా, నా ప్రేమ సామ్రాజ్య దేవి లిచిత అని అనుకుంటున్నాను అన్నాడు సర్వసుందరం..

ఓకే,ఓకే అంటూ ఉండగానే,టీవీలో ప్రోగ్రాం వచ్చింది..

బాగానే ఉంది రా..అన్నాడు నందు నవ్వుతూ..

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# మా ఆవిడ టీవీ యాంకర్..

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

అవున్రా నిన్నేమైనా తెలివి తక్కువ వాడినా!
మేకప్ అందాలు కావు అని కన్ఫామ్ గా తెలుసుకున్నాను చూస్తున్నాగా..అంటూ నవ్వేశాడు సర్వ సుందరం..

ఆగండి.. ఆగండి ఒక్క క్షణం.. నా వైపు చూడండి..ఈమధ్య ఫోన్ లో బాగా ఫేమస్ అయిపోయిన, ఒక జంట వారి డాన్సులు.. కన్నుల పంటగా ఉన్నాయి. మరి ఆ జంటను.. పరిచయం చేస్తుంటే ఎవర్రా అన్నట్లు చూశాడు సర్వ సుందరం..

మనకేం తెలుసు టీవీ చూడడానికి టైం ఎక్కడ ఉంటుంది.
ఆఫీస్ కి సెలవయినప్పుడే కదా! మనకు కుదిరేది..ఇక నాకైతే ఆ సెలవు,నా పెళ్ళాంతోనే సరిపోతుంది
అది కోరే..కోరికలు అది చేయమన్న పనులు,చచ్చి,చెడి మా అమ్మ,బాబు పల్లెటూర్లో ఉన్నారు.

దీని పాలిటపడి నేను చస్తున్నాను.. ఏ పని రాదు మహాతల్లికి అంటూ నెత్తి గోక్కున్నాడు నందుడు..

సర్లేరా మాట్లాడితే భార్య మీద చెప్తావ్ ఏంటి రా!అన్నాడు సర్వ సుందరం.

అలాగే ఉంటుంది బాబు అందేదాకా ద్రాక్ష తియ్యగా కనిపిస్తుంది కదా!అందాక కదరా ఆ ద్రాక్ష రుచి తెలిసేది..
ఆ పులుపుకి,పళ్ళు కూడా కదిలిపోయేది..అన్నాడు ఒకరకంగా నవ్వుతూ నందుడు..

నా వైపు చూడకుండా,మీ పనులు మీరు చూసుకుంటే,ఈ లిచి..రావడం అనవసరం కదా " లిచితను.. లిచి ఫ్రూట్ అంటారు కదా! మీరంతా అంటూ చక్కగా నవ్వేసింది లిచిత.

చూడకుండా ఎలా ఉంటాను అందరూ ఎవరు ఏం మాట్లాడినా, చూపు నీ మీదే ఉంది కదా!

అన్నాడు సర్వ సుందరం.

సిక్స్టీ లో పాటలకు, 80.. లో. పాటలకు ఇప్పుడు 20.. లో పాటలకు కూడా చక్కగా డాన్సులు,షార్ట్ల ఫోన్లో చేస్తూ పాపులర్ అయిపోయిన ఈ జంట.. చూసుకో...కాస్కో అనే ఈ జంట.. ను కొన్ని ప్రశ్నలు అడుగుతాను.

కింద ఉన్న నెంబర్స్ స్క్రోల్ అవుతున్నాయి..ఫోన్ చేసి డైరెక్ట్ గా..చూసుకో అనే,తరాజు గారిని.. కాస్కో అనే తర్వాణి గారిని.. ప్రశ్నలు అడగొచ్చు...మీ అభిమానాన్ని కురిపించవచ్చు.. అంటూ మాట్లాడుతూ ఉంది.. యాంకర్ లిచిత.

బావుందిరా అయితే మొత్తానికి ధైర్యం చేసి, టీవీ యాంకర్ ని ఇష్టపడుతున్నావు మరి అసలే చాదస్తమైన,మీ నాన్నగారు పరశురాం గారు ఊరుకుంటారా? అంటూ సందేహంగా అడిగాడు నందుడు.

ఊరుకోకపోయినా,అటు నుండి.. గ్రీన్ సిగ్నల్ వస్తే ఆగేదే లేదు.మా అమ్మా,నాన్న ఉన్న ట్రైన్ కి రెడ్ సిగ్నల్ వేసి, జోరుగా వెళ్లే లిచిత ట్రైన్ కి గ్రీన్ సిగ్నల్ వేసేస్తాను అంటూ ఉన్న..

సుందరాన్ని చూసి,ఓరి దుర్మార్గుడా..!ఆ అమ్మాయి కోసం అమ్మ నాన్న కూడా వదులుకుంటావా అన్నాడు నందుడు..

ఒరేయ్ రెడ్ సిగ్నల్ ఎంత సేపు ఉంటుంది రా...లిచిత నాకోసం. నా ఇంటికి వచ్చాకమా నాన్న, అమ్మకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తాను అంటూ నవ్వేశాడు..
సర్వ సుందరం..ప్రోగ్రాం ఎంతో ఇష్టంగా ఆసక్తిగా చూశారు సుందరం ఇచ్చిన కాఫీ తాగి చాలా బాగుందిరా!

నా పెళ్ళానికి ఈ కాఫీ కాయటం కూడా రాదురా... నేనే కలుపుకోవాలి ఏమిటో నాకోసం... పుట్టించే అమ్మాయిని తయారు చేసినప్పుడు,బ్రహ్మ దేవుడికి స్ట్రాంగ్




# మా ఆవిడ టీవీ యాంకర్..

**సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ**

కాఫీ ఇచ్చి ఉండదు ఆ సరస్వతీదేవి.

అందుకే నాకు ఇలా కాఫీ కూడా కలపటం రానిదాన్ని..పెళ్ళంగా కుదిర్చాడు అంటూ ఒకరకంగా నవ్వేశాడు నందుడు.

పరశురామ్ గారు.. పవిత్ర దంపతులు కూర్చొని.. ఘంటసాల గారి పాటలు వింటూ ఉన్నారు.. పాటలు వినడమేమో గానిఈ మధ్య..మీ అబ్బాయి.. వ్యవహారం ఏమీ బాగోలా.. ఆ ఫోన్ చూస్తూ కూర్చుంటున్నాడు..

నవ్వుకుంటున్నాడు ఏమిటో....! ఈ పాటలు వింటూ, పాత సినిమాలు చూస్తూ అలా.. ఆ లోకంలోకి వెళ్ళిపోతావే..తప్ప. ఇప్పటి రోజులు ఎలా ఉన్నాయి అన్న.. సంగతి గ్రహించవేంటి పవిత్ర అన్నారు పరశురాం.. నా కొడుకు చాలా మంచి వాడండి బుద్ధిమంతుడు.

మనం చెప్పిన పిల్లనే పెళ్లి చేసుకుంటాడు.. వాడు చిన్నప్పటినుంచి అంతే! నేను ఏ కూర అలవాటు చేస్తే, అదే తిన్నాడు.. ఏ బట్టలు వేసుకోమంటే, అవే వేసుకున్నాడు.. అన్ని ఏది చెప్తే అదే చేశాడు.. నా కొడుకు బంగారం. మీలాగా కోపిష్టివాడు కాదు.. ఎడ్డేమంటే.. తెడ్డం అనేవాడు కాదు.. మనం చూసిన పిల్లని చక్కగా చేసుకుంటాడు..నా కొడుకు అని ఆనందంగా చెప్పారు పవిత్ర..

ఉన్నట్టుండి సర్వ సుందరం గదిలో నుండి శబ్దాలు వచ్చాయి..

ఏమిటా అని పరశురామ్ గారు వెళ్లి, ఆ కిటికీలో నుండి చూస్తే,ఫోన్లో ఏదో డాన్స్ చూస్తూ, తను కూడా డాన్స్ వేస్తూ ఉన్నాడు

ఏమిటది ఏదో పూనకం వచ్చినట్లు అడవిలో జంతువు లాగా..అదేమి... డాన్స్ రా నాయనా!

నీకు మతి పోయిందా!మంచి ఉద్యోగం చేసుకుంటున్నావు.. లక్షణంగా ఉండేవాడివి.

ఇలా తిక్క వాడిలా... తయారవుతున్నవేమిటిరా!

నిన్ను చూస్తుంటే నాకు అనుమానంగా ఉంది అంటూ గట్టిగా అరిచేసరికి, వెంటనే బయటకు వచ్చాడు.సర్వ సుందరం..

ఏమిటి అన్నట్లుగా అక్కడ కూర్చున్న తల్లి వైపు చూస్తే,ముచ్చటగా నవ్వింది.

దీవించినట్లు చేతిని చూపించింది పవిత్ర. నీకు ఒక మంచి సంబంధం వచ్చింది నిజానికి అటువంటి సంబంధం..నీలాంటి సాదాసీదా గాడికి,రావడం అంటే, ఆశ్చర్యంగానే ఉంది..అమ్మాయి కలవారింటి పిల్ల..కనకమహాలక్ష్మి లా ఉంటుంది..అంటూ ఉంటే,

ఏమిటి అదేదో సినిమాలో కనకమహాలక్ష్మి లా ఉంటుందా అంటూ వెటకారంగా మాట్లాడేసాడు.. సుందరం. సుందరం ధైర్యానికి ఆశ్చర్యపోయింది పవిత్ర.

తండ్రి ముందు నోరు ఎత్తడు అనుకుంటూ ఉంటే, ప్రేమలో పడ్డ సుందరం ధైర్యం కూడా చేస్తున్నాడు..ఈ మధ్యన మాటల్లో..ఆ అమ్మాయి పేరు త్రిపుర సుందరి .పిల్ల సాంప్రదాయ సిద్ధంగా పెరిగింది. బాపు బొమ్మలా ఉంది. మేము చూసాము.మాకు నచ్చింది.. సెలవు ఎప్పుడో చెప్తే, ఆ రోజు వెళ్లి,పెళ్లిచూపులు చూసి లగ్నాలు పెట్టుకోవడం..లేకపోతే సెలవు పెట్టుకొని వెళ్లాల్సి ఉంటుంది అన్నారు పరశురాం గారు

అమ్మ నేను నీతో మాట్లాడాలి అంటూ తన గదిలోకి వెళ్లిపోయాడు.. సుందరం.

ఏమిటో పిచ్చి కన్నా ఒక్కసారిగా పెళ్లి అని చెప్పేసరికి సిగ్గుపడిపోయాడు.

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# మా ఆవిడ టీవీ యాంకర్..

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

ఏదైనా ఈ అమ్మకు చెప్తాడు. గారాల వెధవ అనుకుంటూ లోపలికి వెళ్ళింది పవిత్ర. వస్తున్న వయసుకు అడుగు కూడా పడడం లేదు..

ఏం పాడు వయసు ఊరికే అయిపోయింది..

..ముసలితనం దాపరించేసింది అనుకుంటూ వెళుతున్న పవిత్రను చూసి, అవును 57 దాటినా,ఇంకా. కుర్ర పిల్లనుకుంటున్నావా ఏమిటి అంటున్న భర్త వైపు చూసి,

నాకన్నా... పెద్దవారు.. మీ వయసు ముందు మీరు చెప్పండి అంటూ తిప్పుకుంటూ వెళ్ళింది పవిత్ర.

ఏమిట్రా నాన్న అంటూ ప్రేమగా అడిగింది కొడుకును పవిత్ర. కూర్చోమ్మ అన్నాడు సుందరం.. అమాయకంగా.. ముఖం..పెట్టి,

ఏ నాన్న పెళ్లి చేసుకోవాలి కదారా! అది మీ ఫ్రెండ్ కూడా చేసుకున్నాడు కదా! అంటూ ఉంటే,పెళ్లి చేసుకోను అని ఎవరు అన్నారు!

పెళ్లి చేసుకుంటాను అన్నాడు సర్వ సుందరం..నాకు తెలుసురా..నా కొడుకు ఎంత గొప్పవాడు.. ఆ మాట.. మీ నాన్నగారి ముందు చెప్పడానికి భయపడ్డావు. అందుకే నన్ను ఇక్కడికి పిలిచి చెప్తున్నావు అంతే కదూ!

ఈ విషయం చెప్తే,మీ నాన్న సంతోష పడతారు.ఏదో వెలగబెట్టావు అంటూ.అగ్గి..మీద గుగ్గిలం అయిపోతున్నారు.. మీ నాన్న అని చెప్పేసింది... పవిత్ర.

ఒక మాట అడిగావు దానికి సమాధానం చెప్పనివ్వకుండా నువ్వే ఏదో ఒకటి చెప్తూ ఉంటే,ఎలా అమ్మ?

ఏమిట్రా.. అంటూ ఆశ్చర్యంగా చూసింది పవిత్ర. ఫోన్ ఓపెన్ చేశాడు. ఏమిటి ఫోన్లో ఏదైనా పూజ వివరాలు ఉన్నాయా..అంటూ ఆసక్తిగా అడిగింది పవిత్ర.

కాదమ్మా నేను ప్రేమించిన అమ్మాయి.. ఉంది అంటూ, లిఖిత ప్రోగ్రాం ఓపెన్ చేసి, ఇదిగో ఈ అమ్మాయి నే, ..నేను ప్రేమిస్తున్నాను అని చెప్పాడు సుందరం..

పోయి,పోయి టీవీలో యాంకర్ గా ఉన్న అమ్మాయిని ప్రేమిస్తావా" మీ నాన్న బతకనిస్తాడా.. మనల్ని అన్నది ఆశ్చర్యంగా చూస్తూ పవిత్ర.. పోమ్మా! నీ కొడుకు కావాలంటే,

నాకు ఈ పెళ్లి కావాలి..లిఖి.. లేకపోతే, నేను బతకలేను అన్నాడు.. సర్వ సుందరం..

ఎలా చెప్తావో తెలియదు.. నేను మాత్రం ఆ.అమ్మాయిని పెళ్లి చేసుకుంటాను అంటున్న కొడుకు వైపు చూసి ఇవేం బుద్ధులు రా! ఈ కాలంలో బుద్ధులు ఏవి.. నా కొడుక్కి అంటుకోలేదు అని అందరికీ చెప్తున్నాను. నువ్వేమో ఏకంగా టీవీ యాంకర్ నే ప్రేమించేశావా!

.. ఆ అమ్మాయికి నువ్వు ఇష్టమేనా అన్నది పవిత్ర.. ఆ నెంబర్ తీసుకొని ఫోన్ చేశాను. బిజీగా ఉన్నాను తర్వాత మాట్లాడతాను అని పెట్టేసింది. ఈరోజు అమ్మాయిని వాళ్ళింటికి వెళ్లి కలుస్తున్నాను అని చెప్పాడు సర్వసుందరం మతి పోయిందా ఏమిటిరా! అంటూ ఉన్న తల్లి వైపు చూసి,

మీకున్నది ఒకటే కొడుకు...మీకు వంశోద్ధారకుడు కావాలి అంటే నాకు పెళ్లి కావాలి.. నేను మీరు చెప్పిన పెళ్లి చేసుకోను.ఆ.. లిఖిత ని చేసుకుంటాను అని మొహమాట లేకుండా చెప్పేసాడు.

ఇదిగో అమ్మ రక,రకాలుగా ఒప్పించాలని చూడొద్దు. కావాలంటే ఆత్మహత్య చేసుకుంటాను అని చెప్తున్న,

కొడుకు వైపు చూసి అమ్మో... అమ్మో అంటూ కళ్ళు ఒత్తుకుంటూ బయటకు వెళ్ళింది.

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# మా ఆవిడ టీవీ యాంకర్..

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

ఏమైంది నీ కొడుకు ఎవరినైనా పెళ్లి చేసుకున్నాడా!ఇద్దరు పిల్లలను కూడా కన్నాడా!చెప్పు చెప్పి చావు..

అలా మెత్తగా ముంగిలాగా పిల్లి ముఖం వేసుకొని,పెద్దవాళ్లు ముందు తల కూడా ఎత్తకుండా ఉన్నవాడిని,అస్సలు నమ్మకూడదు అంటారు..నేను చెప్తూనే ఉన్నాను.. వెధవ.. ఏం చేశాడు అంటూ పెద్దగా అరిచారు పరశురాం గారు..
జరిగిన విషయం చెబుతూ,ఏడుస్తూ ఉంది పవిత్ర..చెప్పేది సరిగ్గా చెప్పి తర్వాత ఏడు వు..నీ ఏడుపుతో ఉన్న అక్షరాలు పలకక నువ్వు చెప్పే మాట,నాకు అర్థం కావడం లేదు అంటూ గట్టిగా చెప్పిన భర్త మాటకు..,సరిచేసుకొని గొంతు ఉన్న విషయం చెప్పింది పవిత్ర.
ఏంటి ఆ టీవీ లో.. యాంకర్ ని పెళ్లి చేసుకుంటాడా!
మా వంశంలో ఎవరు కూడా భ్రష్టు పట్టించలేదు వంశ గౌరవాన్ని"
వీడు తగలబడ్డాడు..ఉన్న ఒక్కగానొక కొడుకు.సరిగ్గా వీడు కడుపులో పడ్డప్పుడు బాలగోపాలస్వామి మంత్రాలు చదువుకోవే,
రామాయణం, భాగవతం చదువు అని చెబితే,ఆ సినిమా..కథలు చదివి చచ్చావు ఇటువంటి కొడుకుని కన్నావు.కథల్లో ఏముంది " ప్రేమలో, దోమలు అంతకన్నా ఏముంది? అదే ఇప్పుడు వాడికి వచ్చింది.కడుపులో నుండి నేర్చుకున్నాడు.

ఈ కలియుగ అభిమన్యుడు అని చిరాకు పడుతుంటేఈ వయసులో ఉన్న వాళ్ళని రెచ్చగొట్టకూడదండి.. ఏదైనా అఘాయిత్యం.. చేసుకుంటే మనకు వంశం కూడా లేకుండా

పోతుంది మీరే అర్థం చేసుకోండి.. వాడికొక్క అవకాశం ఇవ్వండి అంటూ ఏడుస్తూ ఉన్న భార్య వైపు చూసి

పైకి మాట్లాడుతున్న పరశురాం గారికి ఒకరకంగా అనిపించింది. లోక తీరు తెలుస్తుంది..ఎవడు కూడా మాట సరిగ్గా వినడం లేదు. ఏం చేయాలి!
మొండికి,మొండివాడే సుందరంమంచిగా ఉన్నట్లు కనపడతాడు.గాని వాడి,మొండి స్వభావం చిన్నప్పటినుంచి తెలుసు. ఏదైనా కావాలి అంటే,అది.. సాధించేవరకు.. వదిలేవాడు కాదు. అని ఆలోచించిన పరశురాం గారు.. మౌనంగా ఉన్నారు..
అటువైపు,...ఆ పిల్ల ప్రేమిస్తున్నాను అని వీడికి చెప్పిందంట అన్నారు మళ్ళీ కోపంగా..లేదు ఈరోజు కలుస్తాడట అన్నది ముక్కు చీదుతూ పవిత్ర.సరే కలవమను..తర్వాత చూద్దాం అంటూ ఒకరకంగా నవ్వారు..పరుశురాం..

ఎందుకంటే ఆ టీవీ యాంకర్ వీడిని పెళ్లి చేసుకుంటుందా!
అసలు నమ్మే విషయాలేనా!రోజులు ఎలా ఉన్నాయి..అనుకున్నారు.

అందుకే ఆ విషయానికి సరే అన్నారు లిచిత వాళ్ళ ఇంటికి వెళ్ళాడు..సర్వ సుందరం.. చెప్పు ఈ పెళ్లొద్దంటున్నావ్? ఎవర్ని ఇష్టపడుతున్నావు నువ్వు? అంటు.. పెద్దగా అరుస్తూ ఉన్నారు లిచిత వాళ్ళ నాన్న.. ఇష్టపడ్డాను పెళ్లి చేసుకుంటాను. ఒకడు ఉన్నాడు అని చెబుతావా!అయితే చూపించు అంటూ గట్టిగా మాట్లాడుతున్న,మోహన్ రావు గారి మాటకు అప్పుడే వచ్చి కాలింగ్ బెల్ కొట్టాడు.
సర్వ సుందరం..

సుందరం వైపు చూసిన, లిఖిత ఎప్పుడు లైక్స్ కొడుతూ ఉంటాడు.. తనంటే పిచ్చి అభిమానం. ఈరోజు వస్తాను అన్నాడు కదూ అనుకుని మనసులో,ఆ ఇదిగో.. ఇతనినే నేను ప్రేమించింది అని చెప్పింది లిచిత. చిత్రంగా చూశాడు లోపల ఆనంద పడిపోతూ సర్వసుందరం..

ఏమిటి వీడు నీకు నచ్చాడా! అంటున్న తండ్రి మాటకు,అవును ఇతనే నచ్చాడు అంటూ నువ్వు ఎవరో చెప్పు అన్నది లిచిత. సర్వ సుందరం తను ఎవరో చెప్పారు ఏమిటి పరశురాం గారి అబ్బాయి వా.. నువ్వు!..అని చాలా సంబరపడిపోయాడు.

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# మా ఆవిడ టీవీ యాంకర్..

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

మీ నాన్న గారు తెలుసు,
ఎంత గొప్ప మనిషి...
మేమంతా..ఒకే ఊర్లో ఉండే వాళ్ళం.. వాళ్ళింటికి వెళ్ళాలంటే, భయపడి పోయే వాళ్ళం..అంత పద్ధతులు,
కులాలు ఒకటయినా,మా ఇంట్లో పద్ధతులు వేరు.వాళ్ళ పద్ధతులు వేరు అందుకే భయపడిపోయే వాళ్ళం బాబు అంటూ గౌరవంగానే చూశాడు.

ఓహో అయితే మెయిన్. సమస్య లేదు అనుకున్న సర్వ సుందరం..

మా నాన్నగారిని కలిసి మాట్లాడండి అయితే అని చెప్పి బయటకు వెళుతూ ఒకసారి వస్తారా బయటకు లిచిత ని అడిగాడు.

చూడండి నేనేదో అబద్ధాలు మనకి తప్పించుకోవడానికి చెప్పాను.

లేకపోతే ఎవర్నో తీసుకువచ్చి నాకు అంట కట్టేలా ఉన్నారు.
ఎలా చెప్పినా, మీరు నేను చెప్పిన మాటకు జవాబు చెప్పినట్లు అనుకున్నాను. అంటూ నవ్వాడు సర్వ సుందరం..

అప్పటివరకు గున్న ఏనుగు లాంటి ఆంజనేయులుని..పెళ్లి చేసుకోమని వాదిలాడిన నాన్న ఎప్పుడైతే సర్వ సుందరం వాళ్ళ నాన్నగారి పేరు తెలుసుకున్నారో అప్పుడే కాస్త తగ్గి సుందరంతో బానే.. మాట్లాడారు..

అనుకుంటూ.., సుందరం బానే ఉన్నాడు చాలా మంచివాడు.
పైగా తన అభిమాని..
పెళ్లి చేసుకోవాలన్న టీవీ యాంకర్లకు మంచివాడు దొరకాలంటే,కష్టంగానే ఉంటుంది మరి!అని పెళ్లికి ఒప్పుకుంది లిచిత..

అలా అయోమయంగా కనిపించే సర్వ సుందరం టీవీ యాంకర్ లిచితను పెళ్లి చేసుకున్నాడు..
మూడు నెలలు ఆనందంగా గడిచిపోయాయి..

వాళ్ల పెళ్లి అయిన తర్వాత వచ్చిన తొలి పండుగ వినాయక చవితి.

తమ.. వీధిలో.. జరుగుతున్న వినాయక చవితి వేడుకలకు,, టీవీ వాళ్ళను ఆహ్వానించింది లిచిత..

అక్కడ చుట్టూ ఉన్న ఇళ్ల వాళ్ళు..
అందరూ కలిసి, ఒక చిన్న విగ్రహం పెట్టి, ముందుగానే అన్ని అలంకరించి పెట్టిన,లిచిత ప్రోగ్రామ్ సక్సెస్ అయ్యేలాగా తనకు ముందే తెలిసిన, విషయాలతో..ఏర్పాటు చేసింది..
మట్టి. వినాయకుడి విగ్రహం వాళ్ళ ఇంటి ముందే పెట్టడంతో, అలంకారాలు, ప్రసాదాలు..
అన్ని కూడా స్వయంగా చేసిన.. లిచితను అందరు మెచ్చుకున్నారు.
ప్రతి విషయాన్ని ఆరోగ్యానికి, అనుకూలంగానే నిర్ణయాలు తీసుకుంటుంది లిచిత.

ఆ వినాయక చవితి వేడుకలలో..
అంతా కూడా..వీడియో తీశారు అలాగే..కొత్తజంట సర్వ సుందరం, లిచితను కూడా స్వీట్ ఇంటర్వ్యూ చేస్తూ వీడియో తీశారు..

చక్కటి ప్రశ్నలు వేశారు..
సర్వ సుందరంకు, తన భార్య మీద,ఎంత ప్రేమ!
తను ప్రేమించిన విధానాలు కూడా చక్కగా చెప్పాడు..

అలాగే సర్వ సుందరం తల్లిదండ్రులు కూడా ఎంతో బాగా మాట్లాడారు..మొత్తానికి మమ్మల్ని అందరినీ కూడా టీవీ ప్రోగ్రాం లోకి... రప్పించేసావా..!
అమ్మాయి..... అంటూ నవ్వేశారు పరశురాం గారు.

అందరూ నవ్వుకున్నారు..
ఆఖరుగా లిచిత మాట్లాడుతూ.
పెళ్లి కుదిరిన తర్వాత..
,నేను ఈరోజు వరకు,ఉద్యోగం చేస్తాను అని చెప్పాను.

ఉద్యోగానికి రిజైన్ ఇచ్చేసాను అని ఆఖరుగా తను మాట్లాడింది..లిచిత.
ఒక ఉద్యోగం కావాలి చెయ్యాలి అన్న కోరిక ఉండడంతో,
టీవీ యాంకర్ గారు సెలక్ట్

వినాయక చవితి కథల పోటీలో గెలుపొందిన కథలు

# మా ఆవిడ టీవీ యాంకర్..

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

అవడంతో హుషారు గానే, ఈ

ప్రోగ్రామ్స్ చేశాను.
కానీ నాకు ఉన్నతమైన కుటుంబంలో,
కోడలిగా అవకాశం దొరికాక,
మా నాన్నగారు చెప్పిన విషయాలను నేను అర్థం చేసుకున్నాను..అందుకే.. నేను నా కుటుంబానికి సరైన ఇల్లాలిగా ఉండాలి అనుకుంటున్నాను..
అన్ని విషయాలు నేనే చూసుకుంటూ అని చెప్పిన లిచ్చిత మాటకు అందరూ నవ్వారు

లిచిత వాళ్ళ అత్తగారు మాట్లాడుతూ మా... లిచిత తల్లి కాబోతుంది..
తన బిడ్డలను ఎంతో గొప్పగా పెంచుకోవాలట..అది కడుపుతో ఉన్నప్పటి నుంచి,ఆ... శ్రద్ధ అవసరం అని చెబుతుంది..
అని కోడల్ని దగ్గరకు తీసుకొని, నుదుటి మీద ముద్దు పెట్టుకున్నారు.. పవిత్ర గారు.

పరశురామ్ గారు ఎంతో ఆనందపడ్డారు టీవీ యాంకర్ అని, ఏదో అనుకున్నాము కానీ ఒక ప్రోగ్రామ్ చేయడానికి వచ్చినప్పుడు
తాము కూడా అందులో నటించాముగా మరి ప్రస్తుతానికి ఉన్న మంచి అవకాశాన్ని వదిలేసి,
నేను గృహిణిగా ఉండిపోతాను అని చెప్పిన కోడలి వైపు చూసి,
ఇబ్బంది ఏమీ లేదు అమ్మ.
నువ్వు చేయాలి అనుకుంటే,

యాంకర్ గా కొనసాగవచ్చు అని చెప్పిన మామగారి మాటకు నవ్వుతూ..

నా కుటుంబాన్ని నేను జాగ్రత్తగా చూసుకోవాలి మామయ్య గారు..
మీ అబ్బాయి సైతం,నాకు పిల్లాడితో సమానమే!అంటూ నవ్విన...
లిచిత .నవ్వుకిసర్వ సుందరం పొంగిపోయాడు నందు కూడా..
తన ఫ్యామిలీతో..ఆ వీడియోలో పడడంతో సర్వ సుందరం ఆనందించాడు..చేసే ఉద్యోగం ఎటువంటిదైనా మనసు మంచిదైతే, వారు తీసుకునే నిర్ణయాలు కూడా గొప్పగా ఉంటాయి..
ప్రస్తుతానికి ఒక గొప్ప ఇంటికి కోడలిగా గొప్ప అవకాశం దొరికిన, లిచిత తన కుటుంబమే ఒక దేవాలయం అని భావించి..
యాంకర్ గా తన ఉద్యోగాన్ని వదిలేసింది..ఆ తర్వాత వినాయకుడు నిమజ్జన కార్యక్రమాల్లో అందంగా పాల్గొన్నారు.. అందరూ..
పర్యావరణ రక్షణకు మట్టి బొమ్మలే శ్రేష్ఠమని అటువంటి బొమ్మనే చేయించారు..

ప్రతి విషయాన్ని కూడా ప్రకృతికి దగ్గరగా సహజసిద్ధంగా ఉండేలా ఆలోచిస్తున్న లిచిత ఆలోచన చాలా గొప్పగా నచ్చింది సర్వ సుందరంకి..
సంతోషం కలిగింది తాను మెచ్చిన అమ్మాయి,
తన కుటుంబానికి,అందరికీ కూడా నచ్చింది అని సంతోషపడ్డాడు..

" సమాప్తం "

వాస్తవ
కథ

# కండిషన్స్ అప్లై

ఎక్కడో
విన్నట్టు
లేదు

ఈదరశ్రీనివాస రెడ్డి




వామనరావు పొద్దున్నే లేచి పేపరు తిరగేస్తూ, ఒక్క సారిగా కెవ్వున కేక పెట్టాడు.

ఆ అరపుకు భయపడిన వామనరావు భార్య ఆశాలత ,ఏమయిందో, ఏమో అని పరిగెత్తుకుంటూ వచ్చింది.

ఆందోళన చెందుతున్న భార్య వంక చూస్తూ భయప డాల్సిందేమి లేదు. మన కోరిక నెరవేరబోతోంది. ఇదిగో ఇట చూడు, ఒక్క రూపాయికే ఏ.సి. నిస్తున్నారు 'మాయా ఎలక్ట్రానిక్స్ ' వాళ్ళు అంటు పేపర్లోని ఎడ్వర్టైజేమెంటుని భార్యకు చూపించాడు.

"వామనరావు" పేరుకు తగ్గట్టే కేవలం శారీరకంగానే గాక , సామాజికంగా, ఆర్థికంగా ఎదగని వాడు. ఏదో చిన్న ప్రైవేటు కంపెనిలో గుమస్తా ఉద్యోగం చేసుకుంటూ బతుకు బండిని నెట్టు కోస్తున్నాడు.

వాస్తవ
కథ

# కండిషన్స్ అప్లై

ఎక్కడో
విన్నట్టు
లేదు

మనిషి ఎదగక పోయినంత మాత్రాన కోరికలు ఎదగకుండా వుండవుకదా. ఒక వేళ తన ఆర్థిక పరిస్థితి తెలిసి తన కోరికలను తానుఅదుపులో పెట్టుకున్నా. భార్య పిల్లల కోరికలు అదుపులో పెట్ట లేదు కదా? అదే జరిగింది వామనరావు విషయంలో ..

ప్రతి ఏడాది ఎండలు మండిపోతూ వుండటం, తన భార్య ఏ.సి., కోసమని అంతకంతకూ అంత కంటే ఎక్కువ పోరు పెట్టడంతో, ఈ ఏడాదైన ఏ.సి ., కోనాలని. నిర్ణయించుకున్నాడు.

"ఒక్క రూపాయికి, ఏభైవేల ఏసి ఇస్తారా? ఇది నిజమేనంటారా " సందేహం వెలిబుచ్చింది వామన రావు భార్య ఆశాలత

'పిచ్చి దానా, నీకొచ్చిన అనుమానం నాకు మాత్రం రాదా? కొంత మంది వాళ్ళ బిజినెస్ ప్రమోషన్ కోసం ఇటువంటి ఆఫర్లు ఇస్తుంటారు. ఇదిగో ఇక్కడ చూశావా మొదటి వంద మందికే అని వ్రాశారు" అంటూ ఒక్క రూపాయికే ఏ.సి. అనే వాక్యం కింద చిన్న అక్షరాలతో వ్రాసిన మరో వాక్యం చూపించాడు.

కానీ, అవాక్యం చివరలో ఉన్న చుక్క గుర్తును మాత్రంపట్టించుకోలేదు. అదే వామనరావు చేసిన అతి పెద్ద తప్పు.

" మరింకేమండి త్వరగా స్నానం చేసి షాపు తీసే సమయానికి అక్కడ ఉండండి, లేకపోతే గోల్డెన్ ఛాన్సు




మిస్సవుతాము" అంటూ భర్తను తొందర పెట్టింది.

అనుకున్నట్లే, షాపు తీసే వేళకే అక్కడకు చేరుకుని, తనతొ పాటు తీసుకొచ్చిన న్యూస్ పేపర్ కటింగు ను చూపించాడు షాపువారికి,

" మీరధార్ కార్డు, పాన్ కార్డు వారాయ ఇవ్వండి"అన్నాడు. షాపువాడు

""అవన్నీ ఎందుకు ఒక్కరూపాయి ఇస్తే సరిపోదా " అనుమానంగా అడిగాడు వామనరావు

"సార్, మీకు ఇలా తక్కువ రేటుకిస్తే ఐన్కమ్ టాక్సు వాళ్ళు ఊరుకుంటారా చెప్పండి , ఎవరేవరికి ఐ ఐచ్చామో వాళ్లకు చెప్పాలిగా ? మీకు ఇష్టమైతే ;జెరాక్సు కాపీలిచ్చి, ఇక్కడో సంతకం పెట్టి మీకు కావలసిన ఏ.పీ. సెలక్టు చేసుకొండి అన్నాడు షాపువాడు. ఏసి తీసుకెళ్ళకుండా ఇంటికెళితే ఏం జరుగుతుందో తెలిసిన వామనరావు, మారు మాట్లాడకుండా షాపు వాడు అడిగిన వాటిని ఇచ్చి, ఎక్కడ సంతకం పెట్ట మంటే అక్కడ పెట్టి, తనకు నచ్చిన ఏ.సి.ని సెలక్టు చేసుకునే పనిలో పడ్డాడు.

ముందుగానే ఏ ఏ.సి. కొనాలో భార్య ఆశాలత చెప్పటంతొ ,ఏ.పి. ని సెలక్టు చెయ్యటం పెద్ద కష్టం కాలేదు..

షాపు వాడుకూడా తన ఎంపికను

వాస్తవ కథ

# కండిషన్స్ అప్లై

ఎక్కడో విన్నట్టు లేదు

మెచ్చుకోవటంతొ కాస్తంత గర్వంగా ఫీలవుతూ మనసులోనే భార్య తెలివితేటలకు మెచ్చుకోకుండా వుండ లేక పోయాడు.

ఆడవాళ్ళు ఇంట్లో వుంటారన్న మాటే కాని, మగవాళ్ళ. కన్నా, వాళ్ళే ఎక్కువ సమాచారాన్ని పోగేస్తారు. నలుగురు ఆడవాళ్ళు కలిసినప్పుడు ఇంటర్నెట్ కన్నా వేగంగా సమాచారం ప్రవహిస్తుంది.

'ఎవరింట్లో ఏ కొత్త వస్తువు కన్నారు',' ఎవరింటికీ ఎవరొచ్చారు', 'ఎవరెవరు కొట్టుకున్నారు' ఇలా ఒకటేమిటి ఈ ప్రపంచంలోని సమస్త విషయాల గురించి విషయ సేకరణ, విశ్లేషణ నిమిషాల్లో, జరిగిపోతుంది .చాట్ జి పి టి కుడా వీళ్ళ ముందు దిగదుదుపె .

మొత్తం మీద ఒక్క రూపాయితో చాలా రోజులను తన భార్య కోరిక నెరవేర్చబోతుతున్నాననే ఆనందంతో, ఏ.సి . షాపులో నుండి. బయట పడ్డాడు వామన రావు .

వామనరావు వేనకాలె షాపువాడు పంపిన ఏ .సి. మెకానిక్కు కూడా రావటంతొ , అదే రోజు వామన రావు బెడ్ రూములో ఏ .సి. బిగించటంతో ఇంటిల్లి పాది ఆనందానికి అవధులు లేకుండా పోయింది .

ఆశాలత, ఏ.సి. కి పసుపు పూసి, కుంకమతో బొట్లు పెట్టి, కొబ్బరికాయతో దిష్టి తీసి, పగలకొట్టింది.

పిల్ల లిద్దరూ, " ఇది ఏమిటమ్మా ఏ.సి కి దిష్టి తీయటం, నీ చాదస్తం మరీను " అంటూ గొణిగారు

"ఉష్, ఉరుకండి మీకేం తెలుసు, మనం ఏ.సి.కొన్నామని ఏడ్చే వాళ్ళు చాలామంది వుంటారు. నరదిష్టికి నాపరాయి అయినా పగులుతుంది అంటారు. మన ఏ.సి. పదికాలాలు పని చెయ్యాలంటే దిష్టి తీయాల్సిందే'"అంది ఆశాలత తను చేసింది కరక్టేనని సమర్ధించుకుంటూ .

"అవునవును, అందుకేగా మన ఇస్రో వాళ్ళు చేసే రాకెట్ ప్రయోగాలు చూసి అమెరికా వెళ్ళు, చైనా వాళ్ళు దిష్టి పెడతారని, మన వాళ్ళు ప్రతి కొత్త రాకెటకు దిష్టి తీసి, తిరుమలలో పూజలు చేయిస్తారు" భార్యకు వంతపాడాడు. వామనరావు

వామనరావు తెలిసి అన్నాడో, తెలియక అన్నాడో కాని, మన ఇస్రో శాస్త్రవేత్తలు ప్రతి కొత్త ప్రయోగానికే తిరుమలలో పూజలు చేయించటం ఆనవాయితీగా మారిపోయింది.

అక్షర జ్ఞానం లేని అమాయకులు కొత్త సైకిలో ,స్కూటరో కొని గుళ్ళలో పూజలు చేయించారంటే, కొంత వరకు ,ఏదోలే చదువులేనివాళ్ళు అని సరిపెట్టుకోవచ్చు.

కాని పెద్ద పెద్ద చదువులు చదివి, అన్నీ తెలిసిన శాస్త్రవేత్తలు సమాజాన్ని మూఢనమ్మకాల నుండి మేలుకోలపల్సిన వాళ్ళు సైతం అవీ మూఢ నమ్మకాలతొ నింగి కెగసే రాకెట్లకు సైతం పూజలు పునస్కారాలు చేయిస్తున్నారు అంటే ఏమనుకోవాలి, చదువుకున్న మూర్ఖులని సరిపెట్టు కోవటం తప్ప.

★★★★

ఒక్క రూపాయికే ఏ. సి. కొన్నానని వామనరావు అఫీసులో అందరికీ గొప్పగా చెప్పటం మొదలు పెట్టాడు ఆరోజు నుండి . కాని ఎవ్వరూ వామన రావు మాటలు నమ్మలేదు.

ఆశాలత కూడా, ఇరుగు పొరుగు ఇళ్ళలోని అమ్మ లక్కలకు ఇదే విషయం చెప్పినా వాళ్ళు కుడా నమ్మలేదు.

పైపెచ్చు వాళ్ళందరు తమకు పట్టిన అదృష్టం చూసి ఏడుస్తున్నారని సరిపెట్టుకునారే కాని

వాస్తవ కథ

# కండిషన్స్ అప్లై

ఎక్కడో విన్నట్టు లేదు

భార్యభర్తలిద్దరికీ , ఇంత మంది ఎందుకు నమ్మట్లేదు, అందులో ఏమన్నా మతలబు వుందా అని ఏ మాత్రం అనుమానం రాలేదు.

ఎండా కాలం నెల రోజులు పగలనక , రాత్రనక కుటుంబం మొత్తం కలిసి ఏ.సి. గదిలో పడుకోవటం వల్ల, చల్లగా ఇట్టే గడిచిపోయాయి రోజులు.

ప్రతినెల ఒకటో తారీఖున తన జీతం బ్యాంకు ఎకౌంట్లో పడిందా లేదా అని ఆన్లైన్లో చూసుకోవటం అలవాటు వామనరావుకి

ఎకౌంట్లో యాభై వేలు కట్ అయినట్లు కనపడింది వామనరావుకి. ఏమయి వుంటుందోనని కంగారులో తన బ్యాంకు స్టేట్మెంట్ ఓపెన్ చేసి చూసిన వామనరావుకి గుండె ఆగినంత పనయింది.

ఎకౌంట్లోని ఏభై వేలు ఏ.సి షాపువాడి ఎకౌంట్లోకి పోయినట్లు చూపిస్తోంది స్టేట్మెంట్.

ఒక్క నిమిషం వామనరావుకి చేతులు కాళ్ళు ఆడలేదు. ఇంతలోనే తేరుకుని కెవ్వుమని కేక పెట్టి ఏ.సి . షాపు వైపు పరుగెత్తాడు.

ఇదేమిటని షాపు వాడ్ని ప్రశ్నిస్తే , అన్నింటికీ ఒప్పుకుని ఇప్పుడు లబోదిబోమంటే ఎలా' అన్నదు షాపు వాడు.

"నేనెప్పుడు ఒప్పుకున్నాని" ఎదురు ప్రశ్నించాడు వామనరావు

" వచ్చేనెల జీతంలో కట్ చేసుకోమని , మీరే కాగితాల పై సంతకాలు చేశారు" అంటూ వామనరావు. సంతకాలు చేసిన కాగితాలు తీసి చూపించాడు. షాపువాడు

.

అప్పుడు కాని అర్థం కాలేదు వామనరావుకి ఆరోజు తన చేత షాపువాడు అన్ని సంతాకాలు ఎందుకు చేయిన్చాడో అని .

" ఒక రూపాయికి ఏ.సి. అని చెప్పి, ఇంత మోసం చేస్తారా?" అంటూ నామనరావు షాపువాడి మీదకు ఎగబడ్డాడు

" ఒక్కరూపాయికి ఏ.సి. ఎవరిస్తారు సార్? తప్పంతా వామనరావుదే అన్నట్టు అదే స్వరంతో జవాబిచ్చాడు షాపువాడు.

" మీరే కదా పెద్ద యాడ్ ఇచ్చారు" ఇంకా గట్టిగా స్వరం పెంచి గద్దించాడు వామన రావు.

"యాడ్ ఇచ్చిన మాట నిజమే సార్, దానిపక్కనే చిన్న అక్షరాలతో కండిషన్స్ అప్లై అని కుడా రాశాం. ఇది చూసిన వాళ్లు అది చూడలేదా" అంటూ హేళనగా మాట్లాడుతూ, న్యూస్ పేపర్ల యాడ్ వామనరావు ముందు పడేశాడు తీసి.

పేపర్లోని ఒక్క రూపాయి కె ఏ.సి. అనే అక్షరాల పక్కన ఒక చుక్క గుర్తు ఉంది .ఆ చుక్క గుర్తు దగ్గర ఉన్నది పూర్తిగా చదివిన మీదట తను ఎంత పెద్ద తప్పు చేశాడో అర్థమయ్యింది వామన రావుకి.

ఇక చేసేది ఏమిలేక తాను చేసిన తెలివి తక్కువ పనికి తిట్టుకుంటూ, తను రూపాయి రూపాయి దాచుకున్న డబ్బుకాస్త హారతి కర్పూరంలా హరించుకు పోవటంతో,–ఉసూరు మంటూ కాళ్ళు ఈడ్చుకుంటా ఇంటి దారి పట్టాడు వామనరావు.

★★★★

'సార్, కరెంటు బిల్లు' అంటూ అరుస్తూ ,కరెంటు మీటర్ రీడింగు తీసే పనిలో పడ్డాడు కరంటాఫీసు లైన్మన్

"'ఎంతొచ్చిందేమిటి?" అంటూ ఆశాలత బయటకు ఇచ్చింది.

"అరువేలండి. "అంటు కరెంటు బిల్లు ఆశాలతా చేతిలో పెట్టి

వాస్తవ కథ

# కండిషన్స్ అప్లై

ఎక్కడో విన్నట్టు లేదు

వెనుతిరిగాడు లైన్మన్.

"ఆరువేలా?" అంటూ కేక పెట్టింది ఆశాలత

“ఏమయింది అంటూ” ఇంట్లో నుండి బయటకు వచ్చాడు వామనరావు కంగారుగా

రోడ్డెక్క బోతున్న లైన్మేన్ కుడా , ఏం జరిగిందోనని గాభరాగా మళ్లీ ఇంట్లోకి వచ్చాడు.

'ఏమైంది' అంటూ ఆశాలత వంక చూశాడు వామనరావు కరెంట బిల్లు చేతిలోకి తీసుకుని, అప్పటికే అచేతను రాలైన ఆశాలత మౌనంగా కరెంటు బిల్లు వామనరావు చేతిలో పెట్టింది.

“ఏంటయ్యా ఇది ప్రతినెల వంద యూనిట్లు లోపే కాలేది ఈనెల ఏమిటి 500 యూనిట్లు కాలినట్లు చూపిస్తోంది. నీ మిషను చెడిపోయిందా ఏమిటి" లైనామెన్ని నిలదీశాడు.

" మిషను చెడిపోవటమేమిటండి. మీరు ఎంత కాలిస్తే అంతే చూపిస్తుంది ' లైన్ మెన్ విసుక్కున్నాడు.

“ఒక ఫాను, రెండులైట్లకే ౩౦౦ యూనిట్లు కాలుతుందా “ఎదురు ప్రశ్నించాడు వామనరావు




వామనరావు మాటలతో ఆలోచనలో పడ్డ లైన్మేన్ మిషను వంక అనుమానంగా చూశాడు.

“ నాన్న ఏ.సి . మర్చిపోయారు" వామనరావు పిల్లలిద్దరూ ఒకె సారి అన్నారు

ఆ మాటలు విన్న లైన్మెనకి విషయం అర్థమయి . 'ఏం సార్ పగలు, రాత్రి ఏ.సి వేసుకుంటే ౩౦౦ యూనిట్లేం సార్ 3000 యూనిట్లు కాలినా ఆశ్చర్య పోనక్కర్లేదు. 100 యూనిట్లు దాటితే యూనిట్ రేటు కుడా మారిపోతుంది, బిల్లు కుడా ఎక్కువే వస్తుంది .ఇంతకి మీరు 5 స్టార్ ఏ.సి కొన్నారో లేదో చూసుకోండి. లేక పోతే ప్రతినెల కరెంటు బిల్లు ఇలాగే వస్తుంది' అంటూ తనదారిన తాను చక్కాపోయాడు.

"5 స్టార్లా ? అవవెక్కడ ఉన్నాయి" అనుకుంటూ పరిగెత్తుకుంటూ ఏ.సి., వున్న గదిలోకి వెళ్ళి, ఏ.సి చుట్టూ వెతికారు వామనరావు దంపతులు.

ఎక్కడా కుడా ఒక్క స్టారు కూడా కనపడక పోవటంతో, షాపువాడు. తమని పూర్తిగా మోసం చేశాడని అర్థమయ్య డీలా పడి మంచ మీద కూలబడ్డారిద్దరూ.

★★★

ఒక పది రోజుల తరువాత, వామనరావు సెలికి ఓ మెసేజ్ వచ్చింది. ఆ మెసేజ్ చూసిన నామనరావుకి నోట మాట రాక

వాస్తవ కథ

# కండిషన్స్ అప్లై

ఎక్కడో విన్నట్టు లేదు

స్థాణువులా నిలబడి పోయాడు.

“ ఎందుకు ఈ మనిషి ఇలా

అయిపోయాడు “అనుకుంటూ

ఆశాలత, భర్త చేతిలోని సెల్ఫోన్

తీసుకుని మెసెజ్ చదవటం మొదలు పెట్టింది,

" మీరు 100 యూనిట్లకన్నా ఎక్కువ విద్యుత్తు వినియోగిస్తున్నారు. కాబట్టి, మీ ఆర్ధిక పరిస్థితి మెరుగైందని భావిస్తున్నాం. పేదరికంలో వున్న మీరు మధ్యతరగతి వర్గంలోకి ఎగబాకినందుకు ధన్యవాదాలు. ఇక నుండి మీకు ప్రభుత్వం అందించే సహాయంతో పనిలేదని భావిస్తూ, మీ రేషన్ కార్డు ను రద్దు చెయ్యటం జరిగింది”

మెసేజ్ పూర్తిగా చదవటం పూర్తవ్వగానే ఆశాలతకు కూడా నోట మాటలు లేని చెక్క బొమ్మలా. నిలబడి పోయింది.

తల్లిదండ్రులిద్దరూ అలా ఎందుకు బొమ్మల్లా నిలబడ్డారో అర్ధంకాక పిల్లలిద్దరూ తెల్ల మొఖాలేశారు.

★★★

కొసమెరుపు :

పత్రికా ప్రకటనల్లో వచ్చే ఇటువంటి యాడ్ ల వల్ల మధ్య తరగతి మనుషులు మోసపోవడం ఎక్కువగా జరుగుతూ వుంటుంది.

ఇందులో షాపు వాళ్ళ తప్పేమి వుండదు, ప్రకటనను పూర్తిగా చదివి అర్ధం చేసుకో లేక పోవటం వల్లే ఇటువంటి అనర్ధాలు జరుగుతూవుంటాయి.

అయితే ఒకేసారి ఇటు వంటి ప్రకటనలు ఇచ్చి దెబ్బ తిన్న షాపు వాళ్ళు వున్నారు.

కొత్తగా రెస్టారెంటు పెట్టిన ఒకతను, తన రెస్టా రెంటు ప్రచారం కోసం " ఒక రూపాయి. నోటు తెచ్చిచ్చిన వాళ్ళకి బిర్యాని ప్యాకెట్టు ఉచితం' అంటుప్రకటనలు ఇచ్చాడు.

రూపాయి నోట్లు వాడకంలో లేవుకదా , ఎవరు తీసుకొస్తారులె , ఒకవేళ తెచ్చినా ఒకరో ఇద్దరో తెస్తారులే అనుకున్నాడు పాపం ఆ రెస్టారెంటు ఓనరు.

కాని కథ అడ్డం తిరిగింది. రూపాయి నోటు తీసుకుని వందల మంది బిర్యాని కోసం క్యూ కట్టారు షాపు ముందు.

దానితో దిమ్మతిరిగిన ష రెస్టారెంటు ఓనరు ఏమి చెయ్యాలో తోచక ఈ రూపాయి కాదు అంటూ మళ్లీ షరతులు మార్చటంతో జనం ఆందోళనకు దిగారు .

అదే రకంగా ఇటీవల భద్రాచలం లోని ఒక బట్టల షాపు వాడు ఒక్క రూపాయికే చీరలు ఇస్తానని ప్రకటన ఇస్తే, ఉదయాన్నే ఆరు గంటలకే షాప్ ముందు పెద్ద క్యూ కట్టారు ఆడవాళ్ళు. వాళ్ళను చుసిన షాప్ యజమాని షాపు తెరవటానికి కుడా సాహసించ లేక వరం రోజులు షాపు మూసివేసాడు .

సమాప్తం




# మీకు 60 ఏళ్ళు దాటాయా ?
# అయితే మీరు అదృష్టవంతులే

60 దాటిన అదృష్టవంతులు వీరే. జపనీస్ పుస్తకం ప్రకారం, జపాన్‌లో, డాక్టర్ వాడా 60 ఏళ్లు పైబడిన వారిని 'వృద్ధులు' అని కాకుండా 'అదృష్టవంతులు' అని పిలువడాన్ని సమర్థించారు.

డాక్టర్ వాడా 60 ఏళ్ల వారికి సలహా ఇచ్చారు...
"అదృష్టవంతుడు" అవ్వడం యొక్క రహస్యం"34 వాక్యాలలో" ఇలా వివరించబడింది:

1. కదులుతూ ఉండండి.
2. మీరు చిరాకుగా అనిపించినప్పుడు, లోతైన శ్వాస తీసుకోండి.
3. వ్యాయామం చేయండి, తద్వారా శరీరం దృఢంగా అనిపించదు.
4. వేసవిలో, ఎయిర్ కండీషనర్ ఆన్‌లో ఉన్నప్పుడు, ఎక్కువ నీరు త్రాగాలి.
5. మీరు నమలడం వల్ల మీ శరీరం మరియు మెదడు మరింత శక్తివంతంగా ఉంటాయి.
6. జ్ఞాపకశక్తి తగ్గుతుంది వయసు వల్ల కాదు, ఎక్కువ కాలం మెదడును ఉపయోగించకపోవడం వల్ల.
7. ఎక్కువ మందులు వేసుకోవాల్సిన అవసరం లేదు.
8. ఉద్దేశపూర్వకంగా రక్తపోటు మరియు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించాల్సిన అవసరం లేదు.
9. మీరు ఇష్టపడేది మాత్రమే చేయండి.
10. ఏం జరిగినా ఇంట్లో ఎప్పుడూ ఉండకూడదు. ప్రతి రోజూ ఇంటి నుంచి బయటకు రావడమే కాకుండా నడవండి.
11. మీకు కావలసినది తినండి, కానీ నియంత్రణలో ఉంచండి.
12. ప్రతిదీ జాగ్రత్తగా చేయండి.
13. మీకు నచ్చని వ్యక్తులతో అదే విధంగా ప్రవర్తించవద్దు.
14. మీ ప్రియమైన వారిని జాగ్రత్తగా చూసుకోండి.
15. వ్యాధితో చివరి వరకు పోరాడడం కంటే దానితో జీవించడం మంచిది.
16. కష్ట సమయాల్లో, ఇది ముందుకు సాగడానికి సహాయపడుతుంది.
17. ప్రతిసారీ, ఆహారం తిన్న తర్వాత, తప్పనిసరిగా కొన్ని గోరువెచ్చని నీరు త్రాగాలి.
18. మీరు నిద్రపోలేనప్పుడు, మిమ్మల్ని మీరు బలవంతం చేయకండి.
19. సంతోషకరమైన పనులు చేయడం అనేది మెదడును పెంచే ఉత్తమ చర్య.
20. మీ సన్నిహితులతో మాట్లాడుతూ ఉండండి.
21. మీకు సమీపంలో ఉన్న "ఫ్యామిలీ డాక్టర్"ని త్వరగా కనుగొనండి.
22. ఓపికగా ఉండండి, కానీ అతిగా ఉండకండి, లేదా మిమ్మల్ని మీరు ఎల్లవేళలా చక్కగా ఉండేలా బలవంతం చేయండి.
23. కొత్త విషయాలు నేర్చుకుంటూ ఉండండి, లేకపోతే మీరు పాత అంటారు.
24. అత్యాశతో ఉండకు, ఇప్పుడు నీ దగ్గర ఉన్నదంతా మంచిది మరియు సరిపోతుంది.
25. మీరు మంచం మీద నుండి లేవవలసి వచ్చినప్పుడు, వెంటనే లేచి నిలబడకండి, 2-3 నిమిషాలు వేచి ఉండండి.
26. మరింత సమస్యాత్మకమైన విషయాలు, మరింత ఆసక్తికరంగా ఉంటాయి.
27. స్నానం చేసిన తర్వాత, బట్టలు ధరించేటప్పుడు గోడ నుండి మద్దతు తీసుకోండి.
28. మీకు మరియు ఇతరులకు ప్రయోజనకరమైనది మాత్రమే చేయండి.
29. ఈరోజు ప్రశాంతంగా జీవించండి.
30. కోరికలే దీర్ఘాయువుకు మూలం!
31. ఆశావాదిగా జీవించండి.
32. సంతోషకరమైన వ్యక్తి ప్రజాదరణ పొందుతాడు.
33. జీవితం మరియు జీవిత నియమాలు మీ స్వంత చేతుల్లో ఉన్నాయి.
34. ఈ వయస్సులో ప్రతిదీ ప్రశాంతంగా అంగీకరించండి!

60 ఏళ్లు దాటిన మిత్రులందరికీ అంకితం...






# ధర్మ సందేహాలు

సహస్ర వ్యాస కవి

## పుట్టిన రోజు ఎలా జరుపుకోవాలి ?

పుట్టినరోజు అనేది మనం తిథుల ప్రకారం జరుపుకోవాలా లేక ఇంగ్లీష్ తేదీల ప్రకారం జరుపుకోవాలా అనే విషయంలో కొందరికి సందేహం వస్తూ ఉంటుంది. ప్రస్తుతకాలంలో చాలా మంది విదేశీ సాంప్రాదాయ మొజులోపడి ఆ పద్ధతులనే అలవాటు చేసుకుని స్వదేశీ సంప్రాదాయం సంస్కృతిని ముఖ్యంగా శాస్త్రాన్ని మరిచిపోతున్నారు.

వాస్తవానికి పుట్టిన రోజు అనేది తిథుల ప్రకారం చేసుకోవడమే సర్వత్ర శుభకరం.మన భారతీయ హిందు సాంప్రాదాయ ప్రకరం దీపాన్ని వెలిగించే సంస్కృతి మనది. దీపాన్ని ఆర్పే సంస్కృతి కాదు మనది.పద్ధతిగా అంటే మనం తెలుగు నెలల ప్రకారం ఏనెలలో ఏపక్షంలో ఏ తిథి రోజున పుట్టమో గుర్తుపెట్టుకుని ఆరోజే పుట్టిన రోజు జరుపు కోవడమే నిజమైన పుట్టిన రోజు అవుతుంది. అందుకే అవతార పురుషులైన శ్రీకృష్ణుని, శ్రీరాముని పుట్టిన రోజులు మనం తిథుల ప్రకారమే జరుపుకుంటాము. ప్రయోగాత్మకంగా కూడా చూస్తే మనకు తెలుస్తుంది.

ఉదా 03-09-2016 దుర్ముఖి నామ సంవత్సర భాద్రపద శుద్ధ విదియ శనివారం ఉదయం 9:32 నిముషాలకు బాలుని జననం జరిగింది.అదే సమయమునకు ఆరు బయట ఒక అద్దమునకు మసిరాసి దాని మీద సూర్యుని కాంతి పడునట్లుగా చేసి అక్కడ సుద్దతో గీతను గీసి, తరువాత అద్దమును అక్కడ పదిలముగా ఉంచి, మళ్ళీ తిరిగి మరుసటి సంవత్సరము తెలుగు నెలల ప్రకారం అదే తిథి రోజు 23-08-2017 హేమలంబ నామ సంవత్సర భాద్రపద శుద్ధ విదియ బుధవారం ఉదయం పరిశీలిస్తే ఆశ్చర్యం కిరణములు గీత ఉన్న చోటనే ఉన్నాయి ఇది ప్రయోగాత్మకంగా నిర్ధారణ జరిగినది. తారీఖుల ప్రకారం కూడా చూడగా దరిదాపులలో కూడా లేదు. అద్దానికి ఐదు అడుగుల దూరములో పడటం గమనించడం జరిగినది. చూసారా మనం పుట్టిన రోజు అనేది సంవత్సరం ఎప్పుడు పూర్తవుతుందో ఖగోళశాస్త్ర ఆధారంగా తెలియవస్తున్నది.

భారతదేశ హిందు ధర్మము,సంస్కృతి,సాంప్రాదాయం ఎంత గొప్పదో గమనించ వచ్చు. తిథులను సూర్యుని గమనానికి ఎంత పక్కాగా సరిపోతున్నాయో గమనించవచ్చు. కాని తేదీల సంస్కృతిని ప్రకృతి సైతం తిరస్కరించడం గమనించాము. కాబట్టి పుట్టిన రోజులు అనేవి సూర్యుడు సైతం ఆమోదించిన తిథుల ప్రకారం జరుపుకోవాలి.

పుట్టిన రోజు నాడు అందారు కేకులు కోసి దీపాలు అర్పుతారు . కాని అది మన సంస్కృతి కాదు మన సంస్కృతి దీపాలు వెలిగించటం . ఒక ఇంట్లో దీపం వెలిగించటానికి మన పుట్టిన రోజు నాడు ప్రయత్నిద్దాం,

పుట్టిన రోజు నాడు ఏం చేయవచ్చు?

1) గోసేవ చేయడం
2) గోపూజ చేయడం
3) అనాథ ఆశ్రమంలో ఒక పూట అన్నదానం చేయడం
4) ఒక చెట్టు నాటడం
5) పేద వారికి బట్టలు / దుప్పట్లు దానం ఇవ్వడం
6) నిరుపేదలకు - ఇంటి సరుకులు /బియ్యం / అన్నదానం చేయడం
7) ఆవుపాలు + నల్ల నూగులు + బెల్లం కలిపి చిరంజీవుల పేర్లు స్మరిస్తూ తీసుకోవడం
8) శివుడికి అభిషేకం చేయడం
9) తల్లితండ్రులకు నమస్కారం చేయడం
10) శ్రీరామకోటి /సుందరకాండ/ భగవద్గీత పుస్తకాలు దానం ఇవ్వడం

★★★

పిల్లల కథ

# విజయ తంత్రం కథలు

## బంగారపు చెట్టు



శ్రీను ,శేఖర్ ఇద్దరూ ఒక రోజున వాళ్ళ ఊరి ప్రక్కనే ఉన్న అడవిలోకి వెళ్ళి, దారి తప్పారు. అడవిలో అంతా తిరిగి అలసిపోయారు. . అంతలో వాళ్లకు ఎదురుగుండా ఒక పెద్ద చెట్టు కనబడింది. దాని కాండమే కాదు, పూలు, కాయలు అన్నీ బంగారం రంగులో మెరుస్తున్నాయి. ఈ కాయలు కోసుకుందాం. ఆకలి వేస్తున్నది" అన్నాడు శ్రీను .

"ఇవి తినేందుకు పనికి రావేమో. ఇక్కడ ఒక్క పిట్ట కూడా లేదు చూసావా?" అన్నాడు శేఖర్ తనూ చుట్టూ కలయ చూస్తూ.

"కొన్ని కోసుకెళ్ళాంలే; మా తాతకు తెలీని చెట్టు లేదు. కనీసం ఇది ఏం చెట్టో అయినా తెలుస్తుంది" అంటూనే గబగబా చెట్టు ఎక్కిన శ్రీను , చకచకా కొన్ని కాయలు కోసి, శేఖర్ దగ్గరికి విసిరాడు.

శేఖర్ వాటిలోంచి ఒక కాయను తీసుకొని కొరికి చూసాడు.. కాయ చేదుగా ఉంది. చాలా గబ్బు వాసన కూడా! శ్రీను కూడా దిగివచ్చి, ఆ కాయని నాకి చూసాడు. "ఛీ! అందుకనే వీటిని పిట్టలు కూడా తినట్లేదు" అంటూ తాము ఏరిన కాయలన్నీ పడేసారు ఇద్దరూ.

"ఒక్క కాయని మాత్రం తీసుకెళ్దాం. తాతని అడిగితే ఇది ఏం కాయో చెబుతాడు" అని అని ఒక్క కాయని మటుకు జేబులో వేసుకున్నాడు శ్రీను .

ఇద్దరూ దారులు, దిక్కులు చూసుకుంటూ అడవిలోంచి బయట పడి, అతి కష్టం మీద ఊరు చేరుకున్నారు.

శ్రీను వాళ్ల తాత మామూలుగా అయితే ఎప్పుడూ 'శక్తిలేదు' అని ముడుచుకొని పడుకొని ఉండేవాడు. అతను ఇప్పుడు ఆ కాయని చూడగానే లేచి గంతులు వేయటం మొదలు పెట్టాడు!

"ఇవి ఎన్ని తింటే అన్నేళ్ళు ఎక్కువ బ్రతుకుతారట! ఈ బంగారు చెట్టు మీకు ఎక్కడ కనిపించింది? నన్ను అక్కడికి తీసుకపోండి!" అంటూ. పిల్లలు బిక్క మొహాలు వేసారు. దారి తప్పటం వల్ల అక్కడికి వెళ్ళగలిగారు గానీ, మళ్ళీ అక్కడికి వెళ్ళే దారి తెలీదు వాళ్ళకు!!

"అయినా ఇది ఒట్టి పనికి మాలిన చెట్టు తాతా! వీటి కాయలు ఎంత చేదు, ఎంత గబ్బు! భరించలేం! బంగారం అయితే -నేమి, వెండి అయితేనేమి? ఇది ఒట్టి ఆశల చెట్టు! అంతే" అన్నారు పిల్లలిద్దరూ.

అయినా వాటి మీద ఆశ తోటి అడవి అంతా గాలించాడు తాత. ఎంత వెతికినా ఆ బంగారు చెట్టు కనిపించనే లేదు !దానితో తాతకు జ్ఞానోదయం అయ్యింది . పిల్లలు చెప్పిన తను వినలేదని కాస్త సిగ్గుపడ్డాడు .

కాబట్టి దురాశతో కాలం వెళ్ళబుచ్చే బదులు , మన దగ్గర ఉన్న వాటితో త్రుప్తి పడటం మేలు .

★★★





దారి కనిపెట్టటానికి సహాయం చెయ్యండి

బొమ్మకు రంగులు వెయ్యండి






తేడాలు కనిపెట్టండి



SUMATHI TV Channel సుమతి




# సాహితీ పద సుమతి–10

**నిర్వహణ: దినవహి సత్యవతి**




**అడ్డం**

1. నాసీల చిన్నాన్నగా పేరొందిన రచయిత యింటిపేరు(4)
3. ప్రసిద్ధ రంగస్థల నటుడు రాధకృష్ణమూర్తి యింటిపేరు (4)
5. అట్నించి దగ్గర (2)
6. తోడికోడలు (2)
7. సాయంకాలము (2)
8. మాత్ర (3)
10. కెరటాలు (3)
11. సమయము మించి పోవు (5)
12. కలహము (2)
13. మద్యము (2)
14. కానుక (2)
15. తల్లక్రిందులైన చెవికమ్మ (2)
16. హవ్వ కథా రచయిత యింటిపేరు ..వెనుకనుంచి (2)
17. ఇంద్రజాలము (4)
19. మరుగుపడు (2)
20. రెక్క ముడువని రాగము ... కవితా సంపుటి రచయిత్రి యింటిపేరు (3)
21. ముళ్ళపూడి హాస్య రచన (3)

**నిలువు**

1. యజ్ఞం చేసినవాడు (4)
2. అగ్ని (2)
3. అంతము (2)
4. ఆంధ్రుల ప్రత్యేక సెనగపిండి వంటకము (3)
6. ప్రమదావనం శీర్షిక నిర్వహించిన రచయిత్రి (6)
7. అటూ ఇటూ అయిన విష్ణువు (5)
8. బిలము (2)
9. అల్పము (3)
10. ఆ విధంగా (2)
11. కాపుడు గంజి (2)
12. వృద్ధుడు (4)
13. తమల పాకు తీగ క్రిందనుంచి పైకి (4)
15. తిరగబడిన పరిమితి (2)
17. శ్రీరాముని కుమారుడు (3)
18. మూడు కుంచాలు (3)




* ఈ పేజీ ప్రింట్ తీసి జవాబులు వ్రాసి పంపండి.
* కరెక్టుగా వ్రాసి పంపిన వారిలో లాటరీ తీసి ఇద్దరికి రూ.116/–నగదు బహుమతి
* పంపవలసిన చివరి తేది :25 జనవరి 2024 , సమాధానాలు సుమతి పత్రిక లోని పేజిలో మాత్రమే రాసి పంపాలి

## సాహితీ పద సుమతి -9 ఫలితాలు

నగదు బహుమతి విజేత

----

సాధారణ బహుమతి విజేత

శ్రీనివాస రావు సాంపోలి




# ఈ నెల మీ అదృష్టం....

కొలుకుల చంద్ర శేఖర్






గ్రహ స్థితి అనుకూలిస్తుంది. అదృష్టయోగం, నూతన వస్తుప్రాప్తి ఉద్యోగపరంగా మంచి ఫలితాలు, గొప్పవారితో పరిచయాలు ఉపయోగపడతాయి. నా అనుకునేవారితో విభేదించకండి. అనవసరమైన ఖర్చులు తగ్గించుకోండి. శుభకార్యాల్లో పాల్గొంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలపై ఆసక్తి చూపుతారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. ఏ విషయంలోనైనా సమయపాలన పాటిస్తే మంచి దనదించుకోండి.




ఆటంకాలను సమర్థవంతంగా ఎదుర్కొంటారు. వత్తిడి పెరగకుండా చూసుకోవాలి. కీలక వ్యవహారాల్లో అనుభవజ్ఞుల సలహాలు పాటించండి. ఇబ్బంది పెట్టేవారికి దూరంగా ఉండండి. అనవసరమైన విషయాల్లో జోక్యం చేసుకోకండి. ప్రయాణాల్లో జాగ్రత్తలు తీసుకోండి. అప్పుల జోలికి వెళ్లకండి. ఖర్చులు తగ్గించుకోండి. ఖర్చులకు మల్లే ఆవేశాన్ని కూడా తగ్గించుకోవాలి. శివాలయ దర్శనం, ఈశ్వర స్తోత్ర పారాయణం శుభప్రదం.





గ్రహానుకూలత కొనసాగుతోంది. కాలం అన్ని విధాలుగా సహకరిస్తుంది. ఆర్థికంగా విశేష లాభాలు. ముఖ్యవిషయాల్లో మంచి ఫలితాలు పొందుతారు.ఉద్యోగవ్యాపారాల్లో అభివృద్ధి. నిర్ణీత సమయంలో పనులు పూర్తిచేస్తారు. కుటుంబ వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. ప్రముఖులతో పరిచయాలతో ప్రయోజనం చేకూరుతుంది. ఆరోగ్యపరంగా బాగుంటుంది. బంధుమిత్రుల సహకారం అందుతుంది .




విశేష యోగాలు. ఆర్థికంగా శుభఫలితాలు. వృత్తిఉద్యోగవ్యాపారాల్లో సానుకూల వాతావరణం. చేపట్టిన పనులు ప్రణాళికాబద్ధంగా పూర్తిచేస్తారు. చిన్నపాటి అడ్డంకులను అధిగమిస్తారు. అవసరానికి సాయం చేసేవారున్నారు. స్థిరాస్తికి సంబంధించిన వ్యవహారాల్లో సత్ఫలితాలు. కుటుంబపరంగా విభేదాలు రాకుండా చూసుకోండి. ప్రతీ చిన్న విషయానికి ఆగ్రహావేశాలకు లోనుకాకండి. ఇష్టదేవతారాధనతో మరింత మేలు.




అదృష్టం వరిస్తుంది. చేపట్టిన పనుల్లో ఊహించని ఫలితాలు అందుకుంటారు. భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకుంటారు. విందువినోదాల్లో పాల్గొంటారు. ఒక శుభవార్త మీ ఇంట ఆనందాన్ని నింపుతుంది. ఇబ్బంది కలిగించే సంఘటనలు సైతం ఏర్పడవచ్చు. కలహాలకు దూరంగా ఉండండి. కుటుంబసభ్యుల సలహాలు మేలు చేస్తాయి. నూతన వ్యాపారాలకు అనువైన కాలం.




వృత్తివ్యాపారాల్లో అనుకూలతలు. ఏకాగ్రత తగ్గకుండా చూసుకోండి. ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం. వివాదాలకు అవకాశం ఇవ్వకండి. అదనపు పని భారం చికాకు కలిగించవచ్చు. మరీ ఎక్కువ ఇబ్బందులు ఉండవు కానీ.. ప్రతీ చిన్న విషయాన్ని పెద్దదిగా చూడకండి. మీ బుద్ధిబలంతో ఆటంకాలను అధిగమిస్తారు. నిబద్ధతతో వ్యవహరించి ప్రశంసలు పొందుతారు.




# ఈ నెల మీ అదృష్టం...






శుభ ఫలితాలున్నాయి. వృత్తి ఉద్యోగవ్యాపారాల్లో వాతావరణం అభివృద్ధిపథంలో ముందుకు సాగుతారు. ఆర్థికపరంగా మంచి ఫలితాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తారు. ప్రతిభకు తగిన ప్రశంసలు అందుకుంటారు. కుటుంబపరంగా చిన్నపాటి ప్రతికూలతలు ఉన్నా. పరిష్కారమవుతాయి. వివాహం, ఉద్యోగం కోసం యత్నించేవారికి శుభాలు




దృఢ సంకల్పంతో, పరిస్థితుల సమతుల్యంతో విజయాలు సాధిస్తారు. ఉత్సాహంతో పనిచేయాల్సిన సమయమిది. ఆర్థికాంశాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోండి. మొహమాటంతో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం. ప్రయాణాల్లో జాగ్రత్త వహించండి. విద్యార్థులు పట్టుదలతో శ్రమించాలి. నెల మధ్య నుంచి కొంత మెరుగైన స్థితులు నెలకొంటాయి. నవగ్రహ ప్రదక్షిణలు




శుభకాలం నడుస్తోంది. చేపట్టిన పనులు సకాలంలోపూర్తిచేస్తారు. వృత్తిఉద్యోగ వ్యాపారాల్లో కలిసి వస్తుంది. అయినవారు సహకరిస్తారు. ప్రతిభకు తగిన ప్రశంసలు లభిస్తాయి. ఆదాయం, ఆరోగ్యం బాగుంటాయి. అయితే అనవసర ఖర్చులు మాత్రం ఉంటాయి. నూతన వస్తువస్త్రప్రాప్తి, బంధుమిత్రుల రాకపోకలతో మీకు అసహనం ఏర్పడవచ్చు. విద్యార్థులకు కాలం వృథా చేయవద్దు.




శ్రమతో కూడిన విజయాలు రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలి. అవసరానికి ఆదుకునేవారుంటారు, ఆత్మీయులతో విభేదాలు వద్దు. మాట విలువను కాపాడుకోవాలి. అనుకోని విధంగ ఆర్థిక అవసరాలు పెరుగుతాయి. ఖర్చులు నియంత్రించుకోవాలి. మానసికంగ గందరగోళ పరిస్థితులు ఉన్నా మనోధైర్యంతో వ్యవహరిస్తారు. భూ క్రయ – విక్రయాలు వాయిదా వేసుకోండి. మిత్రుల సలహాలు మేలు చేస్తాయి.




మధ్యమ గ్రహబలం, ఓర్పు సహనంతో మంచి ఫలితాలు సాధిస్తారు. అనవసర విషయాల్లో జోక్యం చేసుకోకండి. వాదోపవాదాలు వద్దు. ఇబ్బందులు ఎదురైనా అధిగమిస్తారు. ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం. మనశ్శాంతి తగ్గకుండా చూసుకోవాలి. ప్రయాణాల్లో జాగ్రత్తలు పాటించండి. కుటుంబపరంగా సామాన్య పరిస్థితులు, ఆర్థికంగా స్వల్ప ప్రయోజనాలు. ఖర్చులు మాత్రం అధికంగా ఉంటాయి. అన్నింటా సంయమనం అవసరం.




మనోబలంతో బంగారు భవిష్యత్తుకు బాటలువేస్తారు. ఆర్థికంగా మంచి ఫలితాలు. గొప్ప పనులు చేపడతారు. అనుకున్నది సిద్ధిస్తుంది. కీలక నిర్ణయాల విషయాల్లో కుటుంబసభ్యుల అభిప్రాయానికి విలువనివ్వండి. వృత్తి ఉద్యోగాల్లో మీ ప్రతిభను ప్రదర్శిస్తారు. వ్యాపారపరంగా ఉన్నవాటిని పటిష్టం చేసుకునేందుకు యత్నించండి. సంతానపరంగా శుభవార్తలు. నెల చివర్లో మేలు జరుగుతుంది.

# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

## సుమతి ఇప్పుడు ఆన్లైన్లో

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక ఇప్పుడు ఆన్లైన్ లో వెలువడుతోంది . మీ మొబైల్ నుండి కాని లేదా మీ కంప్యూటర్ నుండి ఆన్లైన్ లో హాయిగా చదువుకోండి .
www.sumathimasapathrika.com


**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక విడి ప్రతి వెల.


**రూ. 25 /-** రూపాయలు

సంవత్సర చందా కి కేవలం **రూ. 250/-**

ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 1,200/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారిక రూ.200 విలువచేసే పుస్తకాలను ఉచితంగా పంపబడును





చందా కట్టదలచిన వారు కింది నెంబరుకు గూగుల్ పే లేదా ఫోన్ పే చెయ్యండి

7 8 9 3 1 1 1 9 8 5

చందా కట్టిన వారికి ప్రతి నెల flip బుక్ పాస్ వర్డ్ తో పంపబడును

# సుమతి

అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

## సుమతి 'సాహితీ సామ్రాట్' పోటి
## జనవరి 2024 ఫలితాలు

### ఈ నెల ఉత్తమ కథలు :

**మొదటి బహుమతి రూ1000 /-**

1.మమకారం -టి. వి. యల్. గాయత్రి.
2.పుస్తకానికి వందనం -శింగిరాజు శ్రీనివాసరావు
(బహుమతి ఇద్దరికీ సమంగా పంచబడును )

**రెండవ బహుమతి రూ500/-**

1.పెళ్లినాటి ప్రమాణాలు -ఎన్.రాఘవేంద్ర రావు
2. ఓ వకుళ కథ - పి .వసంత
(బహుమతి ఇద్దరికీ సమంగా పంచబడును )

**కన్సొలేషన్ బహుమతి పొందిన కథలు :**

1. తోడు -నీడ యు.మధుపత్ర శైలజ
2. స్నేహ ధర్మం పి .అజయ్ కుమార్
3. తప్పెవరిది వి. పూర్ణ కామేశ్వరి
4. మబ్బులు తొలగిన వేళ బి .మాధవి
(బహుమతి లేకపోయినా పోటికి పరిగణించబడును )

**సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథలు :**

1. సరసకు రామాకు ఎల్ .విజయ దుర్గ
2. సైకో కిల్లర్ డి.పద్మావతి
3. మృగం డా.ఏం .సుగుణారావు
4. నిజం దాగదు డి.వి .డి.ప్రసాద్
5. అల అంతర్జాలంలో వై. అనురాధ
6. ఎటువైపు పయనిస్తున్నాము కె.వి.సూర్యనారాయణ
7. నీవెంటే నా ప్రయాణం సంధ్య సాహు
8. మానవత్వపు సౌరభాలు కె.వి .సుమలత

### ఈ నెల ఉత్తమ కవితలు:

**మొదటి బహుమతి రూ500 /-**

1. వాడు..నేను..వాన
అవ్వరు శ్రీధర బాబు
2. కవి భుజాల పై శాలువా
కొప్పల ప్రసాద్

**రెండవ బహుమతి రూ250/-**

1.నిజ స్వరూపాలు
సయ్యద్ జహీర్ అహ్మద్
2. అంతరంగం
కె.వి.సూర్యనారాయణ

**కన్సొలేషన్ బహుమతి**

1. ఆశల దుప్పటి
ఏం .లక్ష్మి
2. దేశభవిత
భాగవతుల భారతి
3. ప్రేమ సందేశం
కె.విజయకుమార్

**(బహుమతి లేకపోయినా పోటికి పరిగణించబడును)**

**సాధారణ ప్రచురణకు ఎన్నికైనవి :**

1.ఆకుపచ్చని వస్త్రం ఎన్ లహరి

సుమతి

అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

## సుమతి" సాహితి సామ్రాట్ " పోటీలు


# సుమతి సాహితి సామ్రాట్ పోటీలు

జనవరి 2024 నుండి డిసెంబర్ 2024 వరకు
ప్రతి నెల కథలు కవితల పోటి నిర్వహించబడుతుంది .
ఉత్తమ కథకు మొదటి బహుమతి రూ1000/-,
రెండవ బహుమతి రూ500 /-
ఉత్తమ కవితకు మొదటి బహుమతి రూ250/- ,
రెండవ బహుమతి రూ116 /-

ఇవ్వబడుతుంది
ఎక్కువ బహుమతులు పొందిన కథా/కవితా రచయతలకు

## "సుమతి సాహితి సామ్రాట్ "

బిరుదుతో సత్కరించబడతారు
ప్రతి నెల 25 వ తారీఖు లోపల వచ్చిన వాటిని అ నెలలో పోటికి తీసుకోవటం జరుగుతుంది
మీ రచనలను పంపవలసిన చిరునామా
sumathi.potilu@gmail.com

